విషయానుక్రమణిక

చిత్రపటముల విషయానుక్రమణిక

(పటములలో కొన్నిటికి గల వివరములను 209 పేజి మొదలు 214 పేజీలలో [illegible])

అమృతాంజనము డిపోవారి

దివ్యౌషధములు

	రూ.అ
దంతిచూర్ణము పండ్లతోముటకు	0-2
జీర్ణరసాయనముమాత్రలుఅజీర్ణమునకు	1-4
దంతశూలహారి పండ్లపోటుకు	0-8
వజ్రగుళికలు ధాతుపుష్టికి	1-0
జ్వరహారి జ్వరములకు సీసా 1-కి	0-12
మూలశంకకు తైలము డబ్బి 1-కి	0-12
తేలుమందు, తేలుకాటుకు సీసా 1-కి	0-8
నేత్రాంజనము కంటివ్యాధులకు	0-6
కలరామాత్రలు వాంతిభేదులకు	0-4
గజ్జికితైలము, గజ్జిచీడలకు డబ్బి 1-కి	0-3
వాముకర్పూరము సీసా 1-కి	0-6
పేలకుమందు సీసా 1-కి	0-4
తామరతైలము, తామర, తీటకు	0-6
కుష్టుకు తైలము డబ్బి 1-కి	0-4
సురతిద్రావకము సీసా 1-కి	1-0
కఫహారి శీతగట్టు దగ్గులకు	1-4
కఫహారిచూర్ణము దగ్గు, ఉబ్బసములకు డబ్బి 1-కి	0-8
వాయుపుపోట్లకు మందు	1-0



	రూ.అ
సుందరితైలము, ముఖ[illegible]	0-8
పగుళ్లకు తైలము, [illegible]	0-6
కర్ణశూలహారి చెవిపోటుకు	0-6
బాలా[illegible]మాత్రలు [illegible]	0-8
జంతువాతహారి [illegible]	0-8
కుసుమారిమాత్రలు, [illegible]	1-0
మోహినితైలము [illegible]	0-12
రోమహారి వజ్రగుళికలు [illegible]	0-8
ఉబ్బసమునకు మందు సీసా 1-కి	1-0
కస్తూరిమాత్రలు [illegible]	0-10
సుఖభోగి మాత్రలు	1-0
సుఖభోగి తైలము పుంస్త్వకు	1-0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0-8
గ్రహణిమాత్రలు డబ్బి 1-కి	0-8
శిరోవేదన మాత్రలు [illegible]	0-12
కాలినపుండ్లకు [illegible] సీసా 1	0-8
శగకు ద్రావకము సీసా 1-కి	1-0
తాంబూలమాత్రలు, [illegible]	0-8

అమృతాంజనము అన్నినొప్పులకు పరమామృతము

తలనొప్పుల మాన్పును. వాయుపుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్లపోగొట్టును. బెణుకుల మాన్పును. సువాసన గలిగి యుండును. వనమూలికలచే హిందూదేశమందు తయారు చేయబడిన మంచిమందు. దీనిని విదేశములలోకూడ వాడుచున్నారు. వేలకు వేలు విక్రయము.

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి రు. 0-8-0.

అమృతాంజనము డిపో, ౬ తంబుశెట్టివీధి, మద్రాసు - బొంబాయి.

వెల స్వల్పము! ఫల మధికము!!

తామర తైలము

తామర, తీట, గజ్జికి, మంచిమందు

డబ్బి 1-కి అ. 6. 12-కి రు. 3-8. 100-కి రూ. 25.

తామర ఒక విధమైన పురుగుల వలన చర్మముమీద గాని, వెంట్రుకలలో గాని, లోచర్మములో గాని, గోళ్లలో గాని బుట్టవచ్చును. పురుగులలోని భేదములబట్టి తామరలోను రెండు మూడు భేదములు గలవు.

గుర్తులు :—దురద, ఉంగరములవంటి చుట్లు, పొక్కులు, రసికారుట, వెంట్రుకలు ఊడిపోవుట మొదలగునవి. కొంచెముగా లేచి శరీరమంతట వ్యాపించి నిద్రపట్టని జిల ఏర్పడును.

చికిత్స :—పురుగుల జంపి చెడిపోయిన చర్మమును మంచి స్థితిలోనికి తెచ్చుట అయియున్నది. ఇందులకు చేయవలసిన వైద్యము :—1. మందు లోచర్మములోనికి పోవలయును. 2. పురుగుల జంపు మందును వాడవలయును. 3. పురుగు తిరిగి పుట్టకుండ జేయవలయును.

ఈ తామరమందున కీగుణములు గలవు.

అమృతాంజనండిపో - బొంబాయి - మద్రాసు

ఆంధ్రోద్యమము

మొదటి మహాంధ్రమహాజన సభలయందలి సన్మాన సంఘాధ్యక్షుల, సభాధ్యక్షుల యుపన్యాసములు, వారి చిత్రపటములు, సభా తీర్మానములు గలవు. వెల రూ. 1-8-0.

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాస్.

శ్రేష్ఠమయిన సిరామాత్రలు

వెల మిగుల స్వల్పము. వ్రాయుటకు నాణ్యము. మిరమిరలాడు ప్రకాశము.

(బ్లూబ్లాక్)నల్లసిరామాత్రలు	100-కి	రు 0- 6-0
ప్రైమరీ బ్లూఇంకుమాత్రలు : బహుశ్రేష్ఠమయినవి	100-కి	రు 0-12-0
ఎఱ్ఱసిరామాత్రలు	100-కి	రు 1- 0-0

ఎన్నిటికైనా పోస్టుఖర్చులు రు. 0-3-0.

అడ్రసు:— పి. శి. ఏ. అండు కో.

(37a) పొన్నూరు పోస్టు, (గుంటూరు జిల్లా.)

రాజభృంగామలక తైలము

4 ఔన్సుల సీసా రు 1-0-0, పోస్టేజి 0-3-0.

ఈ తైలము అనేకమూలికల యొక్క పుష్పరాజముల యొక్క సారములను, సరకులను చేర్చి శాస్త్రోక్తముగ తయారు చేయబడినది. ఈ తైలము పిల్లలు పెద్దలును తలంటుకొని స్నానముచేసిన తలను దేహమును నంతను చల్లపరచి శరీరమునందు ఉష్ణము, శిరో వాతము, తల తిరుగుట, తలనొప్పి, పార్శ్వపు నొప్పి, మాడుపోటు మెదడు పోటు, కండ్లమంట, తలలో వాదములు నిద్ర చక్కగా పట్టక పోవుట, కన్నీరు, కారుట, పుళులు కట్టుట, శరీరతాపము మొదలయిన వ్యాధులను శీఘ్రముగ నివర్తిచేయుటయందు వజ్రాయుధము వంటిది. ఇది విద్యార్థులకు, నాటకమాడు వార్లకు, జడ్జీలకు, వర్తకులకు క్లార్కులకు మెదడుతో పనిచేయు వారికిని అమృతతుల్యము.

చిరునామా:— ఆర్. నరసింహారావు, రెడ్డివీధి, విల్లివాక్కం పోస్టు, మజరా— పెరంబూరు, మదరాస్.

కేసరియొక్క

లోధ్ర

ఈ "లోధ్ర" స్త్రీలకు సంభవించు ముట్టుదోషము నొప్పి బంటుకూల శీఘ్రముగా కుదుర్చుటయేగాక సకాలమునకు బహిష్టు కాకుండుట, బహిష్టునిలిచిపోవుట, బహిష్టుఅయినప్పుడు మైలసరిగ పోకుండుట జాస్తిగాపోవుట, తక్కువగాపోవుట. సోమరోగము, మేహవ్యాధులు, విమ్రణములు, మూర్ఛ సంతానహీనత, తలనొప్పి, అజీర్ణము, బలహీనము, రక్తహీనము, శరీరము బలసియుండుట, సన్నగిలియుండుట, మలబంధనము, దగ్గు, నిక్కాక మొదలగు వ్యాధులను మిగులనమ్మకముగ కుదిర్చి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును గలుగజేయును. దీనివెల పెద్దబుడ్డి రు 3-0-0 చిన్నది 1-10-0

(50) కేసరికుటీరము,

ఆయుర్వేద ఔషధశాల, ఎగ్మూరు, మద్రాసు.

శ్రీరస్తు

శ్రీమహాగణాధిపతయే నమః

కాళయుక్తినామ సంవత్సర పంచాంగమ్

శ్లో. శ్రీకల్యాణగుణాకరం త్రిపురహరం సర్వజ్ఞ ... పాపహరం ... లక్ష్మీసమం కోటి ... ప్రభాం,
ఆయుర్వృద్ధిద ముక్తిసం ... కరం సంతాన సంపత్ప్రదం ... సాధిపం ... పంచాంగ ...
శ్రీమద్వెంకటాచల ... మహిమాను మూర్తినిం, జగతాం ... మహాగణాధిపతయే నమః.

ఆంధ్రపత్రిక	
దినపత్రిక	
చందా సం॥కు	రు. 15-0-0.
,, 6 నెలలకు	రు. 7-8-0.
,, 3 నెలలకు	రు. 3-12-0.
,, 1 నెలకు	రు. 1-4-0.
వారపత్రిక	
చందా సం॥కు	రు. 2-8-0.
సచిత్ర సంచిక	రు. 3-8-0.
ప్రత్యేక సంచిక	రు. 2-0-0.



అమృతాంజనము

లోకవిఖ్యాతి చెందిన

సర్వవ్యాధినివారిణి.

... నొప్పుల నివారిణి.

సకలవిధములైన నొప్పులకు

సంజీవిని వంటిది.

అమృతాంజనము గలవారింట ...

వారెవరు గలరు.

నెల బుడ్డి 1-కి రు. 0-8-0.

ఈ పంచాంగము

మహారాజరాజశ్రీ శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వర ప్రసాద్ బహద్దర్ మన్నె సుల్తాన్

చింతలపాటి వంశ జమీందార్ సర్ దేశముఖ్ మన్నె వార్ సర్కార్ ముస్తాజర్

వగైరా దొరగారి సంస్థాన పండితులైన

పురాణం రామచంద్రశాస్త్రిచే

గుణింపబడి

బ్రహ్మశ్రీ పురాణం - రామకృష్ణ శాస్త్రిగారిచే పరిష్కరింపబడి

ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడెను.

ఫలితాంశము:—— ఈ సంవత్సరమునకు రాజు శుక్రుడు, మంత్రి శని, సేనాధిపతి శుక్రుడు, సస్యాధిపతి కుజుడు, ధాన్యాధిపతి సూర్యుడు, అర్ఘాధిపతి శుక్రుడు, మేఘాధిపతి శుక్రుడు, రసాధిపతి బృహస్పతి, నీరసాధిపతి చంద్రుడు, నాలుగు దూముల వర్షము. పూర్వభాగ సస్యములు చక్కగ ఫలించును. కందులు శెనగలు మొదలగు రక్తధాన్యములు, రక్తభూములు తెల్లధాన్యములు బాగుగ ఫలించును. తేనె నెయ్యి మొదలగు రసద్రవ్యములకు ధరలు కలిగియుండును. చైత్రమున గొంచెముగ వర్షించును. వైశాఖమున యెండలు తీక్ష్ణముగ నుండును. ఆహారధాన్యములు దుర్లభము లగును. జ్యేష్ఠమున బల్విసవాయువు సహితోష్ణబాధ గలుగును. కాని యక్కడక్కడ వర్షములు ప్రారంభించి భూమి చల్లబడును. ఆషాఢమున ఖండవృష్టి. శ్రావణ భాద్రపదములయందు చక్కగ వర్షించును. ఆశ్వయుజాది మాసములయందును సస్యోపయోగ మగునటులు చక్కగ వర్షించును. పశునాయకుడు గోపాలుడగుటచే పశువులు అభివృద్ధి గలిగి వర్ధిల్లును. జ్యేష్ఠ శు 3 భౌమవాసరమున సరస్వతీనదీ పుష్కర ప్రవేశము గలుగును. రాత్ర్యాద్రి గావున సుభిక్షముగ నుండును. పంటలు పడమటి సముల కధికముగ ఫలించును.

అస్యసంవత్సరస్య సృష్ట్యాది గతాబ్దాః ౧౯౫౫౮౮౫౦౧౯

కలియుగగతాబ్దాః ౫౦౧౯

శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౦

ప్రభవాది గతాబ్దాః ౫౧

హూణశకాబ్దాః ౧౯౧౮ ౧౯౧౯

ఫసలీ ౧౩౨౭ - ౧౩౨౮

దేవతాస్తుతిః

ఓం. శ్లో. శ్రీమద్యాగిశ లక్ష్మీశ గౌరీశా ద్యఖిలామరైః యఃపూజ్యతే ముదా నిత్యం తం వందే ద్విరదాననం. అచింత్యావ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే, సమస్తజగదాధార మూర్తయే బ్రహ్మణే నమః. నిర్విఘ్నార్థ ముపాస్మహే శివ మజం విష్ణుం విరించిం భారతీం, లక్ష్మీం విఘ్నరథం గురుం గణపతిం నందీశ్వరం షణ్ముఖం. ఆదిత్యేందు మహీజ సౌమ్య గురు శుక్రార్కాత్మజాహి ధ్వజాన్, నింద్రాగ్న్యర్కసుతా సురాధిపముఖ శ్రీ దిక్పాలాన్ నిర్వృతీన్, వేదశాస్త్రార్థ తత్వజ్ఞాన సిద్ధాంతాష్టక పారగాన్, గురూన్ నమామి శిరసా సర్వలోక హితేరతాన్. శ్రీమచ్ఛ్రీపర్వత దివ్యవసతిం శ్రీవేంకటేశం స్మర, శ్రీమాన్ భక్త జనేప్సితార్థ ఫలదం బ్రహ్మాదిదేవ స్తుతం. పశ్చాన్మంగళదైవతం శశిధరం శ్రీకల్యకారీపురి నాథం శైలసుతా మనోహర మహం శ్రీరామలింగం భజే.

దైవజ్ఞ వంశావళిః.

శ్లో॥ శ్రీమచ్ఛేషాద్రినిలయం సచ్చిదానందరూపకం, భక్తాభీష్ట ప్రదాతారం వందే వేంకటనాయకం. స్వర్గాద్యో కమలాసనేన రచితం యచ్చిత్ర మేతజ్జగ, త్తిత్యాపాత్ర యదద్వయమ్మహా దహంకార ప్రధానాత్మకం. తస్మిన్ సప్తభి రర్ణవైః పరివృతో ద్వీపైశ్చ తత్సంఖ్యకా, కాంచన స్స్వర్ణగిరి ర్విభాతి వసుధా పద్మేతు తద్దక్షిణే. జంబూద్వీపవరస్య భారతిమహావర్షేతు వారాంనిధిః, పశ్చాద్వేంకట పర్వతో త్తరదిశి శ్రీశైలపూర్వ స్థితః. సంపత్సస్య విరాజమాననగరైః గ్రామైశ్చ కాంతిజిత్ మహాన్, భూదేవాస్త్రిలక స్సదా విజయతే వ్యాఘ్రకి సీమాభిధః. శ్రీమాన్ జాతః కమలవనే గృహిహ్మణో యశ్చ వంశే, యస్మై ప్రాదాత్ భృగుసుత ఇలాం సుస్థిర సత్తాంతరీపాం. యస్సంసేవ్య స్సకలజగతాం కాశ్యప స్తస్య వంశః, సోమగానందా హ్వాయవిలసిత స్త్రతసీమ్ని వ్యతిష్ఠత్. శ్రీమాన్ కశ్యపగోత్ర గోత్రి వినయో ధీమాన్ పురాణాన్వయ, శ్రీ రాంభోనిధి పూర్ణిమా హిమకర స్సిద్ధాంతశాస్త్రార్థవిత్. సోమగానంద ఇలావరార్చితపదో లింగార్య సూనుర్మహా, లక్ష్మ్యంబా సహితః ప్రసూత విబుధం శ్రీరామ కృష్ణాభిధం. యస్య శ్రోత్రపరంపరాపరిగతై ర్వ్యాఘ్రాటిభి ర్నిర్జితా, గంగావిష్ణుపదీగతాచ రుదతీ శృంగం హిమాద్రేర్మహత్, నానాశాస్త్ర విశారదస్సచతురః పుత్రాన్ సుశీలాన్వితాన్, ప్రాప్త స్తత్ర తృతీయ సూను రముకః శ్రీరామచంద్రాభిధః. తేన ముక్తేశ్వరి పురాస్థాన సంవాసినా మయా, ప్రత్యబ్దం క్రియతే సమ్యక్ పంచాంగం సౌరసమ్మతం.

రాజవంశావళిః.

శ్లో. శ్రీవిద్ [illegible] లసిహం [illegible] లక్ష్మీసమన్వితం, కలహాయ [illegible] జనవందారం స్వస్తి [illegible] మహాంభసే. విస్తార్ణ్వ పూర్వస్య విభో [illegible] మాయా ప్రాసాద [illegible], ఉత్తుంగ కూటాగ్రగ [illegible] సింహమూల [illegible] నేటగిరి [illegible]. [illegible] ఎలమ్మ [illegible] భాగే సర్వంసహా సరసిజాక్ష [illegible] లోచనాయాః, అస్మిన్ మహీంద్ర [illegible] నగర [illegible] నిమిత [illegible] సత్యం, పుణ్యాతి గ్రహతా [illegible] ముఖరుచి. [illegible] ముక్త్యాతి [illegible] రోగానిశ, [illegible] గృహం వృకే [illegible] సహ, కస్తాతీరతతే [illegible] మహతీ ముక్తేశ్వరాఖ్యా పురీ. తస్యాం స్వరాజధాన్యాం నియా [illegible] పసతి రామా లక్ష్మీశీలా రసాయాః, లేఖా [illegible] జగదుపకృతి [illegible] జగ్మిరే ధరాకాంతాః. తేషాం కీర్తిప్రధురూణాం విలసతి [illegible] నాని రత్నే [illegible] గాఢ [illegible] నిర్మలనవ [illegible] బహుధాస. [illegible] ధనముపగతః [illegible] సునో [illegible] [illegible] వర్గా [illegible] [illegible] మహిమా [illegible] ముక్తేశ్వరమౌళి [illegible] [illegible] సంతతి [illegible] ఇవార్థపతి [illegible] [illegible] జనతా [illegible] సదావర్తే. [illegible] [illegible] బంధనాళ, [illegible] శాంత [illegible] లక్ష్మీ [illegible] మహారాజ [illegible] ప్రభుః. [illegible] సౌభాగ్యలక్ష్మీయుతాం కృత్వా [illegible], [illegible] ప్రశస్త [illegible] సద్గుణాన్వితః, [illegible] రాజా [illegible] [illegible] ప్రతాపా [illegible] అద్భుత [illegible], [illegible] కీర్తిం ద్రతనుభి స్తనయాంగనే [illegible], [illegible] మహాంభతిః పగము పురతాత్మాత్ర [illegible] సమయాన హేశ్వరవిభుం స్తోత్రై స్త మధ్యాసితః [illegible] సుగుణా [illegible] జితశత్రు ర్గుణాన్వితః, విభక్తి సకలోర్వ్యా శ్రీచంద్రమౌళీశ్వర ప్రభుః. శ్రీరాజా బహద్దర్ సర్కార్ గోరమ్మ [illegible] ముక్తేశ్వరగర్, [illegible] మన్నె సుల్తాన్ వర జమీందార్ శ్రీ ప్రసాదితి. విలసద్విభూతి [illegible] విభియుక్తః, శాస్త్రజ్ఞ రత్నగర్భం శ్రీ చంద్రమౌళీశ్వరప్రభుః.

శ్రీరస్తు.

అస్మిన్ దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః. శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః. చాంద్ర సౌరమానాభ్యాం కాళయుక్తి నామ సంవత్సరః. వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః. బార్హస్పత్యమానేన ప్రమోద నామ సంవత్సరః. అస్మిన్నబ్దే గురూదయవశాన్మార్గశీర్షాబ్దః. అస్య సమస్త కల్యాణభాజనస్య శ్రౌతస్మార్త నిత్యనైమిత్తిక కామ్యకర్మానుష్ఠానో చితక్రియారంభ వ్యవహారహేతుభూతస్య కాళయుక్తి నామ సంవత్సరస్య.

రాజా శుక్రః మంత్రీ శనిః
సేనాధిప శ్శుక్రః సస్యాధిపః కుజః
ధాన్యాధిప స్సూర్యః అర్ఘాధిప శ్శుక్రః
మేఘాధిప శ్శుక్రః రసాధిపో గురుః
నీరసాధిప శ్చంద్రః.

ద్రోణనామకో మేఘః.

మేఘో ద్రోణ్ణిగ్నా పేయు గోత్రత్పత్తి సేగుపలు శ్లో. నిరంతరం మహావర్షం సస్యానిశే తత్తృపన, అనుధం క్వాణో చారం ద్రోణమేఘస్య లక్షణం.

చతుర్థాఢకపరిమితం వర్షం.

ఆఢకప్రమాణం. శ్లో. షష్టియోజన విస్తీర్ణం శతయోజన మాయతం, ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే దశభాగా స్సము ద్రేషు భూధరేషుచ సప్తచ, ద్వౌ భాగౌ భువి పర్జన్య ఏవంవర్ష స్య లక్షణం.

వర్షధాన్యాదయః.

వర్షం ౧౯ ధాన్యం ౧౫ శీతం౧౧ తృణం ౧౫ ఉష్ణం ౭ మారుతం ౭ ప్రజావృద్ధి ౧౫ నాశ ౧౫ రాజనీద్వేగం ౧౧ ఉగ్రం ౫ పుణ్యం ౫ పాపం ౫ వ్యాధయః ౧౧ వ్యాధ్యుపశమనం ౭ ఆహారః ౧౧ అనాహారః ౧౧ జన్మాని ౧౧ నాశః ౧౫ దేశపుష్టిః ౯ దేశస్వాస్థ్యం ౧౩ చోరభయం ౧౩ నాశః ౧౨ అగ్నిభయం ౯ అగ్నిశాంతిః ౯ మృగోపద్రవః ౧౩ మృగక్షయః ౫ కీటకభయం ౯౧ కీటకక్షయః ౧౧ మూషకవృద్ధిః ౯ నాశః ౧౭ సర్పభయం ౧౯ సర్పక్షయః ౧౫ కామః ౫ లోభః ౭ మోహః ౫ మదః ౧౭ మాత్సర్యం ౯ సుఖం ౧౫ దుఃఖం ౧౯ భోగః ౩ పీడనం ౧౯ మనోవేదనా ౧౭ ద్వేషః ౧౩ ప్రతిష్ఠా ౭ అప్రతిష్ఠా ౧౬ ద్యూతం ౯ మత్తతా ౧౭ పురుషోత్పత్తిః ౬ స్త్రీజననం ౧౩ చాతుర్యాదః ౧౯ భయం ౭ శౌర్యం ౧౧ దుష్టనిగ్రహః ౧౫ శిష్టపరిపాలనం ౧౯ సత్యం ౫ అసత్యం ౬ విశ్వాసః ౯ అవిశ్వాసః ౧౧ దయానుత్వం ౧౩ నిర్దయానిత్వం ౧౫ న్యాయం ౧౭ అన్యాయం ౧౯ జ్ఞానం ౧ అజ్ఞానం ౧౩ కాపట్యం ౧ నిష్కాపట్యం ౯ ధార్మికం ౧౭ అధార్మికం ౧ గోమాయువృద్ధిః ౧౦ నాశః ౭ సస్యకీటకవృద్ధిః ౪ నాశః ౫ శలభవృద్ధిః ౧౩ నాశః ౪ మశకవృద్ధిః ౧ నాశః ౧౦ మత్కుణవృద్ధిః ౧ నాశః ౧౩ వృశ్చికవృద్ధిః ౧ నాశః ౧౦ సస్యకీటకవృద్ధిః ౬ నాశః ౬ పశువృద్ధిః ౭ నాశః ౯ శుకవృద్ధిః ౬ నాశః ౫ ద్రుమకీటకవృద్ధిః ౮ నాశః ౮ క్షుధా ౧ తృష్ణా ౩ నిద్రా ౭ ఆలస్యం ౧ ఉద్యోగః ౧ శాంతం ౧ క్రోధః ౯ డంబం ౯ మిత్రభేదః ౭ మైత్రి ౫ రసనిష్పత్తిః ౭ ఫలనిష్పత్తిః ౧౧ గోవృద్ధిః ౧ నాశః ౫ మహిషవృద్ధిః ౪ నాశః ౨ మృగవృద్ధిః ౧ నాశః ౨ నాగవృద్ధిః ౧ నాశః ౪ అశ్వవృద్ధిః ౫ నాశః ౪ గజవృద్ధిః ౪ నాశః ౨ ఉష్ట్రవృద్ధిః ౩ నాశః ౨ విప్రవృద్ధిః ౨ నాశః ౧ క్షత్రియవృద్ధిః ౧ నాశః ౪ వైశ్యవృద్ధిః ౨ నాశః ౫ శూద్రవృద్ధిః ౫ నాశః ౨ మ్లేచ్ఛవృద్ధిః ౧ నాశః ౩ సంకరవృద్ధిః ౪ నాశః ౪ మరకతవృద్ధిః ౩ మాణిక్యవృద్ధిః ౧ వజ్రవృద్ధిః ౩ వైడూర్యవృద్ధిః ౫ గోమేధికవృద్ధిః ౨ పుష్యరాగవృద్ధిః ౩ ఇంద్రనీలవృద్ధిః ౪ ప్రవాళవృద్ధిః ౫ మౌక్తికవృద్ధిః ౪ ఇతరరత్నవృద్ధిః ౫ సువర్ణవృద్ధిః ౧౪ రజతవృద్ధిః ౧౦ తామ్రవృద్ధిః ౬ కాంస్యవృద్ధిః ౧౦ లోహవృద్ధిః ౨ అగరువృద్ధిః ౯ త్రపువృద్ధి ౧౦ సీసవృద్ధిః ౧౦ రసవృద్ధిః ౬ వ్రీహివృద్ధిః ౧౪ శాలివృద్ధిః ౨ కుళుత్థవృద్ధిః ౨ తిలవృద్ధిః ౧౨ మాషవృద్ధిః ౬ ముద్గవృద్ధిః ౯ సర్షపవృద్ధిః ౪ చణకవృద్ధిః ౨ ఆఢకవృద్ధిః ౧౯ గోధూమవృద్ధిః ౧౨ కోద్రవవృద్ధిః ౨

వర్షింపదని తోఁచుచున్నది గాని కుజరాహువులు వాయునాడి యందును కేతువు దహననాడియందును సంచరించుటచేతను స్వాతి కుజయోగ ముండుటను శుక్రునికి ముందు శని నడచుటచేతను ఖండ వృష్టి గలుగును. భాద్రపదమున రవి మేఘజలనీరనాడులయందు బుధశుక్రులు సుధా మేఘ జలనాడులయందు గురువు నీరజలనాడుల యందు శని సుధానాడియందు సంచరించుటచేతను శనికి నక్షత్ర చలనము గలుగుటను శుక్రుఁడు పూర్వా సమీపంబగు... నక్షత్రములయందు సంచరించుటచేతను విశాఖాకుజయోగ ముండు టను సకల దేశములయందును ఎక్కువగ వర్షించును. ఆశ్వయుజమున గురువు జలనాడియందు శని సుధానాడియందు సంచరించుటచేతను బుధశుక్రులకు ముందు రవి నడచుటచేతను హస్తాశుక్రయోగ ముండు టను వర్షించును. రవి కుజ బుధ శుక్ర కేతువులు దహన వాయు చండ వాయునాడులయందు రాహువు వాయునాడియందు సంచ రించుటచేతను జ్యేష్ఠాకుజయోగ ముండుటను గొన్ని స్థలములయందు వర్షింపదు. బుధునికి ముందుఁ గుజుఁడు నడచుచున్నందున సస్యనా శము సంభవించును. శుక్రుఁడు హస్తానక్షత్రమం దుండి యస్తమించు టచే మర్త్య పశువ్యాధు లంకురించును. కార్తికమున గురుఁడు జల నాడియందు శని సుధానాడియందు సంచరించుటచేతను పూర్వా షాఢాకుజయోగ ముండుటను వర్షించును గాని రవి శుక్రులు చండ వాయునాడియందుఁ గుజుఁడు దహననాడియందు బుధుఁడు చండ వాయుదహన నాడులయందు రాహుకేతువులు వాయునాడియందు సంచరించుటచేతను రవి శుక్రులకు ముందు గుజుఁడు నడచుటచేతను గొంత వర్షప్రతిబంధక మేర్పడును. గురుకుజులు సమసప్తకము నం దున్నందున శుభాశుభములు గలుగును. మార్గశిర్షమునఁ గుజగురులు జలనీరనాడులయందును శని సుధానాడియందును సంచరించుట జ్యేష్ఠాశుక్రయోగ ముండుట వర్షహేతువులే కాని రవి బుధ శుక్రులు దహననాడియందు రాహుకేతువులు వాయునాడియందు సంచరిం చుటచేతను శుక్రునికి ముందు గుజుఁడు నడచుచున్నందునను గురు శుక్రులు గురులు సమసప్తకము నందున్నందున... కుజయోగ ముండినందునను మిక్కిలిగ వర్షింపదు. గురుశుక్రులు సమ సప్తకమం దుండినందున శని సింహమున వక్రించి యుండుటచేతను లోకపీడ గలుగును. ఈ మాసము మొదలు కార్తికాంతమువరకు శని వక్రించియున్నను ... నిలువక దగ్గుటచే వర్షాభావ మని తోఁచుచున్నది. పౌషమున రవి నీరజల మేఘనాడులయందుఁ గుజుఁడు సుధా మేఘనాడులయందు గురువు నీరనాడియందు శుక్రుఁడు జలమేఘ సుధానాడులయందు శని సుధానాడియందు సంచరించుట చేతను శుక్రోదయము గలుగుటను ఉత్తరాషాఢాశుక్రయోగ ముండుటను వచ్చెదచ్చట వర్షించును. ఈ మాసమునను జ్యేష్ఠమాసమునను గురుశుక్రులు గలిసియున్నందున రాజకలహములు గలుగును. శుక్రుఁ డుత్తరాషాఢానక్షత్ర మందుండి యుదయించుటచే ... అనావృష్టియైనను కొంత వర్షము పడును. మాఘమున రాహువు వాయు చండ వాయు నాడులయందుఁ గేతువు వాయునాడియందు సంచరించుట వర్ష ప్రతిబంధక మయినను రవి సుధా మేఘ నాడులయందుఁ గుజ బుధ శుక్రులు సుధా మేఘ జలనీరనాడులయందు గురువు నీరనాడియందు శని సుధానాడియందు సంచరించుటచేతను పూర్వాభాద్రాకుజయోగ ముండుటను బట్టి కొన్ని స్థలములయందు అధికముగ వర్షించును. ఫాల్గునమున రవి నీరజలనాడులయందు గురువు నీరనాడియందు శని సుధానాడియందు సంచరించుట మాఘమునందువలె గురుశుక్రులు గలిసియుండుట సుయోగములు. రవి బుధులు దహననాడియందు శుక్రుఁడు దహనవాయు చండ వాయునాడులయందు రాహువు చండ వాయు నాడియందుఁ గేతువు వాయునాడియందు సంచరించుట రేవతీకుజయోగ ముండుట కుజుఁడు పూర్వమార్గమున రవి నడచుట యుత్తరాభాద్రాకుజయోగ ముండుట యవయోగములు. అవి యోగ బలమే మెండు బుధశుక్రులకు మధ్యఁ గుజుఁ డున్నందున గాలి వీచును. బుధుఁడు గురునితోఁ గలిసి యున్నందున వెలుఁగుండును.

జ్వరహారి

సీసా 1-కి వెల రూ. 0-12-0. వి.పి. సహా రూ. 1-0-0



జ్వరము శరీరమునందు గల్గు శైత్యము, రక్తగతి భేదములవలన గలుగును, సాధారణముగా నీటి, గాలి, స్థలపు మార్పువలనను దేహమునకు గాసివలనను జ్వరము వచ్చును. జ్వరహారిని అయిదు పూటలు సేవించిన పట్టు విడుపు జ్వరములు, చలి పురాణ జ్వరములు మొదలగు సమస్త జ్వరములు మానును; ఆకలి హెచ్చును; మలబద్ధము మానును; రక్తశుద్ధియగును; కొద్ది దినములు సేవించిన శరీరము యథాస్థితిజెంది ఆరోగ్యము గలిగియుండును.

వాముకర్పూర సారము.

సీసా 1-కి 0-6-0 వి. పి. రూ. 0-10-0.

ఇది అజీర్ణము, కడుపునొప్పి, అజీర్ణపు విరేచనములు, రక్తవిరేచనములు, వాంతులు, వాంతిభేదులు మొదలగువానికి ఉపయోగించును. ముఖ్యముగా చిన్నపిల్లలకు వాడుటకు సౌలభ్యమైనది. అజీర్ణము వల్ల రోగాలను వెంటనే మాన్పును. కలరాకును రక్తవిరేచనములకును మంచిమందు.

వలయువారు:—అమృతాంజనము డిపో,
6 తంబుశెట్టివీధి, మదరాసు
లేక 109 ఫ్రీర్ రోడ్డు, ఫోర్టు బొంబాయి.

అమృతాంజనము బెణుకులను భేదించును.

శుభముహూర్తనిర్ణయః.

చైత్ర బ ౭ ఆ, అనూ, రాత్రౌ వివాహాదీనాం మీనో రహితః
,, బ ౯ సో, జ్యే, దివా, డోలారోహణస్య వృషభః పక్షక రహితః
,, బ ౬ గు, ఉషా, రాత్రౌ వివాహాదీనాం మీనః పక్షకరహిత
,, బ ౧౧ సో, ఉభా, రాత్రౌ వ్యాపార ప్రారంభస్య మీనోరహితః
వైశా, శు ౭ ఆ. రో, దివా, వివాహాదీనాం వృషభోరహిత
,, ,, ,, ,, రాత్రౌ వివాహాదీనాం మీనోరహిత
,, శు ౯ సో, మృ. దివా, వివాహాదీనాం వృషభోరహితః
,, శు ౭ శు, మ, రాత్రౌ వివాహాదీనాం మీనో రహితః
,, శు ౧౦ సో, హ, రాత్రౌ వివాహాదీనాం మేషో రహితః
శ్రావ, శు ౪ శ, హ, రాత్రౌ వివాహగృహప్రవేశాదీనాం మిథునం రహితం
,, శు ౫ సో, చి, రాత్రౌ వివాహాదీనాం మిథునం రహితం
,, బ ౭ శ, ఉభా, రాత్రౌ వివాహాదీనాం మిథునం రహితం
,, బ ౮ గు, రో దివా, వివాహాదీనాం కన్యా రహితా
మాఘ శు ౯ సో, శత, దివా, అన్నప్రాశనాదీనాం మీనోరహితః
,, శు ౬ గు, అశ్వి, దివా, ఉపనయనాదీనాం మీనోధ్వకరహితః
,, శు ౧౯ బు, పున, దివా, ఉపనయనాదీనాం మీనోరహితః
,, బ ౧ శ, మ, దివా వివాహాదీనాం మీనోరహితః
ఫాల్గున బ ౧ సో, ఉఫ, దివా వివాహాదీనాం మేషోరహితః

వాస్తువిషయము:—భాద్రపదాశ్వయుజ కార్తికమాసములఁ బూర్వశిరస్సుగా, మార్గశిర్ష పౌష మాఘమాసముల దక్షిణ శిరస్సుగా, ఫాల్గున చైత్ర వైశాఖమాసములఁ బశ్చిమశిరస్సుగా, జ్యేష్ఠాషాఢ శ్రావణమాసముల నుత్తరశిరస్సుగా, వాస్తుపురుషుడు వామహస్తమును దలక్రింద నిడికొని శయనించును. అతనిదృష్టి యుఁ బాదములుఁ గలదిక్కున నాయామాసముల నిండ్లు గట్టఁగూడదు.

గౌళిపతనఫలం:— శిరసి కలహః. లలాటే బంధుదర్శనం. భ్రూయుగ్మే రాజానుగ్రహః. భ్రూమధ్యే నిరర్థకః. ఉత్తరోష్ఠే ధనవ్యయః. అధరోష్ఠే ధనలాభః. నాసికాగ్రే వ్యాధిసంభవః. దక్షిణ కర్ణే దీర్ఘాయుః. వామకర్ణే వాణిజ్యలాభః. నేత్రయుగ్మే శారాగృహ ప్రాప్తిః. చుబుకే రాజదండః. వక్త్రే భయం. కంఠే శత్రునాశనం. దక్షిణభుజే సదారోగ్యం. వామభుజే స్త్రీసంభోగః. వామమణిబంధే యశః. దక్షిణమణిబంధే పీడా. స్తనయుగ్మే దోషః. ఉదరే ధాన్యలాభః. వక్షసి నాభౌ చ ధనలాభః. పార్శ్వయో ర్బహులాభః. ఊరుదేశే మిత్రరిపుః. జానుజంఘయో స్సుఖం. పాదయోః ప్రయాణం పృష్ఠభాగే శుభం. నఖేషు ధనవ్యయః కేశాంతే మృత్యుభయం. గౌళిపతనఫల మేవం ద్రష్టవ్యం. కృకలాసస్యాపీద మేవఫలం.

యోనిపొంతనము:— అశ్వినీ శత తారలు గుఱ్ఱములు. భరణీ రేవతు లేనుఁగులు. కృత్తికా పుష్యము లజములు. రోహిణీ మృగశీర్షలు పాములు. ఆర్ద్రామూలలు శునకములు. ఆశ్లేషా పునర్వసులు పిల్లులు, మఘా పూర్వాఫల్గునులు ఎలుకలు. ఉత్తరాఫల్గున్యుత్తరాభాద్రలు గోవులు. హస్తాస్వాతు లెనుబోతులు. చిత్రావిశాఖలు పెద్దపులులు. అనూరాధా జ్యేష్ఠలు లేళ్లు. పూర్వాషాఢా శ్రవణములు కోఁతులు. ధనిష్ఠాపూర్వాభాద్రలు సింహములు. ఉత్తరాషాఢాభిజిత్తులు ముంగిసలు. వీనిని విచారించి విరోధజంతునక్షత్రములు గల స్త్రీపురుషులకు వివాహముఁ జేయఁగూడదు.

అబ్దాదికృత్యము.

సంవత్సరాది దినమున నుదయమున లేచి వర్ణాచారక్రమమున స్నానసంధ్యాద్యనుష్ఠానములఁ దీర్చుకొని మిత్రబంధువర్గముతోఁ గూడి వస్త్రభూషణాదుల నలంకరించుకొని యుదఙ్ముఖుఁడై కాని ప్రాఙ్ముఖుఁడై కాని దైవజ్ఞసమ్ముఖమునఁ గూర్చుండి విఘ్నేశ్వరుని సరస్వతిని నవగ్రహములను దైవజ్ఞుని బ్రాహ్మణులను గురువును బూజించి సాంగోపాంగముగ సంవత్సర ఫలమును వినవలయును. ప్రథమయామమున శర్కరాజ్యయుతసమ్మిశ్రమగు నింబకుసుమమును భక్షింపవలయును. ఇట్లాచరించెనేని సంవత్సరమంతయు సౌఖ్యదాయకమయి యుండుననని శాస్త్రము.

దైవజ్ఞ లక్షణము:— శ్లో. అద్వేషీ నిత్యసంతోషీ గణితాగమపారగః, ముహూర్తగుణదోషజ్ఞో వాగ్మీ కుశలబుద్ధిమాన్, శాంతశ్చాచ్యుత వాక్సౌమ్య స్త్రికాలజ్ఞో జితేంద్రియః, నిత్యకర్మరతో యోగీ సదైవజ్ఞః ప్రకీర్తితః. దశదినకృతదోషం హంతిసిద్ధాంతవేత్తా త్రిదినజనితమంహ స్తంత్రవేత్తా నరాణాం, కరణభగణవేత్తా చైకరాత్రోత్థపాపం జనయతి బహుపాపం త్వేకనక్షత్రసూచీ. అవిదిత్వైవ యచ్ఛాస్త్రం దైవజ్ఞత్వం ప్రపద్యతే, నక్షత్రసూచీసభవేత్సర్వకర్మబహిష్కృతః.

పంచాంగశ్రవణఫలం

శ్లో. యశ్శృణోతి మధు శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలం, ప్రాప్నుయా ద్దురితముక్త విగ్రహ శ్చాయు రర్థమతులం యశస్సుఖం, కన్యావనీ కాంచన దిగ్గజానాం గవాం సహస్రం శతకం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్తత్ఫలా స్వబ్దఫలం చ శృణ్వన్. ఆయుర్వృద్ధిం పుత్రపౌత్రాభివృద్ధిం నిత్యారోగ్యం, సంపదం నిర్వ్యపాయాం, అచ్ఛిన్నా నా ముత్సవా నామవాప్తిం యచ్ఛంత్యేతే వత్సరాధీశముఖ్యాః, రాజామంత్రీ సస్యనాథో రసేశ స్సేనాధీశః ధాన్యపో నీరసేశః, అర్ఘాధీశః కించ మేఘాధినాథో దద్యుః శ్రేయః శృణ్వతాం తత్ఫలాని. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

కుజచారః

చైత్ర, శు ౯ గు, పూభా ౩ వక్రీ కుజః
,, శు ౧౨ సో, కుజవక్రత్యాగః
వైశా, శు ౧౧ మం, ఉభ ౧ కుజః
,, బ ౮ శ, ఉభ ౨ కన్యాయాం
జ్యేష్ఠ, బ ౧ మం, హ ౧ కుజ | బుధ్యేకుజః
ఆషా, శు ౧౨ శ, చి ౧ కుజః
,, బ ౯ గు, చి ౩ తులాయాం కుజః
శ్రా,, శు ౯ సో, స్వా ౧ కుజః
,, బ ౧౨ సో, వి ౧ కుజః
భాద్ర, శు ౧౨ మం, వి ౪ వృశ్చికే కుజః
,, బ ౨ ఆ, అను ౧ కుజః
ఆశ్వ, శు ౬ శు, జ్యే ౧ కుజః
,, బ ౧౧ బు, మూ ౧ ధనుషి కుజః
కార్తి, శు ౧౪ ఆ, పూషా ౧ కుజః
మార్గ, శు ౨ గు, ఉషా ౧ కుజః
,, శు ౬ సో, ఉషా ౨ మకరే కుజః
,, బ ౯ ఆ, శ్ర ౧ కుజః
పౌష, శు ౬ బు, ధ ౧ కుజః
,, బ ౧ శు, ధ ౩ కుంభే కుజః
,, బ ౯ శ, శ ౧ కుజః
మాఘ, శు ౧౧ మం, పూభా ౧ కుజః
,, బ ౯ సో, పూభా ౪ మీనే కుజః
,, బ ౧౩ శు, ఉభా ౧ కుజః
ఫాల్గు, శు ౮ శ, పశ్చాదస్తమితః కుజః
,, బ ౧ సో, రే ౧ కుజః

బుధచారః

చైత్ర, శు ౮ బు, బుధవక్రారంభః
,, శు ౧౧ ఆ, పశ్చాదస్తమితో బుధః
,, బ ౧౨ మం, ప్రాగుదితో బుధః
,, బ ౩౦ శు, బుధవక్రత్యాగః
వైశా, బ ౭ ఆ, కృ ౨ వృషభే బుధః
జ్యేష్ఠ శు ౨ సో, ప్రాగస్తమితో బుధః
,, శు ౧౧ గు, మృ ౩ మిథునే బుధః
,, బ ౧౨ శు, పున ౪ కర్కాటకేబుధః
ఆషా, శు ౬ ఆ, పశ్చాదుదితో బుధః
,, శు ౧౯ మం, మ ౧ సింహే బుధః
శ్రావ, శు ౬ మం, బుధవక్రారంభః
,, శు ౧౦ శ, పశ్చాదస్తమితో బుధః
శ్రావ, బ ౧౨ సో, ప్రాగుదితో బుధః
,, బ ౩౦ గు, బుధవక్రత్యాగః
భాద్ర, బ ౯ శ, ఉఫ ౨ కన్యాయాం బుధః
,, బ ౩౦ శ, ప్రాగస్తమితో బుధః
ఆశ్వ, శు ౧౧ బు, చి ౩ తులాయాం బుధః
,, బ ౧౪ శ, వి ౪ వృశ్చికే బుధః
కార్తి, శు ౩ బు, పశ్చాదుదితో బుధః
,, బ ౬ శ, మూ ౧ ధనుషి బుధః
మార్గ, శు ౯ శు, బుధవక్రారంభః
,, శు ౯ ఆ, పశ్చాదస్తమితో బుధః
,, శు ౧౯ మం, జ్యే ౪ వృశ్చికేవక్రీబుధః
,, బ ౯ బు, ప్రాగుదితో బుధః
,, బ ౧౧ శ, బుధవక్రత్యాగః
పౌష, శు ౬ బు, మూ ౧ ధనుషిబుధ్యేబుధః
,, బ ౧౦ ఆ, ప్రాగస్తమితో బుధః
,, బ ౧౩ బు, ఉషా ౨ మకరే బుధః
మాఘ, బ ౧ శ, ధ ౩ కుంభే బుధః
,, బ ౧౩ శు, పశ్చాదుదితో బుధః
ఫాల్గు, శు ౨ మం, పూభా ౪ మీనే బుధః
,, బ ౩౦ సో, బుధవక్రారంభః

గురుచారః

చైత్ర, శు ౧౯ శు, రో ౪ గురుః
వైశా, శు ౨ ఆ, మృ ౧ గురుః
,, బ ౨ సో, మృ ౨ గురుః
,, బ ౬ శు, పశ్చాదస్తమితో గురుః
జ్యేష్ఠ, శు ౨ సో, మృ ౩ మిథునే గురుః
,, బ ౧ మం, మృ ౪ గురుః
,, బ ౬ ఆ, ప్రాగుదితో గురుః
ఆషా, శు ౧ మం, ఆర్ద్రా ౧ గురుః
,, బ ౨ గు, ఆర్ద్రా ౨ గురుః
శ్రావ, శు ౪ శ, ఆర్ద్రా ౩ గురుః
,, బ ౮ బు, ఆర్ద్రా ౪ గురుః
భాద్ర, శు ౧౩ బు, పున ౧ గురుః
ఆశ్వ, బ ౩౦ ఆ, గురువక్రారంభః
మార్గ, బ ౨ గు, ఆర్ద్రా ౪ వక్రీ గురుః
పౌష, శు ౧౨ సో, ఆర్ద్రా ౩ వక్రీగురుః
మాఘ, బ ౪ బు, ఆర్ద్రా ౨ వక్రీగురుః
,, బ ౩౦ ఆ. గురువక్రత్యాగః
ఫాల్గు, శు ౧౨ గు, ఆర్ద్రా ౩ బుధ్యేగురుః

శుక్రచారః

చైత్ర, శు ౯ శ, శ ౩ శుక్రః
,, బ ౪ మం, పూభా ౪ మీనే శుక్రః
వైశా, బ ౯ సో, అశ్వి ౧ మేషే శుక్రః
జ్యేష్ఠ, శు ౧౩ శ, కృ ౨ వృషభే శుక్రః
ఆషా, శు ౧౦ శు, మృ ౩ మిథునే శుక్రః
శ్రావ, శు ౯ సో, పున ౪ కర్కాటకే శుక్రః
భాద్ర, శు ౨ శు, మ ౧ సింహే శుక్రః
,, బ ౧౦ సో, ఉఫ ౨ కన్యాయాం శుక్రః
ఆశ్వ, శు ౧౩ శు, ప్రాగస్తమిత శ్శుక్రః
,, బ ౯ గు, చి ౩ తులాయాం శుక్రః
కార్తి, శు ౧౪ ఆ, వి ౪ వృశ్చికే శుక్రః
మార్గ, శు ౯ బు, మూ ౧ ధనుషి శుక్రః
పౌష, శు ౭ శు, పశ్చాదుదిత శ్శుక్రః
,, శు ౧౨ శ, ఉషా ౨ మకరే శుక్రః
,, బ ౧౨ మం, ధ ౩ కుంభే శుక్రః
మాఘ, బ ౬ శు, పూభా ౪ మీనే శుక్రః
ఫాల్గు, బ ౧ సో, అశ్వి ౧ మేషే శుక్రః

శనిచారః

వైశా, శు ౧౧ మం, ఆశ్లే ౧ బుధ్యే శనిః
జ్యేష్ఠ, బ ౨ బు, ఆశ్లే ౨ శని
ఆషా, బ ౧ బు, ఆశ్లే ౩ శనిః
,, ,, ,, పశ్చాదస్తమిత శ్శనిః
శ్రావ, శు ౧౦ సో, ఆశ్లే ౪ శనిః
,, బ ౯ గు, ప్రాగుదిత శ్శనిః
భాద్ర, శు ౧౦ ఆ, మ ౧ సింహే శనిః
ఆశ్వ, శు ౧౯ గు, మ ౧ శనిః
మార్గ, శు ౮ మం, శనివక్రారంభః
మాఘ, శు ౯ ఆ, మ ౧ వక్రీశనిః
ఫాల్గు, బ ౪ గు, ఆశ్లే ౪ కర్కాటకే వక్రీశనిః

రాహుకేతుచారః

జ్యేష్ఠ, శు ౧ ఆ, జ్యే ౪ వృశ్చికే రాహుః | మృ ౨ వృషభే కేతుః
శ్రావ, శు౪ ఆ, జ్యే౩ రాహుః మృ౧ కేతుః
ఆశ్వ, శు౭ ఆ, జ్యే ౨ రాహుః రో ౪ కేతుః
మార్గ, శు ౧౧ శ, జ్యే౧ రాహుః రో౩ కేతుః
మాఘ, బ౧ శ, అనూ ౪ రాహుః రో౨ కేతుః

గౌరీపంచాఙ్గము. దినప్రమాణమునుగాని, రాత్రిప్రమాణమునుగాని, ౮ చే భాగింపఁగా వచ్చినలబ్ధము ముహూర్తము

	పగటి ముహూర్తములు.							రాత్రి ముహూర్తములు.						
	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగః	విషః	ఉద్యో	రోగః	విషః	శుభం	రోగః	జ్వరః	లాభః	సుఖం	అమృ	విషః
౨	లాభః	విష	ఉద్యో	అమృ	విషః	జ్వరః	అమృ	అమృ	లాభః	ఉద్యో	రోగః	రోగః	జ్వరః	ఉద్యో
౩	విషః	ఉద్యో	జ్వరః	శుభం	జ్వరః	అమృ	జ్వరః	జ్వరః	ఉద్యో	కలహః	విషః	కలహః	కలహః	శుభం
౪	అమృ	లాభః	లాభః	ఉద్యో	లాభ	కలహః	ఉద్యో	రోగః	ధనం	లాభః	ఉద్యో	లాభః	లాభః	అమృ
౫	శుభం	జ్వరః	అమృ	రోగః	అమృ	లాభః	శుభం	కలహః	రోగః	రోగః	శుభం	ఉద్యో	శుభం	కలహః
౬	ధనం	అమృ	ఉద్యో	శుభః	విషః	సుఖం	లాభః	లాభ	అమృ	లాభః	లాభః	జ్వరః	ధనం	రోగః
౭	అమృ	లాభః	విషః	ధనం	కలహః	ధనం	ధనం	ఉద్యో	విషః	ఉద్యో	ధనం	లాభః	అమృ	లాభః
౮	విషః	ధనం	లాభః	అమృ	జ్వరః	లాభ.	లాభః	రోగః	జ్వరః	ధనం	లాభ.	ఉద్యో	విషః	లాభః

నవగ్రహము లాయాస్థానముల నుండునపు డిచ్చెడి ఫలములను దెలియఁజేయు చక్రము.

	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	చలనం	భయం	సంపత్	మానహానిః	చాంచల్యం	శత్రునాశ.	దేహపీడా	రోగః	భయం	లాభః	ఆరోగ్యం	వ్యయః
చంద్రః	సౌజన్యం	వ్యయః	లాభ	హానిః	శిక్షా	శుభం	లాభ	వ్యయః	వ్యాకులం	లాభః	సుఖం	దుఃఖం
కుజః	ఖేదః	హానిః	లాభః	భయం	వైకల్యం	ధనలాభః	కలహః	భయం	వ్యయః	చలనం	లా.	రోగః
బుధః	బంధనం	లాభః	వ్యయః	శుభం	దారిద్ర్యం	ఆరోగ్యం	వ్యసనం	సంతోషః	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనం	ధనలాభః	ఆపత్	వ్యయః	సంపత్	దుఃఖం	ఆరోగ్యం	హానిః	ధనలాభః	హానిః	సంతోషః	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభః	వ్యయః	క్లేశః	భయం	ధనలాభః	సౌఖ్యం	లాభః	హానిః
శనిః	ఆపత్	హానిః	సంపత్	రోగః	పీడా	శుభం	దండనం	దుఃఖం	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రాహుః	భయం	కలహః	సౌఖ్యం	మృత్యుః	ధనవ్యయః	సుఖం	భయం	మృత్యుః	సంతాపః	కలహః	లాభః	హానిః
కేతుః	భయం	విరోధః	సౌఖ్యం	హానిః	క్లేశః	తోషః	భీతిః	హానిః	కలహః	కలహః	లాభః	హానిః

ఆనందామృత సిద్ధాది యోగములు.

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	
అశ్వి	మృగ	ఆశ్లే	హస్తా	అనూ	ఉషా	శత	ఆనంద యోగము
౫ హస్తా	౬ శ్ర	౭ అశ్వి	౮ అనూ	౯ పుష్య	౧౦ రే	౧౧ రో	అమృతసిద్ధ యోగము
మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతీ	అమృతాది యోగము
విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉఫ	ఉత్పాత యోగము ౯ గడియలవఱకు
అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్తా	మృత్యు యోగము ౫ గడియలవఱకు
జ్యే	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఘా	చిత్రా	రంధ్ర యోగము ౪ గడియల వఱకు
భర	చిత్రా	ఉషా	ధని	ఉఫ	జ్యేష్ఠా	రేవ	గ్రహజన్మ యోగము ౯ గడియలవఱకు

౩-౮-౧౧ ౨-౭-౧౨ ౫-౧౦-౧౫ ౧-౬-౧౧ ౪-౯-౧౪ సిద్ధతిథి

౧౨ మ	౧౦ విశా	౯ ఆర్ద్రా	౩ మూ	౨ రో	౬ శత	౭ ఆశ్లే	త్రిపుష్కర యోగము
౧౨	౧౧	౫	౩	౬	౮	౯	దగ్ధ యోగము ౬ గడియల వఱకు
మఘా	పుష్య	కృత్తి	మృగ	మూ	రోహి	శ్రవ	యమకంటక యోగము ౭ గడియల వఱకు
పూఫ	ఆశ్లే	అనూ	ఉఫ	లా	స్వాతీ	ధని	

శుభాశుభ తిథివారనక్షత్ర లగ్ననిర్ణయః

నెం	శుభములు	తిథులు	వారములు	నక్షత్రములు	మాసములు	లగ్నములు	శుద్ధులు	యోగ్యకాలము
1	గర్భాధానము	౨, ౩, ౫, ౭ ద్వి, తృ, పం, స ౧౦, ౧౩ ద, త్ర	౨, ౪, ౫ సో, బు, గు ౬ శు	౪, ౫, ౬, ౭, ౮, ౧౨, ౧౩, ౧౪, రో, మృ, ఆ, పున, పుష్య, ఉఫ, హ, చి, ౧౫, ౧౬, ౧౭, ౨౧, ౨౨, ౨౩, ౨౪, స్వా, వి, అనూ, ఉషా, శ్ర, ధ, శ, ౨౬, ౨౭ ఉభా, రే	౧, ౨, ౩, ౫ చై, వై, జ్యే, శ్రా, ౮, ౯, ౧౧ కా, మార్గ, మా ౧౨, ఫాల్గు	౨, ౩, ౪, ౫, వృ, మి, క, సిం ౬, ౭, ౯, ౧౧ క, తు, ధ, కు ౧౨ మీ	౮	భగాగ్వరాత్రి
2	సీమంతము	౨, ౩, ౫, ౭ ద్వి, తృ, పం, స ౧౦, ౧౧ ద, ఏ ౧౩, ౧౫ త్ర, పూ	౧, ౩, ౫ ఆ, మం, గు	౧, ౪, ౫, ౭, ౮, ౧౨, ౧౩, ౧౪, ౧౫, అ, రో, మృ, పున, పు, ఉఫ, హ, చి, స్వా ౧౭, ౧౯, ౨౧, ౨౨, ౨౩, ౨౪, అ, మూ, ఉషా, శ్ర, ధ, శ, ౨౬, ౨౭ ఉభా, రే	౧, ౨, ౩, ౫, చై, వై, జ్యే, శ్రా, ౮, ౯, ౧౧ కా, మార్గ, మా ౧౨ ఫాల్గు	౧, ౯, ౧౨ మే, ధ, మీ	౯	పూర్వాహ్ణము
3	నామకరణము	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౧, ౧౩, ౧౫	౨, ౪, ౫ ౬	౧, ౪, ౭, ౮, ౧౨, ౧౩, ౧౫, ౧౭, ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౬	౧, ౨, ౩, ౧౧, ౧౨	౨, ౪, ౬, ౭, ౯, ౧౨	౮	పూర్వాహ్ణము
4	డోలారోహణము	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౧, ౧౨, ౧౩, ౧౫	౨, ౪, ౫ ౬	౧, ౪, ౫, ౭, ౧౨, ౧౩, ౧౪, ౧౫, ౧౭, ౧౮, ౧౯, ౨౧, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౫, ౮, ౯, ౧౧, ౧౨	౨, ౩, ౪, ౭, ౯, ౧౨	౯	దినమందు
5	అన్నప్రాశనము	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౩, ౧౫	౨, ౪, ౫ ౬	౧, ౪, ౫, ౭, ౮, ౧౨, ౧౩, ౧౪, ౧౫, ౧౭, ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౫, ౮, ౯, ౧౧, ౧౨	౨, ౩, ౪, ౬, ౯, ౧౨	౧౧	పూర్వాహ్ణము
6	కేశఖండనము	౨, ౩, ౫, ౭, ౧౦	౨, ౪, ౫ ౬	౧, ౫, ౭, ౮, ౧౩, ౧౪, ౧౫, ౨౨, ౨౩ ౨౪, ౨౭	౧, ౨, ౩, ౧౧, ౧౨	౨, ౩, ౪, ౬, ౯, ౧౨	౧౦	పూర్వాహ్ణము
7	కర్ణవేధ	౨, ౩, ౫, ౬, ౭, ౧౦, ౧౧, ౧౨ ౧౩	౨, ౪, ౫ ౬	౧, ౫, ౬, ౭, ౮, ౧౩, ౧౪, ౧౫, ౨౦, ౨౨, ౨౩, ౨౬, ౨౭	౧, ౨, ౮, ౯, ౧౧, ౧౨	౨, ౩, ౪, ౭, ౯, ౧౨	౮	దినమందు
8	అక్షరాభ్యాసం	౨, ౩, ౫, ౬, ౭, ౧౦, ౧౧, ౧౨	౨, ౪, ౫ ౬	౧, ౭, ౮, ౧౩, ౧౪, ౧౫, ౧౭, ౨౨, ౨౭	౧, ౨, ౩, ౧౧, ౧౨	౧, ౪, ౧౦, ౭	౮	పూర్వాహ్ణము
9	ఉపనయనం	౨, ౩, ౫, ౧౦	౧, ౨, ౪ ౫, ౬	౧, ౩, ౫, ౭, ౮, ౧౨, ౧౩, ౧౪, ౧౫, ౧౭ ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౧౧, ౧౨	౨, ౩, ౪, ౧౨	౮	పూర్వాహ్ణము
10	వివాహం	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౧, ౧౩	౪, ౫, ౬	౪, ౫, ౧౦, ౧౨, ౧౩, ౧౫, ౧౭, ౧౯, ౨౧, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౧౧, ౧౨	౧, ౨, ౩, ౪, ౫, ౬, ౭, ౮, ౯, ౧౦, ౧౧	౭	పూర్వాహ్ణము రాత్రి
11	యాత్ర	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౧, ౧౩	౨, ౪, ౫ ౬	౧, ౫, ౭, ౮, ౧౩, ౧౭, ౨౨, ౨౩, ౨౭	౧, ౨, ౩, ౫, ౮, ౯, ౧౧, ౧౨	౧, ౨, ౪, ౬, ౯, ౧౦, ౧౨	౦	దివారాత్రములు
12	నూతన వస్త్రధారణం	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౨, ౧౩, ౧౫	౪, ౫, ౬	౧, ౪, ౫, ౭, ౧౨, ౧౩, ౧౪, ౧౫, ౧౭, ౧౯, ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౫, ౮, ౯, ౧౧, ౧౨	౧, ౨, ౩, ౪, ౫, ౬, ౭, ౮, ౯, ౧౦, ౧౧, ౧౨	౦	దివారాత్రములు
13	వ్యాపారప్రారంభం	౨, ౩, ౫, ౭, ౧౦ ౧౧, ౧౩	౨, ౪, ౫ ౬	౧, ౪, ౫, ౮, ౧౦, ౧౨, ౧౩, ౧౭, ౨౧, ౨౨, ౨౪, ౨౬, ౨౭	౧, ౨, ౩, ౫, ౮, ౯, ౧౧, ౧౨	౨, ౪, ౮, ౧౦, ౧౧, ౧౨	౮	పూర్వాహ్ణము రాత్రి
14	గృహప్రవేశం	౨, ౩, ౫, ౯, ౧౦, ౧౧, ౧౫	౪, ౫, ౬	౪, ౫, ౧౨, ౧౪, ౧౭, ౨౧, ౨౩, ౨౪, ౨౬	౨, ౩, ౧౧, ౧౨	౨, ౩, ౬, ౯, ౧౧, ౧౨	౧౨	పూర్వాహ్ణము రాత్రి
15	నిషేకము	౨, ౩, ౫, ౭, ౧౦, ౧౩	౨, ౪, ౫ ౬	౧, ౪, ౧౨, ౧౩, ౧౫, ౧౭, ౧౯, ౨౧, ౨౨, ౨౪, ౨౬, ౨౭	౨, ౩, ౪, ౮, ౯, ౧౧, ౧౨	౨, ౩, ౫, ౬, ౭, ౯, ౧౧, ౧౨	౮	పూర్వరాత్రి

తిథి		తేది		వివరము
౩౦	౧౯	12		శు॥ అమా ... పాంచాంద్రవత్సరాది. చైత్ర శుక్ల ప్రతిపదా. నింబకుసుమ భక్షణం, ప్రపాదానం, ఉమాశివాగ్ని పూజా, చంద్రోదయః, దక్షిణశృంగోన్నతిః, భు౩-౫౬చ౫
౧	౯	13	రశు	శ॥ ద్వి౦-౨౩ కృత్తిక౫-౨౬ ... అశ్విని మే, ... విషువత్పుణ్యకాలః, ఉత్తమ సన్యాదిః, మాససౌభాగ్య వ్రతే, ఆందోళ ౩ యా, అపమా. భు౪-౦౬ ...
౦	౧౦	14		ఆ॥ ... గౌరీపూజా. భు౦-౬చ౨ [భు౦-౧౪చ౧౩
౩	౧౧	15		సో॥ ... మత్స్యజయంతీ, లక్ష్మీపంచమీ, నాగపూజా
౪	౧౨	16	రశు	మం॥ ... అశ్వి ... శుక్ల ... కే, క్రా, భు౦-౨౧చ౪
౫	౧౩	17	బు	బు॥ ... భుం-౬౫చ౫
౬	౧౪	18	శు	గు॥ ... పుష్పకం ... పున, రా, వే. భు౦-౩౭చ౬
౭	౧౫	19		శు॥ ... పుష్య ... క్రా, శ్రీరామనవమీ భు౦-౪౫చ౭
౮	౧౬	20	రశు	శ॥ ... అశ్వి ... పూర్వాభాద్ర ... ధర్మరాజదశమీ, భు౦-౫౩చ౮
౯	౧౭	21	బు	ఆ॥ ... స్మార్తదశమీ, భు౧-౧చ౯
౧౦	౧౮	22	రశు	సో॥ ... వృషభాయనగోర్కః ... శుక్ల ... నాశనద్వాదశీ, వైష్ణవదశమీ, శ్రీగంధపుష్పం, భు౧-౯చ౧౦
౧౧	౧౯	23	రశు	మం॥ ... త్యా, ప్రవ ... అశ్వి ... పూర్వాభాద్ర ... భు౧-౧౭చ౧౧
౧౨	౨౦	24		బు॥ ... అనఘవ్రతం, భు౧-౨౫చ౧౨
౧౩	౨౧	25		గు॥ ... శ్రీరామచంద్రదర్శనం, భు౧-౩౩చ౧౩
౧౪	౨౨	26	రశుబు గుశు	శు॥ ○ పూర్ణిమా ... స్వాతి ... అశ్విని ... పూర్వాభాద్ర ... చిత్రాపౌర్ణమీ, భు౧-౪౧చ౧౪
౧౫	౨౩	27		శ॥ ... శూన్యతిథిః,
౧౬	౨౪	28		ఆ॥ ద్వి౦-౨౩ ... ౧౬ ద్వితీయాతిథిః, అనూ, గ, వే, భు౧-౫౭చ౧౬
౧౭	౨౫	29		సో॥ ... అనూ ... భు౧-౫చ౧౭
౧౮	౨౬	30	రబుశు	మం॥ ... త్యా, ప్రవ ... అశ్వి ... పూర్వాభాద్ర ... కే, భౌమచతుర్థీ, భు౨-౧౩చ౧౮ [కల్పః. భు౨-౧౯చ౧౯
౧౯	౨౭	1		బు॥ ... శ్వేతవరాహ ...
౨౦	౨౮	2		గు॥ ... భు౨-౨౯చ౨౦
౨౧	౨౯	3	రశు	శు॥ ... అశ్వి ... పూర్వాభాద్ర ... గురుప్రవేశః, అనఘవ్రతం, భు౨-౩౭చ౨౧
౨౨	౩౦	4		శ॥ ... భు౨-౪౫చ౨౨
౨౩	౩౧	5	బు	ఆ॥ ... అశ్విని, బు ... భు౨-౫౩చ౨౩
౨౪	౧	6	శు	సో॥ ... పూర్వాభాద్ర ... శుక్ర ... స్మార్తదశమీ, అపమా, భు౩-౧చ౨౪
				[తోబుట్టువైష్ణవదశమీ, భు౩-౯చ౨౫
౨౫	౨	7	రబు	మం॥ ... అశ్వి ... ప్రాప్తి
౨౬	౩	8		బు॥ ... భు౩-౧౭చ౨౬
౨౭	౪	9	శు	గు॥ ... అశ్వి ... పూర్వాభాద్ర ... అశ్వి, శు, వే. మాసశివరాత్రిః. భు౩-౨౫చ౨౭
౨౮	౫	10	రబు	శు॥ ● అమా ... అశ్విని ... పూర్ణజలరథ ... బుధవక్రత్యాగః ... త్రిగ్రహకూటః. భు౩-౩౩చ౨౮

	బు	గు	కే
శు	బరమినే	శుక్ర	శ
రా			

		Date		
[illegible]	[illegible]	11		శు॥ [illegible] చంద్రోదయః-దక్షిణశృంగోన్నతిః [illegible]
౩౦	[illegible]	12	గురు	అ॥ [illegible] పరశురామజయంతీ [illegible]
౩౧	[illegible]	13		సో॥ [illegible] త్రేతాయుగాదిః [illegible]
౧	[illegible]	14	ర	మం॥ [illegible]
[illegible]	౧౦	15	బుశు	బు॥ [illegible]
౩	౧౧	16		గు॥ [illegible]
౪	౧౨	17	ర	శు॥ [illegible]
౫	౧౩	18	శు	శ॥ [illegible] అష్టమీతిథిః [illegible]
౬	౧౪	19	బు	ఆ॥ [illegible]
[illegible]	౧౫	20		సో॥ [illegible]
[illegible]	౧౬	21	రశుశుశ	మం॥ [illegible]
[illegible]	౧౭	22	బు	బు॥ [illegible]
౧౦	౧౮	23	ర	గు॥ [illegible]
౧౧	[illegible]	24	రబుశు	శు॥ [illegible] నృసింహజయంతీ [illegible]
౧౨	౨౦	25		శ॥ [illegible]
౧౩	౨౧	26		ఆ॥ [illegible]
౧౪	౨౨	27	బుశుశు	సో॥ [illegible]
౧౫	౨౩	28	ర	మం॥ [illegible]
౧౬	౨౪	29	బు	బు॥ [illegible]
౧౭	౨౫	30	శు	గు॥ [illegible]
౧౮	౨౬	31	రబుగు	శు॥ [illegible]
[illegible]	౨౭	1	శు	శ॥ [illegible]
౨౦	[illegible]	2	బుశు	ఆ॥ [illegible]
౨౧	[illegible]	3		సో॥ [illegible]
౨౨	౩౦	4	రబు	మం॥ [illegible]
౨౩	౩౧	5	శు	బు॥ [illegible]
౨౪	౧	6	బు	గు॥ [illegible]
౨౫	౨	7	ర	శు॥ [illegible]
౨౬	౩	8	బుశు	శ॥ అమావాస్య [illegible]

౨౭	౪	9	రా కే	కు॥అ॥పు౯౧-౩౩ మృ౪౮-౭ శు౩౯-౪౦ కే౦౩-౭౭౩-౦ జ్యేశ్ఠవృశ్చి, రా, వృ, వృ, షే కేతు౧౭ వృ, గ, కా. మ, రా, ల్ల. భు౩-౪౧౦
౨౮	౫	10	కుజు గు	సో॥ద్వి౪౮-౩౮ ఆర్ద్రా ౪౭-౩౫౦౩౫-౭౭ వా౭౦-౩౬ వి - ౬ శు౩ శు౭౧౧ రో౭ బుధ౦ ప్రా౧౮ స్తమితో బు౩౯ మృ౩మిను, గురుగో పపదం, వ్యాఘ్రకల్కి జయః, కౌస్తుభ౦ వదా౦ దశః, సమ ళ్ళం=తిం భు౩-౫౦౧౩౦
౨౯	౬	11	రకు	మం॥కృ౪౮-౫౯ పున౪-౧౦ వృ౩-౧౧ శై౯-౧౧ ది౧౮-౩౬ అహః౩౭-౨౭ పూ౪౯-౧౭ భ౭ శు౭౩భు ౩-౫౮౦ జా౯ద౧
౩౦	౭	12	బు	బు॥చ౪౯-౨౪ పుష్య౫౧-౩౩ కృ౭-౧౦ ౬ది౯-౫౭ రో౩ బుధ౩౪ పుష్య, రా, వే గౌరీపూజా. భు౪-౭
౩౧	౮	13		గు॥ ౫౧-౭౭ ఆశ్లేష౫-౯ వ్యా౯-౩౬ ౩౦ ది౭౫-౭౯ ఆశ్లేష, శ, క్రా. భు౪-౧౬౩
౩౨	౯	14	రబుకు	శు॥న౫౪-౩౦ మ౫౯-౫౭ హ౭౧-౧౭ ౯-౫౯ ౭ ౩౦ అహః౩౭-౩౧ వృ౩ మి, ర౩౯-౪౭ రో౪ బు౧ ధ౩ శు౧ ౭ వ. వృశ్చికము ఖం-భు౫-౭౪ ౭౪
౧	౧౦	15		శ॥ద౫౮-౩౭ పూఫ౬౦-౮౪ ౧౯-౪౫౬-౩౧ ది౧-౪౫ భు౦-౪౨౫
౨	౧౧	16	బు	ఆ॥ఏ౬౦-౮ పూఫ౫-౩౧ సి౯-౫౪ ౩౦ ౫౩ ది౨౫-౭౪ వ్య౧బుధ౭ అన=వ్యయం. త్రిస్పృక్. భు౦-౧౪౬
౩	౧౨	17	కు	సో॥అ౩-౧౪ ఉఫ౧౧-౪ వ్య౩౧-౩౦ బ౭-౧౪ ౭౨-౩౪ శు౧౦ ఉఫ, కు, క్రా. భు౦-౭౪౮౭
౪	౧౩	18	రకుబు	మం॥త్ర౯-౧౯ హ౧౯ ౪౩౩-౧౯ ౯౨-౫౫ అహః౩౦-౩౩ మృ౪౮౧౦- ౭౩ ఉఫ౪ కు౩ కృ౭ బు౧౭ భు౦-౩౩౮౯
౫	౧౪	19		బు॥చ౧౩-౧౪ చి౪-౫౬ ౩౪-౩౯ ౧౩-౧౪ ౭ ౩౭ భు౦-౪౩౮౯
౬	౧౫	20	బుకు	గు॥పౌ౭-౩౯ స్వా౩౦-౭౨-౩౫-౩౫ ౧౭-౩౯ ౧౩-౪ వృ౩మి, బు౧౦ కృ౧కు౩ కూర్మజయంతీ విద్ధ౧౧౭ సర్వ౧౧౯. ౧౧ గురు వారవ౯౦. భు౦-౫౩౮౧౦
౭	౧	21	ర	శు॥ప్ర౧-౧౨ వి౩౫ ౩౭ వి౩౫-౫౪ బా౭౧-౧౨ రా౧౩-౩౫ అహః౩౯ - ౩౬ ఆర్ద్రా౧ పూర్ణజల=౪౧ - ౧౪ త్రిసూదశీ తిథిః. అనూ, గ, ల్ల. రామలక్ష్మణ౧౨ భు౧-౭౮౧౧
౮	౨	22	బుకు	శ॥ద్వి౭౩-౪౦ అనూ౩-౧౪ సా౩౫-౧౫ తై౭౩-౪౦ రా౭౧-౭౪ వృ౪ బు౪ కృ౭ వృ షే కు౫ శూన్యతిథిః అనూ, స ప్త, శ, వే. అన=వ్యయం. భు౧-౧౩౮౧౭
౯	౩	23	రబు	ఆ॥ద, శి౭౪-౫౪ జ్యేష్ఠ౭-౩౩౩-౪౧౪౮-౫౪ త్యా, పూ॥ కర్కాటకాయనగో౧౯౦- ౫౫ ఆర్ద్రా౧ బు౫౧ చతుర్థీ తిథిః. జ్యే, గ, క్రా. త్రిచంద్రదర్శనం భు౧-౭౭౮౧౩
౧౦	౪	24		సో॥○ పూ౭౪-౫౭ మూ౪౩-౭౫౩౧-౭ ఐ౭౪-౫౩ రా౬-౪౧ శావ్యక మన్వాదిః. కృషి౧౫మా. ఛత్రాదిదానం. [భు౧-౩౩౮౧౪]
౧౧	౫	25	రకుబు గుకు	బ॥ మం॥ప౭౩-౩౬ పూషా౪౩-౩౬ బ్ర౭౭-౩౭ కా౭౩ - ౩౬ ది౭-౭౯ అహః౩౭-౩౯ ఆర్ద్రా౧౭ ౧౧ హ౧ ఆర్ద్రా౧ బు౩౧ కృ౪ కు౧౭ కృ౩ కు౪ తిథిద్వయం. పూ షా, గ, నే. స్వా, కు, ల్ల. భు౧-౪౭౮-౧౫
౧౨	౭౧	26	శ	బు॥ద్వి౭౧-౬ ఉ షా౪౭-౩౯ ౧౩ ౩౫-౭౧-౬౩-౧౭ ౧౯-౩౯ ఆశ్లేష శ౩౭ తృతీయాతిథిః. ఉ షా, కే, వే భు౧-౫౭౮-౧౬
౧౩	౭౨	27	బు	గు॥కృ౧౭-౩౭ శ్ర౪౦-౪౪ శై౧౭-౪౦ ధ౧౭-౩౭ ౧౭ - ౪౭ ఆర్ద్రా౧౩ బు౯ భు౭-౭౮౧౭
౧౪	౭౩	28	రబుకు	శు॥చ౧౩-౧౭ ధ౩౭-౫౭ ౧౦-౩౩ బా౧౩-౧౭ రా౭౭- ౭౦ అహః౩౭-౩౬ ఆర్ద్రా౩౮౪౩-౧౪ ఆర్ద్రా౪ బు౪౭ కృ౪ కు౩౯ ధ, శ, వే. భు౭-౧౭౮౧౯
౧౫	౭౪	29		శ॥పం౯-౪౪౩౪-౩౩ శ్ర౪-౫౭ ఆ ము౫౭-౫౭ తై౯-౪ రా౧౬-౫౭ భు౭-౭౭౮౧౯
౧౬	౭౫	30	బుకు	ఆ॥వ ౭-౭౭ స ప్త౩-౫౯ పూభా ౩౦-౪౩ సౌ౫౦-౧౫౭-౭౭ రా౭౦-౭౯ పున౧బు౧౫ ప్రాగుదితో గురు౭ అర మా. భు౭-౩౭౮౭౦ [౭-౪౭౮౭౧]
౧౭	౭౬	1	కు	సో॥అ౫౦-౫౬ ఉ భా౭౬-౩౪ రో౪౭-౩౭ బా౭౩-౧౭ రా౭౧ - ౫౫ రో౧ కు౩౧ ఉ భా, కు, వే. త్రిలోచనపూజా. భు
౧౮	౭౭	2	రకుబు	మం॥న౪౩-౫౭ రే౭౭-౭౪ అతి౩౫-౭ తై౧౭ - ౧ త్యా, పూ॥అహః౩౭-౩౪ ఆర్ద్రా౪౭౧౪-౭౧హ౭కు౧౦ పున౭ బు౧ భు౭-౫౧౮౭౭
౧౯	౭౮	3	బు	బు॥ద౩౯-౩ అశ్వి౧౯-౭౪ సు౭౭-౩౭ వ౧౧-౦౭౯-౪ రా౯-౭౪ పున౩ బు౫౯ భు౩-౧౮౭౩
౨౦	౭౯	4	కు	గు॥ఏ౩౭-౩౧ భ౧౪-౪౬ ధృ౭౦-౩౦ బ౫-౧౭ రా౧౦-౪౦ రో౭ కు౭౩ సర్వ౧౯. భు౩-౧౧౮౭౪
౨౧	౩౦	5	రబు	శు॥ద్వా౭౭-౪౦ కృ౧౧-౪ శూ౧౩-౫౩ కౌం-౫౧౭౧౭-౩౯ అహః౩౭-౩౧ పున౧ పూర్ణజల=౪౪౫- ౭౬ పున౪ కి౭౧ బుర వజ్యే, గ, ల్ల. భు౩-౭౧౮౭౫
౨౨	౩౧	6		శ॥త్ర౭౩-౩౭ రో౯-౭౪ గం౭-౫౩ గ౭౩-౩౭ ది౭౩-౪ తిథిద్వయం. అన=వ్యయం. మాసశివరాత్రిః. భు౩-౩౧౮౭౬
౨౩	౧	7	బుకు	ఆ॥చ, శి౭౦-౩౦ మృ౭-౫౯ వృ౭-౩౭ ధృ౫౫-౩౬ శ౭౦-౩౦ ది౭౯-౫౧ పు వ్య౧ బు౩ రో౩ కు౧౪ అమావాస్యా తిథిః. మృ, కే, క్రా. భు౩-౪౧౮౭౭ [అమాసోమవ్రతం త్రిగహాకూటః. భు౩-౫౧౮౭౮]
౨౪	౨	8	కు	సో॥● అమా౧౯-౩౭ ఆర్ద్రా౭-౩౭ వ్యా౫౪-౪౬ నా౧౯-౩౭ రో౫-౭౧ హ౩ కు ౪౩ వటసావిత్రీ, పద్మకయో,

		కు కే	బు గు
	కు౧౧ వృ షే, కు, క్రు; కు౧కృ శ్చి రాహుః		శ
	వృష భే కేతు; బు౧౭ శక్ర, బుధః		
	రా		కు


౨౫	3	9	రబుగు	శు॥ మం॥ [illegible] పుష్య [illegible] ఆర్ద్రాప్రవేశం [illegible]
౨౬	౪	10		బు॥ [illegible] పుష్య [illegible]
౨౭	౫	11	బు	శు॥ [illegible] పుష్య [illegible] తిథిః [illegible]
౨౮	–	12	రశు	శు॥ [illegible]
౨౯	౭	13	బు	శ॥ [illegible] పుష్య [illegible] పంచమీతిథిః. స్కందషష్ఠీ. [illegible] కుమారషష్ఠీ [illegible]
౩౦	౮	14	రబు	ఆ॥ [illegible]
౩౧	–	15	బుశు	సో॥ [illegible] మహిషాసురమర్దినీపూజా. [illegible]
౧	౧౦	16	ర	మం॥ [illegible]
౨	౧౧	17	బు	బు॥ [illegible]
౩	౧౨	18	శు	శు॥ [illegible] చాతుర్మాస్యాదిః [illegible]
౪	౧౩	19	రబు	శు॥ [illegible] పుష్య [illegible] చాతుర్మాస్యవ్రతం. గోపద్మవ్రతం సర్వేషాం. [illegible]
౫	౧౪	20	శు	శ॥ [illegible]
౬	౧౫	21	బుశు	ఆ॥ [illegible]
౭	౧౬	22		సో॥ [illegible]
౮	౧౭	23	రబు	మం॥ ○ పూర్ణిమా [illegible] వ్యాసపూజా. [illegible]
౯	౧౮	24	శుశ	బు॥ [illegible]
౧౦	౧౯	25	రబుగు	గు॥ [illegible]
౧౧	౨౦	26	రశుబు	శు॥ [illegible] పుష్య [illegible]
౧౨	౨౧	27	బు	శ॥ [illegible]
౧౩	౨౨	28		ఆ॥ [illegible]
౧౪	౨౩	29	శు	సో॥ [illegible]
౧౫	౨౪	30	రబు	మం॥ [illegible] పుష్య [illegible] సావర్ణిక మన్వాదిః. [illegible]
౧౬	౨౫	31		బు॥ [illegible]
౧౭	౨౬	1	శుశు	గు॥ [illegible]
౧౮	౨౭	2	రబు	శు॥ [illegible]
౧౯	౨౮	3		శ॥ [illegible]
౨౦	౨౯	4	శు	ఆ॥ [illegible]
౨౧	౩౦	5		సో॥ [illegible] రాత్రిః. [illegible]
౨౨	౩౧	6	రబు	మం॥ ● అమావాస్య [illegible]

A Magic Cure for Scorpion Sting.

సర్వవృశ్చిక విష సంజీవిని (రిజస్టర్డు) (48)

గుణము లేదని రుజువు చేయువారలకు రూ. 100 ఇనాం.

సీ. మీయూరఁ దేళ్లున్న వేళ యున్నను వినలేదా, తేలుగఱచినాఁడు విందు రెవరు?
మందుదానికిలేదె? మందులనూటికి, స్వల్ప సాకశ నేల యిటులఁ
జెప్పెదు? మందు పిచ్చిదిగా కెవ్వ నరుల్ స్వ, పలుకుతే నొకయింతి పాపమేమొ
ఒకటి యట్లుండిన నుండు నన్నియును నట్లు, యుండునె మిన్నయై యున్న దొకటి
తే. గీ. చెన్నపురమున సర్వవృశ్చికవిషహరం యాగము ధనలక్ష్మికంపెని యందు మందు
వెలయు యర్థగాప్యము రెంటి వేఁగనీఁగి బోస్టునుఖర్చు లేదని నీ బుద్ధిఁ గనుమ.



శా. తేలేగా పఱుల్,
సునకముల్ తీవ్రంబుగాఁదాకినన్
ఏలా భీతినిఁ జెంద మందుఁ
గలవా రింటింట మందుండినన్,
మేతాసంచున బెద్ద లాడుదురు
నమ్మింపంగ లాభంబె నా
కేలా పిచ్చియడంచి తీసికొనుమా
యిష్టార్థముల్ సేయుటన్.

ఇది ప్రతిగృహంబునకుం దుండ వలసినముఖ్యౌషధము. ఆంగ్ల, యూనాని, దేశీయవైద్యులచే పొగడ్త గాంచబడి యున్నది. ఎన్ని దినము లుంచినను మందుగుణము మారదు. తేలునకు మాత్రమే గాక ఎలుక, కుక్క, పాము, జెఱ్ఱి, మొదలగు విషజంతువుల కాటులకు నుపయోగింప వచ్చును. ఒకసారి పరీక్షించిన మీకే తెలియగలదు.

వెల ప్యాకెట్ 1-కి	**0-8-0**
పోస్టేజి	**0-3-0**
1 డజను ప్యాకెట్లు వెల	**5-0-0**

పోస్టేజి వేఱు. ఒకేసారి 2 ప్యాకెట్లు తెప్పించుకొనువారికి పోస్టేజి ఇనాం వర్తకులకు 100-కి 25 రూపాయలు కమీషను నివ్వబడును.

చిరునామా:—

ధనలక్ష్మి కంపెని,
1/6 వెంకటేశ మేస్త్రి వీథి,
సాహుకారుపేటపోస్టు,
మద్రాసు

౨౩	౧	7	శుశు	శు॥బు॥ ప్ర౮-౪౦ ఆశ్లేష౩౨-౯ వ్య౧౨-౩౦ కిం౧౭-౪౮ది౨-౫౫ చిరశు౫పున౨శు౩ ఆశ్లే,ర,క్రా. భు౩-౫౧వ౨౯
౨౪	౨	8		గు॥ద్వి౫౧-౩౩ మ౩౬-౩౨వ౧౧-౪౮ బా౨౦-౬ది౪-౨౫రా౨౬-౨౫ త్యా, ప్ర౪-౨౧ చంద్రోదయః. ఉత్తరశృంగోన్నతిః. భు ౪-౨ చ ౩౦ [భు౪-౧౨ జిలకాజ్ చ౧
౨౫	౩	9	రశు	శు॥తృ౫౫-౨౭-పూఫ౪౧-౪౭ప౧౧-౫౯ తై౨౩-౩౦ శేష:౨-౩౮ అహః౩౧-౫౦ ఆశ్లే౩౪౮-౪౬ పున౩శు౫౦
౨౬	౪	10	గు	శ॥చ౬౦-౦ఉఫ౪౭-౪౮శి౧౨-౫౦-వ౨౭-౪౭ది౧-౩౫ ఆర్ద్రా౩గు౧౮ దూర్వాగణపతివ్రతం. త్రిద్యుస్పృక్. భు ౪-౨౩ చ ౨
౨౭	౫	11	రాకే	ఆ॥చ౦-౭హ౫౪-౧౬సి౧౪-౧౩భ౦-౭ది౧౧-౪జ్యే౩ రాహుఃపృ౧కే౭ నాగపూజా. భు౪-౩౪ చ౩
౨౮	౬	12	శుశు	సో॥పం౫-౯చి౬౦-౦సా౧౫-౫౦బా౫-౯ది౧౬-౨౬స్వా౧శు౪౧పున౪కర్కా,శు౩౬అనూ,శు,ల్ల. భు౪-౪౫చ౪
౨౯	౭	13	రబు	మం॥ష౧౦-౯చి౦-౪౫శు౧౭-౨౦తై౧౦-౯ది౧౬-౧౧ అహః౩౧-౪౪ ఆశ్లే౪౧౭-౪౬ బుధవక్రారంభః ౫౪. భు ౪-౫౫ చ ౫
౩౦	౮	14		బు॥స౧౪-౪౧స్వా౬-౫౩శు౧౮-౨౮వ౧౪-౪౧ది౨౨-౮స్వా,శు,క్రా. అనధ్యయం. భు౫-౬ చ౬
౩౧	౯	15	శు	గు॥అ౧౮-౨౪వి౧౨-౧౩బ్ర౧౮-౫౮బ౧౮-౨౪ది౨౨-౫౬పుష్య౧శు౨౨ భు౫-౧౬చ౭
౩౨	౧౦	16	ర	శు॥న౨౧-౫అనూ౧౬-౩౪ఐం౧౮-౩౯కౌ౨౧-౫ది౩౧-౧౨అహః౩౧-౩౬మ౧సిం, అర్ధజల=౪౪౬-౨౪ దశమీతిథిః అనూ,స,ప్త,ర,వే.ఉషా,ర,ల్ల. హరిపదపుణ్యకాలః. కృతయుగాంతః. వరలక్ష్మీవ్రతం. భు౫-౨౭చ౮
౧	౧౧	17	బు	శ॥ద౨౨-౩౩జ్యే౧౯-౪౫వై౧౭-౨౫౨౨-౩౩ త్యా,పూ॥ పశ్చాదస్తమితో బుధః౬ శూన్యతిథిః. జ్యే,రా,క్రా. భు ౦-౩ చ ౯ [సర్వ౧౧శీ. భు౦-౧౪చ౧౦
౨	౧౨	18	శుశు	ఆ॥ఏ౨౨-౪౧మూ౨౧-౪౦వి౧౫-౬భ౨౨-౪౧ది౧౭-౩౨రా౧౪-౨౫స్వా౨శు౧ పుష్య౨శు౮ ఏకాదశీతిథిః.
౩	౧౩	19	శ	సో॥ద్వా౨౧-౩౭పూషా౨౨-౨౨ప్రీ౧౧-౫౦బా౨౧-౩౭రా౧౦-౪౨ఆశ్లే౪౪౧ తిథిద్వయం. దామోదర ౧౨శీ. భు౦-౨౫చ౧౧
౪	౧౪	20	గబుశు	మం॥త్ర౧౯-౨౧ఉషా౨౧-౫౪ఆయు౭. ౩౫తై౧౯-౨౧రా౦-౯అహః౩౧-౩౦మ౨౪౧౪-౪౩పూఫ౧వ,బు౨౮ పుష్య౩శు౫౪చతుర్దశీతిథిః. ఉషా,కే, వే.వరాహజయంతీ. అనధ్యయః. భు౦-౩౬చ౧౨
౫	౧౫	21		బు॥చ,శీ౧౬-౦శ్ర౨౦-౨౩సౌ౨-౨౮శో౫౪-౬వ౧౬-౦ది౨౯-౫౯శ్రీ,ర,వే. సర్పబలిః. ఆశ్వలాయనోపాకర్మ. శ్రీ చంద్రదర్శనం. భు౦-౪౬చ౧౩ [ఆపస్తంబోపాకర్మ. రక్షాబంధనం. భు౦-౫౭ చ౧౪
౬	౧౬	22		గు॥◯పూ౧౧-౪౬ధ౧౭-౫౮అతి౫౦-౨బ౧౧-౪౬రా౩-౩౪ధ,శ,వే. అగస్త్యోదయః. హయగ్రీవోత్పత్తిః.
౭	౧౭	23	రశుశు	శు॥ప్ర౬-౪౬శ౧౪-౫౦సు౪౨-౫౯కౌ౬-౪౬ది౨౯-౫౧అహః౩౧-౨౪మ౩౪౪౨-౪౦స్వా౩శు౭౨౧పుష్య౪శు౪౦ శ,శు,వే. అశూన్యశయనవ్రతం. భు౧-౭ చ౧౫
౮	౧౮	24		శ॥ద్వి౧-౧౧శృతి౫౪-౨పూభా౧౧-౮ధృ౩౫-౨౪గ౧-౧౧రా౨-౯అవమా. భు౧-౧౮చ౧౬
౯	౧౯	25	రబు	ఆ॥చ౪౯-౬ఉభా౭-౬శూ౨౭-౫౪బ౨౨-౯రా౩-౪౦ కన్యాయనగోర్మా కర్కా౫౦-౨౦మరవ, బు౪సంకటగణేశవ్రతం. భు౧-౨౮చ౧౭
౧౦	౨౦	26	గు	సో॥పం౪౨-౫౮రే౨-౫౫అశ్వ౫౫-౫౧౦౨౧-౧౨కౌ౧౬-౨రా౧౮-౮ఆశ్లే౧శు౨౫భు౧-౩౯చ౧౮ [౪౧౦-౩భ,సప్త,ర,వే.బు౧-౫౦చ౧౯
౧౧	౨౧	27	ర	మం॥ష౩౭-౪భ౫౪-౫౬వృ౧౨-౩౫గ౧౦-౧ది౨౧-౧౩అహః౩౧-౧౮మ౪
౧౨	౨౨	28	శుగు	బు॥స౩౧-౩౫కృ౫౧-౩౪ధృ౫-౧౮ వ్యా౫౩-౫ భ౪-౨౦ ది౨౩-౧౫స్వా౪శు:౩౬ఆర్ద్రా౪గురుః౧౦స్మార్త శ్రీకృష్ణజన్మాష్టమీ భు౨-౧చ౨౦ [జయంతీ.భు౨-౧౧చ౨౧
౧౩	౨౩	29	శుశ	గు॥అ౨౬-౪౩రో౪౮-౫౨హ౫౨-౩కౌ౨౬-౪౩ది౨౯-౪౬ ఆశ్లే౨శు౧౦ ప్రాగుదితశ్శని:౪౦ వైష్ణవ శ్రీ కృష్ణ
౧౪	౨౪	30	రబు	శు॥న౨౨-౩౭మృ౪౭-౨౪౪౬-౨౫౨౨-౩౭ది౨-౨౬అహః౩౧-౧౦ పూఫ౧పూర్ణజల=౪౩౭-౨౩మ౩వ, బుధః౫౬తిథిద్వయం. మృ,కే,క్రా. శ్ర,ర,ల్ల. భు౨-౨౨చ౨౨
౧౫	౨౫	31	శు	శ॥ద౯-౨౯ఆర్ద్రా౪౬-౧౧సి౪౧-౩౨భ౯-౨౯ది౭-౪౪ఆశ్లే౩శు౫౪ ఏకాదశీతిథిః. భు౨-౩౨చ౨౩
౧౬	౨౬	1		ఆ॥ఏ౧౭-౨౪పున౪౬-౨౭వ్య౩౭-౩౬బా౧౭-౨౪ది౧౬-౯సర్వ౧౧శీ. భు౨-౪౩చ౨౪
౧౭	౨౭	2	శుబు	సో॥ద్వా౧౬-౩౩పుష్య౪౭-౫౫౪౩౪-౩౯తై౧౬-౩౩౭౬-౫౬వి౧శు౪౪ ప్రాగుదితో బుధః౨పుష్య,రా,వే. జ్యే,శు,ల్ల. భు౨-౫౩చ౨౫ [శ,క్రా. అనధ్యయం. మాసశివరాత్రిః భు౩-౪చ౨౬
౧౮	౨౮	3	రశు	మం॥త్ర౧౬-౫౭ఆశ్లే౫౦-౩౯ష౩౨-౪౨౪౧౬ - ౫౭ది౨౧-౨౨అహః౩౧-౩ పూఫ౨౪౪-౧౦ఆశ్లే౪శు౩౮ఆశ్లే,
౧౯	౨౯	4		బు॥చ,శీ౧౮-౪౨మ౫౪ - ౩౬శి౩౧-౪౧శ౧౮ - ౪౨ది౨౨ - ౩౭ అమావాస్యాతిథిః. అగ్నిసావర్ణికమన్వాదిః. భు౩-౧౫చ౨౭ [క్రా. త్రిగ్రహకూటః. భు౩-౨౬చ౨౮
౨౦	౩౦	5	బు	గు॥⬤అమా౨౧-౩౪పూఫ౫౯-౩౮శి౩౧-౩౯నా౨౧-౩౪ది౧౬-౧౭ బుధవక్రత్యాగ౨౬ శూన్యతిథిః. పూఫ,ర

Side labels: సింహ ౨ (row 9–10); సింహ ౩ / ౩౩ (rows 13–14); పూర్వా ౨ / సింహ (rows 16–17); మఖ ౨ (rows 21–22); పూర్వ ౨ / సింహ ౩౩ (rows 2–4).

		శ	గు
	శు౫ కర్కా, శుక్రః		శుశ
			బు
	రా	శు	

అమృతాంజనము ఎటువంటి తలనొప్పులనుగాని ఒంటి తలనొప్పులనుగాని, తక్షణము మాన్పును.

౨౧	౧	6	రశు	శు॥శు॥ప్రతి౫-౨౪ఉత్తర౬-౧౦సా౩౪-౧౯ బ౨౫-౫౪ కిం౧౯-౫౩ అహః౩౦-౫౩ పూర్వ౩౪౩౦-౭౯ మ౧సిం, శు౨౨ ప్రతిపత్తిథిః. చంద్రోదయః. ఉత్తరఖ్యం-తిః. భు౩-౩౭చ౨౯
౨౨	౨	7	శు	శ॥ద్వి౩౦-౧౧ఉఫ౫-౧౯శు౩౩-౩౪వా౩౦-౧౧ది౧౮-౪౩వి౧శు౪౦ సు౩-౪౬ జిల హోజ్ చ౧
౨౩	౩	8		ఆ॥తృ౩౫-౧౭హ౧౧-౫౩సు౩౫-౪ తై౨-౪౪రా౩-౧౬తా సరువ్యాని. బలభద్రజయంతీ సామవేద్యుపాకర్మ షోడశోమాప్రతం. హరితాళికావ్రతం. భు౩-౫౭ [స్తి. శివా చతుర్థి. భు౪-౧౧౩
౨౪	౪	9	రసు	సో॥చ౪౦-౨౧వి౧౯-౨౫చ౬-౩౫వ౭-౫౧రా౩-౬అహః౩౦-౪౬ పూర్వ౪౫౬-౧౫వినాయకచవితి
౨౫	౫	10	బు	మం॥పం౪౪-౫౦స్వా౨౪-౩౭౧౦౫-౧౧ ౧౧ ౪౬రా౯-౧౦వ౪యు, బు౫౬-౧ఋషిపంచమి. భు౪-౧౮చ౪
౨౬	౬	11	శు	బు॥ష౪౮-౪౦వి౩౦-౯తై౩౧౯ ౧౯౧౬-౫౩రా౧-౧౭మ౩మ౪౧, శుక్ర కన్యాదర్శనం సూర్యషష్ఠి. భు౪-౯౯౫ [సు౪-౩౯౬
౨౭	౭	12	శు	గు॥స౫౧-౩౭అనూ౩౪-౪౬వి౩౧-౭౫౦-౧౧౨౧-౫౧౩౪ అనూ, స ప్త, వే. అముక్తాభరణ సప్తమి
౨౮	౮	13	ర	శు॥అ౫౩-౯జ్యే౩౮-౧౩ప్రీ౩౭-౧౪౯-౩తాత్యా, పూ॥అహః౩౦-౪౦ఉఫ౧౭౪౧౯ ౫౫జ్యే, గా, క్రా ధ, గ, ల. జ్యేష్ఠాష్టమి. భు౪-౪౯చ౭ [౪-౫౯చ౮
౨౯	౯	14	బుశు	శ॥న౫౩-౬మూ౪౦-౨౬ఆయు౩౪-౫౪బా౩-౧౭రా౫-౩ పూర్వ౧బు౫౬మ౪శు౩౧ కేదారనవమి. భు
౩౦	౧౦	15	శ	ఆ॥ద౫౯-౨౮పూషా౪౧-౩సౌ౩౦-౪౮తై౯-౫౭౪-౪౯వ౧సిం, శ౪౦ అనూ, శ, ల. భు౫-౯౯
౩౧	౧౧	16	ర	సో॥ఏ౫౦-౧౮ఉషా౪౧-౧౦శో౭-౪౧౨౦-౯౭౧-౧౯రా౦-౧౭అహః౩౦-౩౦ఉఫ౭కన్యా, ౪౬-౫౮ ఉషా, శ, వే. పరివర్తన౧౫. సర్వ౧౫. భు౫-౧౦౦
౧	౧౨	17	శుశు	మం॥ద్వా౪౭-౩౯౩౯-౫౮అతి౧౦-౪౪బ౧౮-౪౦౫౫౧-౧౫౪ వృశ్చి, శు ౪౭పూర్వ౧శు౧౩శ్రే, శ, వే. వ. దశితిను ఖా. వామనజయంతి ౧౫. శ్రవణ౧౫. భు౦-౩చ౦౧
౨	౧౩	18	బుశు	బు॥త్ర౪౯-౫౩ధ౩౭-౩౮సు౧౬-౫౬౫౧౪-౫౮రా౪-౧౬త్యా, ౩-౪౮ పూర్వ౭బు౭౬పు౧౪శు౨౯ధ, స ప్త, శు, వే. భు౦-౧౩చ౦౧
౩	౧౪	19	శు	గు॥చ౫౩౭-౫౪శ౩౪-౩౬ధృ౧౦-౨౭౧౦-౨౫౯-౧౩పూర్వ౭శు౫౫ అనంతచతుర్దశీ. భు౦-౨౩చ౦౩
౪	౧౫	20	ర	శు॥ ◯ పూ౩౨-౨౮పూభా౩౧-౧౩౨౭-౩౪భ౫-౧౩రా౭౩ అహః౩౦-౨౪ఉఫ౩౧౧-౩౬సావిత్రీపూజా. భు౦-౩౪చ౦౪ [౧౦ధ. భు౦-౪౪చ౦౫
౫	౧౬	21	బు	బా॥శ॥ప్ర౨౬-౩౬ఉభా౨౭-౨వృ౪౮-౧౯౨౬-౩౬రా౪-౩౫త్యా, ప్ర౩-౪౩ పూర్వ౭బు౧౨ మహాలయారంభః
౬	౧౭	22	శుశు	ఆ॥ద్వి౨౦-౩౧రే౨౧-౫౩ధృ౪౦-౩౪౨౦-౩౧త్యా, పూ॥అ౧౧శు౫౫పూర్వ౩శు౩౭తిథిద్వయం. రే, ర, వే. మూ, శు, ల. బృహద్గౌరీవ్రతం. భు౦-౫౪చ౦౬
౭	౧౮	23	రబు	సో॥తృ౧౪-౧౬అశ్వి౧౮-౪౨వ్యా౩౨-౫౨౧౪-౨౬౭౯-౨౪౭౧౦-౫౧ అహః౩౦-౧౬ ఉఫ౪౧౩౫-౪౮ పూర్వ౪బు౪౮చతుర్థీతిథిః. కజ్జలీ, బహుళా, భరణీమహాలయః. భు౧-౫చ౦౭
౮	౧౯	24		మం॥చ౮-౩౬భ౧౪-౪౮హ౨౫-౩౬బా౮-౩౬రా౧౯-౪౯ భ, శు, వే. భానుసప్తమీ. భు౧-౧౫చ౦౮
౯	౨౦	25	రశు	బు॥ప౩-౧౧ష ష్ఠి౫౫-౧౧కృ౧౧-౧౯చ౧-౨౧ తై౩-౧౧ ౧౯౧-౧౩తులాయామగో౪౧-౩ పూర్వ౪శు౯౭అష్టమీ. భు౧-౨౫చ౦౯
౧౦	౨౧	26	రబు	గు॥స౫౪-౧౮రో౮-౨౬౭౧౧-౪౪౭-౨౦౭౧ ౫౭అహః౩౦-౬౯ ౧౯ =౪౫-౩౨ఉఫ౧బు౫౪, ర, ల. గజగౌరీ, వ్యతీపాతమహాలయః. భు౧-౩౬చ౧౦ [మధ్యాష్టమి. భు౧-౪౬చ౧౧
౧౧	౨౨	27	శు	శు॥అ౫౧-౧౩మృ౬-౨౨వ్య౫-౫౪బా౨౨-౪౭౨౬-౫౯అనూ౨శు౩౯మృ, శ్రే, శా. సూర్యసౌవర్ణ కమవ్యాని.
౧౨	౨౩	28	బుశు	శ॥న౪౯-౧౩ఆర్ద్రా౫-౧౬వం-౪౫ప౫౫-౪౭తై౨౦-౧౩రా౫-౧౩ఉఫ౭కన్యా, బు౭౬ఉఫ౧శు౧భు౧-౫౬
౧౩	౨౪	29		ఆ॥ద౪౮-౨౬పున౫-౧౫౫౫౩-౧౫౭౧౮-౫౦౭౫-౩౯భు౨-౭చ౨౩ [చ౨
౧౪	౨౫	30	రబుశు	సో॥ఏ౪౮-౫౫పుష్య౬-౨౭౫౦-౫౮బ౧౯-౪౦౭౯-౪౫అహః౩౦-౦హ౨౮౨౨-౫౦ ఉఫ౩ బు౩౬ ఉఫ కన్యా, శు౪౩ పుష్య, రా, వే. సర్వ౧౫ భు౨-౧౭చ౨౪ [యః. భు౨-౨౭చ౨౫
౧౫	౨౬	1		మం॥ద్వా౫౦-౪౦ఆశ్లే౯-౫౪సా౪౯-౪౩కౌ౧౯-౪౭రా౧౦-౪౬ఆశ్లే, స ప్త, శు, వే. వ. దశితిపిత్య, రయతిమహాల
౧౬	౨౭	2	శుబు	బు॥త్ర౫౩-౩౮మ౧౨-౩౩శు౪౯-౨౦౯౨౯౦ రా౪-౧౪అనూ౩శు ౯ ఉఫ౪బు౪౦మ, శ, కా. కలియుగాదిః. భు ౨-౩౮చ౨౬ [శస్త్రహతమహాలయః. అనత్రయం. మాసశివరాత్రిః. భు౨-౪౮చ౨౭
౧౭	౨౮	3	రశు	గు॥చ, శి౫౭-౩౮పూఫ౧౭-౨౧శు౪౯-౪౪భ౨౫-౩౮రా౭-౧౪అహః౬౯-౫౦హ౩౧౪౫-౪౨ఉఫ౩శు౧౫వి
౧౮	౨౯	4	బు	శు॥ ● అమా౬౦-౦ఉఫ౨౩-౩బ్ర౫౦-౪౭చ౩౦-౧౦౧౬-౨౫హ౧బు౪౪త్రిద్యుస్పృక్. భు౨-౫౮చ౨౮
౧౯	౩౦	5	బు	శ॥ ● అమా౨-౨౪హ౨౯-౨౦ఐం౫౨-౧౧నా౨-౨౪రా౨౧-౪౨పాగ స్తమి తో బు౨౫హ, ర, క్రా. దౌహిత్రకృత మహాలయః. చాతుర్మాస్య సమాప్తిః. భు౩-౯చ౨౯

	శ	గు
శు౧-౨౬, శుశు		
బ౧౫, బుధః		
౬౧౧క, శుక్రః		బుశుశ
సు౧౧సిం, శిశః		
శు రా		

అమృతాంజనము తలనొప్పులకు తగినమందు

౨౦	౧	6	బుశు	శు॥ఆ-ప్ర ౭-౩౫చి౩౫-౫౩ హై౫౩-౩౯బ౭-౩౫రా౨౧-౩౨హ౨ బుధరఉ ఫరశుభనవరాత్రారంభః. చంద్రోదయః, ఉత్తరశ్యం=తిః భు౩-౧౯చ౩౦ [నూరశు౧౫భు౩-౨౯మొహరంచ౧
౨౧	౨	7	రశు	సో॥ద్వి౧౨-౪౬స్వార౨-౧౦౬౫౪-౪౯కా౧౨-౪౬రా౨౭-౪౨త్యా,ప్ర౪-౨౩ అహ౯-౪౮హ౪౮-౭ అ
౨౨	౩	8	బుశు	మం॥తృ౧౭-౨౮౪౭-౫౪ప్రే౫౫-౩౦౫౧౭-౨౮శేష౧-౫౩రా౨౮-౫౫త్యా,ప్ర౪ - ౧౯హ౩బుధరహా౧శు౪౭చతుర్థీతిథిః, భు౩-౪౦చ౨ [భు౩-౫౦చ౩
౨౩	౪	9		బు॥చ౨౧-౨౪అనూ౫౭-౪౪ఆయు౫౫-౨౬భ౨౧-౨౪శేష౩- ౧౬సూన్యతిధిః,అనూ,శు, క్రా, ఉపాంగలలితా
౨౪	౫	10	రబు	గు॥పం౨౪-౧౭జ్యే౫౬-౨౯సౌ౫౪-౩౦బా౨౪-౧౭బి౭-౩౬అహ౨౯-౩౩చి౧పూర్ణజల=౨౩౦ - ౯హ ౪బు౪౪పంచమీతిథిః, జ్యే, సౌ, క్రా, పూభా, ర, నాగపూజా, భు౪-౧చ౪
౨౫	౬	11	శుశు	శు॥ష౨౫-౫౫మూ౫౮-౫౫శో౫౨-౩౬ తై౨౫-౫౫రా౨౫-౧౪ త్యా,ప్ర౪ - ౧౦జ్యే౧శు౫౫హ౨శు౨౮పూష, శు, సరస్వతీపూజా, భు౪-౧౧౫ [౪-౨౧చ౬
౨౬	౭	12	బు	శ॥స౨౬-౧౭పూషా౨౦-౦అతి౪౯-౩౯వ౨౬-౧౭బి ౨౩-౨౫చి౧బుధం భద్రకాళీపూజా, అన=ద్వయం, భు
౨౭	౮	13	రరాకే	ఆ॥అ౨౫-౨౪పూషా౦-౧౧సు౪౫-౪౫బ౨౫-౨౪బి౭౦-౧౨అహ౯-౨౬చి౪౧౫౧-౪౩ జ్యే౨రాహుః కేరకే౧అభి,కీ,వే,ధ,కే భు౪-౩౧చ౭ [మన్వాదిః,హోమబలిః,భు౪-౪౧చ౮
౨౮	౯	14	బుశు	సో॥న౩-౧౭ఉషా౦-౧౪శి౮-౫౬ధృ౪౦-౫౯కా౩-౧౭బి౦-౩చి౨బు౩౪హ౩శు క్రి,శ,వే,స్వారోచిమ
౨౯	౧౦	15		మం॥ద౦-౮ధ౫౭-౭౫౩౫-౧౯౯౦-౮బి౮-౪౯తిథిద్వయం,సోపపదం,విజయదశమి, శమీపూజా, రాజపట్టాభిషేకః,భు౪-౫౨చ [౧౧శి,భు౫-౨చ౧౦
౩౦	౧౧	16	శుబుశు	బు॥ఏ౭౬-౩శ౫౪-౧౭౯౨౮-౫౭ధ౧౬-౩బి౧౪-౧౬జ్యే౨శు౩౫-చి౩శు,బు౨౮హ౪శు౫౦ద్వాదశీతిథిః, సర్వ
౧	౧౨	17	రశ	గు॥ద్వా౧౧-౧౨పూభా౫౦-౪౮వృ౨౨-౦బా౧౧-౧౧౯-౨౧అహ౨౯-౧౯చి౩శు,శ౧౨-౫౩మ౨శ౫౧పూభా,గ,వే,విషువత్,గోపద్మ౨శి,భు౫-౧౩చ౧౧ [౦-౯చ౧౨
౨	౧౩	18	బుబు	శు॥త్ర౫-౫౫వ,శి౫౪-౧౩ఉభా౭౬-౫౪వృ౧౪-౩౫ హై౫-౫౫౨౧౩-౧౪చిబు౨౦ ప్రాగస్తమితశ్శుక్రః౫ భు
౩	౧౪	19	శు	శ॥◯పూ౫౩-౫౯రే౪౭-౪౫వ్యా౬-౫౪హ౫౭-౧౦ధ౭౬-౫౮బి౪-౪౯చిశు౩౧కౌముదీ,భు౦-౨౦చ౧౩
౪	౧౫	20	రబు	ఆ॥ప్ర౭-౫౯అశ్వి౩౮-౩౩హ౫౧-౧౬బా౧౦-౫౮రా౦-౬అహ౯-౯చిర౩౩-౩౮ స్వా ౧ బు ౧౨ భు౦-౩౦చ౧౪
౫	౧౬	21	శు	సో॥ద్వి౪౨-౧౩భ౩౪-౩౩సి౩-౪౧ హై౧౫-౬౦-౫౭ జ్యే౩శు౧౪భ,సప్త,శ,వే,భుం-౪౧చ౧౫ [౦-౫౧చ౧౬
౬	౧౭	22	బుశు	మం॥తృ౩౬-౫౩కృ౩౦-౫౭వ్య౩౬-౧౯౯-౩౩బి౨-౪౫స్వా౨బు౫ చి ౨ శు౧౨ చంద్రోదయోమావ్రతం, భు
౭	౧౮	23	రబు	బు॥చ౩౨-౮౧౨౨౫౪౯-౩౮౪-౩౦బి౮-౫౬౯౧౨-౨౦అహ౯-౩స్వా౧నిర్గల= రశ౩-౫౯స్వా ౩బు౫రో, మే, క్రా, ఉభా, ర, భు౧-౨చ౧౭
౮	౧౯	24	శు	గు॥పం౨౮-౧౮మృ౨౫-౩౯ప౨౩-౨౮కా౦-౯రా౧౭-౧౦బి౩శు,శు౫౩భు౧-౧౨చ౧౮
౯	౨౦	25	రశుబు	శు॥ష౨౫-౧౪ఆర్ద్రా౨౪-౧౭బి౮-౨౫౫ ౧౪రా౨౫-౧౧త్యా,ప్ర౩-౫౯వృశ్చికాయనగోక్ష౫౬-౫౬జ్యే౪శు౧స్వా౪బు౧భు౧-౨౩చ౧౯
౧౦	౨౧	26		శ॥స౨౩-౨౨పున౨౪-౨౧౪-౩౦బ౨౩-౨౧రా౧౫ - ౨౨దుర్గోత్సవఃఅన=ద్వయంభు౧-౩౩చ౨౦
౧౧	౨౨	27	రబుశు	ఆ॥అ౨-౩౪పుష్య౨౪-౫౬సా-౪౯కా౨౧ - ౩౪రా౯-త్యా,ప్ర౪-౯ అహ౧౮ - ౫౬స్వా౪౧౩-౫౫ వి౧బు౪౫చి౪శు౩౩పున్య,శు, వే, భు౧-౪౪చ౨౧
౧౨	౨౩	28		సో॥న౨౩-౮ఆశ్లే౧౭-౫౬౭ ౧౧౯౨౩ - ౮శేష౨- ౧౪రా౯-౫౪త్యా,ప్ర౪-౪౧భు౧-౫౪చ౨౨
౧౩	౨౪	29	బు	మం॥ద౨౫-౨౬౩౦-౨౯శు౫-౩౫భ౨౫-౨ శేష౩-౧రా౨౩ - ౯బి౨బుధం మ,శ,క్రా,భు౨-౫చ౨౩
౧౪	౨౫	30	రశుశు	బు॥ఏ౨౮-౬పూఫ౩౫-౦బ్ర౪-౫౩బా౨౮-౬రా౫-౫త్యా,ప్ర౪-౨౨అహ౨౮-౪౭స్వా౩౪ ౩౩-౨౭ మూ౧ధ,శు౨౬ స్వా౧శు౩ఉషా,శు,సర్వ౧౫శిభు౨-౧౫చ౨౪
౧౫	౨౬	31	బు	గు॥ద్వా౩౨-౧౩ఉఫ౪౦-౩౧౨౦౫-౯కాం-౯త్యా,పూ॥వి౩బు౩౭భు౨-౨౬చ౨౫
౧౬	౨౭	1	శు	శు॥త్ర౩౭-౬హ౪౬-౪౩ హై౫ ౫౪౪-౪౦బి౩-౪౧స్వా౨శు౫౩యమదీపం, నరకచతుర్దశి,భు౨-౩౬చ౨౬
౧౭	౨౮	2	రబు	శ॥చ,శి౪౨-౨౫చి౫౩-౧౫౭-౦ధ౯-౪౫బి౮-౫౪అహ౨౮-౪౧స్వా౪౧౫౨-౩౯విశవృశ్చి,బు౩౬ ప్రేతచతుర్దశీ యమతర్పణం,స్వాత్యభ్యంగం,మాసశివరాత్రిః,భు౨-౪౭చ౨౭ [వళిః,త్రిగ్రహకూటః,భు౨-౫౭చ౨౮
౧౮	౨౯	3	శుశు	ఆ॥●అమా౪౭-౩౯స్వా౫౯-౩౯ప్రీ౮-౩౪చ౧౫-౨౮బి౮-౫౫మూ౨శు౫౯గురువక్రారం౫౬స్వా, ర,క్రా, దీపా

		కే	శు
	బ ౧౧ధ, కుజః		
	బ౧౪వృ, బుధః		
	బ ౫ తు, శుక్రః		శ
శు రా	బు		శు

కాళయుక్తినామసంవత్సర కార్తికమాస తిథివారాదయః శాలివాహన శకగతాబ్దాః ౧౮౪౦ కలిగతాబ్దాః ౫౦౧౯

౧౯	౩౦	4	బుశు	శు-సో॥ప్రస౨-౨౬వి౬౦-౦ఆయుర్౯-౪౭కి౧౦-౨౧౫-౧అనూ౧బు౩౭స్వా౩శు౩౩ మంగళమాలికాకాళదీప దానం, బల్యుత్సవః, గోపూజా, భు౩-౭చ౨౯
౨౦	౧	5		శు॥ద్వి౫౬-౨౪వి౫-౩౨సౌ౧౦-౩౫బా౨౪-౨౫ది౧౫-౩౭ చంద్రోదయః, ఉత్తరశృంగోన్నతిః భు౩-౯చ౩౦
౨౧	౨	6	రబు	బు॥తృ౫౯-౧౮ అనూ౧౦-౩౫శో౧౦-౩౯ తై౨౭-౫౧ది౨౫-౩౧అహః౧౮-౩౫వి౧అర్ఘజల=౪౧౧-౩౦ పశ్చాద్దితో బు౨౧అనూ౨బు౪౦ రే,గ, లభు౩-౨౯ సఫర్ చ౧ [౩-౪౧చ౨
౨౨	౩	7	శు	గు॥చ౬౦-౦జ్యే౧౪-౩౬అతి౯-౫౫వ౩౦-౮త్యా, పూ॥స్వా౪శు౧౩ జ్యే, రా, క్రా, నాగచతుర్థీ, త్రిద్యుస్పృక్, భు
౨౩	౪	8	శుబు	శు॥చం-౯మూ౧౭-౨౨సు౮-౧౩భ౦-౯ది౧౩-౧౧రా౧౩-౩౦మూ౩శు౨౯అనూ౩ బు౪౫ మూ, శు, క్రా, నాగపంచమీ, భు౩-౫౦చ౩
౨౪	౫	9	రశు	శ॥పం౧-౨౩పూషా౧౮-౫౪ధృ౫-౩౩బా౧-౨౩రా౧౦-౩౩అహః౨౧-౨౭౨౪౯-౯వి౧శు౫౩భు౪-౧చ౪
౨౫	౬	10	బు	ఆ॥ష౦-౩౧సప్త౫౭-౫౮ఉషా౧౯-౧౨నూ౧-౫౩గ౦౫౫-౨౩తై౦-౩౧రా౦-౩౯అనూ౪బు౫౬అభి, కే, వే, సావిత్రీకల్పః, అవమా, భు౪-౧౧చ౫
౨౬	౭	11		సో॥అ౫౫-౨౦శ్ర౧౮-౨౫వృ౫౧-౪౮భ౨౬-౫౫ది౨౮-౭శ్ర, శ, వేగోష్టాష్టమీ, భు౪-౨౧చ౬
౨౭	౮	12	రశుశు	మం॥న౫౧-౧౭ధ౧౬-౩౫ధృ౪౫-౩౪బా౨౩-౧౮రా౫-౨౫అహః౨౮-౨౨వి౩౪౪౮-౮ మూ౪శు౫౭వి౨శు౩౨ ధ, స, ప్త, ర, వే, కృతయుగాదిః, భు౪-౩౨చ౭
౨౮	౯	13	బు	బు॥ద౪౬-౨౯శ౧౩-౫౫వ్యా౩౮-౪౪తై౧౯-౫౩రా౦-౪౧జ్యే౧బు౧౩భు౪-౪౨చ౮
౨౯	౧౦	14		గు॥ఏ౪౧-౫పూభా౧౦-౩౪హ౩౧-౨౩వ౧౩-౪౭రా౪-౪౪ భీష్మపంచకం, బోధన౧౧శీ, సర్వ౧౧ఏకాదశీగురువారవ్రతం, భు౪-౫౩చ౯ [ద్ధిః, బిందు౧౧శీ, భు౫-౧౩చ౧౦
౩౦	౧౧	15	రశు	శు॥ద్వా౩౫-౨౧ఉభా౬-౪౫వ౧౩-౪౩బ౮-౧౩రా౬-౨౪జ్యే౨బు౩౬వి౩శు౧౧స్వాయంభువమన్వాదిః, క్షీరా
౧	౧౨	16	ర	శ॥త్ర౨౯-౨౫రే౨-౩౮అశ్వి౫౫-౪౭సి౧౫-౫౩కౌ౨-౨౨రా౨౦-౫౧అహః౨౮-౧౬వి౪వృశ్చి, ర౫-౫౭హరిపదం, త్రేతాంతః వైకుంఠ, పాషాణ, ౧౪శీ, శని౧౩శీప్రదోషః భు, ౫-౧౩చ౧౧
౨	౧౩	17	శుశు	ఆ॥చ, శీ౨౩-౩౦భ౫౪-౨౧వ్య౮-౦వ౨౩-౩౦ది౨౦-౪౭పూషా౧శు౨౫వి౪ వృశ్చి, శు౯భ, సప్త, శి, వే౨క్ర, శు, ల్త, ధాత్రీపూజా, జ్వాలాతోరణం, శ్రీ చంద్రదర్శనంభు౦-౧౦చ౧౨
౩	౧౪	18	బు	సో॥○పూ౧౭-౪౯కృ౫౦-౩౯వ౦-౧౪ప౫౨-౩౫బ౧౭-౪౯ది౨౨-౩౦జ్యే౩బు౧౧తిథిద్వయం, కృ, ర, వే, కుమారదర్శనం, భు౦-౨౧చ౧౩
౪	౧౫	19	ర	బ॥మం॥ప్ర౧౨-౩౩రో౪౭-౨౮శి౪౫ ౫౧కౌ౧౨-౩౩రాం-౨౧అహః౨౮-౧౦అనూ౧౪౨౩-౩౦ద్వితీయాతిథిః రో, కే, క్రా, అశ్వి, ర, ల్త, భు౦-౩౨చ౧౪
౫	౧౬	20	బుశు	బు॥ద్వి౭-౫౫మృ౪౪-౯సి౩౯-౨౩గ౭-౫౫ది౦-౫౩జ్యే౪బు౫౮అనూ౧శు౨౭చాతుర్మాస్యసమాప్తిః భు౦-౪౩ [౧౫చ౧౫
౬	౧౭	21	శు	గు॥తృ౪-౫౪ఆర్ద్రా౪౩-౨౫సా౩౩-౩౮ధ౪-౫౩౫-౨౭పూషా౧శు౫౧అగ్ని, శు, వే, భు౦-౫౪చ౧౬ [౫౪చ౧౭
౭	౧౮	22	ర	శు॥చ౧-౧౨పంచ౫౮-౧౪పున౪౨-౫౪శు౨౮-౪౭బా౧-౧౨౧౩-౯అహః౨౮-౨అనూ౨౧౪౦-౪౪అవమా భు౧
౮	౧౯	23	బుశు	శ॥ష౫౮-౫౨పుష్య౪౩-౩శు౨౪-౪౯గ౨౯-౯౩౩-౭మూ౧ధ, బు౫౭అనూ౨శు౫పుష్య, రా, వే భు౧-౧౬చ౧౮
౯	౨౦	24	ర	ఆ॥స౫౯-౩౪ఆశ్లే౪౫-౨౩బ్ర౨౧-౪౯భ౨౯-౧౩ది౧౬-౩౬ధనురయనగోర్క్యః౪౧-౫౨ఆశ్లే, సప్త, గ, వే భానుసప్తమీ, భు౧-౨౮చ౧౯
౧౦	౨౧	25	రశు	సో॥అ౬౦-౦మ౪౮-౨౮ఐం౧౯-౪౮బా౩౦-౩౫ది౧౬-౯అహః౨౭-౫౬అనూ౩ర౫౭- ౪౪అనూ౩శు౪౩మ, శ, క్రా, ఇంద్రసావర్ణికమన్వాదిః, త్రిద్యుస్పృక్, భు౧-౩౯చ౨౦
౧౧	౨౨	26	శు	మం॥అ౧-౩౭పూఫ౫౨-౪౭వైధృ౮-౪౫కౌ౧-౩౭ది౯-౫౫పూషా౩శు౧౭స్వాధ్యాయః, భు౧-౫౦చ౨౧
౧౨	౨౩	27	బు	బు॥న౪-౫౦ఉఫ౫౮-౬వి౧౮-౩౭గ౪-౫౦ది౧౨-౨౭మూ౨బు౩౪భు౨-౧చ౨౨
౧౩	౨౪	28	శు	గు॥ద౯-౬హ౬౦-౦ప్రీ౧౯-౧౨ధ౯-౬ది౨౧-౧౭అనూ౪శు౨౧భు౨-౧౨చ౨౩
౧౪	౨౫	29	ర	శు॥ఏ౧౪-౬హ౪౧౦ఆయు౨౦-౯బా౧౪-౬ది౨౬-౨౦అహః౧౭-౫౩అనూ౪ర౧౪-౨౧ద్వాదశీతిథిః, గోవత్స౧౨శీ, సర్వ౧౧శీ, భు౨-౨౪చ౨౪ [దోషః భు౨-౩౫చ౨౫
౧౫	౨౬	30	శుశు	శ॥ద్వా౧౯-౨౮చి౧౦-౪౦సౌ౨౧-౪౦తై౧౯-౨౮ది౨౬-౧౧పూషా౪శు౪౧జ్యే౧శు౫౯శూన్యతిథిః, శని౧౩శీప్ర
౧౬	౨౭	1		ఆ॥త్ర౨౪-౪౬స్వా౧౭-౯శో౨౨-౫౬వ౨౪-౪౬రా౪-౪౩త్రయోదశీతిథి, భు౨-౪౬చ౨౬
౧౭	౨౮	2	ర	సో॥చ, శీ౨౯-౩౫వి౨౩-౧౭అతి౨౩-౫౦శ౨౯-౩౫రా౫-౩౪అహః౨౭-౫౦జ్యే౧౩౦౪౯ధ, గ, ల్తఅనంతత్రయం మాసశివరాత్రిః భు౨-౫౭చ౨౭ [మధ్యుత్సవః, చాతుర్గ్రాహాంటః భు౩-౮చ౨౮
౧౮	౨౯	3	శు	మం॥● అమా౩౩-౩౫అనూ౨౮-౨౯సు౨౪-౧౦చ౧-౩౫రా౧౫-౩౯జ్యే౨శు౩౭అమా, గ, క్రా, సుఖరాత్రికా

		కే	గు
	బ౬ ధ, బుధః, శు ౧౪ వృశ్చి, శుక్రః		శ
శు	బుశు రా		

నవంబరు

అమృతాంజనము అన్నితలనొప్పుల మాన్పును.

కాళయుక్తినామసంవత్సర మార్గశీర్ష మాసతిథి వారాదయః శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౦ కలిగతాబ్దాః ౫౦౧౯

౧౯	౩౦	4		శు॥బు॥ప్ర3౬-౨౭ జ్యే3౨-౪౪ధృ౨3-౪౦కిం౫-౧జ్యే,రా,క్రా. భు3-౧౯చ౨౯
౨౦	౧	5	రశుబు	శు॥ద్వి3౮-౮మూ3౫-౪౯శూ౨౨-౧౨బా౭ - ౧౭రా3 - ౫౦అహః౨౭-౪౭జ్యే౨౪౪౭-౧౫శపా౧శు౫బుధవ్రతారంభ3౫ధ,శు,ల్త,చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు3-3౧చ3౦ [లవల్ చ౧
౨౧	౨	6	శు	శు॥తృ3౮-3౦పూషా3౭-3౭శ౦౯-౪౭తైల-౧౯౬౦-3౨రా3౦-3త్యా,ప్రవ-౨జ్యే3శు౧౫భు3-౪౭బ్రి
౨౨	3	7		శ॥చ3౭-3౭ఉషా3౮-౧౪వృ౧౬-౨౪వ౮-3శేషః౧-౫౧రా౨౦-౨3అభి,కే,వే.ఉషా,శు,క్రా, వరచతుర్థీ భు3-౫3చ౨ [శా,భు౪-౪చ3
౨3	౪	8	బుశు	ఆ॥పం3౫-3౧శ3౭-౪౧ధృ౧౨-౨౬౬-3౪రా౧౯-౪౦పశ్చాదస్తమితోబు౫౮జ్యే౪శు౫3త్ర,శ,వే,నాగపూ
౨౪	౫	9	రశు	సో॥ష3౨-౨౪ధ3౬-౫వ్యా౬-౪౭కా3-౫౭రా౨౫-3౭అహః౨౭-౪౪జ్యే3౪3-౨౨ఉషా౨శు,శు౨౭స్కందషష్ఠీ భు౪-౧౫చ౪
౨౫	౬	10	శ	మం॥స౨౮-౧౪శ33-3౭హం-౪౭వ౫3-౧౭౫౦-౨౧రా౨౧-3శనివ్రతారంభః౧౬భు౪-౨౬చ౫
౨౬	౭	11	శు	బు॥అ౨3-3౨పూభా3౦-౨౫సి౪౬-౫౨బ౨3-3౨రా౨౫-౨౨మూ౧౫,శు3౦బుధాష్టమీ భు౪-3౮చ౬
౨౭	౮	12	ర	గు॥న౧౯-౯ఉభా౨౬-౪౧వ్య3౯-౧౬కౌ౧౮-౯రా౨౬-౫౭త్యా,ప్ర3-౪౪అహః౨౭-౪౨జ్యే౪౪౧౯-౧౮తిథిద్వయం ప్రళయకల్పః భు౪-౪౯చ౭
౨౮	౯	13	శుబు	శు॥ద౧౨-౨౬రే౨౨-3౮వ3౧-౨౭గ౧౨-౨౬త్యా,పూ,ఉషా3శు౪౭మూ౧౫,బు౧౯ఏకాదశీతిథిః భు౫-౦చ౮
౨౯	౧౦	14	శురాకే	శ॥ఏ౬-3౧అశ్వి౧౮-౨౫ప౨3-3౧ధ౬ - 3౧౯ - ౭రా౧3 - ఉమా౪౯జ్యే౧రా,రో3కేశవసర్వైకాదశీ భు౫-౧౧చ౯ [సప్త,శ,వే,కృ,ర,ల్త,మ,దశీతిముఖంమత్స్యైకాదశీ. అవమా. భు౫-౨౨చ౧౦
౩౦	౧౧	15	ర	ఆ॥ద్వా౦-౪౦త్రయో౫౪-౨౪భ౧౪-౧౮శి౫-౪౨బా౦-౪౦రా౧౪-౪౫అహః౨౭-3౯మూ౧ష,ర3౫-౬ధ,
౧	౧౨	16	శు	సో॥చ,కీ౯-౫౬కృ౧౦-3౦సి౮-౮గ౨౨-3౦రా౨౦-౪౦మూ3శు౭భుం-౫చ౧౧
౨	౧3	17	బు	మం॥◯పూర్ణ౫-౨౫రో౭-౧౨సా౦ - ౫౫శు౫3-౨౦భ౧౭ - ౪౦దీ౨౦-3౫జ్యే౪వృశ్చి,శ,బు౨౮రో,కే,క్రా,దత్తాత్రేయజయంతీ భుం-౧౬చ౧౨ [శు,వే భుం-౨౭చ౧3
3	౧౪	18	రశు	బు॥బు॥ప్రతి౧-౪౦మృ౪-3౪శు౪౮-౧౬భా౧3-3౨౧౪-౫౭అహః౨౭-3౭మూ౨౪౫౦-౪౬ఉపా౪శు౭మృ,
౪	౧౫	19	శుశు	గు॥ద్వి3౮-౫౫ఆర్ద్రా౨-౪౭బ్ర౪3-౫తై౧౦-౧౭రా౪-౪౭ఆర్ద్రా౪వ,బు౪మూ౪శు౨౫భుం-3౯చ౧౪
౫	౧౬	20		శు॥తృ3౭-౧౮పున౨-౦౨౦3౮-౪౫వ౮-౬౨౨-౭పున,ర,వే.భుం-౫౦చ౧౫
౬	౧౭	21	బు	శ॥చ3౬-౫3పుష్య౨-౨౧వై3౫-౨3బ౭-౫రా౭-౮జ్యే3వ,బు3౧పుష్య,రా,వే. భు౧-౨చ౧౬
౭	౧౮	22	రశుశు	ఆ॥పం3౭-౪౬ఆశ్లే3-౫౭వి33-౦కౌ౭-౧౯రా౭-౪౭ అహః౨౭-3౪మూ3౪౬-౧౮శ౧శు౨౫ పూషా౧శు3శ,శు,ల్త భు౧-౧౪చ౧౭ [చ౧౮
౮	౧౯	23		సో॥ష3౯-౫౭మ౬-౪౬ప్రీ3౧-3౮గ౮-౫౨రా౦-3౪మ,శు,వే. భు౧-౨౫
౯	౨౦	24	రశు	మం॥స౪3-౧౭పూఫ౧౦-౪౯ఆయు3౧-౯భ౧౧-3౭రా౨-౪౮మకరాయన గోర్కః ౬-౨౯పూషా౨శు౪౧భు౧-3౭చ౧౯
౧౦	౨౧	25	రబు	బు॥అ౪౭-౪౧ఉఫ౧౫-౫౫సౌ3౧-3౦బా౧౫-౨౯రా౧౧-౨౭అహః౨౭-3౨మూ౪౨౧-౪౫ప్రాగుదితోబు౫తిప్రోష్ఠకాః బుధాష్టమీ భు౧-౪౮చ౨౦ [భు౧-౫౯చ౨౧
౧౧	౨౨	26	శు	గు॥న౫౨-౪౪హ౨౧-౪౯శో3౨ - ౨3తై౨౦-౧౨రా౧౬ - ౨౫క్ర౨శు౪3
౧౨	౨3	27	శు	శు॥ద౫౮-౯చి౨౮-౧౫అతి33-3౭వ౨౫-౨౭రా౧౬-౧3పూషా3శు౧౯భు౨-౧౧చ౨౨
౧3	౨౪	28	రబు	శ॥ఏ౬౦-౦స్వా3౪-౪౭సు3౪-౫౯బ3౦-౪౮రా౨౨-౪౦అహః౨౭-3౪పూషా౧ర3౭-౯బుధవక్రత్యా ౧3రో,క,ల్త త్రిద్యుస్పృక్,భు౨-౨3చ౨3
౧౪	౨౫	29	శు	ఆ॥ఏ3-౨౮వి౪౦-౫ధృ3౬-౦బా3-౨౮రా౨3-33పూషా౪శు౫౭సర్వైకాదశీ.భు౨-3౪చ౨౪
౧౫	౨౬	30		సో॥ద్వా౮-౧౮అనూ౪౬-౨౯శూ3౬-33తై౮-౧౮త్యా పూ॥భు౨-౪౫చ౨౫
౧౬	౨౭	31	రశు	మం॥త్ర౧౨-౧3జ్యే౫౧-౧గం3౬-౨౧వ౧౨-౧3దిం - 3౨అహః౨౭-3౬ పూషా౨౪౫౨-3౦త్ర3శు౧జ్యే,రా,క్రా.అనఃష్టయం. మాసశివరాత్రిః.భు౨-౫౭చ౨౬
౧౭	౨౮	1	శు	బు॥చ,శి౧౫-3మూ౫౪-౨౪వృ3౫-౧౫శ౧౫-3 రా౨౨-33ఉపా౧శు3౫భు3-౮చ౨౭ [చ౨౮
౧౮	౨౯	2		గు॥●అమా౧౬-౪౫పూషా౫౬-3౨ధ్రు33-౯నా౧౬-౪౫ది౯-౧౫పూషా,ర,క్రా.త్రిగ్రహకూటః.భు3-౧౯

	కే	గు
	శు౬,శు,కుజః,శు ౧౫వృశ్చి,వ,బు ధః,శురాధ,శుక్రః	శ
శు		
శు	బురా	

కాళయుక్తినామ సంవత్సర పౌషమాస తిథివారాదయః శాలివాహన శకగతాబ్దాః ౧౮౪౦ కలిగతాబ్దాః ౫౦౧౯

1919 సం॥ జనవరి నెల

౧౯	౩౦	3	శు	[illegible]
౨౦	౧	4	రశు బుశు	[illegible]
౨౧	౨	5		[illegible]
౨౨	౩	6	శు	[illegible]
౨౩	౪	7	ర	[illegible]
౨౪	౫	8	శుబు	[illegible] పూభా,కు, ల. అవమా [illegible]
౨౫	౬	9	శు	[illegible]
౨౬	౭	10	ర	[illegible]
౨౭	౮	11	బు	[illegible]
౨౮	౯	12	శుశు	[illegible]
౨౯	౧౦	13	రగు	[illegible]
౧	౧౧	14	బుశు	[illegible]
౨	౧౨	15		[illegible]
౩	౧౩	16	బు	[illegible]
౪	౧౪	17	రశుశు	[illegible]
౫	౧౫	18		[illegible]
౬	౧౬	19	బు	[illegible]
౭	౧౭	20	రశు	[illegible]
౮	౧౮	21	శుబు	[illegible]
౯	౧౯	22	రశు	[illegible]
౧౦	౨౦	23	రబు	[illegible]
౧౧	౨౧	24	ర	[illegible]
౧౨	౨౨	25	శుబుశు	[illegible]
౧౩	౨౩	26	రబు	[illegible]
౧౪	౨౪	27	బు	[illegible]
౧౫	౨౫	28	శు	[illegible]
౧౬	౨౬	29	శుబు	[illegible]
౧౭	౨౭	30	రశు	[illegible]
౧౮	౨౮	31	బు	[illegible]

౧౯	౨౯	1		శ॥ శ౯-౧౭ శ౬-౫౧ స్వ౫-౪౭ ౪౨౭-౨౩ ౨౨ది౨౬-౪౧ శు, శి, వే. భు౩-౧౨చ౯
౨౦	౩౦	2	గబు శుశ	ఆ॥ ద్వి౯-౧౮ గ౫-౪౪ వ౩౦-౨౧ బా౨౦-౪౦ రా౪-౫౩ అహః౨౭-౧౪ ౧శే౪౪ వ౦-౩౭ పా౪ బు౧౭ శేషం౨౨ మ౧వ, శ౩౫ చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః. భు౩-౨౩చ౩౦
౨౧	౧	3	శు	సో॥ తృ॥౪౪-౪౯ శ౧౩-౪౧ ప౨౪-౯ త్రైౕ-౫౫ రా౦-౩౯ శ౩ కు౨ శ, ము, క్రా. భు౩-౩౩ జమాదిలవల్ నెల
౨౨	౨	4	బు	మం॥ చ౩౯-౫౫ పూభా౧౦-౫౦ ౩౭౭-౨౩ వ౧౯-౨౭ రా౫-౧ శే౧ బు౧౩ సోపపదం. భౌమచతుర్థీ. భు౩-౪౪చ౨
౨౩	౩	5	గశు	బు॥ పం౩౪-౨౪ ఉభా౭-౨౧ సి౧౦-౦౮ బ౭-౧౦ రా౭-౯ అహః౨౭-౨౦ ధ౧౧౪౭-౧౭ శే౨ శు౨ పున, స, ల్త భు౩-౫౪చ౩
౨౪	౪	6	బు	గు॥ ష౨౭-౪౩ రే౩-౨౭ అశ్వి౫౫-౫౩ సా౬-౨౪ వ౨-౧౦ కౌ౧-౩౩ రా౨౧-౩౯ క్షే౨ బు౭ భు౪-౫చ౪
౨౫	౫	7	ఙశు	శు॥ స౨౨-౪౭ భ౫౫-౯ శు౬-౪౦ శ౨౨-౪౭ ది౨౧-౪౦ శే౪ వ౧౬ శ౩ శు౪ అభ, స ప్త, శ, వే. వైవస్వతమన్వాదిః ధసప్తమీ సూర్యచంద్రకతే ౦అరుణోదయం భు౫-౧౫చ౫
౨౬	౬	8	బు	శ॥ అ౧౬-౫౭ కృ౫౧-౧౩ బ్ర౩౭-౫౭ బ౧౬-౫౭ డ౩-౧౭ శే౩ బు౩ తిథిద్వయం. భీష్మాష్టమీ భు౪-౨౬చ౬
౨౭	౭	9	గబు	ఆ॥ న౧౧-౨౬ రో౪౭-౪౧ ఐం౩౧-౩౨ కౌ౧౧-౨౬ శా౦-౨౪ అహః౨౭-౨౬ ధ౨౪౪-౧౭ శే౯ బు౫౭ దశమీతిథిః రో, కే, కాౕ. భు౪-౩౬చ౭
౨౮	౮	10	శు	సో॥ ద౬-౨౨ మృ౪౪-౪౪ వై౨౪-౩౨ గ౬-౨౨ భ౧-౦౪ శు౨౩ భీష్మైకాదశీ. స్మార్తైకాదశీ. భు౪-౪౭చ౮
౨౯	౯	11	శుబు	మం॥ ఏ౧-౫౭ ఆర్ద్రా౪౨ - ౩౨౧౮ - ౭ ధ౧ - ౫౭ది౪ - ౫౮ పూ౧౩ శు౩౦ శ౧ బు౪౯ శే, శు, ల్త. సోపపదం భీష్మవరాహ, ౧౨శి, వైష్ణవ౧౨శి. అతమా. భు౪-౫౮చ౯
౧	౧౦	12	గ	బు॥ త్ర౫౫-౪౭ పున౪౧-౧౭ ప్రీతి౧౨-౨౩ కౌ౨౭-౫౧౧ ౫౫ అహః ౨౮-౩౨ ధ౩కుం, గ౨౧-౩౦ హరిపదం. వరాహకల్పాదిః కల్యాంతః భు౫-౮చ౧౦
౨	౧౧	13	బుశు	గు॥ చ, శి౫౪-౧౯ పుష్య౪౧-౧౦ ఆయుష్మాన్ - ౩౨౧౫ - ౩ది౧-౧౫ధ౨బు౪౦ పూభా౧౧ శుక్ర౪ పుష్య, రా వే. భు౫-౧౯చ౧౧
౩	౧౨	14		శు॥ ◯ పూ౫౪-౭ ఆశ్లే౪౭-౧౨ సౌ౩-౩౪ భ౨౪ ౧౩౬౧౩ ౪౩ ఆశ్లే, ర, వే భు
౪	౧౩	15	గశుబు శురా	బా॥ శ॥ ప్ర౫౫ ౧౨ మ౪౪ - ౨౬ శో౦-౩౫ అతి౫౭ - ౧బా౨౪-౪౦ ది౧౩-౧౯ అహః౨౭-౪౦ ధ౪౪౩౯-౩ పూభా౨శు౪౬ ధ౩కుం, బు౩౧ పూభా౨ శు, ౪౫ అనూరాధ, క్షే౨ దేవీనవ, శ, కా. ఆశ్లే. రా. ల్త. భు౫-౨౪చ౧౩
౫	౧౪	16		ఆ॥ ద్వి౫౭-౩౩ పూఫ౭-౫౯ శు౫౭-౩౫ తై౨౬-౨౨ ది౫-౩౭ భు౫-౩౩చ౧౪
౬	౧౫	17	బు	సో॥ తృ౬౦-౦ ఉఫ౫౧-౩౭ ధృ౫౭-౨౪ వ౯-౧౭ ది౭-౨౨ నవబు౨౨ తిథిద్వయస్పృక్. భు౦-౪౨చ౧౫
౭	౧౬	18	గశు	మం॥ తృ౧-౨౪ హ౫౭-౧౩ శూ౫౭-౫౧ ధ౧-౨ది౧౫-౩౫ అహః౨౯-౪౬ శే౧౯౫౬-౫౩ పూభా౩ శు౨౬ ప్రష్య, ర, ల్త. భు౦-౫౧చ౧౬
౮	౧౭	19	బుగు	బు॥ చ౫-౩౧౬౬౦-౦ గం౫౯-౧౨ బా౫-౩౧ది౨౦ ౧౭శే౧బు౧౩ ఆర్ద్రా౨౧, శు౨౧భు౧-౦చ౧౭
౯	౧౮	20	రశు	గు॥ పం౧౦-౩౭ చి౪-౨౭ వృ౬౦-౦ తై౧౦-౩౭ ది౨౦-౧ మీనాయనగోఘ్నః ౯౮-౩౮ పూభా౩ శు౫చి, శు, వే. భు౧-౧౮చ౧౯
౧౦	౧౯	21	బుశు	శు॥ ష౧౬-౨స్వా౧౧-౧౮ వృ౦-౩౭ వ౧౬-౨౯౬-౩౬ శే౨ బు౪ పూభా౪మీ, శు౭ సప్తమీతిథిః స్వా, ర, వే. భు౧-౧౮చ౧౯ ద్వ్యయం భు౧-౨౭చ౨౦
౧౧	౨౦	22	రబు	శ॥ స౨౧-౧౩ వి౧౭-౨౭ ధృ౧-౫౮ బ౨౧-౧౩ ది౨౭-౪౧ అహః౨౯-౫౧ శే౨౪౧౫-౧శే౩ బు౫౭ శూన్యతిథిః. అన=
౧౨	౨౧	23	శు	ఆ॥ అ౨౫-౪౧ అనూ౨౩-౨౦ వ్యా౨-౫౭ కౌ౨౫-౪౮ రా౯-౩౬ ఉభా౧శుక్రః౪౮ అష్టమీతిథిః. అనూ, రా, కాౕ. తిసోప్ష్టకాః భు౧-౩౬చ౨౧
౧౩	౨౨	24	శబు	సో॥ న౨౯-౩౧ జ్యే౨౮-౨౦ హ౩-౧౯ గ౨౯-౩౧ త్యా, పూ॥ పూభా౪మీ, శు౨౪శ౪బు౫౦ భు౧-౪౫చ౨౨
౧౪	౨౩	25	ర	మం॥ ద౩౨-౭ మూ౩౨-౧౭ శ౨-౫౫ వం-౪౯ ది౨౮-౧ రా౨౮-౨౩ త్యా, వర-౧౧ అహః౨౯-౦ శ౩౪౩౩-౩౦ భు౧-౫౪చ౨౩ [౪౩ ఉభా౨శు౨౯ సర్వ౧౧శీ. భు౨-౪చ౨౪
౧౫	౨౪	26	బుశు	బు॥ ఏ౩౩-౨౩ పూషా౩౫-౨సి౧-౩౭ వ్య౫౭-౪౦ బ౨-౪౫ శే౧-౩౪ రా౨౬-౨౯ త్యా, వర౪-౬ పూభా౧బు
౧౬	౨౫	27		గు॥ ద్వా౩౩-౨౬ ఉషా౩౬-౩౦ వ౫౫-౫౯ కౌ౩-౨౫ రా౧౭-౨౭ అభి, కే, వే. భు౨-౧౨చ౨౫
౧౭	౨౬	28	గబుశు	శు॥ త్రి౩౨-౧౩ శ్ర౩౬-౪౫ వ౫౧-౪౨౮-౫౦ రా౧౭-౨౯ అహః౨౯-౭శ౪౪౫౨-౨౦ ఉభా౧ శు౪౩ పశ్చాదుది తో బు౩౦ పూభా౨ బు౩౬ శ్రీ, శ, వే. అశ్వి, శు, ల్త మహాశివరాత్రిః భు౨-౨౨చ౨౬ [౩౧చ౨౭
౧౮	౨౭	1	శు	శ॥ చ, శి౨౯-౪౮ ధ౩౫-౫౩ శి౪౬-౩౩ భ౧-౦ రా౨౪-౧౧ ఉభా౩శు౧౦ అరటీనెలశీ, వాజసనేయి. ౩౦ స్వా. భు౨-
౧౯	౨౮	2	బుగు	ఆ॥ ● అమా౨౬-౨౨ శ౩౪-౩ సి౪౦-౩౭ నా౬-౨౨ రా౨౦-౯ పూభా౩బు౩౨ గురువక్రిత్యా౧౭ శ, గ, కా. ద్వాపరాదిః. త్రిగ్రహకూటః. భు౨-౪౦చ౨౮

		కే	గు
కు-శు	౯ మీ, కుజః		
	౧ కుం, బుధః		
బా	౯ మీ, శుక్రః		శ
	రా		

కాళయుక్తినామసంవత్సర ఫాల్గుణమాసతిథివారాదయః శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౦ కలిగతాబ్దాః ౫౦౧౯

౨౦	౨౯	3	శు	శు॥సో॥ప్ర౨౨-౫పూభా౩౧-౨౩సా౩౪-౧౭౨౨-౫రా౨౪-౫౧ఉభా౪శు౫౨తిథిద్వయం. చన్ద్రోదయః. సమ శ్యం=తిః.భు౨-౪౯చ౨౯
౨౧	౩౦	4	రబు	మం॥ద్వి౧౭-౫ఉభా౨౮-౨శు౨౬-౫౫కా౧౭-౫రా౨౬-౫౩త్యా,ప్ర౩-౪౫అహాః౨౯-౧౪ పూభా౧౫౧-౩౧ పూభా౪మీ,బు౩౨తృతీయాతిథిః.ఉభా,శు,క్రా.ఆశ్లే,క,ల్త.భు౨-౫౮జమాదిసానిచ౧
౨౨	౩౧	5	శు	బు॥తృ౧౧-౩౫రే౨౪-౧౩శు౧౯-౨౫౫౧౧-౩౫త్యా,పూ॥ఉభా౨శు౨౫సోమవ్రతం భు౩-౭చ౭ [భు౩-౩౬చ౩
౨౩	౧	6	బుశు	గు॥చ౫-౪౬పంచ౫౪-౧అశ్వి౨౦-౮బ్ర౧౧-౪౩గ౫-౪౬౯౧౦-౪౯రా౧౩-౮ఉభా౧బు౩-రే౧శు౩౪అవమా.
౨౪	౨	7	ర	శు॥ష౫౩-౫౩భ౧౫-౫౮వం౩-౫౩వై౫౨-౧౮కా౨౬-౫౦రా౧౪-౩౩అహాః౨౯-౨౪పూభా౧౩౧-౧౪ ?, రా,వే భు౩-౨౫చ౪
౨౫	౩	8	శుబు	శ॥స౪౮-౨౦కృ౧౧-౫౭వి౪౮-౪౧౫౨౧-౬రా౧౯-౫౬పశ్చాదస్తమితః శు౨౦ఉభా౨బు౪౯భు౩-౩౪చ౫
౨౬	౪	9	శగు	ఆ॥అ౪౩-౧౩రో౮-౧౯ప్రీ౪౧-౩౬భ౧౫-౪౬ది౨౧-౩౬ఉభా౩శు౨౧రే౨శు౧౬౯, కే,క్రా.భు౩-౪౩చ౬
౨౭	౫	10	ర	సో॥న౩౮-౪౯మృ౫-౧౩ఆయు౩౫-౩భా౧౧-౧ది౨౫-౨౩అహాః౨౯-౩౨పూభా౩ర౫౦-౫౯భు౩ ౫౧చ౭
౨౮	౬	11	బుశు	మం॥ద౩౫-౧౪ఆర్ద్రా౨-౫౧సౌ౨౯-౧౦తై౭-౧౮రా౨-౩౨ఉభా౩బు౪రే౩శు౫౯భు౪-౧చ౯
౨౯	౭	12		బు॥ఏ౩౨-౩౮పున౧-౨౨శో౨౪-౫౩౩-౫౬ది౨౧-౧౪సర్వ౧౧౩.భు౪-౧౦చ౯ [నృసింహ౧౨౩.భు౪-౧౯చ౧౦
౩౦	౮	13	శబుశు	గు॥ద్వా౩౧-౧౦పుష్య౦-౫౭అతి౧౯-౫౩బ౧-౫౪రా౩-౪౪ఉభా౪శు౪౦ఉభా౪బు౪ఆర్ద్రా౩బు, గు౪౬
౧	౯	14	రశు	శు॥త్ర౩౦-౫౯ఆశ్లే౧-౪౨సు౧౬-౩౯కౌ౧-౫౮౩-౩అహాః౨౯-౩౯పూభా౪మీ,౧౧-౧౮రే౪శు౪౨షడశీతి ముఖం. కామదహనం.భు౪-౨౮చ౧౧
౨	౧౦	15	బు	శ॥చ,శి౩౨-౪మ౩-౪౩ధృ౧౪-౨౬౫౧-౩౧ది౨౪-౪౮రే౧బు౫౪ష,శ,క్రా.భుం-౭చ౧౨ [చ౧౩
౩	౧౧	16		ఆ॥○పూ౩౪-౨౫పూఫ౬-౫౮హ౧౩-౧౨ఫ౩-౧౫౨౬-౧౭బ్రహ్మసావర్ణికమన్వాదిః హోళికా. భుం ౧౫
౪	౧౨	17	రశుశు	బ॥సో॥ప్ర౩౭-౫౪ఉఫ౧౧-౨౧౫౧౨-౫౨బా౬-౧౦రా౪-౨౫అహాః౨౯-౪౯ఉభా౧రవిః౩౨-౨ రే౧శు ౫౯ అశ్వి౧మే,శు౨౫మ,క,ల్త. భ,శు,ల్త భుం-౨౨చ౧౪
౫	౧౩	18	బు	మం॥ద్వి౪౨-౧౮హ౧౬-౪౫వృ౩-౨౨తై౧౦-౬రా౮-౫౭రే౨బు౪౪హ, ర,వే.చాతుర్మాస్యమా.భుం-౩౦చ౧౫ [౦-౩౮చ౧౬
౬	౧౪	19		బు॥తృ౪౭-౨౧చి౨౨-౫౩ధృ౧౪-౨౪చ౧౪-౫౦రా౮-౩౧బ్రహ్మకల్పః. భు
౭	౧౫	20	రశుశ	గు॥చ౫౨-౪౧స్వా౨౯-౨౭వ్యా౧౫-౫౨బ౨౦-౧రా౧౫-౧ అహాః౨౯-౫౬ ఉభా౨౫౩-౧౧అశ్వి౨శు౯ ఆశ్లేషకర్క,వ,శ౧౩వి,శ,ల్త. భుం-౪౬ చ౧౭ [౧౮
౮	౧౬	21		శు॥పం౫౭-౪౮వి౩౫-౫౫హ౧౭-౨౨కౌ౨౫-౧౫రా౧౭-౫౭ భుం-౫౪చ
౯	౧౭	22	రశుబుశు	శ॥ష౬౦-౦అనూ౫౧-౪౭వ౧౮-౩౧౫౩౦-౩రా౨౭-౧౧త్యా ప్ర౪-౨౧మే పాయనగోర్కుః౫౭-౧రే౨శు౨౦రే౩బు౪అశ్వి౩శు౫౩అనూ,స,స్త,శ,వే.త్రిద్యుస్పృక్ భు౧-౨చ౧౯
౧౦	౧౮	23		ఆ॥ష౨-౧౮జ్యేష్ఠ౭-౧౨సి౧౯-౧౨వ౨-౧౮శేషః౧-౩౧భు౧-౧౦చ౨౦ [భు౧-౧౯చ౨౧
౧౧	౧౯	24	ర	సో॥స౫-౫౩మూ౫౧-౨౭వ్య౧౯-౭బ౫-౫౩రా౧౭-౭అహాః౩౦-౩ఉభా౩ర౧౫-౦త్రిస్పృష్టకాః.అన-ద్వయం
౧౨	౨౦	25	శు	మం॥అ౮-౧౮పూషా౫౪-౨౮క౧౮-౧౦కౌ౮-౧౮ది౧౬-౩౯అశ్విర్తశు౩౭భు౧-౨౬చ౨౨ [౧౩౪చ౨౩
౧౩	౨౧	26	శబు	బు॥న౯-౩౧ఉషా౫౬-౧౫వ౧౬-౧౨౯-౩౧ది౧౫-౪రే౩ శు౪౩రే౪బు౪ అభి, కే, వే. యవనాబ్దప్రవేశః. భు
౧౪	౨౨	27	ర	గు॥ద౯-౨౫శ్ర౫౬-౪౭శ౧౩-౧౬ధ౯-౨౫౬-౨౦అహాః౩౦-౧౨ఉభా౪౧౩౬-౪౩భు౧-౪౨చ౨౪
౧౫	౨౩	28	శు	శు॥ఏ౮-౩ధ౫౬-౧౧సి౯-౨౦భా౮-౩ది౬-౪౧భ౧శు౨౧ధ,శ,వే.సర్వ౧౧౩.భు౧-౫౦చ౨౫
౧౬	౨౪	29		శ॥ద్వా౫-౩౨శ౫౪-౩౩సా౪-౩౪శు౫౪-౨౦తై౫-౩౨ది౧౩-౪౨శని౧౩శిప్రదోషః భు౧-౫౮చ౨౬
౧౭	౨౫	30	ర	ఆ॥త్ర౨-౨చశు౫౫-౩౫పూభా౫౨-౩శు౫౨-౩౧వ౨-౨౭౫౩అహాః౩౦-౨౦రే౧౫౯-౭పూఫ,గ,ల్త. మాస శివరాత్రిః.అవమా.భు౨-౬చ౨౭ [మవ్రతం.చాతుర్గ్రహకూటః.భు౨-౧౪చ౨౮
౧౮	౨౬	31	శుబుశు	సో॥●అమా౫౨-౩౩ఉభా౪౮-౫౧బ్ర౪౫-౩౭చ౨౫-౫౧౪-౪౬రే౪శు౯బుధవక్రారంభః౭భ౨శు౬అమాసో
౧౯	౨౭	1		సిద్ధార్థినామసంవత్సర చైత్రశు౧మం౪౬-౫౭రే౪౫-౭వం౩౮-౧౪కిం౧౯-౪౫ది౧౬-౫౯రే,గ,క్రా. భు౨-౨౨ చ౨౯


శు బు శు		కే	గు
	శు౨మీ, బుధః బ౧మే, శుక్ర బ౪కర్క, శ, శనిః		
	రా		

ఆనందాది యోగములు.

ఆ.	సో.	మం.	బు.	గు.	శు.	శ.	యోగములు.
అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శత	ఆనందయోగము-కార్యసిద్ధి
భర	ఆర్ద్రా	మఘా	చిత్రా	జ్యేష్ఠా	అభిజ	పూభా	కాలదగ్ధయోగము-మృత్యువు
కృ	పున	పూఫ	స్వా	మూలా	శ్ర	ఉభా	ధూమ్రయోగము-మంగళము
రో	పుష్య	ఉఫ	వి	పూషా	ధ	రేవ	ప్రజాపతియోగము-సుఖము
మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	అశ్వి	సవ్యభాగ్యయోగము-సుఖసంపద
ఆర్ద్రా	మఘా	చిత్రా	జ్యేష్ఠా	అభిజి	పూభా	భర	ధ్వాంక్షయోగము-కార్యహాని
పున	పూఫ	స్వా	మూలా	శ్ర	ఉభా	కృ	ద్విజయోగము-వస్త్రలాభము
పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	రేవ	రోహి	శ్రీవత్సయోగము-లక్ష్మీప్రాప్తి
ఆశ్లే	హ	అనూ	ఉషా	శతి	అశ్వి	మృగ	వజ్రయోగము-లక్ష్మీప్రాప్తి
మఘా	చిత్రా	జ్యేష్ఠా	అభిజి	పూభా	భర	ఆర్ద్రా	మంగళయోగము-కార్యనాశము
పూఫ	స్వాతీ	మూలా	శ్ర	ఉభా	కృత్తి	పున	ఇంద్రయోగము-శుభము
ఉఫ	విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్రయోగము-కార్యసిద్ధి
హ	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానాక్షియోగము-లక్ష్మీప్రాప్తి
చిత్రా	జ్యేషా	అభిజి	పూభా	భర	ఆర్ద్రా	మఘా	పద్మయోగము-లక్ష్మీప్రాప్తి
స్వాతీ	మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	అంబయోగము-కార్యనాశము
విశా	పూషా	ధని	రేవ	రో	పుష్య	ఉఫ	ఉత్పాతయోగము-అమంగళము
అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యుయోగము-అమంగళము
జ్యేష్ఠా	అభిజి	పూభా	భర	ఆర్ద్రా	మఘా	చిత్రా	కానయోగము-కార్యహాని
మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతీ	సిద్ధియోగము-సర్వసిద్ధి
పూషా	ధని	రేవ	రో	పుష్య	ఉఫ	విశా	సర్వయోగము-సుఖము
ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హ	అనూ	అమృతయోగము-అర్థప్రాప్తి
అభిజి	పూభా	భర	ఆర్ద్రా	మఘా	చిత్రా	జ్యేష్ఠా	ముసలయోగము-అశుభము
శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతి	మూలా	గదాయోగము-రాజసన్మానము
ధని	రేవ	రో	పుష్య	ఉఫ	విశా	పూషా	మతంగయోగము-సంపత్తు
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసయోగము-అర్థనాశము
పూభా	భర	ఆర్ద్రా	మఘా	చిత్రా	జ్యేష్ఠా	అభిజి	శ్వేతయోగము-నిష్ఫలము
ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతీ	మూలా	శ్రవ	స్థిరయోగము-శుభము
రేవ	రో	పుష్య	ఉఫ	విశా	పూషా	ధనిష్ఠ	ప్రజోత్పత్తియోగము-శుభము

[illegible]

[illegible] ... మోసపుచ్చుచున్నారు. [illegible] అమృతాంజనము [illegible] ... తలనొప్పి ... నడుముపోట్లు ... పార్శ్వపు నొప్పుల బాధలను ... పోట్లు పోగొట్టును. ... అమృతాంజనమునకు సాటియైనమందు అమృతాంజనమే.



BEST INDIAN PAIN BALM


[illegible]

ఎమిడికల వెడలగొట్టును. జెబ్బుకుల [illegible]. తేలుపాటును తీసివేయును. దు[illegible]దను తొలగించును. కీళ్ళపోట్లు [illegible]గొట్టును. వాపులు, గాయములు, పుండ్లు, వీని కన్నిటికి అమృతము

ఈ మందును రుద్దగానే చెమట పట్టుటవలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించి దేహమున కారోగ్యము గలిగించును. నొప్పులను తీసివేయును.

అమృతాంజనమును విదేశములలో కూడ వాడుచున్నారు.

THE PRINCE OF WALES




వేల్సు యువరాజుగారు



౯౭ GENERAL SIR ARCHEBOLD MURRAY

జనరలు సర్ ఆర్కిబాల్డు ముర్రే



THE AMBULANCE CAR. M. A. C.

అంబ్యులెన్సుకారు. ఎమ్. ఏ. సి.

సుఖముగ స్వస్థలమును చేరిరి. అచిరకాలమున వారు ప్రచురింపబడఁజెచిన రాజ్యాంగవిధానము స్వరాజ్య స్థాపనమునకు మూలబీజముగ నుండుటకు భగవంతుఁడు దయచేయుఁగాత!

చెన్నపురి రాష్ట్రీయకాంగ్రెసు కమిటీకార్యములు, ముఖ్యముగ బిసెంటు అమ్మగారి నిర్బంధప్రవాసము, విశేషమైన యుత్సాహము కలిగించి స్వరాజ్యాందోళనమున కుత్తేజమును గలిగించినవి. నిరంకుశాధికారమును గర్హించుచు చేసిన సభలు తీర్మానములు ప్రజల స్వాభిప్రాయములను వ్యక్తము చేసినవి. ప్రజలు విషాదోపహతులై నిర్వీర్యులై స్వధర్మనిర్వహణమును గనలేనపుడు వారియం దాత్మవిశ్వాసము నుదయింపఁజేసి స్వరాజ్యైక్యమును నుద్ధరించిన సర్ సుబ్రహ్మణ్యయ్యరు భారతీయుల సన్మానసంస్మరణములకు పాత్రులు. వర్తమానకాలమునందు జాతీయస్వాతంత్ర్యధర్మము జాతీయసంరక్షణధర్మము స్వయంనియోగధర్మము లోకము నాకర్షించుచున్నవి. ఈ ధర్మములను స్థాపించుటయె మహాసంగ్రామమునకు ఫలము. కాళయుక్తి సంవత్సరాది సంచికయందు ప్రచురించిన వ్యాసములలో ప్రజల చిత్తంబుల నాకర్షించిన స్వరాజ్యస్థాపనవిషయము ప్రముఖము. సంచికయందు ముప్పది వ్యాసములు కొన్ని పద్యములు ప్రచురితములు. అందు 10 వ్యాసములు స్వపరిపాలనాది జాతీయ సమస్యలకు సంబంధించినవి గలవు. వ్యాసములందలి విశాలభావములు ప్రజాశయంబులను ఆంధ్రప్రపంచప్రబోధమును విశదము చేయుచున్నవి. సంచికయందు 150 చిత్రపటములు ప్రచురితములు. చిత్రపటములందు ఆంధ్రుల రాయబారము భారతమహిళలరాయబారము స్వరాజ్య ప్రతినిధుల రాయబారము రాజ్యాంగసంస్కరణ విచారణోపసంఘము (రాజప్రతినిధి చేమ్సుఫర్డు భూపేంద్రనాథ బాసు చార్లెసు రాబర్ట్సు చెన్నపురి గవర్నరు మొదలగువారు) బ్రాహ్మణేతర నాయకులు సామ్రాజ్యమంత్రులు వైశ్యనాయకులు మున్నగు విషయములకు సంబంధించినవి గలవు. లోకమాన్య తిలకు మహాత్మ గాంధి సర్ విశ్వేశ్వరయ్య రామానుజాచార్యుల చిత్రపటములు ముద్రితములు.

ముఖపటము

భారతమాతృస్వరూపము ముఖపటముగ ప్రచురింపఁబడినది. చిత్రపటమునం దొకచోట బ్రిటిషు పతాకమును మరొకచోట స్వరాజ్య పతాకమును గలవు. ఇరు పార్శ్వములందు హిందూ బౌద్ధ దేవాలయముల పటములును మహమ్మదీయ క్రైస్తవ ప్రార్థనా మందిరముల పటములును రాజదండ తులాపటములును గలవు. మధ్యభాగమునందు కమలాసనాసీనయై చతుర్భుజ భారతమాత విరాజిలుచున్నది. భారతమాత లిన హస్తములందు బ్రిటిషుపతాకను నొక హస్తమున స్వరాజ్యపతాకమును త్రిశూలచక్రములను అతిమనోహరముగ గలిగియున్నది. ఈ ముద్రలు మాతృదేశబలమునకు సామ్రాజ్యరక్షణమునకు భారతీయవిజ్ఞానమునకు చిహ్నములు. భగవత్పూజనమునందు ప్రపంచవ్యాప్తము లైన ముఖ్యమతములకు జాతులకు సామరస్యము సామాచర్యము గలిగినది. భారతమాతకు హిందువులు మహమ్మదీయులు క్రైస్తవులు ఆత్మగర్భసంజాతు లైన భారతీయులు. జాతి మత విలక్షణం బైన దేశభక్తిని సోదరప్రేమను అనుమానాకృతిని భారతమాత బోధించుచున్నది. ఆత్మసంరక్షణసామాగ్ర్యము లైన చక్రమును శూలమును ఉభయహస్తములందును ధరించిన భారతమాత సుబలత్వమును ప్రకటించుచున్నది. మహా జ్వాలలను సహాబలయుక్తంబును దివ్యంబును నైన మాతృస్వరూపము సంకీర్తనము సంభావనము సందర్శనము ఫలితమైన దేశారాధనమునకు సాధనములు. పాలకపాలితులు స్వప్రయోజన విముఖులై మాతృదేశారాధనపరాయణు లగుటకు హిందూదేశమాత్రి సహాయపడుఁగాక! అచిరకాలమున ప్రచురింపనున్న రాజ్యాంగ సంస్కరణ విధానము విశాలమై దూరాధరోక్తమై స్వరాజ్యస్థాపనమున కనుకూలమై భరతవర్షాభ్యుదయమునకును బ్రిటిషుసామ్రాజ్యబలమునకును లోకకల్యాణమునకును మూలబీజముగ పరిణమించుఁగాత!

అమూల్యమైన వ్యాసములను వ్రాసియు చిత్రపటములను పంపియు నితర విధముల సహాయమును చేసియు కాళయుక్తి సంవత్సరాది సంచికను ప్రచురించుటకు తోడ్పడిన మహాజనుల కనేకవందనంబులు.

కాళయుక్తి సంవత్సరమునం దాంధ్రులు సంకల్పసిద్ధులై కామితార్థములను పడయుదురుగాత! సర్వేశ్వరుఁడు సమస్తలోకములకు సుఖమును శాంతిని ప్రసాదించుఁగాత!

లోకవృత్తాంతము

సహాయజ్ఞాః ప్రజా స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః - అనేన ప్రసవిష్యధ్వ మేష వో స్త్విష్టకామధుక్.

విశ్వ మనంతము. అద్యంతరహితము. అసంఖ్యరూపపరిశోభితము. విచిత్రరూపపరికల్పితము. ఆత్మాధిష్ఠితము. ఆత్మభాసితము. ఆత్మస్థము. విశ్వావృతంబు లైన భావములు రూపములు ప్రజావికాసమునకై నిర్మింపఁబడినవి. విశ్వవికాసమునందు యుగములు మహాయుగములు మన్వంతరములు గతించినవి. దేశములు ఖండములు గోళములు గ్రహములు తారాగణములు నశించినవి. జీవజాలములు విలయము నొందినవి. విలయపరంపరలు పునర్నిర్మాణంబునకు సాధనంబు లైనవి. చరాచరరూపంబు లైన జలచరములను భూచరములను ప్రజావికాసమునకై స్రష్ట సృజించి తత్కాలమున ప్రజావికాసంబును నిర్దేశించెను. ప్రజాప్రసవప్రయత్నములందు ఉపకాలంబులకు సంరంభము సాధారణసాధనంబుగ వినియోగింపఁబడుచున్నది. చరముల పోషణమున కచరము లాధారములు. జంతువుల పోషణమునకు ఉద్భిజ్జము లాధారములు. ఉద్భిజ్జములు జంతువులు మనుజుల దేహపోషణమున కాధారములు. మనుజులు పితృలోకపోషణమునకును దివ్యపురుషుల పోషణమునకును ఆధారభూతులు. ప్రజాప్రసవమునకును ప్రజోపభోగమునకును వ్యాప్తం బైన లయవృత్తంబునకు బాహ్యాంతనిర్ణయము దుర్లభము. లయమునందు సృష్టియు సృష్టియందు లయమును ప్రకృతిసిద్ధములు. ప్రజావికాసార్థము సంప్రాప్తమైన సంరంభపరిణామము దుఃఖమయము, శోకాన్వితము. ప్రపంచపరిణామము దుఃఖశోకమయం బై సమ్మోహమును గలిగించుచున్నది. సామ్రాజ్యములు నశించినవి, నశించుచున్నవి. జాతు లంతరించినవి, అంతరించుచున్నవి. ప్రజలు దుఃఖపరంపరల ననుభవించిరి, అనుభవించుచున్నారు. దుఃఖశోకసాగరతరణము దుస్తరముగ నున్నది.

యజ్ఞారాధనము

అవతారపురుషు లీ పరమరహస్యమును లోకసంగ్రహార్థము వెల్లడి చేయుటకై! తమ జీవితంబులను వినియోగించిరి. బుద్ధదేవుఁడు ప్రపంచమును తరింపఁజేయుటకై సంపదలను రాజ్యమును సంసారమును పరిత్యజించెను. ఏసుక్రీస్తు మానవుల ముక్తికై ప్రాణములను సమర్పించెను. శ్రీకృష్ణుఁ డాత్మసిద్ధికి యోగమార్గమును జూపెను. సకలవేదములు సకలశాస్త్రములు సకలకర్మములు ప్రజల జీవితసాఫల్యమునకు సాధనంబులుగ నున్నవి. ఈ పరమార్థగ్రహణము సుఖమునకును విపరీతగ్రహణము దుఃఖమునకును మూలములు. ప్రజల ప్రసవమునకై సర్వేశ్వరుఁడు మహాయజ్ఞమును ప్రసాదించెను. ఆ యజ్ఞమును ప్రజలు జాతులు తమ సంస్కారమునకును దేశమునకును కాలమునకును తగినరీతి ననుష్ఠించుచు సుఖదుఃఖముల ననుభవించుచుందురు. యజ్ఞరూపము లనంతములు. కర్మయజ్ఞము తపోయజ్ఞము యోగయజ్ఞము స్వాధ్యాయయజ్ఞము బ్రహ్మయజ్ఞము యజ్ఞమునకు వివిధాంగములు. యాజకులు యజ్ఞరూపమునకు సదృశమైన ప్రతిఫలమును పడయుదురు. స్వార్థపరమైన యజ్ఞము పాపమునకును దుఃఖమునకును బంధనమునకును, పరార్థపరమైన యజ్ఞము పుణ్యమునకును సుఖమునకును మోక్షమునకును హేతుభూతములు. యజ్ఞవిదులు యజ్ఞశిష్టామృతభుజులు సుఖమును శాంతిని బ్రహ్మత్వమును పడయుదురు. యజ్ఞవిమూఢులు యజ్ఞఫలభుక్కులు దుఃఖమును నాశనమును పొందుదురు. వివిధము లైన యజ్ఞములకు కర్మములు మూలబీజములు. యజ్ఞములందు ద్రవ్యయజ్ఞము లధమములు. జ్ఞానయజ్ఞములు శ్రేష్ఠములు. స్వార్థపర మైన ద్రవ్యయజ్ఞపు ఫలము వర్తమానమహా

సుఖముగ స్వస్థలమును చేరిరి. అచిరకాలమున వారు ప్రచురింపఁదలఁచిన రాజ్యాంగవిధానము స్వరాజ్య స్థాపనమునకు మూలబీజముగ నుండుటకు భగవంతుఁడు తోడ్పడుఁగాత!

చెన్నపురి శాస్త్రాధికారుల నిరంకుశకార్యములు, ముఖ్యముగ బిసెంటమ్మ గారి నిర్బంధప్రవాసము, విశేషమైన యశాంతిని గలిగించి స్వరాజ్యాందోళనమున కుత్తేజమును గలిగించినవి. నిరంకుశాధికారమును గర్హించుచు చేసిన సభలు తీర్మానములు ప్రజల దృఢాభిప్రాయములను వ్యక్తము చేసినవి. ప్రజలు విషాదోపహతులై నిర్వీర్యులై స్వధర్మనిర్వహణమును గనలేనపుడు వారియం దాత్మవిశ్వాసము నుదయింపఁజేసి స్వార్థత్యాగము నుద్ధరించిన సర్ సుబ్రహ్మణ్యయ్యరు భారతీయుల సన్మానసంస్మరణములకు పాత్రుఁడు. వర్తమానకాలమునందు జాతీయస్వాతంత్ర్యధర్మము జాతీయసంరక్షణధర్మము స్వయంనియోగధర్మము లోకము నాకర్షించుచున్నవి. ఈ ధర్మములను స్థాపించుటయె మహాసంగ్రామమునకు ఫలము. కాళయుక్తి సంవత్సరాది సంచికయందు ప్రచురించిన వ్యాసములలో ప్రజల చిత్తంబుల నాకర్షించిన స్వరాజ్యస్థాపనవిషయము ప్రముఖము. సంచికయందు ముప్పది వ్యాసములు కొన్ని పద్యములు ప్రచురితములు. అందు 10 వ్యాసములు స్వపరిపాలనాది జాతీయ సమస్యలకు సంబంధించినవి గలవు. వ్యాసములందలి విశాలభావములు ప్రజాశయంబులను ఆంధ్ర ప్రపంచ ప్రబోధమును విశదము చేయుచున్నవి. సంచికయందు 150 చిత్రపటములు ప్రచురితములు. చిత్రపటములందు ఆంధ్రుల రాయబారము భారతమహిళలరాయబారము స్వరాజ్య ప్రతినిధుల రాయబారము రాజ్యాంగసంస్కరణ విచారణోపసంఘము (రాజప్రతినిధి మాంటెగు భూపేంద్రనాథ బాసు చార్లెసు రాబర్ట్సు చెన్నపురి గవర్నరు మొదలగువారు) బ్రాహ్మణేతర నాయకులు సామ్రాజ్యమంత్రులు వైశ్యనాయకులు మున్నగు విషయములకు సంబంధించినవి గలవు. లోకమాన్య తిలకు మహాత్మ గాంధి సర్ విశ్వేశ్వరయ్య రామానుజాచార్యుల చిత్రపటములు ముద్రితములు.

ముఖపటము

భారతమాతృస్వరూపము ముఖపటముగ ప్రచురింపఁబడినది. చిత్రపటమునం దొక మూల బ్రిటిషు పతాకమును మరొక మూల స్వరాజ్య పతాకమును గలవు. ఇరుపార్శ్వములందు హిందూ బౌద్ధ దేవాలయముల పటములును మహమ్మదీయ క్రైస్తవ ప్రార్థనా మందిరముల పటములును రాజదంపతుల పటములును గలవు. మధ్యభాగమునందు కమలాసన నాంమూర్తి చతుర్భుజ భారతమాత విరాజిలుచున్నది. భారతమాత తన హస్తములందు బ్రిటిషుపతాకసహితమైన స్వరాజ్యపతాకమును త్రిశూలచక్రములను అక్షమాలను గలిగియున్నది. ఈ ముద్రలు మాతృదేశబలమునకు సామ్రాజ్యరక్షణమునకు భారతీయవిజ్ఞానమునకు చిహ్నములు. భరతఖండమునందు ప్రపంచవ్యాప్తము లైన ముఖ్యమతములకు జాతులకు సంయోగము సామరస్యము గలిగినది. భారతమాతకు హిందువులు బౌద్ధులు మహమ్మదీయులు క్రైస్తవులు ఆత్మగర్భసంజాతులైన భారతీయులు. జాతి మత విలక్షణంబైన దేశభక్తిని సోదరప్రేమను అక్షమాలాకృతిని భరతమాత బోధించుచున్నది. ఆత్మసంరక్షణయోగ్యము లైన చక్రమును శూలమును ఉభయహస్తములందును ధరించిన భరతమాత సుబలత్వమును ప్రకాశింపఁజేయుచున్నది. మహాజ్వాలంబును మహాబలయుతంబును దివ్యంబును నైన మాతృస్వరూపపు సంకీర్తనము సంభావనము సందర్శనము ఫలితమైన దేశారాధనమునకు సాధనములు. పాలకపాలితులు స్వప్రయోజన విముఖులై మాతృదేశారాధనపరాయణు లగుటకు హిందూదేశమంత్రి మాంటెగు గారు దగకాలమున ప్రచురింపనున్న రాజ్యాంగసంస్కరణ విధానము విశాలమై దూరాధికారమై స్వరాజ్యస్థాపనమున కనుకూలమై భరతవర్షాభ్యుదయమునకును బ్రిటిషుసామ్రాజ్యబలమునకును లోకకల్యాణమునకును మూలబీజముగ పరిణమించుఁగాత!

అమూల్యమైన వ్యాసములను వ్రాసియు చిత్రపటములను పంపియు నితర విధముల సహాయమును చేసియు కాళయుక్తి సంవత్సరాది సంచికను ప్రచురించుటకు తోడ్పడిన మహాజనుల కనేకవందనంబులు.

కాళయుక్తి సంవత్సరమునం దాంధ్రులు సంకల్పసిద్ధులై కామితార్థములను పడయుదురుగాత! సర్వేశ్వరుఁడు సమస్తలోకములకు సుఖమును శాంతిని ప్రసాదించుఁగాత!

లోకవృత్తాంతము

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః - అనేన ప్రసవిష్యధ్వ మేష వో౽స్త్విష్టకామధుక్.

విశ్వమనంతము. ఆద్యంతరహితము. అనంతరూపపరిశోభితము. విచిత్రరూపపరికల్పితము. ఆత్మాధిష్ఠితము. ఆత్మభాసితము. ఆత్మస్థము. విశ్వాన్తర్గతంబు లైన భావములు రూపములు ప్రజావికాసమునకై నిర్మింపబడినవి. విశ్వవికాసమునందు యుగములు మహాయుగములు మన్వంతరములు గతించినవి. దేశములు ఖండములు గోళములు గ్రహములు తారాగణములు నశించినవి. జీవజాలములు విలయము నొందినవి. విలయపరంపరలు పునర్నిర్మాణంబునకు సాధనంబు లైనవి. చరాచరరూపంబు లైన జలచరములను భూచరములను ప్రజావికాసమునకై స్రష్ట సృజించి తన్మూలమున ప్రజావికాసంబును నిర్దేశించెను. ప్రజాప్రసవప్రయత్నములందు జీవజాలంబులకు సంరంభము సాధారణసాధనంబుగ వినియోగించుచున్నది. చరముల పోషణమున కచరము లాధారములు. జంతువుల పోషణమునకు ఉద్భిజ్జము లాధారములు. ఉద్భిజ్జములు జంతువులు మనుజుల దేహపోషణమున కాధారములు. మనుజులు పితృలోకపోషణమునకును దివ్యపురుషుల పోషణమునకును ఆధారభూతులు. ప్రజాప్రసవమునకును ప్రజోపభోగమునకును వ్యాప్తం బైన లయవృత్తంబునం దాద్యంతనిర్ణయము దుర్లభము. లయమునందు సృష్టియు సృష్టియందు లయమును ప్రకృతిసిద్ధములు. ప్రజావికాసార్థము సంప్రాప్త మైన సంరంభపరిణామము దుఃఖమయము, శోకాన్వితము. ప్రపంచపరిణామము దుఃఖశోకమయం బై సమ్మోహమును గలిగించుచున్నది. సామ్రాజ్యములు నశించినవి, నశించుచున్నవి. జాతు లంతరించినవి, అంతరించుచున్నవి. ప్రజలు దుఃఖపరంపరల ననుభవించిరి, అనుభవించుచున్నారు. దుఃఖశోకసాగరతరణము దుస్తరముగ నున్నది.

యజ్ఞారాధనము

అవతారపురుషు లీ పరమరహస్యమును లోకసంగ్రహార్థము వెల్లడి చేయుటకై తమ జీవితంబులను వినియోగించిరి. బుద్ధదేవుడు ప్రపంచమును తరింపజేయుటకై సంపదలను రాజ్యమును సంసారమును పరిత్యజించెను. ఏసుక్రీస్తు మానవుల ముక్తికై ప్రాణములను సమర్పించెను. శ్రీకృష్ణు డాత్మసిద్ధికి యోగమార్గమును జూపెను. సకలవేదములు సకలశాస్త్రములు సకలకర్మములు ప్రజల జీవితసాఫల్యమునకు సాధనంబులుగ నున్నవి. ఈ పరమార్థగ్రహణము సుఖమునకును విపరీతగ్రహణము దుఃఖమునకును మూలములు. ప్రజల ప్రసవమునకై సర్వేశ్వరుడు మహాయజ్ఞమును ప్రసాదించెను. ఆ యజ్ఞమును ప్రజలు జాతులు తమ సంస్కారమునకును దేశమునకును కాలమునకును తగిన రీతి ననుష్ఠించుచు సుఖదుఃఖముల ననుభవించుచుందురు. యజ్ఞరూపము లనంతములు. కర్మయజ్ఞము తపోయజ్ఞము యోగయజ్ఞము స్వాధ్యాయయజ్ఞము బ్రహ్మయజ్ఞము యజ్ఞమునకు వివిధాంగములు. యాజకులు యజ్ఞరూపమునకు సదృశ మైన ప్రతిఫలమును పడయుదురు. స్వార్థపర మైన యజ్ఞము పాపమునకును దుఃఖమునకును బంధనమునకును, పరార్థపర మైన యజ్ఞము పుణ్యమునకును సుఖమునకును మోక్షమునకును హేతుభూతములు. యజ్ఞవిదులు యజ్ఞశిష్టామృతభుజులు సుఖమును శాంతిని బ్రహ్మత్వమును పడయుదురు. యజ్ఞవిముఖులు యజ్ఞఫలభుక్తులు దుఃఖమును నాశనమును పొందుదురు. వివిధము లైన యజ్ఞములకు కర్మములు మూలబీజములు. యజ్ఞములందు ద్రవ్యయజ్ఞము లధమములు. జ్ఞానయజ్ఞములు శ్రేష్ఠములు. స్వార్థపర మైన ద్రవ్యయజ్ఞపు ఫలము వర్తమానమహా

శాసనము రాజ్యకాంక్షులకు నిరంతరము సంస్మరణ యోగ్యము.

కాళింగుల వినాశన మశోకచక్రవర్తికి మహాసంతాపమును కలిగించిన రీతిని వర్తమానమహాసంగ్రామ విలయము యూరపురాజ్యాధికారులకు ముఖ్యముగ జర్మను చక్రవర్తికి మహాసంతాపమును కలిగించుగాత! ఆ మహాసంతాపము స్వయంనియోగధర్మస్థాపనమునకును స్థిరశాంతిస్థాపనమునకును సాధనము కాగలదు.

జాతీయాహంకారము

పదునెనిమిదవ శతాబ్ది యంతమువఱకును లోకమునందు రాజ్యలోభము రాజుల నావరించినది. అలెగ్జాండరు నెపోలియను మహానుభావులు లోకసామ్రాజ్యములను స్థాపించుటకు సమకట్టి విఫలమనోరథు లైరి. పదునాల్గవ లూయి యూరపుఖండాధిపత్యమును వహింప సమకట్టి పరాభవము నందెను. వర్తమానకాలమునందు లోకసామ్రాజ్యసంపాదనమునకై సమకట్టిన జర్మను చక్రవర్తియు విఫలమనోరథుం డగుట సహజము. పూర్వము రాజుల నావరించిన రాజ్యలోభము పందొమ్మిదవ శతాబ్దినుండియు జాతుల నావరించినది. పాశ్చాత్యజాతులందు ప్రవర్ధమానం బైన భోగాభిలాష జాతీయావయవనిర్మాణమునకును జాతీయబలమునకును కారణము. యూరపు రాజ్యములందు ప్రవర్ధమానం బైన భాగ్యాభిలాషయు భోగాభిలాషయు అధికారాభిలాషయు పరపీడనమునకును ఆత్మవినాశనమునకును హేతుభూతములు. ధనార్జనమునందును రాజ్యసంపాదనమునందును సుఖారాధనమునందును యూరపు రాజ్యములలో మితిమీఱిన స్పర్ధ యేర్పడి నిశ్చల మైన జాత్యభిమానము దృఢముగ స్థాపింపఁబడినది. యూరపు ప్రజలు ఏకమతావలంబకులు; సమానధర్మసాంప్రదాయాచారబద్ధులు. కాని, జాతీయవైరమును జాతీయమాత్సర్యమును ప్రబలములు. స్లావులు ట్యూటనులు కెల్టులు సాక్సనులు క్రైస్తవమతావలంబకు లయ్యును స్వలాభాపేక్షాపరులై వైరబద్ధులై మత్సరగ్రస్తులై పరస్పరవినాశనమునకు పూనుకొనిరి. స్వార్థపరత్వమునకై విలసితం బైన పాశ్చాత్యజాతీయధర్మము పరపీడనమునకును లోకవిలయమునకును మూల మైనది. పాశ్చాత్య జాతీయనిర్మాణము ఆధిభౌతికము, దయాదాక్షిణ్యరహితము. జర్మనులు సర్వస్వముగ లోకవినాశమునకును ఆత్మసంహారమునకును ఉపక్రమించిరి. లక్షలకొలఁది యోధులు జాత్యభిమానప్రేరితు లయి మాతృదేశమునకై ప్రాణసమర్పణంబును జేసెడి విధము విస్మయమును గలిగించుచున్నది. జాత్యభిమానము మితిమీఱినపుడు మదావేశపూరితం బై వివేకరహితం బై ప్రయోజనశూన్యం బై యనర్థపరంపరలకు కారణం బగుచున్నది. జర్మనుల స్వదేశాభిమానము సంస్తుత్యం బైనను తదుపయోగము గర్హ్యముగ నున్నది. శ్రీకృష్ణుని యాసురపురుషలక్షణాభివర్ణనము జర్మనుల జాత్యభిమానమును తెలుపుచున్నది.

> ఇద మద్య మయాలబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్,
> ఇదమస్తీ దమపి మే భవిష్యతి పునర్ధనమ్.
> అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యేచాపరా నపి,
> ఈశ్వరోహ మహం భోగీ సిద్ధోహం బలవాన్ సుఖీ.
> ఆఢ్యోభిజనవా నస్మి కోన్యోస్తి సదృశో మయా
> యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః.

* * * *

> ఆత్మసంభావితా స్తబ్ధా ధనమాన మదాన్వితాః
> యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్.

అహంకారపూరితులు మిన్ను మన్ను గానరు. అభిమానోపహతచేతస్కులై స్వోత్కర్షపరాయణులై చిత్తవిభ్రాంతులై విప్లవకారు లగుచున్నారు. స్వార్థపర మైన కర్మములు జ్ఞానము ద్రవ్యయజ్ఞములై పరపీడనమునకును ఆత్మహానికిని కారణంబు లగుచున్నవి. గాఢ మైన జాతీయాభిమానము స్వలాభపోషణమునకై వినియోగపడుటకు యూరపు రాజ్యములు రాజ్యదేవతలను ప్రతిష్ఠించినవి. యూరపుఖండమునందు స్థాపిత మైన నూతనరాజ్యధర్మముయొక్క ఫలము భావికాలమునందు విశదము కాఁగలదు.

ప్రజారాజ్యసమాశ్రయము


ప్రజలు రాజ్యము అన్యోన్యసమాశ్రయపోషణముల వలన ప్రవర్ధితములు. వర్తమానయుగమునందు ప్రజలకును రాజ్యములకును గల యవినాభావసంబంధము స్థిరపడినది. ప్రజలే రాజ్యము. రాజ్యమే ప్రజలు. రాజ్యము ప్రజాధీనము. ప్రజలు రాజ్యాధీనులు. రాజ్యము ప్రజాస్వామ్యత్వాధీనము. ప్రజలు రాజ్యాధికారాధీనులు. శాసనములు ప్రజానిర్మితములు. అధికారులు ప్రజానియుక్తులు. రాజ్యము ప్రజాయత్తము, ప్రజారక్షితము, ప్రజాపోషితము. రాజ్యధర్మభావము జర్మను సామ్రాజ్యతంత్రమునందు సుప్రతిష్ఠితము, సుప్రకాశితము. ప్రజలు నిర్బంధసైన్యశిక్షను పడసి సర్వమును రాజ్యదేవతకు సమర్పింప సంసిద్ధులై యున్నారు. యుద్ధరంగమునందు జర్మను ఫ్రెంచి యోధులు చూపుచున్న త్యాగశీలము ఆశ్చర్యజనకము. విజయకాంక్షులై నిశ్చయముగ లక్షల కొలఁది యోధులు శతఘ్నులకు బలి యగుచున్నారు. యోధుల త్యాగమునకు వారి శిక్షణము మాతృదేశాభిమానము జాతీయాభిమానము కారణములు. ఈ సుగుణంబులు లోకహితార్థము వినియోగపడినపుడు సుఖము స్వార్థసిద్ధికై వినియోగపడినపుడు దుఃఖము సంప్రాప్తంబగుచున్నవి. బ్రిటీషుసామ్రాజ్యాధికారులును వుడ్రో విల్సను గారును ఈ సుగుణములు లోకహితార్థమై వినియోగపడుటకు ప్రయత్నింపవలయు నని ప్రకటించుచున్నారు. వారి ప్రయత్నములు సఫలములైనయెడల యజ్ఞఫలము పవిత్రవంతమై శ్రీకృష్ణభగవానుఁడు చేసిన గీతోపదేశమునకు సదృశంబుగ నుండఁగలదు.

భోక్తారం యజ్ఞతపసాం సర్వదేవమహేశ్వరం
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి.

ప్రాచ్యుల భారము నెల్ల తాము వహించుచున్నామని పాశ్చాత్యరాజనీతిజ్ఞులు ప్రకటించుచున్నారు. ప్రాచ్యరాజ్యాక్రమణమును పాశ్చాత్యులు స్వప్రయోజనార్థమై చేసిరి గాని ప్రాచ్యుల తరణార్థమై చేయలేదని ప్రపంచచరిత్ర చాటుచున్నది. ప్రాచీప్రతీచీసంసర్గమునందు ప్రాచ్యులకు తరణోపాయ మేర్పడుట కాకతాళీయన్యాయము. రాజ్యాంగములందు ధర్మచింతన మసంభవము. సకలము న్యాయసూత్రబద్ధమై ప్రవర్తించుచుండును. జర్మనుల రాజ్యవ్యాపనాకాంక్ష స్వయంతీర్ణమున కేర్పడినది గాని పరుల సంతరణమున కేర్పడలేదు. ఆత్మసంరక్షణము ఆత్మోపభోగము ఆత్మవిజృంభణము రాజ్యవ్యాపనమునకు మూలాంకురములు. జర్మను లీ కార్యమును సాధించుటకై ఏఁబదేండ్లనుండి ప్రయత్నము చేయుచుండిరి. జర్మనుల దురుద్దేశము నింద్యం బైనను వారి పూనిక దూరదృష్టి ప్రశంసనీయములు.

స్వయంతరణము

లోకమునం దెవరి తరణోపాయమునకు వారు కర్తలు. తరణోపాయమున కవసరమైన సకలసాధనంబులను కలిగియుండుటకు జాతులు ప్రయత్నించుట ధర్మముగ నున్నది. ఆత్మసంరక్షణమున కవశ్యమైన సాధనసంపద లేనపుడు జాతీయవిజృంభణము జాతీయవికాసము జాతీయసంరక్షణము దుర్ఘటం బగును. పరపోషణము పరాధీనత స్వకీయవిజృంభణమునకు వికాసమునకు ప్రతికూలములు. ఈ తత్త్వము ననుసరించియె స్వయంనియోగధర్మము జాతీయస్థితికి మూలబీజ మని పాశ్చాత్యరాజనీతిజ్ఞు లందఱును అంగీకరించుచున్నారు. రుష్యా పరివర్తనమునం దీ ధర్మ మంగీకృతము. జర్మనులు రుష్యాసంధియం దీ ధర్మము నంగీకరించిరి. స్థిరశాంతికి స్వయంనియోగధర్మము మూల మని వుడ్రో విల్సను లాయిడు జార్జి గార్లు ప్రకటించిరి. భారతజాతియొక్క వికాసవిజృంభణములకు స్వయంనియోగధర్మావలంబన మవశ్య మని దేశకాలపరిస్థితులను పరిశీలించినవారికి విశద మగుచున్నది. బ్రిటీషుసామ్రాజ్యమునందు వర్తమానభారతజాతీయస్థితి దుర్భరము, దుస్తరము. దేశస్థితికిని ప్రజాబాహుళ్యమునకును తగిన వికాసము విజృంభణము బలము కలుగలేదు. వర్తమానపరిస్థితులందు కలుగుట దుర్లభము. బ్రిటీషు సామ్రాజ్యమునకును సామ్రాజ్యాంతర్గతంబైన భరతఖండమునకును శుభస్థితి కలుగుటకు బ్రిటీషు ప్రజలకీ సత్యము హృద్గతంబు గావలయును. ఏతత్ప్రయోజనము కలుగుటకై భరతఖండమునందు రాజ్యాంగాందోళనము పర్యాప్తంబగుచున్నది.



విడుదల కాబడిన నిర్బంధితులకు చెన్నపురివాసు లొసంగిన స్వాగతము

LOK. TILAK'S DEPUTATION TO ENGLAND



లోకమాన్య తిలకు గారి ఆంగ్లసందేశము

ఖండములలోని రాష్ట్రములు	ఎట్లు లభించినది	వత్సరము	చదరపు మైళ్లు	జనసంఖ్య	ఎగుమతులు	దిగుమతులు
ఈజిప్టు	ఆక్రమించుకొనఁబడినది	1882	400,000	12,000,000	28,000,000	29,000,000
సుడాను	జయింపఁబడినది	1898	1,000,000	2,000,000	—	—
మారిషసు	,, ఇచ్చివేయఁబడినది	1810-1814	720	370,000	2,700,000	2,500,000
సీచిలీసు	సమాధానముమీఁద ఇచ్చివేయఁబడి	1814	150	23,000	78,000	110,000
ఆసెన్షను	ఆక్రమించుకొనఁబడినది [నది	1815	40	150	—	—
సెయింటుహెలీన	జయింపఁబడినది	1673	47	3,500	42,000	6,000
అమెరికా						
ఒంటారియో	జయింపఁబడి ఇచ్చివేయఁబడినది	1759-1763	407,250			
క్విబెకు	,, ,, ...	1759-1763	706,850			
నోవాస్కోషియా	,, ,, ...	1627-1713	21,500			
న్యూబ్రన్స్‌విక్కు	సమాధానముమీఁదనిచ్చివేయఁబడి	1763	28,000			
ప్రిన్సుఎడ్వర్డు ద్వీపము	జయింపఁబడినది [నది	1745-1763	2,200			
బ్రిటీషుకొలంబియా	అధినివేశింపఁబడినది	1670	355,900	7,200,000	140,000,000	79,000,000
మెనిటోబా	,, ...	1812	251,900			
ఆల్బర్టా	,, ...	1670	255,800			
సస్కాచెవాను	,, ...	167	251,700			
పశ్చిమోత్తర రాష్ట్రములు	,, ...	1670	1,250,000			
న్యూఫౌండ్లాండు	సమాధానముమీఁదనిచ్చివేయఁబడి	1583	40,000	240,000	2,700,000	2,400,000
జమెయిక	జయింపఁబడినది [నది	1655	4,200	850,000	3,050,000	2,710,000
బాహామసు	అధినివేశింపఁబడినది	1629	4,400	56,000	358,000	276,000
లీవర్డు ద్వీపములు	,, ...	1623-1658	750	130,000	640,000	508,000
విండ్వర్డు ద్వీపములు	ఇచ్చివేయఁబడినది	1763, 1783	510	200,000	800,000	800,000
బార్బడాసు	అధినివేశింపఁబడినది	1605	170	196,000	1,460,000	1,016,000
ట్రినిడాడు, టోబాగో	జయింపఁబడినది	1797	1,860	330,000	4,700,000	4,500,000
బ్రిటీషు గయానా	జయింపఁబడి ఇచ్చివేయఁబడినది	1803-1814	90,500	310,000	1,700,000	1,577,000
బ్రిటీషు హాండురాస్	,, ...	1798	8,600	40,500	700,000	550,000
బర్ముడా	అధినివేశింపఁబడినది	1612	20	19,000	637,000	117,000
ఫాక్లాండు ద్వీపములు	సమాధానముమీఁదనిచ్చివేయఁబడి	1771	6,500	3,240	100,000	620,000
దక్షిణజార్జియ	,, [నది	1771	1,000	—	—	—
ఆస్ట్రేలేషియా						
న్యూసౌతు వేల్సు	అధినివేశింపఁబడినది	1788	310,400	1,650,000		
విక్టోరియ	,, ...	1832	88,000	1,320,000		
దక్షిణఆస్ట్రేలియ	,, ...	1836	904,000	409,000	78,000,000	80,000,000
క్వీన్సులాండు	,, ...	1824	670,500	606,000		
టాస్మానియ	,, ...	1803	26,200	191,000		
పశ్చిమఆస్ట్రేలియ	,, ...	1828	976,000	282,000	31,000,000	22,000,000
న్యూజిలాండు	,, జయింపఁబడినది	1815	105,000	1,050,000	959,000	1,060,000
ఫిజి	స్వదేశీయులయొద్దనుండి ప్రతిగ్ర	1874	7,500	180,000	—	—
పాపువ	కలుపుకొనఁబడినది [హింపఁబడినది	1884	90,540	360,000		
పసిఫిక ద్వీపములు	సమాధానముమీఁద నియ్యఁబడినది	1893-1906	12,500	200,000	850,000	800,000

బ్రిటీషు సామ్రాజ్యము

భూగోళమునందు భూభాగవైశాల్యము 5,12,30,000 చదరపు మైళ్లు. అందు బ్రిటీషుసామ్రాజ్యవైశాల్యము 1,27,47,324. ప్రపంచమునందలి ప్రజాసంఖ్య 1,72,13,86,045. అందు 43,95,74,001 ప్రజలు బ్రిటీషు సామ్రాజ్యమునందుఁ గలరు. భూభాగమునందును జనసంఖ్యయందును నాల్గవ వంతు బ్రిటీషుసామ్రాజ్యమునఁ గలదు. భరతఖండవైశాల్యము 17,89,156 చదరపుమైళ్లు. జనసంఖ్య 32,00,00,000. బ్రిటీషుసామ్రాజ్యవిస్తీర్ణమునందు ఏడవవంతు వైశాల్యమును జనసంఖ్యయందు మూఁడుపాళ్లు జనసంఖ్యయు భరతఖండము కలిగియున్నది. భరతఖండము సుజలపూరితము, ఫలవంతము, సహజసంపద్భరితము, జనాకీర్ణము, ప్రాచీనసభ్యతాశోభితము, బ్రిటీషుసామ్రాజ్యమునకు శిరోభూషణము. లోకమునందలి నాల్గవ వంతు సంపద్బలమును ప్రజాబలమును కలిగియుండియు బ్రిటీషుసామ్రాజ్యము మహాబలసమన్వితము గాకుండుటకును విషమావస్థ పడయుటకును కారణంబులు విచారయోగ్యంబులు. బ్రిటిషు సామ్రాజ్యము సుబలాన్వితంబైన శత్రుకోటికి దుర్భేద్యమై స్థిరశాంతిస్థాపనమునకు సాధనమై ప్రజాస్వామ్యత్వమునకు బలప్రదమై ధర్మపోషణమునకు నిలయము కాఁగలదు.

బ్రిటీషుప్రజల శీలము

బ్రిటీషు జాతి శీలము విచిత్రము. ఉదారభావము స్వాతంత్ర్యప్రియత్వము చిత్తస్థైర్యము రాజ్యాంగపరిజ్ఞానము బ్రిటీషుప్రజలకు చిరకాలాగతంబులైన సుగుణంబులు. బ్రిటీషుప్రజల ప్రతిభకు మహాసామ్రాజ్యనిర్మాణమును నిర్వహణమును తార్కాణములు. బ్రిటీషు ప్రజలకు స్వోత్కర్ష ఆత్మవిశ్వాసము అత్యధికము. ఉదారభావనసత్వరారంభస్వభావము న్యూనము. ప్రవర్ధమానంబైన సామ్రాజ్యసంరక్షణమునకును వికాసమునకును సదృశంబైన ప్రచలనము బ్రిటీషు ప్రజలయందు దుర్లభము. బ్రిటీషు ప్రజలకు పూర్వస్థితిసంరక్షణమునందును మందగమనమునందును విశ్వాస మధికము. సామ్రాజ్యాంతర్భాగములు మాతృదేశమునకత్యంతదూరమునందుఁ గలవు. న్యూజిలాండు ఆస్ట్రేలియా దేశములు 10,000 భరతఖండము 6,000 మలయా రాజ్యము 7,000 కనడా దేశము 4,000 మైళ్ల దూరమునందుఁ గలవు.

సామ్రాజ్యరక్షణము

బ్రిటీషు సామ్రాజ్యమునకు మాతృభూమియైన బ్రిటిషు ద్వీపములు 1,21,512 మైళ్ల వైశాల్యమును 464 లక్షల ప్రజలను కలిగియుండి 1,31,58,683 మైళ్ల వైశాల్యమును 4,342 లక్షల ప్రజలును గల మహాసామ్రాజ్యమును పాలించుచున్నవి. నాలుగు కోట్ల బ్రిటీషుప్రజలు 43 కోట్ల సామ్రాజ్యవాసులను పాలించుట యత్యాశ్చర్యకరమైన విషయము. సామ్రాజ్యాంగములకును మాతృభూమికిని గల దూరమును తలఁచుకొనినప్పుడీ యాశ్చర్యము ద్విగుణీకృతంబగుచున్నది. బ్రిటీషు సామ్రాజ్యరక్షణమునకును పోషణమునకును బ్రిటీషు నౌకాదళము సాధనముగ నున్నది. దూరస్థములైన సామ్రాజ్యాంగములకు నౌకాదళసాహాయ్యమువలననే గమనాగమనములు సాధ్యములు. బ్రిటీషునౌకాబలము బలహీనమైన, సామ్రాజ్యాంగముల బంధనములు శిథిలంబులై సామ్రాజ్యరక్షణము దుర్లభంబగును. బ్రిటీషురాజ్యాంగవేత్తలు గతశతాబ్దియందు నౌకాదళమును బలపఱచి సామ్రాజ్యమును పోషించిరి. లోకమునందితరజాతులు నిద్రావస్థయందు మునిఁగియున్నప్పుడు బ్రిటీషు ప్రజల ప్రతిభ యప్రతిహతముగ సాఁగెను. యూరపుఖండమునందు జర్మనుల విజృంభణము ఆసియాఖండమునందు జపానీయుల విజృంభణము బ్రిటీషు ప్రతిభకు భంగమును కలిగించినవి. బ్రిటీషు రాజనీతిజ్ఞుల ప్రతిభ బ్రిటీషు నౌకాదళబలము బ్రిటీషు సామ్రాజ్యము నింతవఱకును కాపాడినవి. వర్తమాన మహాసంగ్రామమువలన పరిస్థితులు సంపూర్ణముగ మారినవి. ప్రబలమైన రుష్యాసామ్రాజ్యము విచ్ఛిన్నమైనది. జర్మనుల విజృంభణము స్థిరపడినది. తురుష్కులు జర్మనుల నాయకత్వము నంగీకరించిరి. తురుష్కుల మిత్రత్వ

మువలన జర్మనులకు మహమ్మదీయుల సానుభూతి కలిగినది. రుష్యావినాశమువలన జర్మనులు సామదానభేద దండోపాయములను పూని తమ బలమును బర్లినునుండి అఫ్గనుస్థానమువఱకును వ్యాపింపఁజేయ సమకట్టిరి. దుర్బలస్థితియం దున్న రుష్యాకు ప్రతిఘటనసామర్థ్యము లేదు. రుమేనియా జర్మనులకు లోఁబడినది. బాల్కను రాష్ట్రములందు బల్గేరియా జర్మనులతో చేరి యుద్ధము చేయుచున్నది. సర్వియా మోంటినిగ్రో రాజ్యములు నాశము నొందినవి. గ్రీసుదేశము మిత్రమండలితోఁ గలిసినది. తురుష్కసామ్రాజ్యము జర్మనులతో చేరి పోరుచున్నది. పారసీకము దుర్బలదశయం దున్నది. జర్మనులను ప్రతిఘటించుటకు తగిన బలవద్రాజ్యము బర్లినుఅఫ్గనిస్థానముల నడుమ లేదు. జర్మను సామ్రాజ్యవ్యాపనము నాసియాఖండమునందు ప్రతిఘటించుటకై బ్రిటీషుసైన్యములు మెసపొటేమియా పలస్తీను దేశములందు యుద్ధయాత్రను జయప్రదముగ జరుపుచున్నవి. రుష్యానిర్గమనమువలన జర్మనుబలములు దక్షిణరుష్యామార్గమున అఫ్గనుస్థానము చేరుటకు వీలు కల్గినది. అఫ్గనుస్థానమున కపాయము సంభవమైన భరతఖండమునకును యుద్ధోపద్రవము కలుగుట సహజము. ఆసియాఖండమునందు సంభవము కాఁగల యుద్ధోపద్రవము నాఁపుటకు వలయు శక్తిసామర్థ్యములు భరతఖండమునకు భారతమాతబలము మాత్రమే ప్రక్షిప్తముగఁ గలవు.

బ్రిటీషు రాజనీతిజ్ఞులు దూరదృష్టిని విశ్వాసమును కలిగి ప్రవర్తించియుండిన జర్మనుల విజృంభణమునకు ఆసియాఖండమునందు ప్రతిఘటనము భరతఖండమువలన కలిగియుండును. సామ్రాజ్యవిషమదశయందు భారతయోధులు బ్రిటీషుసామ్రాజ్యమును సంరక్షించిరి. ఫ్లాండర్సు ఆఫ్రికా తుర్కి- మెసపొటేమియా పలస్తీను రంగములు భారతయోధరక్తసిక్తంబులై, భారతమాత మహాబలము బ్రిటీషుప్రజలకు సువ్యక్తం బైనది. బ్రిటీషుసామ్రాజ్యాంగము లైన వలసరాజ్యములకు ఆసియాఖండమునందు జర్మనుల విజృంభణము నాఁపుటకు సామర్థ్యావకాశములు లేవు. యూరపురాజ్యముల బలవికాసములకు ఆసియాఖండరాజ్యాధిపత్యము మూలబీజము. బ్రిటీషుసామ్రాజ్యోన్నతస్థితికి భరతఖండరాజ్యాధిపత్యము ముఖ్యసాధనము. పాశ్చాత్యరాజ్యముల పోషణమున కవసరమైన పదార్థములు విశేషముగ ప్రాచ్యరాజ్యలబ్ధములు. అన్నాదిపదార్థంబు లన్నియు పాశ్చాత్యరాజ్యములకు పరదేశములనుండి రావలసియున్నవి. బ్రిటీషుద్వీపముల కీస్థితి ముఖ్యముగ కలదు. బ్రిటీషు రాజ్యాధికారులు భరతఖండమును తమ పోషణమున కవసర మని తలంచిరి గాని రక్షణమున కవసరం బని తలంపలేదు. బహిఃకక్షి పరాధీనం బైనపు డంతఃకక్షియు కాలక్రమమున పరాధీనం బగుట సహజము. వర్తమాన మహాసంగ్రామమువలన బ్రిటీషురాజనీతిజ్ఞులకు భరతఖండపు రక్షణసామర్థ్యము విస్పష్టం బైనది. భరతఖండమునందు యుద్ధనిర్వాహణమున కవసరమైన ప్రజాబలమును సంపద్బలమును గలవు. దేశమునందుఁ గల బలసంపదలు సంవర్ధితం బైన, భరతఖండము ఆత్మసంరక్షణమునకును బ్రిటీషుసామ్రాజ్యసంరక్షణమునకును తగిన స్థితియం దుండియుండును. ఆంగ్లరాజనీతిజ్ఞులిపుడు కన్నులు విప్పి భారతమాత బలమును సందర్శింప సమకట్టిరి. సమయము దాఁటినపుడు చేసిన ప్రయత్నములు కార్యసాధనమున కనుకూలములు గావు. వర్తమానకాలమునందు బ్రిటీషురాజనీతిజ్ఞులు చేయు ప్రయత్నములు గతజలసేతుబంధనమువలె నున్నవి.

బ్రిటీషుసామ్రాజ్యమునకు భారతీయుల సంపూర్ణబలము కలుగుటకు భారతమాతకు సుబలదశ సంప్రాప్తము కావలయును. భారతమాతకు సుబలదశ సంప్రాప్తం బగుటకు భారతీయులకు సుస్థిరమైన దేశభక్తి కలుగుట యవసరము. దేశభక్తులు స్వదేశసంరక్షణార్థము ప్రాణమానధనములను ఫలాపేక్ష లేకయె సమర్పించుట ప్రకృతిధర్మము. భావరహితమైన త్యాగ మసంభవము. భారతీయులకు బ్రిటీషుసామ్రాజ్యసంరక్షణమునందు బాధ్యత కలుగుటకు సామ్రాజ్యమునందు ఇతరరాజ్యములకుఁ గల గౌరవప్రతిపత్తులను వారు కలిగియుండుట యవసరము. బ్రిటీషుసామ్రాజ్యాంతర్భాగముల స్థితిగతులను పరిశీలించినపుడు భరతఖండమునకు

సామ్రాజ్యమునందు వలస రాజ్యములకుం గల గౌరవ ప్రతిపత్తులు లేవని విశద మగుచున్నది.

యుద్ధ మారంభ మైన తరువాత బ్రిటీషు రాజనీతిజ్ఞుల దృక్కోణమునందు స్వల్ప మైన మార్పు కలిగినది. సామ్రాజ్యసభయందు హైందవప్రతినిధులకు ప్రవేశము కలిగినది. గతసంవత్సరమునందు సామ్రాజ్యసభకు నియుక్తు లైన సర్ జేమ్సు మెస్టను సర్ సత్యేంద్ర ప్రసన్న సింహ బికానీరు మహారాజు గార్లు ప్రభునియుక్తులు గారు; హిందూదేశమంత్రులును గారు. వర్తమానసంవత్సరమునందు నియుక్తు లైన సభ్యులును ప్రజానియుక్తులు గారు. అధికారనియుక్తులు ప్రజలయందుత్సాహమును కలిగింపనోపరు. ముఖ్యమంత్రి బ్రిటీషు సామ్రాజ్యమునందు వలసరాజ్యములు సమభాగు లనియు భరతఖండము ముఖ్యభాగ మనియు తెలిపియుండెను. భరతఖండమునకు బ్రిటీషు సామ్రాజ్యమునందు వలస రాజ్యములనువలె సమభాగత్వమును కల్పించుట సామ్రాజ్యనిర్వహణమునం దభిమానమును కల్పించుటకు ముఖ్యసాధనము. పరిపాలనమునందు బాధ్యత లేని ప్రజలు రక్షణమునందు బాధ్యత వహించుట దుర్లభము. భరతఖండమునందు బాధ్యత గల పరిపాలనమును స్థాపించుటవలన భారతీయులు బ్రిటీషు సామ్రాజ్యరక్షణమునందు బాధ్యత వహింపఁగలరు. పరిపాలనభారము పరాధీనమునం దుండఁగ, సంరక్షణభారమునందు భారతీయుల కుత్సాహాభిమానములు కలుగుట యసాధ్యము. ఆంగ్లరాజనీతిజ్ఞులు ప్రకృతిధర్మమును పరికించి భరతఖండమునందు సత్వరముగ స్వపరిపాలనమును స్థాపించి సామ్రాజ్యరక్షణమునం దభిమానోత్సాహములను కలుగఁజేయుటకు నిశ్చలచిత్తముతో పాటుపడుట లోకకల్యాణమునకు మూలబీజము. ఆత్మరక్షణమునకును సామ్రాజ్యసంరక్షణమునకును భారతమాతకుఁ గల సదుపాయము లితరరాజ్యములకు లేవు. భరతఖండమునకుఁ గల యపారమైన సదుపాయములను వికసింపఁజేయుట సామ్రాజ్యబలమునకు ముఖ్యసాధనము. బ్రిటీషుసామ్రాజ్య ప్రజలయందు మూఁడు వంతుల ప్రజలకు భరతఖండము నిలయము. ముప్పది మూఁడు కోట్ల ప్రజలు నిరాయుధులై పరతంత్రులై దారిద్ర్యగ్రస్తులై విద్యావిహీనులై సంకటయాతన్ములై యున్న యెడల సామ్రాజ్యసంరక్షణము దుర్లభ మని విచారజ్ఞులకు విదితము కాకమానదు. ఆంగ్లరాజనీతిజ్ఞుల కీ మహావిషయము గోచరించకుండుట శోచనీయము.

నూతన రాజ్యాంగ సమస్యలు

వర్తమానమహాసంగ్రామ మపార మైన రాజ్యాంగ సమస్యలకు హేతుభూతము కాఁగలదు. యుద్ధాంతమునందు ప్రజాస్వామ్యత్వమునకు ప్రముఖత కలుగఁగలదు. ధనస్వామ్యత్వమునకును అధికారస్వామ్యత్వమునకును ప్రముఖత తగ్గఁగలదు. రాజ్యనిర్మాణమునందు స్వయంనియోగసిద్ధాంత మవలంబితము కాఁగలదు. రుష్యావిలయమునందు జర్మనుజాతీయవిజృంభణమును చీనాజాతీయవిజృంభణమును జపానుజాతీయవిజృంభణమును సర్వమహమ్మదీయవిజృంభణమును సంభవములు. జర్మనుజాతీయవిజృంభణము సకలారిష్టములకును మూలము కాఁగలదు. జర్మనువిజృంభణము యుద్ధఫల మైన, యూరపు ఆసియా ఆఫ్రికా ఖండములకు జర్మనుల నిరంకుశాధికారము వ్యాపించుట సహజము. లోక సంగ్రహణమునకు ధర్మము మూలము గాక బలము మూలము కాఁగలదు. బ్రిటీషుసామ్రాజ్యమును అమెరికా సంయుక్తరాష్ట్రములును ఫ్రాన్సును ధర్మబలమును స్థాపించుటకు సమకట్టినవి. మిత్రమండలి సంకల్పములను సఫలము చేయుటకై భారతీయులు తమ మహోత్సాహమునఁ సకలవిధముల తోడ్పడిరి. వర్తమానవిషమపరిస్థితులందు యుద్ధనిర్వహణమునకు భారతీయుల సహాయ మధికతరముగ నవసరం బని ప్రధానమంత్రి లాయిడు జార్జి గారు రాజప్రతినిధికి సందేశమును పంపిరి. జార్జిచక్రవర్తి "సామ్రాజ్యావసరములు హిందూదేశమునకు యుద్ధనిర్వహణమున కవకాశములను కల్పించినవి." అని సందేశమును పంపెను. ఢిల్లీనగరమునందు ఏప్రిలు 27-వ తేదిని కూడిన మహాసభయందు చమ్సుఫర్డు ప్రభువు సామ్రాజ్యావసరములను భరతఖండపు బాధ్యతలను సవిస్తరముగ విశదీకరించెను. రాజప్రతిని

సంభాషణమును చక్రవర్తి సందేశమును సంతృప్తికరములు గావు. యుద్ధనిర్వాహణమునందు అయిర్లాండు ప్రజల సహాయమును పడయుటకై తత్క్షణస్వరాజ్యస్థాపన మవసరమనియు భరతఖండమునందు రాజకీయాందోళన మనుచిత మనియు నాంగ్లరాజ్యాభిమానులు ప్రకటించుచున్నారు. ఏకధర్మమునె అయిర్లాండునకొక విధమునను భరతఖండమున కింకొక విధమునను సమన్వయింపఁ జేయుట రాజనీతి కాఁజాలదు. రాజ్యాంగాందోళనమును విజయాంతమగునంతవరకును విరమింపఁజేయుట యవసర మని రాజప్రతినిధి తెలిపెను. భరతఖండము యుద్ధనిర్వాహణమునకై సైన్యములను ద్రవ్యమును సమకూర్చుట యవసరము. ప్రజల కుత్సాహ ముండినఁగాని ఈ కార్యనిర్వాహణము సాధ్యము గాదు. మూలసిద్ధాంతముల భేదభావనివారణతో సంప్రతించుట యసంగత మని రాజప్రతినిధి తెలిపియుండెను. హిందూదేశరాజ్యాంగసమస్యల పట్ల భారతీయులకును ఆంగ్లేయులకును దృక్కోణమునందు సమానదశ కలుగుట యసంభవము. లోకమాన్య తిలకు మహాత్మ గాంధి రవీంద్రనాథాదుల భారతదేశభక్తి యప్రతిమానము. ఆంగ్లరాజ్యాధికారులకును భారతదేశభక్తులకును సమానస్పృహము స్వపరిపాలనదశయందు మాత్రమే సాధ్యము. స్వరాజ్యపు రాయబారముల ప్రతిషేధమును ప్రజారంజకుల ప్రతిషేధమును భారతీయుల కసంతృప్తిని కలిగించినవి. ప్రజలకు పరిపాలనమునందు బాధ్యత యున్నపుడె సమగ్రమైన సాహచర్యము సాధ్యము. వర్తమానవిషమదశయందు భరతఖండసంరక్షణమునకు సముచితము ప్రజల సాహచర్య మవసరము. ఆంగ్లయోధులు ఆంగ్లాధికారులు సామ్రాజ్యపాలనమును యథేచ్ఛముగ చేసెడి శక మంతము నొందినది. ముప్పదిమూఁడుకోట్ల మంది భారతీయులను 1,70,000 మంది యాంగ్లులు పాలించుట సాధ్యమా? నాలుగు కోట్ల మంది బ్రిటీషు ప్రజలు భూగోళమునందలి నాల్గవ వంతు వైశాల్యము గల బ్రిటీషు సామ్రాజ్యమును లోకమును విషమసమస్య లావరించిన సమయమునందు పాలించుటయు రక్షించుటయు దుస్తరము. ఏ భాగమునకైన పోషణరక్షణభారములను ఆ భాగము వహింపఁగలయపుడె బ్రిటీషుసామ్రాజ్యరక్షణము సుసాధ్యము. బ్రిటీషురాజనీతిజ్ఞులు ఈ ధర్మమును చిరకాలము క్రిందటనె గ్రహించిరి. కాని, యాచరించుటకు వలయు సాహసధైర్యముల నాంగ్లేయరాజనీతిజ్ఞులు కల్గియుండనందున వర్తమానసమయమునందు సామ్రాజ్యమునకు విషమదశ సంప్రాప్తమైనది.

పదునెనిమిదవ శతాబ్దియందు అమెరికాసంయుక్తరాష్ట్రముల తిరుగఁబాటువలన బ్రిటీషుసామ్రాజ్యమున కపారమైన నష్టము కలిగినది. అమెరికాసంయుక్తరాష్ట్రములు సంపూర్ణస్వాతంత్ర్యమును పడసినపుడు బ్రిటీషురాజనీతిజ్ఞులు కన్ను తెఱచిరి. తదాదిగా ఆస్ట్రేలియా రాజ్యములకు స్వపరిపాలనము సులభముగ నొసంగఁబడినది. బానర్మను గారు దక్షిణాఫ్రికాయందు స్వపరిపాలనమును స్థాపించుట యాంగ్లరాజ్యాంగవిజ్ఞానమునకు నిదర్శనము. ఘోరయుద్ధము పరిసమాప్తి నొంది బ్రిటీషుపక్షమునకు విజయము సమకూరిన వెంటనె దక్షిణాఫ్రికాయందు సంయుక్తరాజ్యము స్థాపింపఁబడినది. దక్షిణాఫ్రికాయందు స్వరాజ్యమును స్థాపించుటవలన కలిగిన ప్రయోజనము వర్తమానమహాసంగ్రామమునందు విశదమైనది. పరమశత్రువులైన బోథా స్మట్సు గార్లు పరమమిత్రులై బ్రిటీషు సామ్రాజ్యసంరక్షణమునకై సర్వమును సమర్పించుచున్నారు. జర్మనుల మనోరథములు భరతఖండమునందువలె దక్షిణాఫ్రికాయందును భగ్నములైనవి. బ్రిటీషుసామ్రాజ్యాంగముల స్వాతంత్ర్యస్థితియె సామ్రాజ్యసంరక్షణమునకును బలమునకును పరమసాధనం బని స్థిరపడినది. ఈ గుణపాఠము స్వోత్కర్షపరాయణులును స్వజాతీయాభిమానులును నైన వెల్బి సైడెన్హాము వర్గమునకు పట్టుపడకపోవుట విచారకరము. సామ్రాజ్యవిషమదశయందైనను వారి దురభిమానము నిర్గమించుట సామ్రాజ్యక్షేమమున కవసరము. బ్రిటీషుసామ్రాజ్యపు యోగక్షేమములకును సంరక్షణమునకును స్వపరిపాలనబద్ధములైన రాజ్యముల సాంఘాతిక సంయుక్తసామ్రాజ్యనిర్మాణమె సాధనము. ఏతత్సాధననిర్మాణమునకు బ్రిటీషుసామ్రాజ్యమునకు మకుటమును

ముప్పది మూడు కోట్ల ప్రజలకు నిలయము బహుగ సంపత్పరిశోభితమును నైన భరతఖండమునందు స్వపరిపాలనమును స్థాపించుట యత్యావశ్యమని బ్రిటీషు రాజనీతిజ్ఞులును హైందవరాజనీతిజ్ఞులును ప్రతిపాదించుచున్నారు.

భరతఖండమునందు రాజ్యాంగసంస్కరణము లనివార్యము లని మోంటేగు గారు తాము మెసపొటేమియా యుద్ధరంగమును గూర్చి సవిమర్శముగ సంభాషించు సందర్భమున ప్రస్ఫుటము చేసిరి:

"నాగరికత గలిగి ప్రవర్ధమానం బగుచున్న దేశముయొక్క నవీనావశ్యకతలకు భరతవర్ష పరిపాలనము అసామయముగను వారు తుల్యముగను విస్తరణగుణవిహీనముగను అతిపురాతనముగను నున్నది."

మోంటేగు గారి యీ వాక్యములు పరిపాలనజడత్వమును చాటుచున్నవి. మెసపొటేమియారంగచరిత్రను విమర్శించిన వెడ్జిఉడు గారు నీ భావమునే ప్రచురించిరి. దేశకాలపరిస్థితులు మారినను ప్రజాశయములు మారినను పరిపాలనమునందు మార్పులు కలుగలేదు. ఒక శతాబ్దికి పూర్వపు పరిపాలనస్థితియె ఇపుడును గలదు. భారతీయనాయకులలో సంస్కరణవిధానములందును సంస్కరణమార్గములందును కాలపరిమితియందును కించిద్భేదాభిప్రాయము లున్నను సంస్కరణావశ్యకతావిషయమునందు భేదాభిప్రాయము లేదు. సంగ్రామావశ్యకతలు సంగ్రామవ్యాపనము సంగ్రామోపద్రవము సంగ్రామధర్మము సంస్కరణావశ్యకతను బలపఱచినవి. దేశభక్తుఁడు గోపాలకృష్ణగోకలే మహాసంగ్రామము సంప్రాప్తం బైనపుడు వర్తమానదుర్బలదశయందు మాతృదేశసంరక్షణము దుర్లభ మని తెలిపియుండెను. దేశకాలపాత్రావశ్యకతలను గ్రహింపఁజాలని స్వప్రయోజనపరు లైన యధికారాభిమానులును అధికారవర్గాభిమానులును సంశయాత్ములును విశ్వాసరహితులును వర్తమానవిషమదశకు కారకులు. భరతఖండవికాసమునకు బ్రిటీషుసామ్రాజ్యమునందలి సంపూర్ణస్వాతంత్ర్యస్థితి అత్యావశ్యము. భరతఖండమునకు సంపూర్ణస్వాతంత్ర్యస్థితి లభించుటకు జాతీయమహాసభలు నిర్ణయించిన రాజ్యాంగసంస్కరణవిధానము ప్రథమసోపానము. లక్ష్మణపురమునందు కూడిన జాతీయమహామ్మదీయమహాసభలయందు ఏకగ్రీవముగ సంగీకృత మైన స్వరాజ్యవిధానమును భారతీయులందఱు దళకసంఖ్యాకులు కోరుచున్నారు. హిందూదేశమంత్రికిని రాజప్రతినిధికిని వివిధప్రాంగములందలి నాయకులు సమర్పించిన విన్నపము లీ విషయమునే విస్పష్టము చేయుచున్నవి.

రాజ్యాంగ సంస్కరణ ప్రతిపాదనము

అ. భారతవర్షమునందలి మహాసంస్థలు ప్రాచీనసభ్యతా లబ్ధము లగుటం జేసి నన్, ఆ సంస్థలవారు పరిపాలనమునందును రాజ్యనీతియందును విశేషసామర్థ్యము కలిగియుండుటచేతను, నానాటి బ్రిటీషు పరిపాలనమువలన వారు విద్యయందును ప్రజాపరత్వమునందును వృద్ధిని పొందియుండుటచేతను, మఱియు ప్రస్తుతము గల పరిపాలనావిధానము ప్రజల యాకాంక్షలకు నెఱవేర్పక ప్రస్తుతావసరములకును తగినదిగాకుండుటచేతను, సత్వరముగ భరతవర్షమునకు స్వపరిపాలనము ప్రసాదించుటయే బ్రిటీషు పరిపాలనమునకు ఫలసంకల్పము లని తెలుపుచు, శాసనమును ప్రకటించుటకై మహారాజాధిరాజ రాజేంద్రుఁడు కరుణించుటకు సమయ మాసన్నమైనదని జాతీయమహాసభ యభిప్రాయపడుచున్నది.

ఆ. అఖిలభారతీయమహమ్మదీయసంఘమువారు తీర్పుచేసిన సంస్కరణోపసంఘమును జాతీయమహాసభోపసంఘమును చేరి సంప్రతించి నిర్ణయించిన తీర్మానములందుఁ గల సంస్కరణములను ప్రసాదించి స్వపరిపాలనమును స్థాపించుటకై నియమారంభమునకు పూనుకొనవలయు నని జాతీయసభ కోరుచున్నది.

ఇ. సామ్రాజ్య నిర్మాణమునందు భరతవర్షమును పరాధీనస్థితినుండి తొలగించి స్వాధీనాధినివేశములతో పాటు సామ్రాజ్యమునందు సమానస్థానమును కలిగి యుండునట్లు ఉద్ధరింపవలయును.

సంస్కరణవిధానము

I రాష్ట్రీయశాసనసభలు

1 రాష్ట్రీయశాసనసభలందు సభ్యులసంఖ్యలో 5 టింట 4 పాళ్లు ప్రజలచే నెన్నుకొనఁబడిన సభ్యులును 1 పాలు ప్రభుత్వము వారిచే నియమింపఁబడిన సభ్యులు నుండవలెను.

2 పెద్ద రాష్ట్రములలో 125 మందియు చిన్న రాష్ట్రములలో 50 నుండి 75 మందియు శాసనసభ్యు లుండవలెను.

3 శాసనసభ్యులను సాధ్య మైనంత విశాల మగు నెన్నిక స్వాతంత్ర్యముతో ప్రజలే యెన్నుకొనవలెను.

4 తక్కువ ప్రజాసంఖ్య గల ముఖ్యసంఘములకు ఎన్నికల మూలముగ శాసనసభయందు సరియైన ప్రాతినిధ్య ముండున ట్లేర్పాట్లు చేయవలెను. మహాస్మదీయుల విషయమున ఈ క్రింది విధమున ప్రజాప్రాతినిధ్యము నేర్పాటు చేసి వారికి ప్రత్యేకముగా ఎన్నికలు జరుపవలెను:

పంజాబు:— శాసనసభ్యులలో సగముమంది.

సంయుక్త రాష్ట్రములు:— నూటికి 30 మంది.

బంగాళము:— నూటికి 40 మంది.

బీహారు:— శాసనసభ్యులలో నాల్గవ వంతు.

మధ్యరాష్ట్రములు:— నూటికి 15 మంది.

చెన్నరాష్ట్రము:— నూటికి 15 మంది.

బొంబాయి:— శాసనసభ్యులలో మూడవ వంతు.

ప్రత్యేక సంస్థాపనలవలన నెన్నుకొనఁబడిననే తప్ప మహాస్మదీయేతరసంఘముల యొన్నికలలో మహమ్మదీయుఁ డెన్నుకొనఁబడకుండినచో నై విధమున ప్రాతినిధ్య ముండవలెను.

ఒక సంఘము పక్షమున ప్రవేశ పెట్టఁబడిన బిల్లునకుఁ గాని దానిలోని క్లాజునకుఁ గాని తీర్మానమునకుఁ గాని ఆ సంఘప్రతినిధులలో మూఁడింట రెండువంతులు విరోధముగ నున్న యెడల శాసనసభలయందు ఆబిల్లును గూర్చి గాని క్లాజును గూర్చి గాని తీర్మానమును గూర్చి గాని ప్రశంసయే అనధికారసభ్యులు వదలుకొనవలెను.

5 రాష్ట్రప్రభుత్వమునకు అధిపతు లైనవారు (గవర్నరు గాని లెఫ్టినెంటు గవర్నరు గాని) శాసనసభ కధ్యక్షులై యుండఁగూడదు. ఆ సభ కధ్యక్షుని నెన్నుకొను స్వాతంత్ర్యమును శాసనసభ్యుల కొసంగవలెను.

6 ఒక విషయమునకు సంబంధించిన యనుబంధప్రశ్నలను మొదట ప్రశ్న వేసినవారే యడుగవలె నను నిర్బంధమును తీసివేసి యితరులడుగునట్లును ఏర్పాటు చేయవలెను.

7 అ. కస్టమ్సు పోస్టు టెలిగ్రాఫు టంకసాల ఉప్పు నల్లమందు రైలువేలు నౌకాదళము సేనాదళము సామంతరాజుల కప్పముల విషయములు తప్ప ఇతరము లైన రాబడు లన్నియు రాష్ట్రీయ పరిపాలకుల యాధీనము క్రింద నుండవలెను.

ఆ. రాష్ట్రమునకు వచ్చెడి యాదాయము లన్నియు అనేక విధముల బాపతుల క్రింద నుండఁగూడదు. నిర్ణయింపఁబడిన కొంత సొమ్మును రాష్ట్రీయప్రభుత్వములు హిందూదేశప్రభుత్వము వారి కిచ్చుచుండవలెను. ప్రత్యేకస్థితులు సంభవించునప్పుడు ఈ మొత్తమును ఎక్కువ యైనను తక్కువ యైనను చేయవచ్చును.

ఇ. అప్పులను దీసికొనుట ఉన్న పన్నులను మార్చుట ఆర్థిక పత్రవిషయమున ఆమోదముల నిచ్చుట మున్నగువానితో కూడ రాష్ట్రసంబంధ మైన యన్ని విషయములమీఁదను రాష్ట్రీయ శాసనసభకు సర్వాధికార ముండవలెను.

అన్ని బాపతుల వ్యయములను కావలసిన యాదాయమును సమకూర్చుట కున్న యన్ని మార్గములను బిల్లుల రీతిగా రాష్ట్రీయ శాసనసభలయందు చర్చించి సభ్యుల సమ్మతులఁ గైకొనవలెను.

ఈ. శాసనసభ్యులచే నిర్ణయింపఁబడిన నియమముల ప్రకారము రాష్ట్రీయప్రభుత్వమునకు సంబంధించిన యన్ని విషయముల తీర్మానములను శాసనసభలో చర్చింపనీయవలెను.

ఉ. రాష్ట్రీయశాసనసభచే ఆమోదింపఁబడిన తీర్మానము కార్యనిర్వాహకసభయందు గవర్నరుగారిచే త్రోసివేయఁబడిననే తప్ప, ప్రభుత్వకార్యనిర్వాహకవర్గమువారికి దానిని ప్రతిఘటించు నధికార ముండఁగూడదు. ఆ తీర్మానమును గవర్నరుగారు త్రోసివేసిన వెనుక ఒక యేటికి పైఁబడని కాలములోఁగా సభ్యులు ఆ తీర్మానమునే యామోదించునెడల, దానిని అమలు జరుపవలెను.

ఊ. అతిప్రముఖ మైన తీర్మానము విషయమును ఒకనాఁటికి చాటించి వేఱొకనాఁడు జరిపింపఁ గోరునెడల చర్చకు శాసనసభయందు హాజరైన సభ్యులలో 8 వ వంతు వాయిదాకు సమ్మతించినయెడల, వాయిదా వేయుటకు తీర్మాన ముపపాదింపవచ్చును.

8 శాసనసభ్యులలో 8 వ భాగము ప్రత్యేకసమావేశమును గోరునెడల ప్రత్యేకశాసనసభను జరుపవచ్చును.

9 ధనవిషయమునకు సంబంధించిన బిల్లును గాని ఇంకే విషయపు బిల్లును గాని శాసనసభ్యులచే నేర్పఱుపఁబడిన నిబంధనల ప్రకారము శాసనసభయం దుపపాదింపవచ్చును దానికొఱకు గవర్నరుగారి యనుమతి దీసికొను నవసర ముండఁగూడదు.

10 రాష్ట్రీయశాసనసభలో ఆమోదింపఁబడిన బిల్లు లన్నియు శాసనములు కాక ముందు గవర్నరు గారిచే అంగీకరింపఁబడవలెను. కాని, ఆ బిల్లులను గవర్నరు జనరలు గారు త్రోసివేయవచ్చును.

11 ప్రతిశాసనసభ్యుని సభ్యత్వకాలమును 5 సంవత్సరము లై యుండవలెను.

II రాష్ట్రీయ ప్రభుత్వవర్గము

1 ప్రతిరాష్ట్రీయప్రభుత్వమునకును ఒక గవర్నరు అధిపతిగ నుండవలెను. అతఁడు ఇండియను సివిలు సర్వీసులోనివాఁడుగఁ గాని ఇతర మైన శాశ్వతపు సర్వీసులలోనివాఁడుగఁ గాని యుండఁగూడదు.

2 ప్రతిరాష్ట్రమునకు ప్రభుత్వకార్యనిర్వాహకసంఘ మొకటి యుండవలెను. గవర్నరును ఈ సంఘమును గలసి ప్రభుత్వవర్గ మగును.

3 సాధారణముగా ఇండియను సివిలు సర్వీసులలో నుండినవారిని ప్రభుత్వకార్యనిర్వాహకసంఘములందు నియమింపఁగూడదు.

4 కార్యనిర్వాహకసంఘములో సగముమంది శాసనసభలలో ప్రజానియమిత సభ్యులచే నెన్నుకొనఁబడిన భారతీయు లై యుండవలెను.

5 కార్యనిర్వాహకసంఘమునందు ప్రతిసభ్యుని సభ్యత్వకాలము 5 సంవత్సరములై యుండవలెను.

III సామ్రాజ్యశాసనసభ

1 సామ్రాజ్యశాసనసభలో 150 మంది సభ్యు లుండవలెను.

2 ఈ 150 మందిలో 120 మంది ప్రజలచే నెన్నుకొనఁబడినవారై యుండవలెను.

3 రాష్ట్రీయ శాసనసభలయందు మహమ్మదీయ ప్రాతినిధ్యమున కేర్పఱచిన పద్ధతుల రీతిగనే సామ్రాజ్యశాసన సభ్యుల యెన్నికల విషయమునను సాధ్య మైనంతవఱకు విశాల మగు నెన్నిక స్వాతంత్ర్య ముండవలెను. రాష్ట్రీయశాసనసభలలోని సభ్యులు ప్రతిరాష్ట్రమునకును వారిలోనుండి కొందఱి నెన్నుకొని సామ్రాజ్యశాసనసభకు పంపవలెను.

4 సామ్రాజ్యశాసనసభయందు ఎన్నుకొనఁబడిన భారతీయసభ్యుల సంఖ్యలో 3-వ పాలు ప్రతి రాష్ట్రమునుండియు మహమ్మదీయులచే ప్రత్యేకముగ నెన్నుకొనఁబడిన మహమ్మదీయప్రతినిధులై యుండవలెను. రాష్ట్రీయశాసనసభలయందు మహమ్మదీయప్రతినిధుల సంఖ్యకు తగినట్లు ఈ సంఖ్యయు నుండవలెను.

(1-వ సెక్షను 4-వ క్లాజులో చెప్పఁబడిన యుపనిబంధనలే యిందును వర్తించును.)

5 శాసనసభలోనివారే సభ కొక యధ్యక్షు నెన్నుకొనవలెను.

6 ఒక విషయమునకు సంబంధించిన యుపప్రశ్నలను మొదట ప్రశ్న వేసినవారే యడుగవలెనను నిర్బంధమును తీసివేసి ఇతరులును అడుగునట్లు చేయవలెను.

7 శాసనసభ్యులలో 8-వ పాలు ప్రత్యేకసభాసమావేశమును జరుపఁ గోరునెడల ప్రత్యేకసభ నొకదానిని సమావేశము చేయవలెను.

8 ధనవిషయికము కాని యింకే బిల్లునైనను శాసనసభ్యు లేర్పఱచుకొనిన నియమముల ప్రకారము ఉపపాదింపవచ్చును. గాని నుపపాదించుటకు ప్రత్యేకము ప్రభుత్వవర్గమువారి యనుమతి యవసరమై యుండఁగూడదు.

9 శాసనసభలలో ఆమోదింపఁబడిన యన్ని బిల్లులును శాసనములగుటకు ముందు గవర్నరు జనరలు గారిచే నంగీకరింపఁబడవలెను.

10 (రివిన్యూ) రాబడిలో ధనవ్యయము బాపతు విషయములును బిల్లుల రూపమున వచ్చు విధానమును ఆర్థికపత్రమును ప్రత్యేకముగ శాసనసభ్యులయెదుట పెట్టఁబడి చర్చింపఁబడి అంగీకరింపఁబడవలెను.

11 శాసనసభ్యుల సభ్యత్వకాలము 5 సంవత్సరములై యుండవలెను.

12 ఈ క్రింద చెప్పఁబడిన విషయము లన్నియు సామ్రాజ్య శాసనసభాధీనమున నుండవలెను :

అ. హిందూదేశమం దంతటను సమానముగ ననుసరింపవలసిన శాసనములు.

ఆ. ధనవిషయమునందు ఒకరాష్ట్రమునకును ఇంకొక రాష్ట్రమునకును నిర్ణయింపవలసిన సంబంధములు.

ఇ. సామంతరాజుల కప్పములు గాక సామ్రాజ్యాదాయమునకు సంబంధించిన యాదాయవిషయములు.

ఈ. హిందూదేశాదాయమునుండి చేయవలసిన వ్యయములు.

ఉ. దేశసంరక్షణమునకుఁ గాను సేనావిషయములను సంబంధించిన [illegible] చేయఁబడవచ్చును.

ఊ. ఇండియను [illegible] లను మార్చుటకును [illegible] సంబంధమగుటకును [illegible] యున్న [illegible] ధనసహాయములను [illegible] సంబంధించిన విషయములు.

ఋ. మొత్తము [illegible] హిందూదేశ [illegible] చిన [illegible] ములు.

13 శాసనసభచే నామోదింపఁబడిన ప్రతి బిల్లును [illegible] కార్యనిర్వాహకసభయందు గవర్నరు జనరలు గారిచే [illegible] తప్ప ప్రభుత్వనిర్వాహక వర్గముచేత [illegible] వలెను. కాని, గవర్నరు జనరలు గారు [illegible] ఒక సంవత్సరము [illegible] ఆ తీర్మానము నే శాసనసభ వా రామోదించునెడల ఆ తీర్మానము [illegible].

14 అతిప్రముఖ మైన యొక [illegible] యెడల, [illegible] శాసనసభ్యులలో 3-వ భాగము వారుగాని అంగీకరించునెడల వారు [illegible] ప్రవేశ పెట్టవలెను.

15 రాష్ట్రీయశాసనసభవారు గాని సామ్రాజ్యశాసనసభవారు గాని ఆమోదించిన యొక బిల్లును [illegible] యెడల, బిల్లు ఆమోదింపఁబడిననాఁటినుండి సంవత్సరములోగా దానిని త్రోసివేయవలెను. [illegible] యనచ్చినాఁటినుండి ఆ బిల్లు అమలు జరుపఁగూడదు.

16 సేనాసంబంధవ్యవహారములలోను దేశ విదేశీయ సంబంధ వ్యవహారములలోను యుద్ధము ప్రకటించుటను సంధిచేసి [illegible] విషయములందును సామ్రాజ్యశాసనసభవా [illegible] హిందూదేశపాలకులతో కల్పించుకొనఁగూడదు.

IV హిందూదేశప్రభుత్వవర్గము

1 హిందూదేశ ప్రభుత్వమునకు గవర్నరు జనరలు గారు ముఖ్యాధిపతియై యుండవలెను.


2 గవర్నరు జనరలు గారికి సహాయముగ నొక కార్యనిర్వాహక సంఘ ముండవలెను. ఆ సంఘమున సగముమంది భారతీయులుగ నుండవలెను.

3 కార్యనిర్వాహకసంఘమునందలి భారతీయసభ్యులను సామ్రాజ్య శాసనసభ్యులు తమలోనుండి కొందఱి నెన్నుకొని నియమింపవలెను.

4 ఇండియను సివిలు సర్వీసులో పనిచేసినవారు సాధారణముగ కార్యనిర్వాహకసభ్యులుగ నియమింపఁబడఁగూడదు.

ఈదిగువ కనుపరచిన ఘనవంతులు వారియొక్క కట్టడములలో "వన్‌డర్‌లిక్ సీలింగు"ను

అమర్చి కట్టియున్నవారిలో కొందఱు.



నేత్తూరు జమీందారు, దివాన్‌బహాదూర్ గోవిందదాస్, చతుర్భుజదాస్

ప. ల. న. సుబ్రహ్మణ్య శెట్టియార్

కె. ఎస్. రామస్వామి అయ్యర్

అ. మ. ము. మురుగప్ప శెట్టియార్

మే. ము. సోమసుందరం శెట్టియార్

పే. అ. రు. అరుణాచలం శెట్టియార్

స మ. న. నారాయణ శెట్టియార్

మే. అ ర. న. రామనాథన్ శెట్టియార్

స. తి. నాగప్ప శెట్టియార్

స. న. అ. ముత్తయ్య శెట్టియార్

స న. స. స. సాత్తప్ప శెట్టియార్

స. అ స. శెల్లప్ప శెట్టియార్

స. వ. స తి. కరుప్పన్ శెట్టియార్

న. ప. అ. క. ముత్తయ్య శెట్టియార్

మదరాస్ కాస్మా పాలిటన్‌క్లబ్బుభోజనశాలకున్ను, యీ సీలింగు అమర్చబడి యున్నది.

"వన్‌డర్‌లిక్ లోహసీలింగు" ఆస్ట్రేలియా దేశములో చేయబడుచున్నది. అవి కట్టడముల యొక్క లోపైపునందు మిక్కిలి రమణీయమును కలిగించుచున్నది. అవి చాలారోజులవరకు చెడడము లేదు. మాను, సున్నముకన్న వెల సరసముగాను వున్నది. ఇవి ముఖ్యముగా రాజనగర్లు, వివాహమంటపములు భోజనశాలలు, శయనగృహములు మొదలగు కట్టడములకు మిక్కిలి వుపయోగకరమైనది. శృంగారించుటవలన ఇండ్లశోభయు ధరయు అధికమగుచున్నది.

అవి అమర్చుటకును వర్ణములు యిచ్చుటకును యీదిగువ చేర్వాలుచేయబడిన దక్షిణ ఇండియా యేజెంట్లవల్ల వెల వివరములు తెలుసుకొనవచ్చును.

విల్సన్ అండు కంపెని,

పోస్టుబాక్సు నెంబరు 2, మద్రాసు.




THE WOMEN'S DEPUTATION భారతమహిళల రాయబారము




MEMBERS OF THE ANDHRA MAHILA SABHA

MEDAL AND EFFIGY PRESENTED BY KING GEORGE III
TO THE FATHER OF THE PRESENT ZAMINDAR
OF CHINNAPPA NAYAKA PALAYAM



MISS GANTY LAKSHMI
NARASIMHAM



MISS O GEEVARATNA-AMMAL



5 ఇంపీరియలు సివిలు సర్వీసులో ఉద్యోగముల నిచ్చుట (పై రేసేర్పాట్ల ప్రకారము నిర్మితమైన) హిందూదేశ ప్రభుత్వమువారి యధీనమునసె యుండవలెను. సామ్రాజ్య శాసనసభలో నిర్మింపఁబడెడి శాసనములకు లోఁబడి ఇప్పు డున్న సంఘముల హక్కులను గమనింపవలెను.

6 సాధారణముగ ఒక్కొక్క రాష్ట్రమునందు ఆయా రాష్ట్రములకు సంబంధించిన వ్యవహారములందు హిందూదేశ ప్రభుత్వమువారెట్టి జోక్యమును కలుగఁజేసికొనఁదగదు. రాష్ట్రీయ ప్రభుత్వములకు ప్రత్యేకముగా నియమింపఁబడని యధికారము లన్నియు హిందూదేశ ప్రభుత్వమున కున్నట్లు భావింపవలెను. హిందూదేశ ప్రభుత్వమువారి యధికారము సాధారణముగా రాష్ట్రీయ ప్రభుత్వముల కార్యములపై పైవిచారణ అజమాయిషి చేయుటయై యుండవలెను.

7 పై పద్ధతుల ప్రకారము ఏర్పఱుపఁబడిన హిందూదేశ ప్రభుత్వము శాసననిర్మాణవిషయమునందును పరిపాలన విషయమునందును హిందూదేశకార్యదర్శి యొక్క యధీనమునను సాధ్య మైనంతవఱకు బాధ్యతలేకయే స్వతంత్రముగ నుండవలెను.

8 హిందూదేశపు ఆదాయవ్యయావిషయముల లెక్కలను ప్రత్యేకముగ పరిశీలించి ఆడిటు చేయు పద్ధతులను ఏర్పాటు చేయవలెను.

V సభాయుతుఁ డైన హిందూదేశమంత్రి

1 హిందూదేశమంత్రి గారి సభను తీసివేయవలెను.

2 హిందూదేశమంత్రి జీతమును బ్రిటిషు (పార్లమెంటు) వారి వ్యయమునందు చేర్పవలెను.

3 అధినివేశాంగమంత్రి స్వపరిపాలన గల యధినివేశపాలనములతో నెట్టి సంబంధము కలిగియుండునో అట్టి సంబంధమునే సాధ్యమైనంతవఱకు హిందూదేశపరిపాలన పట్ల హిందూదేశమంత్రి కలిగియుండవలెను.

4 హిందూదేశమంత్రి గారికి సహాయకులుగ నిద్దఱు సహాయకార్యదర్శు లుండవలెను. వీ రిద్దఱిలో నొక్క రెప్పటికిని భారతీయులుగనే యుండవలెను.

VI ఆంగ్లసామ్రాజ్యము —— హిందూదేశము

1 సామ్రాజ్య వ్యవహారముల పరిష్కారముకొఱకు ఏ సభ యైన నేర్పఱుపఁబడినను ఏ నిర్మాణమైన సమావేశ మేర్పఱుపఁబడినను, దానియందు అధినివేశముల కెట్టి ప్రాతినిధ్యము గలదో ఎట్టి హక్కులు గలవో అట్టి ప్రాతినిధ్యమును అట్టి హక్కులను హిందూదేశమున కీయవలెను.

2 భారతీయులను సార్వభౌముని యితర ప్రజలతో పాటు సమాన గౌరవముతోను సమానప్రజాస్వత్వపు హక్కులతోను సామ్రాజ్యమునందు మన్నింపవలెను.

VII సేనావిషయములు, ఇతరములు

1 సార్వభౌముని సేవయందు నౌకాదళములలోను భూసైన్యములందును కమిషనులు గల పదవులను కమిషనులు లేని పదవులను హిందూదేశీయుల కిచ్చి సైనికయోగ్యులగువారి నెన్నుకొని హిందూదేశమున వారికి క్రమశిక్ష నొసంగు నేర్పాట్లను చేయవలెను.

2 హిందూదేశీయులను స్వచ్ఛికసైనికులనుగా చేర్చుకొనుట కంగీకరింపవలెను.

3 ప్రభుత్వకార్యనిర్వాహకోద్యోగములు గలవారికి న్యాయవిచారణ సంబంధమును నధికార మేమాత్రము నుండఁగూడదు. న్యాయశాఖలకు సంబంధించిన యుద్యోగముల న్నిటిని ఆయా రాష్ట్రముల ముఖ్య న్యాయస్థానముల యధీనము క్రింద నుంచవలెను.

బ్రిటిషుసామ్రాజ్యమునందు హిందూదేశపరిపాలనము నిరంకుశాధికారవర్గాధీన మని రాజ్యతంత్రజ్ఞుల మతము. నిరంకుశ పరిపాలనము సత్పరిపాలన మైనను స్వపరిపాలనమువలె వీర్యవంతము గాదు. హిందూదేశమునకు బ్రిటిషుసామ్రాజ్యమునందు స్వపరిపాలనస్థితి కలుగుటకు వలస రాజ్యములకుఁ గల స్వపరిపాలనము కలుగుట యవశ్యము. వలస రాజ్యములకు స్వదేశ రాజ్యవ్యవహారములను స్వదేశవాణిజ్యమును స్వదేశ పరిశ్రమలను స్వదేశశాసనములను స్వదేశాదాయ వ్యయములను నిర్ణయించుటకు సంపూర్ణస్వాతంత్ర్యము గలదు. వలస రాజ్యములందు ప్రధానరాజ్యాధికారులను నియమించుటకును విదేశరాజ్యాంగములను నిర్వహించుటకును నూతనశాసనముల నామోదించుటకును బ్రిటిషు పార్లమెంటున కధికారము గలదు. న్యాయవిమర్శనాధికారము ప్రీవి కౌన్సిలునకుఁ గలదు. వానియందు బ్రిటిషు సామ్రాజ్యాచ్ఛాదిత మైన సంపూర్ణస్వాతంత్ర్యమును వలస రాజ్యములకుఁ గలదు. భరతఖండమునందు ప్రజాప్రతినిధిపరిపాలనము లేదు.

బ్రిటీషు పార్లమెంటు

హిందూదేశపరిపాలనము సిద్ధాంతమునందు బ్రిటీషు ప్రజాధీనమునను వాడుకయందు ఆంగ్లవర్గాధీనమునను గలదు. సిద్ధాంతమునందు బ్రిటీషుప్రజలు నియమించిన పార్లమెంటు మహాసభ ఇతరభాగములనువలె భరతఖండమును సయితము పాలించుచున్నది. వాడుకయందు బ్రిటీషు ప్రజలకును ప్రజానియోజితమహాసభకును హిందూదేశరాజ్యవ్యవహారములలో విశేష మైన ప్రమేయము అభిరుచి లేదు. హిందూదేశాదాయవ్యయములను శాసనములను చర్చించునప్పుడు పార్లమెంటు సభ

ప్రతినిధిత్వాధికారము నుండును. దేశముపట్ల నభిమానము గల సభ్యులు మాత్రము చెప్పలయందు డభిరుచిని ప్రకటించుట యావశ్యకము. పార్లమెంటునందు భరతఖండ వ్యవహారముల కుచిత మైన స్థాన మేర్పడుటకు భరతఖండ పరిస్థితుల కనురూప మైన ప్రతినిధులను పార్లమెంటునకు పంపెడి స్వాతంత్ర్యము భరతఖండమున కేర్పడవలయును. రాష్ట్రములకు కలుగుచు వంతున నైనను ప్రతినిధు లుండుట యవశ్యము. పార్లమెంటునందు హైందవ ప్రతినిధు లుండినపుడు భరతఖండమునకు బ్రిటీషు సామ్రాజ్యమునందు ప్రతిపత్తి కలుగఁగలదు. హైందవ ప్రతినిధులు స్థాయిసంఘముగ నేర్పడి భరతఖండ స్వాత్వములకు సంరక్షకులుగ నుందురు. ఈ విషయనిర్ణయము మహాసభల సంస్కారణవిధానమునందు సూచింపఁబడ లేదు.

హిందూదేశమంత్రి సభ

బ్రిటీషురాజ్యాంగమునందు వలస రాజ్యముల పరిపాలనమునకు ప్రత్యేక మైన మంత్రి సభ లేదు. వలస రాజ్యముల మంత్రి వేతనమును బ్రిటీషుద్వీపముల రాజ్యాదాయము భరించుచున్నది. హిందూ దేశమంత్రి వేతనమును హిందూ దేశాదాయము భరించుచున్నది. హిందూ దేశమంత్రి వేతనమును బ్రిటీషు రాజ్యాదాయమునందు చేర్పవలయు నని సంస్కారణవిధానము ప్రతిపాదించుచున్నది. ఈ సంస్కారణమువలన రాజ్యాదాయవ్యయ నిర్ణయములందు హిందూ దేశవ్యవహారములను చర్చించుట కవకాశము కలుగును. జాతీయమహాసభయం దీ సంస్కారణము చిరకాలమునుండి యామోదింపఁబడుచున్నది. అవసరమును ప్రయోజనకరమును నగు నీ సంస్కారణమును చేయుట సమంజసము.

బ్రిటీషుద్వీపములందు హిందూ దేశమంత్రి సభ యుండుటవలన కూడ భరతఖండమునకు విశేష మైన ప్రయోజనము కలుగుట లేదు. సైడెన్హాము ప్రభువు వంటి యాంగ్లాధికారవర్గాభిమానులకు సుఖజీవనము కలుగుచున్న దే కాని, వ్యయమున కనురూప మైన ప్రతిఫలము భరతఖండమునకు కలుగుట లేదు. ఇపుడు మంత్రిసభయందు భారతీయ ప్రతినిధు లున్నను వారి యాలోచనలు ఫలవంతములు గావు. మంత్రి సభ యందలి హైందవప్రతినిధుల సంఖ్య హెచ్చినను భరతఖండమునకు ప్రయోజనకరము గాదు. హిందూదేశ రాజ్యాధికారము బ్రిటీషుద్వీపములందు కేంద్రీకృత మగుట దేశాభ్యుదయమునకు క్షేమకరము గాదు. రాజ్యాధికారము భరతఖండమునందు కేంద్రీకృత మగుట దేశాభ్యుదయమునకు క్షేమకరము. రాజప్రతినిధి మంత్రికి లోఁబడియుండుట రాజ్యబలమునకు ప్రతికూలము. సందిగ్ధదశయందు ద్వైధీభావాధికారము అనర్థపరంపరలకు కారణ మగును. వర్తమానకాలమునందు మంత్రిసభవలన నీ దేశమునకు కొంత ప్రయోజనము గలదని యంగీకరించినను కాలాంతరమున సభను తీసివేయుట దుర్లభ మగును. పార్లమెంటు సభయందుఁ గల భారతీయ ప్రతినిధులు హిందూ దేశక్షేమమును రక్షింపఁగలరు. ఆంగ్లాధికారవర్గాభిమానుల కాశ్రయంబయి వ్యయదాయకంబయి రాజ్యాధికారబలమునకు ప్రతికూలంబయి స్వదేశ రాజ్యాంగవికాసంబునకు ప్రతిబంధకంబై యున్న మంత్రిసభను తీసివేయుట భరతవర్షాభ్యుదయమునకు సాధనభూతము. అధికారవర్గాభిమానులు కర్జను గారు వారి యనుచరులు ఈ సంస్కారణమునకు ప్రతికూలురు.

సామ్రాజ్యశాసనసభ

హిందూ దేశపరిపాలనమును సామ్రాజ్యశాసనసభయు సామ్రాజ్యమంత్రిసభయు వహించుచున్నవి. శాసనసభయందును మంత్రిసభయందును అధికారసభ్యుల సంఖ్య యత్యధికముగ నున్నది. సామ్రాజ్యశాసనసభయందు ప్రజాప్రతినిధు లధికముగ నుండినఁ గాని ప్రజాస్వామ్యత్వము గాని బాధ్యతాయుతపరిపాలనము గాని సాధ్యములు గావు. మహాసభలు నిర్ణయించిన సంస్కారణవిధానమునందు (1) శాసననిర్మాణాధికారమును (2) ఆదాయవ్యయనిర్ణయాధికారమును (3) కార్యనిర్వాహణాధికారమును కొంతవఱకు ప్రజాధీనమై యుండునట్లు సూచింపఁబడినవి. శాసననిర్మాణసభయందు

మూఁడు వంతుల సభ్యులు ప్రజాప్రతినిధులై కార్యనిర్వాహకసభ్యులందు సగమునంది ప్రజాప్రతినిధి నియుక్తులై ఆదాయవ్యయనిర్ణయాధికారమును సభ్యులు కలిగియున్నపుడు ప్రస్తుతము గల నిరంకుశపరిపాలనము ప్రజాస్వామ్యపరిపాలనముగ మాఱుటకు నవకాశము లేర్పడఁగలవు. ఈ విధానమును బ్రాహ్మణేతరుల రాయబారములును లయొనెలు కర్టిసు గారును ఆంగ్లోహైందవ వర్గమును వారి యనుచరులును ఆక్షేపించియుండలేరు. సామ్రాజ్యరాజ్యాంగములందు అధికారమంతయు నధికారవర్గమునందు కేంద్రీకృతమై యుండఁగ రాష్ట్రీయ స్వాతంత్ర్యమును విశాలము చేసినను స్వపరిపాలనప్రదానము కృత్రిమమే గాని యన్వర్థము గానేరదు. కేంద్రాధికారమంతయు నధికారుల యధీనమునందును రాష్ట్రాధికారము ప్రజాధీనమునందును నుండుట యసంగతము. రాష్ట్రీయవ్యవహారములందువలె సామ్రాజ్యవ్యవహారములందును స్వాతంత్ర్యస్థాపనము బాధ్యతాయుతపరిపాలనస్థాపనమునకు ముఖ్యాంకురము. సామ్రాజ్యశాసనసభ వాణిజ్య పారిశ్రామిక వ్యవసాయాది విషయములను నిర్ణయించుటకు వలన రాజ్యములకు గల స్వాతంత్ర్యమును కలిగియుండినఁ గాని స్వపరిపాలనస్థాపనము ప్రయోజనకరము గాదు. సామ్రాజ్యకార్యనిర్వాహకసభకు దేశవ్యవహారములం దనుభవము గల విదేశీయులను స్వదేశీయులను నియమించుట యుచితము. అనుభవము లేని విదేశీయుల భావము లుదారములైనను ప్రయోజనకరములు గావని వ్యవహారస్థితి విశదము చేయుచున్నది. కార్యనిర్వాహకసభయందు సగము మంది హైందవు లుండుటయు సభ్యులను శాసనసభాప్రతినిధు లెన్నుకొనుటయు మహాసభల విధానమునందుఁ గలదు. ఈ సంస్కరణము నిరంకుశాధికారవిచ్ఛేదమున కవశ్యము.

శిష్టసభ

మహాసభల విధానమునందు శిష్టసభానిర్మాణము సూచింపఁబడలేదు. బ్రిటీషురాజ్యాంగములందు ప్రభువుల సభకును ప్రజాప్రతినిధుల సభకును సంరంభము ప్రజాకీయప్రాప్తికి ప్రతికూలంబై రాజ్యాంగవికాసమునకు ప్రతిబంధకముగ నున్నది. ప్రజాస్వామ్యత్వము నాకాంక్షించెడి నాయకులు తమ లక్ష్యమునకు ప్రతికూలమైన సంస్థాపనను నిర్ణయించుట యసంగతము. భూతఖండమునందు పరిపాలన పద్ధతులలో భేదము గల రాష్ట్రములు సంస్థానములు గలవు. వివిధానస్థలంబులఁ గల రాజ్యముల స్వత్వసంరక్షణార్థము శిష్టసభను సయితము స్థాపించుట యవశ్యమని కొందఱు రాజనీతిజ్ఞులు తెలిపియుండిరి. శిష్టసభయందు స్వదేశసంస్థానములకు ప్రాతినిధ్య మధికముగ కల్పించుట కవకాశములు గలవు. పాలకనియుక్తసభ్యులకు స్థానము లేర్పడఁగలవు. పూర్వస్థితిప్రియులకు సంస్కరణవిధానమునందు విశ్వాసము కలుగఁగలదు. శిష్టసభ ప్రతిబంధకమైనను వర్తమానపరిస్థితుల దవశ్యమని తోఁచుచున్నది.

రాష్ట్రీయపరిపాలనము

మహాసభలు నిర్ణయించిన విధానమునందు రాష్ట్రపరిపాలనము విశాలముగ నుండుట కేర్పాటులు గలవు. రాష్ట్రీయపరిపాలనమునందు స్వపరిపాలనస్థితిని కల్పించుటలో సంవిధానమున భేదాభిప్రాయము గలదు గాని సిద్ధాంతమునందు లేదు. మహాసభలు యూరపియను సంఘము బ్రాహ్మణేతరసంఘములు కర్టిసు మండలివారు రాష్ట్రీయస్వపరిపాలనసంస్థాపనము నంగీకరించుచు సంవిధానమునందు భేదాభిప్రాయములను తెలియఁజేసిరి. రాష్ట్రీయ పరిపాలనసంస్థాపనలను నిర్మించుటయందు సకలమతములవారికిని సంతృప్తిని కలుగఁజేయుట యసాధ్యము. మహాసభలు నిర్వచించిన సంస్కరణవిధానమునకును ఇతరవిధానములకును గల భేదము విమర్శనార్హము.

ప్రజాపరిపాలనము — మాతృభాష

రాష్ట్రీయ స్వపరిపాలనము ప్రజాపరిపాలనముగ పరిణమించుటకు ప్రతినిధులను నిర్వచించుటకు ప్రజలకు విశాలమైన నిర్వచనాధికారము కలుగవలయును.

ప్రజలకు నిర్వాచనాధికారము కలుగుటకు రాజ్యవ్యవహారక్రమము ప్రజలకు మనోగత మగుచుండవలయును. రాజ్యాంగవ్యవహారములు 100 కి 94 మందికి తెలియని విదేశభాషయందు జరుగునంతకాలము ప్రజలకు రాజ్యాంగవ్యవహారములం దభిరుచి గాని యభినివేశము గాని కలుగనేరదు. ప్రాణము లేని బొమ్మయందు ప్రాణప్రతిష్ఠను చేయనెంచుట వ్యర్థప్రయత్నము. వికసించిన భాషలు వాఙ్మయములు జాతులు సాంప్రదాయాచారములు గల దేశభాగములను వికసింపఁజేయుటకు చిరకాలాగతసభ్యత సాధనము గాని నూతనవ్యవస్థ లుత్కృష్టంబు లైనను ప్రయోజనకరములు గావు. ప్రజాపరిపాలనమున కనుకూల మైన వ్యవస్థలు భరతఖండమునందు స్థాపితములై సులభముగ వర్ధిలుటకు దేశమును భాషాప్రయుక్తరాష్ట్రములుగ విభజించుట యవశ్యమని రాజనీతిజ్ఞులు గ్రహించిరి; లోకమాన్య తిలకు లయొనెల్ కర్టిసు ప్రవేశచంద్రమిత్ర సర్ విలియము డ్యూకు చార్లెసు రాబర్ట్సు సర్ థామసు హోల్డర్నెసు మొదలగు ప్రముఖులు ప్రతిపాదించిరి. ఆంధ్రోద్యమతత్త్వమీ భావమునె ప్రతిపాదించుచున్నది. కర్టిసు గారు స్వపరిపాలనసంస్థాపనలను స్థాపించుటకు హిందూదేశపటమును మార్చుట యవశ్యమని తమ గ్రంథమునందు వ్రాసిరి. ఓఢ్రము ఆంధ్రము అఱవము మలయాళము కన్నడము మొదలగు భిన్నభాషలను మాటలాడు జనులు శాసనసభయందు రాజ్యవ్యవహారములను చర్చించి నిర్ణయింపఁజాలరు. భాషలు వేఱు. బాధ్యతలు వేఱు. సాధనములు వేఱు. ఆంగ్లభాషాభిజ్ఞులు ప్రతినిధులుగ నుండిన ప్రజాపరిపాలనము కానేరదు. సంస్థానములందును రాష్ట్రములందును ప్రజానియంత్రితస్వపరిపాలనవ్యవస్థలు సాధ్యమగుటకు దేశమును భాషాధారకరాష్ట్రములుగ విభజించుట యవశ్యము. ఆంధ్రులు ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణమును కోరుటకు కారణము ప్రజాపరిపాలనస్థాపనవాంఛయే గాని స్వలాభము గాదు. జాతిద్వేషము గాదు. అప్రయోజకత్వము గాదు. ఉద్యోగాభిలాష గాదు. ప్రజావికాసమునకు పరమసాధనంబు లైన మాతృదేశవికాసమును మాతృభాషావికాసమును ఆంధ్రోద్యమమునకు మూలబీజములు. ఈ ధర్మము నవలంబింపని రాజ్యముల వికాసము దుర్లభము. హిందూదేశమంత్రి హిందూదేశపరిపాలనమునకు గమ్యస్థానము "సాంఘాతికసంయుక్తరాష్ట్రముల సామ్రాజ్యము" అని తెలిపియుండెను. నిర్దిష్ట మైన గమ్యస్థానమును చేరుటకు స్వపరిపాలనపరిశోభితంబు లైన భాషాప్రయుక్తరాష్ట్రముల నిర్మాణము రాజమార్గము.

రాష్ట్రీయశాసనసభలు

రాష్ట్రీయశాసనసభలయందు ప్రజానిర్వాచితప్రతినిధుల సంఖ్య మూఁడు వంతు లుండవలయును. నిర్వాచనగణము విశాలముగ నుండవలయును. ప్రత్యేకసంఘప్రాతినిధ్యము ప్రదేశముఖమున సమకూడవలయును. శాసనసభాధిపత్యమును ప్రతినిధినియుక్తులు వహింపవలయును. గవర్నరుల యాధిపత్యాధికార మంతము నొందుటకుఁ గల యావశ్యకత చెన్నరాష్ట్రశాసనసభావ్యవహారముల నవలోకించుచున్న వారలకు గోచరము. రాష్ట్రాదాయవ్యయనిర్ణయాధికారమును రాష్ట్రపరిపాలనమున కుండవలయును. కార్యనిర్వాహకసభ్యులందు సగముమంది హైందవు లుండవలయును. ఈ సభ్యులు ప్రజానిర్వాచితసభ్యులు నిర్వాచించిన ప్రతినిధులుగ నుండవలయును. సభ్యులకు ప్రశ్నలను ఉపప్రశ్నలను వేయుటకును తీర్మానముల నుపపాదించుటకును శాసనములను ప్రవేశపెట్టుటకును అధికారము కలుగవలయును. మహాసభలు నిర్ణయించిన సంస్కరణ విధానములు ప్రసాదితము లైన రాష్ట్రీయస్వపరిపాలనము సాధ్యము కాఁగలదు. వంగరాష్ట్రనాయకులు మహాసభల సంస్కరణవిధానము నామోదించినను రాష్ట్రపరిపాలనమునందు సంపూర్ణస్వాతంత్ర్యమును ప్రతిపాదించిరి.

కర్టిసు గారి విధానము

కర్టిసు గారి సంస్కరణవిధానమును వంగరాష్ట్రమునందలి యూరపియనులును హైందవప్రముఖులును దక్షిణమునందలి బ్రాహ్మణేతరనాయకులును ఆమోదించిరి. పార్లమెంటునందు హిందూదేశమంత్రి ఆగస్టు 20-వ

తేదిని ప్రకటించిన రీతిగా కాలక్రమమున ప్రజలు బాధ్యత వహింపఁగల పాలనమును స్థాపించుట యవశ్యమని యంగీకరించిరి. గమ్యస్థానమును చేరుటకు చిరకాలము గావలయు నని నిర్ణయించిరి. ప్రస్తుతస్థితియందు సామ్రాజ్యసభలో సంస్కరణము లసంగతము లని నిర్ణయించిరి. ఇయ్యది మహాసభల నిర్ణయమునకు ప్రతికూలము. సామ్రాజ్యాధికార మంతయు నిరంకుశాధికారాధీనమున నున్నపుడు రాష్ట్రీయపరిపాలనమునందు స్వపరిపాలనభావ మసంభవము. పరిపాలనమునందు నిరంకుశస్వభావము మాఱనేరదు. రాష్ట్రములందు బాధ్యత గల పరిపాలనమును స్థాపించుటకు కర్టిసు గారి నిర్ణయములు విమర్శనార్హములు. ఈ సంస్కరణములు మరీచికలవలె సంస్కరణపిపాసుల నాకర్షించుచున్నవి.

రాష్ట్రాధికారము అధికారాయత్తము ప్రజాయత్తము అని రెండు విధములుగ విభజింపఁబడినది. రాష్ట్రములందు ఉపరాష్ట్రములు కల్పింపఁబడినవి. ఉపరాష్ట్రములు నాలుగైదు మండలముల పరిమితి కలిగి యుండును. నాలుగు మండలముల కొక యుపరాష్ట్ర మేర్పడిన, చెన్నరాష్ట్రమునందు 6 ఉపరాష్ట్రము లేర్పడును. ఈ యుపరాష్ట్రములు బలసంపదల వికసనమున కనువుగాక జాతీయజీవనవికాసమునకు ప్రతిబంధకములుగ నుండును. ఆంధ్ర దేశమును ఉత్తరాంధ్ర దేశము దక్షిణాంధ్ర దేశము పశ్చిమాంధ్ర దేశము అని మూఁడు భాగములుగ విభజించిన, దేశము స్వయంపోషణమున కననుకూలమై వికాసరహితము కాఁగలదు. కర్టిసు గారి విధానమునందు స్వపరిపాలనాకారము దృశ్యమైనను అది భావశూన్యముగను ఫలరహితముగను నున్నది. కర్టిసు గారి విధానమునందు స్వయంపోషణానుకూలములైన భాషాప్రయుక్తరాష్ట్రములు సంభవములు గానపుడు ఆ విధానము కలహములకును జాతీయదుర్బలత్వమునకును కారణము కాఁగలదు. కర్టిసు గారు జాతిని భాషను సాంప్రదాయాచారములను అనుసరించి రాష్ట్రములను నిర్మింపవలయు నని ప్రతిపాదించిరి. ఆ సిద్ధాంతముల ననుసరించి రాష్ట్రములను నిర్మించుట రాజ్యాంగసౌధనిర్మాణమునకు మూలాధారము. స్వయంపోషణమున కనుపయోగములైన రాష్ట్రములు నిరుపయోగము. వర్తమానమహాసంగ్రామమున కట్టి రాష్ట్రముల పరిస్థితియే మూలకారణము. ఉపరాష్ట్రములందు బాధ్యతాయుతమైన పరిపాలనము కొన్ని రాజ్యాంగముల కేర్పడును. ముఖ్యమైన రాజ్యాంగాధికారము ముఖ్యరాష్ట్రమునం దధికారాధీనమున నుండును. రాజ్యాంగములం దయిదు శాఖ లుండిన రెండు శాఖలు ప్రజానిర్వాచితాధికారులు గల యుపరాష్ట్రముయొక్క యధీనమునందును ఇతరశాఖలు ముఖ్యరాష్ట్రాధీనమునందును నుండును. రాష్ట్రమునకును ఉపరాష్ట్రములకును భేదము లేనియెడల ఒక రాష్ట్రమునందె ప్రజానిర్వాచితాధికారులును స్వతంత్రాధికారులు నుందురు. ఈ విధాన మపూర్వము; ఏ దేశపు రాజ్యాంగచరిత్రమునందును నదృశ్యము. ఈ సంవిధానమున అధికారనిర్ణయమునం దుభయశాఖలకును నిరంతరసంరంభము సిద్ధము. ప్రజానిర్వాచితాధికారశాఖకు వ్యవసాయాంశమును నిర్ణయించి క్రొత్త పన్నులను వేయఁగల యధికారమొసంగఁబడును. దేశహితకార్యములకును విద్యావ్యాపనమునకును విశేషమైన ద్రవ్య మవశ్యము. నిర్ణీతమైన ద్రవ్యము చాలదు. క్రొత్త పన్నులు ప్రజలకు రుచింపవు. మంత్రులు సర్వాదాయ వ్యయ నిర్ణయాధికారమును కలిగి యున్నపుడు ఆవశ్యకతానావశ్యకతల ననుసరించి ఆదాయవ్యయమార్గములను నిర్ణయింపఁగలరు. ఒక శాఖాభారమును మాత్రము వహించినపుడు సముచితముగ నాదాయవ్యయమార్గములను నిర్వహింపనోపరు. మధ్యకాలమునందు శాఖాధికారు లధికాదాయమును వాంఛింపఁ జనదు. ఇది యసంగతము. వర్తమానలోకపరిస్థితులందు నూతనసమస్యలు సాధారణముగ ప్రత్యక్షమగుచుండును. వ్యయాంశ మావశ్యకతానావశ్యకతల ననుసరించి మాఱుచుండును. ఈ సదుపాయములు లేని పరిపాలనవిధానము మోంటేగు గారి వర్ణనకు తగి యుండును. ఉపరాష్ట్రముల వ్యవహారములను విమర్శించుట కధికారు లేర్పడుదురు. వారి యభిప్రాయముల ననుసరించి యుపరాష్ట్రముల యధికారములందు హెచ్చుతగ్గు లేర్పడుచుండును. ఉపరాష్ట్రముల రాజ్యాధికార

ముచు నియమించుటకును తొలగించుటకును సామ్రాజ్య
పరిపాలనమునకును హిందూదేశమునకును పార్లమెంటు
నకును అధికారము గలదు. కర్టిసు గారు వృత్తిప్రాతిని
ధ్యము నంగీకరించుచు కులప్రాతినిధ్యమును నిరసించిరి.
కులప్రాతినిధ్యము దేశమునందుఁ గల యనంతములైన
కులములను స్థిరపఱచి యేకజాతీయభావమును దుర్ల
భము గావించును. కర్టిసు గారి విధానము సదుద్దేశము
లను సంశయములను కలిగియున్నది. దేశక్షేమమునకు
బాధ్యతాయుతపరిపాలనస్థాపన మవశ్య మని యంగీకృ
తము. ప్రజలయందును ప్రజాసామర్థ్యమునందును విశ్వా
సమును జూపుట లేదు. అధికారుల విశ్వాసరాహిత్యమే
భారతీయుల దురవస్థకు కారణము. భరతవర్షాభ్యుదయ
మునకును బ్రిటీషు సామ్రాజ్యక్షేమమునకును బ్రిటీషు
రాజ్యాధికారులకును భారతీయులకును దేశపరిపాలనము
నందు సంపూర్ణవిశ్వాస మేర్పడవలయును. ఏతత్ఫల
ప్రాప్తికి కర్టిసు గారి సంస్కరణవిధానము ప్రయోజన
కరము గాదు. స్వపరిపాలనభావరూపములు సర్వాంగ
ములందును వ్యక్తమైనపుడె స్వపరిపాలనము వీర్యవం
తమై శోభాయమానమై దేశాభ్యుదయమునకు ప్రయో
జనకరము కాఁగలదు.

బ్రాహ్మణేతరసభలు

బ్రాహ్మణేతరసంఘముల రాయబారములు రాష్ట్రీ
యస్వపరిపాలనవిధానమునందు కర్టిసుగారి విధానమునకు
సదృశమైన విధానము నామోదించినవి. బ్రాహ్మణేతర
సభలు సామ్రాజ్యపరిపాలనమునందు మహాసభలు సూ
చించిన సంస్కరణములకు ప్రతికూలాభిప్రాయమును దెలి
పినవి. బ్రాహ్మణేతరుల సంస్కరణవిధానమునందు కర్టిసు
గారి విధానమునందుఁ గల దోషమే గోచరం బగుచున్నది.
ఉభయవిధానములందును ప్రస్తుతము గల నిరంకుశాధి
కారమున కాయుష్య మొసంగఁబడినది. మహాసభల విధా
నమునందు నిరంకుశాధికారమును కాలక్రమమున నదృ
శ్యము చేయుటకు మార్గ మేర్పఱుపఁబడినది. బ్రాహ్మ
ణేతరవిధానమునందు ప్రత్యేక సంఘప్రాతినిధ్యము ప్రము
ఖముగ నున్నది. ప్రత్యేకసంఘప్రాతినిధ్యమును కర్టిసు
గారు సంపూర్ణముగ నిరసించుచున్నారు. ప్రత్యేకసంఘ
ప్రాతినిధ్య మేర్పడిన రాజ్యాంగసంఘటనము నిస్సార
మగును. భేదములు సుస్థిరము లగును. బ్రాహ్మణేతరుల
యభివృద్ధిమునకు ప్రత్యేకసంఘప్రాతినిధ్యము తోడ్ప
డుట సత్యమైనను, ఈ ప్రాతినిధ్యము సంఘముఖమునఁ
గాక ప్రదేశనిర్వాచనసాధనమున సఫల మగుట భావి
రాజ్యాంగవికాసమునకు ప్రబలసాధనము. బ్రాహ్మణ
నాయకులు బ్రాహ్మణేతరనాయకులు గలిసి ఈ క్లిష్ట
సమస్యను సమర్థించుట సముంజసము. ప్రత్యేకసాంఘిక
ప్రాతినిధ్యము సంఘముఖమున గుప్తము మను విషయము
బ్రాహ్మణేతరసంఘమును గ్రహింపవలయును. బ్రాహ్మ
ణేతరసంఘమునకు బ్రాహ్మణేతరత్వము సమాన
ధర్మము. ఒక కులస్థులు వేఱొక కులస్థుని ప్రాతి
నిధ్యము నంగీకరింపరు. శాసనసభయందు చిల్లర కుల
ములకు ప్రాతినిధ్యము దుర్లభము. ప్రతికులమునకును
ప్రత్యేకప్రతినిధి యేర్పడినపుడు శాసనసభలు కులసభ
లుగ పరిణమించును. సాంఘికప్రాతినిధ్యము ప్రదేశ
ముఖమున సాధ్యమైనపుడు కష్టములు తొలఁగఁగలవు.
దేశక్షేమమునకు జాతీయైక్యమునకు రాజ్యాంగబలము
నకు సాధనంబైన ప్రాతినిధ్యసమస్యను దేశాభిమానులు
స్వప్రయోజనాభావమైన సదుద్దృష్టితో నవలోకించ
దరుగాక! బ్రాహ్మణేతరులు ముఖ్యముగ జమీందారులు
కోరెడి ప్రత్యేకస్వత్వసంరక్షణార్థము రాష్ట్రపరిపాల
నములందు నియతము శిష్టసభలను స్థాపించుట యుచిత
మని కొందఱు తలఁచుచున్నారు. శిష్టసభ పూర్వస్థితి
ప్రియులకు విశ్వాసమును సంతృప్తిని కలుగఁజేయఁ
గలదు. శిష్టసభలు సత్వరరాజ్యాంగాభివృద్ధి కాటంకము
లనుట నిర్వివాదాంశము. వర్తమాన సందిగ్ధదశయందు
భిన్నాశయములు పక్షములకు సంతృప్తిని కలుగఁజేయు
టకు సాధనము గావచ్చును. మోంటేగు గారి సంస్క
రణవిధానమునం దీ విషయమునకు ప్రముఖత కలుగు
నని వదంతి గలదు.

స్వదేశసంస్థానములు

మహాసభల సంస్కరణవిధానమునందు స్వదేశ

సంస్థానముల స్థితి నిర్ణయింపఁబడ లేదు. భరతఖండము నందు మూఁడవవంతు వైశాల్యము నాక్రమించియున్న స్వదేశసంస్థానముల స్థితి నిర్ణయ మైనఁగాని భారత సామ్రాజ్యస్థితి నిర్ణయము గాదు. హిందూదేశమునందు 675 సంస్థానములు గలవు. సంస్థానములందు స్వల్పవైశాల్యము గల సంస్థానములు మహావైశాల్యము గల సంస్థానములు గలవు. సంస్థానములకును బ్రిటీషు సామ్రాజ్యమునకును సన్నిహిత సంయోగ సాహచర్యములు సుస్థిరముగ స్థాపితే మగుట హిందూ సామ్రాజ్య నిర్మాణమునకు కీలకము. వర్తమాన కాలమునందు స్వదేశసంస్థానముల వ్యవహారములను విమర్శించుటకు రాజప్రతినిధికి స్వాతంత్ర్యము గలదు. సంస్థానములకు సామ్రాజ్యమునకుఁ గల సంబంధములను సంఘులు నిర్ణయించినవి. పెద్ద సంస్థానములందు రాజప్రతినిధి నియమించిన రెసిడెంటులు స్వదేశసంస్థానముల వ్యవహారములను పరిశీలించుచుందురు. రాజ్యాంగవ్యవహారములందు సంస్థానముల ప్రజలకును బ్రిటీషు ఇండియా ప్రజలకును సంబంధము లేదు. సంస్థానాధీశులు తమ వ్యవహారములందు బ్రిటీషు ఇండియా ప్రజల ప్రమేయము నంగీకరింపరు. బ్రిటీషు ఇండియా ప్రజలును తమ వ్యవహారములందు సంస్థానాధీశుల ప్రమేయము నంగీకరింపరు. ముఖ్యసంస్థానముల స్వాతంత్ర్యరక్షణము సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును సామ్రాజ్యవ్యవహారములందలి సంధానము భారత సామ్రాజ్యమునకును సాధనములు. స్వదేశసంస్థానములకును సామ్రాజ్యాధికారమునకును గల సంబంధములును సంస్థానాధీశులకును సంస్థానప్రజలకును గల సంబంధములును సంపూర్ణముగ మాఱుట సామ్రాజ్యనిర్మాణమునకును సామ్రాజైక్యమునకును బలమునకును మూలము. ఏతత్ఫలము సమకూర్చుటకై బ్రిటీషు రాజ్యాధికారులు సంస్థానాధిపతులు నాయకులు ప్రజలు పని పూనుట యవశ్యము. మాంటేగు గారి సంస్కరణవిధానమునందీ విషయమునకు ప్రముఖత యుండు నని తోఁచదు. పూర్వస్థితిప్రియు లైన యాంగ్లరాజనీతిజ్ఞులు సంస్థానముల వ్యవహారసంబంధములను మార్చుట కుపక్రమించు టసంభవము. భరతఖండాభ్యుదయమునకును సంస్థానముల యభ్యుదయమునకును సంస్థానసంబంధముల సంస్కరణనిర్ణయ మవశ్యము. సంస్థానములకును ప్రజానియమితకేంద్రాధికారమునకును సంబంధ మేర్పడినఁగాని సామ్రాజ్యమునందుఁ గల సకలాంతర్భాగములకును సాహచర్యము సంరక్షణము దుర్లభము. సామ్రాజ్యమునందు సకలభాగములు సమానముగ భారము నిర్వహించుటకు సామ్రాజ్యసభయందు సకలభాగముల ప్రతినిధులకును ప్రవేశము కలుగుట యవశ్యము.

రాష్ట్రములయొక్కయు సంస్థానములయొక్కయు పునర్నిర్మాణము అవశ్యము.

సంస్థానములందును రాష్ట్రములందును క్రొత్త ప్రదేశములను చేర్చియు ఉన్న ప్రదేశములను తగ్గించియు భాషకును జాతికిని సాంప్రదాయాచారములకును అనురూపముగ రాష్ట్రములను సంస్థానములను పునర్నిర్మాణము చేయవలయును.

ముఖ్యసంస్థానములకు రాష్ట్రముల పరిస్థితు లుండుట సమంజసము.

సామ్రాజ్యప్రతినిధిశాసనసభయందు ప్రజానియుక్తులైన రాష్ట్రముల ప్రతినిధులకును సంస్థానముల ప్రతినిధులకును ప్రవేశము కలుగవలయును.

సామ్రాజ్యశిష్టసభయందు పాలితనియుక్తులైన రాష్ట్రముల ప్రతినిధులకును సంస్థానముల ప్రతినిధులకును ప్రవేశము కలుగవలయును.

ముఖ్యసంస్థానములందు రాష్ట్రములందుఁ గల స్వపరిపాలనవిధానము స్థాపితము గావలయును.

స్వయంపోషణమున కనుకూలము లైన సంస్థానముల రాజ్యవ్యవహారములు బ్రిటీషుభాగముల వ్యవహారములందు మేళగింపవలయును.

అఖిలసామ్రాజ్యమునకును ధర్మశాసనములు శిక్షాస్మృతులు సమానముగ నుండవలయును.

సంస్థానములందు నియమితపాలనము స్థాపితమయి ప్రజాస్వామ్యత్వము స్థాపితము గావలయును.

సంస్థానములందు రెసిడెంటులను తీసివేసి సంస్థాన

ముల వ్యవహారనిర్వహణభారమును సామ్రాజ్యపాలకులు వహింపవలయును.

అఖిల భారతీయ న్యాయాభియోగవిమర్శనమునకు ప్రివి కౌన్సిలు స్థాపితము కావలయును.

ఉన్నతోద్యోగములందు సంస్థానములకును రాష్ట్రములకును వినిమయ ముండవలయును.

రాష్ట్రములకు సంస్థానములకు పరిపాలనవిధానమునందును సామ్రాజ్యభారనిర్వహణమునందును స్వామ్యత్వము సమానబాధ్యత యుండవలయును.

మహాసభలు నిర్ణయించిన సంస్కరణవిధానమునందు సంస్థానముల ప్రమేయము కారణాంతరములవలన తలపెట్టకపోయినను భారతసామ్రాజ్యస్థితికి సంస్థానముల రాజ్యాంగ సంస్కరణమును నవశ్య మని విచారజ్ఞులకు విశద మగుచున్నది.

ఆంధ్రోద్యమము

గతసంవత్సరమునం దాంధ్రోద్యమమునకు సంప్రాప్తమైన యనుకూలప్రతికూలపరిస్థితు లుద్యమమునకుత్తేజనావనమనములను కలిగించినవి. నెల్లూరునందు గూడిన మైదవ మహాసభలో ప్రతిపక్షులు చతుర్విధోపాయములచేతను సభోద్దేశమునకు భంగము కలిగింప సమకట్టిరి. సభ్యుల యుత్సాహమును దైవానుకూల్యమును విజయమును సమకూర్చినవి. ఆంధ్రరాష్ట్రపు తీర్మాన మంగీకరింపఁబడినది. విజయవాటికయందుఁ గూడిన యువసరాంధ్రసభకు చింతలపాటి వేంకటనరసింహరాజుగారధ్యాసనాధిపత్యము వహించిరి. ఆ సభయం దేకగ్రీవముగ నాంధ్రరాష్ట్రపు తీర్మాన మామోదింపఁబడినది. ఆంధ్రప్రముఖులు షమ్సుఫర్డ ప్రభువునకును మోంటేగు గారికిని వారి సహచరులకును సమర్పించిన విన్నపమునందు భాషాప్రయుక్తరాష్ట్రసిద్ధాంతమును ఆంధ్రరాష్ట్రనిర్మాణావశ్యకతయు విశదము చేయఁబడినవి. ముప్పది రెండవ జాతీయమహాసభ యధ్యక్షురాలు బెజంటమ్మ గారు ప్రారంభోపన్యాసమునందు భాషాప్రయుక్తరాష్ట్రావశ్యకతను వ్యక్తము చేసిరి. కలకత్తాయందుఁ గూడిన జాతీయమహాసభయం దాంధ్రదేశమునకు ప్రత్యేకరాష్ట్రోపసంఘము మొసఁగఁబడినది. ఆంధ్రదేశమునకు ప్రత్యేకరాష్ట్రోపసంఘము మేర్పడినది. సుప్రసిద్ధులు న్యాయపతి సుబ్బారావు పంతులు గా రధ్యక్షులు. ప్రత్యేకరాష్ట్రోపసంఘమునకు ప్రతిపక్షులు గుత్తి చిత్తూరులందేర్పడి జాతీయమహాసభోద్దేశము చు ప్రతిఘటించుట కుపక్రమించిరి. చెన్నరాష్ట్రోపసంఘమునందుఁ గల ద్రావిడసోదరులు ప్రతిఘటకులకు తోడ్పడిరి. చిత్తూరు బళ్లారి యనంతపురము మండలములు చెన్నరాష్ట్రోపసంఘమునకుపసంఘములుగ నుండు నని కేశవపిళ్లె గారు ప్రకటించిరి. పిళ్లె గారు జాతీయమహాసభాకార్యదర్శులం దొకరు. కార్యదర్శి మహాసభా ప్రతిపాదనమునకు ప్రతిఘటించుట న్యాయవిరుద్ధము. శ్రీరంగనీతులను బోధించెడి నాయకులె స్వవిషయమునందు న్యాయసూత్రముల నతిక్రమించుట యాచారము. కేశవపిళ్లె గారి ప్రకటనము నిందాభాజనము. కేశవపిళ్లె గారికి గుత్తిమీఁద నవ్యాజాభిమాన ముండుట సహజము. గుత్తియె అనంతపురము మండల మని భ్రమపడుట యన్యాయము. అసంబద్ధభావభరిత మైన పిళ్లె గారి లేఖను ఖండించుట యప్రస్తుతము. కేశవపిళ్లె గారు ఆంధ్రోద్యమమునందు కూడ స్వయంనియోగధర్మము నవలంబించుట ధర్మ మని నిర్ణయించిరి. స్వరాజ్యసిద్ధాంతమునకు స్వయంనియోగసిద్ధాంతము నన్వయింపఁజేసిన పిళ్లె గారి నిర్ణయసామర్థ్యము విశద మగును. స్వయంనియోగసిద్ధాంతనిర్ణయమునకు న్యూనాధికసంఖ్యలు ప్రమాణము గాని ప్రత్యేకవ్యక్తి భావోత్కర్షము ప్రధానము గాదు. పిళ్లె గారి సిద్ధాంత మంగీకృత మైన ప్రజాస్వామ్యత్వ మసంభవము. ప్రతిఘటనము పరిపాలనమునకు ధర్మసూత్రము.

ఆంధ్రోద్యమ ప్రయోజన మధిక సంఖ్యాకులైన యాంధ్రులకుఁ గలదా, యాంధ్రోద్యమతత్త్వము అధికసంఖ్యాకులైన యాంధ్రుల యామోదమును పడయుచున్నదా యను సమస్యలు విమర్శనార్హములు. ఆంధ్రోద్యమము ప్రత్యేకప్రదేశముల సౌకర్యమునకును ప్రత్యేకవ్యక్తుల ప్రయోజనమునకును ప్రతికూల మైనను ఆంధ్రలోకాభ్యుదయమునకు పరమసాధన మని రాజనీతిజ్ఞులు తలఁచుచున్నారు. స్వపరిపాలనసంవిధానము గల రాష్ట్రస్థితికి భాషాప్రయుక్తరాష్ట్రములు సాధనంబు లని

Sir M. VISVESWARAYYA C.I.E



సర్ ఎమ్. విశ్వేశ్వరయ్య గారు,
సి. ఐ. ఇ.

LOK B. G. TILAK



లోకమాన్య బాలగంగాధరతిలకు గారు

MAHATMA M. K. GANDHI



మహాత్మ ఎమ్. కే. గాంధి గారు.

The Hon'ble
MR. V. K. RAMANUJA CHARIAR



గౌ. వీ. కే. రామానుజాచారియారు గారు

Hon'ble SIR S. P. SINHA




గౌ. సర్ ఎస్. పి. సిన్హా గారు

MR C.P. RAMASWAMY IYER



సి. పి. రామస్వామయ్యరు గారు

BRAHMANANDA TIRTHA SWAMI



బ్రహ్మానందతీర్థస్వామి

KANUPARTI VENKATARAMA VIDYANANDA SADHU



కనుపర్తి వేంకటరామ విద్యానందసాధు

B. VENKATARAYADU GARU



బచ్చు వేంకటరాయఁడు గారు

MR. A. LAKSHMINARAYANA SASTRI



ఆర్యసోమయాజుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు

MR. R. GIRI ROW



రాయచోటి గిరిరావు గారు

JAGANNATHAIYA GARU



జగన్నాథయ్య గారు

బంగాళీలు ఓఢ్రులు కన్నడులు మహారాష్ట్రులు ఆంధ్రులు రాజ్యాంగ సంస్కరణ విచారోపసంఘమునకు విన్న వించిరి. అధికసంఖ్యాకుల మతముతో నల్పసంఖ్యాకు లేకీభవించుటయే ప్రజాస్వామ్యస్వపాలనమునకును స్వ యంనియోగమునకును కీలకము. స్వపరిపాలనాసంస్థాపన ములకల్పసంఖ్యాకుల భావప్రకర్షణము విషప్రదానము. ఏకధర్మము స్వప్రయోజనమున కొక రీతిని పరప్రయో జనమునకు వేఱొక విధమునను వర్తింప నేరదు. ఆంధ్ర దేశాభిమానులు మహోదాద్యనుప్రయోజనములను స్వ ప్రయోజనార్థము గాక దేశహితార్థమై వినియోగించి మాతృదేశాశీర్వాదంబులను పడయుదురుగాత!

"బ్రిటీషు ఇండియాయందు స్వపరిపాలన ప్రతిష్ఠాపనలు ఫలప్రదము లగుటకు రాష్ట్రప్రదేశములను పునర్విభజనము చేయుచు నవసర మైన చోట రాష్ట్రముల నేర్పఱుపవలెను.

2. వీ లైన చోట వీ లైనంతవఱకును ముఖ్యముగ నొకే భాషను మాటలాడువారి సంఖ్య హెచ్చుగ నున్నప్పుడును అట్టి మార్పును వారు కోరునప్పుడును భాషాధారమున చేయవలయును.—

అని ఈ సభవారు గవర్నరు జనరలు గారికి సూచించు చున్నారు."

సామ్రాజ్యశాసనసభయందు బయ్యా నరసింహే శ్వర శర్మ గారు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణావశ్యక తను తెలుపుచు ప్రతిపాదించిన పైతీర్మానము నిరాకృత మైనను విషాదమున కవకాశము లేదు.

ఉపపాదనప్రయోజనము సమకూడినది. భాషా ప్రయుక్తరాష్ట్రనిర్మాణసమస్య జాతీయసమస్యగ పరిణ మించినది. ఆంధ్రదేశసమస్య అఖిలభారతీయ సమ స్యగ పరిణమించినది. భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణ సిద్ధాంతము రాజ్యాంగసంస్కరణపరాయణుల దృష్టి నాకర్షించినది. అధికారుల చిత్తము నాకర్షించినది. మహారాష్ట్రనాయకుల సానుభూతిని పడసినది. ఆంగ్ల విద్యాసంభవుల సంకుచితభావమును వ్యక్తము చేసి నది. ఆంధ్రుల కర్తవ్యము పరిస్ఫుట మైనది. గత సంవత్సరమునం దాంధ్రోద్యమమునకు నూతనోత్తేజ నము కలిగినను ఆంధ్రోద్యమఫలప్రాప్తి సులభము గాదు. ఆంధ్రదేశమునందు సంశయాత్ములు గలరు. ప్రతిఘటనసమర్థులు గలరు. స్వప్రయోజనపరాయ ణులు గలరు. పరిపాలనాసౌకర్యమును సంపద్వృద్ధి యు విద్యావ్యాపనమును స్వపరిపాలనావికాసమును తన్మూలమున నాంధ్రత్వప్రాప్తియు ఆంధ్రోద్యమము నకు మహాఫలములు. ఇమ్మహాఫలప్రాప్తి కాంధ్రపుత్రు లు వ్యక్తిభేదమును ప్రదేశభేదమును కులభేదమును జాతిభేదమును మతభేదమును స్థితిభేదమును గమనింపక పాటుపడి కామితార్థములను పడయుట వివేకము, ధర్మము.

స్థానికస్వపరిపాలనము

మహాసభల సంస్కరణవిధానము పర్యాప్తం బైన, స్థానికస్వపరిపాలనము సులభముగ లభించును. మండ లాధిపతులకును ఇతరాధికారులకును గల కేంద్రీకృత నిరంకుశాధికారము అదృశ్యం బైన అధికారవిభజనము ను స్థానికస్వపరిపాలనమును సుసాధ్యములు. మహాసభల విధానమునందు స్థానికస్వపరిపాలన ప్రణాళిక వివరింప బడలేదు. భరతఖండమునందు ప్రజాబాహ్యతాయుత మైన పరిపాలనము సార్థక మగుటకు స్వపరిపాలనవిధా నము గ్రామసీమలం దారంభము గావలయును. మూఁడు వంతులు ప్రజలకు గ్రామసీమలు నివాసస్థలములు. ప్రజా పోషణమునకు రాజ్యపోషణమునకు గ్రామసీమ లాధా రములు. వ్యవసాయము జీవనాధారము. గ్రామసీమల దుస్థితియే దేశపు దుస్థితికి నిదర్శనము. అధికారులును అధికారవర్గాభిమానులును గ్రామస్థులు సంస్కరణముల వాంఛించుట లేదనియు గ్రామస్థుల యోగక్షేమములే పరిపాలనమునకు లక్ష్య మనియు నిరంతరము ఘోషిం చుచుందురు. నూఱేండ్ల బ్రిటీషు పరిపాలనము గ్రామ స్థులకు విశేష మైన లాభములను సమకూర్పలేదు. గ్రామసీమలందు ప్రజాక్షేమమున కవశ్యము లైన విద్యా లయములు లేవు. వైద్యాలయములు లేవు. మార్గము లు లేవు. ధనాగారములు లేవు. న్యాయస్థానములు లేవు. ప్రజల యోగక్షేమాభివృద్ధికి సకలసంస్కరణ ములు గ్రామసీమలం దారంభము గావలయును. గ్రామ సీమలం దధికారశృంఖలబద్ధము గాని గ్రామపంచా యతీసభలను స్థాపించి ప్రజలయం దాత్మగౌరవ

మును ఆత్మవిశ్వాసమును కలుగఁజేయుట స్వపరిపాలన సౌధనిర్మాణమునకు మూలాధారము. పునాదులందు బలము లేని నిర్మాణము నిలువనేరదు. పాలకపాలితుల సంస్కరణాభిలాష శాసనసభల వైపు మరలినదే గాని గ్రామపంచాయతీసభలపై ప్రసరింపలేదు. విశాల మైన ప్రజానిర్వాచితసభ్యత గల గ్రామపంచాయతులు స్వపరిపాలనస్థితికి సాధనములు. పరిశ్రమపోషితము లైన పాశ్చాత్యదేశములందు ప్రజలకు పట్టణములు వాసస్థలములు. వ్యవసాయపోషిత మైన భరతఖండమునందు ప్రజలకు గ్రామములు వాసస్థలములు. దేశస్థితికిని ప్రజాస్థితికిని తగిన రాజ్యాంగవిధానము ప్రజావికాసమునకు సాధనము. పట్టణాధిష్ఠితం బైన పాశ్చాత్యరాజ్యములందు రాజ్యసభ కధికప్రయోజన మేర్పడుటయు గ్రామాధిష్ఠితం బైన భరతఖండమునందు గ్రామసభల కధికప్రయోజన మేర్పడుటయు ప్రకృతిధర్మము. గ్రామసీమలందు స్వపరిపాలనసంస్థాపనలు స్థాపితము లైన స్వపరిపాలనవిధానము ఫలవంతమై దేశాభ్యుదయము సుసాధ్య మగును. లోకమునం దవకాశరహిత మైన కార్యనిర్వహణ మసంభవము. ప్రజల కవకాశములు కలిగినపుడె వారి కార్యనిర్వహణసామర్థ్యము వెల్లడి యగును. చిరకాలసంవర్థితం బైన ధర్మానురక్తి ప్రజలయందు ప్రచ్ఛన్నముగ కలదు. అవకాశములు కలిగినపుడు ప్రచ్ఛన్న మైన ప్రజాశీలము వ్యక్తము కాఁగలదు. సామ్రాజ్యశాసనసభ రాష్ట్రీయశాసనసభలు సంస్కరింపఁబడి ప్రజాప్రతినిధుల బలము హెచ్చినను గ్రామసంస్థాపనలు ప్రజాధికారబద్ధములు గానపుడు స్వపరిపాలనము వికారాకృతిని గలిగి దుస్సహమై ప్రయోజనరహితముగ నుండును.

ఉపసంహారము

శ్లో. హతోవా ప్రాప్స్యసే స్వర్గం జిత్వావా భోక్ష్యసే మహీం
తస్మా దుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః.

మాతృభూమికి విషమదశ సంప్రాప్త మయినది. లోకము ప్రబోధమయమై ధనుర్ధారియై స్వాతంత్ర్యసంరంభావృతమై నూతనాకృతిని దాల్చుచున్నది. అష్టదిశలందును యుద్ధధ్వని మాఱుమ్రోఁగుచున్నది. సకల రాజ్యములందును యుద్ధసన్నాహములు చెలరేఁగుచున్నవి. యుద్ధ మనంతరూపముల విహరించుచున్నది. లోకావృతం బైన స్వాతంత్ర్యప్రతిష్ఠాపనము మహాసంగ్రామమునకు ఫల మని రాజనీతిజ్ఞులు ఘంటాపథముగ చాటుచున్నారు. జార్జిచక్రవర్తియు లాయిడు జార్జియు మన్నుఫర్డుప్రభువును సామ్రాజ్యసంరక్షణమునకు భారతీయుల సాహాయ్య మవశ్య మని తెలుపుచు సందేశములను ప్రకటించిరి. సామ్రాజ్యావకాశము హిందూదేశమునకు సమయ మని చక్రవర్తి తెలిపెను. లబ్ధావకాశములను భారతీయు లుపయోగించుట వివేకము. భారతయోధులు యుద్ధారంభమునుండియు వివిధ రణరంగము లందును సామ్రాజ్యసంరక్షణమునకు ప్రాణములను ధారవోసిరి. పాశ్చాత్యసభ్యతను ఫ్లాండర్సు రణరంగమునందు భారతీయసైన్యనివహములు రక్షించినవి. యుద్ధనిర్వహణమునకై సంస్థానాధిపతులును ప్రజలును అపార మైన సాహాయ్యమును చేసిరి. సామ్రాజ్యావసరముల కవశ్య మైన సైన్యబలమును సిద్ధము చేయుటకు భరతఖండమునకు మాత్ర మవకాశము గలదు. భరతఖండమునకుఁ గల యవకాశంబులను విజృంభణము చేయుట రాజనీతికి ఫలము. ఏప్రిలు మాస మంతమునందు ఢిల్లీనగరమునఁ గూడిన మహాసభలో యుద్ధనిర్వహణార్థము సామ్రాజ్యమునకు సకలవిధముల నధికతరముగ తోడ్పడుట ధర్మ మని సభ్యు లంగీకరించి సాధనంబుల నిర్ణయించిరి. నిర్వహణ సాధనంబులను నిర్ణయించుట సులభ మైనను నిర్వహణము దుర్లభము. నిరాయుధు లైన భారతీయులందు రణోత్సాహము నశించినది. రణోత్సాహమునకు ప్రాణ మైన దేశరక్షణాభిలాష యదృశ్య మైనది. యోధవృత్తియందు పాశ్చాత్యులకుఁ గల గౌరవప్రతిపత్తులు భారతీయులకు లేవు. సామాన్యయోధున కొసఁగెడి వేతన మల్పము. పురోవృద్ధికి వలయు నవకాశము లల్పములు. ఇట్టి సందిగ్ధస్థితియందు భారతీయులలో రణోత్సాహమును ప్రజ్వలింపఁజేయుట కుపాయములను పాలకు లవలంబించినఁ గాని మహాసభయందు నిర్ణయించిన యుద్ధనిర్వహణసాధనసంపత్తి దుర్లభము. భారతీయులకు మాతృదేశసంరక్షణమునందును సామ్రా

జ్య సంరక్షణమునందును అభిమాన ముత్పన్నమగుచున్నట్లు పాలకు లుదారమార్గము నవలంబింపవలయును. దేశసంరక్షణ మలంఘనీయ మైన ధర్మ మైనను సంరక్షణభార నిర్వహణమునందు ప్రయోజన మేర్పడవలయును. కపర్ది గారు యుద్ధనిర్వహణసభయం దుపపాదింపదలచిన ప్రతిపాదన మీ ప్రయోజనమును వ్యక్తపఱచినది. కాంచీపురమునందు చెన్నరాష్ట్రీయసభలో ప్రకటిత మైన సంకుల మీ ప్రయోజనమును ప్రకటించినది. దేశ పరిపాలనమునందు బాధ్యత గల ప్రజలు దేశసంరక్షణ మునందును సహజముగ బాధ్యత వహింతురు. పరిపాలనసంరక్షణభారములందే భారవహనము ముఖ్య మను విషయము ప్రజలలో కలవరమును పుట్టించుచున్నది. యుద్ధనిర్వహణభారము ముఖ్య మైనను పరిపాలనభారము లేనపుడు నిర్వహణభార మసాధ్య మని ప్రపంచ చరిత్ర యనంతముఖముల చాటుచున్నది. భారతీయులును సర్వసామాన్య మైన ధర్మావలంబనమును కోరుచున్నారు. ఇందు వైపరీత్యము లేదు. ప్రయోజనమును కోరుట బేర మాడుట యని యధికారవర్గాభిమానులు నాయకుల నాక్షేపించుచున్నారు. ఈ యాక్షేపణలను చేయు నధికారవర్గాభిమానులు స్వప్రయోజనరక్షణ పరాయణులు. ప్రయోజనాపేక్ష లేకయే యుద్ధనిర్వహణమునకు సహాయము చేయుట మహాత్మ గాంధి గారుపదేశించినట్లు శ్రేయస్కరం బైనను లోకప్రవృత్తియం దసంభవము. ఐర్లాండు రాజ్యాంగసమస్య దీనికి ప్రబలప్రమాణము. ఐర్లాండునందు స్వారాజ్యమును స్థాపించుటకు ఆంగ్లరాజనీతిజ్ఞులు సకలవిధముల ప్రయత్నించుచున్నారు. ఐర్లాండునం దవలంబించిన మార్గము నె భరతఖండమునందును అవలంబించుట భారతీయులలో రణోత్సాహమును వికసింపజేయుటకును యుద్ధనిర్వహణసాధనములను పడయుటకును సాధనము. మహాసభలు నిర్వచించిన సంస్కరణవిధానము స్వారాజ్య ప్రాప్తికి సోపానమే గాని స్వారాజ్యప్రదానము గాదు. బ్రిటీషు పరిపాలకులు మహాసంగ్రామ నిర్వహణమున కవలంబించిన ధర్మసూత్రమును భరతఖండమునందును అవలంబించుట ధర్మము. కృష్ణుడు అర్జునుని హృదయమునందు రణోత్సాహమును పుట్టించుటకై "గెలిచిన రాజ్యమును చచ్చిన స్వర్గమును పొందగలవు." అని చేసిన మహోపదేశము వర్తమానసందిగ్ధదశయందు పాలకులును ప్రజలును శిరసా వహింపవలసియున్నది. పాలకులును పాలితులును మహాసంగ్రామమువలన సంప్రాప్తం బైన మహదవకాశంబుల మాతృదేశసంరక్షణమునకై వినియోగించి సుబలయు సుశోభితయు సుప్రతిష్ఠాపితయు సుప్రసన్నయు నైన మాతృస్వరూపమును సందర్శించి యానందించెదరుగాత!

భారతీయుల ప్రార్థన

దేశీయమహాసభలో చదువఁబడిన సర్ రవీంద్రనాథుని గీతమునకు ఆంధ్రీకరణము

శాళ్లకూరి గోపాలరావుగారు

దేవదేవ! ఈ జీవయాత్రావరంబు
మా కనుగ్రహించితి వీవు మహిమ మీఱ;
శక్తిసామర్థ్యముల నెల్ల జలనుపఱచి
కూర్చు నీ గౌరవము నిల్పుకొనఁగనిమ్ము, 4
మా యునికి నాశ్రయించియే నీ యశస్సు
మలయుచుండెడి నను మాట మఱవవలదు.
అస్మదాత్మల నిర్జించు నధికృతులను
ధిక్కరించి నీకై నిరోధింతు మయ్య. 8
దాస్యమునకు లోఁబడెడి హృదయములందు
నీ ప్రతాపంబు చల్లారి నివురుగ్రమ్మ;
దుర్బలత యాత్మ వంచించు ద్రోహి గాన,
జీవబలము క్షీణించిన తావకాధి 12
పత్య మన్యదేవతపాలఁ బడు భయార్తి;
ఈ యథార్థమ్ము మమ్ము గ్రహింపనిమ్ము.
పట్టి మము బానిసలఁ జేయు పట్టులందు
ఎట్టి సుఖమునైన నిరాకరించుటకును, 16
అరయ వేసవి మధ్యందినార్కునట్లు
నీవు మా దుఃఖ మెత్తి యందిచ్చుటకును
ఊర్జితం బగు శక్తి మా కొసఁగుమయ్య;
మా సమారాధనంబు సమస్తగతుల 20
ప్రేమ వికసించి పనిలో ఫలించునట్లు
దృఢతమప్రత్యయము ప్రసాదింపుమయ్య—
ఇదియె మా ప్రార్థనంబు లోకైకనాథ!
చుట్టుపట్టులవా రెల్ల వట్టిమమ్ము 24
కొఱకు దీక్షమై పోరాడుకొనుచునుండ,
సారవత్ప్రేమతత్త్వంబు గారవించి
అనదలను దుర్బలులను నోనాడకుండ
మేము వర్తించెదముగాక యో మహాత్మ! 28
స్వార్థపరు లయ్యు, నీకొఱ కని వచించి,
పోరి మొండొరుఁ జంపుచున్నారు వారు;
భ్రాతృమాంసబుభుక్షా ప్రభావమునను
వారు పోరాడుకొనుచున్నవార, లింక 32
తావకాగ్రహంబు నెదిర్చి చావఁగలరు.
సత్యసౌభాగ్యతలకు మానవగత మైన
యశ్వగాంశకు ప్రత్యగాత్మైక్య మనెడి
మహిత తావకదివ్యసామ్రాజ్యమునకు 36
ధన్య మాత్మీయ మైన స్వాతంత్ర్యమునకు
శక్తి మీఱఁగ సకలకష్టముల కోర్చి
స్థిరతరంబుగ మేము నిల్చెదముగాక!
మా ప్రయాణంబు ప్రారంభ మయ్యె నిజమో! 40
నావికాగ్రణి! నీకు వందనము లయ్య;
అల్లదె తుపాను పట్టె భయంకరముగ,
అల్లకల్లోలముగ నున్న యలల కంటె?
ఐన, సాగింతుమయ్య ప్రయాణ మిప్పుడె. 44
హానికర మైన యంతరాయంబు లెన్నొ
దారిలో వేచియున్నవి దారుణంపు
టార్తి కలిగింప, అగియు నీ కర్పితంబు.
'భయము పోఁగొట్టు' మనెడి విహ్వలనినాద 48
మదె తుపాను మధ్యమునుండి విదిత మయ్యె.
అలసుల నిమిత్తమై మేము నాలసించి
వెనుకపడకుండెదముగాక! భీతివలన
సందియంబులవలనను సత్వర మగు 52
కాలగతి మందగిల్లక క్రాలుఁగాక!
కాలమును కార్యభరమును గాంచ కొలఁది
నీకు మాకును సమములై నెగడుచుండు;
శాశ్వతం బైన జీవంపు సాగరమున 56
సంచలించెడి నీదు శ్వాసంబ కాదె
చావుబ్రతుకులు? సర్వలోకావనాఢ్య!
కొలఁది సాయంబు సమకూర్చుకొనుచు కొలఁది
హితుల మెలమెల్ల నెట్లొ లెక్కించుకొనుచు 60
స్వాంతమందున విసిగి వేసారనీక,
అహరహంబును నీవు మాయండ నుండు
వాఁడ వనియును మేము నీవార మనియు
ఎల్లయెడల నెఱుఁగఁగ మ మ్మెఱుఁగనిమ్ము! 64

జాతీయత

మల్యాల సాంబశివరావు గారు, బి. ఏ.

"మన జాతీయత అసహనపూరితముగా గాని స్వార్థపరత్వచింతనాన్వితముగా గాని యుండరాదు; అది ప్రపంచమునందు భారతదేశమునందును విస్తృత ప్రచారమునందును గల ప్రేమవలన కలిగినదై యుండవలెను. సేవయే జాతీయతయొక్క పరమావధి. రాజకీయాధ్యాత్మిక విషయములయందు మనము పాశ్చాత్యనాగరకము చేతిక్రింద నున్నంత కాలము మనము మానవసేవ చేయుట దుస్సాధ్యము గాన, ఆత్మస్వాతంత్ర్యలబ్ధికై కృషి సల్పుట మన విధ్యుక్తకర్మము." ఆనంద కుమారస్వామి

ప్రస్తుతకాలమున ప్రపంచమం దంతటను జాతీయాభిమానము ప్రత్యేకజాతివ్యక్తిత్వమును స్థిరపఱచు నాశలును వ్యాపించుచుండు విషయ మెల్లరకును తెలిసియే యున్నది. ఈ జాతీయతాభావములు 19-వ శతాబ్ది నైరోపాఖండమున నుద్భవించి యెల్లెడల వ్యాప్తము గాంచి మానవుల మానసములం గలవరపఱచుచున్నవి. ఇంతకు పూర్వము జాతీయతాభావములు విశ్వమానవ సౌభ్రాతృత్వాశయములకు భంగకరము లనియు అందుచే నవి మానవాభ్యుదయమునకు మార్గనిరోధకము లనియు పాశ్చాత్యులు భావించుచుండిరి. కాని, గతశతాబ్దినుండియు నట్టి యభిప్రాయములు మార్పు చెందినవి. మానవసోదరత్వసిద్ధికి ప్రతిజాతియు ప్రత్యేకవ్యక్తిత్వముం గలిగి ప్రత్యేకప్రభుత్వము నంది తన్మూలమున నాత్మోపలబ్ధిని గాంచుట యత్యావశ్యక మని పాశ్చాత్యరాజనీతిధురంధరు లంగీకరించి యున్నారు. మానవాభ్యుదయమునకు ప్రతిజాతియొక్క సహాయమును అత్యావశ్యము. ప్రపంచములోని వివిధజాతుల నాగరికతయు నేకరీతిగ నుండఁజాలదు. ప్రతిజాతియందును గల ప్రతిభయు నాగరకతయు లక్షణములును మానవజాత్యుద్ధరణమునకు తోడ్పడఁగలవు. కావున, ఏ జాతియైనను తన సహజలక్షణములను పెంపొందింపకొనకపోయిన యెడల అది మానవాశయమునకు భంగము కలిగించిన దగును. ఈ యభిప్రాయము లన్నియు కాలక్రమమున అనేక కారణములచే అందు ముఖ్యముగ నాంగ్లేయపరిపాలనముచే భారతదేశమున వ్యాపించి ప్రజల మానసములయందు వేరులు నాటుకొనుచున్నవి. ప్రాచీనకాలమున మన మాతృభూమి నాగరకమున నేమి విజ్ఞానసంపన్నతయం దేమి వాణిజ్యాభివృద్ధియం దేమి సాంఘికవిషయములయం దేమి మతబోధయం దేమి సాటి దేశములలో నాయకత్వము వహించి మానవాభివృద్ధి కమితసహాయము గావించి పేర్వడసినది. కాని, ఇక్కాలమున కొన్ని కారణములచే హిందూదేశము తన పూర్వపు ఔన్నత్యము గోల్పోయినది. అనేకనాగరకతలును అనేకజాతులును దేశము నాక్రమించుకొని పరిపాలించినవి. అయినను పాశ్చాత్యదేశీయసంసర్గము మూలకమున మన దేశము నిద్రావస్థనుండి మేల్కాంచి మరల తన యున్నతస్థాన మాక్రమించి మానవసేవ చేయవలె నని కుతూహలపడుచున్నది. ఈ యాశయము చేకూఱుటకు పూర్వము స్వీయాభివృద్ధికై కృషి సలిపి తన నాగరకతను పునరుజ్జీవితము గావించుకొని తన ప్రతిభను పెంపొందించుకొని తన వ్యక్తిత్వమును స్థిరపఱచుకొని ప్రపంచమందలి దేశములలో గౌరవస్థాన మాక్రమింపవలసియున్నది. ఇదియే భారతజాతీయతాసమస్య.

పాశ్చాత్యజాతీయత

పాశ్చాత్యజాతీయత యాధిభౌతికలక్షణసమన్వితము. ఒక సంఘమునందు వ్యక్తు లెల్లరును అన్యోన్యసాహాయ్యము గావించుకొనుచు ప్రేమపూరితమానసములతో పరస్పరభ్రాతృవాత్సల్యముతో మెలంగుచుండుట సహజము. కాని, పాశ్చాత్యదేశపరిస్థితు లిట్టి సహజస్థితికి భంగము కలిగించిన వని చెప్పవగును. అచ్చట ప్రథమమునుండియు నేకజాతి గలవా రేక ప్రదేశమున నుండుటచే మన దేశమునందువలె అంతస్సాంఘికసమస్య లెవ్వియు వారి నెదుర్కొనలేదు. మరియు, వారి చుట్టుప్రక్కల బలసంపన్నులును సంగ్రామాభిలాషులు నగు జాతులు నివసించుచుండుటచే నిరంతర మాత్మసంరక్షణము వారి కత్యావశ్య మాయెను. కావున, వారు స్వీయాధికారప్రాబల్యమునకును ఇతరజాతుల దుర్బలత్వమునకును కృషి సలుపవలసివచ్చినది. అందుచే వారిలో ద్రవ్యార్జనాకుతూహలము మెండు. అన్యోన్యవైషమ్యము లధికము. ఇట్టి స్థితిగతులలో జీవితసార మనందగు నన్యోన్యప్రేమభావము లెట్లుత్పన్నములు కాఁగలవు? తత్ఫలితముగ స్త్రీపురుషులకును ధనికదరిద్రులకును తీరని వైరము సంఘటిల్లుచున్నది. స్వార్థపరత్వము ప్రాబల్యము గాంచుచున్నది.

ఇట్టి జాతి మానవపురోవృద్ధి కుపకరించుట సాధ్యమా? ఎదిటివారు బలవంతులైన నిది సహింపఁజాలరు. ఎల్లప్పుడును ఇతరులు తనకు లోఁబడియుండవలె ననియే తలంపు. ఇందు మూలమున ప్రపంచమం దంతటను స్వార్థపరత్వము వ్యాపించి సోదరభావములకు బదులు శత్రుభావములు ప్రబలుచున్నవి. నూతనముగ ప్రాముఖ్యము నంది ప్రాగ్దేశతిలకమువలె ప్రకాశించుచున్న జపాను దేశము నైతము పాశ్చాత్యాభిప్రాయానుగుణముగనే వర్తింపక తప్పినది కాదు. మీ రేల యిట్లు స్వీయసాంప్రదాయవిరుద్ధముగ పాశ్చాత్యజాతీయత నవలంబింపఁజూచెద రని ప్రశ్నించినపు డొక జపానీయుం డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను: "అట్టి జాతులు ప్రపంచమున ప్రబలముగ నున్నంతకాలము మా యాధ్యాత్మికజీవనౌన్నత్యమును పెంపొందించుకొనుట కవకాశము లేదు. దౌష్ట్యవినాశము గావించుటకు మేము దుష్టుల మగుట యవశ్యము. ఆధునికప్రపంచమున పశుబలమునకంటె వేఱొండు

సాధనము లేదు. "ఇదియే పాశ్చాత్యజాతీయతాస్వరూపము. ఆత్మనిరపేక్షమగు నిట్టి జాతీయత యెందుకు? కాన్పినాగే అయినను, పాశ్చాత్యసంఘములవలన వ్యాపారాభివృద్ధి యగు ననువారికంటె నైన పాశ్చాత్యజాతీయభావప్రభావము ద్రోవ నెంత దూరముగ నుండునో?" "ఈజాతీయత అన్యోన్యదయాదాక్షిణ్యము లున్నది. ఇందుచే ప్రాకృత్యము లేని లజ్జాభయములు లేవిపోయినవి. అనర్థము లాత్మాభినందనకారకము లైనవి. వాగ్దానములు గోసాంభ్రమకము లైనవి." అని రవీంద్రనాథ ఠాకూరు వ్రాసియున్నాడు.

ఇట్టి నాయకులవలన మానవసౌభ్రాతృత్వము చేకూఱునా యను సంశయము కలుగక మానదు. రవీంద్రనాథుడు చెప్పినట్లు "ఈ భూమియంత్రము లన్నియు అన్యోన్యసంరక్షణార్థము ఐకమత్యము నొందవచ్చును. కాని, ఈ యంత్రసమ్మేళనముచే నాత్మయు, దేవుడును గౌరవింపఁబడుదురా?" ఇందులకు ప్రస్తుతసంగ్రామమే ప్రత్యక్షనిదర్శనము. ఈ మహాయుద్ధము ఐరోపాఖండము నంతటిని విధ్వంసము గావించుచుండ, పాశ్చాత్త్యైశ్వర్యమును పాశ్చాత్యనాగరికతయు శతఘ్నిజ్వాలలో మిళితమై అకస్మాత్తుగ కెగయుచుండ, ప్రతి జీవియు నామమాత్రావశిష్టమై నశించుచుండ — అక్కటా! ఆ ఖండము కిట్టి దుర్గతి పట్టుట కేమి పాప మొనర్చినదని మన మనమునకు స్ఫురించుట సహజము. ఇంత కాలమునుండియు తన నైతికజీవనమును నిర్లక్ష్యము చేసి తన హృదయమును పాషాణప్రాయముగ గావించుకొనుటచే నిట్టి దుస్థితి ఆ దేశములకు ప్రాప్తించిన దనుట నిర్వివాదాంశము.

భారతజాతీయసమస్య

భారతజాతీయసమస్య సాంఘికము గాని రాజకీయము గాదని రవీంద్రనాథుడు పలికియున్నాడు. మన దేశము ప్రపంచములోని పంచమహానాగరకతలకు నాలవాలము. హిందువులు జొరాస్ట్రియనులు బౌద్ధులు మహమ్మదీయులు క్రైస్తవులు — వీ రందఱికిని హిందూదేశము నివాసస్థాన మైనది. దేశముపై వీరి కెల్లరకును సమాన స్వాతంత్ర్యమే కలదు. కాన, ఇట్టి ప్రబలవిభేదములు గల దేశమునందు ఏకజాతీయతానిర్మాణము దుస్సాధ్య మని కొందఱు నుడువుచున్నారు. జాతీయత భావమందును జాతియందును దేశమునందును ఐక్యత గలవారికి మాత్రమే చేకూఱు ననెడి యభిప్రాయములలో పుట్టి పెరిగినవారికి ఒక ఖండమంతటి భారతదేశము జాతీయత నందుట దుస్సాధ్య మని తోచుటలో నాశ్చర్య మేమియు లేదు. ఇట్టి విభేదములలో నైకమత్యమును దృగ్గోచరము గావించుకొనుట ధీమంతుల ధర్మము. ప్రస్తుతము మన దేశమున గల యైదు జాతులకును ముఖ్య విషయములలో సామ్యము కలదు. ఈ వివిధజాతులును అన్యోన్య ప్రేమభావములతో తమతమ పురోభివృద్ధికి సహాయము గావించుకొనుచు తమ నిజతత్త్వమున నైక్యత గల దని గ్రహించి సోదరభావముతో వర్తించినయెడల భారతదేశాభ్యుదయము కరతలామలక మగును. ఈ యైకమత్యమునే నానకు కబీరు చైతన్యుడు మున్నగు మహానీయులు సుబోధకము గావించిరి. ఆధునికకాలమున నీ సూత్రమును గుర్తించిన జాతీయనిర్మాతలలో రామమోహనుడు ప్రథముడు. ఉపనిషత్తుల కాలమునుండియు నీ జాతీయతాసమస్యను మనవారు సాంఘికవిభేదములను సరిపఱచుకొనుచు ఆధ్యాత్మికైకమత్యమునకై ప్రయత్నించుచు పరిష్కరింప వచ్చిరి. సింహాసనములకుఁ గాని సామ్రాజ్యాధికారములకుఁ గాని మన దేశ మెన్నఁడును అభిలషింప లేదు. ఎంబది శతాబ్దములనుండియు అది యాత్మోన్నతికే పాటుపడుచు మహాశాంతిమయమై వర్తించినది. ఈజిప్టు గ్రీసు రోమక రాజ్యము లన్నియు నామమాత్రావశిష్టము లైనను మన భారతభూమి ఇట్టి నైతికసంపత్తిమూలముననే చెక్కుచెదరక నిలిచి తన వ్యక్తిత్వమును నిలుపుకొనఁగలిగెను.

దేశభక్తి

జాతీయనిర్మాత లెల్లరును దేశభక్త్యావేశపరవశులై యుండవలెను. ప్రపంచమునందలి దేశములలో దేశభక్తి విజృంభించినప్పుడే అవి యభివృద్ధి నొందఁగలిగినవి. దేశభక్తి యన మాతృదేశమునెడఁ గల ప్రేమ యని అనేకుల యభిప్రాయము. కాని, ఆ పదమునం దింతకంటె మహత్తర మగు నర్థ మిమిడియున్నది. భక్తి యనఁగనే మతభావము మనకు దృగ్గోచర మగుచున్నది. మతావేశము కలిగినవారాత్మత్యాగము గావించి పరమాత్మ యందు దానిని లీనపఱచి సేవాపరాయణులై యుందురు. హిందువులకు హిందూమతమువలెనే క్రైస్తవులకు క్రైస్తవమతమువలెనే దేశసేవకులకు దేశభక్తియు నొక మతము. దేశభక్తులకు దేశసేవయే పరమానందదాయకము; దేశాభ్యుదయమే సంపూర్ణసౌఖ్యప్రదము.

దేశభక్తి ప్రజాసామాన్యమున ప్రబలముగ వ్యాప్త మగుటకు దేశభక్తియుత మగు కొన్ని క్రియలును సంస్కారములును అత్యావశ్యకము. ప్రాచీనకాలమున ఘనత వహించిన గ్రీసు రోమక దేశములలో నిట్టి క్రియలు జాతీయమతభాగములుగ పరిగణింపఁబడుచుండెడివి. కాని, వీనిని మన దేశమున నెలకొల్పుటయం దొక కష్టము గాన్పించుచున్నది. భారతదేశమందు హిందువులు మహమ్మదీయులు జొరాస్ట్రియనులు క్రైస్తవులు మున్నగువారు కలరు. వీరిలో నొకరి మతక్రియలు మరియొకరికి పనికిరావు. ఈ సమస్యను పరిష్కరించుట యంత కష్టము కాదు. మన దేశమున జరుపు దేశభక్తిక్రియ లన్నియు ప్రత్యేకముగ నొక జాతికిని ఒక మతమునకును సంబంధించినట్లుండక భూతకాలదేశచరిత్రానుబంధములుగను సకలజాతులయందలి మహనీయుల మహాకార్యముల నుద్బోధించునవిగను నుండవలెను. కావున, ఆధునికభారతదేశమున కృష్ణజయంతి శివాజిజయంతి అక్బరుజయంతి రామమోహనజయంతి క్రీస్తుజయంతి మున్నగునవి నెలకొల్పఁబడిన యెడల, అవి దేశములోని యన్ని జాతులలోను దేశభక్తియు మతభక్తియు త్వరితముగ వ్యాపింపఁజేసి జాతీయైక్యతకును అన్యోన్యసహాయమునకును అనేకవిధముల తోడ్పడఁగలవు.

ఆధునికకాలమున మన దేశమందలి దేశభక్తి నూతనాకారముల

వరించుచున్నది. ముప్పది వత్సరములకు పూర్వము మన విద్యాధికుల యందున్న దేశభక్తి విదేశీయస్వభావము గలదిగ నున్నది. ఆ కాలపు వారికి ఆంగ్లసారస్వతమును ఆంగ్లదేశస్వాతంత్ర్యాసు లపు పెను పొంగెస మున్నను వారి చరిత్రలను భావోద్రేకజనకములుగ నుండెను. పాశ్చాత్యనాగరికతయందుఁ గల సంప్రాప్తాభిమానముచే వారు తమ జాతీయపరిస్థితులను జాతీయజీవనమును సంపూర్ణముగ మఱచియుండిరి. కావున, వారి దేశభక్తి నిర్మాణసాధనము గాక నిర్మూలకారణముగ పరిణమించినది. విదేశీయపద్ధతుల ననుసరించి, దేశోద్ధరణమునకై చేయు ప్రయత్నములు విఫలము లగుటచే నిప్పుడు భారతజాతి లక్షణములను గుణములను వ్యక్తిత్వమును గ్రహించి ప్రాచీనదేశీయసాంప్రదాయానుగుణ్యము వర్తించుట యావశ్యకమని మన వారు గుర్తించిరి. అనుకూలమునకె మన దేశచరిత్రమునందును దేశాచారములయందును దేశలక్షణములయందును దేశకళలయందును దేశప్రతిష్ఠాపనములందును మనకు అభిమానము వృద్ధి యగుచున్నది. ఈ దేశభక్తి యింకను దేశజుల మానసములలో దృఢముగ వెడలు పారుటకు భావములను కవులును గ్రంథకర్తలును జాతీయనిర్మాతలును ప్రజలకు బోధింపవలసియున్నది.

దేశచారిత్రకపఠనము

దేశచరిత్రజ్ఞానాధారము లేని దేశభక్తి మతగ్రంథనిరసనము గావించిన మతమును బోలియుండు ననియు అందుచే నట్టి దేశభక్తివలన నెట్టి లాభమును కలుగఁజాల దనియు బిపినచంద్రపాలుఁడు చెప్పియున్నాఁడు. మరియు, ఏ దేశపు భావిస్థితి యైనను దాని భూతస్థితిగతులపై నాధారపడియుండును. దేశముయొక్క ప్రాచీనపద్ధతులను విమర్శించి వాని నాధునికపరిస్థితుల కనుకూలముగ మార్పు నొందించి జాతీయలక్షణములను పోషించుట కర్తవ్యము. ఇప్పుడు వీని నుపేక్షించి విదేశీయపద్ధతుల నవలంబించిన యెడల జాత్యభివృద్ధి దుస్సాధ్య మగుటయే గాక జాతీయజీవితమునకు కూడ భంగము కలుగవచ్చును. కావున, జాతీయనిర్మాత జాతీయలక్షణముల నలక్ష్యము చేయరాదు.

బ్రహ్మచర్యము

జాతీయతానిర్మాణమునకు శరీరబల మత్యావశ్యము. దేశమందలి వ్యక్తుల శీలమును పెంపొందించుటకును తన్మూలమున జాతీయజీవనమును వృద్ధిపఱచుటకును శరీరబలము ముఖ్య మని రాజనీతిజ్ఞుల యభిప్రాయము. శరీరదౌర్బల్యము గల దేశము విజ్ఞానసంపన్నతయందును నైతికవిశేషమునందును పేరు గడింపఁజాలదు. కావున, ఈ రెండును దేశాభివృద్ధికి ఆవశ్యకములే! ఈ విషయమును మన ప్రాచీనులు గ్రహించి, ప్రతిమానవుఁడును తన జీవితపు ప్రారంభదశయందు కొంత కాలము బ్రహ్మచర్య మాచరింపవలసిన దని విధించిరి. ఈ యాశ్రమమును విద్యార్థు లందఱును అనుసరింపవలసిన దనియు ఆ సమయమున వారు పాదరక్షలు గాని మెత్తని పాన్పులు గాని యుపయోగింపరా దనియు నా రెట్టి దురాలోచనలకును తావీయరా దనియు మన పూర్వులు శాసించి దేశజుల శరీరబలమును వృద్ధిపఱచుచుండిరి. ఈ నియమము ననుసరించి వర్తించినయెడల వీ రెట్టి కష్టములనైన లక్ష్యము చేయక యుందురు. ప్రస్తుతము మన దేశజుల శరీరబలహీనత మూలముననే మన దేశ మన్ని విషయములయందును క్షీణదశకు వచ్చినది. బ్రహ్మచర్యమువలన మనకు మితజీవనాసక్తి కలుగును. అనావశ్యక మగు పాశ్చాత్యజీవనపద్ధతులు పాశ్చాత్యులనే శరీరబలహీనులఁ గావించుచున్నవి. కావున, భారతజాతీయనిర్మాతలిట్టి పద్ధతుల నవలంబనమును నిరుత్సాహపఱుపవలెను.

జాతీయనిర్మాణావశ్యకత

ఇది యాశయపూరితోద్యమము. విదేశాశయపాలనమునుండి తప్పించుకొని ఆధ్యాత్మిక మానసిక స్వాతంత్ర్యమునకై కృషిసలుపుటయే యీ యుద్యమముయొక్క యుద్దేశము. ఇట్టి నైతికస్వాస్థ్యమును జాతీయధర్మమును ప్రత్యక్షవిరుద్ధము లని ప్రతి జాతీయవాదియు గ్రహింపకమానఁడు. ఈ జాతీయోద్యమము నందలి యాధ్యాత్మిక రాజకీయ భాగములు రెండును అవిభాజ్యములు. జాతీయాత్మగౌరవమునకును జాతీయపురోభివృద్ధికిని రాజకీయస్వాతంత్ర్యమును సంపూర్ణబాధ్యతయు అత్యావశ్యకములు. విదేశీయ ప్రభుత్వము ప్రజలను బాధ్యతావిహీనులను చేయుటచే ప్రజలయందు కార్యోత్సాహమును స్వాతంత్ర్యాభిలాషయు నశించుచున్నవి. అందుమూలముననే బ్రిటిషు ప్రభుత్వమువలన మన కెట్టి లాభములు చేకూఱినను అది యెల్లప్పుడును మనపై రాజ్యము చేయుచుండుట మన యాశయము కాదనియు బ్రిటిషు పతాకసంరక్షణము క్రింద స్వపరిపాలనము నందుటయే మన యాదర్శ మనియు వాకొనుచున్నాము. పైని పేర్కొనఁబడిన కారణములను బట్టి విదేశీయప్రభుత్వము పాలితజాతులను స్వపరిపాలనార్హులను గావింపఁజాల దని తెల్ల మగుచున్నది. కొన్ని వత్సరములనుండి మనము స్వపరిపాలనాసామర్థ్యమును గడించుచున్నారము. ఇందులకు అధికారవర్గాశ్రితము లగు మ్యునిసిపాలిటీలును విశ్వవిద్యాలయములును కారణములు కావు. ప్రస్తుతపరిస్థితుల యావశ్యకతను బట్టి జాతీయాశయసంరక్షణార్థము ప్రజలయం దుద్భవించిన యైకమత్యమే యిందులకు కారణము.

ప్రభుత్వకార్యనిర్వాహకవర్గమున నుద్యోగము లొసంగుటవలన నీ యుద్యమము సంతృప్తి నొందఁజాలదు. ప్రభుత్వము ప్రజాస్వాధీనముగ నుండవలయునే కాని దేశపరిపాలనమున కొంచెము పాలు దొరకినతోడనే జాతీయవాది సంతృప్తుఁడు కానేరఁడు. ఈ యుద్యమ మాంగ్లదేశమునెడల ద్వేషభావముచే జనింపలేదు. ఆంగ్లదేశరక్షణార్థమే జనితమైనది. స్వాతంత్ర్యవిరహితమగు భారతదేశము ఆంగ్లదేశమునకు తీరని భారముగ నున్నది. ఆ విషయము నాంగ్లేయులు గుర్తింపలేకున్నారు. ఆంగ్లేయులు స్వాతంత్ర్యప్రియులు. స్వాతంత్ర్యవిజయమునకై అనాదినుండియు తమ సర్వశక్తిని వినియోగించుచునేయుండిరి. కాని, ఎట్టి యుదారస్వభావులకైనను అధికారము హస్తగతమైనపుడు దానిని వదలుట కష్టము. అందుచే పాలితదేశములకు స్వాతంత్ర్య మొసంగుటకు పాలకదేశము వెనుకంజ వేయుచుండును. అందు మూలముననే, ఆంగ్లదేశము భారతదేశమునకు స్వాతంత్ర్యము ప్రసాదింపక తన యాశయములకు విరుద్ధముగ వర్తింపవలసివచ్చుటయు తన్మూలమున నా దేశపు నైతికౌన్నత్యము నశింప ప్రారంభించుటయు తటస్థించుచున్నది. నైతికౌన్నత్యమును గోల్పోయి యేజాతియైన నేమి చేయఁగలదు? కావున, ఆంగ్లదేశము తనభారమును సాధ్యమైనంత త్వరలో వదలుకొనుట శ్రేయోదాయకము.

ముగింపు

అట్లు గావించినయెడల, స్వాతంత్ర్యశోభిత యగు భారతదేశము శక్తిసంపన్నమై ఆంగ్లసామ్రాజ్యమునకు పట్టుకొమ్మయై తన ప్రాచీనాధ్యాత్మికనాగరకత నెల్లెడల వెదజల్లి మానవసేవ గావించుచు, ప్రపంచమునకు తిలకప్రాయమై తనరారఁగలదు.

కీర్తిశేషులైన

రెంటాల వేంకటసుబ్బారావు పంతులు గారి ప్రశంస

శాల్లమూరి గోపాల రావు గారు

ఆంధ్రలోకము చిన్నబోయెను - ఆంధ్రమాత హిమాశ్రుకణస
రంధ్ర యుష్ణానిలశ్వాసప - రంపర లెసఁగెన్. 1

సూరిమణి రెంటాల వేంకట - సుబ్బరాయమహామహుఁడు దివిఁ
జేరినంతనె కవిబుధాదుల - స్థితియె చేష్టడియెన్. 2

ఆంగ్లాంధ్ర గ్రంథరచనా - హాంక్రియాసామ్రాజ్యభారము
పొంగుచును భరియింపఁజాలిన - పూజ్యుఁ డింకేఁడీ? 3

ఖండఖండాంతరసుకీర్తిని - గణుతి సేయఁగ షేక్స్పియరుకవి
పండితతనమును చాటనేర్చిన - ధన్యుఁ డింకేఁడీ? 4

ఆంగ్లవిద్యాధికుఁడు నార్టను - నుతివాఁడు 'బళీ! బళీ!!' యన
ఆంగ్లవక్తగ పేరు గాంచిన - యాంధ్రుఁ డింకేఁడీ? 5

అతికుతూహలియై కుమారిక నపరభారతిగా నొనర్చిన
యితని స్త్రీవిద్యాభిమానం - బెన్నఁ దర మౌనే? 6

తాను విద్యార్థిగనె యుండియు - ధనము సంపాదించి విద్యా
దానమును ధనదానమును వి - స్తారముగఁ జేసెన్. 7

ఇప్పు డున్నతి గాంచి కీర్తి వ - హించువారలలోన నెందఱో
అప్పు డా యౌదార్యశీలుని - యాశ్రితులె సుండీ! 8

అనుభవమున జగము కృతఘ్నం - బైన నార్థికకష్టమధ్యం
బునను తనదు వదాన్యగుణమును - పూన్కి నిల్పుకొనెన్. 9

చెలఁగి లక్షల కొలఁది ధన మా - ర్జించి మించియు ధనికనామము
నిలుపుకొనలేఁడయ్యె దాతృగు - ణిత్వ మేఁపడర! 10

ఆత్మగౌరవ మెక్కుడై వి - ద్యాధికుం డీతండు వర్తక
మాత్మవృత్తిగఁ గొని జగంబున - కచ్చెరువు గొల్పెన్! 11

న్యాయవాదిత్వంబు సరిపడ - నట్టి స్వాతంత్ర్యాభిలాషికి
హేయములు గాకున్నె సేవక - వృత్తు లెట్టివియున్? 12

సర్వతోముఖ మైన ప్రతిభకు - స్వజనరక్తికి దేశభక్తికి
గర్వరాహిత్యమున కితఁడు - ఖ్యాతి వహియించెన్. 13

ఆంధ్రజాతీయాభ్యుదయమున - కఖిలరీతుల దారిదీసిన
యాంధ్రు 'నాంధ్రోద్యమ పితామహుఁ' - డనుట పోలదొకో? 14

స్వబలవిశ్వాసంబు ధైర్యము - సాహసంబు పరోపకారము
ప్రబలదీక్ష స్వగౌరవం బీ - వ్యక్తి లక్షణముల్. 15

ఈ మహాలక్షణానుకృతి ర - హించుతన్ స్మృతిచిహ్నమై! మఱి,
ఈ మహాత్ముని యంతరాత్మ సు - ఖించుతన్ సతము! 16

THE LATE Mr R VENKATASUBBA ROW PANTULU B A., B. L



కీర్తిశేషులైన రెంటాల వేంకటసుబ్బారావు పంతులు గారు, బి. ఎ., బి. ఎల్.

Mr. P. SUBRAHMANIAM CHETTI



పింజల సుబ్రహ్మణ్యము శ్రేష్ఠి గారు

Dr. S V N RAJU



డాక్టర్ ఎస్. వీ. ఎన్. రాజు గారు

Mr G PARTHASARATHY CHETTI



గజ్జె పార్థసారథి శ్రేష్ఠి గారు

THE LATE Mr G VASUDEVA SASTRY



కీ. శే. గుండు వాసుదేవశాస్త్రి గారు

Mr. S RAMASWAMI GUPTA



పెనగపల్లి రామస్వామి గుప్త గారు


మీకు గ్రామొఫోను కలదా?


ఉన్నచో క్రొత్త రకపు రికార్డ్లను జాగ్రత పెట్టరాదు? వర్తమానమునకు తగిన
ప్లేటులు అన్నియు కలవు. మీకు గ్రామొఫోను లేనిచో
'హిజ్ మాష్టర్స్ వాయిస్' గ్రామొఫోనును సిఫార్సు చేసెదము.


గ్రామొఫోనుల ధరలు

రూ 125 నుండి 1600 రూప్యముల వరకు నున్నవి.

హారన్ లెస్ మోడెల్ ఎల్. బి. బి. ఒ.	టేబిల్ గ్రాండ్ మోడెల్ టి. బి. ఏ. ఒ.	హారన్ మోడెల్ హెచ్. ఎఫ్. ఎమ్.


925


920


919

రికార్డులు

కావలసిన వన్నియు మా రికార్డులో నున్నవి. ప్రసిద్ధి గాంచిన ఉత్తర హిందుస్థానీ పాటలు, తెనుగు త్యాగరాయ కృతులు, పల్లవి, రాగము, ఆలాపనము, హాస్యకర మగునట్టియు నాటకమునకు సంబంధించిన రికార్డులును గలవు.

ప్రఖ్యాతిగాంచినవారి పేర్లు:—వనజాక్షి, గోదావరి, కోయంబత్తూరు తాయి, బళ్లారి సరసవినోదినీ సభ, సరస్వతీవినోదినీ సభ, వల్లూరు జగన్నాథరావు గారు వీరి పాటలు గల రికార్డులు కలవు.

వివరములు వలయుచో ఒక కార్డును వ్రాయుడు:—

స్పెన్సర్ అండుకో, (లిమిటెడ్)
సోల్ ఏజెంట్లు

(15b) గ్రామొఫోను కంపెనీ, (లిమిటెడ్) కలకత్తా.

సామ్రాజ్యమునందలి రాజకీయపరివర్తనములు

(హిందూదేశసంబంధము)

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు, బి. ఏ., ఎమ్. బి. & సి. ఎమ్.

“ చరిత్రయందలి కొన్ని దశములలో ఈ ప్రపంచము శతాబ్దుల కొలది లుప్తముగ నున్నంత మెల్లగ తన నిర్ణీతపథమునందు ప్రాకులాడును, మఱికొన్ని దశములలో తన దిక్కైన నంత వేగముతో పరుగెత్తును, ఒక్క సంవత్సరము కాలములో శతాబ్దుల యభివృద్ధిని పూర్తి చేయును. ఇది యట్టి దశము'—లాయిడ్ జార్జి. లండను—14-4-1917.

భూలోకము నెల్ల నావరించి లక్షల కొలఁది జననష్టమును కోట్ల కొలఁది ధననష్టమును కల్గించుచున్న యీ మహాసంగ్రామమధ్యమున ప్రజాస్వామికమునకు ప్రధానలక్షణముగ నుండు భావుకము (Idealism) ను బ్రిటిషు ప్రజలు సంపూర్ణముగ మఱచి యుండలే దని చెప్పఁగలము. జాతీయలక్షణముల నెన్ను విమర్శకున కిట్టి నిర్ధారణ విస్మయజనకముగ నుండవచ్చును. ఏల యన, సామాన్యపు బ్రిటీషుపౌరుఁడు తత్త్వవిచారణయందు కాలయాపన సేయక పూర్వాచారప్రియుఁడును కార్యాసక్తుఁడును తత్క్షణప్రయోజనాపేక్షకుఁడును నై యున్నాఁడు. కాని, జనబాహుళ్యమును పరిశోధించి మొత్తముమీఁద చూడ, ఆ భావుకత్వము దృశ్య మగును. వారు భౌతికప్రయోజనవిచారణ సేయునపు డిది గాన్పింపకపోవచ్చును. కాని, విశాల మగు న్యాయదృష్టితో సామ్రాజ్యసమస్యలను తేల్పఁబూనినపుడు దీనిని మనము కన్పెట్టఁగలము. ఇట్టి న్యాయకాంక్షయే అచ్చటి లక్షల కొలఁది ప్రజలను బెల్జియ మనెడి యల్పదేశపు స్వాతంత్ర్యముయొక్క సంరక్షణముకొఱకు తమ ప్రాణములను కోల్పోవునట్లు చేసినది. భావుకత్వమువలన స్వార్థ మను పెనుభూతము దృష్టిపథమునుండి మరలింపఁబడుచున్నను, విశాలవిశ్వమానవకోటి యను నిరాధారభావమును గూడ తొలఁగింపవలసి యున్నది. ఇట్లు తొలఁగింపఁగలిగియుండుటవలననే, జాతీయతాభావమును జాతీయతాసమ్మేళనమువలనఁ గలుగు సామ్రాజ్యభావమును దాని మూలమున సర్వసాభ్రాతృత్వభావమును వర్ధిల్లఁగలవు.

అవిచారితముగ నిర్మింపఁబడిన సామ్రాజ్యభవనము ప్రశాంతకాలములందు స్థిరత్వమును ఐశ్వర్యమును బొందియుండియున్నను, యుద్ధకాలమున దాని యాంతరంగికనిర్మాణమునందు పరివర్తనములు ఆవశ్యకము లయినవి. సామ్రాజ్యశబ్దము సామాన్యప్రజల యామోదమును సామాన్యముగ పడయక, ఫ్రాన్సులోని స్వల్పజీవితము గల సామ్రాజ్యములను రష్యాలోని నిరంకుశప్రభుత్వమును జర్మనీలోని సైనికపరమావధిని వారి కింతవఱకు జ్ఞప్తికి తెచ్చుచుండెను. ఇప్పుడన్ననో ప్రజాస్వామికమును సామ్రాజ్యమును సమరసపఱచు నూతనభావములు ప్రజల మనంబుల రంజిల్లఁజేయుచున్నవి.

సామ్రాజ్య మనిన, ఒకదాని ప్రక్క నొకటిగ నుంపఁబడిన రాష్ట్రసముదాయము కాక సమ్మేళనము చేయఁబడిన జాతీయతాసంఘము మని ఇప్పుడు గ్రహింపఁబడుచున్నది. మాతృదేశముచే నొసంగఁబడు సంరక్షణము బిడ్డ జాతుల వ్యక్తిత్వమున కాతంకము కానేరదు. గ్రేటు బ్రిటనుచే దవలంబింపఁబడు స్వేచ్ఛావాణిజ్యనీతికిని వలస రాజ్యములచే సమర్థింపఁబడు సంరక్షితవర్తకనీతికిని పొత్తు కలుపఁబడుచున్నది; ఆశ్రితరాజ్యములను బంధించు పాశములు భ్రాతృత్వమును పెంపొందించు సంబంధములుగ మాఱినవి; సముద్రములకు వివిధభాగముల నున్న దేశముల యుపజాతీయతాభిమానమ్ము సామ్రాజ్యాభిమానమును పెంపొందించుచునే యున్నది. ఇంతేల నూతనముగ జనించిన యాత్మజ్ఞానము ప్రపంచములోని నాల్గవ వంతు జనమును ఒక రాజు క్రింద ఒక పతాకము క్రింద ఒక నవీనైక్యత క్రిందకు తెచ్చి వారియందు పరస్పరశ్రేయోభిలాషను పురికొల్పుచు సామ్రాజ్యసమస్యలను సుసాధ్యములుగ చేసినది.

ఈ నూతనసందర్భముల కనుగుణ్యముగ నొక నూతనరాజ్యాంగమును నిర్మింపవలె ననియు అందు నూతనసామ్రాజ్యసంస్థలు నవీనసామ్రాజ్యోగ్రాణము అభినవసామ్రాజ్యకరములు స్థాపింపఁబడవలె ననియు రాజ్యాంగతత్త్వజ్ఞులు యథేచ్ఛముగ నుడువుచున్నారు. ఈ సమస్యను రెండు తెగలవారు రెండు విధములుగ పరిష్కరింపఁ బ్రయత్నించుచున్నారు. 1911 లో జరగిన సామ్రాజ్యసభయందు న్యూజీలండునకు ప్రధానమంత్రి యగు సర్ జోసెఫ్ వార్డు సామ్రాజ్యములోని శ్వేతవర్ణులకు 300 మంది ప్రతినిధులు గల యొక యెన్నికసభయు సామ్రాజ్యసంరక్షణమునకు 12గురు గల యొకసభయు 15 రు సభ్యులు గల యొక కార్యనిర్వాహకసభయు స్థాపింపవలె నని ప్రేరేపించియుండెను. ఇట్లు వలస రాజ్యములలోని జనులు కూడ సామ్రాజ్యకార్యనిర్వహణమునందు పాల్గొనవలె నని ఆయన తన యభిప్రాయమును వెలిపుచ్చెను. “ప్రజాబాధ్యత గల మన రాజ్యాంగవిధానమున కిది విధ్వంసకముగ నుండు” నని అప్పటి ప్రధానమంత్రి ఆస్క్విత్ గారు ప్రత్యుత్తర మిచ్చిరి. అప్పటినుండి కాలము మాఱినది. దృక్కోణములును మాఱినవి. అట్టి ప్రేరణమునే వోస్సఫోర్డు గారు ప్రతిపాదించియున్నారు. వీరి యుద్దేశమును బ్రిటిషు యూనియన్ అను పేర సామ్రాజ్యమును స్థాపించి అందు కార్యనిర్వాహకసభను శాసన

నచెలగా నిర్మింపవలె ననియే.

శాసనసభలు రెండుండవలెను. మొదటిది సెనెట్, రెండవది ప్రతినిధిసభ. మొదటిదానియందు రాష్ట్రములనుండి వచ్చిన రాష్ట్ర ప్రతినిధు లుందురు. రెండవదానియందు రాష్ట్రములనుండి వచ్చిన ప్రజాప్రతినిధు లుందురు. మొదటిదానియందుండు 200 సభికులలో 120 మంది శ్వేతముఖులును తదితరులు 50 మందిలో ఇండియాకు 30 మందియు నుండవలె నని వీరి యభిప్రాయము. రెండవదానియందుండు 400 సభికులలో 300 మంది శ్వేతరాష్ట్రములచే వారి జనాభా సంఖ్యను బట్టియు మిగిలిన 100 మంది తదితరరాజ్యములనుండి వారి జనసంఖ్యను బట్టియే కాక వారి సభ్యతాభివృద్ధులను బట్టియు ఎన్ను కొనఁబడవలె నని వీరి ప్రతిపాదనము. యూనియన్ పార్లమెంటు— అనఁగా ఈ రెండు సభలును—సామ్రాజ్యముయొక్క రక్షణమున కును సామాన్యక్షేమమునకును వర్తించు విషయములను గూర్చి శ్వాస పారించుటకు అందునకు వలయు ధనమునకై పన్నులు విధించు నధికార మును పొందియుండును. వీనికి తోడు విదేశీయసంబంధములు సేన నౌకాదళము ఆర్థికపరిస్థితులు విదేశవాణిజ్యము రైల్వేలు పోస్టు టెలి గ్రాఫ్ ఉన్నతన్యాయస్థానము—ఈ విషయములు గూడ ఈ పార్ల మెంటు సభికులచేతనే నిర్ణయింపఁబడవలెను. ఆయమూలము లీ విధ మున క్రోడీకరింపఁబడియున్నవి: (1) దిగుమతి పన్నులు. (2) అనా వశ్యక మగు వస్తువులు, అనఁగా మత్తు పదార్థములు నిషావస్తువులు ఆభరణములు భోజనసౌఖ్యవిశేషములు సువాసనద్రవ్యములు మోటారు బండ్లు—వీనిపై పన్నులు. (3) యూనియన్ డిపార్టుమెంటులోని యుద్యోగులచేఁ గావింపఁబడు శ్రమఫలితములు. (4) రాజు గారి యనన్యాక్రాంత మగు నాస్తిమీఁది యాదాయము. (5) రాష్ట్రీయ రాజ్యాంగము లిచ్చు నిర్ణీత మగు మొత్తములు.

ఇందున కనివార్య మగు ఫలితముగ ఇంగ్లాండు స్కాట్లాండు వేల్సు ఐర్లాండులయొక్క యాంతరంగికపరిపాలనము ఇప్పటివలె సామ్రాజ్యపు పార్లమెంటుచేఁగాక ప్రత్యేకపు పార్లమెంట్లచే కావింపఁ బడవలసియుండును. స్వపరిపాలనము గల వలస రాజ్యముల కిట్టి సభ లిదివఱకే యున్నవి. ఇండియాకు కూడ సత్వరముగ నట్టిది లభింపనై యున్నది. 10-5-1917-వ తేదీని బికనీర్ మహారాజు లండను టైమ్సు పత్రికలో వ్రాసినట్లు "ఇఁకముందు ప్రతి సంవత్సరమును జరుగనై యున్న సామ్రాజ్యమహాసభయందును సామ్రాజ్య మంత్రివర్గసభ యందును వలసలతో పాటు హిందూదేశమునకు కూడ ప్రాతి నిధ్య ముండవలె నను ప్రముఖ మగు తీర్మానము ననుసరించి ఇండి యాయొక్క యాంతరంగిక రాజకీయస్థితియందు కూడ గొప్ప మార్పు లతో కూడిన పరిణామము వాంఛనీయమే కాక ఆవశ్యక మని కూడ స్పష్ట మగుచున్నది." ఇట్టి భావములనే లాయిడ్ జార్జియు చేం బర్లేనును లండను టైమ్సు పత్రికాధిపతియు వ్యక్తీకరించియున్నారు. మరియు, ఇటీవల 1917-వ సం. ఆగస్టు 20-వ తేదిని మాంటాగ్యు గారు కామన్సుసభలో చేసిన ప్రకటనములందును ఇండియాయొక్క పరమావధి ప్రజాబాధ్యతతో కూడిన స్వరాజ్యమే యని తెలుపఁబడి నది. ఇట్టి స్వరాజ్యనిర్మాణము సామ్రాజ్యసంరక్షణమునకే యనుట నిర్వివాదాంశము.

సామ్రాజ్యమునం దెచ్చటి కచ్చట ఇట్టి స్వాతంత్ర్యయుత మగు శాసనసభ లుండవలె ననుట సామ్రాజ్యచరిత్రమునం దపూ ర్వమైనది కాదు. 1846 లో సర్ రాబర్టు కీల్ పార్లమెంటుచే కావింపఁబడవలసిన కార్యభారమును గూర్చి మొత్తుకొనెను. 1879-వ సం. నందు గ్లాడ్‌స్టన్ మంత్రి ఐర్లాండు గాని మరి యే ప్రాంతము గాని తన కార్యములను తాను నిర్వహించుకొనినచో పార్లమెంటు నందు సామ్రాజ్యసమస్యల చర్చ కెక్కువ యవకాశ ముండు నని తెలిపియుండెను. దీని ననుసరించి 1886 లో ఐర్లాండునకు మొదటి హోంరూలు బిల్లు పార్లమెంటునందు ప్రవేశపెట్టఁబడి 32 సంవత్సర ములనుండియు నిమ్నోన్నతదశల పాలగుచున్నది. మరియు, ఇండి యాపై రాచఱికమును పూనుకొనుటయు 1858 మొదలు సామ్రా జ్యమునందు జరిగిన మహత్తర మగు పెంపును విశాలవిశ్వరాజకీయము లందు గ్రేటు బ్రిటనున కుండు ప్రముఖపదవియు సాంఘికసమస్య లకు వ్యాపిత మైన శాసననిర్మాణములును పార్లమెంటుయొక్క పనిని అమితముగ పెంచుటచే, ఆంతరంగికవ్యవహారనిర్వహణమును సామ్రా జ్యవ్యవహారనిర్వర్తనమును ఈ రెండును సమర్థతతోఁ గాని సత్వర ముగఁ గాని జరుపఁబడఁజాలకున్నవి.

1895 లో స్కాట్లండునకు ప్రత్యేకపు పార్లమెం టుండ వలె నని సర్ హెన్రీ డాల్జియల్ గారు ప్రతిపాదించిన తీర్మా నము పార్లమెంటునందు 1896 లో నంగీకరింపఁబడి 1912 లో ధ్రువ పఱుపఁబడెను. 1908, 1912, 1913 లలో స్కాట్లాండునకు హోం రూలు ఒసంగవలె నను బిల్లు రెండవసారి కూడ కామన్సుసభ యందు చదువఁబడి అంగీకరింపఁబడెను. వేల్సు కూడ ఇటులే స్వరా జ్యమునకు పోరాడుచున్నది. ఈ సందర్భముల నెల్ల సమగ్రముగ టి. పి. ఓకొనూరు అను సభికుఁడు ఈ విధముగ తెలిపియున్నాఁడు: "స్కాట్లండు వ్యవహారములు ఐరిషు ఇంగ్లీషు వెల్షువారి యజ్ఞానము వలన చర్చింపఁబడి పరిష్కరింపఁబడుచున్నవి. ఈ విధముననే ఆంగ్లే యుల వ్యవహారములు స్కాటిషు ఐరిషు వెల్ష్‌వారి యజ్ఞానమువల నను ఐరిషువారి వ్యవహారము ఇంగ్లీషు వెల్ష్ స్కాటిషువారి యజ్ఞా నమువలనను వెల్షువారి వ్యవహారములు ఇంగ్లీషు స్కాటిషు ఐరి షువారి యజ్ఞానమువలనను పరిష్కరింపఁబడుచున్నవి. పార్లమెంటు నందు మనుష్యులు తొందరపెట్టఁబడుటయు పని పేరుకొనుటయు బిల్లులు విచారణ కాకుండుటయు గొప్ప సారాంశములు చర్చింపఁ బడకుండుటయు ఆ సమయముననే ఐర్లాండులోని ఒక దారిగిలక విషయమై కాని స్కాట్లండులోని యొక ట్రాంవేను గూర్చి కాని లేక లివర్పూలునందలి గ్యాసు దీపముయొక్క వెల్తురు 32 మైనపువ త్తుల ప్రమాణము గలదిగా నుండవలెనో లేక 26 వత్తుల ప్రమాణము గలదిగా నుండవలెనో యని గాని విచారణ జరుగుటయు మనము చూచుచున్నాము."

ఈ సందర్భములలో వెంటనే కామన్సును అచిరకాలములోనే

పార్లమెంటుయొక్క యధికార పరిమితి తగ్గింపఁబడవలె ననియు సామ్రాజ్యవ్యవహారములకు ప్రత్యేకముగ వేఱే పార్లమెంటు గాని దాని స్థానమున మరియొక ప్రతిష్ఠాపన గాని స్థాపింపఁబడవలె ననియు స్పష్ట మగుచున్నది. వేఱే ప్రతిష్ఠాపనలను గూర్చి కూడ కొన్ని ప్రేరణలు చేయఁబడియున్నవి. సామ్రాజ్యమహాసభయు సామ్రాజ్య సంరక్షక సంఘమును ఇదివఱ కున్న విధమునే యుండి ఏమేటను లేక అంతకన్న తఱచుగను సమావేశ మగుచుండవలె నని కొందఱి యభిప్రాయము. మఱికొందఱు వలస రాజ్యములచే నెగ్గియో యొక సర్వజనాంగీకృత మగు విధానము ననుసరించి యెన్నుకొనఁబడిన వలస రాజ్యపు ప్రతినిధుల సంఘ మను నొక సంఘము స్థాపింపఁబడవలె ననియు వలస రాజ్యములు కొంత కాలము—అనఁగా 10 సంవత్సరము లనుకొనెదము—తమ జనసంఖ్యను బట్టియు తమపై విధింపఁబడు మొత్తమును బట్టియు సామ్రాజ్యపు ఋణమునకు తమ వంతు నిచ్చుచుండవలె ననియు ఈ మొత్తములు మొట్టమొదట వలస రాజ్యముల ప్రతినిధిసంఘమువారి యామోదమును పొందవలె ననియు ఆ సంఘము ప్రతిసంవత్సరమును లండనులో సమావేశము కావలె ననియు అందు సామ్రాజ్యరాజ్యాంగమంత్రివర్గము హాజరై చర్చయందు పాల్గొనుటకు హక్కు కలిగియుండవలె ననియు వీరు సమ్మతులను మాత్ర మియ్యరా దనియు నభిప్రాయపడుచున్నారు. వివిధప్రాంతము లిచ్చు సొమ్ము మొత్తము లన్నియు ఏకముగ నొసంగఁబడుటకుఁ గాని ఏకముగ నొసంగఁబడకుండుటకుఁ గాని యేర్పాటుండును. ఒక వలస రాజ్యము మాత్రము తన విరాళము నియ్య ననుటకు వీలుండదు. ఇందు మూలమున వలసరాజ్యముల ప్రతినిధిసంఘము తన వలస పార్లమెంటులకును బ్రిటిషు పార్లమెంటునకును మధ్యస్థముగ నుండి, విదేశీయమంత్రి బ్రిటీషు పార్లమెంటునకును బ్రిటిషు పార్లమెంటు ఈ సంఘమునకును ఈ సంఘము ఆయా వలస రాజ్యముల పార్లమెంట్లకును బాధ్యతాపరంపరలు గలిగియుండు నని వీరి నమ్మకము.

ఈ విధముగ, సర్వసామ్రాజ్యమునకు నొక క్రొత్త పార్లమెంటును స్థాపించుట యను విప్లవరూపక మగు ప్రవృత్తిని నివారించుటకుఁగాను ఆంగ్లేయరాజ్యాంగధురీణులు తమ యావచ్ఛక్తియుక్తులను వినియోగించి మధ్యమార్గములను కనిపెట్టఁ బ్రయత్నించుచున్నారు. సర్వసామ్రాజ్యపు పార్లమెంటునకు ప్రత్యేకముగ సర్వసామ్రాజ్యమంత్రివర్గ ముండవలెను. సర్వసామ్రాజ్య మంత్రివర్గమునకు సర్వసామ్రాజ్యపు ఋణ ముండవలెను. సర్వసామ్రాజ్యపు ఋణము నిండుటకు సర్వసామ్రాజ్యపు పన్ను లుండవలెను. ఇట్టి పన్నులను వలస రాజ్యము లంగీకరింతు రనుట కలలోని వార్త. సామ్రాజ్యసంరక్షణమునకు తమ విరాళములను వా రియ్యకపోరు. కాని, ఇతరదేశమునుండి తమ ప్రతినిధుల సభచే నైనను విధింపఁబడు పన్నులను వలస రాజ్యము లంగీకరించు నను నది యసంభవము. 1783-వ సంవత్సరపు టనుభవము మఱపునకు రాలేదు. అమెరికావారు ఖండించినది కేవలము ప్రాతినిధ్యము లేక యే పన్నులు విధింపఁబడరా దని మాత్రమే కాదు. సామ్రాజ్యముయొక్క కేంద్రస్థానమునుండి సామ్రాజ్యములోని వివిధభాగములపై నొక్క సభచే నొక్క రీతిని పన్నులు విధింపరా దనియే వారు పోరాడినది. అట్టిపోరాటమునకు ఆధారభూతము లయిన మనోభావములును ఆవేశములును ఇప్పుడు నిగూఢములుగ నిద్రించుచుండు నని మనము నమ్మరాదు. ఇట్టి సామ్రాజ్యపు పార్లమెంటు మున్నగు పరివర్తనములు ప్రేరణచేయఁబడి కూడ కొంత కాల మయినది. ఆటుపిమ్మట థేమ్సు గంగానదులలో ప్రవహించిన జలము అపారము. అభిప్రాయములు మాఱినవి. కాలము మాఱినది. 1917 ఫిబ్రవరిలో సామ్రాజ్యమహాసభ గావింపఁబడినది. సామ్రాజ్యముయొక్క బహుభాగములనుండి వచ్చియున్న ప్రతినిధులు సామ్రాజ్యయుద్ధమంత్రివర్గమునందుఁ గూడ చేర్చికొనఁబడిరి. ఇందు ఇండియాయొక్క ప్రతినిధులును సమాన సమ్మత వక్తృత్వ సత్త్వములను పొందియుండిరి. ఈ సభను గూర్చి లాయిడ్ జార్జి ఈ విధముగ వాక్రుచ్చియున్నాఁడు: "అది జరుగుచున్నపుడు సముద్రమావలనుండి వచ్చిన సభికుల కెల్లరకును రాజ్యాంగముయొక్క యధీనమునందున్న సంజాయిషీ యంతయు నియ్యఁబడెను. బ్రిటిషు రాజ్యాంగ మంత్రులతో సమాన మయిన పదవిని వారు పొందియుండిరి. .... రాజ్యాంగమునకు సంబంధించినంతవఱకు ఈ ప్రయోగము పరిపూర్ణజయము నొందె నని వారు నమ్మకముతో చెప్పఁగలరు. కావున, సంవత్సరమున కొకసారియో అవసర మైనచో అంతకన్న తఱచుగనో ఈ సభలు సమావేశము కావలె నని యంగీకరింపఁబడినది." మరియు, సామ్రాజ్యరాజ్యాంగ మెవ్విధమున మార్పు చెందవలెనో ఇప్పుడు నిర్ణయింపఁబడలే దనియు అందులకు సామ్రాజ్య ప్రతినిధుల సభ ప్రత్యేకముగ సమావేశము కాఁగల దనియు సూచించుచు "ఇండియాకుఁ గూడ ప్రాతినిధ్య మొసంగుచు సామ్రాజ్యమంత్రివర్గమును నిర్మించుట ఎంత జయప్రదముగను ఎంత యైకమత్యతకును పరస్పరావగాహనమునకును అనుకూలముగను నుండు ననిన, ఇట్టి ప్రతిష్ఠ సామ్రాజ్యములోని అన్ని జాతులవారి యామోదమును పడయు నను నమ్మకము గలదు." అని లాయిడ్ జార్జి చెప్పియున్నాఁడు.

ఇంతే కాక, కానడా ప్రతినిధి యగు సర్ రాబర్టు బోర్డన్ ఈ విషయమును గూర్చి మాటాడుచు మాతృదేశమునకును వలస దేశములకును సమానత్వము వృద్ధి కాఁబోవుచున్న దని చెప్పియుండెను. మాసీ గారు కూడ ఇట్టి భావములనే వెలిపుచ్చెను. జనరల్ స్మట్సు సర్వసామ్రాజ్యమునకును ఒక్క పార్లమెంటును గూర్చు సౌభ్రాతృత్వము సాగ దని నిరూపించెను. సర్ జోసెఫ్ వార్డు ప్రత్యేకము వలస రాజ్యముల రక్షణసైన్యమును కేంద్రీకృత మగు పార్లమెంటు వశము చేయుట కూడ దని నిరాకరించెను. ప్రొఫెసర్ కీన్ సర్ చార్లసు ల్యూకస్ మున్నగువారు కూడ నిట్టి కేంద్రీకృత మగు పార్లమెంటు రా దని తమ నమ్మకమును తెలిపియున్నారు. ల్యూకస్ గారు చెప్పిన యీ క్రింది వాక్యములు సంస్మరణీయములు:—
"ఆంగ్లేయుల బుద్ధి యంతయు ఇదివఱ కున్న యాచారమునే విపు

లము చేసి క్రొత్త యావశ్యకతకనుగుణమగు క్రొత్త విధానముగ మార్చుకొనుటకే ప్రయత్నించును. ఎంతవఱకు ప్రాచీనమున్నదానిని పునర్నిర్మాణము చేసి విప్లవము చేసి (నీ కిష్టమైన వంకరటింకర చేసి తనుకొనుము, పరికి తోచినట్లు చేయ వీలున్నదో అంత కాలమును వారు క్రొత్తదానిని సంకేతింపరు. ఆంగ్లేయజాతియొక్క మరియొక లక్షణమే మనిన, అది మిక్కిలి కార్యచాతుర్యము గల జాతి............ ఆ క్షణమున కెద్ది యావశ్యకమో దానినే యడిగి దానినే పొందెదరు. ఇప్పుడు కావలసినదానికంటె నెక్కువ నిచ్చునట్టియు అజ్ఞాతమగు భావికాలమున కంతకును వర్తింపఁజేయునట్లు నటించునట్టియు సహేతుకమగు పథకమును వారడుగరు. అట్టిది మీ రిచ్చినచో వారు మీకు వందనముల నొసంగరు." కావున, ఏ సందర్భమును బట్టి చూచినను విప్లవపూర్వకమగు పరివర్తనములు బ్రిటీషు సామ్రాజ్యరాజ్యాంగమునందు సంభవింపఁజాల వని తేలుచున్నది.

అయినచో, సామ్రాజ్యమునందలి నూతనముగ రాఁగల ప్రతిష్ఠలయందు ఇండియా దేశమునకు తగు ప్రాతినిధ్యము ఎన్నికవలన వెంటనే కాకున్నను ఉత్తరోత్తర లభించు ననుటకు సందియము లేదు. కాని, ఈ నూతన ప్రతిష్ఠలు యుద్ధము ప్రశాంతిను మున్నగు బహుళవ్యాపారములను మాత్రమే చర్చించును. ఆగష్టు 20-వ తేదీని కామన్సు సభలో మాంటాగ్యు మంత్రి గారి ప్రకటనము నందు ఇండియాకు ప్రజాబాధ్యతతోఁ గూడిన స్వరాజ్యము నిచ్చుటయే పరమావధి యనియు ఆ యవధి చేరు మార్గమునందు దశలను సోపానములను ఎప్పటికప్పుడు నిర్ణయించునది రాజ్యాంగమువారే యనియు ప్రకటింపఁబడినది. కావున, ఇట్టి సోపాననిర్ణయకర్తృత్వమును నిర్ణయించునది చాల వఱకు ఇండియా గవర్నమెంటును అంతకన్న నెక్కువగ కామన్సు సభయు నై యుండును. మన కోరిక ప్రకారము పరిపూర్ణస్వరాజ్యము లభించు ననుకొనినను, రేపు మాంటాగ్యు గారు ప్రవేశపెట్టఁబోవు నూతనశాసనములందు అట్టి పరిపూర్ణత 10-15 సంవత్సరములలో లభించునట్లు నిర్ణయింపఁబడును అని మనము తలంపవచ్చును. ఈ గడువులో 4-5 సోపానములను దాఁటవలసియుండును. ప్రతిసోపానారోహణతరుణమునందును మన కును పర మనోరథములకు ప్రతిఘటించు నాంగ్లేయులకును తత్సంబంధులకును మిక్కుటమగు పోరాటము జరుగవలసియుండును. అట్లు జరుగునప్పు డెల్ల కామన్సు సభయందు మనకు తగు పలుకుబడి యుండుట యావశ్యకము. కావున, మన మిప్పుడు కోరు సంస్కరణములందును స్వరాజ్యప్రథమసోపానమునందును కామన్సు సభలో మనకు ప్రాతినిధ్య ముండునట్లు మనము కోరవలెను. ఇంతవఱకు నీ యంశము కాంగ్రెసు లీగు సంస్కరణప్రణాళికయందు చేర్పఁబడకుండుట శోచనీయము. అట్లు కామన్సు సభలో మనము ప్రాతినిధ్యమును కోరుటయు వలస రాజ్యములు తిరస్కరించుటయు మన దాస్యమును వెలిపుచ్చు నని ఈ లోపమును సమర్థింతురు. కాని, 10-15 సంవత్సరములవఱకు స్వాతంత్ర్యము గల వలస రాజ్యములకన్న మన మెక్కువ యాశ్రితులమే యనియు ఒప్పుకొనక తప్పదు. ఈ 10-15 సంవత్సరముల కాలమును మన స్వార్థమును కాపాడి మన జాతీయసత్త్వములను సమర్థించుటకు కామన్సు సభయందు ఇండియాకు 40 మంది ప్రతినిధులతోఁ గూడిన ప్రాతినిధ్య మత్యావశ్యకము.

ప్రియుని హృదయము

అధికార్ల సూర్యనారాయణరావు గారు, బి. ఏ., బి. ఎల్.

ఎందుచేతనో యెఱుఁగ ప్రేయసి!
డెందమున ముద మీవు చెందినఁ
గ్రందుకొను మోదమున నా మది
గంతు లిడుచుండున్. 1

ఎందుచేతనో యెఱుఁగ ప్రేయసి!
డెందమున వగ నీవు చెందిన
కొందలము నొందుచును నా మది
వందురుచునుండున్. 2

బాల! మధురసుషుప్తిఁ జెందిన
లీలలను నీ మోము తెలిపిన
మేలుకొను నా మదికి నెమ్మది
యేల కలుగునొకో? 3

సుదతి! బాధ యొకింత యైనను
గదురుకొని నీ కన్ను లలమిన
వ్యథలు పడి నా యెడను జీల్చును
పదును ముండ్లవలెన్. 4

ప్రేయసీ! ప్రతినిమిషమును నీ
మాయ మలయును, కత మెఱుంగను;
నీవు నేనో నేను నీవో
కావలయు నిజము! 5

సంయుక్తరాష్ట్ర సంవిధానము

వల్లూరి సూర్యనారాయణరావు పంతులు గారు, బి. ఏ., బి. ఎల్., ఎల్. టి.

బ్రిటీషుసంయుక్తరాష్ట్ర సామ్రాజ్యము

బ్రిటీషువారి పరిపాలనలో స్వతంత్రరాష్ట్రము లన్నియు వారితో కలసి ఒక సంయుక్తసామ్రాజ్యముగా నేర్పడుటకు సిద్ధముగా నున్న వని ఆంగ్లేయవార్తాపత్రికలలో తెఱచుగా మనము చదువుచున్నాము. కొన్ని రాష్ట్రములలో కొన్ని భాగములు అట్లు చేరుటకు ఆతురపడుచున్నను మఱికొన్నిటికి ఇష్టము లేకపోవచ్చును. ఆయా రాష్ట్రముల పక్షమున కొందఱు మంత్రులను ఈ యుద్ధసమయములో ఆంగ్లేయమంత్రివర్గముతో చేర్చుకొని ఆంతరంగికవిషయములను చర్చించిరి. ఇండియానుండి కూడ ముగ్గురు ప్రతినిధులను మన గవర్నమెంటువారే నియమించి ఆ సభకు పంపిరి. దీనికి ఉబ్బి తబ్బిబ్బై కొన్ని రాష్ట్రములలోని మంత్రులు ఇంగ్లాండుతో నింకను నెక్కువగ కలసి మెలసి యుండుటకును విదేశరాష్ట్రములకంటె బలముగా నుండుట కొక సంయుక్తరాష్ట్రమును ఆంగ్లేయ రాజ్యాధిపత్యము క్రింద నేర్పఱచుటకును యోచించుచున్నారు. దీనివలన ఈ రాష్ట్రముల గౌరవము ఎంత హెచ్చినను వానిలోని ప్రజ లెల్లరు సమ్మతింతు రని నమ్ముటకు వీలు లేదు. ఈ రాష్ట్రముల మంత్రులలో దక్షిణాఫ్రికా మంత్రి స్మట్సు గారు మాత్రము తమ యర్ధాంగీకారమును తెలిపియున్నారు. కనడావారు బ్రిటీషు సామ్రాజ్యమునకు అనుకూలు రైనను భావికాలములో తమ సంపూర్ణ స్వాతంత్ర్యమునకు భంగము కలుగఁజేయు శాశ్వత మైన యేర్పాటులను చేయనొల్ల రని ఈయన స్పష్టముగ చెప్పియున్నారు. బ్రిటిషు సామ్రాజ్యపరిపాలనము దానిలో చేరిన ప్రత్యేకరాష్ట్రముల స్వాతంత్ర్యమునకు ఎట్టి భంగమును కలుగఁజేయఁగూడదు. వారి భావ్యభ్యుదయము వారి చేతులలోనే యుండవలెను. తమ రాష్ట్రమును గట్టిగ త్రాళ్లతో బంధించివేయుటకు కనడావా రెన్నఁటికిని ఒప్పుకొనరు. అమెరికా సంయుక్తరాష్ట్రములలోవలెనే బ్రిటిషు సామ్రాజ్యములో చేరిన వివిధరాష్ట్రములును ఎన్నఁటికిని విడిపోకుండునట్లు కొన్ని చట్టములచే బంధించివైచుట యెపుడును సంభవింపదు. ఈ రాష్ట్రము లన్నియు ఒండొంటికి పెక్కు వేల మైళ్లు దూరములం దున్నవి. దేని కది బలవంత మైన రాజ్యముగ నేర్పడనియెడల పరరాష్ట్రములవారి చేతులలో పడకతప్పదు. ఇండియా తప్ప తక్కిన వలస రాష్ట్రములవా రందఱు ఆంగ్లేయజాతివా రైనను ఇటీవల వీరు ఆయా రాష్ట్రములలోని శీతోష్ణస్థితులవలనను తినెడు పదార్థములవలనను కట్టుకొను బట్టలవలనను వివిధ మైన యాచారములవలనను అలవాటులవలనను భేదించిపోవుచున్నారు. వీ రందఱు తమ కెప్పుడు విడిపోవలెనన్న అప్పుడే విడిపోయెడి హక్కులతో బ్రిటిషు సామ్రాజ్యములో నొక భాగముగ చేరవచ్చును గాని ముమ్ముందు తమకు రాఁగల సంపూర్ణస్వాతంత్ర్యమునకు ఎట్టి భంగమును కలిగించుకొనరు. ఇట్టి స్థితిలో మన యిండియా గతి యేమి? బ్రిటిషు పరిపాలన క్రింద మన మిప్పుడు చేరియున్నాము. ముం దెన్నఁటికిని విడిపోవ మని కూడ గట్టిగ మనము చెప్పితీఱవలెను. చర్చకొఱకైనను ముం దెప్పుడైన విడవచ్చు నేమో యని వాదించినయెడల, అది రాజద్రోహ మని మన కాంగ్రెసువారి నిబంధన కూడ చాటించుచున్నది. కాఁబట్టి ఇంగ్లాండు దేశపు వలస రాజ్యములవారు ముం దెప్పుడైనను తమ కిష్టము వచ్చినపుడు విడిపోఁగల యధికారముతో బ్రిటీషు సంయుక్తరాష్ట్రసామ్రాజ్య పరిపాలనలో చేరినయెడల మన కీ రాష్ట్రములవా రందఱు అధికారు లగుదురు. ప్రస్తుతపు బ్రిటిషు పార్లమెంటువారికి బదులు బ్రిటిషు వలస రాష్ట్రముల ప్రతినిధు లందఱు సంయుక్తరాష్ట్రముల పార్లమెంటుగా చేరి సామ్రాజ్యపరిపాలనము చేయుదురు. ఒకవేళ, ఈ పార్లమెంటులో మన ప్రజాప్రతినిధులు కొందఱు చేర్పఁబడినను మన మాట సాగదు. మన జనాభా ప్రకారము ప్రతినిధులను పంపవచ్చు నన్నయెడల, తక్కిన రాష్ట్రప్రతినిధులను మనము ముంచివేయఁగలము. దానికి వారు ఒప్పుకొనరు. కాఁబట్టి, మన ప్రాతినిధ్యము మిక్కిలి స్వల్పముగా నుండును. ఆస్ట్రేలియా కనడా దక్షిణాఫ్రికాలు మన దేశముకంటె వైశాల్యమందు పెద్దవి. ముమ్ముందు మనకంటె ధనవంతములు కాఁబోవుచున్నవి. బ్రిటీషు దీవులు న్యూజీలండు మొదలగునవి పై మూడు పెద్ద రాష్ట్రములతో కలసి రాజకీయవ్యవహారములు జరిగించునపుడు మన నల్లవారిని తప్పక త్రోసి రాజుగ చేయఁగలవు. వ్యక్తులవలెనే జాతులు కూడ స్వార్థపరములు గనుక, మన దేశమునకు నష్టము కలిగినను తమకు లాభము రాఁగల చట్టములనే ఈ సంయుక్తరాష్ట్రసామ్రాజ్యములో నేర్పఱుపవచ్చును. ప్రస్తుతమునందు ఇంత ఘోరయుద్ధము జరుగుచు ఇంగ్లాండు దేశమునకే ముప్పు వాటిల్లు నేమో యనియు యూరపు ఖండములో ప్రజాపరిపాలనమునకే భంగము కలుగు నేమో యనియు జడియుచున్న సమయమున ఇండియా గవర్నమెంటువారియొక్కయు ఆంగ్లేయమంత్రులయొక్కయు నుపదేశములను లక్ష్యము చేయక కనడావారును ఆస్ట్రేలియావారును దక్షిణాఫ్రికావారును మనలను ఆ దేశములకు రాకుండ కఠినశాసనములను చేయుచున్నారు. దక్షిణాఫ్రికాలో నున్న మన యిండియనుల యాత్మగౌరవమునకు లోప మగు ననేకనిర్బం

క్షములను భిక్షించుచున్నారు. వీరేనా మనకు ముందు యజమానులగుట!

ఇట్టి బ్రిటిషు సంయుక్తరాష్ట్రసామ్రాజ్యముకంటె ఇప్పటి స్థితియే కొంత బాగుగ నున్నది. ఇప్పుడు మనకు బ్రిటిషు పార్లమెంటువారు పేరునకు మాత్రమే యజమానులు. సివిల్ సెర్వీసు శాఖవారే మనకు నిజమైన యజమానులు. మన భవిష్యత్తు మన చేతులలోనే యున్నదని యిప్పుడైనను మన కాంగ్రెసువారును మనమును గ్రహించినయెడల, సరియైన రాజకీయాందోళనము మన దేశములోనే యెక్కువగ జరిగించుటకగు వ్యయప్రయాసములకు మనవారు వెనుదీయరు. సంయుక్తసామ్రాజ్యప్రతిష్ఠాపనకు తమ విముఖత్వమును తప్పక వారు కనఁబఱచెదరు. అమెరికా సంయుక్తరాష్ట్రములలోవలె ఒండొంటి నంటియున్న రాష్ట్రము లున్నపుడే సంయుక్తసామ్రాజ్యస్థాపన ముండును గాని చెల్లాచెదరుగా నున్న బ్రిటిషు వలస రాజ్యములకు ఎన్నఁటికిని అట్టిది కుదురదు. ఒకవేళ కుదిరినను, నల్లవారైన యనేకవిజాతీయులతో నిండిన మన దేశమునకును ఈ బ్రిటీషు వలస రాజ్యములకును పొత్తు కలియుట యసంభవము. సంపూర్ణ స్వాతంత్ర్యము లనుభవించుచున్న యమెరికా సంయుక్తరాష్ట్రములలో నల్లవారగు నీగ్రోల యిక్కట్టులు ఇప్పటికిని అంతరింపలేదు. ఇది కన్నులార చూచుచు ఇంకను మనము మోసపోనేల? ఇంగ్లాండు రాజు క్రిందనే యుండి మనము క్రమక్రమముగా వారి వలస రాజ్యములవలె సంపూర్ణస్వాతంత్ర్యమునకు ప్రయత్నము చేయుట మన విధి. మనము దుర్మార్గపు జర్మనీ రష్యా మొదలగు రాష్ట్రముల బారినుండి తప్పించుకొనుటకు మనలను బలవంతులుగ చేయుట మన యాంగ్లేయుల విధి. ఈ విధులను నెఱవేర్చుకొన్నయెడల ఉభయులకును శ్రేయస్కరము. ఇంతియే కాని, మనకు సంయుక్తసామ్రాజ్యస్థాపన మెన్నఁటికిని వలదు.

మన యిండియా దేశము మట్టునకు భాషలను బట్టి రాష్ట్రముల నేర్పఱచి సంయుక్తరాష్ట్రపరిపాలనమును స్థాపించుకొనవలెను. ఆయా రాష్ట్రపరిపాలనము ఆయా భాషల మూలముననే సంపూర్ణముగ జరగవలెను. సామ్రాజ్యపరిపాలనకును విదేశీయులతోడి వ్యవహారములకును ఇంగ్లీషు హిందీ భాషలు నేర్చుకొనవలెను. మన సంపూర్ణ రాజకీయస్వాతంత్ర్యమును దేశములో నెవ్వరికి భంగము లేకుండ రక్తపాతము లేకుండ సంపాదించుకొనుటయే మన పరమావధి. దీని నందుకొనవలెనన్న కొంత కాలము బ్రిటిషువారి క్రిందనే యుండినఁ గాని యిది చేకూఱదు. ఆసియాఖండములో జర్మనీ రష్యా జపాను చీనా దేశములు స్నేహభావముతో మన బ్రిటిషువారిమీఁద సమ్మెకట్టు కట్టినయెడల మన గతి యేమి? అట్టి కూడిక సంభవింపదని యెవరు చెప్పఁగలరు? మనల నిప్పటి బలహీనదశలో ముందు కూడ బ్రిటను ఉంచినయెడల, ఆఱువేల మైళ్లదూరమందున్న మన ప్రభువులు మన కేలాగు సహాయము చేయఁగలుగుదురు? అప్పుడు మన స్వాతంత్ర్యములను మనము పోఁగొట్టుకొని యితరుల నిరంకుశప్రభుత్వము క్రింద మన మెల్లపుడు బానిసలమై యుండవలసివచ్చును.

కాఁబట్టి, మన బ్రిటిషు ప్రభువులు, మనకు వలస రాజ్యములతో సరి సమానముగ స్వాతంత్ర్యముల నొసంగుటయే గాక, ఆసియాఖండములోను సామ్రాజ్య ముండవలె నన్నయెడల మనలను బలవంతులుగ చేసితీరవలెను. ఇది మన చేతులలో కూడ చాల భాగమున్నది. జపాను దేశమువా రవలంబించిన పాశ్చాత్యపద్ధతు లన్నియు మన కక్కఱలేదు. రాజకీయజ్ఞానమును జనులలో వెదచల్లి న్యాయవిధికి లోఁబడు లక్షణములను వారికి అలవడఁజేసినయెడల ప్రజాపరిపాలనమును మన బ్రిటిషువారిచేతనే నెలకొల్పింపఁగలము. మనము బలవంతులము ధనవంతులము కూడ కాఁగలము.

II ఇండియాసంయుక్తరాష్ట్రరాజ్యాంగతంత్రము

బ్రిటీషు పార్లమెంటువారికి బ్రిటీషుమంత్రివర్గమును, బ్రిటీషు మంత్రివర్గమువారికి సెక్రటరీ ఆఫ్ స్టేటు ఇన్ కౌన్సిలువారును, వీరికి ఇండియాగవర్నమెంటువారును, వీరికి మన గవర్నరులును లెఫ్టినెంటు గవర్నరులును జవాబుదారీ వహించునట్లు ప్రస్తుతరాజ్యాంగవిధాన మేర్పడియున్నది. సంప్రదాయపక్షావలంబు లగు ప్రాతవడ్డ సివిలు సెర్వీస్ ఉద్యోగీయులతో నిండి మన స్వాతంత్ర్యముల కెల్లపుడును అడ్డు కలుగఁజేయు సెక్రటరీ ఆఫ్ స్టేటు కౌన్సిలును తీసివేయవలసిన దనియు, సెక్రటరీ ఆఫ్ స్టేటు తక్కిన బ్రిటిషు మంత్రివరులవలెనే పార్లమెంటున కెల్లపుడు లోఁబడి వారికి సమజాయిషీ చెప్పవలసిన దనియు మనము కోరుచున్నాము. పార్లమెంటువారికి మన యిండియా రాజ్యాంగవిషయములను తృప్తికరముగ చర్చించుట కవకాశము కలుగదు గనుక సామ్రాజ్యసంరక్షణమునకు తప్ప తక్కిన విషయము లన్నిటిలో మన యిండియా గవర్నమెంటువారే స్వతంత్రించి సెక్రటరీ ఆఫ్ స్టేటువారికి లోఁబడకుండ పని జరగింపవలెను. అట్లు చేసినయెడల ఇండియా మంత్రి గారికిని ఇండియా గవర్నమెంటువారికిని ఇదివఱకప్పుడప్పుడు కలుగుచుండిన తగవులు రానేరవు. మన యార్థికస్వాతంత్ర్యము సంపూర్ణముగ నెలకొల్పఁబడును. మనకు కావలసిన ప్రతిశాసనమునకును ఇండియా మంత్రి గారి యంగీకార మక్కఱ యుండదు. మాంచెస్టరు లంకాషయిరుల వర్తకులకు మన దేశము లోఁబడ నక్కఱలేదు.

పైని చెప్పిన విధానమువలన ఇండియా గవర్నమెంటువారు నిరంకుశు లగుదురేమో యని కొందఱు భయపడవచ్చును. కాఁబట్టియే మన శాసనసభలలో ప్రజాప్రతినిధు లెక్కువమంది యుండవలెననియు ఈ సభకు గవర్నరు జనరల్ గారును వారి కార్యనిర్వాహకసంఘమును లోఁబడియుండవలెననియు మనము కోరుచున్నాము. శాసనసభలలో కూడ ప్రజలచే నెన్నుకొనఁబడు ప్రతినిధులే యుండవలెనను విషయమును గుఱించి భేదాభిప్రాయము లున్నవి. కార్యనిర్వాహకసంఘమువారిని శాసనసభవా రెన్నుకొనుట ఇంగ్లాండులోనే యాచారముగ లేదు! కాని, ఇటీవలి రాజ్యాంగతంత్రధురీణులీ విధానమును మార్పవలెనని యోచించుచున్నారు. దక్షిణాఫ్రికా శాసనసభవారే తమ కార్యనిర్వాహకసంఘము నెన్నుకొనుచున్నారు.

ఇంగ్లాండులో కూడ ఇట్టి ప్రయత్నము జరుగనై యున్నది.

కార్యనిర్వాహకసభ్యులను శాసనసభలోనుండి మన గవర్నరు జనరల్ గారే యెన్నుకొను సందర్భమందు అట్టి సభ్యులే యిండియా మంత్రివర్గమువా రని చెప్పవచ్చును. వీరికిని శాసనశాఖకును ఐకమత్యము కలుగవచ్చును లేక కలుగకపోవచ్చును. గవర్నరు జనరల్ గారెన్నుకొన్న మంత్రివర్గమువారియందు శాసనసభవారిలో నెక్కువమందికి నమ్మకము లేకపోవచ్చును. అప్పుడు ఈ మంత్రివర్గము నెట్లు తొలఁగింపవచ్చు ననునది క్లిష్టసమస్య. ఇంగ్లాండులోని రాజ్యాంగవిధానమును మన మిక్కడ ప్రవేశపెట్టినయెడల, గవర్నరు జనరల్ గారిచేత నేర్పఱుచుకొనఁబడు మంత్రివర్గమువారు ఒకానొకప్పుడు శాసనసభ నే ఛిద్రము చేసి తిరిగి నూతనప్రతినిధుల నెన్నుకొనుఁడని ప్రజల కుత్తరువు చేయవలసివచ్చుచుండును. అట్టి యధికారము మంత్రివర్గమువారి కీయనియెడల, కార్యనిర్వాహకశాఖ బలహీనమై పరిపాలనము సరిగా జరుగనేరదు. ఇట్టి విధానమును ప్రస్తుతము మన దేశములో నెలకొల్పుటకు కాంగ్రెసువారును ఇష్టపడక రాజప్రతినిధిగారికి శాసన నిరాకరణాధికారము నీయవలసియుండు నని చెప్పుచున్నారు. కాని, ఇట్టి యధికారము స్వల్పవిషయములలో కూడ సదా యుపయోగించుట సంభవింపదు. అది యుభయులకును కష్టముగా నుండును. కాఁబట్టి కార్యనిర్వాహకసంఘమునకును శాసనసభకును మధ్యమున కొన్ని ముఖ్యవిషయములను సమ్మతముగా పరిష్కరించుచుండుటకు ఉభయసంఘములలోని సభ్యులును కొందఱు కలసి కమిటీలుగా నేర్పడుచుండవలయును.

ఒకానొకప్పుడు తొందరవలన విసెడి యనాలోచనవలనఁ గాని పట్టుదలవలనఁ గాని శాసనసభ్యులలో నెక్కువమంది యొక తెలివితక్కువ తీర్మానమును గాని బిల్లును గాని యంగీకరించినపుడు దానిని దిద్దుటకు శాసనసభనే రెండు శాఖలుగా విడఁగొట్టుట యాచారమై యున్నది. ఇంగ్లాండులో వీనిని ప్రభుసంఘ మనియు ప్రజాప్రతినిధిసంఘ మనియు వాడెదరు. ఆస్ట్రేలియాలో కూడ ఇటీవలి యనుభవమువలన ఇట్టి ద్విశాఖాయుతశాసనసభ నేర్పాటు చేసికొనిరి.

ప్రస్తుతము మన శాసనసభలో ఉద్యోగీయులును గవర్నమెంటువా రేర్పఱచెడి యనుద్యోగీయులును ప్రజాప్రతినిధులును కలసియుండుటను బట్టి రెండవ శాఖ యవశ్యము కాదు. కేవలము ప్రజాప్రతినిధులు గల శాసనసభ యున్నపుడు వీరికంటె రాజ్యపరిపాలనలో నెక్కువ యనుభవము గలవారని మఱియొక శాఖ నేర్పఱచుట మిక్కిలి యవశ్యము. ఇండియా ప్రభుత్వము సంయుక్తరాష్ట్రపరిపాలనగా మార్చఁబడుచున్నపుడు సంయుక్తరాష్ట్ర శాసనసభలో రెండు శాఖ లుండుటయే యుత్తమ మైన పద్ధతి. ఇదిగాక, నెక్కు వర్గభేదములు మతములు జాతులు, విద్యాతారతమ్యములు గల మన దేశములో అందరి లాభములను గమనింపఁగల ప్రతినిధులు ప్రజాప్రతినిధిసంఘముల కెన్నుకొనఁబడకపోవచ్చును గనుక వానిన్నిటిని కాపాడుటకు గవర్నమెంటువారిచేత నియమింపఁబడువారు కొందఱు పైశాఖలో చేర్పఁబడవలసియుండును. జమీందారులు ప్రొప్రయిటర్ల ప్రతినిధులు దానిలో చేరవచ్చును. ఇట్టి ద్విశాఖాయుత శాసనసభ నేర్పఱచినయెడల ప్రస్తుతవిధానములో నున్నట్లు ప్రభుత్వోద్యోగీయులు ఈ రెండు శాఖలలో కూడ చేర్చుకొనఁబడఁగూడదు.

సంయుక్తరాష్ట్రప్రభుత్వమును స్థాపించినయెడల, అమెరికా సంయుక్తరాష్ట్రములలోవలె ద్విశాఖాయుతశాసనసభ యుండితీరవలయును. ముమ్ముందు ఇండియా దేశములో నుండు ప్రతి స్వదేశ రాజ్యములోను ప్రజాప్రాతినిధ్యము నెలకొల్పఁబడి, బ్రిటిషు ఇండియా రాష్ట్రములలోవలెనే అక్కడ కూడ ప్రజాప్రతినిధిసంఘములు స్థాపింపఁబడినయెడల, స్వదేశరాజులు పంపు ప్రతినిధులు పైశాఖలోను వారి ప్రజాప్రతినిధులు క్రింది శాఖలోను చేరుట తటస్థపడును. అప్పుడు మన యిండియాదేశశాసనసభ జర్మనుసామ్రాజ్యములోనిదానివలె నుండును. స్వదేశరాజులు తమ రాజ్యములలో ప్రజాపరిపాలనమును నెలకొల్పనంతవఱకు, వారి ప్రతినిధులను సామ్రాజ్యశాసనసభలో చేర్చుకొనుటకు వీలు లేదు. వివిధరాష్ట్రములలోను ద్విశాఖాయుతశాసనసభ లేర్పడుటను గుఱించి ముందు మన యనుభవముమీఁదఁ గాని ప్రస్తుత మాలోచింపవలసిన పని లేదు.

ఆంధ్రులభాష తెలుఁగా?

వేమూరి విశ్వనాథశర్మ గారు, ఎమ్. ఏ.

ప్రస్తుతము తెలుఁగువారు నివసించు దేశమునకు మొదటి నుండియు ఆంధ్రదేశ మను పే రుండె ననియు వారి భాషకు కూడ అనాదిగా ఆంధ్రభాష యను పేరు పర్యాయపదముగ నుండె ననియు పాశ్చాత్యులలోనే కాక స్వదేశీయులలోఁ గూడ హిందూదేశచరిత్రలు వ్రాసిన పండితుల యభిప్రాయము.[1] ఆంధ్రులు ద్రావిడజాతిలోనివా రనియు చంద్రగుప్తచక్రవర్తి కాలములో (అనఁగా క్రీ. పూ. 300 సం. పైని) ఆంధ్రరాజులు కృష్ణాతీరమున నున్న శ్రీకాకుళము రాజధానిగా కృష్ణాగోదావరుల మధ్యమం దున్న దేశమును పాలించుచుండి రనియు విన్సెంటు స్మిత్తుగారి యభిప్రాయము.[2] ఇచ్చటినుండియె కాణ్వవంశానంతరము ఉత్తరహిందూస్థానమును జయించి ఆంధ్రరాజులు మగధరాజ్యము నేలి రని స్మిత్తుగారి సిద్ధాంతము. ఈ యంశములు ఇప్పటివఱకు మనకుఁ దెలిసిన చారిత్రకనిదర్శనములను బట్టి సరి యైనవో కావో విచారింతము.


ఇటీవల కొన్ని సంవత్సరముల క్రిందట పి. టి. శ్రీనివాసయ్యంగారు ఆంధ్రుల విషయమై యొక వ్యాసమును ప్రచురించిరి.[3] ఈ వ్యాసము ఆంధ్రచరిత్రాభిమాను లందఱు గమనింపఁదగినది. ఇందు ఆంధ్రులు దాక్షిణాత్యులు గా రనియు వింధ్యపర్వతప్రాంతముల నుండెడి యనాగరికజాతివా రనియు వారి భాష తెలుఁగు కా దనియు మొట్టమొదట మగధరాజ్యము నేలి తరువాత పరాజితులై క్రమముగా కృష్ణాగోదావరీతీరములకు వలస వచ్చి స్థావరము లేర్పఱచుకొని రనియు అయ్యంగారు సహేతుకముగఁ జూపియున్నారు. ఈ సిద్ధాంతములనే మరికొన్ని చరిత్రాంశములచేతను యుక్తులచేతను బలపఱచుట యీ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము.

ఐతరేయ బ్రాహ్మణములోను సాంఖ్యాయనసూత్రములోను ఆంధ్రులు పేర్కొనఁబడియున్నారు. వీరితో కూడ పుళిందులు పుండ్రులు శబరులు మూతిబులు అనార్యజాతులుగ చేర్పఁబడియున్నారు. ఐతరేయబ్రాహ్మణములో "ఉదాంత్యాః" (సరిహద్దుల నున్నవారు) అనియు సాంఖ్యాయనసూత్రములో "ఉదంచః" (ఉత్తరదిక్కున నున్నవారు) అనియు నున్నది.[4] దీనిని బట్టి ఋగ్వేదకాలమునాఁటికి ఆంధ్రులు ఆర్యావర్తము (వింధ్యమునకును హిమవత్పర్వతమునకును మధ్యమున నున్న దేశము) నకు ఉత్తరపు దిక్కున నున్నవా రని చెప్పవచ్చును. చంద్రగుప్తుని కాలమున నున్న మెగాస్తనీసను చరిత్రకారుని ప్రకారము ఆంధ్రులప్పటికి ఉత్తరమునుండి తూర్పునకో ఆగ్నేయమూలకో వచ్చినట్లు కనఁబడుచున్నది. ఐతరేయబ్రాహ్మణములో నాంధ్రులతోఁబాటు పేర్కొనఁబడిన మూతిబులు మెగాస్తనీసు కాలమునాఁటికిఁ గూడ గంగానది కుత్తరముననే యుండిరి.[5] ఆంధ్రు లుత్తరదిక్కునుండి తూర్పుగా దక్షిణదేశము చేరి రనుటకు కొన్ని కారణము లున్నవి. మెగాస్తనీసు ఆంధ్రులను "అండారె" అని వ్రాసియున్నాఁడు. ప్రస్తుతము అస్సాము దేశపు సరిహద్దులయం దున్న మణిపురసంస్థానపు కొండలమీఁద "ఆండ్రో" యను నొక కొండ జాతివారున్నారు. వీరి భాష పేరు "అండ్రో".[6] ఈ భాష టిబెట్టు బర్మాభాషలయొక్క కుటుంబము (Tibeto-Burman family)లో చేరినది. మెగాస్తనీసు తరువాత మరి యిద్దరు పాశ్చాత్యచారిత్రకులు ఆంధ్రులు గంగానది కుత్తరభాగమున నున్నట్లు వ్రాసియున్నారు.[7] వాయుపురాణములో ఆంధ్రులు ఆర్యావర్తదేశ (మధ్యదేశ) మునకు తూర్పు దక్షిణముల నున్నట్లు వ్రాయఁబడియున్నది. తూర్పున ముందు ఆంధ్రులు తరువాత బెంగాలీలు చెప్పఁబడిరి. దక్షిణమున కుంతలులు తరువాత ఆంధ్రులు వారి తరువాత వైదేహులు దాక్షిణాత్యులు పేర్కొనఁబడిరి. దీనిని బట్టి ఆంధ్రులు దాక్షిణాత్యులకంటె విలక్షణ మైన జాతివా రని తేలుచున్నది. వరాహమిహిరుని బృహత్సంహితలో (క్రీ. వె. 6-వ శతాబ్ది) కోసల అంగ వంగ కళింగ విదర్భులు ఆంధ్రులు ఆర్యావర్తమునకు ఆగ్నేయమూల నున్నట్టు వ్రాయఁబడియున్నది. కాని, క్రీ. వె. 7-వ శతాబ్దిలో మన దేశమునకు వచ్చిన చీనాయాత్రికుఁ డగు హూనత్సాంగు వ్రాఁతలను బట్టి యాంధ్రులప్పటికే యీ కృష్ణాగోదావరీతీరముల నాక్రమించుకొని తావరముల నేర్పఱచుకొనినట్లు కనఁబడుచున్నది. ఏల యన, కోసలదేశము (బేరారు) నుండి దక్షిణమార్గమున సుమారు 900 మైళ్లు ప్రయాణము చేసి యిండియాదేశము చేరినట్లు హూనత్సాంగు వ్రాసినాఁడు.

పైని వ్రాసిన యంశములను బట్టి యాంధ్రులు శ్రీనివాసయ్యంగారు వ్రాసినట్లు వింధ్యప్రాంతముల నున్న జాతులలో నొకరు గాక యుత్తరహిందూస్థానమున మొట్టమొదట నుండిన యనార్యజాతివా


(1) Vincent Smith—Early History of India. R. G. Bhandarkar—History of the Dhekhan R. C. Dutt—Ancient Civilisation of India, Vol. I. (2) Early History of India, page 194. (3) Indian Antiquary, November 1913. (4) Macdonald—Vedic Index, Vol. I. (5) M'crindle—Megasthenes and Arrian, 137-138. (6) R. N. Cust—Modern Languages of the East Indies. (7) Pliny and "Pentinger Tables"

SIR BERNARD [illegible]



[illegible] హంటరు [illegible]

[illegible]



[illegible] గారు

[illegible] RICHMOND



గౌ. [illegible] గారు

HON'BLE SURGEON-GENERAL GIFFORD, C. S. I., I. M. S.



గౌ. సర్జను జనరలు గిఫ్ఫర్డు గారు
సి. ఎస్. ఐ., ఐ. ఎమ్. ఎస్.

SUBADAR MAHAMMED AJEEM KHAN BAHADUR, I. D. F.



సుబేదారు మహమ్మదు అజీము
ఖాను బహద్దరు గారు, ఐ. డి. ఎఫ్.

HON'BLE SIR E. F. BARBER



గౌ. ఇ. ఎఫ్. బార్బరు గారు

PRINCE YOUSSOUPOFF



ప్రిన్సు యుసోప్ఫాఫ్ గారు

M. GUTCHKOFF



ఎమ్. గుచికాఫ్ గారు

M. SAZONOFF




ఎమ్. సెజోనాఫ్ గారు

H




జె. డబ్లియు. ఖ ను గారు, ఎ. కె. ఎల్.



జె. కి. అవక్ష గారు

Mr W. A. BEARDSELL



డబ్లియు. ఎ. బియాగుమెల్లు గారు

PAUL. MILINKOFF




పాల్. మిలిన్‌కాఫ్ గారు

Mr D R M KRISHNANAIR




డి. బి. ఎమ్. కృష్ణనాయరు గారు

LIEUT. GEN THE HON. J. C SMUTS



లె. జనరలు గౌ. జె. సి. స్మట్సు గారు

SIR EDWARD. P. MORRIS



సర్ ఎడ్వర్డు, పి.మారిస్ గారు

SIR JOESPH WARD



సర్ జోసెఫ్ వార్డు గారు

Mr. WALTER LONG



వాల్టరు లాంగుగారు

దని చెప్పవచ్చును. హిమవత్పర్వత ప్రాంతములయందుండిన యనార్య జాతు లనేకములు క్రమముగ భారతఖండ మంతయు వ్యాపించె నని పాశ్చాత్యపండితులలో చాలమంది యభిప్రాయము. ఇప్పటికిని నేపాలు రాజ్యప్రాంతములలో "తులుంగులు" "ఖులుంగులు" "క్లింగులు" మున్నగు కొండ జాతులు గలవు.1

కొలఁది కాలములోనే యాంధ్రులు పరాక్రమవంతులై మగధ రాజ్యమును వశపఱచుకొని పశ్చిమతీరమునఁ గల కొన్ని రాజ్యముల నేలి కొంత కాలము గడచిన తరువాత శకవంశరాజులచే పరాజితులై యచ్చటనుండి తూర్పు దిశగా వచ్చి దక్షిణదేశము నాక్రమించుకొని కొంత యధికారమును చెలాయించుచుండిరి. పిదపవారి కొంత కాలమునకు పల్లవులతో పోరాటము గలిగి యాంధ్రరాజులు పదభ్రష్టులైరి. కాని, ఇతరదేశములనుండి వెడలఁగొట్టఁబడిన యాంధ్రులు మిక్కుటముగ వచ్చి యిచ్చట స్థిరముగా నివసించుటచేత నీ భాగమునకు ఆంధ్ర దేశ మను పేరు మాత్రము నిలిచియున్నది. కేవలము రాజులవలననే యీ పేరు వచ్చియుండినయెడల మగధదేశమునకుఁ గూడ ఆంధ్ర దేశ మను పేరు వచ్చియుండవలెను.

ఆంధ్రులు రాకమును పీ భాగమున కాంధ్ర దేశ మను పేరు లే దను వాదమునకు మరియొక నిదర్శనము చూపవలసియున్నది. ఆంధ్రు లీ దేశమునకు రాక పూర్వమే వారు మగధదేశమున కైనను రాజులు గాక మును పే ఆర్యులు దక్షిణ దేశమును ప్రవేశించి తంజావూరు మధురపట్టణములవఱకు వెళ్లినట్లు నిదర్శనము లున్నవి.2 హిందువార్యులు మతకర్మములలో సంకల్పము చెప్పునప్పుడు దేశనిర్దేశము చేయుట యాచారమై యున్నది. మహారాష్ట్రులు సంకల్పములో "మహారాష్ట్ర దేశే" అని చెప్పక "దండకారణ్యే" అని చెప్పుదురు.3 అనఁగా తొలుదొల్త ఆర్యు లచ్చట ప్రవేశించునప్పటి కా దేశమునకు మహారాష్ట్ర మను పేరు రాలే దని యూహింపఁదగియున్నది. ఇట్లే యాంధ్రులు సంకల్పములో ఆంధ్ర దేశముయొక్క పేరు చెప్పుట లేదు. "మేరో ర్దక్షిణదిగ్భాగే" యని చెప్పుదురు. కర్నూలు నెల్లూరు గుంటూరు కృష్ణా గోదావరీ మండలములలో "శ్రీశైలస్య నైరృతి ఆగ్నేయ లేక ఈశాన్య ప్రదేశే" అని కూడ పైదానితోఁ జేర్చి చెప్పుదురు. దీనిని బట్టి మొట్టమొదట ఆర్యు లీ దేశమునకు వచ్చినప్పుడు ఆంధ్ర దేశ మను పేరు వాడుకలో లే దని చెప్పవలసియున్నది.

ఇఁక ఆంధ్రుల భాష విషయమై కొంత వ్రాయవలసియున్నది. ఆంధ్ర దేశమునకు త్రిలింగ దేశ మను పే రున్నట్లు ఆంధ్ర భాషకు త్రిలింగభాష యనియు తెలుఁ గనియు నామాంతరము లని కొందఱి యభిప్రాయము. ఆంధ్రుల భాష విషయమై పాణినిలోను పాతంజలి భాష్యములోను ప్రశంసించిన ట్లొక పాశ్చాత్యపండితుఁడు సందర్భము తెలుపకయే వ్రాసియున్నాఁడు.4 దీనిని బట్టి కాఁబోలు మానవల్లి రామకృష్ణకవి గారు వీరేశలింగము పంతులు గారు మున్నగు పండితులు త్రిలింగభాషాప్రశంస వ్యాకరణభాష్యములో నున్న దని నుడివిరి. ఈ క్రింద వ్రాయఁబోవు రెండు వాక్యములు పాతంజలి భాష్యములోని వని యుదాహరణముగా నియ్యఁబడినవి:

1. త్రిలింగభాషాయాః కో ధాతుః కః ప్రత్యయః కిం ప్రాతిపదిక మితి భగవతా భాష్యకారేణ క్షేపః కృతః.
2. ఏషా త్రిలింగభాషా సంస్కృతభాషా తుల్యేతి ప్రసిద్ధయాఽపూర్వ మేవ ఏకశబ్ద స్సుష్ఠు ప్రయుక్తః స్వర్గలోకే కామధుగ్భవతి.

ఈ వాక్యములు పాతంజలిభాష్యములోనే యున్నయెడల త్రిలింగశబ్దమునకును భాషకును ప్రాచీనత వచ్చితీరవలెను. కాని, తా నెంత వెదకినను వ్యాకరణభాష్యములో నీ వాక్యములు కానరావని కొమఱ్ఱాజు లక్ష్మణరావు గారిదివఱలో నాతో చెప్పియున్నారు. ఇటీవల నే నీ విషయమై ఇంజరము వాస్తవ్యులు జయంతి భగీరథశాస్త్రులవారికి వ్రాయఁగా వారును అదే విధముగ సెలవిచ్చిరి. పై రెండు వాక్యములలో మొదటిది కొంత భాగము సిద్ధాంతకౌముదీ వ్యాఖ్యాన మైన మనోరమ యనెడి గ్రంథమునందుఁ గల దనియు రెండవ దానిలో కొంత భాగము వ్యాకరణభాష్యములో నున్న దనియు ఇందులో నొకటైన త్రిలింగభాషావిషయమై కా దనియు జవాబు వ్రాసిరి. దీనిని బట్టి త్రిలింగశబ్దప్రాచీనతకే లోటు వాటిల్లినది. ఋగ్వేదకాలమున ఆంధ్రుల ప్రశంస యుండుటయు వ్యాకరణభాష్యములో త్రిలింగభాషావిషయిక చర్చ యున్న దనుకొనుటయు ఆంధ్రుల భాష తెలుఁగే యను భ్రమకు కారణము లైనవి. పతంజలి "దక్షిణాపథ" మను శబ్దము నుపయోగించెను. ఇది యాంధ్ర దేశమునకు వర్తించు నని కొందఱి యభిప్రాయము. ఈ శబ్దార్థము మాఱుచుండెను. దక్షిణాపథము మహారాష్ట్ర దేశమునకుఁ గూడ వర్తించును.5

ఆంధ్రుల భాష తెలుఁగు కా దనుటకు మరికొన్ని ప్రబల కారణము లున్నవి. అచ్చతెనుఁగు కేవలము ద్రావిడభాషాసాంప్రదాయముల ననుకరించియున్నది. ఆంధ్రులు వాడుక చేసిన భాషలన్నియు సంస్కృతసాంప్రదాయముల ననుకరించిన ప్రాకృతభాషలే. వారి శాసనము లన్నియు ప్రాకృతభాషలలోనే యున్నవి. ఆంధ్రరాజుల నాణెములు సయితము ఉత్తరహిందూస్థానపు నాణెముల మాదిరిగ చెక్కఁబడినవి. 17-వ యాంధ్రరాజైన హాలుని భార్య కొఱకై వ్రాసిన "బృహత్కథ" యను గ్రంథము పైశాచికభాషలో వ్రాయఁబడెను. ఆంధ్రుల మాతృభాష తెలుఁగే యైనచో వందల కొలఁది సంవత్సరములు ఏకచ్ఛత్రముగ రాజ్యవైభవము ననుభవించిన యాంధ్రరాజులు తమ మాతృభాషలో నొక్కటైనను స్మారక చిహ్నమును నెలకొల్పకుండు రనుట యసంభవము, అవిశ్వసనీయము. ఇట్టి సందర్భములలో ఆంధ్రుల మాతృభాష తెలుఁగు కా దని

(1) Hodgson—Essays Relating to Indian Subjects, Vol. I. (2) Bhandarkar—Bombay Gazetteer, Vol. I, Part II, Page 141. (3) Bhandarkar—Bombay Gazetteer, Vol. I. Part II, Page 136. (4) R. W. Frazer—Literary History of India, Page 306 (5) Bhandarkar—Bombay Gazetteer, Vol. I, Part. II, Page. 133.

చెప్పుట కేవలము పొరపాటని నా యభిప్రాయము.

ఆంధ్రదేశమునకు తెలుఁగు దేశ మనియు ఆంధ్రభాషకు తెలుఁగు భాష యనియు నామాంతరము లెట్లు కలిగెనను విషయమై యిఁక విచారింతము. అరవ భాషలో తెలుఁగునకు "వడుగు" అను పేరు వాడుకలో నున్నది.[1] వడుగనఁగా ఉత్తరమునుండి వచ్చిన వారని యర్థము. కాని, ఇది మొదటినుండియు తెలుఁగున కుపయోగించుట యసంభవము. ఏల యన, ఇప్పుడు "నీలగిరి" కొండలపై నివసించుచున్న "బడుగులవాండ్రు" పూర్వము గుంటూరు జిల్లా నరసరావుపేట నుండి వచ్చిరనుటకు శాసనాధారము లున్నవి.[2] ఇప్పటికిని నెల్లూరుజిల్లా పొదిలె డివిజనులో "బడుగులూ" రను గ్రామము గలదు. కొంతకాలము తరువాత బడుగులవాండ్రు కొండలపైకి తఱుమఁబడి అడవి ప్రదేశములలో నీలగిరులపై వాస మేర్పఱచుకొనిరి. వీ రచ్చట ఉత్తరాదివా రగుటచేత, బడుగుల భాషకు వడుగను పేరు వచ్చియుండును. బడుగుల తరువాత వెళ్లిన తెలుఁగువారు కూడ ఉత్తరాదివారే కనుక తెలుఁగునకు కూడ ఆ పేరే వాడుకలోనికి వచ్చియుండును. అధర్వణాచార్యుఁడు లోనగు నాంధ్రభాషాకోవిదులు తెలుఁగు శబ్దమున కిచ్చిన వ్యుత్పత్తులు (త్రిలింగ; త్రినగ; తెలుఁగు — తేట యైనది, ప్రకాశించునది; తెనుఁగు — తేనెవంటిది) చమత్కారము లైన నైనను పాశ్చాత్యపండితులకు నచ్చలేదు.[3] ఆర్యభాషలయొక్క సంపర్కమువలన తెలుఁగు శబ్దము వాడుకలోనికి వచ్చిన దని తోఁచుచున్నది. ఆర్యులును ఆంధ్రులును రాక మును పీ దేశభాష కేమి పేరుండెనో నిర్ధారణ చేసి చెప్పుటకు వీలు లేదు. తెలుఁగు భాషకు పేరు దేశమునుండి వచ్చిన దని చెప్పవచ్చును. "తెలుఁగునాటివారు" (తెలఘాణ్యులు), "తెలుఁగులు" (తెలగాలు), "తెలుకులవాండ్రు" (తైలవ్యాపారము చేసెడివారు) అను శబ్దములలో తెలుఁగు వాసన పూర్తిగ నున్నది. మహమ్మదీయులు తమ వరంగలు రాజ్యమును "తెలింగాణా" యని పిలిచెడివారు. ఈ శబ్దముయొక్క సంస్కృతరూపమే "తెలఘాణ్య" లని చెప్పవచ్చును. తెలుఁగునా డను పే రెట్లు వచ్చెనో చెప్పవలసి యున్నది. ద్రావిడభాషలలో నా డనఁగా దేశ మని యర్థము. దేశములకు పేర్లు అనేకవిధముల వచ్చును. దేశముయొక్క రూపమును బట్టి గాని (మలయాలం — కొండభూమి, కొడగు — వంకర భూమి) ప్రజలను బట్టి గాని (ముల్కినాడు — తురకల రాజ్యము) భూమియొక్క గుణమును బట్టి గాని (కర్ణాటకము — కారునాడు — నల్ల రేగడ భూమి) పేర్లు కలుగవచ్చును. అట్లె ఆంధ్రులును ఆర్యులును క్రొత్తగా నీ దేశమునకు వచ్చునప్పుడు విస్తారముగ నువ్వుల పంటను జూచి గాని ప్రజలలో ననేకులు తైలవ్యాపారము చేయుచుండుటను జూచి గాని కొంత భాగమునకు "తైలికుల నా" డని పేరు పెట్టియుండవచ్చును. ఆంధ్రు లీ దేశమున ప్రబలిన తరువాత దేశమునకు ఆంధ్రదేశ మను పేరు కూడ వచ్చియుండును. కాని, తెలుఁగు భాష మిక్కిలి మధుర మైనదియు సులభ మైనదియు నగుటచేత ఆంధ్రుల భాషను కూడ కబళించి వారి భాషను నామావశిష్టము చేసినది. మన భాషలోని తద్భవములు చాలవఱకు ప్రాకృతపదములు. అనఁగా ఆంధ్రులనుండి సంగ్రహించినవని చెప్పవచ్చును. తెలుఁగు దేశమునకు వలస వచ్చిన యితర జాతులు తమ మాతృభాషను మఱచి తెలుఁగు నేర్చుకొనెద రనుట యాశ్చర్యము కాదు. తెలుఁగు దేశమునకు వచ్చిన ద్రావిడులు అఱవము మఱచిపోవుటయు ఏ దేశములో నున్నను తెలుఁగువారు తమ మాతృభాషనే యిండ్లలో వాడుకొనుటయు మన కనులార చూచుచున్నాము. కావున, పూర్వపు టాంధ్రులు తమ భాషను వదలి తెలుఁగునే మాతృభాషగా చేసికొని రనుటలో వింత లేదు. ఆంధ్రులు తెలుఁగు భాషకు లిపి నిచ్చియుందురు. ఏల యన, హోనత్సాంగు ఆంధ్రదేశలిపి మధ్యమపరగణాల లిపిని బోలియున్న దని వ్రాసెను. అతని తరువాత వచ్చిన "అల్బరూని" యనెడి యరబ్బీ చరిత్రకారుఁడు ఆంధ్రదేశమునందలి లిపి "ఆంధ్రి" యనియు అది కర్ణాటభాషయొక్క లిపికంటె విలక్షణ మైనట్లును వ్రాసియున్నాఁడు.[5] కాని, తెలుఁగుదేశమునకు ఆంధ్రదేశ మను పేరు త్వరగా వచ్చినను తెలుఁగు భాషకు ఆంధ్రభాష యను పేరు వచ్చుటకు కొంత కాలము పట్టినట్లు తోఁచుచున్నది. ఆంధ్రదేశీయేతరులు రెండు శబ్దముల నొకే యర్థమున వాడినను (అల్బరూని) నన్నయ్యభట్టు సాధ్యమైనంతవఱకు "తెనుఁ" గనియే భాషార్థములో వాడియున్నాఁడు. నన్నయభట్టెక్కడ నయినను భారతములో "ఆంధ్ర" శబ్దము "తెనుఁగు"నకు పర్యాయపదముగ వాడెనేమో పండితులు శోధించుటకు ప్రార్థితులు.

పై చర్చవలన తేలిన సారాంశములు:

(1) ఆంధ్రులు ఉత్తరదేశమునుండి యిచ్చటికి వచ్చి నివాసము లేర్పఱచుకొనిరి.

(2) ఆంధ్రుల మాతృభాష తెలుఁగు కాదు.

(3) ఆంధ్రులు రాక మునుపు ఈ దేశమున కేమి పేరుండెనో నిర్ధారణ చేయుటకు వీలు లేదు.

(4) తెలుఁగు భాషకు దేశమువలన పేరు వచ్చెను.

(5) ఆంధ్రు లిచ్చట ప్రబలిన తరువాత ఆంధ్రదేశ మనియు దానిని బట్టి ఆంధ్రభాష యనియు పేర్లు వచ్చినవి.

ఈ సిద్ధాంతములు తాయి గ్రుద్దినట్లు చెప్పఁదగినవి కావు; బొత్తుగా గాలి ప్రోవును కావు. కావున, ఆంధ్రభాషాభిమానులు చక్కఁగ పరిశీలించి తగిన చర్చ చేయుటకు ప్రార్థితులు.

---

(1) Caldwell—Comparative Grammar of Dravidian Languages, 29. (2) Nellore Inscriptions—Vol. 1, 2, 3, and Caldwell, Comparative Garmmar, 30. (3) Grierson—Linguistic Survery of India, Vol. 4, Page 575. (4) Caldwell—Comparative Grammar—30. (5) Alberuni's India, Vol. I, Chapter. 16.

ఆర్యసేవకశిక్షాలయము *

కోపల్లి హనుమంతరావు పంతులు గారు, ఎమ్. ఏ., బి. ఎల్.

రాజకీయపరిస్థితులు కేవలవిషమము లగుటచే అంతే విశీర్ణమగుచున్న హిందూమహమ్మదీయమతముల సాంఘిక వైజ్ఞానిక సంయోగమును సమూలముగ నాశనము చేయుటకో యన కొన్ని ప్రత్యేకసంఘములు దేశరంగమున నావిర్భవించినవి. వీనిలో నైరోపా యమెరికా ఖండములనుండి దిగిన క్రైస్తవప్రచారకసంఘములను రక్షణసైన్యమును ప్రముఖములు. వీరు తెలిసియో తెలియకో మన యార్థిక రాజ్యాంగ దుస్స్థితిని విద్యావిహీనతను అవకాశముగాఁ గొని, స్వతంత్రాలోచనాపరు లగు పెద్దలనుకాక, విశేషించి పొట్టకూటికై కక్కుఱితిపడు జనసమూహములనే మతాంతరులుగ మార్చుచున్నారు. ఇంతకన్న నక్రమము క్రౌర్యము నుండఁబోదు. వారు కావించునది స్వమతభ్రష్టత మాత్రమే కాదు. సంపూర్ణముగ విజాతీయాచారములను విజాతీయజీవనవిధానములను అవలంబింపఁజేసి హృదయమును విజాతీయముగ నొనర్చి జాతీసౌహార్ద్యము లన్నింటి యెడల విరోధభావమును కల్పించి వారిని స్వజాతిదూరులుగ చేయుచున్నారు. అన్యమతప్రచారముచే స్వమతస్థుల సంఖ్య సన్నగిల్లుమాట యటుండ, వివిధమతములకు నుండెడి పరస్పరసహనము నశించుట కూడ సంభవించును. ఇట్టిచో వివిధజాతులకును భిన్నమతములకును ఒక్క సామాన్యవిజ్ఞానమునందు ఒక్క సామాన్యలక్ష్యమునందు సామరస్యమును సౌందర్యమును సాధించుటయే ప్రధానలక్షణముగాఁ గల భారతజాతీయతయొక్క విశృంఖలవికాసమునకీ ప్రచారకసంఘము లెంతయు హానికరము లనుట నిర్వివాదాంశము.

ప్రచారకవృత్తియే సంఘశాంతికి భంగకర మైనప్పుడు పెద్దలను పిన్నలను వారి దైన్యదౌర్బల్యముల నవకాశముగాఁ గొని వారికి స్వతంత్రాచరణమున కెడమీయక స్వమతభ్రష్టులనుగాఁ జేయుట భారతజాతీయత కెట్టి విఘాతమో యూహించుకొందురుగాక! మఱియు, ఈ ప్రచారకసంఘములు పంచములు మున్నగు హిందూనిమ్నజాతులలోను తమ విద్యాలయవైద్యాలయములందును అవలంబించు పద్ధతులను పరిశీలించినచో వీరు మానవసేవ నెపమున మతప్రచారము కావించుచున్నా రనుట విశదము కాఁగలదు. ఇం దెంతవఱకు వారు సఫలమనోరథు లగుచున్నారో యే ప్రచారకసంఘకార్యములతో నైన పరిచయము గలవారికి తేటతెల్లమే.

ఈ సంఘములవల్ల కలిగెడి దేశానర్థమును గుర్తెఱుంగుటకు వీరి వివిధసంరంభములను గమనించుట యవసరము. ఏ సంఘమునందలి బిడ్డ లా సంఘమున పరంపరాగతముగ వచ్చు విజ్ఞానమున పాల్గొనుచు ఆత్మగౌరవమును అన్యమతగౌరవమును అభ్యసింపఁగలుగుట సర్వసంఘములకును గల ప్రధానస్వత్వము. మతమును మార్చుటే తమ ముఖ్యోద్యమ మగుటచే ప్రచారకసంఘము లీ ప్రధానస్వత్వమునకు కేవలభంగకరము లని వేఱుగ చెప్పనక్కఱ లేదు. వీరి విద్యాలయములలో ననుదినము నుదయప్రార్థనావసరమున హిందూ ముసల్మాను బాలురచేఁ గూడ నిర్బంధించి క్రైస్తవప్రార్థనను చేయించుచుండుట యెఱిఁగియు నీ బడులలోనికి మన బాలకులను పంపుచుండుటను చూడ భారతీయు లెంత బానిస లైనదియు ప్రకటము కాఁగలదు. జాతీయాభిమానలేశము గలవాఁ డెవ్వఁడును ఈ దుస్స్థితికి సిగ్గుచే తల వంచుకొనక పోఁడు.

ఈ విద్యాలయముల మూలమున నెందఱో మతాంతరు లగుట మాత్రమే కాక మఱియొక గొప్ప ముప్పు కూడ వాటిల్లుచున్నది. అపక్వహృదయు లగు బాలురయెదుట దినదినమును జాతీయజీవనాదర్శములను జాతీయవిజ్ఞానమును నిరసించుటచే వారు పరమతస్వీకారము గావించినను మానినను జాతీయవికాసధారను నిలుపుట కత్యావశ్యక మగు ప్రాచీనచరిత్రాగౌరవమును జాతీయభావిభాగ్యవిశ్వాసమును వారి హృదయరంగములనుండి నానాఁట తొలఁగిపోఁగలవు.

ఈ ప్రచారకసంఘముల యాజమాన్యము క్రింద బాలికల కొసంగు శిక్షణము జాతీయవిజ్ఞానవిశుద్ధి కెంతయు ననర్థకముగా నున్నది. ఆర్యుల శిక్షావిధానమున బాలురకంటె బాలికల జీవితము జాతీయసాంప్రదాయములతోను ఆదర్శములతోను నెక్కువ సమ్మిశ్రితమై వత్సరమునందలి వివిధఋతువిశేషములతో విస్తారసంబంధము కలిగియుండును. గృహజీవనమే వారి కొక సంపూర్ణశిక్షావిధానము. ప్రతిమాసమును ప్రతిపండుగయు చిరస్మరణీయము లగు నాదర్శములను చిత్తవికాసప్రదము లగు ప్రవృత్తులను మన బాలికల స్మృతిపథమున పెట్టుచుండును. అట్టి బాలిక లీ క్రైస్తవభావప్రపూరితము లగు పాఠశాలలలో నడుగు వెట్టినంతనే యంతయు విరుద్ధముగా నుండును. దైవానుగ్రహముచే మన గృహసాంప్రదాయముల బలిమి మూలమున నీ శిక్షణము ప్రచారకుల కంతగా కార్యకారి కాకున్నది. కాని, ఇట్టి విజాతీయవిద్యాలయములకు నాలుగు తళుకులను నేర్పుటకై బాలికలను పంపి వారియందలి విశుద్ధము లగు నార్యసుగుణములను రూపుమాప సమకట్టుట ఆహా! ఎంతటి యజ్ఞానము! ఏ మన్న కాలము గడచిన కొలఁదిని సంఘవికాసము నూతనమార్గములఁ ద్రొక్కు కొలఁదిని ఇంతదనుక హిందూగృహలక్ష్మి యవిచ్ఛిన్నముగ కాపాడుకొనుచువచ్చిన ప్రాచీనవిజ్ఞానమును భక్తియుఁ గూడ నిందు మూలమున క్రమముగా నంతరింపఁగలవు. ఇఁక వైద్యాలయములందలి కార్యక్రమమును చూడుఁడు. అజ్ఞాను లగు స్త్రీలును బాలురును రోగపీడితులై యాశ్రయము కోరు తరుణమున ఈ ప్రచారకులు వారి యందుఁ జేరి నెనరు లేక న్యాయము లేక వారి హృదయములను స్వమతనిందాపరమతప్రశంసలచే నెంతయు మలినపఱుపఁ జూచెదరు. ఇయ్యదియే వీ రొసంగు వైద్యసాహాయ్యమునకు మనము పోయవలసిన ధన మగునేని, మనము శక్తియు నారోగ్యమును జ్ఞానమును గోల్పోయినఁ గోల్పోవుదుము కాని, జాతీయవిధ్వంసమునకు మాత్ర మొడిగట్టకున్నఁ జాలును.

హిందూసంఘపటుత్వమును క్షీణింపఁజేయు మూఁడవప్రయత్న మే మనఁగా, పంచము లాదిగాఁ గల నిమ్నజాతులను

* ఇది ఆంధ్రజాతీయవిద్యాపరిషద్యాజమాన్యము క్రింద స్థాపింపఁబడినది.

సంఖ్యాకులను క్రైస్తవమతమున జేర్చుట. ఈ ప్రచారకసంఘము లన్యసంఘమధ్యమున బలవంతముగాఁ జొచ్చి దేశవాటి ద్రవ్యము నవకాశముగాఁ గైకొని యక్రమాక్రమణమునకు సాహసించి హిందూసంఘము స్వీయముగాఁ గావించుకొను పునర్నిర్మాణప్రయత్నమున కడ్డుతగులుట యెంతయు నన్యాయ మని చెప్పక తప్పదు. హిందూసంఘము మతవిశ్వాసములలో సంపూర్ణ మగు వ్యక్తిస్వాతంత్ర్యము నొసంగి భేదభావమున కెంతయో యెడ మిచ్చియుండుటచే హైందవుఁడు క్రైస్తవుఁడుగా మాఱినంత మాత్రమున సంఘగా నైతికనష్టము లేదు. కాని, అన్యసంఘప్రవేశముచే స్వజాతీయ ద్వేషతిరస్కారములు కలుగుచున్నవి. వానిని నిర్మూలించుట కొక్కటియే ప్రతిక్రియ గలదు. ఇయ్యది భారతజాతీయవికాసమునకు నూతనవిషయము కాదు. నూతనమతమును ఐరోపియవేషభాషాభావములనుండి దూరము గావించి యందుపై భారతజాతీయముద్రను వైచుటయే యీ యేకసాధనము. హైందవక్రైస్తవులే యీ యుత్తమకార్యమున కిటీవల పూనుకొనియుండుట యెంతయు సమ్మోదావహము.

మఱియొక ముఖ్య మగు నాతురతాకారణ మే మన, రక్షణసంఘము మున్నగు క్రైస్తవప్రచారకసంఘములు ప్రభుత్వమువారి యాదరసాహాయ్యములతో ఎఱుకలు ఏనాదులు మొదలగు గుంపువాండ్రను మతాంతరులుగ చేయ సమకట్టుచున్నవి. కేవలసేవాపరత్వముచే నైనను శ్వేతక్రైస్తవప్రభుత్వమునకును శ్వేతక్రైస్తవప్రచారకమండలులకును సంయోగ మేర్పడినప్పుడు ప్రచారకులకు విశేషాధికారమును పలుకుబడియు లభించుట సహజము. తోడనే వానిని తమ యుద్యమవ్యాప్తికి ముఖ్యసాధనముగ వాడుట ప్రచారకులకు పరిపాటి యగుచున్నది. యజమానులకు గుంపులపై ననుమానము మెండు. ఉభయులకును గల సాంఘికభేదము విశేషము. ఇట్టిచో నీ కార్యనిర్వహణమున నెన్నియో చిక్కు లేర్పడుట సహజము. వీనిని పరిష్కరించుట కత్యంతసులభమార్గముగ క్రూరదండనమును మాత్రమే వారు ప్రయోగించుచున్నారు. యజమానులకును గుంపులకును వలయునంత యన్యోన్యపరిచయము లేకుండుటచే వారిని సంస్కరించుట కెంతటి సౌకర్యము లున్నను నిష్ప్రయోజకములై ప్రచారకనివేశములయందలి గుంపువాండ్ర జీవనము జైలులోని జీవనముకంటెను నికృష్ట మగుచున్నది. శిక్షణమునందు దయావాత్సల్యములకును నీతికిని ముఖ్యస్థాన మొసంగఁబడిన పట్టులనే సంస్కరణమున కెక్కుడు సౌకర్య ముండును. అట్టి యుత్కృష్టకార్యమును విజాతీయప్రచారకులకన్న స్వజాతీయులే వారి యంతర్జీవనాభ్యాసములను బాగుగా గుర్తెఱుంగఁగలుగుటచే సులభముగను ప్రశస్తతరముగను నిర్వర్తింపఁజాలుదురు. దొరతనమువారీ సత్యమును గమనించి గుంపువాండ్రను సంస్కరించుటకై ముందంజె వేయు నే స్వదేశీయసంఘమున కైనను సమానావకాశములను సాహాయ్యమును తప్పక యొసంగుట విధాయకధర్మము.

స్వాయంరక్షణార్థ మగు నీ సూక్ష్మకార్యమును సాధించుటకై యీ విశాలహిందూసంఘమునం దెచ్చటనేని యొక్క స్వల్పప్రయత్నమైనను జరగియుండుట గానము. సర్వబలసంపన్న మగు శత్రువర్గము మన దుర్గద్వారములనే ముట్టడించి కఠోరాఘాతములు వైచుచుండఁగా మనము శతశతాబ్దులనుండియు చేతఁగానివారివలె చేతులు నలుపుకొనుచు కూరుచున్నారము. నేఁడొక ప్రక్క క్రైస్తవప్రచారకసంఘములు మన సంఘమధ్యమున ప్రవేశించి లక్షల కొలంది సమూహములను నిరాఘాటవృత్తితో మతాంతరులుగ చేయుచుండ, మఱియొక ప్రక్క రక్షణసంఘమువారు మూఢమానవవర్గములను స్వాధీన మొనర్చుకొని వారిని గాకున్న మానె వారి బిడ్డల నైనను తప్పక క్రైస్తవులనుగా చేయుటకు వలయు సదుపాయములను పన్నుచున్నారు. హిందూసంఘరక్షణార్థము కల్పించిన యాచారవిధులలో విజాతీయుల బారినుండి సంఘమును రక్షించుటకై తోడ్పడఁగల నియమము లేవియు కానరాకుండుట నిక్కముగా సంతాపకరము. మన మెంతయో స్వధర్మపరాయణుల మయ్యును మన సంఘమి ట్లనుదినమును సంఖ్యాసత్త్వములయందు శుష్కించుచు వినాశోన్ముఖ మగుచుండ నుదాసీనముగా నెంత కాలము సహింపఁగలము?

ఇప్పుడు మనలను చుట్టుముట్టుచున్న యపాయమును గుర్తెఱింగిన మాత్రమున చాలదు. హిందూమతము జీవింపఁదలఁచినచో ముందునకు విజృంభించి వచ్చుచున్న వైరివర్గము నెదుర్కొని స్వశక్తిప్రకటనమును స్వమతవ్యాపనమును గావింపఁగడంగుట యత్యావశ్యకము. అనఁగా హిందూమతముయొక్క పూర్వపు సాత్త్వికభావమును మార్చి నూతనబలోత్సాహములను గూర్చి ప్రపంచమునందలి యితరవిజ్ఞానములకంటె దానికిఁ గల ప్రత్యేకతను మహోత్కృష్టతను చాటవలసియున్నది. హిందూమతముకంటె హీనము లగు నన్యమతములలో ముఖ్యముగా పొడకట్టు స్వమతప్రచారకోత్సాహమును హిందూజాతిలోఁ గూడ చొన్పి హిందూవిజ్ఞానముయొక్క యాధిక్యమును ప్రచురించుట యావశ్యకము.

నేఁటి హిందూప్రచారకుఁడు కేవలము మతోపదేశముతో మాత్రము కూరుచుండరాదు. అతఁడు మానవజీవితమునకు సంబంధించిన ప్రతి యుద్యమమునందును పారమార్థికభావమును చొప్పించుచు నవీనసంస్థలను ప్రాచీనార్యవిజ్ఞానమునందలి యాముష్మికచింతచే నూతనప్రాణితముగ నొనర్పవలెను. ఇందుకై యతఁడు స్వసంఘమునందలి వివిధాచారప్రతిష్ఠాపనలయొక్క పరమార్థమును గ్రహించుటే కాక ప్రస్తుతసాంఘికావశ్యకతలఁ గూడ గుర్తెఱిఁగియుండవలెను. అతఁడు జాతీయశక్తి యేయే రూపములతో నభివ్యక్త మైనదియు నవీనభావములు జాతీయహృదయమున నెట్లు సంలగ్నము లగునదియు గ్రహించియుండవలెను. ప్రస్తుతకల్లోలస్థితియం దతఁడు తన చిత్తమును పరిశుద్ధముగ నుంచుకొనుచు జాతీయజీవనమునకు భంగము కలుగు చోటుల నెల్ల తన వ్యక్తిత్వమును కాపాడుకొనుటకు శక్తుఁడై యుండవలెను.

ఇందుచే నతఁడు వివిధమహావిజ్ఞానములకును గల మతనైతికవిభేదములను గూర్చియే కాక జాతీయజీవనవిధానము సాంఘికాచారములు గృహనిర్మాణము మున్నగు విషయములను గూర్చి కూడ విస్పష్టజ్ఞానమును కలిగియుండవలెను. అతఁడు జాతీయజీవనసమ్మేళనమున కంతరాయముగ నుండు ప్రాచీనదురాచారములను గాని నవీనదురభ్యాసములను గాని ధైర్యముతో నున్మూలించుటకు వెనుదీయరాదు. అతఁడు వ్యవసాయమునకు గ్రామములకు సంబంధించిన యార్థికవిషయముల నెల్ల గ్రహించి పంచాయతీ పరపతి సంఘములను నెలకొల్పుచు తన్మూలమున ప్రజాసామాన్యమునందు మునుపటి పరస్పరసాహాయ్యవిశ్వాసములను పెంపొందింపవలెను. అతఁడు నవీన పరిపాలనప్రకారముచేతను నవీన శాసనపద్ధతిచేతను మలినము లైన గ్రామపురజీవనములను పరిశుభ్రపఱచి హిందూసంఘము తన కట్టడి ప్రకారము పూర్వమువలె స్వపరిపాలనము కావించుకొనుటకై తోడ్పడవలెను. అతఁడు హిందూజీవితమునకు పూర్వశాంతిని— ఐహికవిషయములయెడ నాశను తగ్గించి యాముష్మికకాంక్షను—

ప్రతిష్ఠింపవలెను. అతండీ తీరున నూతనశరములతో నిండిన శరాసనంబును ధరించి నూతనాయోధనగానమును సలుపుచు వజ్రహృదయముతో నిర్భయముగా శంకాతంకములు లేక సంహారమునకు వెలుపల నిర్మాణమునకు హస్తములు సాచుచు ప్రాచీనకాలపు బౌద్ధభిక్షుక యువకునివలె జాతీయజీవనమున నల్లకల్లోలముగా నున్న నానాభిన్న శక్తులను నైక్యము చేయుటకై దేశరంగమున దుముకంగల ప్రచారక వీరుండై ప్రకాశింపవలెను.

అట్టి ప్రచారకశిక్షణము జాతీయవిద్యయందు ముఖ్యాంగమై యుండవలెను. హిందూసంఘమున కిట్టి కార్యము నూతనము కాదు. హరికథకుండే పురాణగాథనో కైకొని నవజనితమున కనుకూలించు లాగున మార్చి శ్రోతలకు భక్తిజ్ఞానములను ప్రబోధించుట మన మెఱింగినదియే. తంబుర మీటుచు పెనవీరచరిత్రగానముచే తద్దయు వేడిమి పుట్టించెడి తందానపాటగాండింకను ప్రజాసామాన్యము నుద్బోధించుచునే యున్నాఁడు. మఱియు, బొమ్మలాటగాండ్రును మాలదాసరులును తమ ప్రదర్శనములచే సంఘముయొక్క మూలమూలలను విజ్ఞానవ్యాప్తికై సహాయపడుచున్నారు. వీరి నందఱిని సుశిక్షితులను గావించి జాతీయపునర్నిర్మాణమునకు సాధనములుగా నుపయోగించినచో నెంతయో ప్రయోజనకరముగ నుండఁగలదు. ఇందఱికిని తోడుగా, దేశకాలపరిస్థితులను బాగుగ గ్రహించి అపాయములను ఆవశ్యకములను లెస్సగా గుర్తెఱిఁగిన విశాలభావులగు జాతీయప్రచారకులను సన్నద్ధము చేయుట యెంతయు నావశ్యకము. ఇందునకు కొంత సంస్కృతపరిచయ ముండి ఆంగ్లభాషలో సామాన్యజ్ఞానము గలిగి కొంత కాలము ప్రచారకవృత్తియందు శిక్ష వడసిన యువకు లుండుట యావశ్యకము. ఈ కార్యమునకు స్కూలు ఫైనలు ఇంటర్మీడియేటు పరీక్షలలో తప్పి పనిపాటులు లేక కూరుచున్న విద్యార్థు లెందఱో ముందంజె వేయఁగలరు. వీరికి సంస్కృతాంధ్ర సాహిత్యములును ఇంచుక తర్కమానసికశాస్త్రములును హిందూ వేదాంతము ననుసరించిన వివిధమతపరిజ్ఞానమును వక్తృత్వమును గానమును హరికథాకీర్తనమును గ్రామజీవనమునకు సంబంధించు నార్థిక విశేషములును గఱపవలసియుండును.

ఇట్టి విద్యాలయమును నెలకొల్పుటకు ఆంధ్రజాతీయవిద్యాపరిషత్తునకు సంకల్పము గలదు. ఇయ్యది బహుశః కృష్ణాతీరమునందలి గుంటూరు జిల్లాలోని కృష్ణా కెనాల్ జంక్షనునకు ఎక్కిలి దాపున నున్న తాడేపల్లివద్ద స్థాపితము కావచ్చును. ఈ విద్యాలయము ఆంధ్రదేశమునందలి పురాతనపుణ్యక్షేత్రములలో నొకటియగు మంగళగిరికి అనతిదూరమునందే యుండును. ప్రాంతమున పుణ్యతరంగిణి యగు కృష్ణవేణియు నెదురుగా విజయవాడ దుర్గమువీఁది కనకదుర్గాలయమును కలిగి యీ ప్రదేశము దర్శనసుందరమై యనేక ప్రాచీనపవిత్రగాథలను స్మరణకు తెచ్చుచుండును. స్థలమునకును విద్యాలయపోషణమునకును వలయు కర్చుల నీ క్రింద నించుమించుగ తెలుపుచున్నారము.

స్థాపనవ్యయము

	రూపాయిలు
౧౦౦ ఎకరముల భూమి	౫౦,౦౦౦
విద్యార్థులకు గురువులకు వసతిగృహములు	౪౦,౦౦౦
గ్రంథాగారము	౫,౦౦౦
సామానులు	౫,౦౦౦
మొత్తము	౧౦౦,౦౦౦

వత్సరవ్యయము

సాహిత్యబోధకు సంస్కృతపండితుఁడు	నెలకు	౫౦
తర్కవేదాంతవిద్వాంసుఁడు	,,	౫౦
ఆంధ్రసాహిత్యపండితుఁడు	,,	౪౦
పౌరస్వత్వ (సివిక్సు) ఆర్థికశాస్త్రవేత్త	,,	౬౦
తర్కమనశ్శాస్త్రములు వివిధమతములు బోధించు నుపాధ్యాయుడు	,,	౬౦
సంగీతోపాధ్యాయుఁడు	,,	౫౦
గుమాస్తా, మానేజరు	,,	౪౦
ముగ్గురు తోఁటమాలీలు	,,	౩౦
ఇద్దఱు వంటవాండ్రు	,,	౩౦
ఇద్దఱు బంట్రోతులు	,,	౧౫
విద్యార్థి వేతనములు, నెలకు రూ ౧౦. చొప్పున ౨౪ రు విద్యార్థులకు	,,	౨౪౦
నెలకు మొత్తము		౬౬౫

సంవత్సరమునకు కర్చు	౮,౦౦౦
,, రాబడి	౨,౦౦౦
పోఁగా కావలసినది	౬,౦౦౦
ఈ యాదాయము వచ్చుటకు నూటికి ౬ చొప్పున వడ్డీ యిచ్చెడి కో-ఆపరేటీవు బ్యాంకిలో నిలువ చేయవలసిన సొమ్ము	౧౦౦,౦౦౦

మొత్తము వ్యయము

అనఁగా, కావలసిన మొత్తము	౨౦౦,౦౦౦

ఈ ద్రవ్య మంతయు జాతీయాభ్యుదయమునకు ముఖ్యావసరముల నెఱింగిన యుదారులగు ప్రజలనుండియే రావలసియున్న దని వేఱుగా వ్రాయ నక్కఱ లేదు. ఆంధ్రదేశ మిదివఱకు జాతీయవిద్యయెడల చూపిన సానుభూతిని సౌహార్దమును తలంచిన, విజయ భారతమున గమ్యస్థానము చేరునందాక వలయునప్పు డెల్ల నాంధ్రులు సంపూర్ణహృదయముతో తోడ్పడఁగలరన్న దృఢవిశ్వాసము మాకుఁ గలదు.

విరాళములు కోపల్లి హనుమంతరావు పంతులు గారి పేర పంపిన వందనములతో స్వీకరింపబడును.

రాగిడబ్బు

తాపీ ధర్మారావు గారు, బి. ఏ.

నా పుట్టువు నా పెంపును
నో పాఠకులార! యెదుట నుంచెద; రసముల్
గాపాడుచుఁ బఠియింపుఁడు
నా పే రొక "రాగిడబ్బు" నమ్మఁడు; సెలవా? 1

తే. నాదు చరితంబు వ్రాసెద మీ దయ యని
చదువువారల కొక నమస్కార మిడెదఁ;
జదువనట్టివారికో? — నమస్కారమె కద;
వింత యనినఁ బ్రయుక్తార్థభేదమందు. 2

ఆ. ఒక్క వస్తు విచట నొప్పును గొప్పదై
యదియె కాంచు నచట నధికదైన్య;
మీ ప్రయోగభేద మింపుగా నా చరి
తంబునందుఁ గాంచఁదగును వినుఁడు. 3

తే. స్వల్పజీవిత మగుట నర్థాంతరంబు
పద్యములఁ దోఁప నీ రీతి వ్రాసినాఁడఁ
జదువువారల కెంతైన సంతసంబు
గలిగినం జాలు పదివేలు గంటి శ్రమకు. 4

వ. ఇంక నేను బ్రహ్మవరప్రసాది నయి ననుఁ గనిన తల్లియం దుద్భ
వించిన తెఱం గెట్లం టేని: 5

ఉ. ఉన్నతిఁ గోలుపోయి, యెటనో యొక మూలను లోఁ గృశించి, తా
నెన్నియొ, పాట్లు పొంది,మరి యెన్నియొ కాఁకలఁ జెంది, పల్చనై
కన్నది నాదు తల్లి! స్వసుఖమ్ముల నెమ్మెయి వ మ్మొనర్చెనో
చిన్ని నిసుంగుఁ గాంచ! నెటు సెల్లును తల్లి ఋణంబు దీర్పఁగాన్?

వ. అంత విధివశంబునం దల్లి గతింప నా సుఖనివాసంబునం దుండం
జాలక యాత్మభారంబున, 7

ఉ. తల్లిని నన్నుఁ గాంచ బెడిదం బగు కష్టము లందినట్టి యా
తల్లిని బుగ్గి సేసి, తల దాఁచుకొనం దగు తావు లేక, నా
యుల్లమునం దలంచితి బహుశ్రమలం బ్రదుకంగవచ్చు; నే
నల్ల కదించి చెంబు గొని యాచన కేఁగుటో, వంట పాత్రలం
దెల్లపు డుండి మాడుటయొ, యిండ్లకు నీళుల మోయుటోక్కొ నా
వల్ల మరేమి కాఁగలదు బాపురె! రేపటినుండి; యూహకే
చిల్లులు వోవు మానస మిదీ! పితృహీనుల దేమి జన్మమా! 8

తే. అంచు నొక కొట్టు మూల దుఃఖించుచుండ
నొక్క ధన్యుఁడు ననుఁ గొని, ప్రక్క నున్న
యొక్క యక్షరశాలలో నొప్పఁజెప్పి
తనదు దారిని బోయె నాతని నెఱుంగ. 9

చ. అలవియె శాల నా జనుల నందఱి వర్ణన సేయ! నొక్క చే
పలికెద, నెంత మె ద్దటకు వచ్చిన నింతట నాలు గక్కరాల్
గలుగఁగఁ జేసి తోలుదురు. కాంచిరి యేమొ మహేంద్రవైభవం
బల జను; లట్లుగాక యెటు లబ్బును విద్యయు ద్రవ్య మెక్కటన్?

తే. అట్టి శాలను నాకు నా ల్గక్కరంబు
లబ్బె ననుటకు సంతోష మగును గాని,
శిక్షఁ దలఁచిన నిప్పును చెమట పుట్టు
నెక్కడని తోఁప ముక్కలు నెక్కి వైచి,
యే గతిని లోప ముండిన సాఁగఁదీసి,
పట్టి పటకార్ల నెత్తిని గొట్టి తట్టి,
పలుకు మనినంత కం గని పలుకునట్లు
చేసి విడిచెద, రది వారి శిక్ష తెఱఁగు;
అటుల గాకున్న బ్బనే యక్షరములు? 11

శా. అబ్బె న్నాల్గయి దక్కరా లిఁకను నే హాయి న్మనన్వచ్చు నే
యిబ్బంది ల్గనకుండ నంచు మది నూహింపంగ, నొక్కింత లోఁ
దబ్బిబ్బై యొక విప్ర నింటి కరుగన్ నం దోలి రే మందు? నా!
సుబ్బం జెల్లదు కోర్కు లన్నరు! లదే యున్నాఁడు తత్కర్త పైన్.

వ. అట్టుల నా యక్కరంబుల మూలంబున స్వాతంత్ర్యంబుం గోలు
పోయి నే నేఁగిన బ్రాహ్మణుం డెట్టిఁ డనిన: 13

క. వారుని వర్ణింపఁగ నే
నేర నతని దొక విచిత్రనీతి గలదు; తా
నేరికి నొక తృణ మీయఁడు;
కోరఁడు తన కొక్క సుఖము; గూర్చు ధనంబున్. 14

ఉ. ఒక పని చేయఁగాఁ బనుపఁ దూరక గుడ్డలఁ గట్టి యూపి రిం
చుక సలుపంగనీయ కొకచో ననుఁ బెట్టి బిగించు వాఁకిలిన్;
పకపక నవ్వె నన్నుఁ గని; పాపము! చచ్చెడి వేళఁ గూడ నూ
రక కరమందు నన్నుఁ గొని ప్రాణముఁ బాసెను: లోభి చావిదే.

ఉ. లోభి గతింప నొక్క త్రుటిలోపల నన్ను వెలార్చి తత్సుతుం
డీ భవనంబుఁ బాపె నొక హీనకులాంగన సేవ సేయ, నా
హా! భగవంతు సృష్టిఁ గన నచ్చెరు వౌఁ గద! ముద్దు కింతయా?
లోభి సమస్తభాగ్యములు లోకుల పాలను టిద్దియే కదా. 16

తే. తనువు మఱవఁ ద్రాగి దాసి నన్ దోలెను
కల్లు నమ్మువాని కడకు మనఁగ;
నిట్టు లుండుఁ గాదె యెప్పుడు స్వాతంత్ర్య
హీనవరుని బ్రదుకు మానహాని. 17

వ. ఇంక నా పాటు లే మని వర్ణింపఁజాలుదును? 18

సీ. సారాయి కంపుగ గ్లాసము ల్పోయించి
కూర్చుండియుంటి నేఁ గొన్నినాళ్లు,
చింతపందున మేను చిక్కి రూపం బెల్ల
మన్నుగా నుంటి నేఁ గొన్నినాళ్లు,
బెల్లంబు మోయుచు నల్ల పీపలు గుట్టి
కొట్టుల నుంటి నేఁ గొన్నినాళ్లు,
సమురలోఁ బడి శరీరము స్పృశింపఁగరాక
ఖిన్నుఁడ నుంటి నేఁ గొన్నినాళ్లు,
అదియు నిదియును నన నేల యంతెకాని
వస్తువులఁ గూడఁ బడియుంటి వాసి దఱఁగి,
యెందు నుండిన ననుభవం బింత లేదు;
దర్వి కాంచునే రుచుల చందంబు లిలను! 19

తే. ఇన్ని కష్టంబు లందుచున్నను, నడుమ
నడుమ నొక కొన్ని సౌఖ్యముల్ వడయుచుంటి.
ధనికపుత్రుల ప్రాపున మనుటచేత
సుఖము దుఃఖంబు మాఱిన చోద్య మేమి?
మెత్తనగు పాత్రికలఁ బండి మెలఁగియుంటి,
మోదకంబుల రుచు లంది మురిసియుంటి,
నత్తరువు లంది పరిమళం బరయుచుంటి,
చిత్రములఁ గాంచి సౌఖ్యంబుఁ జెందుచుంటి,
హృద్యగానంబులను బ్రమోదించియుంటి,
నిన్నియా యంచు మీరు నన్నెంచఁబోకుఁ,
డింద్రియంబుల కోరిక లెపుడు దఱుఁగు?
ప్రభుల దయ యున్నఁ గొఱఁతలు పాసి చనవె? 20

ఉ. ఇన్నిటఁ గంటి నంచు వచియించుచు నుంటిని సిగ్గు లేక, నే
మున్నొనె యొక్క పేద నడుమున్ గడు భక్తిని బట్టి పట్టి చే
సన్న మెలంగియుంటి నను జ్ఞాపక మైనను లేకపోయె, నా!
యెన్నఁడు బన్నముల్ దలఁచునే నరుఁ డెంచునుగాక ప్రజ్ఞలన్.

చ. అది యొక వింతె? యొక్క సమయంబున నే నొక కల్లుముచ్చుతో
మది చెడిపోవ బాట నడుమం బడి పొర్లుచునుండ మార్గుల్
పదపరితాడనంబులఁ గలంచిన దే మఱవంగఁజాలితిన్
బ్రదుకఁగలండె యెందు నవమానము నెంచెడి గర్వి యుర్వరన్?

మ. అతిదుష్టాత్ములఁ గూడి, క్రౌర్యముల నెన్నైన దంగం జేయుచున్
వెత యొక్కింతయుఁ గాంచలేక వ్యసనప్రీతాత్ముల న్మంటి, సం
గతు లిం కేటికి? చెట్ట నాఁ బరఁగు నే కార్యంబును న్మానలే;
దతిదోషాస్పద మీఁగఁజాలు నెటు భ్రష్టాత్ముండు సంపర్కమున్?

ఆ. దైన్యవృత్తి నింక దైవంబె దిక్కంచు
నేమి సేయ ననుచు నేడ్చుచుండ
బాలకులకు దైవవశమున వశమైతి
నంత "చింత పాసె హాయి బ్రదుకు
జీవుఁడా" యటంచు చింతించుచున్న నన్
పట్టి కొట్టె నొకఁడు పండ్లు దేర;
మరల నొకనిఁ జేర మఱియేదొ తెప్పింపఁ
ద్రిప్పి చంపి; నిదియె తెఱఁగు నాకు.
చెప్ప నేల యొకఁడు సిగరెట్టు దెమ్మంచు
పొడుము దెమ్మటంచు విడె మటంచు
పెద్ద వస్తువులను, జిఱుదిండికొఱకు నం
బట్టి తోలుచుండి; రిట్టి గతియె
యొక్కచోట గడియ యుండ నోఁచఁగలేదు
హాయి గలదె సేవకాళికెచట? 24

క. ఇంక, పరతంత్రజీవన
సంకటములు దెలుపవలెనె? చాలవె? బలమున్
బింకము చెడు జీవన మా
తంకంబుల నింపుఁ దొలఁగు ధైర్యం బవలన్. 25

శా. అంతం గొన్ని దినంబు లేఁగఁ దొలిఁ బుణ్యం బేమి నేఁ జేసి నా
స్వాంతంబందున నీశు నిల్పితినొ? తన్వంగీలలామం బొక
ర్తెంతే సంతస మొప్ప నన్నుఁ గొని, నా కే కార్య మిం పానొ యన్
చింతం దాల్చెను. స్త్రీలు గారె కరుణాసింధుల్ మనం బున్నచోన్.

వ. ఇంతలో మన దేశం బున్న తెఱం గెఱుంగందలంచితేని, 27

చ. నదువరి సావధానము! విశాలయశోరమణీయపూర్వసం
పదఁ దులఁదూఁగుచుండు మన భారతమాత యి దేల యిప్పు డా
పదల మునింగి, దుష్టపరివర్తన నుంట? తదార్తిఁ బాపి స
మ్ముద మొదవంగఁ జేయ మనమున్ ధనమున్ సుఖమున్ దృణంబుగా
మదిఁ దలపోసి, సేవలను మాతృభువిం దనియించు బుద్ధి పో
లదె? యని యుత్తమోత్తము లలంతి చలంబున స్వీయచింతలన్
మొదలు దెగంగఁగోసి, యశముం గనుచుండు నమోఘభాగ్య మా
నద నగుటం గుతూహల మనంతముగాఁ బ్రజలందుఁ బర్వఁ, దాం
మది మొద లాత్మదేశమునకై పలు సేవలు సేయఁగాఁ బరం
గుదు; రదె పో! మహాత్ముల యకుంఠితవర్తన ప్రోత్సహింపఁ గే?

గీ. అట్టు లుత్సాహసంపూరితాత్ములైన
కొంద ఱొకనాఁడు నాబోఁటు లెందునైన
దేశమాతను సేవింపఁ దీరు గలిగి
యున్నచోఁ గూర్చు నూహ మా యూరు చేరి,
యత్నములు సేయ, నప్పటినట్టి కాంత
వారి సముఖంబు నల్లన చేరె; వారు
"భారతీయులార! వే రండు, వే రండు
మాతృసేవ కిదియె మంచి సమయ;
మిన్నినాళ్లు మనకు నెన్నియో విధముల
మేలు సేసినట్టి మెలఁతమిన్న
పుట్టి యెఱుఁగనట్టి చెట్టలఁ గాంచుచు
మిగుల దైన్యవృత్తి వగచుచున్న
దిట్టియెడలఁ గాక యెప్పుడు కొమరులఁ
గనిన ఫలము గాంచుఁ గన్నతల్లి;

అంతియే కాదు మన దేహ మంత యెవరి;
దిన్ని నాళులు మన మారగించుచున్న
వస్తుసముదాయ మెవరిది; బ్రదుకు సర్వ
మెవరి; దట్టి భారతభూమి యెగ్గు లంద
నాదు దేశంబునకు సేవ నా విధి యన
కుండు నే యొక్కఁడును బాలిశుండు దక్క;
తనకుఁ గల్గిన సర్వంబుఁ దల్లి దనుచుఁ
దలఁపఁడే యొక్కఁడును వట్టి తులువ తక్క;
రెండు దేహంబులం దున్న కండ బలిమి
వశమునం దున్న ద్రవ్యంబు భరతమాతృ
దివ్యసేవకై యర్పింపఁ దెగువ కలిగి
కంకణము గట్టుఁ డింక నే శంక వల ద
టంచు మాతృసేవైకపరాత్ము లగుచు
శ్రోతలకుఁ గూడ కుతుక ముద్భూత మైన
తెఱఁగునం జెప్ప వేవేగ తెరవమిన్న
నన్ను పా మ్మంచుఁ దోలె ప్రసన్నమతిని;
కాంత యెటు లోర్చునో వియోగంబు నెఱుఁగ;
జననభూమికి స్వర్గంబు సాల దనెడి
తలఁపు గలవారి కిది యద్భుతంబు గాదు
స్వీయచింతల దేశంబు వృద్ధి యగు నె! 29

వ. ఈ వియోగంబున కెంతయో చింతించి యీడిగిలంబడి యా యరం
ప్రవేశించినంత నాహా! యే మని వ్రాయఁజాలుదును! 30

ఉ. ఉండదు నీచసేవ, యిట నుండదు దుర్భరపాలనాభయం,
బుండదు దోషవర్తనము, నుండ దిఁ కే వ్యసనంబు, నింతయే
నుండదు సత్యవృత్తి కదు, రుండదు చిత్తమునందు వ్యాకులం,
బుండ దిఁ కెట్టి పాపము నోహో!యిఁక జన్మము ధన్యమే కదా!

వ. అని రోదసీకుహరం బెల్ల నిండినట్లు లోపలినుండి యొక్క గంభీర
మనోహరస్వనంబు వీనులం జొచ్చి మానసంబు నానందంబునఁ
దేల్చివైచుచుండె. 32

క. సాయంవర్షానంతర
గేయమహాప్రకృతిసదృశకిల్బిషదూర
స్థాయంబై చిత్తం బిదె
హాయిం గను చల్లనగుచు నాడెదుఁ గంటే.

ఉ. కాన, మహాత్ములార! ధనికస్థితులార! గృహస్థులార! యెం
దైనను మాదృశుల్ తమ కటాక్షముల న్మనియున్న, సర్వస
మ్మానితవృత్తి నీ భరతమాతకు సేవ యొనర్పఁ బంచి, దే
శానకు మీకు మాకును యశం బెసఁగంగ, మదీయు లెల్లరున్
పూని స్వదేశవృత్తు లన ముద్దులు గుల్క మెలంగనిండు, సం
ధానము సేయుఁ డాగతము, ధర్మ మవశ్యము సేయుఁ డింతియే
కాని, మహార్తితో చెనఁటి కార్యములం బడి పోర్ల నీకుఁ, డా
హీనపథంబు లెల్ల నశియింపఁగఁ జేయుఁడు, దేశసేవయుం
దే నడిపింపుఁడీ మము, పయిన్ మము బోంట్లు లోసంగు మేలు చే
నూనుఁడు, గొప్ప కాదు; కృత మారక విస్మరియించి నారకా
నూనవిశేషఘోరగతి నొందఁ గృతఘ్నులమై చెలంగ మా
చే నది గాదు, మీరు నిది చిత్తములందునఁ బాదుకొల్ప మీ
కౌను జయంబు విశ్వమున ఖ్యాతి గడింతురు. నమ్ముఁడయ్య; యిం
కేను సమాప్తి చేసెద మదీయచరిత్రము, వ్రోసి లొగ్గుచున్. 34

కవిత్వము

గడ్డము కొండారెడ్డి గారు


భావబంధురంబు భవ్యంబు నైన స
త్కవిత రక్త యైన కాంత రీతి
నలరఁజేయు; కడు ప్రయాసతో నయ్యది
లబ్ధ యైన నిష్ఫలంబ చూవె. 1

ఆ. యతుల ప్రాసములను నతికిన నగునె స
త్కావ్య మది రసప్రధాన మగుట
జీవరహిత మైన కేవలదేహంబు
గాంచ సంతసంబు కల్గు నొక్కొ? 2

క. తన మాత్మ కానఁ గావ్యా
భ్యాసమ్మునఁ దొలుత నేర్వవలయుఁ గవులకున్
రసపోషణ ముచితక్రియ
రసప్రధానములు కావ్యరాజము లగుటన్. 3

క. వినువారుఁ జదువువారును
గనిన ట్లానంద మొందఁగల రే కావ్యం
బును పఠియించిన నద్దా
నిని రసమయ మని యటంద్రు నెమ్మి దలిర్పన్. 4

ఆ. వివిధవర్ణములను వేర్వేఱ నుచితప్ర
కారమునను జిత్రకారుఁ డెట్లు
చేర్చి భావములను జిత్రించు నట్లు స
త్కవియుఁ దెల్పుఁ బదవితానమునను. 5



నగాసు పునాటమ్లర్లు



చిలుముపట్టనిది మాచుటకు వెండివలె నుండును. 5 సంవత్సరములు గారంటీ.

1 సైజు గ్లాసు	2	8	0
2 సైజు ,,	1	12	0
3 సైజు ,,	1	8	0
4 సైజు ,,	0	14	0

పిల్లలాడుకొనుటకు

౩౨ యిత్తడి వినోదములు

పెద్దసైజుది రూ. 3- 8-0
చిన్నసైజుది రూ. 1-12-0

క్యాటలాగులు హాజరులో లేవు తయారులో వున్నవి.

గణేశలాల్ అండు సన్సు,

(24) 65, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

ఎల్. ఎన్. ఎస్. రామస్వామయ్యర్, లక్ష్మణయ్యర్.

మధుర, కాశీ చీరలు, బట్టలవర్తకులు

నెం 80 నయనప్పనాయకన్ వీధి పి. టి. మద్రాసు.

తంతి:—మ్యారిగోల్డు, మదరాసు.

చెన్నపురియందు ఆదినుండి ఉన్న దుకాణము. చీరలకు నగిషీపని లత అల్లికమున్నగునవి అతిసుందరముగ జేయబడును.

పలువిధముల చీరలు వివిధరంగులు కలవియు గొప్ప పట్టు తీగలతోను బంగారు వెండి జల్తారుతో అల్లబడినట్టియు లతమున్నగు పనితనముతో గూడుకొన్నవి దొరకును.

మా ప్రదర్శనపు గదుల నొకసారి చూచిన మీకే నమ్మకము కలుగును.

బైట ఊరి ఆర్డరులు వెంటనే అమలు జరుపబడును.

ఒకమారు ప్రయత్నించిన సదా వాడగలరు.

L. N. S. RAMASWAMY IYER LAKSHUMANA IYER

Madura and Benares Cloth Merchants

No. 80 Nyniappa Naick Street, P. T. Madras

THE OLDEST FIRM IN MADRAS.

Embroidery a Speciality

Stock Sarees of all descriptions, in variegated colours, rich in embroidery, spun of thick silk and best French gold threads.

AN INSPECTION AT OUR SHOW ROOM WILL CONVINCE YOU.

Moffusil orders promptly executed.

Try once and use always.

TELEGRAMS:—"MARIGOLD" (25)

స్వదేశసంస్థానములు — హైందవరాజ్యాంగపరిణామము

[illegible] గోవిందరాజులు గారు, బి. ఏ.

పందొమ్మిది వందల పదునొకొండవ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారము హిందూదేశముయొక్క వైశాల్యము 17 లక్షల 73 వేల చదరపు మైళ్లు, జనసంఖ్య 31 కోట్ల 5 లక్షలు. ప్రపంచ మంతటియొక్కయు జనసంఖ్యలో నిది యైదవ వంతని పరిగణింపఁబడినది. కాని, ఇది యంతయు బ్రిటీషు ప్రభుత్వము క్రిందనే లేదు. ఇందులో సుమారు 6 లక్షల 75 వేల చదరపు మైళ్ల విస్తీర్ణమును సుమారు 7 కోట్ల జనసంఖ్యయుఁ గల దేశము "నేటివ్ స్టేట్సు" అనఁబడు స్వదేశసంస్థానముల పరిపాలన క్రింద నున్నది. హిందూదేశ మంతటియొక్కయు వైశాల్యములో మూఁడవ వంతుకంటె నధికముగా నున్నట్టియు మొత్తపు జనసంఖ్యలో సుమారు నాల్గవ వంతు గలిగినట్టియు ఈ ప్రదేశము హిందూదేశపు ముఖ్యభాగములలో నొకటిగా పరిగణింపఁబడవలెననుట ప్రత్యక్షమే. కాని, హిందూదేశపు రాజ్యాంగమునందు గొప్ప మార్పులు కలుగవలసిన సమయ మాసన్నమైనను, కొలఁది దినములలో హిందూదేశకార్యదర్శిగారు మార్పులను ప్రచురింపఁబోవుచున్నను, ఆ పరిణామమునందు స్వదేశసంస్థానము లెట్టి యవస్థ నొందవలసినదియు ననేకు లాలోచించునట్లు గానరాదు. అవి చెందవలసిన మార్పులను నిర్ణయించుటకు ముందు వాని పూర్వచరిత్రను ప్రస్తుతస్థితిని పరిశీలించుట యావశ్యకము గావున, వానిని గూర్చి ఈ క్రింద సూక్ష్మముగా వ్రాయఁబూనితిని.

పూర్వచరిత్ర

పదునెనిమిదవ శతాబ్ది యారంభమున మొగలాయి సామ్రాజ్యము నాశన మొందినతోడనే హిందూదేశమునం దంతట ననేక రాజులు తలలెత్తిరి. అదివఱకు మొగలాయి చక్రవర్తికి కప్పము కట్టుచుండిన సామంతరాజులు అప్పుడు స్వతంత్రరాజులైరి. మొగలాయి చక్రవర్తిచే నియమితులై అతని నామమున అధికారము చెలాయించుచుండిన యుద్యోగస్థులును గవర్నరులును అప్పటినుండియు తమతమ భాగములయందు సంపూర్ణాధికారముతో రాజ్యము చేయఁబూనిరి. ఇటు లెటు చూచినను చిన్నచిన్న రాజ్యము లనేకము లుండెడివి. దక్షిణమున హైదరాబాదును, పశ్చిమమున మహారాష్ట్ర రాజ్యములును, ఉత్తరమున ఔదును సిక్కు రాజ్యములును, తూర్పు మూర్షిదాబాదును, రాజపుత్రస్థానమున జయపూర్ ఝూడ్‌పూర్ మొదలగు సంస్థానములును అప్పుడు తయారైనవానిలోనివే. కాని, ఈ రాజ్యస్థాపనమువలన దేశమునందు మాత్రము శాంతి లేకుండెను. ఈ రాజ్యముల కొండొంటితో నైకమత్యము లేకుండుటయే గాక, ప్రతిదానియందును విప్లవములును అల్లరులును తఱచుగా జరుగుచుండెను. ఇవి యిట్లుండఁ, ఇంగ్లీషువారును ఫ్రెంచివారును ఇతరఖండమందలి యితరదేశవాసులును అప్పటిచ్చటి వర్తకస్థానముల నేర్పఱచుకొని రేవులలో వర్తకము చేయుచుండిరి. కాలముగడచు కొలఁది వీ రెవరును రాజ్యము నాక్రమించుకొని ప్రభుత్వము చేయవలె ననెడి యుద్దేశము కలిగియుండలేదు. రాజ్యస్థాపన కాశము కలదనియు దానికి సాధనము దేశీయరాజ్యములయొక్క విప్లవములలోను అల్లరులలోను జోక్యము కలిగించుకొనుటయే యని గ్రహించుటకు ఫ్రెంచి గవర్నరగు డూప్లే మొదటివాఁడు. అతఁడు గవర్నరుగా నీ దేశమునకు వచ్చినప్పటినుండియు ఆ యుపాయ మవలంబింపఁబడెను. అంతటితో అదివఱకు స్వదేశరాజ్య కల్లోలములందు సంబంధము కలిగించుకొనకుండ నెమ్మదిగా వర్తకము చేసికొనుచుండిన యితరదేశములవారును ఆత్మసంరక్షణకైనను వానిలో కలుగక తీరినది కాదు. 1748-వ సంవత్సరమున దక్కనున కంతటికిని సుబేదారుగా నుండిన అసఫ్ జా మరణించిన పిమ్మట ఆ పదవికై యతని కుమారుఁడగు నాజరు జంగును మనుమఁడగు ముజఫర్ జంగును పోరాడుచుండిరి. దక్కనులో నొక భాగముగా నుండిన కర్ణాటక రాజ్యమునందును అటులే ఛందా సాహెబునకును మహమ్మదాలీకిని కలహము సంభవించెను. ఫ్రెంచివారు ముజఫర్ జంగు ఛందా సాహెబుల పక్ష మూనిరి. రెండవ పక్షమువారు ఇంగ్లీషువారి సహాయ మపేక్షించిరి. ఇంగ్లీషువారు సహాయము చేయుటకే గాక తమ వ్యాపారసంరక్షణమునకై వారి పక్ష మవలంబింపవలసివచ్చెను. ఏల యనఁగా, ఫ్రెంచివారి సహాయమున ముజఫర్ జంగు ఛందాసాహెబులు గెలువఁగలుగుదురేని (ఇంగ్లీషువారు రెండవ పక్షమువారికి సహాయము చేయకుండినను వారు గెలిచియుండెదరనుట నిశ్చయమే), ఫ్రెంచివారు రాజ్యమును హిందూదేశమున స్థాపించుటయే కాక తక్కిన యైరోపీయులను దేశమునుండి వెడలఁగొట్టియుందురు. ఈ దెబ్బలాట 1760-వ సంవత్సరముతో కొంతవఱకు అంతము నొందెను. నైజాము ఫ్రెంచివారిని తన రాష్ట్రమున చేరనీయకుండుట కంగీకరించెను. మహమ్మదాలీ కర్ణాటక నవాబాయెను కాని, అతఁడు కంపెనీ యొద్ద పుచ్చుకొనిన యప్పును తీర్చికొనలేక కొన్ని జిల్లాలను కిచ్చివేసెను. ఫ్రెంచివారికి సైన్యసాహాయ్యమునకై నైజాము వలన ఇయ్యఁబడిన యుత్తరసర్కారులను బ్రిటిషువా రాక్రమించుకొనిరి. దీనికి కారణము లేకపోలేదు. 1757-వ సంవత్సరమున బెంగాలున కంతటికిని నవాబగు సురాజద్దౌలా కంపెనీవారి వర్తకస్థానమగు కలకత్తాను దోచుకొని, అక్కడ నుండిన యింగ్లీషు

చేపలను చిన్న కొట్టులో వైచునట్లు వారి సంరక్షణమునకు కారకుం డయెను. చెన్నపట్టణమునుండి కలకత్తాకు పోవు దారిలో నున్న ఉత్తరసర్కారులను తమ యధికారము క్రింద నుంచుకొనుటకై ఫ్రెంచి వారు ... కలహములు ... నదియు, ... స్థలము లేక ... రెండవ ... పంపబడినప్పు డిచటను టంకము లేకుండు ... కంపెనీ యధికారులు ... ఉత్తరసర్కారుల నాక్రమించుకొనవలసివచ్చెను. 1757-వ సంవత్సరమున సురాజుద్దౌలావలన బాధ కలిగినప్పటినుండి బెంగాలు విషయములం దింగ్లీషువారు సంబంధము కలుగఁజేసికొను చుండిరి. 1757-వ సంవత్సరమున ప్లాసీయుద్ధ మనంతరము సురాజుద్దౌలాను నవాబుగా తీసివేసి, అతని స్థానమున అతని మేనల్లుఁ డగు మీర్ జాఫర్‌ను పట్టాభిషిక్తునిఁ జేసిరి. సురాజుద్దౌలా కలిగించిన ... మునకై తా నిచ్చెద నని వాగ్దానము చేసిన సొమ్ము నాతఁ డియ్యఁ జాలకుండుటచే ... తుదకు డచ్చివారితో కలసి ఇంగ్లీషువారిని దేశమునుండి వెడలఁ గొట్టుటకు కుట్ర పన్నుటవలన, మీర్ జాఫర్ కూడ పదభ్రష్టుఁ డయెను. అతని వెనుక వచ్చిన మీర్ ఖాసిమువలన కూడ లాభము లేకపోయెను. బాకీ లెప్పటివలెనే యుండెను. కంపెనీ నౌకరుల కును మీర్ ఖాసిమునకును వైమనస్యములు పెరుఁగుచుండెను. తుదకు మీర్ ఖాసిము పాట్నాయందలి యింగ్లీషువారి నందఱిని ఖైదుచేసి చంపించి దేశము వదలి ఔడ్ నవాబునొద్దకు పాఱిపోయెను. తిరిగి వచ్చి మీర్ జాఫరు మరి రెం డేండ్లపాటు బెంగాలుపై రాజ్యము చేసి చనిపోయెను. తుదకు 1765-వ సంవత్సరమున క్లయివు కంపెనీవారి తరఫున ఢిల్లీ బాదుషాయొద్ద బెంగాలు బీహారు రాష్ట్రములపై "దివానీ" అధికారమును పుచ్చుకొనెను.

ఇట్లు, ఇంగ్లీషువారీ దేశమున ప్రవేశించినది మొదలు పదునెనిమిదవ శతాబ్ది మధ్యభాగమువఱకును జరిగిన కాలమును, వారి కప్పటి దేశరాజులకును గలిగిన సంబంధముల నాలోచించునపుడు, మొదటి దశ క్రింద మనము పరిగణింపవచ్చును. ఈ యుగ మారంభించిన ఇంగ్లీషువారు వర్తకులుగా నున్నను, యుగాంత మగు సరికి రాజులతో పాటు రాజులై హిందూదేశమునందలి కొన్ని భాగముల పరిపాలన చేయుచుండిరి. ఈ నడిమి కాలములో ఆత్మసంరక్షణముకొఱకు దేశీయరాజుల కలహములలో జోక్యము కలుగఁ జేసికొనుచు, ఇఁకముందు తమకును తమ వర్తకమునకును హాని కలుగకుండుటకై క్రమక్రమముగా అక్కడక్కడ రాజ్యము నాక్రమించుకొనుచుండిరి. అప్పటి దేశస్థితిని బట్టి అది వారికి తప్పినది కాదని పైని నిరూపించియుంటిని. వర్తకులుగా నుండినవారు స్వదేశరాజులతో సమానులైన రాజు లెట్లయినదియు కూడ చూపియుంటిని. ఇఁకముందు తక్కిన రాజుల నందఱిని తమ కెట్లు లోఁబఱచుకొనిరో చూపఁ బ్రయత్నించెద.

ఈ స్వదేశరాజులకును ఇంగ్లీషువారికిని ఏయే కాలములం దెట్టి సంబంధము లుండెడివో యాలోచించునపుడు, 1798నుండి 1805 వఱకు నున్న వెల్లస్లీ గారి ప్రభుత్వకాలమును వదలివేసితిమేని, 1757-వ సంవత్సరమునుండి 1813 వఱకును గల కాలము రెండవ దశగా కాన వచ్చును. ఈ కాలమునం దింగ్లీషువారు తా మిదివఱ కార్జించిన రాజ్యముతో సంతుష్టులై, తమ ప్రక్క నున్న దేశము లెంత యల్లకల్లోలముగ నున్నను, ఇతరరాజులు తమ సాహాయ్యమును కోరినను వారిని సామంతరాజులుగా నుండుట కంగీకరించినను కూడ, వారితో నెట్టి సంపర్కమును కలిగించుకొన మని శపథము పట్టిరి. వెల్లస్లీ గారు మాత్ర మీ పద్ధతి ప్రకారము నడచుకొనలేదు. వా రితర రాజులకు సైన్యసాహాయ్యము నొసంగుట కంగీకరించి వారివలన దాని కగు కర్చులను పుచ్చుకొనుట కారంభించిరి. ఇది రెండు విధముల ఇంగ్లీషువారికి లాభకారిగా నుండెను. స్వదేశరాజుల క్రింద సైన్యము లున్నపు డెల్లను, వారి సైన్యము నెవరిమీఁద నుపయోగింతురో యను భయ ముండెను. కాని, ఈ పద్ధతివలన వారి రాష్ట్రములను కాపాడుకొనుటకు కావలసిన సైన్యమును వారికొఱకు బ్రిటిషువారే జాగ్రత్తపెట్టుటవలన, అప్పటినుండియు ఈ భయము లేకుండెను. ఇది మొదటి లాభము. రెండవ లాభము బ్రిటిషువారి యధికారము క్రింద నున్న సైన్యము హెచ్చుగుట యే. పేరునకు స్వదేశరాజ్యముల సంరక్షణమునకై యుంచఁబడిన సైన్యమైనను, బ్రిటిషువారి యధికారము క్రింద నుండుటచే నీ సైన్యము వారి యుపయోగములకు కూడ పనికివచ్చుచుండెను. కాని, దాని కగు ఖర్చు మాత్రము స్వదేశపు రాజులె భరించుచుండిరి. ఈ పద్ధతి వెల్లస్లీగారి యధికారకాల మగు 7 సంవత్సరములలోనే యవలంబింపఁబడెను. వారి తరువాతను 1813-వ సంవత్సరమునకు ముందును వచ్చిన ముగ్గురు గవర్నరు జనరలులును వెల్లస్లీ గారికంటె ముందు వచ్చినవారి పద్ధతినే యవలంబించిరి. ఈ పద్ధతికి లీవార్నరు గారు "ది పాలిసీ ఆఫ్ ది రింగు ఫెన్సు" అని నామకరణ మొనర్చిరి. "ది పాలిసీ ఆఫ్ ది రింగు ఫెన్సు" అనఁగా, తమ రాజ్యము చుట్టును దడి కట్టుకొని దానిని దాటివెళ్లక దాని మధ్యముననె కూర్చుండిన నెటు లుండునో, అట్లే బహిఃప్రపంచముతో నెట్టి సంబంధమును లేకుండ నుండుట యని యర్థము. ఈ పద్ధతి ప్రకారము ఇతరరాజులతో నే సంబంధమును లేక తమ రాజ్యముమీఁది కెవరైన దండు వెడలినప్పుడు మాత్రము యుద్ధము చేయుచువచ్చినయెడల, హిందూదేశమునందలి రాజ్యములు వానిలో నవి పోట్లాడి గొప్ప రాజ్యములు చిన్నవానిని దిగమ్రింగు ననియు, తుదకై రాజు రాజ్యములు మాత్రము మిగులు ననియు, అవి యప్పుడు పోరాడుట మాని మైత్రి కలిగి నడచుకొను ననియు, ఆ కాలము వచ్చునప్పు డింగ్లీషువా రా రాజ్యములతో స్నేహము చేయవచ్చు ననియు అప్పటి యాంగ్లేయాధికారులు నమ్ముచుండిరి. తమ రాజ్యాభివృద్ధి పొందవలె నని వీరు కోరలేదు. దేశమునందలి రాజ్యము లన్నిటికంటె కూడ ఇంగ్లీషువారు గొప్ప యధికారమును కలిగియుండవలె నని వీరు వాంఛింపలేదు. వీ రవలంబించిన పద్ధతిని "లెట్ అలోన్" పద్ధతి యని కూడ నందురు. 'లెట్ అలోన్' పద్ధతి యనఁగా, "స్వదేశరాజ్యములను వానిలో నవి పోరాడనిమ్ము, మన మా జోలికి పోవద్దు. వాని కర్మము వానిది, మన కర్మము మనది."

యనుటయే. ఈ పద్ధతికి చరిత్రమునుండి యనేకనిదర్శనము లియ్య వచ్చును. 1764-వ సంవత్సరము బక్సారు యుద్ధమున ఔడ్ నవాబ్ పూర్తిగా నోడిపోయినను అతని రాజ్యము నింగ్లీషువారు కలుపుకొనక తిరిగి అతని కిచ్చివేసిరి. రోహిలా యుద్ధ మనంతరము కూడ అప్పటి గవర్నరు జనర లగు వారన్ హేస్టింగ్సు గారు రోహిల్ఖండమును ఔడ్ వజీరు గారి కిచ్చివేసిరి. మొదటి మరాటా యుద్ధమువలన జేసిన్ ఇంగ్లీషువారి వశ మైనను సంధిసమయమున వారు దానిని వదలుకొనిరి. నాల్గవ మైసూరు యుద్ధమున టిప్పు సుల్తాను పూర్తిగా నోడిపోయినను, ఇంగ్లీషువారా రాజ్యమును కలుపుకొనుటకు బదులుగా కొంత భాగమును తమకు సాహాయ్య మొనరించిన నైజామునకును మహారాష్ట్రులకును ఇచ్చి తక్కిన భాగమును పూర్వము మైసూరు పరిపాలించిన హిందూరాజకుటుంబములోనివాని కొకని కుచితముగా నిచ్చివేసిరి.

కాని, ఈ కాలమున నింగ్లీషువారు రాజ్యమును సంపాదింపక పోయినను ఇతరరాజులతో సంబంధము లేకుండ కాలక్షేపము చేయుట మాత్రము వారికి సాధ్యము కాలేదు. బెంగాలులోని ఇంగ్లీషువారి రాజ్యముపై దండెత్తుట కెవరికిని సాధ్యముగా నుండలేదనుట నిజమే. ఏల యనఁగా, బెంగాలుమీఁదికి దండెత్తువా రందఱును ఔడ్ మీఁదుగా వెళ్లవలసియుండుటచేత బ్రిటిషు రాజ్యమున ప్రవేశింపక ముందు ఔడ్ నవాబుతో యుద్ధము చేసి అతని నోడింపవలసియుండెను. ఆ నవాబే దండెత్తునేమో యను భయ ముండుటకు అతని కధికముగా ధనమును సైన్యమును లేకుండెను. కావున, బెంగాలు స్థితిని బట్టి యాలోచించినచో ఈ పద్ధతి సాధ్యముగా కనఁబడును. కాని, చెన్నరాజధానియొక్క స్థితి యిట్లుండలేదు. ఇతరరాజులవలని భయ మధికముగా నుండెను. దీని కనేకకారణములు కలవు. దక్షిణదేశమును పరిపాలించుచున్న మహారాష్ట్రులును హైదరాబాదు నైజాము గారును మైసూరు సుల్తాను గారును ఔడ్ నవాబు గారివలెఁ గాక యధికబలవంతులుగా నుండిరి. బెంగాలునకు ఔడ్ రాజ్యమువలె చెన్నరాజధానిపై పరరాజుల దండయాత్రల కాటంకము కల్పించు రాజ్యము లేవియు లేకుండెను. ఇంతియ గాక, ఫ్రెంచివారు కొన్నాళ్లు నైజాము గారితోను మరి కొంత కాలము మైసూరు సుల్తాను గారితోను కుట్రలు పన్నుచు, ఇంగ్లీషువారిపైకి వారిని పురికొల్పుచుండిరి. ఈ కారణము లన్నిటివలనను, తమ కెంత యిష్టము లేకపోయినను, ఈ కాలమున నింగ్లీషువారికి యుద్ధములు తప్పినవి కావు. ఇదియును గాక, అప్పటి యాంగ్లేయాధికారులు నమ్మినట్లు శాశ్వత మైనవియు మాటిమాటికి చీలిజగడములు లేనివియు స్వస్థత గల పరిపాలనములు కలవియు నగు రాజ్యములు స్థాపింపఁబడుట కవకాశములు లేవనుటకు పంజాబును హిందూదేశపు మధ్యప్రదేశములను నిదర్శనములుగా చూపవచ్చును. పంజాబు రంజితు సింగధికారము క్రింద నెమ్మదిగ నున్నను, అతని తరువాత పెద్దపెద్ద యల్లరులకు లోనై ఇరుగుపొరుగుల నున్న రాజ్యములకు కూడ మిక్కిలి యిబ్బందులు కలుగఁజేసెను. మధ్యమహిందూదేశమునందు పిండారీ దండులు నివాస మేర్పఱచుకొని ఆ దేశమునే గాక ప్రక్క నున్న బ్రిటిషు రాజ్యమును కూడ కొల్లగొట్టుచు ఆంగ్లేయసైన్యము వచ్చిన వెంటనే తిరిగి తమ స్వస్థానములకు పోవుచుండెను. మధ్యమహిందూదేశమునందలి యే రాజులును వారిని శిక్షించుటకు ప్రయత్నము చేసియుండలేదు. ఇంగ్లీషువారా రాజులతో కలిసినఁ గాని వారిని తమకు లోఁబఱచుకొనియుండినఁ గాని ఈ యల్లరులు జరిగియుండెడివి కావు. ఇంతియ గాక, మహారాష్ట్రరాజు లందఱును కూడ పేష్వా గారి నాయకత్వము క్రింద బయలుదేఱి బొంబాయి రాజధానియందలి బ్రిటిషు సైన్యమును నాశన మొనరింపఁ బ్రయత్నించిరి. ఇంకొక ప్రక్క రాజపుత్రస్థానమునందలి సంస్థానాధీశు లందఱును తమ శత్రువుల వలని యనేకబాధల నోర్వలేక బ్రిటిషువారి సాహాయ్యమును కోరిరి గాని, మా కితరులతో నెట్టి సంబంధమును అక్కఱ లే దని భీష్మించిన యాంగ్లేయాధికారులు వారికి సాహాయ్యము చేయక, వారి కృతజ్ఞతను మైత్రిని సంపాదించు నవకాశమును గోల్పోయిరి.

ఇటు లనేకవిధముల ఆ కాలపు ఆంగ్లేయాధికారులు స్వదేశ సంస్థానముల పట్ల అవలంబించిన పద్ధతి యసందర్భములతో నిండియుండెను. దీనిని మొట్టమొదట కనిపట్టినయతఁడు వెలస్లీ. అతఁడు గవర్నరు జనరలుగా నుండిన కాలమునందు దేశీయరాజులతో "సబ్సిడియరీ అలయన్సెస్" అను సంధులను చేసియుండెను. వానిని గుఱించి పైని వ్రాసియుంటిని. వాని యుద్దేశము స్పష్టమే. దేశీయ ప్రభుత్వములలో నొక సాధారణమైనదిగా నుండుటకు బదులుగా, ఇంగ్లీషు ప్రభుత్వమును వానిలో నెల్ల ముఖ్యమైనదిగా చేయుటకు వెలస్లీ ప్రయత్నించెను. కాని, అతని మార్గము అతని తరువాత వచ్చిన ముగ్గురు గవర్నరు జనరలులకును యుక్తమైనదిగా తోఁచలేదు. 1813-వ సంవత్సరము తర్వాత మాత్ర మది పూర్ణముగా నంగీకృత మయ్యెను.

1813-వ సంవత్సరమునుండి 1857-వ సంవత్సరమువఱకు ఇంగ్లీషువారికిని స్వదేశరాజ్యములకును కలిగిన సంబంధములను చరిత్రలోని మూఁడవ యధ్యాయముగా మనము భావింపవచ్చును. ఇంతకు ముందటి దశలోని "నన్ను ముట్టకు" పద్ధతి యిప్పుడు పూర్తిగా వదలివేయఁబడెను. అవకాశము దొరకినతోడనే ఆంగ్లేయాధికారులు స్వదేశరాజు లందఱితోను ఒడంబడికలు వ్రాసికొనఁజొచ్చిరి. ఈ యొడంబడికలను మనము పరిశీలించితిమేని ఇంగ్లీషువారికిని స్వదేశ రాజులకును ఈ కాలమునం దుండిన సంబంధముయొక్క నిజస్వభావము బయలుపడఁగలదు. ఈ కాలపు గవర్నరు జనరలులకు వెలస్లీ కొంతవఱకు మార్గదర్శకుఁ డనుట నిశ్చయమే కాని, కొన్ని విధముల ఈ కాలపు టొడంబడికలు వెలస్లీ వ్రాయించినవాని కంటె కూడ నింగ్లీషువారి యధికారము నెచ్చుచేసె నని చెప్పవచ్చును. వెలస్లీ గారు అల్వారు సంస్థానముతో చేసికొనిన యొడంబడికను హేస్టింగ్సు ప్రభువు ఉదయపూరు సంస్థానముతో చేసికొనిన యొడంబడికతో పోల్చి చూచినయెడల ఈ భేదము స్పష్టము కాఁగలదు. మొదటిదానిలో అల్వారు సంస్థానాధీశుఁడు ఇతరులతో తన కేమైన కలహము లున్నచో ఇంగ్లీషువారికి తెలియఁజేసిన పిమ్మట

వారా తగవ్రుకు యుక్తమగు రీతిని పరిష్కరింపలేనియెడల తాను వారి సాహాయ్యమును గోరవచ్చు ననియు, ఇంగ్లీషువారి స్నేహితులును వారి స్నేహితులుగను వారి శత్రువులను తన శత్రువులుగను భావింపవలె ననియు, సంస్థానసంరక్షణమునకు ఇంగ్లీషువారు సైన్యము నుంచినందులకు అందుల కగు కర్చుల క్రింద అతడు కొంత ధనము నియ్యవలె ననియు వ్రాయబడియుండెను. ఇతరసంస్థానములతోను విదేశములతోను అతడు పూర్తిగా సంబంధమును వదలుకొనవలె నని దీనిలో నేమియు వ్రాయబడలేదు. తన క్రింద నున్న సైన్యమును సంస్థానాధిపతి హెచ్చుచేయరాదనియు వ్రాయబడలేదు. ఉదయపూరుతో హేస్టింగ్సు చేసిన యొడంబడికలో ఇతరసంస్థానములతోను విదేశములతోను సంస్థానాధిపతి ఎట్టి సంబంధమును కలిగించుకొనగూడ దనియు, తప్పక ఇంగ్లీషువారతని దేశమును కాపాడెద రనియు, అతఁ డెవరితోను కయ్యములు తేగూడ దనియు, ఇతరులతో నేదైన కలహము లున్నయెడల ఇంగ్లీషువారి ద్వారానే యవి పోగొట్టుకొనవలె ననియు, తక్కిన సంస్థానపరిపాలనములో ఇంగ్లీషువారెట్టి జోక్యమును పుచ్చుకొన రనియు వ్రాయబడియుండెను. సైన్యమును సంస్థానాధీశు లుంచుకొనుటను గూర్చి ఇక్కడ నేమియు వ్రాయబడకపోయినను, 1857-వ సంవత్సరమునకు ముందే సంస్థానాధీశులు బ్రిటిషువారి యనుజ్ఞ లేకుండ స్వతంత్రముగా సైన్యము లుంచుకొనగూడ దని యంగీకరింపబడెను. వెల్లస్లీ గారు ఇంగ్లీషు ప్రభుత్వము తక్కిన ప్రభుత్వములతో సమాన మైన దని యొప్పుకొనుచు, దానిని వాని యన్నిటిలోను అధికబలవంత మైనదిగను మొదటిదిగను చేయ బ్రయత్నించిరి. 1813 నుండి 1857 వఱకు వచ్చిన గవర్నరు జనరలులు తక్కిన రాజ్యములను ముఖ్యవిషయములలో బ్రిటిషువారి యధికారము క్రిందికి తెచ్చుటకు ప్రయత్నించిరి. వానిలో వానికి సంబంధములు లేకుండఁ జేసిరి. వానికి సైన్యముల నుంచుకొనెడి యధికారమును విదేశములకు రాయబారుల నంపు నధికారమును తీసివైచిరి. కాని, ఇతరవిషయములలో వానికి సంపూర్ణస్వాతంత్ర్యమును వదలివేసిరి. ఈ పద్ధతివలన దేశమునకు చాల మేళ్లు కలిగినవి. క్రమక్రమముగా దేశమునందలి రాజు లందఱును ఇంగ్లీషువారికి కప్పము కట్టుటకును సైన్యముల నుంచుకొనకుండుటకును ఇతరరాజులతో సంబంధములను వదలుకొనుటకును ఒప్పుకొనుటవలన, అప్పటినుండియు ఈ రాజులవల్ల దేశశాంతి కెట్టి యపాయమును వాటిల్లలేదు. కాని, ఈ కాలమునందు స్వదేశసంస్థానముల క్రింద నున్న ప్రదేశము కొంత ఇంగ్లీషువారిచే నాక్రమించుకొనఁబడెను. డాల్హౌసీ ప్రభువు పరిపాలనకాలమున సతారాయు నాగపూరును, ఔరసులు లేకపోవుటచే, బ్రిటిషు రాజ్యములో కలుపుకొనఁబడెను. మరికొన్ని, ఔడ్ సంస్థానమువలె, తమ రాజుల యరాజకకృత్యములకై తీసికొనఁబడెను. స్వదేశరాజులతో ఇంగ్లీషువారీ కాలమున వ్రాసికొనిన యొడంబడికల ప్రకారము, సైన్యవిషయమునను ఇతరరాజులతోడి సంబంధముల విషయమునను ఈ రాజుల కధికారము తీసివేయఁబడినను, స్వసంస్థానపరిపాలనమందు మాత్రము వానికి సంపూర్ణ మైన స్వాతంత్ర్యము వదలివేయఁబడెను. కాని, ఈరాజులు ప్రజల నమితముగ బాధపెట్టుచుండిరి. ప్రజలస్థితిని ఆలోచించి ఇంగ్లీషువారట్టి రాజులను పదభ్రష్టులఁ జేసి తామా రాజ్యముల పాలనము పూనుకొనుటే భావ్యముగా నుండెను. ఇది తప్ప మరొక మార్గము లేకుండెను. ఈ పద్ధతికి అనేక నిదర్శనము లియ్యవచ్చును. 1835-వ సంవత్సరమున ఇందూరు మహారాజు హరిరావు గారి మీఁద వారి ప్రజలు తిరుగఁబడి వారి భవనమునందు వారిని ముట్టడించిరి. వారు వెంటనే గవర్నరు జనరలు గారిని సాహాయ్యము పంపు మని ప్రార్థించిరి. కాని, ఆ గవర్నరు జనరలు గారు తామట్టి విషయములలో జోక్యము కలిగించుకొన మని ప్రత్యుత్తర మంపిరి. అటులే 1853-వ సంవత్సరమున బహావల్పూరు సంస్థానాధీశుఁ డగు సాదత్ ఖానుపై ననేకులు కుట్ర పన్ని అతనిని రాజ్యమునుండి తొలఁగించుటకు ప్రయత్నించుచుండఁగా, అతఁడు బ్రిటిషువారి సాహాయ్యమును గోరెను. పంజాబు లెఫ్టినెంటు గవర్నరుగా నుండిన లారెన్సు అట్టి సాహాయ్యమును పంపుట యుక్త మని వ్రాసియుండినను గవర్నరు జనర లగు డాల్హౌసీ ప్రభు వందున కంగీకరింపలేదు.

కాని, 1857-వ సంవత్సర మనంతరము ఈ పద్ధతి పోయెను. స్వదేశసంస్థానాధీశులు కోరునప్పుడెల్ల సాహాయ్యమును పంపుటకు బ్రిటిషువా రంగీకరించిరి. ఈ నూతనపద్ధతి ప్రకారము, 1890-వ సంవత్సరమున కాంబే నవాబు జఫర్ ఆలీ ఖాన్ సాహెబు గారు తమ పట్టణము నుండి ఆయుధపాణు లగు మూకలచే తఱుమఁబడినపుడు వారికి బ్రిటీషు గవర్నమెంటు సాహాయ్య మొనర్చిరి. ఇదియే గాక, ఏ సంస్థానముయొక్కయైనను పరిపాలనము బాగుగా లేనియెడల పూర్వమువలె "ఏ మైనను సరే" యని యూరకుండి మితి మీఱినపుడు సంస్థానమును తమ ప్రభుత్వములో కలుపుకొనుటకు బదులుగా, 1857-వ సంవత్సరమునకు పిమ్మట అట్టి సంస్థానములను కొంత కాలమువఱకు తాము పరిపాలించి పిదప సంస్థానాధీశుల కప్పఁజెప్పు నాచారమును బ్రిటిషువా రవలంబించిరి. బరోడా సంస్థాన మిటులే కొంత కాల మింగ్లీషువారి ప్రభుత్వము క్రింద నుండి తిరిగి ఇప్పటి మహారాజు గారి కిచ్చివేయఁబడెను. ఇంకొక విధమునఁ గూడ ఈ కాలమునందు మార్పు గానవచ్చును. 1857-వ సంవత్సరమునకు ముందువలెఁ గాక, ప్రతి సంస్థానాధీశునకును పుత్రులు లేకపోయినను పెంచుకొనుటకును తన రాజ్యమును దత్తపుత్రుని కిచ్చివేయుటకును అధికార మీయఁబడెను. అన్నిటికంటె కూడ మన మధికముగా గమనింపవలసిన దొకటి యున్నది. బ్రిటిషు గవర్నమెంటునకును స్వదేశరాజులకును ఒండొరులపై పూర్వ ముండిన యవిశ్వాసములు పూర్తిగా సమసిపోయినవి. ఉభయులకును లాభకారిగా నుండునట్లు అన్ని సంగతులను పరిష్కరించుకొనవలె ననెడి యుద్దేశ మెల్లెడలను గానవచ్చుచున్నది. రైల్వేల విషయమునను, నల్లమందు దొంగతనముగా తయారు చేయువారిని శిక్షించుటయందును, ఎగుమతులమీఁదను దిగుమతులమీఁదను పన్నులు విధించుటలోను, దోషస్థులను పట్టుకొనుటయందును ఒకరి కొకరు సాహాయ్యము చేసికొనుచు అందఱి కంగీకార మగునట్లు ఒడంబడికలను వ్రాసికొను

చున్నారు. స్వదేశరాజులు కూడ తమ కృతజ్ఞతను కనఁబఱచుటకై సామ్రాజ్యరక్షణమునకు "ఇంపీరియల్ సర్వీస్ ట్రూప్సు" అనఁబడు సైన్యములను తమ సొంత కర్చుతో పోషించుచున్నారు. ఇంతవఱకు కాలపరిస్థితులను బట్టి ఇంగ్లీషువారికిని స్వదేశసంస్థానములకును గల సంబంధము లెట్లు మాఱుచువచ్చెనో కనఁబఱచియుంటిని. వాని ప్రస్తుతస్థితిని గూర్చి యిఁక వ్రాసెదను.

ప్రస్తుతస్థితి

ప్రస్తుతము హిందూదేశమున సుమారు 675 స్వదేశసంస్థానములు కలవు. ఇవి బ్రిటిషు రాజ్యమునుండి వేఱుచేయింపుగా లేవు. బ్రిటిషురాజ్యమధ్యముననే యున్నవి. వీనిలో నివసించు ప్రజలు బ్రిటిషు ఇండియా ప్రజలవలెనే హిందూమహమ్మదీయమతములకు చెందినవారు. వారివలెనే హిందీ బెంగాలీ తెలుఁగు గుజరాతీ మొదలగు దేశభాషలను మాటలాడువారు. ఆచారవ్యవహారములయందు కూడ వారికిని మనకును ఎట్టి భేదములును లేవు. ఇంత యేల? ప్రమాదవశమున వేర్వేఱు ప్రభుత్వముల క్రిందకు వచ్చుట తటస్థించినను, ఇతరవిషయము లన్నిటియందును వారును మనమును నొకటే. ప్రభుత్వముల సంగతి విచారించునపుడు, ఈ 675 సంస్థానములు నొక్క మాదిరిగానే యున్న వని తలఁచుట పొరపాటు. 83 వేల చదరపు మైళ్ల వైశాల్యమును 134 లక్షల జనసంఖ్యయు 6 కోట్ల యాదాయమును గల హైదరాబాదు సంస్థానము మొదలుకొని, కొన్ని చదరపు ఫర్లాంగులు వైశాల్యము గల సిమ్లా కొండ సంస్థానముల టుండి, 100 మొదలు 150 వఱకు జనసంఖ్యయు సంవత్సరమునకు 250 రూపాయిల యాదాయమును గల బొంబాయి రాజధానియందలి జాగీర్దారీ విల్బారి మొదలగు సంస్థానములవఱకు నెన్నో తరగతుల సంస్థానములు కలవు. కొన్ని మైసూరు బరోడాలవలె మిగుల సస్యవంతము లగు భూములు. కొన్ని రాజపుత్రస్థానమునందలి సంస్థానములవలె వట్టి యెడారులు. కొన్ని పూర్తి యైన సివిలు క్రిమినలు అధికారములను కలిగియుండుటయే కాక, పోలీసు డిపార్టుమెంటు నుంచుకొనుటకును తపాలాఫీసుల స్థాపించుటకును నాణెములను వేసికొనుటకును కూడ నధికారములు కలిగియున్నవి. కొన్నిటి కెట్టి యధికారములును లేవు. ఈ 675 సంస్థానములలోను 175 గవర్నరు జనరలు గారి యధికారము క్రిందను, తక్కిన 500 సంస్థానములును రాష్ట్రీయప్రభుత్వముల యధికారము క్రిందను ఉన్నవి. ఈ సంస్థానములయొక్క హోదాయును అధికారములును ఎట్టివో పరిశీలింతము. ఈ సంస్థానములను గుఱించి "స్టేటు" అను పదము వాడఁబడుచున్నది. బ్రిటిషు ప్రజలు నైజాము గారి ప్రజలు మైసూరు మహారాజు గారి ప్రజలు అని వేఱుచేసి చెప్పుట కూడ వాడుక యైనది. హిందూదేశమును గుఱించి పార్లమెంటులో నంగీకృత మైన శాసనములలో 'చక్రవర్తి గారితో స్నేహపూర్వక మగు సంబంధములను కలిగియున్న రాజులును సంస్థానములును' అని వాడుకలవాటు కలదు. ఇటీవల సెయింటు నిహాలు సింగు గారును ఇతరులును పత్రికలలో వ్రాయుచు ఈ సంస్థానాధీశులను గుఱించి "కంట్రీస్ అలైస్" అని వ్రాసియుండిరి. దీనిని బట్టి ఈ సంస్థానాధీశులు హోదాయందు చక్రవర్తి గారితో సమాను లని యనుకొనుట కవకాశ మున్నది. కాని, అది నిజస్థితి గాదు. ఫ్రాన్సు జర్మని మొదలగు విదేశములకు వీరు రాయబారముల పంపుటకును వారితో నెట్టి సంబంధము నుంచుకొనుటకును ఈ సంస్థానాధీశుల కధికారము లేదు. చక్రవర్తి గారే దేశముపై నైన యుద్ధము ప్రకటించినయెడల వీరు గూడ ఆదేశముతో యుద్ధము చేయుచున్నటులే భావింపఁబడుదురు. వర్తకవిషయములను గుఱించి యైనను ఇతరదేశముల యేజంట్లతో ముచ్చటించుటకు వారి కధికారము లేదు. ఇతరదేశముల బిరుదులను బ్రిటిషు గవర్నమెంటువారి యనుమతి లేకుండ పుచ్చుకొనరాదు. యూరోపుదేశవాసులకుఁ గాని అమెరికావారికిఁ గాని బ్రిటిషు గవర్నమెంటువారి సలహా పుచ్చుకొనకుండ తమ క్రింద ఉద్యోగము లియ్యఁగూడదు. వారిలో వారికి తగవు లున్నను బ్రిటిషు గవర్నమెంటునకు తెలియఁజేయవలసినదే కాని, ఒండొరులతో నెట్టి యుత్తర ప్రత్యుత్తరములను జరుపఁగూడదు. ఎవరి కష్టసుఖములను వారు బ్రిటిషు ఉద్యోగస్థులతో చెప్పుకొనవలసినదే గాని అందఱును కలిసి మహాసభ నెట్టుకొనుటకైనను అధికారము లేదు. వీరి ప్రజలను విదేశములయందును సముద్రముమీఁదను హాని రాకుండ కాపాడుట బ్రిటిషు గవర్నమెంటువారి పని. వారికి హాని వచ్చినయెడల ఎవరివల్ల హాని వచ్చెనో వారియొక్క గవర్నమెంటునొద్దనుండి నష్టపూర్తికై యడుగుటకు బ్రిటిషు గవర్నమెంటువారికే మాత్రమే హక్కు కలదు. విదేశరాజులతో బ్రిటిషు గవర్నమెంటువారు హిందూదేశమును గుఱించి ఎట్టి యొడంబడికలు వ్రాసినను అవన్నియు బ్రిటిషు ఇండియా ప్రజలతోఁ బాటు ఈ స్వదేశసంస్థానములయందు నివసించుచున్న ప్రజలకును అన్వయించును. 1873-వ సంవత్సరమున మస్కటు సుల్తానుతో బ్రిటిషు గవర్నమెంటువారు చేసికొనిన సంధివలన బ్రిటిషు ప్రజలు అను మాట స్వదేశసంస్థానముల ప్రజలకు కూడ వర్తించు నని తెలియఁజేయఁబడెను. దీనిని బట్టి అంతర్జాతీయసంబంధములలో ఈ సంస్థానముల కెట్టి స్థానమును లే దనియు, వీరికిని బ్రిటిషు గవర్నమెంటునకును గల సంబంధము ఇంగ్లాండునకును ఫ్రాన్సునకును అమెరికాకును గల సంబంధమువంటిది కా దనియు తెలియవచ్చును. 1895 ఆగస్టు 21-వ తేదిని గవర్నమెంటు గెజటునం దిట్లు ప్రకటింపఁబడెను: "అంతర్జాతీయపద్ధతులు రాణి గారికిని స్వదేశసంస్థానాధీశులకును గల సంబంధముల కన్వయింపవు. రాణి గారి యాధిపత్యము క్రింద వీ రున్నా రనుట ప్రత్యక్షము." 1875-వ సంవత్సరమున బరోడా సంస్థానాధీశు లగు మల్హారి రావు గారు తమ యాస్థానమునందలి బ్రిటిషు ప్రతినిధిని విషము పెట్టి చంపించుటకు ప్రయత్నించినపుడా కార్యము వారు రాణిగారియెడల చూపవలసిన రాజభక్తికి విరుద్ధముగా నున్న దని వారియందు దోషస్థాపనము చేయఁబడెను. 1891-వ సంవత్సరమున మానిపూరు సంస్థానాధీశుఁ డగు సూర్చంద్రసింగు తన రాష్ట్రమునుండి తఱిమివేయఁబడినపుడు అతని

తమ్ముఁడగు సేనాపతి సాహాయ్యమున అతని కుమారుఁడా రాజాయెను. బ్రిటీషు గవర్నమెంటు యువరాజును సంస్థానాధీశునిఁగా నంగీకరించినను, సేనాపతి మానిప్పూరు వదలివేయవలె నని యాజ్ఞ చేసిరి కాని, అతఁ డట్లు చేయ లేదు. దానిని గుఱించి చర్య జరపుటకై ఆసాము ఛీఫ్ కమిషనరు గారు కొంత పరిజనముతో వెళ్లినపుడు వారందఱును చంపివేయఁబడిరి. పిమ్మట వీ రందఱును మహారాజు గారిపై తిరుగుఁబాటు చేసినందునకును కూనీ జరిగించినందునకును శిక్షింపఁబడిరి. దీనిని బట్టి ఈ స్వదేశసంస్థానముల కెవరు రాజు కావలసినదియు నిశ్చయించుటకును ఆ దేశపు ప్రజలు వారి రాజుపై తిరుగఁబా టొనరించునప్పుడును గొప్ప నేరములు చేసినపుడును వారిని శిక్షించుటకు బ్రిటీషు గవర్నమెంటువారి కధికార మున్నట్లు స్పష్టపడుచున్నది.

పై వ్రాసినదానిని బట్టి ఈ సంస్థానాధీశులు "కింగ్సు ఆలైస్" అని పిలువఁబడినపుడును, వారి సంస్థానములందలి జనులను గుఱించి 'నైజాము గారి ప్రజలు, బరోడా మహారాజు గారి ప్రజలు' మొదలగు వాక్యములను మన ముపయోగించినపుడును, అది మర్యాదను కనఁబఱచుటయే కాని, నిజస్థితిని బట్టి ఈ సంస్థానములు రాజ్యములుగా పరిగణింపఁబడఁగూడ దని తెలియుచున్నది. కాని, మన జమీందారులకును ఈ సంస్థానాధీశులకును ఒక భేద మున్నది. అధికారములు మన జమీందారుల కేమియు లేవు. అధికారములను బట్టి చూచిన, వారును మనవంటివారే. చాల భూము లుండుటవలన గొప్ప యాదాయమును మాత్రము కలిగియున్నారు. స్వదేశసంస్థానాధీశులు మాత్ర మట్లు కాదు. సివిలు క్రిమినలు అధికారములను పోలీసువారి నుంచుకొనుటకును నాణెములను వేయించుకొనుటకును తపాలా డిపార్టుమెంటు నుంచుకొనుటకును వారు స్వాతంత్ర్యము కలిగియున్నారు. పరిపాలనము బాగుగా లేకుండినచో బ్రిటిషు గవర్నమెంటువారు జోక్యము కలుగఁజేసికొనుట కధికారము కలిగియున్నను, మొత్తముమీఁద ఈ విషయములలో చాల స్వాతంత్ర్య మనుభవించుచున్నా రనవచ్చును. కాని, ఈ 675 సంస్థానముల కీ యధికారము లన్నియు కల వని మన మనుకొనఁగూడదు. ఈ యధికారముల నొకటొకటిగాఁ దీసి పరిశీలింతము.

హిందూదేశమునందలి సంస్థానము లన్నిటిలోను స్వతంత్రముగా తపాల డిపార్టుమెంటు కలవి హైదరాబాదు తిరువాన్కూరు కొచ్చి భూపాలు మొదలగునవి సుమారు 20 మాత్రమే కలవు. వీనిలో కొన్నిటియందు బ్రిటిషు పోస్టాఫీసులు గూడఁ గలవు. అదియునుగాక, ఇ వన్నియు సొంతముగా స్టాంపుల నచ్చువేసి యుపయోగించుట లేదు. తక్కిన సంస్థానము లన్నియు బ్రిటిషు తపాల డిపార్టుమెంటునే యుపయోగించుచున్నవి. వీనిలో మైసూరు బరోడా కాశ్మీరు బహావల్పూరు బికనీరు మొదలగు గొప్ప సంస్థానములు కూడఁ గలవు.

ఇఁక నాణెములను గూర్చి విచారింతము. నాణెములను వేసికొనెడి యధికారము మొట్టమొదట అనేకసంస్థానముల కున్నను, బ్రిటీషు నాణెముల నుపయోగించుటచే లాభ మని తలఁచి వానిలో చాల సంస్థానము లా యధికారమును క్రమముగా వదలుకొనినవి. ఇప్పుడు హైదరాబాదు తిరువాన్కూరు బూంది జయసల్మీరు మొదలగు సుమారు పది సంస్థానములు మాత్రమే తమ సొంత నాణెములను కలిగియున్నవి. వీనిలోఁ గూడ చాల సంస్థానములు ఇఁక ముందు సొంతముగా నాణెములు వేయుటను మానుటకు సంసిద్ధములై యున్నవి. మైసూరు బరోడా కాశ్మీరము మొదలగు గొప్ప సంస్థానములు కూడ ఈ యధికారమును వదలుకొనుట గమనింపఁదగును. పాటియాల జింధు నాభా సంస్థానములలో గొప్ప సమయములు అనఁగా రాజు గారి పట్టాభిషేకము మొదలగునవి వచ్చునపుడు తమ సొంత నాణెములను వేయు నలవాటు కలదు గాని, ఈ నాణెములు వాడుకలో లేవు. మనవారు ఏవైన నగలకై కాసులు క్రొత్తగా అచ్చువేయించుట యెట్టిదో ఈ సంస్థానము లీ నాణెములను వేయుటయు నట్టిదె యని మన మనుకొనవచ్చును.

ఎక్కువ యాదాయము గల సంస్థానములలో అనేకములు తమ సొంత సొమ్ముతో రైల్వేలను నిర్మించి వానివలన వచ్చెడి యాదాయమును తామే యనుభవించుచున్నవి. బొత్తిగా కొంచె మాదాయము వచ్చు సంస్థానములు తప్ప తక్కిన వన్నియు పోలీసు డిపార్టుమెంటులను భరించుచున్నవి. సివిలు క్రిమినలు అధికారములను గుఱించి ఈ సంస్థానములలో అనేకభేదము లున్నవి. సుమారు 100 సంస్థానములు పూర్తియైన సివిలు క్రిమినలు అధికారములను కలిగియున్నవి. మరికొన్ని పూర్తియైన యధికారములను కలిగియున్నను, మరణశిక్షను విధించునప్పుడు మాత్రము బ్రిటిషు గవర్నమెంటువారి తరపున వారిమీఁద ఆధిపత్యము వహించు పొలిటికలు ఏజం టనఁబడు నుద్యోగస్థుని యనుమతి పుచ్చుకొనవలెను. మరికొందఱు సంస్థానాధీశులకు కూనీ బందిపోటు మొదలగు గొప్ప నేరములను విచారించు నధికారము లేదు. ఇఁక కొందఱికి 7 సంవత్సరములవఱకు శిక్ష విధించుట కవకాశము గలదు. కొందఱికి 5 సంవత్సరములవఱకు శిక్షయు 200 రూపాయలవఱకు జరిమానాయు విధించుట కవకాశ మున్నను, 2 సంవత్సరములవఱకును 50 రూపాయల జరిమానా దాటిన శిక్ష లన్నియు పొలిటికలు ఏజంటుయొక్క యంగీకారమును బడయవలెను. కొందఱికి ఎట్టి సివిలు క్రిమినలు అధికారములును లేవు. కాని, వారి పేరున వారి సంస్థానములయందు వచ్చు కేసులలో చిన్నవాని విచారణ చేయుటకు తాణేదారు లనఁబడు బ్రిటిషు గవర్నమెంటుచే నియమితు లగు నుద్యోగస్థులును గొప్ప నేరములను విచారణ చేయుటకు పొలిటికలు ఏజంట్లును నుందురు. ఒక్కొక్కప్పుడు అనేకసంస్థానములకు కలిపి ఒకే తాణేదా రుండును. ఈ తాణేదారులకు పరిపాలనాధికారములు కూడ నుండును. ఈ పద్ధతి చిన్నచిన్న సంస్థానములతో నిండియున్న బొంబాయి రాజధానియందు ముఖ్యముగాఁ గానవగును. ఇట్లు సివిలు క్రిమినలు అధికారముల విషయమై ఈ సంస్థానములలో లెక్కను మీఱినన్ని భేదములు కలవు.

లాభనష్టములు

ఈ సంస్థానములవలన దేశమునకును ప్రజలకును లాభమా నష్టమా యను ప్రశ్నకు కూడ మనము ఇచ్చట విమర్శింపవలసియున్నది. కొన్ని లాభము లున్నవని యొప్పుకొనకతీరదు. దేశీయశిల్పములును దేశీయ కళలును ఈ స్వదేశసంస్థానములయందు జీవించుచున్నవనియు కొందఱు మహారాజుల యనుగ్రహమువలన అభివృద్ధిలోనికి కూడ వచ్చుచున్నవనియు నను టతిశయోక్తి కానేరదు. బ్రిటిషు ఇండియా యందంతటను దొరల పద్ధతి దొరల గానము దొరల చిత్రలేఖనము దొరల కట్టడములే కాని, జాతీయకళ లెచటను గానరావు. వారి దేశపువానిని వారు ప్రేమించుట స్వాభావికమే కావచ్చును గాని, ఈ సందున జాతీయశిల్పములు నాశన మొందుచున్నవని యొప్పుకొనక తీరదు. కాని, మైసూరు తిరువాన్కూరు గ్వాలియరు మొదలగు సంస్థానాధీశుల యనుగ్రహమువలన దేశీయశిల్పులకు కూడ పని కల్పింపఁబడి దేశీయకళలకు నిలుచుటకు నీడ యేర్పడుచున్నది. ఇది గాక, హిందూదేశీయులు రాజకార్యప్రవీణు లగుటకు ఈ సంస్థానము లవకాశము లిచ్చుచున్నవి. బ్రిటిషు ఇండియాయందు గొప్ప యుద్యోగము లన్నియు నాంగ్లేయులకే యియ్యఁబడుటచేత మనవారు రాజ్యాంగమునం దనుభవము సంపాదించుటకు వీలు లేదు. ఇట్టి సంస్థానములు మనవారికి రాజ్యాంగానుభవమున కవకాశము కల్పించుటయే గాక, ఆ మూలముననే భారతీయుల బుద్ధివైభవమును ప్రపంచమునకు చాటుటకును భారతీయులు స్వరాజ్యమున కర్హు లని నిరూపించుటకును తోడగుచున్నవి. మరియొక లాభము కూడ ఈ సంస్థానముల వలన మనకు కలుగుచున్నది. వీనిలో బరోడా మైసూరు మొదలగు కొన్నిటిలో విద్యాభివృద్ధియు ఆర్థికాభివృద్ధియు త్వరగా నగుట చూచి మన దొరతనమువారిని విద్యార్జనమునకును ధనార్జనమునకును శీఘ్రముగా నవకాశములు కల్పింపుఁడని మనము తొందరపెట్టుట సంభవించుచున్నది. కాని, ఈ సంస్థానములవలన, ముఖ్యముగా చిన్న సంస్థానములవలన, పెక్కునష్టములు కూడ కలవు. ఐదాఱు లక్షల యాదాయము గల చిన్న సంస్థానము తీసికొందము. ఆ సంస్థానాధీశుఁడు తన ప్రజలకు విద్య చెప్పింపవలెను. కోర్టులను స్థాపించి న్యాయాధీశులను నియమింపవలెను. పరిపాలనకై యుద్యోగస్థులను జీతము లిచ్చి పోషింపవలెను. తన సంస్థానమునందలి పల్లెలయొక్కయు పట్టణములయొక్కయు పారిశుద్ధ్యమునకై ధనమును వెచ్చింపవలెను. ఇవన్నియు కాక తన హోదాకును గౌరవమునకును తగునట్లు సాంఘిక శ్రాంతియు చేయవలసియుండును. అప్పుడప్పుడు గవర్నరు జనరలులను దర్శింపవలసియుండును. ఈ సందర్శనములకు బోలెడు డబ్బగును. అట్టి స్థితిలో ఆ సంస్థానముయొక్క పరిపాలనము బాగుండకపోవుటలో ఆశ్చర్యము లేదు. ఈ చిన్న సంస్థానములను పరిశీలించితిమేని, వానిలో తఱచుగా 100కి ఇద్దఱికంటె చదువు నేర్చినవా రుండుట యరుదు. బ్రిటిషు ఇండియాలో 100కి తొమ్మండుగురు విద్య గఱచినవా రుందు రనిన వ్యత్యాసము బోధపడఁగలదు. చదువు మాట యటుండనిండు. ఈ సంస్థానాధిపతులకు ప్రాణ మైన సివిలు క్రిమినలు అధికారము లుండును. ఇవి ప్రజలను హింసించుటకును నిమ కష్టులైనవారిని నిర్దోషుల నైనను శిక్షించుటకును ఎంతయు నవకాశ మిచ్చును. గొప్పగొప్ప ఒకినాఁటి స్థలములలో ఎన్ని కుట్రలు ఎంత యిన్సాకము ఎంత సైన్యము ఎన్ని నిర్బంధములు ఉండునో మన మందఱ మెఱుఁగుదుము. అధికారము లేనివారివల్లనే ఇంత బాధ యుండినప్పుడు, అధికార మున్నవారివలన ప్రజల కెంత బాధ కలుగునో యోచింపుఁడు. పోనీ, యుక్తికై సంస్థానాధీశుఁడే కేసులలోను జోక్యము కలుగఁజేసికొనఁడనియు, అన్నియు జడ్జీలకే వదలివేయు ననియు అనుకొనినను, ఈ జడ్జీల కతఁ డిచ్చు జీత మెంత? వా రెట్టివారు? ఎంతటి విద్యాధికులు? వారివలన నిష్పక్షపాతమైన తీర్పులు వచ్చుట కవకాశ ముండునా? ఈ విషయముల నాలోచించితిమేని, ఈ సంస్థానములవలన ప్రజల కెంత యన్యాయము జరగుట కవకాశ మున్నదియు తెలియఁగలదు. బ్రిటిషు గవర్నమెంటువారు బొత్తిగా అన్యాయములు జరగునపుడు జోక్యము కలుగఁజేసికొందురే కాని, అహా జీపాటి విషయముల జోలికి పోరు. కొన్ని సంస్థానముల తీర్పులపై పొలిటికలు ఏజంటునకు అప్పీలు చేసికొనుట కవకాశ మున్నను, వీరి తీర్పులకును హైకోర్టు తీర్పులకును ఎంత వ్యత్యాస ముండునో స్పష్టమే గదా? ఇది గాక, ఈ సంస్థానపు ప్రజలు తమ కష్టములను గుఱించి మొఱపెట్టినచో ఆ మొఱ వినువా రెవరు? మనము వారి ప్రక్కనే యున్నను, వారికిని మనకును ఎట్టి సంబంధమునకును వీలు లేదు. బ్రిటిషు ఇండియాలో నేదో యొక మూల అన్యాయము జరిగిన, దేశ మంతయు నాసేతుహిమాచలపర్యంతము మాఱుమ్రోఁగును. కాని, ఈ చిన్న సంస్థానములలో నుండు వేల సంఖ్యలు గల ప్రజలకు ప్రజావాక్యబల మెక్కడిది? అందువలన వారికి కలుగు కష్టములు ఇల్లు గట్టుకొని యుండవలసినవే కాని త్వరలో తొలఁగుట కవకాశము లేదు.


రావలసిన మార్పులు

ఈ స్వదేశసంస్థానములు హిందూదేశపు భావిరాజ్యాంగతంత్రమునం దెట్టి స్థానము నలంకరించునదియు క్రింద విచారించెదను. దాని మాట య టుండ, వీనిలో నిం కేమైన మార్పులు కలుగవలెనా యని ప్రశ్నించిన, చాల కలుగవలె ననియే నా యభిప్రాయము. ఒకటొకటిగా వీనిని వివరించెద. హిందూదేశమునం దంతట నొక తపాల్ సిస్ట ముండుటవలన చాల లాభము లున్నట్లు కనఁబడును. కొన్ని సంస్థానములకు వేఱుగా పోస్టు లుండుటవలన నష్టమే గాని లాభము వచ్చుట లేదు. దేశమునం దంతటను ఒకే తపాల్ సిస్ట ముండినయెడల, స్టాంపుల నచ్చువేయుటయందును ఇతరవిధములను చాల కూడివచ్చును. ఈ లాభములను గ్రహించియే మైసూరు మొదలగు సంస్థానములు తమ ప్రత్యేకపు తపాల్ పద్ధతులను వదలుకొనినవి. మైసూరువారి విషయమై బ్రిటిషు గవర్నమెంటుతో వ్రాసికొనిన యొడంబడిక పరిశీలింపఁదగినది.

మైసూరు [illegible] ఉత్తమములగు కొన్ని సంస్థానములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible], సెక్రటేరియటుల వలన [illegible] [illegible] [illegible] [illegible] బాధకష్టములను తప్పులను ఆహా [illegible] అధికారములను బ్రిటిషువారికే వదలివేసిరి. ఇటువంటి చిన్న సంస్థానములను జేసిన [illegible] [illegible] గౌరవనష్ట మేమియు లేదు. రెండవ [illegible] నాణెములు [illegible] వేసికొనెడి యధికారమును గురించి. దీని [illegible] [illegible] దేశమునం దంతటను ఒకే పద్ధతి యుండుట బాధకరము. స్వతంత్రముగా నాణెములను చేసికొనుట కలుగ చాల సంస్థానములు 19-వ శతాబ్ది యంతమున చాల నష్టమునకు లోనయ్యెను. ప్రతి యేటను ఈ సంస్థానములు చాల రూపాయీలను అచ్చువేయుచుండుటవలన వాని విలువ తగ్గిపోయెను. మొట్టమొదట బ్రిటిషు రూపాయిలతో సరిసమానముగా మారిన యీ సంస్థానపు రూపాయీలు కొన్నాళ్లకు 10 బ్రిటిషు రూపాయీలకు 12, 13 సంస్థానపు రూపాయీల చొప్పున మారుచుండెను. ఇట్లు సంస్థానములకు చాల నష్టము వచ్చెను. బ్రిటిషు రూపాయీలతో రూపాయికి రూపాయిగా మారుటకై ప్రతి యేటను ఎన్ని రూపాయీలను ప్రతిసంస్థానము అచ్చువేయవలెనో నిర్ణయించుట దుష్కరము. వర్తకము బాగుగా జరుగుటకు కూడ ఇన్ని నాణెము లుండుట ప్రతిబంధకముగా నుండును. ఒక సంస్థానపు రూపాయీలును బ్రిటిషు రూపాయీలును సమానముగా మారుచుండవు. అట్టి స్థితిలో ఒక వర్తకుడు బ్రిటిషు ఇండియాలో 100 రూపాయీల సామగ్రి కొని ఆ సంస్థానములో 102 సంస్థానపు రూపాయీలకమ్మవచ్చును. తిరిగి అతడు డిల్లు చేయునప్పటికి సంస్థానపు రూపాయీల వెల తగ్గినచో 97, 98 బ్రిటిషు రూపాయీలు అతనికి లభింపవచ్చును. ఇట్టి నష్టములును ప్రమాదములును ఉన్నప్పుడు వర్తకము క్రమముగా జరుగుట యసంభవము. ఇవన్నియు నాలోచించియే మైసూరు బరోడా మొదలగు గొప్ప సంస్థానములు కూడ బ్రిటిషు రూపాయీలనే యుపయోగించుచున్నవి. క్రమముగా నన్ని సంస్థానములును ఆ పద్ధతి యవలంబించుటయే యుక్తముగా నుండును. ఈ రెండింటికంటె కూడ ముఖ్యమైనదియు అవసరమైనదియు బహుశః కష్టమైనదియు నగు మార్పు పోలీసు సివిలు క్రిమినలు అధికారములకు సంబంధించినది. తక్కువ యాదాయము గల సంస్థానములకు తగిన పోలీసు వర్గము నుంచుటకును అర్హులగు జడ్జీలను నియమించుటకును అవకాశ ముండదు. 20 లక్షలైన ఆదాయ ముండినగాని ఇవి సాధ్యము కావు. కావున, అంతకంటె తక్కువ యాదాయము గల సంస్థానముల కన్నిటికిని ఈ యధికారములను క్రమముగా తీసివేయుట యుక్తము. దీనికి రెండు ప్రతిబంధకములు కనబడవచ్చును. 1858-వ సంవత్సరము నాటి రాణి గారి ప్రకటనయందు ఈ స్వదేశ రాజుల యధికారములతో నెట్టి సంబంధమును కలిగించుకొనమని చేసిన వాగ్దానమున కీ మార్పు వ్యతిరేకముగా నుండు ననుట మొదటిది. కాని, పూర్వచరిత్రను బట్టి బ్రిటిషువారు వీరి కుంచిన యధికారము చాల కొంచె మనియు, ఐదారేండ్లవరకు శిక్ష విధింపగలుగుటవలన వచ్చెడి యధికారమును గౌరవమును కొంచెమనియు, ఈ సంస్థానాధీశులలో చాలమంది జిల్లాకలెక్టరుల యధికారమునకు లోబడియున్నారనియు గమనించితిమేని, ఈ మార్పంత విపరీతముగా తోచదు. సంస్థానాధీశులు కూడ ఈ యధికారములను వదలుకొను విషయమై పట్టుదల వహింతురని యూహింప వీలు లేదు. ఏల యన, వీనికొరకు సొమ్ము కర్చు చేయవలసిన యవసరము లేనియెడల, తమ సొంత కర్చుకొరకు చాల ధనము మిగులును. సిరోహి సంస్థానము నుదాహరణముగా తీసికొనినయెడల, ఆదాయము 7 లక్షలు; రాజు గారి క్రింద కర్చగుచున్నది ఒక లక్ష మాత్రమే. మరేమియు కర్చులు లేనియెడలను భూము లన్నియు వారికి వదలివేసినయెడలను తమ సొంత కర్చుకై రాజు గారికి సుమారు 5 లక్ష లుండును. అట్టి సందర్భమున వారీ మార్పున కొప్పుకొనుటకు మిక్కిలి యవకాశ మున్నది గదా? అదియుగాక, సైన్యాధికారమును ఇతరాధికారములను తీసివైచి, సివిలు క్రిమినలు అధికారములను చాల సంకుచితము గావింపగలిగినవారు మిగిలిన యధికారమును తీసివేయలే రనుట నమ్మదగదు. ఇంతకును ప్రజల సౌఖ్యము ముఖ్యము గనుక, ప్రజల సౌఖ్యమున కవకాశము కలిగించునప్పుడు దేనినైనను చేయుట యుక్తముగా నుండును. వైస్రాయి గాని గవర్నరులు గాని ఇది యంతయు బోధపరచి తమ యధికారప్రాబల్యమును నెమ్మదిగా నుపయోగించునెడల సంస్థానాధీశు లీ యధికారములను కూడ వదలుకొనుటకు సమ్మతింతు రని నమ్మవచ్చును. వెస్ట్‌లేక్ గారు వ్రాసినట్లు, ఏదైన తమకు విరోధముగా నున్నంత కాలము దానితో పోరాడి, దానివలన అపాయము లే దనినతోడనే దాని సారము పోయినను దాని చిహ్నములను జాగ్రత్తగా కాపాడజూచుట ఇంగ్లీషువారి స్వభావమని గ్రహించితిమేని, ఈ చిన్న సంస్థానముల యధికారములను తీసివేయుటకు నిజమైన యాటంకము లే దనియు, వీ రాటంక మనుకొనునది మానసికము మాత్రమే యనియు ననవచ్చును. రెండవ యాటంకము, వీని సివిలు క్రిమినలు పోలీసు అధికారములను తీసివైచినయెడల అందు విషయమై బ్రిటిషు గవర్నమెంటున కధిక వ్యయ మగు ననియు అందుల కగు ధనము వచ్చు టెట్లనియు సందేహము. ఈ సంస్థానముల భూమ్యాదాయములను సంస్థానాధీశులకు వదలివేసినను ఉప్పు ఆబ్కారీ మొదలగు పన్నులవల్ల వచ్చు నాదాయమును బ్రిటిషు గవర్నమెంటువారు తీసికొనునెడల మొత్తముమీద కర్చు తగ్గును గనుక నూతనాదాయమునకును నూతన వ్యయమునకును సరిపోవు నని నమ్మవచ్చును. ఇప్పటి పొలిటికలు ఏజంట్లకు బదులుగా అప్పుడు జిల్లాకలెక్టర్లుందురు గాని యధిక భేదముండబోదు. మరియు 20 లక్షలకంటె తక్కువ వచ్చు సంస్థానములన్నిటియొక్కయు మొత్తపు వైశాల్యమును జనసంఖ్యయు తక్కువ. వీని నన్నిటిని బట్టి చూడ, 20 లక్షలకంటె నెక్కువ యాదాయము గల 28 సంస్థానములు గాక, తక్కిన సంస్థానములనుండి పైని చెప్పబడిన యధికారములు క్రమముగా తీసికొనబడుట సాధ్య మనియు యుక్త మనియు తోచును. ఎటులైనను ఇది కొంత కష్టముతో

SPENCER & CO. LTD. MADRAS

KLITO MAGAZINE CAMERAS



CAMERA:— Well made of hard wood, covered in handsome hard-grained Morocco Leatherette, oxidized fittings and handle for carrying

LENS:—Specially selected Rapid Single Achromatic Lens covering well up to the corners and producing excellent pictures.

STOPS —Sliding, working inside Camera in front of the lens and operated from outside the camera.


SHUTTER:—Everset, of the backward and forward type, giving either Time or Instantaneous Exposures.

The Shutter Release is countersunk, thus preventing accidental Exposures.

FINDERS:—Two Grounds Glass Pattern picture with oxidized fittings for horizontal or vertical.

CHANGING ARRANGEMENT —Simple and effective Improved construction.

No 1. Klito Rs 22-8.




Horizontal Model.— For 12 Plates, 4¼ x 3¼ Well-seasoned Mahogany, thoroughly well made and finished, all parts clamped, covered in hard grained Morocco Leatherette. Opening Front Door Polished Mahogany inside with Lacquered Brass fittings. Dust Cover to Lens Aperture adjustable from outside. Divided Back Door for removing exposed Plates.

Rack and Pinion Focusing — Two real Brilliant Finders Improved Changing Arrangement with Automatic Indicator. Bushes and Tripod Screw.

No 6k "KLITO"

With Ensign Anastigmat Lens, Series VII N, No 0 f 7.7 and Ensign Simplex Auto Shutter Rs. 5-.

MIDG MAGAZINE CAMERAS.



No. 3 "Midg" ½ plate Magazine Camera to take 12 plates, fitted with ALDIS "UNO" Anastigmat Lens, f7 7 and Lukos No. 3 speed Shutter, Focusing Attachment, View Finders. Rs. 60

No 2 "Midg" Magazine ¼ plate Camera to take 12 plates. Fitted with Aldis "Uno" Anastigmat Lens f7.7 and Lukos No. 2 speed Shutter, Focusing Attachment, Brilliant View Finders. Rs. 50.

FRAMING & MOUNTING
A SPECIALITY.

IMPERIAL

DRY PLATES.

STOCK GUARANTED,

EVERY SATISFACTION

GIVEN

STOCKED IN SOVEREIGN AND

SPECIAL SENSITIVE


¼ Plate Rs. 2-2-0 5×4 Rs. 3 12-0

5½×3¼ Rs. 3-12-0 5½×3½ Rs 3-12

6½×4¾ Rs. 4-11-0 and 8½×6½ Rs. 9

PER DOZEN.

PANORAM KODAKS



See that the word "Kodak" is on the front flap, inside the front, and on the view finder shade.

No. 1.

Takes a picture 7 x 2¼ ins. Capacity, 6 exposures without reloading. Size of Kodak, 7⅜ x 4¼ x 3⅜ ins. Weight 24 ozs. Fitted with specially selected lens, and Panorama Shutter. Brilliant finder, with hood. Two tripod sockets. Uses No. 1, F. P. Kodak Cartridges,

No. 1 Price Rs. 50

No. 4 Panoram,

Kodak to take pictures, 12' 3½".

Price Rs. 70.

AMATEUR WORK
CAREFULLY EXECUTED.

GENERAL ALEXIEFF



జనరలు అలెక్సీఫ్ గారు

BOCHE OLT-IN



బోచి-ఓల్ట్-యిన్ గారు

Mr M SHINGARIEFF



ఎమ్. షింగరీఫ్ గారు

GENERAL BRUSILOFF



జనరలు బ్రుసిలాఫ్ గారు

SIR W H IRVINE



సర్ డబ్ల్యు. హెచ్. ఇర్వీను గారు

PRINCE LVOFF




ప్రిన్సు ల్వాఫ్ గారు

M. RADZIANCO



ఎమ్. రాడ్జియానోకో గారు

GRISHKA RASPUTIN



గ్రిష్కా రాస్‌పుటేను గారు

MINE. BRESHKOFFSKY



మైన్. బ్రెష్కాప్సికే గారు

J

H.E MONSIEUR MARTINEAU



మాన్సియో మార్టినో గవర్నరు గారు

Mr C A INNES, I C.S



సి. ఎ. ఇన్నిసు గారు, ఐ. సి. ఎస్.

PROF M A CANDETH



ప్రొఫెసరు ఎమ్. ఎ. కాన్డెత్తు గారు

THE ABDICATION OF NICHOLAS II



II-వ నికలస్ గారు రాజ్యపరిత్యాగము గావింపుట


Mr J C MOLONY



జె. సి. మొలనీ గారు

నమ్మకమైన మంచములు, స్టవులు [illegible]

ఇంపీరియల్ బెడ్ స్టెడ్.




గృహమందు వాడుకొనుటకు గాని, క్యాంపులో వాడుకొనుటకు గాని ఉపయోగించెడు మంచి మంచము. ఇనుపపట్టాలకు రెండు అల్లికలు గల ఉక్కు వస్త్రముతో అమర్చబడినవి. పైగొట్టములు 1 అంగుళము. మలకనగ ఒక ఊరినుండి మరొక గ్రామమునకు పోవుటకు వీలుగనుండునట్లు ఏభాగమున కాభాగము కట్టివేయవచ్చును. సైజు 6½' × 3 రూ. **47-8**

దోమ తెర కర్రలు రూ. **12-8.**

సెట్టు ప్రత్యేకముగ కొనుక్కొనవలయును.

ప్రైమస్ స్టవు.



నెం 210 వండుటకు వీలగునది.

పైభాగమును ఊడదీయవచ్చు.

ట్యాంకు కెపేసిటీ 1 పైంటు.


బరువు 1¾ పౌను.

పొడవు 7".

(టూపు రింగు లేదు.)

రూ. **22-8.**

క్లబు బెడ్ స్టెడ్.



ఇత్తడిరాటను కలిగి, ఉక్కు మెత్త కలిగిన మంచి మంచము.


సైజు 6½ × 3½.

రూ. **49-8.**


దోమతెరకర్రలు రూ. **12-8**

సెట్టు ఎక్స్ట్రా.

నమ్మకమైన అమెరికన్ బ్రిటిషు లాంతరులు.




నెం. 2. డయట్సు బ్లిజర్డు లాంతరు 1బర్నరుతో అమర్చబడి నునుపు చేయబడిన టిన్ను, దీపమును వెలిగించుటకు సదుపాయము కలిగియున్నది. రూ. **6.**




నెం. 542. కంచురంగు కల మెస్సంజర్సు హర్రికేను లాంతరు. 3/8" బర్నరుతో కూడుకొని 3 గొట్టములు కలది. (ఎక్స్ట్రా)గట్టిది, సుడిగాలిలో నైన దీపమారిపోజాలదు. లాంతరు 1-కిరూ. **11-8.**

ఎక్స్ట్రా గ్లోబులు రూ. **1-4.**



నెం. 546. గోడకు తగిలించు కొను మెస్సంజరు లాంతరు. జోరు గాలిలోకూడ దీపమారిపోజాలదు. కంచురంగు, 3/8" దళసరివత్తి, బర్నరు కలది. దీపమును వెలిగించుటకు మంచి ఏర్పాటుకలది.

రూ. **12-8.**



ఓ. కే. డయటుజు హర్రికేను లాంతరు. ప్రకాశమానమైన టిన్నుతో చేయబడినది. 5/8" దళసరి వత్తి, బర్నరు కలవు. గ్లోబు తీయకుండగనే దీపమును వెలిగించవచ్చును.

రూ. **4.**

AMRUTANJAN DEPOT,

109, Frere Road, Fort, Bombay. 7, Thumbu Chetty Street, Madras.

అమృతాంజనము

అమృతాంజనము అమృతశబ్దమాదినిగలమాయమందుగాదు. నకలు మందులవలన మోసము గలుగును. పంచభాష చీటిని చూచికొనినమోసముగలుగదు. అమృతాంజనము అన్ని బాధలకు పరమామృతము. తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల పోగొట్టును. వనమూలికలచే తయారుచేయబడిన మంచిమందు. అమృతాంజనమునకు సాటియైనమందు అమృతాంజనమే.



అమృతాంజనము జగత్ప్రిఖ్యాతివలన దేశమునం దంతటను అమృతములుఅంజనములు వెలసినవి. అమృతాంజవము అన్నినొప్పులకు సిద్ధామృతము. అమృతాంజనము సర్వవిధ నొప్పులకు సంజీవిని వంటిది. అమృతాంజనముపలువిధములైన నొప్పులకు పరమామృతము వంటిది.

గొప్ప గొప్పవారిచే వేనకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది.

వేనకువేలు విక్రయము.

వెలబుడ్డి ౧-కి 0-8-0 మాత్రమే

ఏమిడికల వెడలగొట్టును. బెణుకుల ఛేదించును. తేలుబాధను తీసివేయును. దురదను తొలగించును. కీళ్ళపోట్ల పోగొట్టును. వాపులు, గాయములు, పుండ్లు, వీని కన్నిటికి అమృతము ఈ మందును రుద్దగానే చెమట పట్టుటవలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించి దేహమున కారోగ్యము గలిగించును. నొప్పులను తీసివేయును. అమృతాంజనమును విదేశములలో కూడ వాడుచున్నారు.

కూడ కొన్నిదియు క్రమముగా పోగొట్టవలసినయెడల దీని కర్తవ్యముగా మాత్ర ముంచుకొనుట మంచిది. ఇం-యొక ముఖ్యమైన యంశము కలదు. ఇప్పుడు కొన్ని సంస్థానములు బ్రిటిషు గవర్న మెంటువారి క్రిందను మరికొన్ని రాష్ట్రీయ ప్రభుత్వముల క్రిందను నుండుటవలన వీని పైయధికారులలో నొకే పద్ధతి యవలంబించుటకు వీలు కలుగకున్నది. కావున, హిందూదేశమునకు గవర్న మెంటువారి క్రిందనే యుండుట అతి సాధ్యమగును. ఈ యభిప్రాయమునే "టైమ్సు ఆఫ్ ఇండియా" పత్రికాలేఖకుడు వ్రాసి కనఁబఱచెను.

సామ్రాజ్యసభలలో వీని స్థానము

హిందూదేశపు భావిరాజ్యాంగతంత్రములో ఈ సంస్థానముల కెట్టి స్థాన మియ్యవలసినదియు విచారణీయము. ఈ విషయమునం దిదివఱకు జరగిన ప్రయత్నములను గుఱించి ఈ సందర్భమున కొంత చెప్పవలసియుండును. లిట్టను ప్రభువు గవర్నరు జనరలుగా నున్నపుడు తనకు సలహా యిచ్చుటకై ఈ సంస్థానాధీశులలో కొంత మంది నొక సభగా నియమించెను. పది యేండ్ల క్రిందట మింటో ప్రభువు మార్లే గారికి వ్రాయుచు ఈ సంస్థానాధీశుల కౌన్సిలు నొకదాని నేర్పాటు చేయు నుద్దేశమును తెలియఁజేసెను గాని, అందుఁ గల కష్టముల నాలోచించి కొంతకాలము తుదకు వదలుకొనెను. రెండేండ్లనుండి మాత్రము సంస్థానాధీశుల సభ యొకటి కూడు చున్నది. దీని కధికారములు మాత్ర మేమియు నీయఁబడలేదు. క్రిందటి యేఁటి సభలో బరోడా మహారాజు గారు బ్రిటిషిండియాకే సంబంధించిన విషయముల జోలికి తాము పోమనియు, అటులే తమ రాష్ట్రములకు మాత్రమే సంబంధించిన విషయములలో బ్రిటిషిండియావారు జోక్యము కలుగఁజేసికొనఁగూడదనియు, హిందూదేశమున కంతటికిని సంబంధించిన విషయములయందు మాత్రము తమ యభిప్రాయములను గూడ తీసికొనవలె ననియు నుపన్యసించి యుండిరి. ఈ యభిప్రాయములనే ఈనడుమ మైసూరు శాసననిర్మాణసభయెదుట నుపన్యసించుచు దివాన్ విశ్వేశ్వరయ్య గారును ఈ యేఁటి సంస్థానాధీశుల సభలో బికనీరు మహారాజు గారును తెలిపియుండిరి. గవర్నమెంటు కూడ ఈ సంస్థానములకు సామ్రాజ్య విషయములలో కొంత యధికార మియ్య నుద్యుక్తు లనుటకు మొన్న లండనునందలి సామ్రాజ్యయుద్ధసభకు పంపఁబడిన హిందూదేశీయ ప్రతినిధులు ముగ్గురిలోను సంస్థానముల పక్షమున బికనీరు మహారాజు గారిని కూడ పంపుటే నిదర్శనము. సామ్రాజ్యమునందు వీరి కెట్టి స్థాన మియ్యవచ్చునో యింక విచారింతము.

సైన్యమును ఎగుమతి దిగుమతులపై పన్నులును వారికిని మనకును సంబంధించిన వనుట నిశ్చయము. ఈ పన్నులవలన స్వదేశసంస్థానముల వర్తకమునందును పరిశ్రమలయందును చాల మార్పులు కలుగవచ్చును. మైసూరు హైదరాబాదు మొదలగు సంస్థానములను తీసికొంటిమేని వానికిని విదేశములకును జరగు వర్తక మంతయు బ్రిటిషు ఇండియాలోని రేవుపట్టణముల ద్వారముగనే వెళ్లవలసియుండును. వారు విదేశములకు పంపు సరకులమీఁద చాల హెచ్చయిన పన్నును బ్రిటిషువారు విధించుచో వాని ఖరీదు హెచ్చి ఇతరదేశము లా సరకులు కొనుట మానవచ్చును. అట్లు మైసూరు వర్తకులకును ఆ సామగ్రి తయారు చేయువారికిని చాల నష్టము కలుగవచ్చును. తిరువాన్కూరు మొదలగు సముద్రతీరమునం దున్న సంస్థానములకును ఈ బాధ తప్పినది కాదు. ఏల యన, వానిపైనను బ్రిటిషువారిచే విధింపఁబడిన యెగుమతి దిగుమతి పన్నుల పట్టనే యవలంబింపవలెను గాని, ఎట్టి స్వేచ్ఛకును అవకాశము లేదు. ఈ పన్నులను నిర్ణయించుటలో ప్రస్తుతము ఈ సంస్థానముల కెట్టి యధికారమును లేదు. ప్రస్తుతస్థితియందు మఱి యొక యసందర్భము గూడ కలదు. పూర్వము బ్రిటిషు గవర్నమెంటువారీ సంస్థానములతో వ్రాసికొనిన యొడంబడికల ప్రకారము వానిని శత్రువులనుండి యెట్టి యపాయమును రాకుండ కాపాడుట వారి పూచీ. కాని, రేపు రష్యాతోనో జైనాతోనో యుద్ధము కలుగ ననుకొనుఁడు. అప్పుడు ఆయుద్ధము పుట్టుటకు అర్హులగువా రందఱు యుద్ధము చేయవలసియుండును. అప్పటికిని ఈ సంస్థానములు ఒక్క మనుష్యునిఁ గాని ఒక్క రూపాయిని గాని పంపక యూరకుండ వచ్చును. వాని కిష్టము నుండిన పంపవచ్చును గాని, వారు పంపని యెడల వారి నేమనుటకును మన కధికారము లేదు. కావున, దేశమును కాపాడు భార మంతయు బ్రిటిషిండియాపైనే పడును గాని, అందువలన కలుగు సుఖమును శాంతిని ఈ సంస్థానములవారు కూడ అనుభవింతురు. బ్రిటిషిండియాయును స్వదేశసంస్థానములును ఒకే రాజ్యాంగమునం దిముడవలెనన్న, ఈ యసందర్భము లన్నియు తొలఁగవలెను. బ్రిటిషిండియాయందలి రాష్ట్రము లన్నిటికిని ఆ యా రాష్ట్ర విషయములలో పరిపూర్ణస్వాతంత్ర్య ముండవలెను. స్వదేశసంస్థానములు కూడ బ్రిటిషిండియాయందలి రాష్ట్రములవలెనే తమకు మాత్రమే సంబంధించిన విషయములలో నిప్పటియట్లే స్వాతంత్ర్యము ననుభవింపవచ్చును. బ్రిటిషిండియాయందలి రాష్ట్రములవలెనే వీరు కూడ పూర్ణాధికారములు గల ప్రజానిర్వాచితసభ్యులనే కలిగియుండు శాసనసభలను స్థాపింపవలెను. ఈ శాసనసభలను గూర్చి వీరిని నిర్బంధము చేయుటకు బ్రిటిషువారి కెట్టియధికారమును లేదనెద రేమో. బ్రిటిషిండియాయందలి ప్రజలు స్వాతంత్ర్య మనుభవించుచున్నపుడు ఈ సంస్థానములందలి ప్రజలు కూడ అట్టి స్వాతంత్ర్యమునకై పోరాడితీరుదు రని నమ్మవచ్చును. అదియును గాక, కొన్ని యేండ్లలో నట్టి శాసనసభలను మీరు స్థాపించినఁ గాని మీకు సామ్రాజ్యశాసన సభలలో ప్రాతినిధ్య మిచ్చుటకు బ్రిటిషిండియా ప్రజ లొప్పరని తెలియఁజేసినయెడల, వీరు తప్పక అట్టి శాసనసభలను నిర్మింతు రని నమ్మఁదగును.

ఇంతియ గాక, హిందూదేశమునం దంతటను (ఈ సంస్థాన ప్రదేశములయందు కూడ) పోస్టు టెలిగ్రాఫు రైల్వే కష్టమ్సు

మిలిటరీ — ఇవన్నియు సామ్రాజ్యప్ర[illegible] [illegible] [illegible] క్రింద నుండవలెను. [illegible] [illegible] [illegible] వారికే చెందవలెను. వారికను క్రింది [illegible] [illegible]ంపవలెను. ఈ విషయములను గూర్చి సామ్రాజ్యశాసనసభవారు చేయు తీర్మానములు ఈ సంస్థానములకు కూడ వర్తింపవలెను. ఇప్పటి తప్పుల పద్ధతిని మార్చి, [illegible] [illegible]యందలి రాష్ట్రములు సామ్రాజ్యప్రభుత్వమువారికి [illegible] [illegible] మిచ్చుచున్నట్లే, ఈ సంస్థానములు కూడ [illegible] [illegible] యార్థికస్థితిని బట్టి సామ్రాజ్యప్రభుత్వమువారి[illegible] ప్రతియేటను కొంత ధన మిచ్చుచుండవలెను. [illegible] సామ్రాజ్యవిషయములలో [illegible] [illegible] [illegible] సంస్థానములు కూడ పొందవచ్చును. ఇవి సులభముగ సాధ్యమగు సంగతి యాతిశయోక్తి కాదు. గొప్పగొప్ప సంస్థానాధీశులు సామ్రాజ్యవిషయములలో పాల్గొనుట కెంతో కుతూహలులుగా నున్నదియు గనుక, చివరయెడల, మనము వారిని పైని కోరినవి కొంతవఱకు కిడినట్లే జరుగుచున్నందున, ఈ పద్ధతి కొలఁది కాలములో నవలంబింపఁబడవచ్చు నను నమ్మకము కలుగుచున్నది. ఎటులైనను ఈ పద్ధతులను వారొప్పికొనినఁ గాని సామ్రాజ్యశాసనసభలలో ఈ సంస్థానములకు ప్రాతినిధ్య మిచ్చుటకు వలనుపడదు. దేనివలననైన కలుగు లాభములను పొందఁగోరువారు దాని కగు కర్చులను భరించుటకును, దానివలన వచ్చెడి కష్టముల ననుభవించుటకును సంసిద్ధులై యుండుట యుచితము గదా! ఇ వన్నియు జరుగు నని భావించి ఇఁక రాజ్యాంగ తంత్ర మె ట్లుండవలసినదియు విచారింతము.

శాసననిర్మాణాధికార మొక సభయం దుండుటకంటె రెండు సభలయం దుండుట లాభకర మని అట్లనే మెరియటు మొద లగు రాజ్యాంగవేత్తలు తలఁచుచున్నారు. ఏల యనఁగా, ఒక సభ తొందరపడవచ్చును. ఆ తీర్మానమునే మఱియొక సభవారు కూడ నాలోచించి అంగీకారమును తెలుపవలసియుండినయెడల అట్టి ప్రమాదముల కవకాశ ముండదు. ఈ రెండు సభలలో "అప్పర్ చేంబరు" అనఁబడు శిష్టసభ తఱచుగా వయస్సుచేతను అనుభవముచేతను ధనముచేతను శిష్టు లగువారిని కలిగియుండును. ప్రజల చేతులలో కీల్బొమ్మలవలె నుండు క్రింది సభయందలి ప్రజాప్రతినిధులు ప్రజల యల్లరికి లొంగియుందురు. కాని, శిష్టసభవారు దీర్ఘకాలములకు ఎన్నుకొనఁబడుదురు గనుక, వారు ప్రజల వోటున కంత లక్ష్యము సేయక యుక్తాయుక్తతల నాలోచించుటకు తగియుందురు. అదియును గాక, భాషల యందును మతములయందును ఆచారములందును ప్రభుత్వములందును అనేకభేదములు గల దేశములం దిట్టి రెండవ సభ, అనఁగా శిష్ట సభ మిక్కిలి యావశ్యకము. గ్రీసు బల్గేరియాలయందు తప్ప ప్రపంచమునందలి నాగరిక రాజ్యము లన్నిటియందును ఇట్టి శిష్ట సభలు కలవు. క్రింది సభ స్వభావ మీ క్రింది పట్టికయందువలె నుండవచ్చును:

సామ్రాజ్యప్రజాప్రతినిధిసభ

బ్రిటిషిండియ.

			ప్రతినిధుల సంఖ్య
చెన్నరాజధాని	...	...	20
బంగాళము	...	...	21
ఆగ్రా ఔధ్ సంయుక్త రాష్ట్రములు	...	...	21
బొంబాయి	...	...	13
బీహారు ఒరిస్సా	...	...	16
పంజాబు	...	...	10
బర్మా	...	...	6
మధ్యరాష్ట్రములు బీరారు	...	...	6
అస్సాము	...	...	3
బ్రిటిషిండియా మొత్తము	...	...	116

సంస్థానములు

హైదరాబాదు	...	...	6
మైసూరు	...	...	3
బరోడా	...	...	2
చెన్నరాజధానిలోని సంస్థానములు		...	2
బొంబాయి సంస్థానములు	...	...	2
బీహారు ఒరిస్సా సంస్థానములు		...	2
పంజాబు సంస్థానములు	...	...	2
మధ్యరాష్ట్రముల సంస్థానములు		...	1
సెంట్రలు ఇండియా ఏజన్సీలోని సంస్థానములు			5
రాజపుత్రస్థానములోని సంస్థానములు		...	5
కాశ్మీరము	...	...	2
సంయుక్తపరగణాలలోని సంస్థానములును బెంగాలులోని సంస్థానములును, ఒక పర్యాయము వీరు ఒక పర్యాయము వారు	...	...	1
సంస్థానముల ప్రతినిధుల మొత్తము		...	34

మొత్తము

బ్రిటిషిండియా మొత్తము	...	...	116
సంస్థానముల మొత్తము	...	...	34
హిందూదేశ మంతటికిని మొత్తము		...	150

పైపట్టికలో, బెలూచిస్థాన్ పశ్చిమోత్తరపరగణాలు చాల కాలమునుండి మిలిటరీ యధికారము క్రింద నుండవలసినవి గనుక, వానికేమియు ప్రాతినిధ్య మీయఁబడలేదు. తక్కిన ప్రదేశములకు సుమారు 20 లక్షల కొక ప్రతినిధి చొప్పున ప్రాతినిధ్య మీయఁబడినది. యుక్తమని తోఁచిన నదే రీతిని 10 లక్షల కొకని చొప్పునఁ గాని 5 లక్షల కొకని చొప్పునఁ గాని ప్రాతినిధ్య మీయవచ్చును. ధనవంత మగు బొంబాయియందు జనసంఖ్యను బట్టి 10 మంది ప్రతినిధులనే యియ్యవలసినను వోటర్ల సంఖ్య హెచ్చుగ నుండును గనుక 13 మంది ప్రతినిధు

లియ్యఁబడినారు. అయిదు విద్యావంతులను ధనవంతులను గూడ [illegible] సంస్థానముల కిద్దఱు ప్రతినిధుల నిచ్చినారు. ఈ సభయందలి ప్రతినిధు లందఱును ప్రజలచేతనే యెన్నుకొనఁబడినవారు. ప్రజలసంఖ్యను బట్టి క్రింది సభకు ప్రాతినిధ్యము నియమించు టలవాటు ప్రపంచమునందలి నాగరక రాజ్యము లన్నిటియందును అవలంబింపఁబడుచున్నది. పెద్ద సభను అనఁగా శిష్టసభను గుఱించి కొంత కష్టమున్నది. ఇంగ్లండునందలి లార్డ్సు అనఁగా ప్రభువుల సభవంటి సభను మనము నిర్మింపవలెనని కోరుట యసంభవము. ఇంగ్లీషువారు కూడ లార్డ్సు సభను మార్చుటకు ప్రయత్నములు సలుపుచున్నారు. ప్రస్తుతస్థితిలో ఇంగ్లీషువారి శిష్టసభ కెట్టి యధికారమును లేదు. అది యున్నను లేనట్లుగనే పరిగణింపవచ్చును. రెండవ సభయొక్క యుపయోగము మొదటి సభ తొందరపడినప్పుడు ఆ ప్రమాదమును దిద్దుట గనుక, ఆ సభలోనివారు క్రిందిసభలోనివారికంటె నెక్కువ యనుభవమును జ్ఞానమును కలవారుగా నుండవలెను. తండ్రి తరువాత కొడుకు పుట్టుకవల్లనే రెండవ సభలో ప్రాతినిధ్యము సంపాదించు నెడల, అట్టి సభ యుంచిన ప్రయోజనము లేదు. ఇఁక జర్మనీయందువలె శిష్టసభలోనివారు వేర్వేఱు రాజులచే నిర్వాచితులైనయెడలను లాభము లేదు. మనకు ప్రజారాజ్యము రావలెను గాని, సంస్థానాధీశులయొక్కయు గవర్నరు జనరలుయొక్కయు నధికారము మనకక్కఱలేదు. బికనీరు మహారాజు గారు మొన్న చెప్పినట్లు, ఈ శిష్టసభలో స్వదేశసంస్థానాధీశులు మాత్రమే యుండుటకు బ్రిటిషిండియా ప్రజ లొప్పరు. ఏల యన, ప్రతివిషయమునను వారు రద్దుపఱిచిన మనము చేయున దేమియు నుండదు. 23 కోట్ల బ్రిటిషిండియా ప్రజలు తమతో నెట్టి సంబంధమును లేనట్టియు రాజ్యనిర్వహణ మన నెఱుఁగనట్టియు రెండు మూఁడు వందల సంస్థానాధీశుల యధికారము క్రిందికి వచ్చుట కెప్పటికిని ఇచ్చగింపరు. ఆ శిష్టసభలో బ్రిటిషిండియాకు కూడ నుచిత మగు ప్రాతినిధ్య ముండితీరవలెను. అట్టి సభలో సంస్థానాధీశులు కూడ సభ్యులుగా నుండుట వారికే యవమాన మని తలఁచెదను. ఏల యన, వారు హోదాయందు బ్రిటిషిండియాయందలి గవర్నరు జనరలు చక్రవర్తి గారి ప్రతినిధులను బోలియుందురు. వాదప్రతివాదములలో దిగుటకు వారికి తగు జ్ఞాన ముండదు. ఉన్నను, వారి మర్యాద కది భంగకరముగా నుండును. ఈ యభిప్రాయమునే "స్వదేశసంస్థానముల సమస్యలు" అను పుస్తకమున మైసూరు సంస్థానవాసి యొకరు తెలియఁజేసినట్లు వింటిని. దీనిని బట్టి సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును ఉచిత మగు ప్రాతినిధ్యము శిష్టసభలో నుండవలెననియు సంస్థానాధీశులు గాని వారిచే నిర్వాచింపఁబడినవారు గాని యందులో సభ్యులుగా నుండఁగూడదనియు నిర్ధారణ మైనది. కాని, ఈ ప్రాతినిధ్య మెట్లుండవలసినదియు, అనఁగా ఏ ప్రదేశమున కెందఱు ప్రతినిధు లుండవలసినదియు నిర్ణయింపవలసియున్నది. అమెరికాయందును కనడా దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా ఫ్రాన్సులయందును ఉన్నట్లు అన్ని భాగములకును సమానప్రాతినిధ్య మంగీకరించుటకు హిందూదేశమున వీలు లేదు. ఆ దేశములలో ఒక భాగమునకును మఱియొక భాగమునకును జనసంఖ్యయందును ధనమునందును గాని అధికవ్యత్యాసము లేదు. అందువలన అన్ని భాగములకును సమానప్రాతినిధ్య మిచ్చుటకు వారికి వీలుపడినది. కాని, హిందూదేశమునం దా పద్ధతి యవలంబించిన యెడల, 3 లక్షల జనసంఖ్య గల నవనగరు సంస్థానమునకును 4 కోట్ల 50 లక్షల జనసంఖ్య గల బెంగాలునకును సమానప్రాతినిధ్య మియ్యవలసివచ్చును. ఇంతకంటె యసందర్భ ముండనేరదు. ఈ విషయమున మనము జర్మను రాజ్యాంగతంత్రమును చూచి నేర్చుకొనవలసియున్నది. జర్మనీలోని శిష్టసభయందు ప్రష్యాకు 17 గురు ప్రతినిధులు కలరు. కొన్ని భాగములకు ఒకే ప్రతినిధి కలఁడు. మనము కూడ నట్లే యసమానప్రాతినిధ్యమును వేర్వేఱు భాగముల కియ్యవచ్చును. కాని, అట్లిచ్చుటలో వేర్వేఱు భాగముల ప్రత్యేకవ్యక్తిత్వమును దృష్టియం దుంచుకొనుటయే గాక, జనసంఖ్యను బట్టి వచ్చెడి యసమానమును వీలైనంతవఱకు తగ్గించుటకును ప్రయత్నింపవలెను. అనఁగా, నవనగరు సంస్థానమున కొక ప్రతినిధి నిచ్చితిమేని, 4 కోట్ల జనసంఖ్య గల చెన్నరాజధానికి 3 లక్షల కొక ప్రతినిధి చొప్పున లెక్క చూచిన 133 మంది ప్రతినిధుల నియ్యవలసివచ్చినను, అట్లు చేయుటకు బదులుగా ఏ డెనమండ్రను ప్రతినిధులను మాత్రమే యియ్యవచ్చును. ఈ పద్ధతి ప్రకారము శిష్టసభయందు ప్రాతినిధ్య మెట్లుండవలసినదియు నిర్ణయించి క్రింది పట్టికలో కనఁబఱిచియున్నాను:

సామ్రాజ్యశిష్టసభ

బ్రిటిషిండియా

	ప్రతినిధుల సంఖ్య
చెన్నరాజధాని	7
బెంగాలు	7
బొంబాయి	7
ఆగ్రా ఔధ్ రాష్ట్రములు	7
బర్మా	5
బీహారు ఒరిస్సా	5
పంజాబు	5
మధ్యరాష్ట్రములు బీరారు	4
అస్సాము	2
బ్రిటిషిండియా మొత్తము	49

సంస్థానములు

హైదరాబాదు	5
మైసూరు	3
బరోడా	3
కాశ్మీరము తిరువాన్కూరు గ్వాలియరు ఇండూరు జయపూర్ జోధ్‌పూరు పాటియాలా, ఒక్కొక్క సంస్థానమున కిద్దఱు ప్రతినిధుల చొప్పున ...	14

హైదరాబాదు, మైసూరు, బరోడా, కాశ్మీరు, గ్వాలియరు మొదలగు సంస్థానములు (18 ప్రతినిధులు)	18
రాజపుత్రస్థానమందలి యితరసంస్థానములు ...	1
సెంట్రలు ఇండియాలోని యితరసంస్థానములు ...	1
మధ్యరాష్ట్రములలోను పశ్చిమబీహారులోను గల సంస్థానములు	1
బీహారులోని తక్కిన సంస్థానములు	1
పంజాబులోని యితరసంస్థానములును సంయుక్తపరగణాలలోని గార్వాల్ సంస్థానమును ...	1
ఉత్తర బొంబాయిరాజధానియందలి వదలివేయఁబడిన సంస్థానములు	1
బొంబాయి దక్షిణభాగమందలి వదలివేయఁబడిన సంస్థానములు	1
చెన్నరాజధానియందలి తక్కిన సంస్థానములును బెంగాలాసాములందలి తక్కిన సంస్థానములును, ఒక పర్యాయ మివి ఒక పర్యాయ మవి ...	1
సంస్థానముల మొత్తము	51

మొత్తము

బ్రిటిషిండియా మొత్తము	49
సంస్థానముల మొత్తము	51
హిందూదేశమునకు మొత్తము	100

ఈ శిష్టసభలోనివారు వేరు తమ రాష్ట్రీయశాసనసభలవలన (అమెరికాయందువలె) నెన్నుకొనఁబడినవారు. ఈ పద్ధతి చాల సంస్థానముల కన్వయించినను కొన్ని చోట్ల ఆటంకము వచ్చును. రాజపుత్రస్థానమునందలి చిన్న సంస్థానముల నుదాహరణముగాఁ దీసికొందము. ఇవన్నియు కలసి ఒక ప్రతినిధి నెన్నుకొనవలెను. దీని కొకే పద్ధతి యుచితముగా నుండునట్లు తోఁచుచున్నది. ప్రతిసంస్థానమునందలి ప్రజలును తమ జనసంఖ్య కొక మోస్తరుగా సరిపోవునట్లు నియమిత సంఖ్య గల కొందఱిని ఎన్నుకొనవలెను. ఇటు లన్ని సంస్థానముల వలన నెన్నుకొనఁబడినవారును కలసి యొకనిని శిష్టసభాప్రతినిధిగా నియమింపవచ్చును. దీనినే "ఎలక్టరల్ కాలేజి" పద్ధతి యందురు.

ఈ శిష్టసభాసభ్యులను గూర్చి మరికొన్ని సంగతులు వ్రాయవలసియున్నది. ప్రతిసభికుఁడును తన యెన్నిక యయిన తరువాత ఆరేండ్లకు తన సభ్యత్వమును వదలుకొనవలెను. అప్పుడు తిరిగి ఆ స్థానమునకు ఎన్నికలు జరుగును. క్రింది సభలోని మెంబర్ల సభ్యత్వకాలము నాలు గేండ్లుగా నుండవచ్చును. క్రింది సభకును శిష్టసభకును మరొక భేదము కూడ నుండవలెను. శిష్టసభలో ప్రతి మూఁడవ భాగమునకు రెండేండ్ల కొకసారి యెన్నికలు జరగవచ్చును. అనఁగా, శిష్టసభలో ముప్పది మంది యున్నయెడల వారిలో పదిమంది ఈ యేఁటను మరి పదిమంది మరి రెండేండ్లకును తక్కిన పదిమంది మరి నాలు గేండ్లకును ఎన్నుకొనఁబడుచుండవలెను. ఇప్పటినుండి ఆ రేండ్లకు గాక ఇప్పుడు ఎన్నుకొనఁబడినవారి సభ్యత్వకాల మైపోయి వారి స్థానములకు తిరిగి యెన్నికలు జరగవలసియుండును. ఇట్లు జరిగినయెడల శిష్టసభలో శిష్టసభాకార్యములం దనుభవము కలవా రెల్లప్పుడు నుందురు. అందఱు నొకేసారి యెన్నుకొనఁబడినయెడల అందఱును ఆ సభాకార్యక్రమము నెఱుఁగనివారే యెన్నుకొనఁబడవచ్చును. అంతే కాక, నేను సూచించిన పద్ధతివలన ప్రజాభిప్రాయ మెట్లున్నదియు ప్రతి రెండేండ్లకును తెలిసికొనుట కవకాశ ముండును. మన దేశమునకు పూర్తియైన స్వాతంత్ర్యము వచ్చునపుడు కార్యనిర్వాహకసభ యీ క్రింది విధముగా నియమింపఁబడవచ్చును. రెండు సభలును కలిసి ఒక మంత్రి నెన్నుకొనవచ్చును. అతఁడు ఆ రెండు సభలలోనివారినుండి ఆర్వురిని కాని ఏడుగురను కాని తనకు సహాయమంత్రులనుగా తీసికొనవచ్చును. తనయందు నమ్మకము లేదని ఏ సభవారైన అనినయెడల, అతఁడు మంత్రిత్వమును వదలుకొనవలసియుండును. ప్రస్తుతము కార్యనిర్వాహక సభలో గవర్నరు జనరలు గారు కాక ఆఱుగురు సభికు లుండవచ్చును. వారిలో ముగ్గురు ఆంగ్లేయులుగను గవర్నరు జనరలు గారిచే నిర్వచింపఁబడినవారుగను, తక్కిన ముగ్గురును హైందవులుగను రెండు సభలచేత నెన్నుకొనఁబడినవారుగను నుండవలెను. మిలిటరీ విదేశసంబంధముల విషయములలో కొంతకాలమునకును ఈ సభల కధికార ముండఁగూడదు. తక్కిన యధికారముల పట్ల కాంగ్రెసు - లీగు స్కీము ననుసరింపఁబడవలెను. దీనిని బట్టి కాంగ్రెసు స్కీమునందుకంటె హెచ్చధికారముల నీ సభలకు నే నడుగుట లేదని స్పష్టము. నేను చేసిన మార్పుల్లను రెండవ సభ యుంచవలె ననుటయు మొదటిసభలో 120మంది ప్రజాప్రతినిధులును 30 మంది గవర్నమెంటు నిర్వచితులును నుండుటకు బదులు 116 గురు బ్రిటిషిండియా ప్రతినిధులును 34 గురు స్వదేశసంస్థానప్రజలచే నెన్నుకొనఁబడినవారును నుండవలె ననుటయు మాత్రమే. రెండవ సభలో బ్రిటిషిండియా ప్రతినిధులు తక్కువ యున్నారని నెడి యభ్యంతరము కన్పింపవచ్చును. అట్లు గాకున్న, సంస్థానములవారు తమ మాట చెల్లదని భయపడవచ్చును. ఇంతకును సంస్థానముల ప్రతినిధు లిద్దఱు మన పక్షమున వోటిచ్చిన, అధికసంఖ్యను వోట్లు మనకే వచ్చును

నేనీ స్కీమును తయారు చేయుటలో కొన్ని చోట్ల పొరపాట్లకు లోనై యుండవచ్చును. ఇదితప్ప మరియొక స్కీమును తయారు చేయుటకు వీలు లేదని నా యభిప్రాయ మెన్నఁటికిని కాదు. సామ్రాజ్య రాజ్యాంగతంత్రమునందు స్వదేశసంస్థానములకు స్థాన మిచ్చుటలో మనము గమనింపవలసిన సిద్ధాంతములను కొన్నిటిని సూచింపఁగలిగితి నేని, నా శ్రమ యంతయు వృథా కాలేదని సంతుష్టుఁడ నయ్యెద.

సాత్త్వికనిరోధము

వల్లూరి సూర్యనారాయణరావు పంతులు గారు, ఎం. ఏ., బి. ఎల్., ఎల్. టి.

మన రాజకీయాందోళనమునకు సాత్త్వికనిరోధ మనునది నిబంధనానుకూలాయుధములలో ప్రధానమైన దని గాంధి గారు దక్షిణాఫ్రికాలో జరుపఁగలిగిన చర్యలవలన మనవారు గ్రహింపఁగలిగిరి. కాని, పెక్కువేల సంవత్సరములనుండి మన దేశీయులు బలవంతుల దౌర్జన్యమును బాపుటకు దీనిని జయప్రదముగ నుపయోగించుచుండినట్లు మన పురాణములు మొదలగు పూర్వచరిత్రలవలన స్పష్టపడుచున్నది.

శరీరబలముకంటె ఆత్మబలము పెక్కుమడుంగు లెక్కువ బలీయ మైనది. రాజకీయబాధలను గాని మరి యే యితరబాధలను గాని తొలఁగించుకొనఁదలఁచినపుడు జనులు తమ యాత్మబలమునే సదా యుపయోగించుచున్నయెడల, ఇప్పటి యనవసరపు కష్టములకు మనము లోనుగాకుండియుందుము. ఒకానొకప్పుడు బలము నుపయోగించుటవలన జయప్రద మగు ఫలములు త్వరలో కనిపింపకపోయినను బాధ లేదు. పరిపాలకులకుఁ గాని ఇతరప్రజలకుఁ గాని ఏ విధమైన హానిని కలుగఁజేసినవారము కాము. మనమే యిడుమల నొందుదుము. దీనిలో అపజయ మనునది లేనే లేదు. దీని నుపయోగించిన కొలఁది మనుజుఁడు మరింత ధైర్యవంతుఁడై క్రమక్రమముగ తాను స్వార్థత్యాగమూర్తి యగుచుండును. న్యాయమునకొఱకు ఈ శక్తిని ప్రయోగించునపుడు దీనిని శరీరబల మెంత గాఢముగ నెదుర్కొన్నను తుదకు సత్యము జయించితీరును. ఈ యాత్మబలము నుపయోగించువారు అనేకకష్టములకు పాలైనప్పటికిని ఆ కష్టములే వారికి ఆనందజనకము లగుచుండును. కాఁబట్టి, ఈ యాయుధము నుపయోగించువారు ధనదారపుత్త్రాదులను లక్ష్యము చేయక మిక్కిలి ధైర్యవంతులుగ నుండవలెను. వీరు తమ శరీరబలము నుపయోగించి, ఇతరుల నెన్నటికిని ఎంత మాత్రమును బాధ నొందింపఁగూడదు; 'అహింసా పరమో ధర్మః' యను నీతివాక్యమును మఱువఁగూడదు.

తన శరీరముకంటె తన యాత్మ వేఱుగా నున్నదని గ్రహించినవాఁడే ఈ శక్తి నుపయోగింపఁగలఁడు. తన ప్రభువుల యాజ్ఞలు న్యాయమైనవి కావని తాను త్రికరణశుద్ధిగ నమ్మినపుడు వాని నుల్లంఘించుటలో తన ప్రాణము నైనను గోల్పోవుటకు సంసిద్ధుఁడుగా నుండవలెను. ఇట్టివాఁడు తన శత్రువులను కూడ ప్రేమింపఁగలఁడు. ఒక రక్తపు బొట్టయిన పడకుండ, ప్రయోక్తలను లక్ష్యభూతులను కూడ తరింపఁజేయఁగల మహాద్భుతశక్తి ఈ యాత్మశక్తియే యని చెప్పక తీరదు. ఇది అనేకధారలు గల వాడి యైన కత్తి. దీని ప్రయోగమువలనఁ గలుగు ఫలములు బహుదూరము వ్యాపింపఁగలవు. ఈ కత్తి త్రుప్పు పట్టదు. దీని నెవరును దొంగిలింపలేరు. ఈ కత్తి నుపయోగించు వారిలో ఎంత పోటీ యేర్పడినను, వారికి అలసట యనునది యుండనే యుండదు. ఈ కత్తికి ఒఱ లేదు. దీనిని బలవంతముగ ఎవరును లాఁగుకొని పోలేరు.

రాజకీయసంస్కరణములు కావలె ననువారు స్వార్థత్యాగులై యుండవలెను. వీరు ఏ విధమైన దౌర్జన్యము నుపయోగింపక తామే కష్టముల ననుభవించుటకు సిద్ధముగ నుండవలెను. అసూయను తమ ప్రేమచేత జయింపవలెను. మోటు బల మైన శరీరబలమును తమ యాత్మశక్తిచేత జయింపవలెను. మనుష్యమాత్రులైన రాజులయందలి భక్తి దైవభక్తికి లోఁబడవలెను. మానవనిర్మాణముకంటె దైవనిర్మాణము వేఱుగా నున్నదని తన మనస్సాక్షి గట్టిగ బోధించుటచేత, మొదటిదానికి తాను లోఁబడనపుడు, ఒకవేళ తన యభిప్రాయము పొరబాటయినను, తానే బాధలను పొందును గాని ఇతరులకు ఎట్టి కష్టములను కలుగఁజేయఁడు. తా నెట్టి బాధలను పొందుచున్నను, రాజ్యాంగనిర్మాణము యథాప్రకారము నెమ్మదిగా దానియంతట నది సాఁగిపోవుచుండును. ఒకవేళ తన యభిప్రాయమే న్యాయ మైన దైనయెడల, పరిపాలకులు ఏర్పఱచిన శిక్షలకు మిక్కిలి సంతోషముతో తాను లోఁబడి భవిష్యత్ఫలములను కాలమునకును బహుజనాభిప్రాయమునకును వదలివేయుచుండును.

ఈ యాత్మశక్తి నుపయోగించుటకు ప్రతివాఁడును

తగఁడు. గాంధి తిలకు మహారాజుల వంటివారు అరుదుగ నున్నారు. ఈ యభ్యాసములో నిష్ణాతులై యున్నఁగాని నిర్భయత్వ మలవడదు. మనము పిఱికిపందల మగుట ఇతరులను హింసించుటకు శక్తి చాలనివార మగుటవలన కాదు, చచ్చుటకు ధైర్యము లేకపోవుటవలననే. పాశ్చాత్యదేశములలోవలెనే, మన యిండియా దేశములో కొందఱు అరాజకులు బయలుదేఱి తమ దేశమునకు హాని కలిగించుచున్నా రని దురభిప్రాయపడి ఇతరులను హత్య కావించుచుండిరి. వీరు సదుద్దేశముతో దేశసేవ చేయుచున్నా మనెడి దుర్భ్రమ కలిగి ఇట్టి దుష్టకార్యములను చేయుచున్నారు. కాని, వీనివలన ఎట్టి ప్రయోజనమును లేదు సరి కదా, వీరు తమ దేశమును మరింత కష్టముల పాలు చేయుదురు. ఇట్టివారు నిస్సందేహముగ పిఱికిపంద లని చెప్పవచ్చును. తమ కడుపులో నున్నదానిని వెలికిఁ గ్రక్కలేక, జైలునకు పోవుటకు సిద్ధముగా నుండఁజాలక రహస్యముగ నిరపరాధులను నిష్కారణముగ చంపి వీలైనయెడల తప్పించుకొని పాఱిపోవుటకు ప్రయత్నించువారిని ధీరు లని యెట్లనఁగలము? ఇట్టి హంతకులు స్వరాజ్యపరిపాలనమును మాత్రము సాఁగనిచ్చెదరా? వీరు తమ దేశమునకుఁ గాని తోడి మానవులకుఁ గాని తుదకు తమ యైహికాముష్మిక సుఖములకుఁ గాని యెట్లు తోడ్పడఁజాలుదురు?

ఈ సాత్త్వికనిరోధమునే సత్యాగ్రహ మని గాంధిగారు గుజరాతీభాషలో వ్రాయుచున్నారు. ఇది మతసంబంధ మైన యాయుధము. మతమందు నమ్మకము గలవారే దీనిని తెలివితోను ధైర్యముతోను ఉపయోగించఁగలరు. ప్రహ్లాదుఁడు అంబరీషుఁడు మీరాబాయి మొదలగువారు సాత్త్వికనిరోధకులే. పాశ్చాత్యులు తమ భుజశక్తిచేత స్వరాజ్యమును సంపాదించుకొనఁగలిగిరి. దానిచేతనే, వారి స్వాతంత్ర్యమునకు భంగము కలుగవచ్చును. మన యిండియా దేశమువారు తమ యాత్మబలముచేతనే దానిని సంపాదించుకొనవలసియున్నది. ఎట్టి కృషియు లేక ఉచితముగా ఈయఁబడిన స్వరాజ్యము స్వరాజ్యమే కాదు. దాని నెప్పుడు నిలుపుకొనఁజాలము. ప్రజలు తమ శక్తిని తాము తెలిసికొనఁజాలనపుడు వారిలో నిజ మైన యుద్బోధ కలుగనే కలుగదు.

సాత్త్వికనిరోధి తన పరిపాలకులకు ఎట్టి తొందరను కలిగింపఁడు. అవిధేయుఁడుగ నెప్పుడు కనఁబడఁడు. పాలకులు తప్పులు చేయుచున్నా రని తాను నమ్మినపుడు, వారి యకార్యకరణములను బహిరంగముగ నిర్భయముగ విమర్శించును. శిష్టాచారస్మృతులకు వ్యతిరేకముగ నడచినాఁ డని పాలకులు విధించు శిక్షలను సంతోషముతో అనుభవించును. రాజులకు భయపడి తన విధాయకకృత్యములను విడువఁడు. సహింపఁదగిన కష్టములకు సర్కారువారికి మహజరులు పెట్టుకొనవచ్చును గాని, సహింపఁగూడనివానిని త్రోలఁగించుటకు సాత్త్వికనిరోధముకంటె మేలైన యాయుధము లేదు. దీనికి రాజాధిరాజులు కూడ తప్పక లొంగిపోవుదురు.

ఈ సాత్త్వికనిరోధయుద్ధము బలహీనుల కేర్పడిన దని తృణీకారముగ కొందఱు అనెదరు. యుద్ధరంగమునం దుండు సైనికునికంటె ఈ సాత్త్వికనిరోధి యెక్కువ ధైర్యవంతుఁడుగా నుండవలెను. మొదటివానిది తాత్కాలికముగ కలుగఁజేసికొన్న శౌర్యము. ఈతనిది యావజ్జీవము పెంచి పోషింప వృద్ధి యగుచుండు శౌర్యము. నిజము మాట్లాడిన రాజద్రోహదోషమైనను, నిజమునే ధైర్యముగ పలికి శిక్ష నొందుటకు సిద్ధపడినవాఁడే నిజ మైన సాత్త్వికనిరోధి. ఇట్టివానితో పెక్కువేలమంది కారాగృహమునకు పోవుటకు సిద్ధముగా నుందురు.

ఈ సాత్త్వికనిరోధము ఒకే సమయమందు ఒకే స్థలమందు పెక్కుమంది కలసి చేయవలసియుండు ననియు, సర్కారుద్యోగములను ఒకేసారి మానివేయుట పన్నుల నందఱు ఒకేసారి నిరాకరించుట జరుగవలె ననియు, ఇట్టి యైకమత్యము మన దేశములో రాఁజాల దనియు, కాఁబట్టి సాత్త్వికనిరోధాయుధమువలన రాజకీయసంస్కరణములు కలుగుట తటస్థపడ దనియు కొందఱి యభిప్రాయము. వీరు సాత్త్వికనిరోధతత్త్వమును సరిగా గ్రహింపలేదు. సర్కారువారిమీఁద ఒక్కసారిగ కొంతమంది ప్రజలు కుట్రచేసి కత్తి కట్టవలసియుండు ననుట తప్పు. పాలకులమీఁద ఏ విధ మైన యసూయ గాని మన కుండఁగూడదు. ఎవరు తనతో చేరినను చేరకపోయినను తన విధ్యుక్తకార్యమును తాను చేయుచు, సర్కారువారు విధించు శిక్షలను ధైర్యముతో ననుభవించుటకు సిద్ధముగా నున్న వ్యక్తియే సాత్త్వికనిరోధి. తనతో పెక్కుమంది చేరినయెడల తనకు శిక్ష తప్పు నేమో యని యెదురుచూచుచుండెడివాఁడు ఈ సాధనము నుపయోగించుటకు తగఁడు.

ఆంధ్రకవుల యపరాధములు

[illegible]దాసులు రామకృష్ణకవులు

ఆంధ్రలోకోపకారము నాంచు
 భారతమ్మును నన్నయార్యుండు దెలుఁగు
జేయుచున్నాఁ [illegible] బడాయి గాక
తొంటి సంస్కృతపద్య [illegible] చెప్పఁడే! 1

క. నారాయణభట్టారకుఁ
గూరిమి సహాయుఁ [illegible] గాఁడక్
నేరిచి నన్నయ పాద్యుఁడు
వీఱిఁడి గా [illegible]? [illegible] విన్నారుకొనిన. 2

ఉ. వీర్యము సర్వముం దెమల్చి నే టుఁగ దక్కన యూర్ధ్వ నాలుగో
మిర్యములట్టి పద్యముల మేల్మిని. పోలుపనా నధ్వరీశా
చార్యుని భారతంబు కని నైపక నన్నయ చేసినట్టి దు
ష్కార్యము నీరగారకముఁ గాల్చ రె? నిక్కము యేని రొంకక్కడన్. 3

తే. సరసకవిరాజు మంత్రి భాస్కరునికన్న
నెక్కుడగువాఁడ నని కదా యెఱ్ఱప్రెగడ
మఱలఁ దెనిఁగింపఁ బూనె రామాయణంబు
నూఁగఁ బేరును లేకుండ నూరక చెడ. 4

తే. పామరుఁడువోలెఁ దిక్కనసోమయాజి
తెలిచి యాంధ్రీకరింపక విడిచినట్టి
భారతమ్మున ప్రేల్పెట్టఁబట్టి కాని
యెఱ్ఱప్రెగ్గడ బండార మెవ రెఱుఁగరు? 5

క. మన యెఱ్ఱన హరివంశముఁ
దెనిఁగించినవాఁడు మంచిదే నాచన సో
మన యుత్తరహరివంశముఁ
గనుఁడీ! యది యెంత చక్కఁగా నున్నదియో. 6

తే. అచ్చతెనుఁగు పదంబుల నిచ్చకోలఁదిఁ
బుచ్చి తలతిక్క యన్వయమ్ములను బెట్టి
పాడుచేసెను నన్నయభట్టు దారి
యుభయకవిమిత్రు లవ! త్రిక్కయొజ్జ గాదు. 7

తే. తనదు సంస్కృతభావములోఁ దగిన శక్తి
లేమి మొఱఁగఁగఁ దిక్కనసోమపీథి
యట్టె బిగఁబట్టి యొక శ్లోక మల్లెఁ గాక
యుభయకవిమిత్ర బిరుద మే ప్రభు వొసంగె? 8

క. [illegible] తెలియక
[illegible] యొక పాటి వాక్యసందర్భంబున్
[illegible]
[illegible] పాండిత్యంబు వేఱ యాసాఁగఁగ నేలా? 9

క. [illegible] కయిసెరుఁ
గుమ్మరి గురవయ్య లేఖకుండఁట! యిది యె
ల్లం [illegible]
కొమ్ము గలుగు వేల్పు వ్రాయఁ గుదెరిన లాగో? 10

తే. గురుతులక్కిష్టుఁడయి విద్యఁ గఱవఁబోక
సహజపాండిత్యుఁడ నటంచు సంబరపడు
పోతనామాత్యు నే రాజు పూజ సేయు?
దేవరల దయ్యముల నే స్తుతింప కేమి? 11

క. ఏ కాలమందుఁ గానీ
వ్యాకరణాదులఁ బ్రశస్తి వడసిన కవులం
జేకొంద్రు నృపులు; కొండ్రె య
వాకు లిని చవాకు లిన్ని వలికెడువారిన్? 12

ఆ. పాడి కవిత్వ మల్లు పోతరాజును కోరు
వేఁడు పిలిచి గౌరవింపరాఁడు
హాలికుఁడయి రేఁగి యవనీశ్వరులఁ దిట్టె
నక్క ద్రాక్షపండ్ల నానుడి గతి. 13

తే. నావు సర్వజ్ఞసింహభూరమణుతోడ
బావ శ్రీనాథకవిసార్వభౌముఁ డేమొ
చెప్పి తక్కరుణాపాత్రుఁ జేయు పదవ
భోగినీదండకము నాఁడె పోతరాజు. 14

ఉ. ఊరును పేర లేక పడియున్న తటిన్ మడి గట్టుకొన్నటుల్
నేరుపు లాడుచుండెద రనేకులు, లభ్యము గాఁగ నెట్టి క
ర్మ్యాటితి లేని సిద్ధపడి కొంచెపుఁ గార్యము లాచరింతు, రీ
తీరు ప్రపంచమందుఁ గలదే; మన పోతన నెన్న నేటికిన్? 15

తే. ఆంధ్రకవిచక్రవర్తుల కందఱకును
నీ పలుకు చాలు మేలుబంతి యగుఁగాక!
తెలుఁగు నేఁతయె కా? స్వతంత్రించి నీవు
చేసినది యేది? శ్రీనాథ! చెప్పుకోఁగ. 8

ఉ. పద్యకవిత్వ మెట్టి మంజరీద్విపదం బ
న్నాటికి కంటె నాం దెలిపితి
వరి స్వతంత్రకావ్య మని యేమి మెచ్చుకో
వలెనకా? కమలనాభశాస్త్రి! 17

తే. ఎఱుచిం చినవార లేనియు నెమ్మి మెదరుం
గట్టుకొందురె? శ్రీనాటకపితామహ్య!
సానికూఁతుల రేకుల పిఠాపురాను కొను
బలికతి కావ్యపాకము బయలుగాదు! 18

తే. టంకములఁ దీర్థ మాడి కడాని గిన్నె
లందు భోజన మొనరించి యందలంబు
లెక్కి తిరిగిన గొప్ప కవీశ్వరుండె
యగును శ్రీనాథుఁడు, గుణాఢ్యుఁ డగునొ? కాఁడొ? 19

తే. ప్రౌఢిమాలికచేఁ దాళపత్త్రపుస్త
కాటవుల నర్థపుందెరువాట్లు గొట్టి
కొల్లఁతేఁబడు నని కుకవిని గొసరి తిట్టి
పెద్దన యొనర్చినట్టి తప్పిదము నదియె. 20

తే. మాఱన కథావిధానముఁ జూఱలాడి
కోని శ్రీనాథు తెరువులఁ గొల్లగొట్టి
మనుచరిత్రం బొనర్చి పెద్దన గడించె
నాంధ్రకవితాపితామహుం డన్న బిరుదు. 21

ఆ. మనుచరిత్ర మందుకొని రాజు పెద్దన
పల్లకిఁ దన కేలఁ బట్టి యెత్తె
నడిగినట్టు లగ్రహారంబు లిడె ముక్కు
తిమ్మనార్యు కంటె నట్టిఁ డనియొ? 22

తే. తనదు నంతఃపురమునకు మనసులందు
నెడమడుగు పుట్ట ముద్దు లొల్కెడు నుడులను
పారిజాతాపహరణంబుఁ బల్కి మార్చి
నట్టి తిమ్మన ఋణము రా జెట్టు తీర్చు? 23

తే. కృష్ణరాయఁడు చేసిన విష్ణుచిత్త
కావ్యమందలి భావము గ్రావ్యమె యగు;
నెన్ని మార్లు పఠించిన నెఱుకపడని
నట్టి పాషాణపాక మెవ్వండు నదువు? 24

తే. శ్లేషకావ్యంబుఁ జెప్పి విశేషయశముఁ
గలిగి పింగళి సూరన గడుసువాఁడె
కాని, శుభము స్తవని యనేమి? గాయిడంబుఁ
దెలుఁగుఁ జేసినవాఁడు వైదికుఁడు పరి. 25

తే. కవనధోరణి కల్పనాగౌరవంబు
శబ్దసౌష్ఠవమును లెస్స సంబరంబె;
భోగఁపుఁబడంతులా కళాపూర్ణకథకు
నెత్తిన ప్రధాననాయిక! యెంత తప్పు! 26

తే. బిగని గర్వంబుసంజేసి తన్నుఁ దానె
పొగడుకొనువాఁ డటంచుఁ జెప్పుదురుగాక,
నాలి పలుకులు రావు తెనాలిరాము
కృష్ణకవి నోట బంగారు గిలకదీట. 27

తే. ఒకఁడు స్వప్నప్రకారము నుగ్గడింప
నెల్లవారలకుఁ గలలె తెల్లవార్లు
నవ్విదు రను తలంపు లే దెవ్వరికిని
పేరుకొన నేమిటికి నట్టి బీద కవుల? 28

తే. దేవతాప్రార్థనంబును దేశనగర
రాజవర్ణనములు కథారచన యంత
త్రొక్కి విడిచిన పుంతయే దిక్కుమాలి
కవనమును జెప్పదిగిన ప్రజ్ఞానిధులకు. 29

క. గాసటబీసట వేలుపు
బాసం గిరియించి యాంధ్రభాషాగ్రంధా
భ్యాసము లేకయె తెలుఁగులఁ
జేసెద మనుచుండ్రు బుధులు సిగ్గెఱుఁగరొకో? 30

తే. పూర్వకవిరాజులకు నిది భూషణంబొ
దూషణమొ యనుకొనుఁడు మీ తోఁచినట్లు;
నన్నయాదుల పట్ల మాకన్నఁ గూర్మి
గలుగువారలు లేరు జగమ్మునందు. 31

తే. మద్రనగరాంధ్రవిద్వత్సమాజదత్త
నూత్నవిషయక్రియాలబ్ధరత్నఖచిత
హేమబిరుదాభిరాములు రామకృష్ణ
రచయితలు పిఠపురయువరాజగురులు. 32

ఉ. తెక్కలు కట్టుకొన్న గతి రివ్వున నేగుదు వంచు కాలమా!
ఎక్కడివి వ్రాసెనొక్కొ? భరియింపఁగరాని వియోగబాధ వాఁ
డొక్క నిమేషమున్ బడసియుండఁడు, నిక్కము; కాకయున్నచో,
ఇక్కరణిన్ రచించునటె యెంతటి జ్ఞానవిహీనుఁడేనియున్?—కా. గో. రా.

Mr. AUSTIN CHAMBERLAIN



ఆస్టిన్ చెంబరలేన్ గారు

SIR JOHN FORREST



సర్ జాన్ ఫారెస్టు గారు

Mr. ROBERT ROGERS



రాబర్టు రోజర్సు గారు

Mr. W F MASSEY



డబ్లియు. ఎఫ్. మాసి గారు

Dr. BETHMAN HALLWEG



డాక్టరు బెత్మను హాల్వెగ్గు గారు

HON. ROBERT LANSING



గౌ. రాబర్టు లాన్సింగు గారు

HON. JOSEPHUN DANIELS



గౌ. జోసిఫన్ డానియల్సు గారు

HON. NEUTON D BAKER



గౌ. న్యూటన్ డి. బేకరు గారు

HON JAMES W. GERARD



గౌ. జేమ్సు డబ్లియు. జిరార్డు గారు

KING ALEXANDER OF GREE'E



గ్రీసుదేశపు రాజు అలగ్జాండరు గారు

THE GREEK ROYAL FAMILY



గ్రీసుదేశపు రాజకుటుంబము

JOAND'ARC AT RHEIMS



రీమ్సువద్ద జోన్డి ఆర్కు గారి

GEORGE WASHINGTON



జార్జి వాషింగుటను గారు

మోటారుబండ్లు, మోటారుత్రొక్కుడు బండ్లు గల

మహానుభావులారా!



ఈ సంవత్సరము ప్రపంచమం దింతటను ఘోర సంగ్రామముతో కూడుకొనుటచే మీ బండ్లకు వలయు పరికరములను కొనుటలో మీరు కొంచెము జాగ్రత్తగ నుండవలయును. కొంచెము నిదానింపవలయును. మోటారుబండ్ల పరికరములు అనేకమార్పులను జెందినవి. కాన మంచివి గొనుటలో విశేషపరిజ్ఞాన ముండవలయును. మంచి వానిని కొనుటలో గూడ అనుభవము కలిగియుండవలెను. సరియైన ధరలు, నమ్మకమైన వస్తువులు వలయు నన్న మా పేర వ్రాసి తెలిసికొనుడు. క్రొత్తవిధానములతో మేము పరీక్షించి మీకు సౌకర్యములను కలుగజేయగలము. అనుభవశాలు రగు ఇంజనీరులు గూడ మా వద్ద నున్నారు. 25 ఏండ్లనుండి సైకిలులను అమ్ముచున్నారము. మరమ్మతు చేసి విఖ్యాతిగడంచినారము. 15 సంవత్సరములనుండి మోటారుబండ్ల నమ్ముచున్నారము. మా వద్ద ఈ క్రింది బండ్లు వాని పరికరములు ఎల్లప్పుడును ఉండును.

మిచిలిన్ బండి, సైకిలు టైరులు	ల్యూకాస్ సైకిలు మోటారు పరికరములు	ప్రైసెస్ వ్యాక్యూం యితర మంచి చమురు	ఆశ్చర్యకరమగు నునుపు నిగారింపు జేయు పదార్థము	డైనమో బ్యాటరీలు మాగ్నిటోసు తదితర పరికరములు

మీ బండ్లకు రంగుగాని మరమ్మతుగాని వలయుచో మా కంపుడు. సరిపరచి మీ కప్పగించెదము.

(10)

అడిసన్ కంపెనీ, మదరాసు.

మేము వందలకొలది నేర్పరులగు పనివారలను మోటారుబండ్ల పనియందు ప్రముఖు లగు యూరపియనుల విచారణక్రింద నియమించి ఆరోగ్యవంతము లగు మందిరములందు పని చేయించుచుందుము.

డైరక్టరులు:— టి. లూకర్, డబ్ల్యు. హెచ్. లూకర్, ఎ. టి. లూకర్.

సంస్కృతభాషలోని కొన్ని విస్మృతనాటకములు

మానవల్లి రామకృష్ణకవి గారు, ఎమ్. ఏ.

అహో! పృథివి నేటికని రత్నగర్భయే. నేఁడు వానను భోగించెడివారము ఎందఱ రత్నములఁ జేసి చెప్పవలె? శాకుంతలోత్తరరామచరితరత్నావళీస్వప్నవాసవదత్తములు చదివి యింక సంస్కృతభాషలో నుత్తమనాటకములు కలవా యని వెక్కిరింతురు. తలఁచుచున్నారు. విస్మృతిమహార్ణవములోఁ గాల పురుషుని దండఘాతమునకుఁ దూఁట్లుపడి మునిఁగిపోయిన కృతిరాకల నిప్పుడిప్పుడు మహాప్రయత్నముల వెలువరింపఁగా కవిలోక సుతి విశాల మనియుఁ గావ్యవినోదులకు విహారరమణీయము లగు నారామములు వయోబుద్ధివిద్యాదిగుణవిశిష్టుల కొక్కొక్కరికిఁ దగినట్లు పెక్కులు కల వనియు నిరుపాధికసుఖాసక్తుల కుద్ఘోషింపఁ జాలి నన్ని శిల్పవైచిత్ర్యములు పొడగానవచ్చుచున్నవి. ఈ వ్యాసమునఁ గొన్ని రూపకములఁ గూర్చి ప్రస్తావించి వేపలము నామావశిష్టము లగు మఱికొన్ని రూపకములఁ బేర్కొన్నచో లోకులు హాని సంపాదించి మాసిపోవుచున్న మహాకవికీర్తిచిత్రముల కంచుక మెఱుఁగు వెట్టి వానిఁ బునరుజ్జీవింపఁజేసి కృతార్థు లగుదురుగాక యని యీ యల్పప్రయత్నమునకు దిగితిమి.

మేము నిశ్చితాంశసందిగ్ధాంశముల సూచించునట్లు సర్వత్ర ప్రమాణబుద్ధితో వ్రాయఁగలము కాని యొకొక్క మాటకు సాధ్యాగములు మాపి తిమకుఁ దామె స్త్రీలో పురుషులో యని సందేహము సైతము కలుగఁజాలినట్టి మహాపురుషుల మేము మెప్పింపఁ జాలము. దీనిని సంస్కృతభాషలో రచించి సర్వసామాన్యముగాఁ బ్రచురింపవలసియున్నను మాకు గీర్వాణభాషలో వచనరచనాకౌశల మలవడకుండుటయు నాంధ్రభాషపైఁ గల పక్షపాతమును నాంధ్రుల బహుపథసంచరణశీలమును నీ యుద్యమమునకుఁ గారణము లయ్యె.

ఈనడుమఁ గొన్ని నష్టప్రాయము లగు నలంకారశాస్త్రగ్రంథములు లభింప వాని శోధించితిమి. కొన్ని నాటకములు లభింపఁ జదివి యానందించితిమి. పైవానిలో శారదాతనయుని భావప్రకాశము, భోజదేవుని శృంగారప్రకాశము, అభినవగుప్తపాదుల నాట్యశాస్త్రవ్యాఖ్యానము, అమృతానందుని కావ్యాలంకారసంగ్రహము, ముకుళుని యుద్భటాలంకారవ్యాఖ్యయు ముఖ్యములు. వీనిలోఁ బేర్కొన్న నాటకములు పెక్కు లుత్పన్నము లయ్యె. వానిలోఁ గొన్నిటిఁ బేర్కొని ప్రలబ్ధనాటకముల గుఱించి విస్తరించెదము.

దశమావస్థ రూపకముల వర్ణించుట నిషేధ్య మనియు నాయకమృతి పునరుజ్జీవనమునఁ బర్యవసించునేని దుష్టము కాదని చెప్పుచు శారదాతనయుఁడు, "చంద్రాపీడస్య మరణం ప్రత్యుజ్జీవనకాంక్షయా కల్పితం ఘటనాసేన యథా శారదచంద్రికా" యనెను. బాణుని కాదంబరిలోని కాదంబరీకథయే కదా శారదచంద్రిక కావలయు. "... ఉండు, అంగే సంగజ్వరహుతవహ శ్వసిత ధ్యానముద్రా, ... కరకమలయో దీప్తిశయ్యా కపోలః। అంసే వీణా కుచపరిసరే చందనం వాచి ముద్రా। తస్యాః సర్వం కృత మితి పునస్త్వాం వినా క్వాప చేత." అని యుదాహరించిన పద్యము కాదంబరీవిరహావస్థను సూచించు నని చెప్పుటచే శారదచంద్రికలోనిదె కావలయు.

హైహయవంశస్థు లగు కలచురిరాజులలోఁ బ్రఖ్యాతుఁ డగు ననంగహర్షుఁడు తాపసవత్సరాజ మను నాటకమును రత్నావళీస్వప్నవాసవదత్తిక దాభాగములఁ గైకొని రచించెను. ఇతఁడు క్రీ. శ. 7-8 శతాబ్దులలో నుండినవాఁడు. ఈ నాటకరాజము మనకు లభింపకున్నను యూరోపుదేశమున నొక్క ప్రతి యెచ్చటనో నిలిచియున్నది. దీనిలోని పద్యములు విప్రలంభకరుణరసప్రధానములుగా నానందవర్ధనభోజాదు లుదాహరించిరి. దీనిలోఁ బద్మావతి నుదయనుఁడు పరిణయమాడినను వాసవదత్తపైఁ గల మోహమునే విప్రలంభావస్థచేఁ బ్రకటించుచు హృదయమును నీరుగాఁ గరఁచు భావములు వెలువరించును. తృతీయాంకమున, లావణకాగ్నిలోఁ గాలిన వాసవదత్తను స్మరించుచు, "సర్వత్ర జ్వలితేషు వేశ్మసు భయా దాలీజనే విద్రుతే। శ్వాసోత్కంపవిహస్తయా ప్రతిపదం దేవ్యా పతంత్యా తయా। హా నాథేతి ముహుః ప్రలాపపరయా దగ్ధం వరాక్యా తథా। శాంతేనాపి వయం తు తేన దహనేనాద్యాపి దహ్యామహే." చతుర్థాంకమున, "జీవి స్వీకృతమానసస్య నియతం స్వప్నాయమానస్య మే। తద్గోత్రగ్రహణాదియం సువదనా యాయాత్కథం నవ్యథాత్। ఇత్థం యంత్రణయా కథం కథమపి క్షీణా నిశా జాగ్రతో। దాక్షిణ్యోపహతేన సా ప్రియతమా స్వప్నేపి నాసాదితా."

విశాఖదేవుఁ డభిసారికాచండిక మను వత్సరాజపద్మావతీపరిణయవాసవదత్తావిప్రలంభము నే వర్ణించు నాటకమును రచించె. ఇందుఁ బద్మావతి పుత్రవధను సమ్మతింపఁగా రాజు క్రింది వాక్యముల నామె హృదయము భేదించును "పదుష్టోగ్రగ్రాహం సరిత మవగాహః శ్రమవశా। దుపాలీఢః శాఖాం ఫలకుసుమలోభాద్విషతరోః। ఫణావి.... నార్థిచ్యుతిపరిచయాం క్రౌర్యనిరతాం। విషజ్వాలాగర్భాం చిర మురగకన్యా మనుసృతః."

భవభూతిని మెచ్చి సమ్మానించిన కాన్యకుబ్జాధీశుఁడు యశోవర్మ రచించిన రామాభ్యుదయము షడంకనాటక మతిమనోహరముగా నుండు నని యూహింపఁదగియున్నది.

విభానే వంచయతి స్వరణసుఖే రచ్యా హాతిహృదయమేతన్మే." అని పలవించును. పాటలిపుత్రమును జొచ్చి నిర్వ్యాజసుఖసంప న్మనోహరమగు తన శైశవావస్థను దలంచుకొనుచు "కాలాపకష్ట రతి భంగురత్వా త్ప్రక్షీణసంస్కారఘనాం స్మృతీనాం । స్ఫురంతి మే శైశవచేష్టితాని జాతిస్మరస్యేవ భవాంతరాణి." అని విలపించుట హృదయంగమమే. కీర్తిపతి లేక రాజ్యభారమును వహింపఁజాలక రాజు "శిరసివ దుర్వహం రాజ్యం విరాగిమనసు వహామి కాంతా యా మనస్వినీల విహస్యన్నినా కందుకల్పం రాజ్య ప్రతిభారం." అని హృదయతత్త్వమును నివేదించుచుఁ దన ప్రణయసంప్రయోగ సంస్మృతిలోఁ దవిలి "పాతుం పద్మసుగంధి లోలనయనం రో మాంచితం చందనా । న్యాకస్విద్రుగసాటలాధరపుటం వక్త్రం సరోజాన్నామితం । వైలక్ష్య ప్రతిషేధపక్ష్మబిగరా తిన్యాశ్రయా ముగ్ధయా । పశ్చాత్తామ్రరుచా కరేణ మమ తు ప్రచ్ఛాదితే లోచనే." అని స్వప్నములోవలె సుఖ మనుభవించును.

IV భగవదజ్జుకము

ఈ యేకాంక ప్రహసనమును రచించిన మహాకవి బోధాయనుఁ డని తద్వ్యాఖ్యాతృవచనమువలనఁ దెలియుచున్నది. బోధాయన కృత మగు మహానాటకము మాకుఁ జూడఁగలిగె. బోధాయనుఁడు మహాకవి యనియు క్రీ. శ. 1400 కంటెఁ బూర్వమువాఁ డనియు రఘువీరచరితనాటకమునఁ బ్రశంసించిన సుకుమారకవి వాక్యముల వలనఁ దెలియుచున్నది. సుకుమారుఁ డాత్మస్తుతిఁ బ్రకటించుచు "యైర్బోధాయనవాక్యపుష్పకలికాః కర్ణావతంసీ కృతా । యేషాం బిల్హణనూక్తిమౌక్తికసరాః కర్ణానలంకుర్వతే । మాధుర్యైకఘనాం మురారివచసా మస్వాది యైః స్వాదిమా । సంతుష్యంతి త ఏవ నూతనసుధావేణీషు వాణీషు నః." అనుటచే బోధాయనుఁడు ప్రఖ్యాతుఁ డగు వనియె తోఁచుచున్నది. ఇతఁడు శ్రౌతసూత్ర కారుఁడో బ్రహ్మసూత్రభాష్యకారుఁడో తదన్యుఁడో యీ గ్రంథమువలనఁ దెలియరాదు. ఈ చిన్న ప్రహసనము సహృదయులు తప్పక చదివి యానందింతురుగాక యని మాత్రమే చెప్ప సాహసింతుము కాని దాని శిల్పిచాతుర్య మిట్టి దని యెత్తి చూపుటకు మాకు సంవిత్ప్రభావము చాలదు. దీని కతివిపులవ్యాఖ్య యున్నను సామాన్యులకు నైత మిది యథోచితముగా రసవంతముగా నుండును; మద్దర్శనీవల్లభులకును సుఖసంచరణము నీయని హృదయసంవాదిరస నిష్యందమునను బొందుచుండును. కేవలము సద్దిముద్దకుఁగా నొకఁడు పరివ్రాజకు నాశ్రయించి శ్రమణకుఁడై భిక్షాటనముచే జీవించుచు గురువుతో ధర్మసూక్ష్మముల వాదించుచుండ నొకవాఁడు పరివ్రాజకుఁడు నిస్సంగత్వస్వరూపము బోధించుచు "సుఖేషు దుఃఖేషు చ నిత్యతుల్యతాం । భయేషు హర్షేషు చ నాతిరిక్తతాం । సుహృత్స్వమిత్రేషు చ భావతుల్యతాం।వదంతి తాం తత్త్వవిదోహ్యసంగతాం." అని రాగద్వేషముల మాధ్యస్థ్య ముపదేశింప శాండిల్యుఁ డట్లుండుట శక్యము కా దనఁ బరివ్రాజకుఁ డేల యన నీకు మాటిమాటికిఁ గోప మేల రావలయు నని శిష్యుఁ డడిగెను. "నీవు చదువ వని." "నే నధ్యయనము సేయకున్న ముక్తుఁ డగు నీ కేమయ్యె?" "ఉపగతుఁ డగు శిష్యుని క్షేమార్థము తాడనము సహితము విధేయము కావున నిన్నుఁ గొట్టెదను." "మచ్ఛరము కోపము లేక కొట్టెదరా! సంతోషమే. భిక్షావేళ యతిక్రమించె." "మూర్ఖ, ఇదె యుదయ మయ్యె, ఇంటింట గోఁకలియుఁ బొయ్యిలో నిప్పును బెట్టు వేళయె గదా. ఇంచుక విశ్రమార్థ ముద్యానము చొత్తము" "ప్రతిజ్ఞాహాని యగు; వలదు." "ఎట్లు?" "మీరు సమసుఖదుఃఖులు గదా!" "నా యాత్మ సమానసుఖదుఃఖమె; కర్మాత్మ విశ్రాంతి గోరుచున్నది." అని యీ రీతి సంభాషించుచుండ నొక వేశ్య యిరువురు చేటికలతో నుద్యానమునకు వచ్చి పూవులు గోయ ప్రయత్నించును. పరివ్రాజకుఁడు ఋతుమహిమము వర్ణించుచు, "అభ్యాగతః కిసలయా ధరాంశో వసంతః । ప్రాప్తా శరత్కుముదమండవిభూషగాత్రీ । బాలో నవేమృతుషు రజ్జతి నాన లోకే । యజ్జీవితం హరతి తత్కిలరవ్య మస్య." (పల్లవములతో మెఱయుచున్న వసంతకాలము వచ్చె ననియుఁ దెల్లకలువలతో మనోహర మగు శరత్కాలము వచ్చె ననియు ఋతువు ఋతువునకు మనుజు బాలునింబోలె నానందపడు నట్లుండును. ఏది జీవితము హరించుచున్నదో యట్టి కాలమె వీనికి రమ్య మని తోఁచెఁగదా!) ఇత్యాదితత్త్వోపదేశము సేయుచుండ గణిక మదనుని మహాప్రభావముఁ బ్రకటించు గీతములు పాడుచుఁ బువ్వులు కోయుచుండెను "మధుమాసజాతిదర్పః కందర్పః కామినీ కటాక్షసఖః । అవియోగినా మపి మనో విధ్యతి ఫుల్లై రశోకశరైః." "పరభృతమధుకరనాద జ్యాఘోషః కామ ఏవ ఉద్యానే । తిష్ఠతి సహకారశరో ముహ్యతి నూనం మనోऽపి మునేః." అంత యమభటుఁడు ప్రవేశించి కాలప్రేరితుఁడై సర్పరూపమున శాఖాశ్రయము నొంది యా సుందరి ప్రాణములు హరించె. అంత నవ్వసంతర్తుశోభయె మూర్తీభవించిన ట్లున్న యత్తనువు నేలపైఁ బడ నొక చెలి దాని తల్లిం దోతేరఁ జనుటయు శాండిల్యుఁడు నిలు పోపక, "స్వకర్మ భోక్తుం జాయంతే ప్రాయేణైవ హి జంతవః । క్షీణే కర్మణి చాన్యత్ర పునర్గచ్ఛంతి దేహినః." ఇత్యాది గురువాక్యములచేఁ దనివి సెందక శవము సమీపించి శుశ్రూషాపరుఁ డైనం బరివ్రాజకుఁడు చూచి వీని వ్యామోహముఁ దొలఁగింపఁ దా నా దేహముఁ జొచ్చి దాని తల్లియుఁ బ్రియుఁ డగు రామిలకుఁ డనువాఁడును రాఁగా వారి స్పృశింప నొల్లక పెడమొగ మయ్యె. రామిలకుఁడు "ఏకంనివర్తయ సృగాళి ముఖారవింద । మీమ తరంగ పరివృత్త మివారవిందం । స్త్రీణాతిసాహసతవక్త్ర ముసర్వదృష్ట మర్థావపీత మివ పాణిపుటేన తోయం." అని కటాక్షవీక్షణమునకు యాచించుచుండ వైద్యుఁడు ప్రవేశించి గణికతో వాదించుచుండ యమభటుఁడు పొరపడి వే ఱొక గణిక ప్రాణములకు మాఱు దీనిఁ దెచ్చితి మని క్రమ్మఱి సజీవ యగు వేశ్యం జూచి యాశ్చర్యము సెంది పరివ్రాజకుని మేన గణికాప్రాణముల నిలుపఁగాఁ బరివ్రాజకుఁడు శాండిల్యరామిలకులఁ గౌఁగిలింపఁ బిలుచుటయు మొదలుగాఁ గొంత

[illegible] వైద్యము [illegible] ద్వారా ప్రాణసుల [illegible] చేసి పోవఁగా [illegible] పరివ్రాజకుని [illegible] నున్నవానిం [illegible] యని యట్లు [illegible] పరివ్రాజకుఁడు "అస్తంగతో [illegible] దినకృద్గగనాంతెలంబీ మూపాముఖస్థ [illegible] [illegible] యస్య ప్రభాభిరనురంజితేవ [illegible] గర్భ మివాంతరిక్షం" అనునట్లు సంధ్య [illegible] యథావకాశముగాఁ జెప్పెను [illegible] అక్కడ [illegible] ఇట్టి కవుల కావ్యములు [illegible] కాలప్రవాహ యుష్మ [illegible] మైనదే కథాసారమును [illegible] "అస్మిన్ నాట్యే [illegible] యోగీంద్ర [illegible] ఆత్మా [illegible] జ్ఞా। మూలాధారసముద్గతా సుషుమ్నా నాడీ సుషుమ్నాపరే। చేష్టే చోభయపార్శ్వ [illegible] నాడ్యా [illegible]" అని జీవాత్మపరమాత్మకుండలినీశక్తిరూపము [illegible] గణికల రంగస్థలముల నాడించి [illegible] యోగమార్గమును బాలురకు కన్నులకుఁ గట్టినట్లు కవులు కొందరే జన్మించిరి.

V మత్తవిలాసము

ఇదియు నేకాంక ప్రహసనమే. మతముల పేళ్లు పెట్టుకొని మతాచార్యుల బోధసారమెఱుంగక కులక్రమాగతసదాచారము నీటఁ గలిపి నూతనబోధలలోని దురాచారముల మాత్రమె యనుష్ఠింపఁజాలిన మహానుభావుల కంఠస్రాయ నగు జ్ఞానచక్షువును దెలిపింప లేక చర్మచక్షువుల కైన నాడి మాఫుట కనియో యీ రూపకమున బౌద్ధకాపాలికోన్మత్తులు భిక్షాశనమున జీవించుచున్నను మద్యపానమత్తులై కుక్క గొని పోయిన భిక్షాపాత్రమునకుఁగా నొకరి నొకరు రాడికొనుచు నాచార్యపురుషుల నైతము హేళనము సేయుచుఁ బొద్దుపుచ్చినట్లు కథాశరీరము కల్పించి కాంచీపురాధీశ్వరుఁడును బల్లవకులసంజాతుఁడు నగు మహేంద్రవిక్రమవర్మ దీని రచించెను. ఇతఁడు క్రీ. శ 8-వ శతాబ్దిలో నుండినట్లు తోఁచుచున్నది. ప్రబోధచంద్రోదయములో క్షపణకబుద్ధాగమసోమసిద్ధాంతులఁ గూర్చుట కిది మూలము కాఁబోలు. ఇట్టిదే పూర్ణపురుషార్థచంద్రిక యను నాటకము మఱియొకటి గలదు. దాని జాతవేదోమహాకవి రచియించె. మత్తవిలాసమునఁ గపాలి త్రాగి యాడుచున్న దేవసోమ యను భార్యతో "తపస్సుచేఁ గామరూపము సిద్ధించు ననుట కాపాలికవ్రతతత్పర వగు నీయెడ నిక్కమయ్యెఁ గాబోలు!" నీవు "ఉద్భిన్నశ్రమవారిబిందువదనం సభ్రూలతాభ్రమం। ఖేలం యాతి సకారణాని హసితాన్యవ్యక్తవర్ణా గిరః। రాగాక్రాంతమధీరతారమలసాపాంగం యుగం నేత్రయో। రంసోపాంత విలంబినశ్చ విగళన్మాలాగుణా మూర్ధజాః" అని వేషవిశేషమును వర్ణించెను. ఇట్లె మఱియొక ప్రాచీనకవి కుసుమపురవైశికమున విలాసవిహారము సేయుచు మధుపానమోహాసద్యఃప్రత్యాగతస్మృతి యగు నొక విలాసవతిం జూచి విటుఁడు "వాసు, సుభగా భవ, [illegible] ప్రతిబింబ [illegible] దృష్ట్వా [illegible] లజ్జావ్యపగతా। స్మృతి [illegible] ముఖం [illegible] స్మితశ్రీః" అని వర్ణించినట్లు [illegible] చెప్పెను.

VI కాదంబరీనాటకము

దీనిని [illegible] విశ్వనాథకవి సోదరుఁడు నగు నరసింహకవి రచించెను. [illegible] కాలమువాఁడో తెలియదు కాని [illegible] రచింపఁబడిన సాహిత్యచింతామణిలో దీనిలోని పద్యము లుదాహరింపఁబడియున్నందున నరసింహకవి క్రీ. శ 1400 కంటెఁ బూర్వుఁ డనుట నిస్సంశయము. శ్రీనాథుని [illegible] వామనభట్టబాణుని కవితాసామ్రాజ్యము వేమభూపాలునియొద్దనె నెల్లియున్నది. [illegible] వను కావ్యమునఁ గ్రంథకర్త్రి యగు గంగాదేవి "[illegible] పతికా [illegible] కీర్త్యక్త వైదుష్యసంపదే। [illegible] జగత్యస్మిన్ స్పృహా [illegible] స్తుమస్తపరం వ్యాసం గంగాధరమహాకవిం। నాటకచ్ఛద్మనా దృష్టాం యశ్చక్రే భారతీకథాం చిరం సవిజయాభూయా ద్విశ్వనాథ కవీశ్వరః। యస్య ప్రసాదాత్ సార్వజ్ఞం సమం [illegible] మాధ్యశేష్వపి" అని వర్ణించిన మువ్వురిలో నగస్త్యుఁడు విశ్వనాథనరసింహులకు మేనమామ, గంగాధరుఁడు తండ్రియు నగుట కవివంశము స్తోత్రభాజన మగుచున్నది. సౌగంధికాహరణ మను ముద్రితనాటకమున విశ్వనాథకవి యగస్త్యకవి మేనల్లుఁ డని వర్ణింపఁబడుటం జేసియు గంగాదేవికి విశ్వనాథకవి గురు వగుటయు నరసింహకవియు వేమభూపాలుని యాస్థానమున నున్నవాఁడో లేక యించుక పూర్వుఁడో యెఱుఁగరాదు. దీనిలో మొదటి యెనిమి దంకములు మాత్రమే మాకు లభించినందున దాని పరిమితి చెప్పఁజాలము. 9-అంకములు గలదియేమో? నాటకమున 5 మొదలు 10 వఱకెన్ని యంకము లైన నుండవచ్చును గదా. "శాకుంతలం తు సప్తాంక మష్టాంకం నళవిక్రమం। దేవీపరిణయం చాత్ర నవాంకం నాటకం స్మృతం" అని భావప్రకాశము. ఈ నాటకమునఁ గాదంబరికథ యంతయు నంకములుగా విభజింపఁబడి మృదుమధుర మగు సులభశైలితో సంభాషణము నడపింపఁబడియున్నది గాని భావములు బాణభట్టు కాదంబరిలోవలె మత్తెక్కించి క్షణమాత్రము బాహ్యప్రపంచమును మఱపింపఁజేయునవి కావు. అచ్ఛోదసరస్తీరమునఁ జంద్రాపీడుఁడు దిగి శివాయతనమున నున్న మహాశ్వేతను జూచి వీణ వాయించి నిలిపిన దాని తపశ్చర్య కాశ్చర్యపడి దానిచే సత్కారముఁ బొంది హృదయశంకాకళంకు వగు దాని చర్యావిశేషమును బ్రశ్నము చేసి యది వృత్తములు సహితము నిలువు నీరుగా నేడ్వఁజాలినట్లు తన మదనభంగమును వర్ణించి చెప్పెడి సందర్భమునఁ జంద్రాపీడుఁడు "బాష్ప [illegible] లోచనకు [illegible]

దుర్గ్రాహలాసైః క్షణం । స్థూలస్థూలనిబద్ధబిందుపరితః పత్యాగ్ర సంపిండితైః । సించంతీ స్వమురోజయుగ్మ మభితః శ్వాసం సృజంతీ ముహుః కృష్ణాత్పీడితకంఠగద్గదవాచా పర్యాకులం రోదితి.' అని పలుచుకొనెను. పంచమాంకమున జంద్రాదిని మొదట నడసిన యంతిరాన్నాటకమున నాదిధారుడు నాట్యము నిల్లు శని సించును "చాతుర్విధ్యసముస్య పంకజభువా దేవేద్య ఉత్థాపితం కర్తుం భూత నవిన్యాలోలమిదం ప్రత్యక్షతాపహ్నవౌ. అంగత్వం ప్రతిపాద్య చాస్య సకలా వాచం స్పదంతే కలా । సామ్రాజ్యస్య ఫలం న కస్య హృదయోల్లాసాయ నాట్యావ్యుతిమ్."

VII విజయవిక్రమము

ఇది యార్యసూర్యమహాకవిచే రచింపఁబడిన యేకాంక వ్యాయోగము. ఆర్యసూర్యుఁడు కౌండిన్యగోత్రజుఁడు. ఆర్యసూర్యుఁడను సాధ్యకవి యుజ్జయినిలో రాజసభలోఁ గవితావిద్యఁ బరీక్ష యిచ్చి బ్రహ్మరథ మెక్కి యూరేఁగినట్లు కావ్యమీమాంసలోఁ జెప్పఁబడియున్నది. అతఁడే యితఁడైనయెడల విజయవిక్రమము క్రీ. శ. 4-5 శతాబ్దులలో రచియింపఁబడియుండవచ్చును. శైలి వలన నది 8-వ శతాబ్ది గ్రంథ మని కానవచ్చుచున్నది. దీనిలోఁ బదబంధము భావములును గవిరోచితముగా వీరరసప్రకర్షమును బొంది ప్రౌఢములుగా నున్నవి. ప్రస్తావనలో వసంతవర్ణనమున, "మానం వి మోచయతి జీర్ణమివాశుపర్ణం । రాగం ప్రవాళమివ నూతనమాతనోతి । వీరుత్స్వివ ప్రతినవోత్కలికాకులాసు । రోపిత్స్వపి ప్రచరతి స్ఫుటమేవ చైత్రః." అనుభావము రమణీయమే. పాలికలనికి సైంధవవధార్థము వోవునప్పుడు కృష్ణుఁ డర్జునునితోఁ జెక్కు లుత్సాహకరముగాఁ జెప్పుచు, "రణప్రస్థానోద్యత్పటుపటహానాదశ్రుతిభవ । స్మదాప్రాదుర్భూతప్రచురపులకాంకా తవ తనుః । అయం తే కృష్ణాయాః కుచకలశసంబాధసుభగః । పరీరంభో భూయో ద్విగుణఫలకైర్దంతురయతి." భీష్మునిఁ జూచి, "తీక్ష్ణైః కటాక్షవిశిఖైరపి సుందరీణా । మక్షోభ్యమాణ హృదయస్య దృఢవ్రతస్య । పీరశ్రి యోపగతయా విషమాస్త్రయుక్త । కేళీజుషః పరమభూదవకీర్ణితాస్య. పిత్రర్థం త్యజతా సముద్రవలయక్షోణీగతప్రాభవం । భ్రాత్రర్థం చ సముజ్జితః ప్రణయినీసంభోగలీలారసం । పౌత్రార్థం జహత స్తథా ప్రియతమాన్ ప్రాణాన్ రణప్రాంగణే । లోకోత్తీర్ణ మహో న కిం గుణగణోత్తుంగస్య గాంగాయనేః." ద్రోణునిఁ గూర్చి, "క్షత్రశ్రియం ప్రకటయన్ విషమాస్త్రచిహ్నం । బ్రాహ్మీం శ్రియం చ కలయ న్మఖవేదిలక్ష్మ్యాం । యః క్రూరసౌమ్య హృదయో మథనాత్పురస్తా । దంతర్విషామృతయుతోఽబ్ధిరివావభాతి." ఇత్యాదులు పెక్కు పద్యములు గలవు.

VIII ఉభయాభిసారికా

ఇది వరరుచికృతభాణ మని తద్గ్రంథస్వామి లిఖించుకొనుట మాత్రమే కాని దీనిలోఁ గృతికవినామములు రెండును గానరావు. వేసులు లేని భాణములును నాటకములును పెక్కులు గలవు. భాణము సాధారణముగా నేకాంకపరిమితిగా నొక విటుఁడో ధూర్తుఁడో ప్రవేశించి వేశవాటమును వర్ణించుచు నాకాశభాషితమునఁ బ్రశ్నోత్తరములు జరుపుచు శృంగారభావములు విస్తరింపఁజేయు రూపక విశేషము. ఇందును వైశికోచితము లగు భావములు పెక్కులు గలవు. దీనిలో నొకనిఁ గూర్చి యిరువురు వేశ్య లభిసరించి ప్రేమించుటయె కథ కాఁబోలు. వేశమునఁ దిరుగుచున్న విటుఁడు తన మాచిన గణికలతో సల్లాపించి యాశీర్వాదములు సేయుచుఁ బోవుచున్న ఘట్టములలోఁ గొన్ని పద్యము లుదాహరించెదము: "కృచ్ఛ్రాద్గత్తోష్ఠబింబం విరళమృదుకథం హాసలీలావియుక్తం । జృంభోష్ణశ్వాసమిశ్రం పరిశిథిలభుజాలింగనం వీతరాగం । దుఃఖాదాశ్రిత్య శయ్యాం కృతకరతిరథా చేష్టితం భావహీనం । వ్యక్తం బాలేఽకృధా స్త్వం నిశి దివసకరస్యోదయం చింతయంతీ." అని వేశ్యావిరాగము సూచించును. ఇట్లే యొక మహాకవి భాణమున, వేశ్యాసంగమము నీరస మను వ్యంగ్యార్థము బోధించుటకుఁగా దత్తకసూత్రమును బూర్వపక్షము సేయుచు "దుఃఖా శ్లేషయితుం కథాః ప్రతివచో లబ్ధుం చ దుఃఖం తతః । లబ్ధేఽపి ప్రచురే కథావ్యతికరే విస్రంభణం దుష్కరం । విస్రంభేఽపి తతః స్వభావసదృశీ దుఃఖా విధాతుం రతిః । సమ్యక్త్వా ఎప్తరతేఽపి వేశయువతీ రజ్యేతి వా నైవవా." అని గణికాకృతకరాగదౌర్బల్యమును వర్ణించెను. ఒక బౌద్ధపరివ్రాజిక గూఢవైశికవ్యాపారఁ జూచి విటుఁడు సంభాషింప నది షట్పదార్థబహిష్కృతసంభాషణము తన వైశేషిక మతమున నిషిద్ధ మని యతని నిరోధింప, "ద్రవ్యం తే తనురాయతాక్షి దయితా రూపాదయస్తే గుణాః । సామాన్యం తవ యౌవనం, యువజనః సంస్తౌతి కర్మాణి తే । త్వయ్యార్యే సమవాయమిచ్ఛతి జనో యస్మాద్విశేషోఽస్తి తే । యోగస్తే తరుణైర్మనోభిలషితై ర్మోక్షోఽప్యనిష్టాజ్జనాత్." అని తూలనాడె. మఱియొకచో వేశ్యాజనలోభముచే నిర్ధనుఁడై యేకశాటీమాత్రపరిచ్ఛదుఁడై దివ్యముని శాపహతునివలె నున్న యొకని యవస్థానివేదమున కనుతాపము నెంది వైశికుఁడు "శాంతిం యాతి శనైర్మహౌషధిబలాదాశీవిషాణాం విషం । శక్యో మోహయితుం మదోత్కటకటాదాత్మాగజేంద్రాద్వనే । గ్రాహస్యాపి ముఖాన్మహార్ణవజలే మోక్షః కదాచిద్భవేత్ । వేశస్త్రీబడబానలాననగతో నైవోత్థితో దృశ్యతే." అను నిర్వేదకరమగు వాక్యముల విషాదమును సూచించి గణిక లెల్లరు తమ తల్లుల ముందు త్రోచి విత్తార్జన మనురాగకైతవమున సంపాదింతు రను నర్థమును దేల్చుచు, "యథా నరేంద్రాః కుటిలస్వభావాః స్వందుష్కృతం మంత్రిషు పాతయంతి । తథైవ వేశ్యాః శఠధూర్తభావాః స్వం దుష్కృతం మాతృషు పాతయంతి." అని రాజవేశ్యల గుణౌపమ్యము లక్షించెను. ఇందుఁ బాటలిపుత్రవైశికప్రశంస ప్రధానమయ్యె. వరరుచి సర్వజ్ఞుఁ డనియుఁ గంఠాభరణాదికావ్యములును సప్తాధ్యాయి యను నలంకారశాస్త్రమును రచించినట్లు తెలియుచున్నది కాని యవి మాకు లభించినవి కావు. సప్తాధ్యాయిలోఁ

కొన్ని పాదములకు వ్యాఖ్యానము తంజాపురి పుస్తకశాలలో గలదు. ఈ గ్రంథకర్త మాంచి కన్యను పరిణయమయి యుండెను. కాని దేశమున బధిరాంధ జాతులలో సంతానమును కలయించినట్లు తెలియును గలదు. ఎంత నిశ్చయమో కాని భోజుని శృంగార నాటకము లోని దని 'మార్తాండేన్యశ్చ పచిత్రలో' పరుచి సన్నివేశములకు పదము వసన్నేవ పిశాచతాం గమితో యుధ్ధం వద్యయోర్ భ్రతి వందో గోయమితి ప్రభాకరగురుర్దేశాచ్చ విజ్ఞానితో యక్ష్యాత్మింబిజ్యం భితేన మహతా తత్సత్వమల్పీకృతం" అని యుదాహరించుట చూడగా వరరుచి మాలలలో గలదని తేలుచున్నది. శిష్యప్ర బాణుని శిష్యుడనియు నవంతిరాజమంత్రి యనియుం గొందఱు చెప్పుచున్నారు. (అవంతి కావ్యమానర్చ భర్చుశ్మాఖరశేఖర.)

IX పాదతాడితకము

శ్యామిలకమహాకవిచే రచియింపఁబడిన భాణము దీనిలోని పద్యములు వల్లభదేవుని సుభాషితావళిలోను క్షేమేంద్రుని యౌచిత్య విచారచర్చా సువృత్తతిలకములలో నుదాహరింపఁబడియున్నవి. ఇతని కవిత క్రీ శ 6-7 శతాబ్దులకంటె బూర్వపు రీతి గల దని తోఁచు చున్నది. సుమారు క్రీ. శ. 960 లో నుండిన వ్యక్తివివేకకారుఁడగు మహిమభట్టు తాను శ్యామలమహాకవి శిష్యుఁడ నని వ్రాసికొనియు న్నాఁడు. ఎట్లయిన నితఁడు క్రీ శ. 950 కంటెను బూర్వుఁ డనుట సిద్ధము. ఈ భాణము చాలఁ బెద్దది. దీనిలో విష్ణునాగుఁ డను రాజ శాసనకరుఁడు విద్వాంసుఁడు నను బ్రాహ్మణుఁడునై యుండి సార్వభౌమ దేశమున సార్వభౌమనగరేంద్రపురమున వేశ్య యింట రాత్రి చెల్లించి వేకువ బ్రణయకోపవిశేషముచేఁ గాఁబోలు దానిచేఁ బాద తాడితుఁడై వృషలీపాదఘాతమునకుఁ బ్రాయశ్చిత్తము వెదకుచు బ్రహ్మసభకు రాఁగా వారు సమస్తస్మృతులు తిరుగవైచి చూచి యెందును దానికిఁ బ్రాయశ్చిత్తము విధింపబడలే దని చెప్ప నతఁడు శోకించి యగతికుఁడై మొత్తో యనుచుండ నా సభలో నొకఁ డీ దోషము శృంగారరసానుభవమున వడచెఁ గావున దీని ప్రాయశ్చిత్త విధానము విటసభలోఁ గాని తెల్లము గా దనియె. అంత నతఁ డంగీ కరింప విటసభలో నపరాహ్ణమున విటు లొక్కొకరు ప్రాయశ్చిత్త విశేషముల యథోచితముగా వివరించి యతని సంతుష్టుం జేసె పంపు టయే దీనిలోని కథ. విటులఁ బిలువఁ బోవువాఁడే దీనిలోని ముఖ్య పాత్రము. విటసభలో నానాదేశపు విటులు గూడి తమతమ చిత్ర ప్రాయశ్చిత్తవిధానము దెలుపుట సరసముగా నుండకతక్కదు. దీని లోని కొన్ని పద్యము లుదాహరించెదము "ఇద మిహాపరం మా భూదేవం భవత్విదమన్యథా । కృతమిద మయం గ్రంథే నార్థో మహా నపపాదితః । ఇతి మనసి యః కావ్యారంభే కవేర్భవతి శ్రమః । స నయనజలో రోమోద్భేదః సతాం తమపోహతి." "లలాటేవిన్యస్య తిలకసదృశం చందనరసం । మృణాలైః క్రీడంతీ కువలయపలాశైః స కమలైః । సలీలం భ్రూక్షేపై రనుగతసుఖప్రాప్తికకథా । విరక్తా రక్తా వా శిరసి రుజమాఖ్యాతి గణికా." ఈ మహాకవి పద్యములే లక్షణ గ్రంథములలోనుండి సూచింపబడినవి. 'ఆశ్చర్యం కపి కన్యా తతి కరశైత్యద్విశి కాలోపతే । ... యుక్తిసహస్ర వేశ్మ పరా గృత్వా క్రమాగాలిక ... స్పృష్ట్వా చిబుకమక్షౌ కరపైరుపాన్య నాలాస్యతా ... వ్యస్తం కలిక నోదయాసైరా ... కాప స్తనస్పృహ జయత్యేదికాయ కామో ... విశ్వస్య ... ఇంద్రియ వాగ్రుచిర. ... తాని దిశతి ... కించిత్ ... పృష్ట్వా ... కుచయుగం ... శ్లిష్టాంతర్గాం ... నాంచితాంగ పుష్పైర్వా ... ప్రాంగణ ... ఖండితా మతి । ... పృష్ఠస్థా నికృష్య ... క్రాంతకం ... మూర్ఛ్యస్య సహాప్రశ్నిపద్యా పాదాహర్పితః కాంతయా"

X పద్మప్రాభృతకము

ఇది శూద్రకకవి విరచితమగు శృంగారభాణము. ద్వ్యంక త్ర్యంకభాణముల మాతృగుప్తాచార్యకోహలాదులు నిరసించియున్నారు. ఇం దుజ్జయినీపురవేశవాటి వర్ణింపఁబడియె. దీని కవిత్వము రమ ణీయమై హృదయంగమముగా నున్నది. కూడ దిఁడు. మహాకవి యనుట మృచ్ఛకటికముచేత నె కాక వామనాద్యాలంకారికు లెల్లగ విస్తారముగా వీని పద్యము లుదాహరించుటచేఁ దెల్లము. ఇందు విటుఁడొక స్నేహితుని విరహావస్థ నిట్లు వర్ణించుచున్నాఁడు 'ఉన్నిద్రా దీకతాంతితాత నయనః ప్రత్యూషచంద్రాననో । ధ్యాన శ్యానతనుర్విజృంభణపరః సంతప్తసర్వేంద్రియః । రమ్యైశ్చంద్ర వసంతమాల్యరచనాగాంధర్వగంధాదిభిః । యైరేవ ప్రముఖాగతై స్సురమతే తైరేవ సంతప్యతే." కందుకక్రీడఁ జేయు నొక గణికం జూచి "ప్రేంఖోలత్కుండలాయాః బలవనిభృతం కందుకోన్మాది తాయాః । శ్చంద్రబాహుద్వయాయాః ప్రవికచవిస్తృతోద్గీర్ణపుష్పాల కాయాః । ఆవర్తోద్భ్రాంతవేశ ప్రణయవిలసితభ్రూకాంచీగుణాయాః । మధ్యస్యావల్గమాన స్తనభరనమితస్యాస్య తే క్షేమమస్తు." అనియు, గ్రంథాంతమునఁ దన మిత్రుని ప్రియం గనుఁగొని దాని విరహావస్థ నవలోకించి తన మిత్రుని దైన్యస్థితికిఁగా నొకానొక యుపహారం ముం గొని "ఈమల్లీలాభిదష్టం స్తనతటమృదితం పత్రలేఖానువిద్ధం । ఖిన్నం నిశ్వాసవాతైర్మలయమలరసక్లిష్టకింజల్కవర్ణం । ప్రాతర్నిర్మాల్యభూతం సురతసముదయప్రాభృతం ప్రేషయాస్మై । పద్మం పద్మా వదాతే కరతలయుగళభ్రామణక్లిష్టనాళం." అని దాని పూర్వ రాత్రవిరహక్లిన్న మగు పద్మమును గ్రహించి మిత్రుని కర్పించి ప్రాణముల నిలుపును.

మఱికొన్ని భాణములు

వీని నామములును గర్తల పేళ్లును గానరానందున నించు మించుగా బూర్ణము లగు పెక్కు భాణములలో నొక్కదానిఁ గూర్చి మాత్ర మించుక తెలిపెదము. ఇందుఁ గుసుమపురవేశమే వర్ణింపఁబడినది. ఒక విటుఁడు వీథులలోఁ దిరిగి వేశము సొచ్చి యొక


ఘూర్జునితో కామశాస్త్రసిద్ధాంతము నర్చించును. దత్తకుఁ డను కేరళదేశరతిశాస్త్రజ్ఞుఁడు పాటలీపుత్ర వేశ్యలకుఁగాఁ గామశాస్త్రమున వైశిక ప్రకరణమును స్వతంత్రరూపముగా నిర్మించియుండె నని వాత్స్యాయనాదులు చెప్పుట గాక తత్సూత్ర సారసంగ్రహము నవకు లభించుచున్నది. ఈ దత్తకమతముఁ బూర్వపక్షము సేయుచు సంవాదరూపమున స్వసిద్ధాంతము నెలకొల్పుచు విటుఁడు కుసుమపురమును వర్ణించుట దీనిలోని విశేషము. “కామో ఽర్థనాశః పుంసాం.” అను దత్తకసూత్ర మిందు నిరసింపఁబడియె. దీనిలోని కవిత్వము కాళిదాసబాణభవభూతుల కవితాసారములు చేరి పరిపక్వమయిన పిదప సందుప్పూతమైన రసపాకగుళికయో యనునట్లు ముప్పేరి గుణవిశేషము లేకీభవించియున్నవి. ఇతఁడు వారలకంటెఁ బ్రాచీనతరుఁ డేమో! వర్షావర్ణనమున “తే దగ్ధాః ప్రవసంతి యే సమదనా నాయాంతి వా ప్రోషితాః ముగ్ధాస్తేఽనునయంతి యే చ కుపితాః కుప్యంతి వాత్యాయతం ధన్యాస్తే ఖలు యే ప్రియావశగతా యేషాం ప్రియాయా వశే। కాలః కామయతీవ మేఘపటహైరేవం జగద్ఘోషణాం.” అనియు, ఒక తండ్రి కిండి కుమారుఁడు వేశమున నుండి రాఁగా విటుఁడు వాఁడు తన తండ్రి మూఢత్వమును నిర్బంధముల వర్ణించుచు “పితా నామ ఖలు సయౌవనస్య పురుషస్య మూర్తిమాన్ శిరోరోగః.” అనియుఁ “బితఁ గలవానికిఁ బరస్పరామర్ష వివర్ధితపణరాగంబును సాధిక్షేపవచనాలంకృతంబును జేజస్విపురుషనికషోపలంబు నగు ద్యూతంబు దర్శింపనైన నలవి గాదు; సముపచిత్రోత్పలఖండకంబును సహకారతైలోద్ధతచంద్రికంబును గామినీనిశ్వాసవిక్షోభితతరంగంబును బ్రవృత్తిబర్హిణాకారంబును నగువారుణీచషకంబుల వాసనయేని మూచుటకును ద్విధాభూతగోష్ఠీజనంబును పయస్యార్థాసనోపవిష్టగణికాజనంబును గామినీసాన్నిధ్యంబునం జేసి యాలోచింపక పణంబుల నొడ్డువారిం గలదియు నగు విటసభలోఁ బ్రాశ్నికముల నడపించుటకును మొదలుగా నలవి గాదు; ఇప్పుడు నాకు గంద్రగొడ్డలిం గొని జమదగ్ని కుమారుఁ డగు రాముఁడు క్షత్రియవధోద్యమమునకుఁ జొచ్చినట్లె లోక మపైత్రికము సేయ మనస్సు పుట్టుచున్నది......ఈ వృద్ధులు సామాన్యముగా నింతయేని యెఱుఁగరు. వికచకమలాంతర్గతసురభియు నవ్యతరసద్రాక్షాస్వాదము నగు వేశ్యాముఖరసము చచ్చిన పురుషుని సైతము సంజీవింపఁజేయు” నని చెప్పుచు “కాంచీతూర్యమసక్తపీనజఘనం విస్రంభదష్టాధరం। శ్వాసోత్కంపితనర్తితస్తనతటం భ్రూభేదజిహ్మేక్షణం। సీత్కారానువిషక్తరోమపులకం కాలేన కోపాంచితం। వేశ్యానాం క ఇహాస్తి భో మదవశాదాజ్ఞారసం విస్మరేత్.” అని చెప్పుచు నతనికిఁ దండ్రి మూఢుఁడై వివాహము సేసిన కష్టదశ వినుటకంటె వేశ్యామహాపథమున నిలిచి గొంతెత్తి యేడువవచ్చు ననియు, “జాత్యంధాం సురతేషు దీనవదనామంతర్ముఖాభాషిణీం। హృష్టస్యాపి జనస్య శోకజననీం లజ్జాపటేనావృతాం। నిర్వ్యాజం స్వయమప్యదృష్టజఘనాం స్త్రీరూపబద్ధాం పశుం। కర్తవ్యం ఖలు నైవ భోః కులవధూకారాం ప్రవేష్టుం మనః.” అని ‘కులవధూకుమార్గమును’ దూషించుచు గోత్రగ్రహణపాదతాడితాదివిలాసక్రీడల సముద్దేశమును నిరూపించుచు, వేశ్యాంగణములలోనే జరాభారమును బొందియుఁ దాను “విస్రంభో గతయౌవనాసు నకృతో బాలాః పరీక్ష్య స్థితాః। మారాదేవ సమాత్రికాః పరిహృతాః నద్యః ససత్త్వా ఇవ। మన్యుర్నాస్తి సమానిలస్య న పునస్సంప్రార్థితస్యాదరో। వేశేచాస్మి జరాంగతో న చ కృతః స్వల్పోఽపి మిథ్యావ్రయః.” అని చెప్పుచు స్వర్గసుఖముల నిస్సార మని నిందించుచు “ఈతపస్విలోకము పిపీలికాధర్మ మనుసరించి యన్యోన్యానుచరితమునఁ బ్రాణత్యాగహేతువులచేఁ దామె పరీక్షింపక స్వర్గము స్వర్గ మని మృగతృష్ణికాసదృశ మగు నొకానొక యసద్వాదమున నెలకొల్పఁబడిన దానిఁ గూర్చి హృదయము నర్పించి మరుత్ప్రపాతాగ్నిప్రవేశనాదుల చేతను ఘోరజపహోమవ్రతనియమవేషములచేతను స్వర్గ మభికాంక్షింతురు, పరమార్థముఁ బరీక్షింపనొల్లరు; స్వర్గమున మహాప్రమాదములు సన్నిహితములై యుండు. పరస్పరవిరోధు లగు మనుష్యజాతుల కందు సుఖోత్పత్తి కలుగదు. సత్యసాన్నిధ్యంబునం జేసి విరహావస్థ లేక ప్రీతి యెట్లు జనించును! సౌవర్ణమయము లగు నా వాసశయ్యాభోగాలంకారములు స్త్రీలకు నిత్యప్రియములు గావు. మన గృహోపవనములఁ బిల్లలవలెఁ బెంచి పూచిన బాలవృక్షముల కుసుమసముదాయములచే నామోదితము లగు యువతి కేశహస్తములుపభోగగమ్యము లగును గాని సౌవర్ణాలంకారములు నీరసములు కావా? వసిష్ఠాగస్త్యప్రభృతు లగు మహర్షులకుఁ బరిచర్యలచే నామోదముఁ గల్పింపఁజాలిన యచ్చరల విస్రంభము సంపాదింప మనుష్యుల కెట్లు సాధ్య మగు?” అని మొదలుగఁ జర్చించి నిశాగమమునకు నుత్కంఠతో నిరీక్షించుచున్న సతీలోకమును వర్ణింపఁగోరి సంధ్యాకాలసూచన మిటు చేసి నిష్క్రమించును. “బధ్వా మానిని మేఖలాం ప్రశిథిలాం సీత్వాసకృద్వారుణీం। కృత్వా కాంతకచగ్రహప్రణయినః పుష్పోత్కటాన్ మూర్ధజాన్। హస్తాలంబితమేఖలాభిరసకృత్ స్త్రీభిః కటాక్షాహతః। హైమః కూర్మ ఇవావసీదతి శనైః సంక్షిప్తపాదో రవిః.”

భాణములు శృంగారరసప్రధానము లని విద్వాంసులు చదువ నొల్లరు. వానిలో దేశాంతర కాలాంతర సాంఘికాచారములు వర్ణింపఁబడియున్నందున దేశచరిత్రకారుల కవి ముఖ్యములే కాఁబోలు.

ఇంకను పెక్కు నాటకములు మాకు దృష్టిగోచరము లైనను వానిఁ జదువ నవకాశము లేమిం జేసి తద్గుణదోషముల నెత్తి చూప వీ లైనది కాదు. చంద్రికాజనమేజయము, చంద్రికాకలాపీడము, కలావతీకామరూపము, శర్మిష్ఠాయయాతము, అభిరామచిత్రలేఖీయము, రఘువీరచరితము, భీమపరాక్రమము, త్రైవిక్రమము, పార్థపరాక్రమము, యోగానందప్రహసనము, జాంబవతీకళ్యాణము మొదలగునవి నూటికి పెక్కుడుగాఁ గలవు. పై పేర్కొన్న భాణములు కాళిదాసాదికవులకంటెఁ బ్రాచీనము లని కొందఱు తలఁచుచున్నారు. “వరరుచిరీశ్వరదత్తః శ్యామిలకః శూద్రకశ్చ చత్వారః। ఏతే భాణాన్ బభణుః కా శక్తిః కాళిదాసస్య.” యను శ్లోకము శూద్రకనాటకము తుది లేఖకుఁడు వ్రాసికొనియె. వానిలో నట్టిసారస్య మున్న దనుటయు సాహసము కాదు.

దేశాటనము సేయుచు మార్గమధ్యమునఁ బూర్ణసామగ్రి లేక యథాశక్తి నతివేగముగాఁ గూర్చిన పై వ్యాసము నీరసముగా నుండక తప్పదు. సహృదయులు మమ్ము క్షమింతురుగాక యని యింతట విరమించుచున్నాము.

RAJAH OF VENKATAGIRI



వేంకటగిరి రాజా గారు

RAJAH OF TELAPROLU



తెలప్రోలు రాజా గారు

PRINCE DORAI RAJAH OF PUDUKOTTAH



దొరై రాజా గారు, పుదుకోట


DIWAN BAHADUR P. RAMARAYANINGAR



దివాన్ బహద్దరు పానుగంటి రామారాయనింగారు

C

KUMARA RAJAH OF CHALLAPALLI



చల్లపల్లి కుమారరాజాగారు

THE PRINCE OF ARCOT, G. C. I. E.



ఆర్కాటు నవాబుగారు, జి. సి. ఐ. ఇ.

Dr. T. M. NAIR



డాక్టరు టి. ఎమ్. నాయరుగారు

RAO BAHADUR P. THYAGARAYA CHETTY



రావు బహద్దరు పిట్టి. త్యాగరాయశెట్టి గారు

బ్రాహ్మణేతరోద్యమము — జాతీయత

ఎడవల్లి కనకదుర్గయ్యనాయుడు గారు

కాలస్థితి

కాలము మారినది. ప్రపంచమునందు గొప్ప మార్పులు కొలఁది కాలములో తలఁపని తలంపుగా కలుగుచున్నవి. యూరపు ఖండమునందలి చిన్న దేశములను నాశనము చేసి పెద్ద దేశములను చీకాకుపఱచుచున్న యైరోపామహాసంగ్రామము ప్రపంచములో ఈదినమున సంభవించిన సంభవించుచున్న ముందు సంభవింపనున్న మార్పుల కెల్ల మార్గదర్శి యని చెప్పక తప్పదు. పెద్ద రాష్ట్రములవారు చిన్న రాష్ట్రములవారి స్వాతంత్ర్యమును తమ కిష్ట మయినప్పు డెల్ల భంగపఱచుటకు తలపడిరి. ప్రాణములు గోల్పోయినను రాష్ట్రములు నాశన మయినను చిన్న రాష్ట్రములవారు తమ స్వాతంత్ర్యమును గోల్పోవుట కిష్టపడ రయిరి. బెల్జియము మొదలగు చిన్న రాజ్యముల స్వాతంత్ర్యమును గాపాడుటకు కంకణము కట్టుకొని మన యాంగ్లేయ సామ్రాజ్యము ఈ మహాసంగ్రామములో పాల్గొనవలసి వచ్చెను. ప్రపంచమందు ప్రజాభిప్రాయము మారి ప్రజాస్వాతంత్ర్య బీజము ప్రతిమానవుని హృదయమందును అంకురించినది. ఎన్నియో తరములనుండి నిరంకుశముగా పాలింపఁబడుచుండి నాగరిక ప్రపంచమునకు లజ్జాకరముగా నుండిన రషియాదేశము నేఁడు స్వాతంత్ర్యము పడసినది. ప్రషియాదేశపు యోధాగ్రేసరులచే పాలింపఁబడు జర్మను ప్రజలు కూడ స్వాతంత్ర్యాభిలాషు లయినట్లు మనము పత్రికాముఖమున చదువుచున్నాము. ఆంగ్లేయసామ్రాజ్యమంత్రిపుంగవుఁ డగు లాయడు జార్జి గారు నుడివినట్లు కాలపరిణామ మతిత్వరితముగా కలుగుచున్నది. శతాబ్దిలో రావలసిన మార్పు లిప్పుడే వచ్చుచున్నవి. ఈ మహాసంగ్రామమందు మన చక్రవర్తి గారి జయము గోరుచు, యుద్ధానంతరము బ్రిటిషుసామ్రాజ్యమునకు లోఁబడి హిందూదేశమునకు స్వరాజ్య మిమ్మని ఈ దేశప్రజలు తీవ్రముగా నాందోళనము సల్పుచున్నారు. ఈనడుమ బిసెంటు ప్రభృతులకు నిర్బంధావాసశిక్ష విధించినప్పుడు ఈ దేశములో కలిగిన ప్రజాందోళనమే స్వరాజ్యము గోరు ప్రజాభిప్రాయమునకు సాక్షి.

ఇట్టి తఱి, వ్యక్తిస్వాతంత్ర్యాభిలాష మానవుల హృదయపూరిత మయినయెడ, బ్రాహ్మణుల మత సాంఘిక రాజకీయ శాసనములకు లోఁబడి-ఎన్నియో తరములనుండి ముక్తి లేక కడు బాధల నొందుచు నిరాశాపరు లయిన బ్రాహ్మణేతరులు గూడ వ్యక్తిస్వాతంత్ర్యమును పడయఁగోరుట వింత గాదు. మన రాజధానియందలి 420 లక్షల ప్రజలలో 15 లక్షలు బ్రాహ్మణులు, మిగిలినవారు బ్రాహ్మణేతరులు. ప్రజాబాహుళ్యము గల బ్రాహ్మణేతర సంఘములో ఈ యుద్యమ ముద్భవించి ప్రసరించుటకు ప్రబల మయిన కారణము లుండితీరవలెను. ఈ మహోద్యమము ఒకరిద్దఱిచే సృజింపఁబడి పోషింపఁబడుచున్న దని తలఁచుట గాని దానిని నిరసించుట గాని కేవలము తప్పు. ప్రపంచములో ఇదివఱకు పుట్టిన యుద్యమము లేవియు కారణములు లేక కలుగలేదు. రషియా ఫ్రాంసు దేశములలోని ప్రజాపరిశ్రమములే యిందునకు నిదర్శనములు.

కులభేదములు

హిందూమహాసంఘములో కులభేదము లెప్పు డే సందర్భములలో ఎవ రేర్పాటు గావించిరో తెలిసికొనుటకు విశ్వాసార్హ మయిన చరిత్ర లేదు. కులభేదములు తరతరములుగా వచ్చుచున్నవి. ప్రతి సంఘము ప్రథమమున నెట్లుండినను, కాలక్రమమున వృత్తులను బట్టి శక్తిసామర్థ్యముల ననుసరించి నీతి భాగ్య మతాభిమానముల ననుసరించి తెగ లేర్పడుట సామాన్యవిషయము. యూరపు అమెరికా దేశములందు పైఁ జెప్పఁబడిన కారణములవలన నేర్పడిన తరగతు లనేకములు గలవు. అవి పుట్టుకవలన నేర్పడినవి కావు. బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు బ్రహ్మయొక్క యవయవములలోనుండి జనించినా రని చెప్పఁబడు గాథ విశ్వాసార్హము గాదు. బ్రాహ్మణేతరులుగా జనించినవారు గుణకర్మములవలన బ్రాహ్మణు లయినట్లు పురాణనిదర్శనము లనేకములు గలవు. అవి నిజ మయినయెడల, మొట్టమొదట మన దేశమందలి కులములు కూడ పుట్టుకులములు కావని వ్యక్తిప్రయత్నమువలన లభించిన వని స్పష్ట మగుచున్నది. అప్పుడు పాశ్చాత్యదేశములలోని తెగలకును మన దేశములోని కులములకును భేద ముండదు. ప్రథమమున గుణకర్మములవల్ల కులము లేర్పడుచు వచ్చి తరువాత పుట్టుకతోనే కులభేదములు కలుగ మొదలిడినట్లు కనఁబడుచున్నది. ఇప్పుడు మన దేశములో కులములు పుట్టుకవలన కలుగుచున్నవి. సంఘములో కులములు వృత్తిభేదములవలన నేర్పడినట్లు కులనామములవలననే స్పష్టపడుచున్నది. మతగురువులు బ్రాహ్మణులు, భుజబలము గలిగి ప్రజలను రక్షించువారు క్షత్రియులు, వ్యవసాయకులు వైశ్యులు, తదితరులు శూద్రులు గా పరిగణింపఁబడినట్లు కన్పించుచున్నది. అన్ని వృత్తులును సంఘమున కత్యావశ్యకములు. ఎవరు లేకపోయినను సంఘమునకు నష్టము వాటిల్లును. కులములలో ఒకటి మరియొకదానికంటె హెచ్చు, ఇంకొకటి మరియొకటికంటె తగ్గు, కొన్ని యన్నిటికంటె హెచ్చు, కొన్ని అన్నిటికంటె తగ్గు మొదలగు భేదములును, పుట్టు

[illegible] కలుగుచుండును. ఇతరదేశములందలి సేవకులకు [illegible] సంబంధము కలదేదియు. విద్యావంతులే యయినను [illegible] పరిచయము లేనివారు బ్రాహ్మణేతర [illegible]. శాస్త్రజ్ఞానము కున్న యయినను [illegible] చెప్ప దయినను బ్రాహ్మణ [illegible] యంతకంటె గొప్పవారు [illegible] పుస్తకములు చేసి [illegible] బ్రాహ్మణపక్షపాతిత్వ పతి [illegible] బ్రాహ్మణ [illegible] లైనను. మనుధర్మశాస్త్రము కులభేదములను [illegible] సంఘమునకు బ్రాహ్మణాగ్రస్థా [illegible] నుండవలె నేర్పాటు గావించిన గ్రంథము. మనుధర్మ శాస్త్రము బ్రాహ్మణప్రోక్త మని వేఱుగ చెప్ప నక్కఱ లేదు.

ప్రథమదశయందు ప్రతిసంఘములోను మానవులకు ప్రపంచము దయ్యములతోను ప్రపంచముతో సంబంధము లేని దేవతలతోను నిండియున్న దనియు, చెట్లకు గుట్టలకు నదులకు ప్రతివస్తువునకు మానవులకు మంచి గాని చెఱుపు గాని చేయఁగల స్వభావసిద్ధ మయిన శక్తికంటె హెచ్చు శక్తి కల దనియు నొక వెఱ్ఱి నమ్మకి ముండెను. సంఘములోని కడుసువారు కొందఱు సమయము కనిపెట్టి ప్రపంచమునందలి దయ్యములు మొదలగువాని యాపదలనుండి ప్రజలను కాపాడఁగల శక్తి తమకు కల దని ప్రజలను నమ్మించి యెక్కువ పలుకుబడి సంపాదించి తామే క్రమముగా మతగురువు లయిరి. సంఘ మభివృద్ధి పొందిన కొలఁదిని వీరే ప్రముఖు లయి పలుకుబడి హెచ్చఁజొచ్చెను. ప్రథమమున దయ్యముల బారినుండి మానవకోటిని కాపాడఁగలుగు శక్తి గలిగినట్లు నటించిన మానవులు క్రమక్రమముగా సంఘములో మతగురువు లయి తరువాత హిందూరాజులయొద్ద పురోహితులుగాను మంత్రులుగాను చేరిరి.

రాజులును గురువులు చెప్పినట్లు రాజ్యము లేలినఁ గాని తమ రాజ్యములు నిలువ వని నమ్మి, వారు చెప్పిన ధర్మముల ననుసరించి వారి యిష్టము వచ్చినట్లు రాజ్యము లేలుచుండిరి. ఐహికాపేక్ష హెచ్చినవా రయి అదివఱకు మతగురువులుగా నుండినవారు సంఘమును విభజన చేసి సంఘమున కగ్రత్వము వహించి రాజులవలన కులభేదముల ననుసరించి ప్రజాపరిపాలన గావింపఁజేసిరి. అప్పుడు వ్రాయఁబడి శాసనరూపముగా పరిణమిల్లినదే మనుధర్మశాస్త్రము. వీరు చేసిన చర్యలో ఆశ్చర్యపడవలసిన యంశము లేదు. నిరంకుశముగా పాలింపఁదలఁచుకొన్న రాజు గాని మతగురువు గాని తన పలుకుబడిలోని సంఘముల నెంత విభజన చేసిన తన యగ్రస్థానమంత సురక్షితముగా నుండును.

ఏ దేశములోఁ గాని సంఘాభివృద్ధి బుద్ధికుశలత గల కొలఁది మంది సంస్కర్తల ప్రయత్నములమీఁద నాధారపడియుండి, వారి కోరికల ననుసరించి సంఘములో మార్పులు జరగుచుండును. సంఘములో విశేషప్రజ్ఞయు బుద్ధిబలమును గల కొందఱివలననే సంఘాశయములు ప్రసరింపఁబడుటయు మిగిలినవారు వాని నామోదించుటయు కూడ సామాన్యవిషయములే. సంఘముయొక్క పురోవృద్ధి గాని సంఘపురోభివృద్ధికి ప్రత్యేకమార్గములు గాని సంఘములోని బుద్ధిబలము గల ప్రజ్ఞావంతులు సంఘాభివృద్ధికి సూచించిన జీవితాశయములమీఁదనే యాధారపడియుండును. వీని ననుసరించియే జాతీయాభివృద్ధి కలుగుట గాని కలుగకపోవుట గాని సంభవించుచుండును.

కడచిన 2,000 సంవత్సరములలో హిందూదేశములోని యీ భాగమునందు బ్రాహ్మణులు యితరులకంటె బుద్ధికుశలత గలవారై ప్రసిద్ధగ్రంథములును శాస్త్రములును రచియించిరి. పోరాడఁగల క్షత్రియులును గ్రామముల బయిట కాఁపురము చేయు పంచములును తమకొఱకు బ్రాహ్మణ లేర్పఱచిన జీవితాశయముల నెదురాడక యామోదించిరి. ఈ కాలములో బ్రాహ్మణులు కేవలము సంఘమునకు హానిప్రదముగ నుండి రని కాని సంఘాభివృద్ధికి పాటుపడ లే దని కాని చెప్పుట సరి కాదు. బ్రాహ్మణులు కూడ మనుష్యమాత్రు లగుటచే స్వలాభపరు లగుట సహజము. వారు దక్షిణహిందూదేశములోని భాషల నభివృద్ధి చేసిరి. ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన శాస్త్రముల నెన్నిటినో రచించి శాస్త్రవిజ్ఞానమును ప్రసరింపఁజేసిరి. కాని, వారి బోధలయొక్క ఫలితమును వారి బుద్ధిబలముచే వ్రాయఁబడిన వ్రాఁతలయొక్క యుద్దేశమును కులాచారపిశాచమును మన దేశములో నధిష్ఠింపఁజేసి దానిని స్థిరస్థాయిగా చేయుటయే యని చెప్పిన తప్పు గాదు.

హిందూదేశములోని యన్ని భాగములయందును బ్రాహ్మణుల సాంఘికబలము పలుకుబడి ఒకే విధముగా లేవు. కేవలము బుద్ధిబలము మతాచారము ప్రజల కవసరములు కాని కొన్ని దేశములలో, బ్రాహ్మణేతరుల సంఘబలము హెచ్చయి బ్రాహ్మణులు తమ సాంఘికనిరంకుశాధికారము సాఁగకపోఁగా సంఘములో నామమాత్రావశిష్టులుగ నున్నారు. కడచిన 1,000 సంవత్సరములలో మహమ్మదీయుల దాడులవలన రణరంగ మయిన పంజాబు దేశములో బాహుబలము గలవారి యౌన్నత్యమే హెచ్చి బ్రాహ్మణాధికారము తగ్గి యిప్పుడు బ్రాహ్మణులు గొప్పవారి గృహములలో వంట చేయుటకు మాత్రము పనికివచ్చుచున్నారు. బెంగాలు దేశములో బ్రాహ్మణులును కాయస్థులును సమానమైన పలుకుబడి గలవారై సాంఘికజీవనములో విశేషమైన హెచ్చుతక్కువలు లేక మెలఁగుచున్నారు. మహమ్మదీయుల ప్రభుత్వము క్రింద కొంత కాల ముండినను మహారాష్ట్రసామ్రాజ్యమునకు పుట్టినిల్లయిన బొంబాయి రాజధానిలో ప్రభువు లనఁబడు బ్రాహ్మణేతరులు క్రమక్రమముగా పైకి వచ్చుచుండినను బ్రాహ్మణులే యున్నతదశయం దున్నారు. ఆంధ్రదేశమును బ్రాహ్మణుల పలుకుబడిలోని రాజు లేలుటవలన బ్రాహ్మణనిరంకుశాధికార మెక్కువుడు ప్రబలినను, ఇప్పుడు రావు బహదూరు కందుకూరి వీరేశలింగము పంతులవారి వ్రాఁతలును బ్రాహ్మణయువకుల సంఘసంస్కరణాభిలాషయు విదేశయాత్రోత్సాహమును కులాచారబలమును తగ్గించినవి.

దక్షిణహిందూదేశములో. ముఖ్యముగా మహారాష్ట్రదేశము నాడులు లేని ప్రదేశములలో బ్రాహ్మణనిరంకుశాధికారము ఇప్పటికిని ప్రబలుచున్నది. కులాచారముల కేమి ముప్పు వాటిల్లునో యని వేయి కండ్లు కనుపెట్టియుండి, సంఘసంస్కర్తల నెన్నియో బాధలు పెట్టుదురు. సదుద్దేశములతో సంస్కరణము పూనినవారిని నిరుత్సాహపఱచెదరు. వర్ణాశ్రమధర్మసభ యని పేరుపెట్టుకొని పూర్వాచారములను సమర్థించి నిలుపఁ బ్రయత్నించుచున్నారు. వారి చేతిలోని యస్త్రము "వెలి". దానిని విఱచుగా సంఘసంస్కర్తలమీఁద ప్రయోగించెదరు. నిజ మయిన నీతులను దుర్మార్గులను సంఘములోనుండి బహిష్కరింపరు. బ్రాహ్మణేతరులు మతసాంఘికవిషయములలో బ్రాహ్మణుల చేతిలోని తోలుబొమ్మ లని చెప్పిన నతిశయోక్తి కాదు.

కులభేదములు ప్రబలిపోవుటచే పొరుకొనిపోయి జాతివైషమ్యములు హెచ్చినవి. పరస్పరవిశ్వాసము పరస్పరస్నేహము క్రమముగా నాశన మవుచున్నవి. ఈ కులపిశాచమహిమవలననే విద్యావంతు లయిన బ్రాహ్మణేతరులు కూడ తమ సంఘములయెడ సానుభూతి చూపక, విద్యాగంధము లేని తమ సంఘములను వదలి ప్రాపంచికవ్యవహారములందు బ్రాహ్మణులలో చేరుచున్నారు. తా మవలంబించు వృత్తులలోని బ్రాహ్మణులతో ఎక్కువ సఖ్యము కలిగి వారితో నైక్యమయి తమ సంఘములవారిని బ్రాహ్మణులవలెనె నిర్లక్ష్యముగా నిరసనభావముతో చూచుచున్నారు. బ్రాహ్మణేతర సంఘములలో కూడ భేదములను పోఁగొట్టుకొని ఐక్యమయి జాతియాభ్యుదయమునకు తోడ్పడుటకు బదులుగా భేదములను కల్పించుకొని హెచ్చించుకొని క్రింది సంఘములవారిని పై సంఘములవారు సాంఘికజీవనములో విశేషబాధలు పెట్టుట కూడ ఈ కులాచారపిశాచమహిమవలననే. విద్యావంతు లయిన బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులలో చేరుటవలన బ్రాహ్మణేతరసంఘములయొక్క బలము హెచ్చుటకు బదులుగా తగ్గుట సంభవించునేమో యని భయము కలుగుచున్నది.

విద్య

బ్రాహ్మణేతరులు విద్యయందు బ్రాహ్మణులకంటె విశేషముగా వెనుకఁబడియున్న విషయము నిర్వివాదము. బ్రిటిషు ప్రభుత్వమునకు పూర్వము హిందూదేశమునందు ఎవరి వృత్తులలో వారు చిక్కుకొని సుఖముగా జీవనము చేయుచున్నందున బ్రాహ్మణేతరులకు ఉద్యోగాపేక్ష లేకపోయెను. పూర్వపు వ్యవసాయమునకును చేతిపనులకును విద్యయొక్క యావశ్యకత లేకపోయెను. కడచిన 150 సంవత్సరములలో ప్రపంచమునందలి స్థితిగతులు మారినవి. చేతిపనులు నశించినవి. పరిశ్రమలు పొగయంత్రములు విద్యుచ్ఛక్తి వలన నడపఁబడుచున్నవి. పరిశ్రమలలో విద్యావంతులు శాస్త్రవిజ్ఞానము చతురత గల పనివారు కావలసివచ్చినారు. పండిన వస్తుఫలం మన దేశమునుండి యితరదేశములకు ఎగుమతి చేయఁబడి మన దేశపు ప్రజలకు కావలసిన వస్త్రములు కాగితములు అద్దములు మొదలగు వస్తువులు ఇతర దేశములలో అచటి దేశపు యంత్రములతో అచటి దేశపు పనివాండ్రవల్ల తయారు చేయఁబడి మన దేశములోనికి దిగుమతి యగుచున్నవి. ఇదివఱకు అట్టి వృత్తులలో పని చేయుచున్న బ్రాహ్మణేతరులు వృత్తులు పోయి పొట్టకు లేక మలమల మాడుచున్నారు. విద్యావిహీను లయిన మన దేశపు పనివాండ్రు తమ వృత్తులు మానవలసివచ్చినందున వేఱొక గతి లేక వ్యవసాయవృత్తిలో వ్యవసాయకులవలెగాని కూలీలుగాను పనివాండ్రుగాను ప్రవేశించి పొట్టపోసికొనుచున్నారు. ఇందువల్ల దేశయార్థికస్థితి బాగుపడుట గాని బ్రాహ్మణేతరుల బలము హెచ్చుట గాని బ్రాహ్మణేతరసంఘ మభివృద్ధి పొందుట గాని తటస్థింపదు.

బ్రిటిషు ప్రభుత్వమునాఁటినుండియు మన దేశములో బ్రాహ్మణబ్రాహ్మణేతరులకు విద్య నేర్చుకొనుటకు సమాన మయిన యవకాశములు కలిగినవి గాని మనకు వారు నేర్పుచున్న విద్య న్యాయవాదవృత్తికిని ప్రభుత్వోద్యోగములకును బడిపంతుల పనికిని తప్ప మరియొక వృత్తికి పనికిరాదు. ఈ వృత్తులు మన దేశములోని యెన్ని కుటుంబములను పోషింపఁగలవు? సంఘమున కత్యావశ్యక మయిన వృత్తులలో చిక్కక బుద్ధిబలముచే ప్రజలను జయించియున్న బ్రాహ్మణులు సమయము కనుఁగొని పాశ్చాత్యవిద్య నభ్యసించి ప్రభుత్వమువారి యుద్యోగములలో చేరిరి. మన రాజధానిలో బ్రాహ్మణేతరులకంటె బ్రాహ్మణులు స్వల్పసంఖ్యాకు లయినను ప్రభుత్వోద్యోగములలో 81 రెట్లెక్కువగా నున్నారు. బ్రాహ్మణేతరులన్నో పాశ్చాత్యనాగరికతవలన తమ తమ వృత్తులు పోయి జీవనాధారములు లేక విద్య నభ్యసించుట కశక్తులయిరి. భూస్వాములు తప్ప మిగిలిన బ్రాహ్మణేతరులు పెక్కుమంది కడు బీదలు. నూటికి 5 గురు మాత్రము విద్య నేర్చినవారు. విద్యవలన సంపాదింపఁగల ప్రభుత్వోద్యోగములలో ఇదివఱకే బ్రాహ్మణులు నిండియున్నారు. ఉద్యోగజీవనములో విశేషముగా పలుకుబడి గలవారు బ్రాహ్మణులు. కులాభిమానము సహజ మవుటవలన బ్రాహ్మణులకు ఉద్యోగములు లభ్య మవుట సులభము, బ్రాహ్మణేతరులకు దుస్తరము.

విద్యావిహీనతవలని నష్టములు

విద్యావిహీనతవలన బ్రాహ్మణేతర సంఘములకు కలుగుచున్న నష్టములు వ్రాయ మొదలిడిన పెద్ద గ్రంథ మగును. ప్రభుత్వోద్యోగుల బాధ బ్రాహ్మణసాంఘికనిరంకుశాధికారము ముఖ్య మయినవి. విద్యావిహీను లయిన రయితులను కరణములు ఇతరోద్యోగస్థులు పెట్టు బాధలు మనము కనులార చూచుచున్నారము. ప్రభుత్వమువారికి నిజముగా చెల్లింపవలసిన సిస్తుకంటె గ్రామోద్యోగస్థులు రయితులయొద్ద హెచ్చు వసూలు చేయుట కలదు. విద్య లేని రయితులయొద్ద పెక్కు నెపములు పెట్టి ఏదో విధముగ డబ్బు గడింతురు. రయితులకు ఏ విషయములో ఎవరికి మొఱ

లిడిన న్యాయము కలుగునో తెలియదు. ప్రస్తుతప్రభుత్వపద్ధతి ననుసరించి న్యాయము పొందుట కూడ కడు దుస్తరము. బ్రాహ్మణేతరులు సాంఘికమతజీవనములో బ్రాహ్మణులు చెప్పినది దైవవాక్యముగా నమ్మి ప్రవర్తించుచున్నారు. మంచిచెడ్డలు తెలిసికొనుటకుఁ గాని సరియగు మార్గమున నడచుటకుఁ గాని యవకాశములు లేవు. అనావశ్యకముగా వ్యాజ్యెములకు పోయి డబ్బంతయు పోఁగొట్టుకొని అనేక కుటుంబములు నాశన మవుచున్నవి. త్రాగుఁబోతులవలనమువల్ల సంఘమునకు విశేషనష్టము వాటిల్లుచున్నది. స్థానికపరిపాలకసభలలో నెక్కుడుమంది బ్రాహ్మణేతరు లుండియు తమ విధ్యుక్తధర్మముల నెఱుఁగక తగు శ్రద్ధ తీసికొనక కొలఁదిమంగి ననుసరించి ప్రవర్తించుచున్నారు. ఈ సభలలో జరుగుచున్న యంశములను గుర్తెఱిఁగిన బ్రాహ్మణేతరసభ్యులు నూటికి అయిదుగురు కూడ లేరని నా నమ్మకము. జాతీయాభ్యుదయమునకు తా మేమి చేయవలెనో తెలిసికొనుట కవకాశములు లేనే లేవు.

రాజకీయస్థితి

ఇదివఱ కున్న దుస్థితి చాలనట్లు, విద్యావంతు లగు బ్రాహ్మణ బ్రాహ్మణేతరుల నడుమ వివాదములు ప్రారంభ మయినవి. ప్రభుత్వోద్యోగములు స్థానికపరిపాలనాసభ్యత్వము బ్రాహ్మణులు విశేషముగా సంపాదించి బ్రాహ్మణేతరసంఘములవారికి తగు నవకాశ మియ్యలే దని బ్రాహ్మణుల పలుకుబడి హెచ్చయిన దని భేదాభిప్రాయములు కలిగి బ్రాహ్మణేతరసంఘముల నభివృద్ధి చేయుటకుఁ గాను చెన్నపురిలోని కొందఱు దక్షిణహిందూదేశప్రజాసంఘ మను పేర నొక సంఘము నేర్పాటు చేసిరి. ఈ సంఘమువారును వారి యనుచరులును వారిచే ప్రచురింపఁబడు "జస్టిసు" "ద్రవిడన్" "ఆంధ్రప్రకాశిక" పత్రికలవారును దేశీయమహాజనసభవారు కోరిన రీతిగా హిందూదేశమున కిప్పుడే స్వరాజ్య మియ్యఁగూడ దని యాటంకములు చెప్పుచున్నారు. చాలమంది బ్రాహ్మణేతరులు ఈ సంఘాశయములతో నేకీభవింపక, బ్రాహ్మణేతరసంఘములకు ప్రత్యేకప్రాతినిధ్య మిమ్మని కోరుచు కాంగ్రెసు లీగు ప్రణాళిక నామోదించుచు 'మదరాసు రాజధానీ సంఘము'ను స్థాపించి తమ యాశయములను ప్రజలకు బోధించుచున్నారు.

బ్రాహ్మణేతరనాయకుల కర్తవ్యము

ఒక యుద్యమమును ప్రారంభించుట సులభము గాని దానిని సర్వజనామోదిత మయిన మార్గమున నడపి జయము గాంచుట దుస్తరము. ప్రతి వ్యక్తికిని స్వాభిమానము సంఘాభిమానము సహజములు. బ్రాహ్మణులు సమయము లభ్య మయినప్పు డెల్ల, విద్య గఱచి యిప్పు డన్ని విషయములలో అగ్రస్థానము వహించి బ్రాహ్మణేతరుల సంఘాభివృద్ధికి మార్గదర్శకు లయిరి. వారియందు బ్రాహ్మణేతరులు అసూయ గాని ద్వేషము గాని వహించుట గొప్ప తప్పు. వారు కూడ మిగిలినవారివలె నుండినయెడ మీ రెవరిని చూచి నేర్చుకొని బాగుపడుదురు? బ్రాహ్మణబ్రాహ్మణేతరులు ఒక దేశములో పుట్టి పెరిఁగినవారు, ఏకమతావలంబకులు; ప్రపంచములో నన్ని శాస్త్రవిజ్ఞానమును వెదఁజల్లిన గురువుల సంతతివారు. మానవునకు మేలు పుట్టిన, అలుసు సరియగు నందు లభ్య మవుఁటకు నాగకుండక నేర్పుట కొఱకుట మద్దుట మొదలగు నెన్నియో చేష్టలు చేయును. అందువలన లాభము లేదు. శరీరబాధ కలుగును. విద్యావిహీను లయి అజ్ఞానాంధకారమున మునిఁగి మత సాంఘిక రాజకీయ వ్యవహారములలో వ్యక్తిస్వాతంత్ర్యము కోల్పోయి నేఁడు మేల్కాంచిన బ్రాహ్మణేతరసోదరులు రోషపూరితు లవుట సహజమే గాని ప్రతిఫలము లేని క్రియలు చేయుటవలన వ్యక్తికిఁ గాని సంఘమునకుఁ గాని లాభము కలుగఁబోదు.

బ్రాహ్మణేతరసంఘముల ప్రస్తుతస్థితి పరికించి సంఘాభివృద్ధికి సాధనము లాలోచించి మత సాంఘిక రాజకీయ విషయములలో సంఘోద్ధరణము గావించి ఈ మహోద్యమమును జయప్రదము గావించు భారము నాయకులమీఁద నున్నది.

జాతీయత

లెక్కకు మిక్కిలి మీఱిన కులభేదములు గలిగి పరస్పరవైమనస్యములలో మునిఁగి భాగ్యవంతులు బీదవారిని విద్యావంతులు విద్యావిహీనులను నిరసనభావముతో చూచు చుండ, బీదవారు భాగ్యవంతుల యందును సామాన్యులు పలుకుబడి గలవారియందును అసూయాగ్రస్తు లయియున్నారు. ఇట్టి వివిధభేదాభిప్రాయములును విసిధాశయములును గల మానవకోటియందు జాతీయభావ ముద్భవించి యెప్పటికైన దేశము బాగుపడఁగలదా యని సందేహింపవచ్చును. కాని, కుటుంబములోని యన్నదమ్ములు నూఱు వివాదము లున్నను ప్రతిదినము విరామము లేక పోరాడుచుండినను, తాము ఇతరగృహములవారితో వ్యవహరింపవలసినప్పుడు తా మందఱు నొకటి యగుదురు. అటులే గ్రామములలోను వారిలో వార కెన్ని వివాదము లున్నను చోరులవలనను అంటు వ్యాధులవలనను గాని మరియే కారణములవలనఁ గాని గ్రామమున జనసామాన్యమున కపాయము వాటిల్లినప్పుడును తాము కలిసి చేయు కార్యమువల్ల జనసామాన్యమునకు మేలు కలుగునప్పుడును గ్రామజను లేకీభవించుటను కార్యసాఫల్యము గాంచుటను మనము చూచుచున్నారము. ఇటులే సద్ధ సంఘములలోను పట్టణములలోను దేశములలోను తాము చేయు కార్యము వలన సర్వజనోపకారము కలుగు నని కాని తా మా కార్యము చేయకుండిన సర్వజనోపద్రవము సంభవించు నని కాని ప్రజలకు తెలిసినయెడల తప్పక వా రందఱు నైక్యమయి తమతమ ధర్మములను నెఱవేర్చెదరు.

జాతీయసమ్మేళనమునకు ప్రయత్నములు జరుగుచునే యున్నవి. రావు బహదూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు మొదలగువారు సంఘసంస్కరణముకొఱకు పాటుపడుచున్నారు. పరదేశములకు విద్యార్థులుగా వెళ్లుచున్న హిందూసోద

గాలు సంఘసంస్కరణమునకు తోడ్పడుచున్నారు. విద్యావంతు లయిన బ్రాహ్మణబ్రాహ్మణేతరులలో కులాచారభేదములు క్రమముగా తగ్గుచున్నవి. సాంఘికజీవనములోని హెచ్చుతక్కువలకు బ్రాహ్మణేతరులకు బ్రాహ్మణు లెంత యుత్తరవాదులో క్రింది బ్రాహ్మణేతరసంఘములవారికి పయి బ్రాహ్మణేతరసంఘములవారు కూడ నంత యుత్తరవాదులే. సంఘకులాచారము ప్రేగ్గుతో పాదుకొనియున్నది. దాని నొకటే సారి నాశనము చేయుటకు బ్రాహ్మణులకుఁ గాని బ్రాహ్మణేతరులకుఁ గాని శక్యము కాదు. క్రమముగా జయింపవలెను. బ్రాహ్మణనిరంకుశాధికారమునకు వగచుచు బ్రాహ్మణేతరులు తమ క్రింది సంఘములవారిని బాధలు పెట్టుట యెట్టి న్యాయము? కుయ్యపట్టమునందలి వీరవిల్లిలోని పంచముల మొఱ యాలకింపుఁడు! వారి బంధువుల శవములను బ్రాహ్మణేతరులు నివసించు వీధులగుండ తీసికొనిపోరాదఁట. బ్రాహ్మణేతరసంఘములవారు తమలోని భేదములను నాశనము చేసికొనవలెను. లేని యెడల ఈ యుద్యమము వ్యర్థ మగును.

ప్రజల రాజకీయాశయములలో భేదము లుండఁజాలవు. నిర్బంధ ప్రారంభోచితవిద్యను దేశములో ప్రవేశపెట్టినఁ గాని బ్రాహ్మణేతరులకు ముక్తి లేదు. ఆయుధశాసనము రద్దు చేసినఁ గాని క్షేమము లేదు. ఆర్థికస్వాతంత్ర్యము హిందువుల కలవడినఁ గాని రయితుల స్థితి బాగుపడనేరదు. ఈ దేశములో వాణిజ్యమును పరిశ్రమలను పునరుద్ధరించినఁ గాని దేశముయొక్క పురోవృద్ధి సాధ్యము గాదు. స్వరాజ్యము భారతీయుల కలవడినఁ గాని మన యాశయములు నెఱవేఱవు. బ్రాహ్మణు లయినను తదితరు లయినను దేశక్షేమము మన క్షేమము మన సంతతివారి క్షేమము కోరువా రందఱును స్వరాజ్యమును కోరక మానరు.

ఆంగ్లేయప్రభుత్వమువారు మనకు స్వరాజ్య మిచ్చిన నది బ్రాహ్మణరాజ్య మవు నను బెదరింపు సహేతుక మయినది కాదు. ఆంగ్లేయప్రభుత్వమువారి క్రింద బ్రాహ్మణోద్యోగియులు చేయు మంచిచెడుగులు ప్రభుత్వమువారికి చెందును గాని బ్రాహ్మణజాతికి చెందవు. స్వరాజ్యము సంప్రాప్త మయినయెడల ప్రజ లందఱు సుపరిపాలన కుత్తరవాదు లగుదురు. బ్రాహ్మణకులమువారు చేసెడి యక్రమము లెప్పటి కప్పుడు ప్రజలకు తెలియుచుండును. ఇప్పుడు విద్య గడించి బ్రాహ్మణులవలె బ్రాహ్మణేతరు లెందఱో రాజకీయ ధురంధరు లగుచున్నారు. బ్రాహ్మణేతరులలో విద్య దినదినాభివృద్ధి గాంచుచున్నది. విద్యాభివృద్ధియయిన కొలఁదిని ప్రజాభిప్రాయమును తెలిసికొని బ్రాహ్మణేతరసంఘాభివృద్ధికి కావలసిన మార్గములను యోచించి బ్రాహ్మణులు చేయు కార్యములను లోకమున కెఱిఁగించి రాజకీయవిషయములలో బ్రాహ్మణులతో పాటు వ్యవహరింపఁగల బ్రాహ్మణేతరనాయకు లెందఱో సంఘముల నలంకరింపఁగలరు! బ్రాహ్మణేతరప్రజాభిప్రాయ మనున దొకటి లేని దినములలో వ్రాయఁబడిన మనుధర్మశాస్త్రము ఇప్పుడు పునరుద్ధరింపఁబడుట కల్ల. బ్రాహ్మణేతరులు భుజబలసంపన్నులు. హిందూదేశము నేలిన రాజులు పెక్కురు బ్రాహ్మణేతరులు. వారి సంతతివారు స్వరాజ్యము కూడ దనుట సరి కాదు. దేశమును శత్రువుల బారినుండి రక్షించుట అంతఃకలహములు కొంగతనములు లేకుండ దేశమును కాపాడుట మొదలగు భుజబలమును కోరు కార్యములు బ్రాహ్మణేతరులే చేసితీరవలెను. బ్రాహ్మణేతరుల మనఃపూర్వకపరస్పరస్నేహము లేనిది 15 లక్షల జనులు 420 లక్షల జనుల నేలుట అసాధ్యము. ఒకరి బలము మరియొక రెఱిఁగిన బ్రాహ్మణబ్రాహ్మణేతరులు ఒకరి నొక రతిక్రమించి ప్రవర్తింపఁజాలరు. ఇప్పు డన్ననో వారును వీరును ప్రభుత్వమువారి చేతిలో నున్నారు. బ్రాహ్మణుల పలుకుబడికిని బ్రాహ్మణేతరుల ప్రస్తుతస్థితికిని ప్రభుత్వమువారు కూడ కొంతవఱకు జవాబుదారులు.

ముగింపు

లాయడు జార్జి గారు పాలితుల కోరికల ననుసరించి పాలకులు పాలింపవలె నని నొక్కి వక్కాణించియున్నారు. బ్రిటిషు సామ్రాజ్యమునకు లోఁబడి స్వరాజ్యము సంపాదించుట కిది మంచి తరుణము. సమయము పోఁగొట్టుకొనిన, మన సంతతివారికి మన ముత్తరవాదుల మవుదుము. జాతీయాభ్యుదయ మత్యవశ్యము. దేశములోని యన్ని సంఘములవారు విద్యావంతు లయి స్వాతంత్ర్యాభిలాషు లయినఁ గాని జాతీయాభ్యుదయము సాధ్యము కాదు. ఏ సంఘమువారు తమ సంఘము నుద్ధరించుటకు పాటుపడినను, జాతీయాశయములకు భంగము లేకుండ ప్రవర్తింపవలెను. జాతీయాశయములకు విరుద్ధముగా ప్రవర్తించువారు తమ సంఘములను బాగు చేయుట కల్ల. అన్ని సంఘములవారును దేశమాత పుత్రు లగుటం జేసి ఒకరి నొకరు ద్వేషించుట తమ్ము తాము ద్వేషించుట యగును. బ్రాహ్మణేతరులు విరివిగా దేశభాషలలో విద్య నేర్చుకొని స్థానిక పరిపాలనలో శ్రద్ధ పుచ్చుకొని జాతీయాశయములు నెఱవేఱుటకు పాటుపడవలెను.

హిందూదేశముయొక్క ప్రాచీనౌన్నత్యమును గుర్తెఱిఁగి ప్రస్తుతపు హీనదశను చింతించి బ్రాహ్మణబ్రాహ్మణేతరులు ఏక మయి జాతీయాభ్యుదయమునకు పాటుపడి కృతకృత్యు లగుదు రని నమ్ముచున్నాను.

విద్యయొక్క పరమార్థము

పాలపర్తి నరసింహము గారు

విద్యావిషయము మహోత్కృష్ట మైన విషయము. విద్యయే మానవుని జన్మసాఫల్యహేతువు. విద్య లేనట్టి మనుజునికి వాస్తవ మైన సౌఖ్యము లేదు; నిజ మైన పూజ్యత లేదు; యథార్థ మైన యానందము లేదు. విద్యామూలముననే మనుష్యనామము సార్థక మగును. సర్వశుభావహ మైన యిట్టి విద్యాసంపద లేనిచో మనుష్యుఁడు వింత పశువు అనిపించుకొనుట యొక యాశ్చర్యము గాదు.

విద్య మానవవ్యక్తికి మంగళకరమై సంఘమునకు మంగళకరము గాకుండునా? సంఘోన్నతికి విద్యయే పునాది. విద్యావంతుల కాకరములై విలసిల్లెడు సంఘములును జాతులును మానవమండలి యందు ఉన్నతస్థానమును ఆక్రమించుకొనియున్నవి. విద్యాగరిమ యందు వెనుకఁబడియున్న సంఘములును జాతులును అధోగతిని చెంది యున్నవి. చదువు లేమిచే మృతప్రాయములై పరిహాసపాత్రములై యున్న సంఘములు ఒక్కింత విద్యాగంధము నాఘ్రాణించినంతనే పునర్జీవమును గాంచి తమ్ము వెక్కిరించినవారిని ధిక్కరించు సామర్థ్యమును పడయుచున్నవి. అట్లగుటచే, ఏ ప్రభుత్వమును ప్రజల విద్యా విషయమునందు ఉదాసీనత వహించియుండలేదు. అక్షరజ్ఞానశూన్యులైన ప్రజలను పాలించుట విద్యావంతు లగు ప్రభువులకు సులభముగా నుండవచ్చును. కాని, అట్టి ప్రజాపాలనమునం దే విధమైన సారస్యము నుండదు. విద్యాహీన మగు ప్రజాసంఘము గోవు మెడకు కట్టిన గుదికఱ్ఱవలె దొరతనమునకు విశేషభారావహముగా నుండును. అందుచే నెట్టి స్వలాభాపేక్షాపరు లగు ప్రభువు లైనను తమ పరిపాలనమునం దున్న జనులకు ఏదో యొక విధమైన విద్యను చెప్పించుచున్నారు. ఉత్తమ మైన విద్యను ప్రజలు పొందిన కొలఁది రాజ్యము సకలైశ్వర్యములతో తులఁదూఁగుచు కలకలలాడు చుండును. అందుచే; ఉత్తమప్రభుత్వములు తమ పాలనమునకు లోఁబడియున్న జనుల విద్యావిషయమున నెక్కుడు కృషి సలుపుచున్నవి.

ప్రత్యేకవ్యక్తులయొక్కయు సంఘములయొక్కయు రాజ్యములయొక్కయు శ్రేయోభివృద్ధులకు మూలకంద మైన యీ విద్య యొక్క పరమార్థ మేమి? విపులధనార్జనమే విద్యయొక్క పరమార్థ మని కొందఱు తలంచుచున్నారు. అధికారప్రాబల్యమే విద్య యొక్క పరమార్థ మని మఱికొందఱు భావించుచున్నారు. పాండిత్యసంపాదనమే విద్యయొక్క పరమార్థ మని కొందఱు తలపోయుచున్నారు. పలుకుబడిని గడించుటయే విద్యయొక్క పరమార్థ మని కొందఱు తలంచుచున్నారు. జనుల జోహారుల పడయుటయే విద్యయొక్క పరమార్థ మని కొంద ఱూహించుచున్నారు. ప్రభుత్వముయొక్క సుస్థితికి తోడ్పడుటయే విద్యయొక్క పరమార్థ మని కొందఱు గణించుచున్నారు. విద్యవలన ఈ ధనాదులు లభించుట నిస్సందేహ మైనను, ఇవియే విద్యయొక్క పరమార్థ మని నుడువుట కింత మాత్రమును వీలు లేదు. ఈశ్వరానుగ్రహమువలన మనుష్యుఁడు బుద్ధ్యాద్యనేకశక్తులను పడసియున్నాఁడు. పూవుమొగ్గ యందలి రేకులవలె నున్న యీ శక్తు లెల్ల తగిన చందమున చక్కఁగా వికసించి విజృంభించుటయే విద్యయొక్క పరమార్థము. మనుష్యశక్తియొక్క సంపూర్ణవికాసమే విద్యయొక్క పరమార్థ మని నుడువుటయందు బుద్ధిమంతు లగు పాశ్చాత్యులును ప్రాగ్దేశస్థులును నేకాభిప్రాయు లగుచున్నారు. నడవడిని చక్కపఱచుటయు స్వార్థత్యాగ మలవడునట్లు చేయుటయు సకలశక్తులను సమభావమున పనిచేయునట్లు చేయుటయు మనుష్యుని యావచ్ఛక్తులను శిక్షించుటయు విద్య యొక్క యుద్దేశ మని జెయిను అను నొక ధీశాలి చెప్పియున్నాఁడు. ఈ విధముననే లార్డు హాల్డేను అను నొక రాజ్యతంత్రజ్ఞుఁడు ఇటీవల కామన్సు మహాసభలో నుపన్యసించెను. ఈ భావములనే మనువు ఎన్నియో వందల సంవత్సరముల క్రిందట వ్యక్తీకరించెను.

విద్య యనునది కేవలము మనస్సునకు సంబంధించినదిగనే కనిపించుచున్నను, మనుష్యుఁడు శరీరధారి యను సంగతిని మనము విస్మరింపఁజాలము. "A Sound Mind in a Sound Body" అను సూక్తిని మనము జ్ఞప్తియం దుంచుకొనవలెను. ఎంత చదువు చదివినను, శరీరము దుర్బల మైన ఆ చదువు గణనకు రాఁజాలదు. అదియుఁ గాక, అధికజ్ఞానము నుపార్జింపఁగోరిన పక్షమున మనుష్యుఁడు తన శరీరమును ఆరోగ్యస్థితియం దుంచుకొనవలెను. గంటలు దినముల కొలఁది పరిశోధనాలయమునఁ గడపవలసినవారును నిశల యందు నిద్ర మాని ఖగోళమండలము పరీక్షింపవలసినవారును మహనీయులచే రచింపఁబడిన వేలకొలఁది గ్రంథములను పఠించి శోధింపవలసినవారును ఎట్టి శరీరదార్ఢ్యము గలవారుగా నుండవలయునో యోచింపుఁడు. శరీరదార్ఢ్య మనుటచే ప్రతిమనుష్యుఁడును గుండెపై బండ నుంచుకొని బద్దలు కొట్టించుకొను రామమూర్తి కావలయు నని నా తలంపు గాదు. యుక్త మైన యారోగ్యమును ప్రతి మానవుఁడును సంపాదింపవలయును. పాశ్చాత్య యువజనులతో పోల్చి చూచినపుడు మన యువజను లెందునకును కొఱగానివారుగా కనఁబడుదురు. అందులోను, ఆంధ్రులందు మిక్కిలి బలహీను లున్నట్లు నాకు తోఁచుచున్నది. వీరిలో బ్రాహ్మణులు తదితరజాతుల కంటె బలమున తీసిపోవువారుగా కనిపించెదరు. కాయకష్టమునందు గౌరవము పోవుటచే నేమి, పాఠశాలలో బోధింపఁబడు కసరతు నిస్సారమై చిత్తాకర్షకము కాకపోవుటచే నేమి, అతిబాల్యవివాహాదిదురాచారములవలన నేమి, మన శరీరపాటవము మిక్కిలి సడలి యున్నది. యోగ్య మైన బ్రహ్మచర్యవ్రతముచేతను సరి యైన వ్యాయామపద్ధతి నవలంబించుటచేతను శరీరారోగ్యమును కాపాడుకొనుట యెల్లరకును విధి. ఇది యుత్తమవిద్యావిధానమునందు గమనింపవలసిన మొదటి విషయము.

బుద్ధిసంపద లేని శరీరదార్ఢ్యము నిరర్థకము. సంగతులను కంఠపాఠము చేయుటచేఁ గాని జననమరణముల తేదులను వల్లెవేయుటచేఁ గాని బుద్ధి వికసింప నేరదు. ఫొనోగ్రాఫుయంత్రమువలె విషయములను గ్రహించి వెడలఁగ్రక్కుటకు బుద్ధి యేర్పడలేదు.

స్వయముగా సంగతులను వీక్షించి పరిశీలించుటవలన బుద్ధి వికాసము నొందవలసియున్నది. సత్యగ్రహణమునందు బుద్ధి సామర్థ్యము గలదై యుండవలయును. ఎన్నియో విషయములను గూర్చి గమనించి పరిశీలించి తర్కించినఁ గాని యొక సత్యమును నిర్ధారణ చేయుటకు వలనుపడదు. గాఢ మైన సత్యప్రీతిని విద్యార్థులలో కలిగింపఁజాలని విద్యావిధానము క్రమమైన దెంత మాత్రమును కాఁజాలదు. చిర కాలాగత మైన యాచారములును అనుచిత మైన గ్రంథవిశ్వాసమును ఒక్కొకప్పుడు మనుష్యుల సత్యానురాగమునకు గర్భశత్రువులై నిలుచును. ఇట్టి శత్రుగణముయొక్క హస్తములనుండి యావలఁ బడినఁ గాని, బుద్ధి నూతనసత్యములను పరిగ్రహింపఁజాలదు. సాంచాల దేశమున నొకప్పుడు 'దాహిరాజు' అను నొక ప్రభు వుండెను. అతనిపైకి కాశీము అను పేరుగల యొక చక్రవర్తి సేనాసమేతుఁడై వచ్చునట్లు వార్త తెలిసెను. యుద్ధసన్నద్ధుఁడై యుండుటకు మాఱు దాహిరాజు జ్యోతిష్కులను పిలువనంపి "ఈ సమయమునందు నేను యుద్ధమునకు పోయిన జయము కలుగునో పరాజయము కలుగునో శాస్త్రమును చూచి సెలవిండు" అని వారిని కోరెనఁట. అప్పు డా పండితులు శాస్త్రములను పాఱఁజూచి "అపజయము కలుగు" నని ప్రభువునకు నివేదించిరఁట. పరాజయము కలుగుట సిద్ధము గనుక నే నిపుడు యుద్ధప్రయత్నము నేల చేయవలయు నని తలంచి దాహిరాజు మిన్నకుండెను. అపుడు కాశీము చక్రవర్తి అనాయాసముగా కోటను స్వాధీనము చేసికొని రాజ్యమును తీసికొని దాహిరాజును వెడలనడఁచెను. యుద్ధసన్నాహము చేసి కాశీముచక్రవర్తిని ఎదిరించి యుండిన యుద్ధముయొక్క పర్యవసానము ఎట్లుండియుండునో చెప్పఁజాలము గాని, ఎదిరింపక కూర్చున్న కారణముచే జ్యోతిష్కులు చెప్పిన మాట ముక్కకు ముక్క సత్యమే యయ్యెను. జ్యోతిషశాస్త్రవేదు లగు నా పండితుల వచనములందుఁ గల విశ్వాసముచే దాహిరాజు సులభముగా రాజ్యపదచ్యుతుఁ డయ్యెను. శాస్త్రమునందుకంటె సత్యమునం దనురాగము హెచ్చవలయును. సత్యప్రీతియే కలిగిన పక్షమున మనుష్యుఁ డూరకుండఁజాలఁడు. తన బుద్ధిని సమస్తవిషయములందును ప్రవేశపెట్టి నూతనవిజ్ఞానమును పడయఁగల్గును.

కేవలము సత్యగ్రహణసమర్థ మైన బుద్ధి యుండిననే చాలదు. మనుష్యుఁడు ధర్మనిష్ఠను సయితము గడింపవలయును. గ్రహించిన సత్యమును నిర్భయముగా వెల్లడించుటకును ఆచరించుటకును తగిన శక్తిని మానవుఁడు గడింపవలయును. యుక్త మైనదానిని చేయలేక పోతిమేని, యుక్తాయుక్తపరిజ్ఞానమును గలిగియుండుటచే మనకు కలిగిన ప్రయోజన మేమి? తమకు యుక్త మని తోఁచిన కార్యము నెవరు కావించిరో వారు మహాపురుషులై మన చిరకృతజ్ఞతకును పూజ్యతకును పాత్రులై వెలయుచున్నారు. తన తండ్రియొక్క మతమునకు విరుద్ధముగా నుండినను ప్రహ్లాదుఁడు విష్ణుభక్తిని విడిచినవాఁడు గాఁడు. నిండు సభలో ద్రౌపది యవమానింపఁబడుచుండ, దుర్యోధనాదులకు వెఱచిన భీష్మాది వృద్ధజనులు పెదవులు కదల్పక యూరకుండ, బాలుఁ డగు వికర్ణుఁడు కౌరవుల కార్య మక్రమ మని యకుంఠితధైర్యముతో నుడివెను. చరిత్రప్రసిద్ధు లగు లూథరు సావెనరోలా మున్నగు విదేశీయు లేమి, రామమోహన విద్యాసాగ రాది స్వదేశీయు లేమి తమకు యుక్త మని తోఁచిన విషయములను నిర్భీతచేతస్కులై లోకమునకు వెల్లడించినవారలే! ధర్మపరిపాలనమునకై మనకు ధైర్యస్థైర్యముల నొసంగఁగలిగిన విద్యయే సద్విద్య!

శ్రీసంపదయు కర్తవ్యపరాయణత్వబుద్ధియు నున్నను, హృదయమునందు ప్రేమ లేకపోయినచో నిర్గంధకుసుమమువలె మనుష్యుఁడు గౌరవాధికారమును గోల్పోవుచున్నాఁడు. తన తల్లిదండ్రులను బంధువులనే గాక మనుష్యుఁడు స్వదేశస్థులను పరదేశస్థులను కూడ ప్రేమింపఁగల్గియుండవలెను. కేవలము మానవులనే గాక భూతకోటిమీఁదలఁ గూడ దయను చూపవలయును. "అహింసా పరమో ధర్మః" అను ధర్మమును గ్రహించి తద్ధర్మమును ప్రపంచమున వ్యాపింపఁజేయుటకై శాక్యసింహుఁడు పడరాని యిడుముల ననుభవించెను. ఎందఱో దారిద్ర్యముచే బాధపడుచున్నారు. ఎందఱో అంగవైకల్యమునకు లోనై యిడుమలఁ బడుచున్నారు. ఎందఱో రోగగ్రస్తులై తగిన యౌషధము లేక కానరాని వ్యథల ననుభవించుచున్నారు. ఇట్టివారి కెల్ల సేవ చేయుటకు పురికొల్పునదిగా నుండవలయు నుత్తమ మైన విద్య.

ఎంత సూక్ష్మ మైన జ్ఞానమును మనము సంపాదించినను, ఎంత నిష్ఠతో మన కర్తవ్యములను మనము నెఱవేర్చినను, ఎంత సేవాపరాయణులమై మనము వర్తించినను, స్వయంభువై చిన్మయుఁడై సౌందర్యస్వరూపుఁడై ప్రకాశించెడి యా పరమపురుషుని మనము గ్రహింపలేకపోయినచో, మన విద్య పరిపక్వదశను పొందినది కాఁజాలదు. ఈశ్వరదూర మైన విజ్ఞానముతో ఆత్మ తృప్తిని చెంది యూరకుండఁజాలదు. 'నేను సమస్తశాస్త్రములను గ్రహించినాను, నేను నా విధులను నెఱవేర్చినాను. నేను పరోపకారము చేయుచున్నాను' అనుకొనుచు, అహంభావము వహించి ఆత్మ సంతుష్టి చెందనేరదు. సకలవిజ్ఞానము బయలుదేఱుటకు నెవఁడు మూలకారణుఁడో ఎవఁడు జ్ఞానస్వరూపియై అణువులందు అణువై మహద్వస్తువులందు మహద్వస్తువై దాఁగియున్నాఁడో ఎవఁడు ధర్మాధర్మపరిజ్ఞానమును గలిగించి అధర్మమును త్యజింపు మని ధర్మమును భజింపు మని యుపదేశించుచున్నాఁడో ఎవ్వఁడు ప్రేమస్వరూపియై హృదయమున మెలఁగుచు కఠోర మైన సేవావ్రతమునకు మనలను పురికొల్పుచున్నాఁడో అట్టి సత్యశివసుందరస్వరూపునకు సకలపూజాగౌరవముల నొసంగి తన యహంకారము నా పరబ్రహ్మము ముందర బలి సేయనంతవఱకును ఆత్మకు నిజ మైన శాంతి యుండదు. ఆనందము నుండదు. అందుచేతనే "అపరా ఋగ్వేదో యజుర్వేదః । సామవేదో అథర్వవేదః । శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిష మితి । అథ పరా యయా త దక్షర మధిగమ్యతే." అని యుపనిషత్తులు ఘోషించుచున్నవి. ఋగ్యజుస్సామాథర్వము లనెడు నాలుగు వేదములును శిక్షా కల్ప వ్యాకరణ నిరుక్త చ్ఛందో జ్యోతిషము లనెడు షడంగములును శ్రేష్ఠవిద్యలు గావు. దేనిచేత క్షయరహిత మైన పరబ్రహ్మము ఎఱుఁగఁబడుచున్నదో అదియే శ్రేష్ఠ మైన విద్య. ఈ షడంగములతోఁ బాటు మనము పదార్థతత్త్వశాస్త్రము రసాయనశాస్త్రము ఆయుర్వేదశాస్త్రము మొదలైన శాస్త్రముల నెల్ల అపరవిద్యల క్రింద చేర్పవచ్చును. శ్రేష్ఠవిద్యలు గావని చెప్పినను, పరవిద్య కివి యనావశ్యకము లని చెప్పలేదు. ఈ వైజ్ఞానిక విద్యలవలన లభించెడు చింతాశక్తియు ఏకాగ్రచిత్తతయు ఇంద్రియదమనమును భోగవిముఖత్వమును పరవిద్యాసాధనమునకు సోపానప్రాయము లనుటకు సంశయ మేమి?

అపరవిద్యల నేమి పరవిద్య నేమి సాధించుటకు విశ్వవిద్యాలయముకంటె నుపయుక్త మైన స్థలము మఱి యేది మనకు లభింపనేర్చును?

"It is brought at birth into a vast, we may say an infinite school. The universe is charged with the office of its education..................... .... Nature, society, experience are volumes opened everywhere and perpetually before its eyes."

అనంత మైన విశ్వవిద్యాలయమునందు మనము భగవంతునిచే ప్రవేశపెట్టఁబడినారము. ప్రకృతి సంఘము అనుభూతి యనెడి యుద్గ్రంథములు మనలను విద్యావంతులను చేయుటకై సర్వదా సంసిద్ధమై యున్నవి.

సూర్య చంద్ర గ్రహ నక్షత్రముల నేమి పశు పక్షుల నేమి తరులతల నేమి నదీపర్వతముల నేమి వీక్షించుటచే మనము నేర్చుకొనఁదగిన పాఠము లెన్నెని గలవు. ఇచట పొందెడు కష్టసుఖములచే అనుభవించెడి యాశానిరాశలచే సంభవించెడు రోగమరణములచే తటస్థించెడు లాభనష్టములచే మనము ఎన్నియో బుద్ధుల నలవఱచుకొనవచ్చును. శ్రద్ధాశీలుఁ డగు విద్యార్థి యీ నానావిధానుభవములచే వినయమును విశ్వాసమును భక్తిని కారుణ్యమును మఱి యెన్నియో సుగుణములను సంపాదించును.

అయినను, పరసాహాయ్యము లేక స్వయంకృషి మాత్రముచేతనే ప్రకృత్యాద్యుద్గ్రంథములవలన నెవ్వఁడును విశేషప్రయోజనమును పడయఁజాలఁడు. ప్రారంభమునందు బోధకులయొక్క సాయ మత్యంతావశ్యకము. పరాపరవిద్యలను నేర్పఁగల యుపాధ్యాయుఁ డెట్టి సమర్థుఁడై యుండవలయునో తలపోయుఁడు. ఇట్టి మహాత్కార్యమును గావింపవలసినవాఁ డగుటచేతనే ఉపాధ్యాయుఁడు పరమపూజ్యుఁడుగా నెన్నఁబడుచున్నాఁడు. ఉపాధ్యాయోద్యోగము అత్యంతగౌరవాస్పద మైన యుద్యోగముగా పరిగణింపఁబడుచున్నది. ఉపాధ్యాయుఁడు తనయొద్ద విద్యాభ్యాసము చేసెడు విద్యార్థులయొక్క మనోవృత్తుల నెఱుంగఁగల బుద్ధిమంతుఁడై యుండవలెను. విసుగు చెందక విద్యార్థులయొక్క సకలసంశయములను తీర్పఁగల యోపిక గలవాఁడై యుండవలయును. తన ప్రవర్తనముచే విద్యార్థుల ప్రవర్తనమునందలి లోపములను దిద్దఁగలవాఁడై యుండవలెను. చదువునం దేమి నడతయం దేమి విద్యార్థులకు ఆదర్శమూర్తియై యుండవలయును. ఇట్టి సుగుణసంపన్నుఁ డగు నధ్యాపకునియొద్ద శిక్ష నందెడు శిష్యులయొక్క సౌభాగ్యము నెవ్వరు వర్ణింపనేర్తురు? సల్లక్షణసమన్వితుఁ డగు నుపాధ్యాయుని నిమిత్తము ఎంతటి జీతము నైనను విద్యాధికారు లియ్యవలయును.

ప్రస్తుతస్థితిగతులను బట్టి విద్యార్థి పాఠశాలలోఁ గడపు కాలము అల్పము. ఇంటియందుఁ గడపు కాలము అధికము. ఉపాధ్యాయునికి తలిదండ్రులు సాయము చేయనిచో అతని ప్రయత్నము లెంత మాత్రమును సఫలము కాఁజాలవు. స్వసంతానముయొక్క శ్రేయస్సునకు జనని యెంతేని తోడ్పడఁగలదు. విద్యావతియు గుణవతియు నగు గృహిణి తన నిపుణత్వముచే స్వసంతానము నభివృద్ధిలోనికి తీసికొనిరానేర్చును. సద్గృహము చేయఁగలిగినంతటి యుపకారమును ఎంతటి యుత్తమపాఠశాలయు చేయఁజాలదు. గృహమట్లె సదాచారసంపన్న మైన సంఘమును మనుష్యుని యభివృద్ధికి తోడ్పడఁగలదు. దురాచారభూయిష్ఠ మైన సంఘము మానవుని జవసత్త్వములను గ్రుంగఁదీసి అతని నెందునకును పనికిరానివానినిగా చేయును.

వీని నన్నిటిని మించి యిట్టి సందర్భమున విచారయోగ్య మైన విషయము ప్రభుత్వమువారి విద్యావిధానము. విద్యావిధానము సరిగా లేనిచో మిగిలిన సదుపాయము లెన్ని యున్నను ప్రయోజనకరములు కాఁజాలవు. "We do not want generals, statesmen and legislators. We want industrious husbandmen." "మాకు సేనాధిపతు లక్కఱలేదు. రాజనీతిజ్ఞులు అక్కఱలేదు. శాసనకర్తలు అక్కఱలేదు. పాటుపడెడు కృషీవలులే మాకు కావలసినది." అని తలంచి అందున కనుగుణముగా విద్యాపద్ధతిని నిర్ణయించెడు విద్యాధికారులవలన లాభ మెట్లు సమకూరఁగల్గును? రాజ్యకాంక్షచే ప్రజల నెల్ల సైనికులుగా తయారుచేయ నెంచి తదనుగుణముగా విద్యావిధానమును నిర్ణయించెడు ప్రభుత్వమువలన విద్యయొక్క పరమార్థ మెట్లు సిద్ధింపనేర్చును?

మన విశ్వవిద్యాలయములు కొందఱు ఎమ్. ఏ. లను కొందఱు బి. ఏ. లను కొందఱు ఎం. ఎల్. లను కొందఱు బి. యల్. లను తయారుచేయుచున్నవి. కాని, వీరి సంఖ్యను బట్టియే విద్యయొక్క పరమార్థమును నిర్ణయించుటకు వీలు లేదు. నూతనవైజ్ఞానికసత్యములను గ్రహించుటకై ప్రయత్నించెడు సత్యాన్వేషణపరులను బట్టి, ధర్మసంరక్షణనిమిత్తమై తమ ప్రాణములను బలి సేయఁగల ధర్మశీలురను బట్టి, దేశక్షేమమునకై పాటుపడ దీక్ష పూనిన దేశభక్తులను బట్టి, నవీనతత్త్వజ్ఞానమును వ్యాపింపఁజేయు తత్త్వజ్ఞులను బట్టి, సారస్వతమును పెంపొందింప కృషి చేయఁగల భాషావిశారదులను బట్టి, భక్తిరసామృతమును పంచిపెట్టఁగల భక్తశిఖామణులను బట్టి, మనోజ్ఞము లయిన చిత్రములను రచింపఁగల చిత్రకళాకుశలులను బట్టి, మనము విద్యయొక్క పరమార్థమును నిశ్చయింపవలసియుండును. గృహముయొక్క స్థితి చక్కఁబడినఁగాని, సంఘము దురాచారవర్జిత మైనఁగాని, ఉత్తమాధ్యాపకులు లభించినఁగాని మనము విద్యయొక్క పరమార్థమును గ్రహింపఁజాలము. మనము సత్యానురాగమును బడసి ధర్మతత్పరుల మై సేవాపరాయణుల మై విద్యయొక్క పరమార్థమును గ్రహించి ధన్యాత్ముల మగుదుము గాక! సకలలోకాధారుఁ డగు పరమేశ్వరుఁ డట్టి స్థితికి మనలను మన దేశమును దెచ్చును గాక!

సాత్త్వికనిరోధగీతము


ఎవఁడో యెందులకో పని సేయఁగ
నీవే యెందుకు నేరవురా?
ఎవఁడో యొకఁ డని యెంచినన్నాళ్లను
ఎవఁడును రాఁ డని యెఱుఁగుమురా. 1

మీరా మీరా మీరా యనుచును
నోరుచేసికొన నే మగురా?
పోరా పోరా పోరా యనుచును
పొల్లుమాటయే చెల్లునురా. 2

అందఱు రానిమ్మాపై ననియెడు
మందబుద్ధి నిఁక మానుమురా;
ముందడుగేయుము మునుకొని చేయుము
వందలు వందలు వత్తురురా. 3

హరహర మహాదేవా యని పాడఁగ
అరిఁ డింకెప్పుడు వచ్చునురా?
పరుగున లె మ్మిఁక చిఱుతల చేఁ బూని
పరమపదము నీ వట్టగురా. 4

BOY SCOUTS, NARSAPUR



నర్సాపురము బాలభటులు

PRESIDENCY TRAINING SCHOOL FOR MISTRESSES, EGMORE



ఎగ్మూరు ఉపాధ్యాయినీ పాఠశాల

HINDU LADIES LAKSHMI VILASA SABHA, MADRAS



హిందూస్త్రీల లక్ష్మీ విలాస సభ, చెన్నపురి

STATUE OF JOAN OF ARC, PONDICHERRY



ప్రెంచి జోన్ ఆఫ్ ఆర్కు విగ్రహము, పుదుచ్చేరి

THE LATE
MRS. V. RAJAGOPAUL



వి. రాజగోపాలు గారి
కీ. శే. మరాలైన ధర్మపత్ని

PRNICESS MANAN



మేనన్ రాజకన్య

స్వపరిపాలనార్హత

వల్లూరి సూర్యనారాయణరావు పంతులు గారు, ఎం. ఏ., బి. ఎల్., ఎల్. టి.

మన దేశములోని ప్రజలు స్వపరిపాలనకు ఇప్పుడే తగరని తెల్లవారును మనలోని కొందఱు పెద్దలును కూడ చెప్పుచున్నారు. వీరి యాక్షేపణలను మన మిచ్చు సమాధానములను సంక్షిప్తముగ ఈ క్రింద పొందుపఱచుచున్నాను:

మొదటి యాక్షేపణ

తెల్ల దొరల నైతికశిక్ష లేనిదే క్రింది యుద్యోగస్థులైన నల్లవారు తిన్నగా పనిచేయరు. రాజ్యపరిపాలనలో నల్లవారు ఆయా శాఖలలో తెల్లవారి క్రింద కొంతి కాలమువఱకు పని నేర్చుకొనుచుండవలెను గాని స్వతంత్రించి ప్రజోపయోగమైన నూతన మార్గములను త్రొక్కఁజాలరు. ఈ కారణములచేత స్వపరిపాలనాధికారము శీఘ్రకాలములో మన దేశీయుల కీయఁగూడదు.

సమాధానము

బ్రిటీషువారు మన దేశమునకు రాకమునుపు మనవారు రాజ్యపరిపాలన నెట్లు సలిపిరి? అప్పటివారికంటె నిప్పుడు మనము తగ్గిపోతి మన్నయెడల, దీనికి మన ప్రభుత్వమువారే జవాబుదారులు కావలయును. పెద్ద యుద్యోగముల నిచ్చి మనలను పరీక్షింపవలెను గాని, నీళ్లలోనికి దిగకుండ ఈఁత నేర్చుకొనుమనుట ఏటి న్యాయము! గొప్ప పదవుల నిచ్చిన చోట్ల మన హైకోర్టు జడ్జీలు జిల్లా జడ్జీలు కలెక్టర్లు ఇంజనీర్లు ఉపాధ్యాయులు లాయర్లు తెల్లదొరలవలెనే బాగుగా పనిచేయుచున్నారు. ఒరిస్సా రాష్ట్రములో కమీషనరుగా నుండిన రోమేశచంద్రదత్తు గారికిని ఇండియా కౌన్సిలు మెంబరుగా నుండిన కృష్ణగోవిందగుప్త గారికిని లెఫ్టినెంటు గవర్నరు పనుల నేల యీయలేదు? మన యోగ్యతలను తాము ఒప్పుకొన్నయెడల తమకు దొరకుచున్న యుద్యోగములు పోవునేమో యని వారనుమానముతో చెప్పు మాటలే గాని వీనిలో సత్యమెంత మాత్రమును లేదు.

స్వపరిపాలనము బ్రహ్మవిద్య కాదు. అనుభవమున్నయెడల, మనము రాజ్యమును పరిపాలించుకొనఁగలము. నూతనముగా క్రొత్త విషయములను కనిపెట్ట నవసరము లేదు. రాజ్యపరిపాలనలో స్వల్ప విషయములను కూడ గమనించుచు చిక్కు సమయములలో మన స్థైర్యమును విడనాడక ఉపాయాన్వేషణము చేయుచుండవలెను. పన్నులను న్యాయముగా విధించి సరిగా వసూలు చేసి కర్చుపెఱచుచుండు లాగు రాజ్యాంగతంత్రమును ఏర్పాటు చేసినయెడల పరిపాలనము దానియంతటఁ అది నెమ్మదిగా సాగిపోవుచుండును. దీనిని అనుభవమువలననే ప్రజలు గ్రహింపఁగలరు గాని, గ్రంథములలో చదివినంత మాత్రమునఁ గాని ఇతరదేశీయుల స్వపరిపాలనవిధానములను చూచినంత మాత్రమునఁ గాని తెలిసికొనఁజాలరు. కొన్ని విషయములలో అత్యద్భుతమైన తెలివిని చూపిన జాతి తక్కిన విషయములలో కూడ తగిన యవకాశములు కలుగఁజేసినపుడు తన శక్తిని కనఁబఱుపఁగల దని మనము సాధారణముగా నమ్మవచ్చును. పూర్వకాల మటుండనిచ్చి, మనము ఇతరులకు లోఁబడియున్న యీ కాలములో కూడ బ్రిటిషు పార్లమెంటు సభ్యులుగాను ఇండియా కౌన్సిలు సభ్యులుగాను ఈ దేశపు కార్యనిర్వాహకసభా శాసననిర్మాణసభలలో సభ్యులుగాను యుద్ధమున విక్టోరియా క్రాసు బిరుదములను పొందినవారుగాను గొప్ప కవులుగాను శాస్త్రజ్ఞులుగాను తత్త్వవేత్తలుగాను మనవా రున్నారు. వీ రందరు కొలఁది మందియే యని యనెద రేమో! గొప్ప వృక్షములు తమకంటె కొలఁదిగా చిన్నవి యగు వృక్షములు గల యడవులలో పెరుగును గాని, వట్టి యెడారులలో పెరుగవు కదా! ఏ కాలములో ఏ దేశమును చూచినను గొప్ప కవులు గాయకులు రాజకార్యధురంధరులు శాస్త్రజ్ఞులు సేనానాయకులు మొదలగువారు ఒంటరిగ ఒక్కొకరే పుట్టలేదు. తమ తోడివారికంటె కొంచె మెక్కువ తెలివి గలవా రగుచుండిరని చెప్పవలసియున్నది.

రెండవ యాక్షేపణ

మీ రవకాశములను కలుగఁజేసికొనరాదా? ఒకరు మీ కిచ్చున దేమి? వ్యక్తులవలెనే జాతులు కూడ తగిన తరుణములను కనిపెట్టి యేల వృద్ధి పొందుటకు ప్రయత్నింపఁగూడదు? మీ రవకాశములను తెచ్చుకొనవలెను గాని ఇచ్చున దేమి? మీకు ఏ మాత్ర మడ్డు కలిగినను దానిని తొలఁగించుటకు ఏల ప్రయత్నింపఁగూడదు? అట్టి శక్తి మీకు లేదు గనుక, మీరు స్వపరిపాలనకు అనర్హులు.

సమాధానము

దైవముమీఁద భారము వేసి అలాగుననే ప్రయత్నించెదము. కాని, ఇట్టి యవకాశములను తెచ్చుకొనఁగలిగిన యీ తెల్ల దొరలకు ఒక సంగతి మనవి చేసెదము. మానవచరిత్ర యంతయు పాశ్చాత్య ప్రభావమును చూపుచున్న కడచిన కొలఁది శతాబ్దులలోనే యిమిడి యుండలేదు. హిందువులు ఈజిప్టువారు చాల్డియనులు చీనావారు పారసనులు పాశ్చాత్యులకంటె అనేకశతాబ్దుల క్రిందటనే యెక్కువ నాగరికత గలిగి గొప్ప యైశ్వర్యము ననుభవించి అనేకావ

కాశములను కలుగఁజేసికొనిరి. ఆ కాలములో మనవారికేల నీ యా పాశ్చాత్యు లేల యవకాశములను కలుగఁజేసికొనలేక పోయిరి? జాతులు తొలుత వెడలిన యేఁబది సంవత్సరములలోనే యవకాశములను కలుగఁజేసికొనిరి. ప్రపంచములో ప్రతి జాతియు క్రిందు మీఁదు పడుచు లేచుచునే యున్నది. తాము మాత్రమే యవకాశము కలుగఁజేసికొనఁగలవార మని యే జాతియు గర్వపడ నక్కఱ లేదు. తాము వ్యర్థుల మని యే జాతియు భీతిల్ల నక్కఱ లేదు. బలమును సంపాదించుకొన్న జాతు లన్నియు, బలహీనజాతులకు కావలసిన యవకాశము లన్నియు నిచ్చుట న్యాయము. అటు చేయకపోయినను అవకాశములను కలుగఁజేసికొనుటకు అవి తప్పక యన్నివిధములను ప్రయత్నము చేయక తప్పవు.

మూఁడవ యాక్షేపణ

ఏ జాతికైనను దాని పూర్వకాలమందలి రాజ్యాంగవిధానములననుసరించియే ముందు కూడ నేర్పాటు చేయవలె ననియు, నిరంకుశప్రభువుల క్రింద చాల కాల మున్న దేశములలో ప్రజాప్రాతినిధ్యము కూడ దనియు, హిందూరాజులు మొగలాయి చక్రవర్తులు మొదలగువారి పరిపాలన క్రింద నున్న యీ దేశము ఎవరో యొక రాజు క్రిందనే యుండవలె ననియు కొందఱు చెప్పుదురు.

సమాధానము

ఈ యాక్షేపణ ప్రపంచచరిత్రకు వ్యతిరేకముగ నున్నది. నిబంధనానుకూల రాజ్యపరిపాలనములును ప్రజాప్రతినిధి పరిపాలనములును కలిగిన ప్రస్తుతరాజ్యములు పూర్వము నిరంకుశప్రభువుల క్రిందనే యుండినవి. ఇది గాక, పూర్వము మన దేశములో గ్రీసు ఇటలీల ప్రజాస్వామికప్రభుత్వములకంటె పెద్దవి కలవు. రాజుల చేతనే పరిపాలింపఁబడు దేశములయందు కూడ పరిపాలన విషయములలో ప్రజల యంగీకారమును తీసికొనుచుండిరి. దశరథ మహారాజు రాముని పట్టాభిషిక్తుని చేయఁదలఁచినపుడును రాముఁడు సీతను అడవులకు పంపునపుడును ధృతరాష్ట్రుఁడు దుర్యోధనుని రాజుగా చేయఁదలఁచినపుడును ప్రజల యభిప్రాయమును కనుఁగొనిన తరువాతనె కార్యము లుపక్రమింపఁబడినవి. ప్రజాప్రతినిధుల సభ పురోహితుల సభ జ్యోతిష్కుల సభ వైద్యుల సభ ఆచార్యుల సభ అనెడి యైదు సభలు ద్రావిడరాజుల కాలములో నేర్పడి, వీని సలహాలను బట్టి దేశపరిపాలనము జరుగుచుండెడిది. ఇది గాక, మన గ్రామపరిపాలన మంతయు పంచాయతీ సభలవలననే జరుగుచుండె నని అందఱు చరిత్రకారులును ఒప్పుకొనియున్నారు. చాణక్యుని యర్థశాస్త్రము శుక్రనీతి రామాయణము మహాభారతము సంహితలు మొదలగు గ్రంథములు పూర్వము ప్రజాపరిపాలన మున్నట్టు చాటుచున్నవి. చంద్రగుప్తుఁడు అశోకుఁడు సముద్రగుప్తుఁడు ధర్మపాలుఁడు మొదలగువారు ఏర్పఱచిన రాజ్యాంగతంత్రములలో ప్రజాప్రతినిధి పరిపాలనము కూడ నెలకొల్పఁబడినట్లు ఆనాఁటి పాశ్చాత్య చరిత్రలలోనే గాక బౌద్ధగ్రంథములలో కూడ స్పష్టముగ వివరింపఁబడియున్నది. ఇటీవల విజయనగరము అక్బరు ఔరంగజేబు శివాజీ మొదలగు రాజుల కాలములలో రాజ్యపరిపాలనమును స్థానికస్వపరిపాలనమును మంచి కట్టుదిట్టములతో ప్రజలు నిర్వహించినట్లు పక్షపాతబుద్ధి లేని చరిత్రకారులు వ్రాసియున్నారు. అక్బరు కాలములో తోడరుమల్లు గారు స్థాపించిన రివిన్యూ పరిపాలనవిధానమునే మన బ్రిటిషు గవర్నమెంటు వారు అవలంబించిరి. మన మహమ్మదీయసోదరుల సాంప్రదాయము లన్నియు ప్రజాస్వామికమునే బలపఱచుచున్నవి. రణజిత్తు సింగు గారు నిరంకుశత్వమును నెలకొల్పక మునుపు పంజాబు దేశములో నున్న సిక్కులు ప్రజాప్రతినిధి సంఘములవలననే రాజ్యపరిపాలనము చేయుచుండిరి. పూర్వకాలపు కట్టడములు రోడ్లు కాలువలు ఆనకట్టలు మొదలగునవి మన పూర్వుల నాగరికతను వేనోళ్ల చాటుచున్నవి. ఒక వేళ, మన పూర్వులు నిరంకుశప్రభుత్వమునకే యలవాటుపడి రని వాదమునకు ఒప్పుకొన్నను, జపాను చీనా పెర్షియా దేశవాసులకంటె, మనము బ్రిటిషుపరిపాలన క్రింద 150 సంవత్సరములనుండి యుండియు స్వపరిపాలనకు తగమా?

నాలుగవ యాక్షేపణ

బ్రిటిషువారు మన దేశమును అనాయాసముగ జయించుట వలననే మనము స్వపరిపాలనకు అనర్హుల మనియు వా రిచ్చు ప్రసాదములకు మనము వేచియుండవలసినవారమే యనియు కొందఱు నెదరు.

సమాధానము

మన దేశమును జయించి బ్రిటిషువారి కిచ్చినది మనవారే. మన సేనల సహాయమువలననే ఈ దేశము వారికి ఒప్పఁజెప్పఁబడినది. వాదమునకు బ్రిటిషువారి స్వశక్తివలన ఈ దేశమును సంపాదింపఁగలిగి రని మనము ఒప్పుకొన్నను ఇది మన స్వపరిపాలనానర్హతకు కారణమా? కనడా దేశములో ఫ్రెంచివారు 1763-వ సంవత్సరమున జయింపఁబడినను, 1791-వ సంవత్సరములోనే వారు స్వపరిపాలన కెట్లు అర్హులైరి? 17 సంవత్సరముల క్రిందట దక్షిణ ఆఫ్రికాలోని బోయర్లు జయింపఁబడిన వెంటనే స్వపరిపాలనకు తగినవారైరి. అయిర్లాండు దేశము 1801-వ సంవత్సరమువఱకు పార్లమెంటును కలిగియుండి సంపూర్ణస్వాతంత్ర్య మనుభవించి తరువాత దానిని పోఁగొట్టుకొని అనేకపర్యాయము లాంగ్లేయుల మీఁద తిరుగుబాటు చేసి యోడిపోయినప్పటికిని, బ్రిటిషు పార్లమెంటులో ప్రాతినిధ్యము కలిగియుండుటయే గాక హోమ్ రూలు కూడ పడయనున్నది. ఇంగ్లాండు దేశము, రోమనులు ఆంగ్లులు సాక్సనులు డేనులు నార్మనులు మొదలగువారిచేత జయింపఁబడినను, ఇప్పుడు సంపూర్ణస్వాతంత్ర్యము ననుభవించుట లేదా? న్యూజీలండు గిల్బర్టు యెల్లీసు దీవులలోని యడవి జాతులకు మన బ్రిటిషువారు శాసననిర్మాణసభలలో ప్రాతినిధ్య మొసంగలేదా?

ఫిలిప్పైను దీవులలోని యడవి జాతులకు అమెరికావారు ప్రజాప్రాతినిధ్యపరిపాలనము నొసంగిరి. తుర్కీచేత జయింపఁబడి దానికి అనేకశతాబ్దులు లోఁబడియుండిన సర్వియా బల్గేరియా రొమేనియా మాంటినీగ్రోలు ఎట్లు స్వతంత్రపరిపాలనకు అర్హము లైనవి? ప్రపంచములో నున్న యన్ని జాతులును దేశములును ఎప్పుడో యొకప్పుడు ఇతరులచేత జయింపఁబడి దాస్యము ననుభవించినవే. ఒకానొకప్పుడు దేశములో జరుగు కల్లోలముల కణఁపఁజాలక విదేశరాజులను రప్పింపవలసియుండెను. అంత మాత్రముచేత ఆ విదేశీయులు ఆ దేశపు ప్రజలను ఎప్పటికిని లోఁబఱచుకొనియుండ వచ్చునా?

ఎనిమిదవ యాక్షేపణ

అనేకభాషలు అనేకజాతులు అనేకవర్ణములు గల యీ యిండియా ఖండము స్వరాజ్యము నేలుటకు తగినది కాదని కొందఱందురు.

సమాధానము

ఇట్టి స్థితి రష్యా ఆస్ట్రియాహంగెరీ అమెరికా సంయుక్తరాష్ట్రములు స్విట్జర్లెండు మొదలగు దేశములలో నున్నను అక్కడి రాజ్యపరిపాలనము ప్రజాప్రతినిధులవలననే జరుగుచున్నది. మన దేశములో వ్రాయుటకును మాటలాడుటకును తగియుండి సాహిత్యము కలిగియున్న భాషలు పదునాఱింకంటె నెక్కువ లేవు. ఈ భాషలను బట్టి రాష్ట్రముల నేర్పఱచినయెడల ప్రత్యేకరాష్ట్రస్వాతంత్ర్యమునకైనను ఎట్టి కొఱంతయు నుండదు. సామ్రాజ్యప్రభుత్వమునకు మాత్రము హిందీభాష నుపయోగింపనగును. ఇఁక వివిధజాతులు వివిధవర్ణముల విషయమై యాలోచించినయెడల, పాశ్చాత్యదేశములలోని వివిధక్రైస్తవశాఖలవారిలోకంటె ఈ దేశవాసులలో ఒకరియాచారములయం దొకరి కెక్కువ సహనము కలదని నానాదేశదర్శకులు తెలియఁజేయుచున్నవి.

తొమ్మిదవ యాక్షేపణ

బరోడా మైసూరు తిరువాన్కూరు మొదలగు చిన్నరాష్ట్రములను స్వదేశసంస్థానాధిపతులును వారి మంత్రులును పాలింపఁగలిగినను ఇండియావంటి పెద్ద దేశమును పరిపాలించుటకు బ్రిటిషువారి సహాయము లేనిది యిక్కడివారికి సామర్థ్యము లేదు.

సమాధానము

పై యాక్షేపణను ఒప్పుకొన్నను చిన్న రాష్ట్రముల స్వాతంత్ర్యము మన కేల యుండఁగూడదు? బ్రిటిషువారిని విడనాడెద మని మన మెప్పుడును చెప్పలేదు. మన జిల్లా పరిపాలనమును పట్టణ పరిపాలనమును కూడ మనవారికి పూర్ణముగ వదలకపోవుటకు కారణ మేమి? ఇంగ్లాండువారి యధినివేశరాష్ట్రములవారు ఇదివఱ కెప్పుడైనను పెద్ద దేశములను పాలించిరా? వారు ప్రజాప్రాతినిధ్యముతో స్వపరిపాలన మెట్లు చేసికొనుచున్నారు? వారిలో నొక చిన్నరాష్ట్రమునకు గవర్నరుగానుండిన మునిసిపాలిటీలో నొక సభ్యుఁడుగానున్న షెల్మ్సుఫర్డు గారు మన దేశమునకు రాజప్రతినిధియై యెట్లు పరిపాలించుచున్నారు? అలాగుననే మన స్వదేశసంస్థానముల మంత్రులు సలారుజంగు శేషాద్రియ్యరు దివాన్ మాధవరావు విశ్వేశ్వరయ్య రోమేశచంద్రదత్తు మొదలగువారలు మన యిండియా సామ్రాజ్యము నేల పరిపాలింపలేరు?

మన స్వదేశసంస్థానములకంటె కొన్ని పాశ్చాత్యస్వతంత్రరాష్ట్రములు చిన్నవిగానే యున్నవి. అది గాక, పెద్ద రాష్ట్రముల పాలనములకంటె చిన్న రాష్ట్రములను పాలించుటలో నెక్కువ చిక్కు లుండవచ్చును. భవనగరు రాజ్యమును పరిపాలించిన గౌరీశంకర్ ఉదయశంకర్ ఓజా మంత్రిగారి పరిపాలనానిపుణత్వమును మోక్షమూలరు గారు అనేకవిధముల నభినందించిరి. జర్మని దేశమును బిస్మార్కు మంత్రిగారు ఉన్నతదశలోనికి తీసికొనివచ్చుటకు ఎన్ని పాట్లు పడిరో ఎన్ని కష్టము లనుభవించిరో అదే విధముగ భవనగరు రాజ్యమును ప్రస్తుతపు గొప్ప దశకు తెచ్చుటకు గౌరీశంకరు గారును అంత శ్రమపడిరి.

పదవ యాక్షేపణ

ఏ దేశము గాని స్వశక్తితో రాజ్యమును కాపాడుకొనఁగలిగినప్పుడును పరిపాలనకు కావలసిన ధనమును సమకూర్చుకొనఁజాలినప్పుడును స్వపరిపాలనకు తగును గాని, బలహీనులతోను పేదలతోను నిండిన యీ దేశము స్వపరిపాలనకింకను తగదు; ఒకవేళ లభించినను దానిని నిలుపుకొనలేదు.

సమాధానము

బ్రిటిషువారి యధినివేశరాష్ట్రములలో నేదైనను ఇంగ్లాండువారి సహాయము లేకయె నిలువఁగలదా? జపానువారు ఆస్ట్రేలియాను, అమెరికాసంయుక్తరాష్ట్రములవారు కెనడాను, జర్మనీవారు దక్షిణాఫ్రికాను వెంటనే గుటుక్కున మ్రింగఁగలరు. ప్రస్తుతయుద్ధములో ఫ్రాన్సుదేశ మొక్కటియు తనంతట తాను నిలువఁబడి జర్మనీతో పోరాడఁగలదా? ఇంగ్లాండు మాత్రము ఇతరదేశీయుల సహాయము లేకుండ తన్ను తాను కాపాడుకొనఁగలదా? దీనికి మన బీదదేశస్థుల సహాయము కూడ కావలసివచ్చెను. ఇంత మాత్రముచేత ఈ దేశము లన్నియు స్వపరిపాలన కనర్హములు కాఁజాలవు.

బ్రిటిషువారు మన యిండియా దేశములో పరిశ్రమలకై వెచ్చించిన ధనముకంటె యెక్కువ హిందువుల ధనమును తమ వలసరాజ్యములకు అప్పులిచ్చియున్నారు; ఈ యుద్ధములో తమ మిత్రమండలివారికి అనేకకోట్లధనము సహాయము చేసియున్నారు. అంతే కాక, ఈ బ్రిటిషువారే అమెరికానుండి కోట్లకొలఁది ధనమును అప్పుతీసికొనుచున్నారు. ఇట్లే స్వతంత్రరాష్ట్రము లన్నియు ఒకానొకప్పుడు ఇతరుల ధనసహాయము నపేక్షింపవలసియుండును. ఇది గాక,

$\frac{1}{8}$ $\frac{1}{16}$ భాగము నీగ్రో రక్తము గలవారిని కూడ తెల్లవారు పెండ్లి చేసికొనఁగూడ దని చట్టము లేర్పడియున్నవి. తెల్ల స్త్రీని కన్నెత్తి చూచినను ముట్టుకొన్నను నీగ్రోవానిని విచారణ లేకుండ ఎముకలు విఱుగఁ బొడిచెదరు. తెల్లవా రున్న పేఁటలలో నీగ్రో లుండఁ గూడదు. రైల్వే ట్రెయినులలో నీగ్రోలకు ప్రత్యేకపు డబ్బాల నేర్పఱచెదరు. ఇంగ్లాండులో సైతము తెల్లవారిలోనే పెక్కు తరగతు లేర్పడి యేకపంక్తిని భోజనము చేయుటకు కూడ ఇష్టపడరు.

పండ్రెండవ యాక్షేపణ

విద్యాధికులు మిక్కిలి కొంచెముగా నుండుటచేత సామాన్య జనుల సుఖదుఃఖములు కష్టనిష్ఠురములు వీరి కంతగా తెలియనేరవు గనుక వీరు ప్రజాప్రతినిధులుగా నుండుటకు పనికిరారు.

సమాధానము

ఈ యాక్షేపణలో కొంచెము నిజమున్న దని యొప్పుకొన్నను ఈ విద్యాధికులకంటె తెల్ల దొర లింకను తక్కువగ నున్నారు. ఈ దొరలకు దేశభాషలు రావు. వీరికిని ప్రజలకును భాష మతము ఆచారము మొదలగువానిలో మిక్కిలి వ్యత్యాస ముండుటచేత వీరికి ప్రజల విషయమై బొత్తిగా తెలియదు. ఈ దేశపు విద్యాధికులు ప్రజలలోనుండియే బయలుదేఱినవారు. వీరిలో పెక్కు మంది పల్లెలలో పుట్టి పెరిఁగినవారు. ప్రజల భాషలనే మాటలాడుచు వారి యాచారవ్యవహారములనే యవలంబించువారు కాఁబట్టి, వారి సుఖదుఃఖములలో పాల్గొనఁగలుగువారు. వారి పక్షమున మాటలాడుటకు అధికారము గలవారు. వీరిలో పెక్కుమంది తమ ధన శరీరములను తమ సోదరుల కుచితముగ ధారపోయుచున్నవారు. ఏ తెల్ల యుద్యోగియైనను తన జీవితకాలములో ప్రజల యిండ్లలో ఒక గడియ గడపలేదు. తన భాష నెఱుఁగనివారితో ఎన్ని నిమిషములు ప్రసంగింపఁగలఁడు ?

ప్రతి దేశములోను స్వల్పసంఖ్య గల విద్యాధికులే రాజ్యపరిపాలన చేయుచున్నారు. వీ రెక్కడను మితసంఖ్యాకులే. దక్షిణాఫ్రికాలో తెల్లవారు కొలఁదిమంది మాత్రమే యున్నారు. ఇంగ్లాండు దేశమును ఇప్పటి యున్నతస్థితికి తెచ్చినది అల్పసంఖ్యాకులగు విద్యాధికులే.

పదుమూఁడవ యాక్షేపణ

స్వపరిపాలన నొసంగుటవలన లాయర్లే రాజ్యము చేయుదు రనియు వీరి మాట మిలిటరీ యుద్యోగులు విన రనియు వీరి యాజ్ఞలను మన్నించువారు ఎవరును ఉండ రనియు కొందఱు వాదించుచున్నారు.

సమాధానము

సేనలలో చేరువా రందఱు సామాన్యప్రజలే కనుక వారికిని ఇతరులకును వైషమ్యము లుండవు. వకీలు రాజ్యము రాఁబోవు నని భయపడ నక్కఱ లేదు. ప్రజాప్రతినిధులు అన్ని తరగతులనుండియు ఎన్నుకొనఁబడుదురు. ఇంతే గాక, పరిపాలనలో చాల భాగము తగిన చట్టములను నిర్మించుట వాని ప్రకారము ప్రజలను నడపించుట. గనుక ప్రతిదేశములోను ఎక్కువమంది న్యాయవాదులు రాజ్యపరిపాలనలో పాల్గొనుట సహజము. ఆంగ్లేయమంత్రివర్గములో కూడ లాయ ర్లున్నారు. సేనలు నౌకాదళము సివిలు అధికారమునకు ఎల్లప్పుడును లోఁబడియుండవలెను. కాఁబట్టి, మంత్రివర్గమువారు ఎల్లప్పుడును మిలిటరీ శాఖలోనుండి గాక సామాన్యప్రజలలో నుండియే యేర్పడుచుందురు.

పదునాల్గవ యాక్షేపణ

మన దేశములో ప్రజాప్రతినిధుల నియమించుకొనుటకు తగిన యోగ్యత గల పెద్ద సంఘములు లే వని యధిక్షేపించుచున్నారు.

సమాధానము

మొదట ప్రజాప్రతినిధిసంఘముల నేర్పఱచుకొన్నపుడు ఇంగ్లాండు కనడా జర్మనీ మొదలగు దేశములలో మంచి యోగ్యతా లక్షణములు గల నియోజకు లుండిరా? ఫిలిప్పైను దీవులలో మొదట నున్న రెండు లక్షల నియోజకులు కొలఁది మాసముల క్రిందటనే యెనిమిది లక్షలుగ వృద్ధి యైరి. మనకంటె వీ రెక్కువ నాగరికత కలవారు కారు. ఈ రేటు ప్రకారమే ప్రతినిధుల నెన్నుకొనెడి యధికారమును మనకు నీయవచ్చును. ఫిలిప్పైను దీవులలో 90 లక్షల జను లున్నారు. వీరిలో సగమునంది మగవా రనుకొన్నయెడల, నూటికి పదునేడుగురు వంతున నియోజకు లేర్పడిరి. మన దేశములో నూటికి నలుగురైనను తమ ప్రతినిధుల నేలుకొనుటకు తగియుండరా? మన దేశములో 1911-వ సంవత్సరపు జనాభా లెక్క ప్రకారము సగటున నూటికి ఎనమండ్రు మగవారు ఇరువది సంవత్సరముల పైఁబడిన వయస్సు గలవారు వ్రాయను చదువను నేర్చినవారు ఉన్నారు. న్యూజీలండులో మెవోరీలు దక్షిణాఫ్రికాలో కాఫర్లు హాటంటాటులు మొదలగువారికి ప్రతినిధుల నెన్నుకొనెడి యధికారముండఁగా, మన యిండియనులు వారికి తీసిపోయిరా! ఆస్తియు విద్యయు ఈ రెండు యోగ్యతలు కూడ నుండవలె నన్నను, మనము పై యడవి జాతులకు తీసిపోము. ఇది గాక, స్వపరిపాలన మొసంగినఁ గాని, మన ప్రభువులు కావలె నని యెడు సంఘసంస్కరణములు గాని విద్యావ్యాపనము గాని ఆర్థికాభివృద్ధి గాని ప్రజలలో శీఘ్రకాలమున కలుగవు.

జాతీయవీరపురుషవర్ధంతుల యావశ్యకత

వెలిదండ మూడికుడుత్తమ్మ గారు

సకలవస్తుసమన్వితమైన యీ ప్రపంచమందలి సమస్త జీవరాసులును సాధారణముగా ఏవైనా కొన్ని నియమితమార్గముల ననుసరించి యభివృద్ధిని పొందు చున్నవి. కాని, మానవుని యభివృద్ధి మాత్రము నియమ రహితమై యొప్పుచున్నది. ఒక్కొక మానవుడు ఒకే జీవితమునందు పెక్కు మార్పులను పొందుచు మిక్కిలి యభివృద్ధి చెందును. వేఱొక మానవుడు ఎన్ని సంవత్సరములు గడచినను కించిన్మాత్రము నభివృద్ధి పొంద నేరడు. దీని కంతటికి కారణ మేమన, ఇతరజీవులకన్న మిన్నగ మానవునకు "స్వాతంత్ర్య" మను శక్తి ఈశ్వరునిచే ప్రసాదింపఁబడినది. ఆ శక్తిని కొందఱు కొన్ని మార్గముల మూలమున మిగుల ప్రకాశింపఁజేసి అభివృద్ధి పొందుదురు. కొందఱు దానిని ప్రకాశింపఁజేయుటకు తగిన మార్గములను కనుఁగొనఁజాలక కృశింపఁజేసి తా మభివృద్ధి పొంద నేరరు. మరియు, మనుజుఁడు అభివృద్ధి నందుటకు కొన్ని యాదర్శజీవితము లవశ్యములు. అట్టి యాదర్శజీవితములలో ముఖ్యమైనవి జాతీయవీరపురుషులవి. వారి వర్ధంతు లనఁబడు పండుగులను అర్థసహితముగ చేయునప్పుడు వారి జీవితచారిత్రములు మన మనస్సులందు లీనమై మనలను పులకాంకితులనుగ చేయకమానవు. మరియు, వాని ననుసరించుటకు అంతరాత్మ యా సమయమున ప్రబోధించుచుండును. శివాజిని మహారాష్ట్ర రాజ్యసంస్థాపకుఁడగుటకు పురికొల్పినది జాతీయమహావీరపురుషచరిత్ర శ్రవణమే.

ప్రస్తుతము జరుగు' జాతీయోత్సవము లన్నియు అర్థరహితములై మానవుని యభివృద్ధి కెంత మాత్రము సహాయపడఁజాలకున్నవి. అర్థవంతముగ జరపినచో, అవి దేశమునకును సంఘమునకును వ్యక్తికిని కూడ ఎంతయో యుపకారము చేయఁగలవు. ఒక శ్రీరామునవమి పండుగును గుఱించి యాలోచింతము. ఆ మహాపురుషుని వర్ధంతిని జరుపునప్పుడు ఆయన స్వార్థత్యాగము పితృవాక్యపరిపాలనము సోదరప్రేమము పత్నీగౌరవము శిష్టజనసంరక్షణము మొదలైన యమూల్యసుగుణపుంజములను గ్రహించి అభివృద్ధి పొందుట కవకాశ మేర్పడును.

'జాతీయవీరుల చరిత్రలు అందఱును తెలిసినవే కదా, ప్రత్యేకముగ ఒక దినమున వారి వర్ధంతులను జరుపవలసిన యవసర మేమి?' మని కొందఱు ప్రశ్నింపవచ్చును. కాని, వారి స్మరణకొఱ కేర్పడిన యొక దినమందు పెక్కుమంది మానవు లొక్కచోటఁ గూడి జాతీయవీరపురుషుల చరిత్రలను జ్ఞప్తికి తెచ్చుకొనుచు ఒకరి కొకరు చెప్పుకొనుచు ఉత్సాహవంతముగ ఆ దినమును జరపినచో, అవి మనస్సున బాగుగ నాటుటయే కాక జాతీయైక్యతను బలపఱచును. మరియు, దేశభక్త లాలా లజపతిరాయి గారు వ్రాసిన విధమున కృష్ణుఁడు మొదలగు జాతీయవీరపురుషుల చరిత్రలను స్వాభావికములుగను అనుకరణీయములుగను తెలుపుట కూడ ఆవశ్యకము. ఈ జాతి ఆ జాతి అన నేల, అన్ని దేశములలోను మహాపురుషులు గల రనియు విదేశీయమహాపురుషుల వర్ధంతులను జరుపుటవలన ఎక్కువ లాభము గల దనియు కొందఱు నుడువుచున్నారు. అది సత్యమే గాని, హైందవజాతికి చేరిన సామాన్యప్రజ లెల్లరకు శివాజి చరిత్రను చదివినపుడు కలిగెడి పులకాంకురము వాషింగ్టను మాజినీల చరిత్రలను చదివినపుడు కలుగదు గదా! జాతీయభావ మభివృద్ధి నందుటకు జాతీయవీరపురుషారాధన మే మిక్కిలి యవశ్యము.

హృదయపుటభేదనము

చిట్టావూరి కామేశ్వరరావు గారు

పటుభయంకరధ్వనుల తుపాను వీచె;
మెఱుపుతీఁగెలు ధర మెఱుమిట్లు గొలిపె;
ఘుమఘుమారావనిర్ఘోషకోటి వడిరెయె;
అంబుధరమాలికలు గగనంబుఁ గప్పె; 4
కపసె చీఁకటి రోదసీగహ్వరమున;
అఱచె 'గూ' యని వెడలి దివాంధవితతి;
చదలు తిలకించి కూసెను జంబుకములు;
వసుమతీదేవి జ్వరపీడవలన నేమొ 8
వణఁకఁదొడఁగెను!

నిశ్శబ్దభవనమందు
పురుషుఁడు విచారముద్రితముఖము దాల్చి
కన్ను లఱమోడ్చి దక్షిణకరము చెక్కుఁ
జేర్చి మిన్నక యేమొ యోజించుచుండె. 12
దీపకలిక మంద మగు కాంతి నొసఁగె; నట
పురుషుఁ డొక్కఁడు తప్ప నెవ్వరును లేరు.
రాత్రి మూఁడు గంటల వేళ

'ప్రాణనాథ!'
అని సుధామధురరవము వినఁబడియె; నె 16
వరు నగపడరు! పురుషుఁడు శిరము నెత్తి
దెసలు పరికించి యెవ్వరు తెలియరామి
'హా!' యని తుడిచికొనియెను నశ్రుకణము!
'నను మఱచినావు! ప్రేమైకధనము! కమల!'— 20
పురుషుఁ డనిమిషత్వముఁ బూనె; ముంగల నిలు
వఁబడియెను ఛాయ యొకటి; రూపంబు దాని
దిట్టి దని వర్ణనము సేయ నెఱుకపడదు.—
"నీ సమక్షముఁ గోరి, మన్నింప వేఁడు 24
చున్నది! —కటకటా! విధి యోర్వఁడయ్యె
మన సుకృతము గాంచి — విదేశమున నకాల
మరణ మొందితి వని విని మనసు పట్టఁ
జాలక, నినుఁ జేర నభిలాష యధిక మగు 28
డు, సుఱులను బాసితిని, నే మనఁగ నేర్తు!"—
పురుషుని కను లరుణపద్మములను బోలె,
ధారలై బాష్పములు వడిఁ బాఱుచుండె;
"నా మనోనాథ!" — కమల మనంబు దెలిపె— 32
"నా నిధానంబ! నా ప్రాణనాథ! నన్ను
చెంగిటను జేర్చి 'కమల! నిక్కము వచింతు;
మన మనోమోద సతులము మనకు భేద
మనునది తెలియ' దని పల్కి యరిది సంబ 36
సముఁ దెలియఁజేసితివి కదా? చాల దినము
లయ్యె, హా! యట్టి శుభము రాదాయె మగల!
గృహమున కనతిదూరము నేఁగి సంత
సించి, శాద్వలస్థలి విహరించునపుడు 40
సప్తవర్ణములు గలిసి సాంధ్యరాగ
శోభ నెఱిఁగింప శశికళఁ జూచి 'కమల!
నీ వదనబింబముఁ గని పూర్ణేందుఁ డెట్లు
మొఱఁగు సూపఁడో!' యని దరస్మితి మునర్చి 44
పలికితివి మున్ను!—కాంతి గోల్పడె ముఖంబు!
జీవితేశ్వరా! మాఱు వచింప నేల?—
మధురతర మని యధరబింబంబు నెంచు
వాఁడవు; ధవళమై హిమవంత మయ్యె! 48
నిమిరి చెక్కిళ్లు ముద్దాడి నిర్మలమతి
ననుస్ఫుటద్దంబు లివి యని నుడివితి కద?
ఎట్లు కృశియించి లోఁతున నేఁగెనో క
నుంగొనుము! ప్రేమతో నీ వొసంగిన మణి 52
హార మవనిలో విడిచితి; అవని ధవుల
గాణిపాసమున వసించు మానవతులు
మేను విడనాడి ధరియించు మానితాంబ
రమును దాల్చి, నీ నామస్మరణము జీవ—!— 56
అదిగో! తెలవారె నని చరణాయుధంబు
కూసె నెలుఁగెత్తి 'కుక్కుఁరో కో' యటంచు.
నిలువరాదు! ప్రాణపతీ! — కమలకొఱకు — వి
చార — మొందకు!"—

పురుషుఁ డా ఛాయఁ బట్టు 60
కొనఁదలంచి కరములు సాఁచెను — విఫలము.—
కమల కఱవాయె జగమందు!—

కమలహీనుఁడు
తెల్లగాఁ దెల్లవాఱె నే తేరఁ డేమి?—
పురుషుఁడు 'కమలా!' యని దీనముగ నెలుంగు 64
రాలువడ హంసవలె నిజప్రాణసతిని
పిలిచి దుఃఖవారాశిలో మునిఁగిపోయె! 66

MR. S VENKATACHALAM CHETTY



సామి వేంకటాచలము శ్రేష్ఠి గారు

MR. T NAGAYYA CHETTY



తాతా నాగయ్య శ్రేష్ఠి గారు

MR. K NAMMALWAR CHETTY



కూరపాటి నమ్మాళ్వారు శ్రేష్ఠి గారు

MR C YELAMANDA CHETTY



చిన్ని యెల్లమంద శ్రేష్ఠి గారు

MR. B. VENKATASUBBAYYA CHETTY



బచ్చు వేంకటసుబ్బయ్య శ్రేష్ఠి గారు

MR. V. SUBBAYYA CHETTY



వూరా సుబ్బయ్య శ్రేష్ఠి గారు

MR M. VENKATASUBBA ROW, B.A., B.L.



ముత్తా వేంకటసుబ్బరావు గారు, బి.ఏ., బి.ఎల్.

MR K V. RAGHAVA CHETTY



కొల్లా వేంకటరాఘవ శ్రేష్ఠి గారు

Dr N. VENKANNA DEVAR



డాక్టరు నాదెళ్ల వెంకన్న దేవర గారు

MR. N. LAKSHMIKANTAM



నాళము లక్ష్మీకాంతము గారు

MR N. VENKATARATNAM



నాళము వేంకటరత్నము గారు

MR P. VISWANATHAM



పేమూరి విశ్వనాథము గారు

భారతజాతీయోద్యమాభ్యుదయము

చాగంటి శంకరశాస్త్రి గారు

ఆసేతుహిమాలయపర్యంతమును భారతభూమియం దిప్పుడు జాతీయభావప్రవాహము వెల్లువలై పాఱుచున్నది. దాగమధ్వను లెల్లెడలను మాఱుమ్రోఁగుచున్నవి. ఇది క్రొత్త విషయము కాదు. ఇదివఱకే అనేకులు దీనిని గుఱించి వ్రాసియున్నారు. గాని, అనేకకారణములవలన తదీయవృత్తాంతపునరుల్లేఖన మావశ్యకము. నిరంతరమును మన మానసములు జాతీయతాస్మరణము నపేక్షించుచుండుట దీనికి మొదటి కారణము. సర్వకాలసర్వావస్థలందును సకలదినచర్యలయందును మన తలంపు లా వంకకే మరలుచుండుట మన కనుభవమువలన తెలియును. అంతియ గాక, ప్రియవస్తుమననము ప్రియవస్తుసందర్శనమువలెనే యెల్లప్పుడును హృదయాహ్లాదకరము. అనుభవించిన కొలఁది ప్రేమరసమును చిలుకుచునే యుండును. కమలములు అనుదిన దృష్టిగోచరం బగు భాస్కరబింబమును దర్శించినంతనే వికసింపక మానవు. చిరపరిచితములైనను, సుధాకరుని శీతలకిరణములు హృదయకల్హారమును సోఁకి హాయి కలిగింపక పోవు. అన్యోన్యమైత్రీబద్ధులగు స్నేహితుల హృదయలతలు పునస్సమాగమము సంధిలినప్పుడెల్ల మఱింత పెనఁగొని మోదావహములై విలసిల్లును. ప్రతిమానవునకును మిత్రసంస్మరణము సదా సంతసమునే సంఘటించును. అట్లే దేశభక్తిపూరితులైన ప్రజలు జాతీయోన్నత్యసాధనమైన జాతీయోద్యమవృత్తాంత మన్న ప్రముదితహృదయులు కాక మానరు. తత్కథలు వారికి హర్షామృతధారలు. దాని తలంపులు చిత్తనైర్మల్యసంధాయకములు. మఱియు, జాతీయభావము దినదినప్రవర్ధమానము. ఇప్పటి కనేకరూపములను దాల్చినది. ఎన్నియో మార్పులను పడసినది. ఇంకను నూతనమార్గముల ననుగమించుచున్నది. దాని స్వభావమును నిర్ణయించుట సుకరము గాదు. దాని ననేకులు వివిధదృక్పథముల నీక్షించి యనేకవిధముల వర్ణించియున్నారు. కాని, క్రొత్త దృక్పథము లెఱింగి యరయువారి కింకను గణింపరాని క్రొత్తవింత లందు గోచరింపక పోవు. కావుననే తద్వర్ణన మెన్నిమాఱులు లొనరించినను విసుగు జనింపనేరదు. అంతియ కాక, చింతన మొనర్చిన కొలఁది పవిత్రమైన జాతీయభావ మత్యద్భుతముగా మన మనముల నాకర్షించుచుండును. వినుచున్న కొలఁది హృదయక్షేత్రమున తదభిమానబీజము గాటముగ నాటుకొని త్వరలో నభివృద్ధి నొంది పరిపూర్ణతను పడయుటకు తోడ్పడును. ఇదియే సాటి యుద్యమముల విజయమునకు వలె జాతీయోద్యమవిజయమునకును గల పరమరహస్యము. కాని, చంద్రామృతకామధేన్వాదిసద్వస్తుసంతతుల కాకరంబైన పావనతోయములనుండి హాలాహలమును మథించు నిపుణులును గలరు. వారికి జాతీయభావ మొక పెనుభూతము. అందంతర్భూతములై యున్న దివ్యశక్తులు భావోద్రేకోన్మత్తుల చిత్తచాంచల్యకల్పితములని వారి యభిప్రాయము. కాని, యేటి కెదురీద నెంచుట వట్టి యవివేకము. జాతీయభావవిలసనమును నేఁడు కనుఁగొననేరనివాఁడు దృష్టిమాంద్యపరిపీడితుఁడు. దురవగాహమైన దాని తత్త్వము నెఱింగినవాఁడే కుశాగ్రబుద్ధి. ప్రబలమైన తత్సూచనలను పరిశీలింపఁగలవాఁడే చతురుఁడు. అజేయములైన దాని శక్తులను పరిరక్షించి పెంపొందించువాఁడే రాజనీతిజ్ఞుఁడు.

ఐరోపాఖండమునందు జాతీయోద్యమము లావిర్భవించి యొనరించిన మహాద్భుతకార్యము లెఱుంగనివారికి హిందూదేశమున నేఁడు ప్రబలియున్న జాతీయభావప్రభావము సుబోధ్యము కాదు. ఐరోపాదేశచారిత్రమునందు 19-వ శతాబ్ది జాతీయభావోద్భవమునకును ప్రజాప్రభుత్వాభిలాషకును ప్రసిద్ధి వడసినది. ప్రతిదేశమునందును ప్రజలలో నాత్మావబోధ మంకురించెను. స్వాతంత్ర్యప్రియత్వము విస్ఫుట మయ్యెను. నిరంకుశాధికారము ననుభవింపనేరక జనులు ప్రజాప్రభుత్వనిర్మాణమును స్వచ్ఛందవృత్తిని కోరిరి. పరదేశీయుల యేలుబడికి లోనైయున్న జనులు తమ సేవకవృత్తిని సైఁపఁజాలక స్వపరిపాలనమును వాంఛించిరి. జాతీయైకమత్యమును గోల్పోయి తమలో కొందఱు కొంద ఱొక్కొక్కదేశపు పరిపాలనకు లోఁబడియున్న యేకజాతి ప్రజలు తమ యేకీభావమును పడసి యేకప్రభుత్వసంస్థాపనము నొందుట కువ్విళ్లూరసాగిరి. ఈ విధమున ప్రతిదేశమునందును మహత్తరమైన సంచలన మొం డుద్భవించెను. గ్రీసుదేశము టర్కీసుల్తాను ప్రభుత్వమునుండి విముక్తమై స్వాతంత్ర్యమును పడయఁగోరెను. ఫ్రాంసుదేశమున నిరంకుశత్వముపై క్రోధ ముదయించెను. ఇంగ్లండుదేశమున ప్రజలు తమకు ప్రభుత్వమున తగినపాలు కావలయు నని యాందోళనము సేయసాగిరి. హంగేరియా తా నాస్ట్రియా పాశబంధములనుండి తొలంగుట కుద్యమించుచుండెను. ఇందు కొన్ని విఫలములైనను పెక్కు యత్నములు కొనసాగెను. కాని, వీని యన్నిటికంటెను ముఖ్యమైన దేశము లిటలీ జర్మనీలు. జాతీయభావ మీ దేశములం దత్యుగ్రముగ విజృంభించెను. చిరకాలమునుండి ఇటలీ తన ప్రాభవముతోఁ బాటు స్వాతంత్ర్యమును గూడఁ గోల్పోయి పందొమ్మిదవ శతాబ్ది యారంభమున కొంతభాగ మాస్ట్రియా పరిపాలనము క్రిందను కొంతభాగము క్యాథలిక్కు మతాధిపతియైన పోపు నధికారము క్రిందను కొంతవఱకు ఫ్రాంసుదేశాధిపత్యము క్రిందను వేఁగుచుండెను. ప్రజల కీ స్థితి మిగుల దుర్భరమై యుం

వలె నను కుతూహలము విద్యార్థులం దెల్ల నావిర్భవించెను. ఆ ప్రయత్నములకు ఫలమై 1885-వ సంవత్సరము డిసెంబరు నెల 28-వ తేదీ సోమవారము మధ్యాహ్నము దేశీయమహాజనసభ ప్రారంభ మయ్యెను. ఈ మహాసభకు పూర్వము చెన్నపట్టణము బొంబాయి కలకత్తా మొదలగు ముఖ్యప్రదేశములలో రాజకీయ సంఘములు లేకపోలేదు. దేశీయమహాజనసభాప్రారంభమున కించుక పూర్వమే కొన్ని స్థలములందు జరగిన రాజకీయసమావేశములకు వివిధ భాగములనుండి కొందఱు భారతీయులు వచ్చిన మాటయు వాస్తవమే. కాని, స్థిరముగా వేర్వేఱు ప్రదేశములనుండి భారతీయుల నందఱి నొక్కెడ చేర్చి జాతీయసమ్మేళనమునకు మూలాధార మైన పుణ్యస్థలము దేశీయమహాసభారంగమే యని చెప్పవచ్చును. అసూయాపరు లుపేక్ష వహింపలేదు. శత్రువులు తమ ప్రజ్ఞను చూపక పోలేదు. వారు దేశీయమహాజనసభ జాతీయసభ కాదనిరి. అందలి సభికులు ప్రజాప్రతినిధులు కారనిరి. వారి కోర్కెలు ప్రజాక్షేమంకరములు కావనిరి. కాని, వీనివలన ప్రయోజన మేమియు కలుగదయ్యెను. అధికారులు కూడ కొంత కాలమువఱకును దేశీయమహాసభాదర్శముల నామోదించుచుండిరి. నిజముగా మొట్టమొదట హ్యూము గారితో నతఁడు సమకూర్పనెంచిన మహాసభ రాజకీయ సభగా నుండవలె నని చెప్పి ప్రోత్సాహపఱచినవాఁ డప్పటి గవర్నరు జనర లైన డఫ్రిను ప్రభువే.

దేశీయమహాజనసభతో భారతదేశమున నూతనయుగ మారంభించెను. జాతీయోద్యమమునకు దేశీయమహాజనసభ ముఖ్యస్థానము. తత్సభావేదికపైనుండి భరతఖండమున జన్మించిన ప్రసిద్ధపురుషు లనేకులు నిజగాంభీర్యవచోధారల హిందూప్రజల వాంఛితములను ప్రభుత్వమువారికిని లోకమునకును వెల్లడి చేసిరి. ఆ వాంఛలందు ప్రియతమ మైనది స్వాతంత్ర్యాభిలాష యని వారు స్పష్టపఱచిరి. బ్రిటిషు సామ్రాజ్యములోని యితరభాగములకువలె హిందూదేశమునకును స్వపరిపాలన మొసంగవలె నని వా రుద్ఘోషించిరి. అన్నిటికంటె ముఖ్యముగా జాతీయజీవనబీజమును వారు దృఢముగా దేశమున నాటిరి. 1885-వ సంవత్సరమునుండి 1906-వ సంవత్సరమువఱకు నిరువదిరెం డేండ్లు నిరాఘాటముగా దేశీయమహాజనసభ మహావైభవముతో జరుపఁబడెను. 1907-వ సంవత్సరము దాని సుఖజీవనమున నొక మహావిపత్తు సంభవించుటయు అతికష్టముమీఁద నది యాగండమును గడచుటయు అందఱు నెఱిఁగియే యున్నారు. సూరతునందు సభ జరుగుటకు నిశ్చయ మయ్యెను. కాని, అప్పటికి నాయకులలో బలవత్తరము లైన యభిప్రాయభేదము లంకురించుటచే సభావేదికపై గొప్ప పోరాట మయ్యెను. సభాభవన మంతయు నల్లకల్లోలము పాలయ్యెను. సభ జరుగుటకు వీలు లేకపోయెను. జాతీయవాదులలో కొంద ఱప్పటినుండియు దేశీయమహాజనసభలో పాల్గొనుటను మానివేసిరి. కాని, దేశీయమహాజనసభ మాత్ర మంతము నొందలేదు. త్వరలోనే మరల సమకూర్పఁబడి మునుపటివలెనే జీవయాత్ర సాగించుచు తన యుద్యమముల నెఱవేర్చుచుండెను. అయినను, మొన్న మొన్నటి వఱకు దేశీయ మహాజనసభ జీవనవికాసమును కొంత కోల్పోయి చాల కాలమువఱకును కొంత ప్రాముఖ్యభంగము నొందిన దను మాట సత్యము. ఇప్పు డది మరల నూతనవికాసము నొంది పూర్ణకళతో మెఱయుచున్నది. దీని విషయమై ముం దించుక విపులముగా తెలియఁగను.

ఏ దేశమం దైనను జాతీయభావ మొకసారి యంకురించెనేని అది యనివార్యముగ నభివృద్ధి నొందును. అతివేగముగ నల్దిక్కుల వ్యాపించును. జాతీయపరివర్తనమున కొక్క హేతువు లేదు. ఒక్క కాలమును నిర్ణయింపరాదు. ఒక్కఁడు కర్త కాఁడు. కాని, సృష్టి విచిత్ర మైనది. భగవంతుఁడు లీలావిలాసవిగ్రహుఁడు. ప్రతిదానికిని కారణ మొండు కల్పించును. కాల మొక్కటి కాన్పింపఁజేయును. కర్తృత్వ మొకనిపై నారోపించుచుండును. దేశీయమహాజనసభాప్రాకారాంతరబంధితము లైయున్న జాతీయోద్యమకాంతిపుంజములను దేశమధ్యమున వెదఁజల్లు తన సంకల్పమునకు వంగదేశవిభజనశాసనమును కారణముగా చూపెను. ఆ శాసనకాలమును తన కార్యనిర్వాహణమునకు ముహూర్తముగా నిశ్చయించెను. హిందూజాతీయుల కహితుఁ డైన కర్జను ప్రభువును దానికి నిమిత్తముగాఁ జేసెను. ఔరా! ఇది గదా సర్వజ్ఞు లైన మహాత్ములు సూచించిన కర్మలీలావిలాసము! కర్జను ప్రభుని గుణశీలసామగ్ర్యము లద్భుతావహములే యైనను వానిని పూర్ణముగ పరిశీలించుటకు మన కవకాశము లేదు. నాగరకత నాంగ్లేయుల కాఁజాలి యనియు హిందువులను వారికి బానిసలుగ నిర్దేశించి యీశ్వరుఁడు సృజించె ననియు దృఢవిశ్వాసముతో నతఁడు భారతభూమిని పరిపాలింప వచ్చెను. ఆంగ్లేయాధికార మేమి యొనర్చినను దాని కెదురాడుటకు భరతసంతతికి హక్కు లే దని యతని సిద్ధాంతము. వంగదేశమును రెండు భాగములుగా విభజింపవలె నని తన యభిప్రాయము నతఁ డించుక మొదట సూచించెను. వంగదేశీయులు వలదు వల దని యతనిని నివారింపఁబూనిరి. కర్జను తోఁక ద్రొక్కిన త్రాఁచువలె లేచి వంగదేశవిభజనమున దృఢసంకల్పుం డయ్యెను. వంగదేశీయులు ధిక్కరించి యా సంకల్పము భంగము నొందకపో దనిరి. కర్జను ప్రభువు కుమంత్రవిశారదత్వమును ప్రదర్శించి విభజనమును గావింప శాసనమును స్థిరపఱచెను. (1905) ప్రజలు కోపఘూర్ణితమానసు లై తమ యధికారబలవిహీనతను గ్రహించియు నిజమనోబలాధిక్యమును చూప నిశ్చయించిరి. వారి యనంగీకారధ్వనులు మిన్ను ముట్టెను. ఒక్క పెట్టున జాతీయావబోధమువలన నూతనకళ వొడమి హిందూదేశ మంతట ప్రజ్వరిల్లెను. నాయకులు జాతీయశంఖములను పూరించి రాజకీయరణరంగమధ్యమున యుద్ధసన్నద్ధు లై నిలిచిరి. యువకులు దేశభక్తిపరవశు లై ప్రాణధనాదుల లక్ష్యము సేయక తమ పెద్దలకు బాసటలై నిలిచిరి. జాతీయవాదుల నే దోషారోపణమిష నైన పట్టుకొని శిక్షింపవలె నని కొంద ఱధికారు లాయత్తు లైరి. దేశసేవాపరతంత్రు లైన మహామహు లెందఱో క్రూరశిక్షలపాలు గావింపఁబడిరి. వీ రందఱు నత్యంత విద్యావంతులు, అమేయప్రతిభాశాలులు, తమ మేధాశక్తి

విశేషముగ జగత్తు నద్భుతరసవాహినిలో ముంచిన వారు, సుగుణగణ గరిష్ఠులు, సత్ప్రవర్తనానురక్తులు. ఆహా! ప్రవిమల మైన మాతృదేశ భక్తికి నిధులై, తమ దేశజననికొఱకు స్వార్థత్యాగులై బలవద్విరోధుల దురాగ్రహానలమునకు తమ ప్రాపంచికసౌఖ్యముల నెల్ల నాహుతి యొనర్చి యీ మహాత్ము లనుభవించిన మేటి బాధలు తలంచిన, ఏ భారతీయుని మేనులు పులకింపకుండును? వారి పవిత్రతమ మైన పరమసేవాధర్మనిర్వాహణనిశ్చలత్వమును స్మరించిన నెవ్వరు మాతృభక్తిపరవశులై నిర్మలచిత్తులు గాకయుందురు? పాలకు లెన్ని విధముల ప్రయత్నించినను జాతీయోద్యమవిజృంభణమును వారింపఁజాలక పోయిరి. వంగదేశీయుల మనోనిశ్చయము చిత్తాకంప యైనను చలింపకుండెను. ఎక్కడ చూచినను జాతీయభావోద్రేకచిహ్నములు కన్నులఁగట్టినట్లు లగపట్టుచుండెను. ఒక్కెడ రామమోహనరాయలు శివాజీ మొదలగు దేశభక్తుల చరిత్రల పఠనమును జన్మదినోత్సవములును గీతారహస్యబోధనములును ప్రబలియుండెను. ఇంకొక చోట గంగాస్నానవినోదములు దుర్గాపూజాసంవిధానములు కన్నుల పండువు గావించుచుండెను. ఇంకొక స్థలమున జాతీయగీతమధురరుతములును 'వందేమాతరం' పవిత్రమంత్రోచ్చారణములును రక్షాబంధనములును ప్రతివీరులకు భయంబు గొలుపుచుండెను. అందఱిచేతను విభజనశాసనదిన మైన యక్టోబరు నెల పదునాఱవ తేది జాతీయవిపద్దినముగా పరిగణింపఁబడుచుండెను. ఇంకను ననేకరూపముల జాతీయభావము ప్రత్యక్షమగుచుండెను. ఆంగ్లేయపరిపాలకులకీ జాతీయభావాతిరేకతత్త్వము చాల కాలమువఱకును గ్రాహ్యము కాలేదు. అధికారబలప్రయోగముచే దానిని రూపుమాపుటకు వారు ప్రయత్నించిరి. కాని, తత్ప్రయత్నములు కేవలము వ్యర్థములయ్యెను. చిన్నిచిన్ని వరములను ప్రసాదించి ప్రజలను శాంతింపఁజేయవలె నని వారు తలంచిరి. మింటో మార్లే సంస్కరణములు ప్రజలను రంజింపఁజేయలేకపోయెను. చివరకు హార్డింజి ప్రభువు హిందూదేశమును పాలింపవచ్చి నిజదూరదృష్టిసంపత్తిచే జాతీయాదర్శములను ప్రజల యాందోళనమును గ్రహించి వంగదేశవిభజనశాసనమును రద్దుగావించెను. ప్రజలు విజయము వడసిరి. (1911)

కర్జ నొనర్చిన యొక యవివేకకార్యము కారణముగా హిందూదేశమున జాతీయభావము నూతనతేజమును నూతనాదర్శములను నూతనపటుత్వమును గాంచెను. రాజకీయాందోళనము చాలమట్టునకు వంగదేశమునకు సంబంధించినదే యైనను ఇతర రాజధానులవారు కూడ జాతీయాశయపాశసమ్మోహితులు కాఁజొచ్చిరి. జాతీయోద్యమసౌధమున మూఁడవ సోపానము 1918-వ సంవత్సరమునకును 1917-వ సంవత్సరమునకును మధ్యమున నిర్మిత మైనది. తన్నిర్మాణసంబంధ మైన జాతీయనాటకమునకు శ్రీమతి యానిబెసెంటు కథానాయకురా లని చెప్పవచ్చును. ఈ నారీశిరోమణి చరిత్ర మత్యద్భుత మైనది. ఈమె హిందూదేశమునకు మహోపకారిణి యని కృతజ్ఞస్వభావు లొప్పుకొనక తప్పదు. కులరూపముల కన్న గుణము ప్రధానము. కులరూపములచేత యానిబెసెంటు ఆంగ్లేయయువతి యయ్యును గుణముచేతను త్రికరణములచేతను భారతీయవిదుషీరత్న మని నిస్సంశయముగ నమ్మవచ్చును. భారతభూమి యన్న నామె కపారప్రేమ గల దని యామె ప్రవర్తనమే చెప్పక చెప్పుచున్నది. వంగదేశవిభజనకాలమందు జాతీయాందోళనమున కామె కొంతవఱకు విముఖురాలై చరించిన మాట నిజమే. కాని, దాని కనేక కారణములు గలవు. కాని, అప్పుడైన నామె మానసమున హిందూస్వాతంత్ర్యమునకుఁ గాని తదితర జాతీయాదర్శములకుఁ గాని ప్రతికూలురాలు గాదు. 1913-వ సంవత్సరమున నింగ్లండు నుండి యామె కడపటిసారి హిందూదేశమునకు మగిడి వచ్చి తత్క్షణమే రాజకీయరంగమున ప్రవేశించి జాతీయసేవానాయకురాలయ్యెను. అప్పటినుండియు తదేకదీక్షతో హిందువుల పక్షమున పాటుపడఁజొచ్చెను. ఆమె యొనర్చిన ఘనకార్యము లెన్నియో కలవు. దేశీయమహాజనసభయం దతివాదమితవాదులకు పునస్సమ్మేళన మామె పరిశ్రమవలననే సంభవించెను. దేశీయమహాజనసభకు నూతనజీవమును ప్రసాదించిన దామె ప్రజ్ఞయే. జాతీయోద్యమమునకు ముఖ్యాధార మైన రాజకీయసంఘము దేశీయమహాజనసభయే యని బోధపఱచి యప్పటికి దానిని మార్చి నిరుత్సాహులై యున్న ప్రజలకును దాని యభిప్రాయాశయములను మెచ్చని యతివాదపక్షావలంబకులకును మరల దానియం దభిమానము కలుగున ట్లామె యొనర్చెను. అప్పటినుండి నేఁటివఱకును దేశీయమహాజనసభ నగల మహోన్నతదశ ననుభవించుచున్నది. 1917-వ సంవత్సరము కలకత్తానగరమున నామె యాధిపత్యము క్రింద జరగిన జాతీయసమావేశప్రముఖసమయమే దేశీయమహాజనసభాచారిత్రమున నత్యున్నత సమయము. మహమ్మదీయులను కూడ హిందువులతోఁ గలసి దేశీయమహాజనసభతో నేకీభవించి దేశోద్ధరణమునకు కృషి చేయవలసిన దని యామె చాల పురికొల్పెను. స్వరాజ్యసమితిసంచయస్థాపన మామె కృత్యములలో నగ్రగణ్యమైనది. వాని మూలమున నామె స్వరాజ్యవాంఛను జాతీయోద్యమమును హిందూదేశమున మూలమూలలకును పల్లెపల్లెలకును ప్రాఁకున ట్లొనరించెను. వంగదేశ మిదివఱకే జాతీయోద్యమమున ప్రౌఢతను గాంచినను చెన్నరాజధాని మొదలగు నితరప్రదేశము లింకను వెనుకఁబడియున్న వని గ్రహించి యామె యచిరకాలములో నా భేదమును తొలఁగించెను. ఈ మహోపకారముల కన్నిటికిని ప్రజలు కృతజ్ఞులై యామెను తల్లివలె ప్రేమింపసాగిరి. అధికారవర్గమువారు కోపగ్రస్తులైరి. వారికి భీతి జనించెను. ఆమె తలంచిన యుద్యమములకు వా రాటంకములు సంఘటింపఁదొడంగిరి. ముద్రణశాసనము పేర పెట్టి యామెను శిక్షింపఁదలంచిరి. చివర కామెకు ప్రవాసశిక్ష విధించిరి. దేశమున నశాంతితరంగములు ప్రవహించెను. క్రోధమారుతము వీచెను. ప్రజ లందఱు నేకమై యపూర్వమైన సత్క్రమాందోళనము చేసిరి. పేద లనక ధనికు లనక రైతు లనక హీను లనక యందఱు నామెకు విధింపఁబడిన శిక్ష తమకు విధింపఁబడినట్లే యెంచి యామె స్వాతంత్ర్యనాశనమే హిందూదేశ స్వాతంత్ర్యనాశన మని తలంచి యామెపై వర్తింప నలవి

కాని ప్రేమను చూపిరి. ఆమెను విడువఁగచో సాత్త్వికనిరోధ వ్రత మవలంబించెద మనిరి. దేశమం దంతటను ఆబాలగోపాలము స్వాతంత్ర్యభిలాషయు స్వరాజ్యాపేక్షయు పొడమెను. ప్రభుత్వమువారు తమ యశక్తిని తమ యవివేకమును తెలిసికొనిరి. తమ కెంత యనిష్టకార్య మైనను ఆమెను విడుచుట తప్పనిసరి యయ్యెను. ప్రజలు మగల విజయము గాంచిరి. అనిబెసెంటు తిరిగి చెన్నపురి వచ్చుచో నామె నాహ్వానించు సందర్భమున ప్రజలు చూపిన యుత్సాహ మరసినవారికి హిందువుల హృదయకుండముల యందు జ్వలించుచున్న జ్వాలనజ్వాలలు విశదము కాక మానవు. ఈ పర్యాయము జాతీయోత్సాహ మొక రాజధానియందును ఒక తెగవారియందును మాత్రమే గాక దేశమం దంతటను ప్రజ లందఱి యందును విస్ఫుట మయ్యెను. వర్తకులు విద్యార్థులు హిందూయువతులు సామాన్యప్రజలు వీరు వారనక యందఱును జాతీయోద్యమము ననుసరించిరి. అనేకవిధము లైన జాతీయోత్సాహచిహ్నము లన్ని దిశలను చిత్రవిచిత్రరూపముల గోచరించెను. మాంటెగూ మహాశయుండు రాకయున్నచో నేది యెట్లుండెడివో యెవ్వ రెఱుఁగుదురు?

స్వరాజ్యవాదము జాతీయోద్యమమున కాయువు. స్వరాజ్యవాంఛయు స్వాతంత్ర్యేచ్ఛయు ప్రజల ముఖ్యాశయములు. కాని, యీ స్వరాజ్య మే రూపమున నుండవలె నను విషయమున విద్యాధికులలో నభిప్రాయభేదములు తీవ్రముగ నున్నవి. అధినివేశముల కొసంగఁబడిన స్వపరిపాలనావిధానమే మనకును గావలె నని దేశీయ మహాజనసభ మొదటినుండియు కోరుచుండెను. తరువాత వంగదేశ విభజనకాలమందు జన్మించిన భావోద్రేకము కారణముగా రెండు భేదాభిప్రాయములు పొడమెను. ఒక తెగవారు దేశీయమహాజనసభ ననుసరించిరి. వారికే మితవాదు లని పేరు కలిగెను. 1906-వ సంవత్సరము దాదాభాయి నౌరోజీ గారు కోరిన స్వరాజ్యమే మనకు కావలె ననియు సంపూర్ణస్వాతంత్ర్యమే దానికి మార్గ మనియు బ్రిటిషువారితో మనకే సంబంధము నుండఁగూడ దనియు కోరువా రతివాదులు. ఈ యుభయపక్షములవారు నొకరి నొకరు ద్వేషించి దూషించుకొనుచుండిరి. ప్రజలు మాత్ర మందఱిని దేశాభిమానులుగ నెంచి గౌరవించుచుండిరి. ఇంతలో నూతనాభిప్రాయ మొకటి యావిర్భవించెను. బ్రిటిషు సామ్రాజ్యము స్వతంత్రదేశముల సంయుక్తసామ్రాజ్యమై యుండవలె ననియు అందు హిందూదేశ మధినివేశములతోఁ బాటు స్వతంత్రదేశమై యొక యంగముగా నుండవలె ననియు నూతన సిద్ధాంతమును కొందఱు తెచ్చిరి. క్రమక్రమముగా వీరందఱును తమ యందఱి ముఖ్యవాంఛితమ నొక్కటే యనియు ఈ యభిప్రాయభేదము లల్పము లనియు గ్రహించుచుండిరి. ఇంతలో బీసెంటు రాజకీయరంగమున ప్రవేశించి యతివాదమితవాదులకు పునస్సమ్మేళన మొనర్చెను. ఆమె స్థాపించిన స్వరాజ్యసమితిలో నన్ని పక్షములవారును స్వేచ్ఛగా చేరి హిందూదేశస్వాతంత్ర్యపతాకము నెత్తి తత్సమక్షమున నాందోళనసమరము నారంభించిరి. హిందువులు 8,000 యేండ్ల క్రిందటనే స్వరాజ్యమున కర్తలై రనియు స్వరాజ్యము భారతీయుల పుట్టువుతోడ నహక్కనియు స్వరాజ్యప్రాప్తి యాంగ్లేయుల యనుగ్రహముమీఁద నాధారపడి యుండదే దనియు బెసెంటు నొక్కి వక్కాణించెను. కాని, ఇంతవఱకు నా మనము సక్రమాందోళనావలంబకులను గూర్చియే యోచించియున్నాము. కాని, స్వరాజ్యమునే వాంఛించు భరత పుత్రులలో నతి యొక తెగవారును గలరు. వీరి సంఖ్య యల్ప మైనను వీరి యుత్సాహ మత్యంతము. వీరి యాశయములు సహజోత్కృష్ట మైనవే కాని, వీరి యాశయసాధనము లంగీకరింపఁదగినవి కావు. వీరే యరాజకవాదులు. వీరు నెక్కుడు కుట్రలఁ బన్నుచున్నారు. నేఁడు కాంగ్లేయులపై విశ్వాసము నశించుటయే వీరి యరాజకవాదమునకు కారణము. ఈ కారణమును పాలకులు గ్రహింపఁజాలక దేశమున నంతకంతకు నిర్బంధవిధానమును హెచ్చించుచున్నారు. ఇది మిగుల ననర్థదాయకము.

జాతీయోద్యమము స్వరాజ్యాశయమును మాత్రమే యాశ్రయించియుండలేదు. మతోద్ధరణము దాని ముఖ్యాదర్శములలో నగ్రగణ్యము. హిందూదేశమున నే యుద్యమ మైనను స్థిరమై వ్యాపింపవలె నన్న మతసంబంధమై యుండవలెను. చంద్రునకు వెన్నెల యెట్లు సహజ మైనదో భారతీయుల హృదయములకు మతాభిమాన మంత సహజ మైనది. జాతీయోద్యమము రాజకీయ వ్యవహారములచేత నే దేశీయమహాజనసభతోడనే జన్మించిన దని యందుమేని పొరపాటు. 19-వ శతాబ్దిని హిందూదేశమున ముఖ్యముగా గమనింపవలసిన విషయము హిందూమతపునరుజ్జీవనమే. దీనివలననే జాతీయోద్యమము మొదట మొలకలెత్తెను. అప్పటికి హిందూమతము అతిదీనస్థితియం దుండెను. భరతపుత్రులు స్వమతాభిమానమును త్యజించి పరమతావలంబనమున కుబలాటము నొందిరి. క్రైస్తవమత బోధకులు వచ్చి హిందూమతము మూఢభక్తికి నిలయ మనియు, సహగమనాదిక్రూరాచారముల కాకర మనియు, అనాగరకతకు కాటపట్టనియు బోధింపఁగడంగిరి. హిందువు లిది యన్నియు నిజ మని నమ్మిరి. అప్పుడే పాశ్చాత్యవిద్యల నభ్యసించినవారికి పాశ్చాత్యనాగరకతా విభ్రమము వారకాంతల పైపై వన్నెలవలె మతివిభ్రమణమును కలిగించెను. వెంటనే వారు స్వమతాచారముల నిరసించి పరిత్యజించిరి. విదేశీయుల మతము విదేశీయుల దుస్తులు విదేశీయుల భాష విదేశీయుల యాచారములు వారికి ప్రియము లయ్యెను. వే యేల? ఆత్మగౌరవము వారిలో పూర్తిగ నశించెను. ఇట్టి దుస్థితినుండి మొట్టమొదట వారి నుద్ధరించినవి బ్రహ్మసమాజ ఆర్యసమాజ దివ్యజ్ఞానసమాజ రామకృష్ణమతసంఘములు. జాతీయాభిమానమునకు పునాది యేర్పఱచినవాఁడు మహామహుఁ డైన రామమోహనరాయలు. ఇతఁడే బ్రహ్మసమాజమును స్థాపించెను. కాని, కొంతకాలమునకు బ్రహ్మసామాజికులలో కొందఱు కేశవచంద్రసేనుని ప్రేరణమున పాశ్చాత్యుల ననుకరించిరి. ఆర్యసమాజమును మహనీయుఁ డైన దయానందసరస్వతి స్థాపించెను. దివ్యజ్ఞాన సామాజికులలో హిందూదేశమునకు మహోపకార మొనరించి[illegible]

యాని బెసెంటు. రామకృష్ణమతసంఘమున ప్రధానపురుషుఁడు జగద్విఖ్యాతి గన్న వివేకానందస్వామి. వీ రందఱును హిందువుల కాత్మావబోధ మొనరించిరి. హిందూమతౌన్నత్యమును బోధించిరి. హిందువుల నాగరికత యత్యుత్కృష్ట మైన దని స్థాపించిరి. హిందూదేశమున ననన్యసామాన్య మైన విజ్ఞానము ప్రవర్ధిల్లె నని యుపన్యసించిరి. పాశ్చాత్యానుకరణ మాత్మవధతో సమాన మని బుద్ధులు గఱపిరి. వారి పరిశ్రమలకు ఫలముగ జాతీయోద్యమ ముప్పతిల్లినది. రాజకీయపరిజ్ఞానము హెచ్చిన కొలఁది స్వమతాభిమానము హెచ్చినది. స్వసంఘముమీఁది నిరసనభావము నశించినది. స్వరాజ్యమునకును మతోద్ధరణమునకును సంబంధము గల దని నాయకులు బోధించిరి. ప్రజలు గ్రహించిరి. యానీ బెసెంటు ప్రవాసశిక్షాసమయమున దేవాలయములలో నర్చనలు సలిపియు మఱియు నెన్నియో యితర కార్యములవలనను మతమునకును రాజకీయవిషయములకును గల సన్నిహిత సంబంధమును వ్యక్తపఱచిరి. జాతీయగౌరవ మిప్పుడు మరల ప్రజల రక్తనాళములయందు ప్రవహించుచున్నది.


జాతీయవిద్యాసమస్య కూడ జాతీయోద్యమములలో నొక భాగమై యున్నది. నూటయేఁబది యేండ్లనుండి యాంగ్లేయులు పరిపాలన మొనర్చుచున్నను ప్రజ లింకను లజ్ఞానాంధకారమునుండి విముక్తులు కాలేదు. ప్రజలకు ప్రస్తుతవిద్యాపద్ధతులం దనేకలోపములు గాన్పించుచున్నవి. అన్యదేశభాషాభ్యసన మావశ్యక మై యుండుట దేశభాషాభిమాన మడుగంటుట జాతీయ చారిత్రమును విడిచి భారతీయ యువకులు జీవితకాలమంతయు నన్యదేశచరిత్రపఠనముననే వ్యయపఱచుచుండుట భారత భాగవతాది పుణ్యగ్రంథములకు బదులు గ్రీకు పురాణకథలును ఆంగ్లేయవీరుల జీవితములును గఱపఁబడుచుండుట విద్యార్థులలో దేశాభిమానమును పురికొల్పుటకు మాఱు తత్సూచనల నణఁగఁద్రొక్కుట పాఠశాలలు విశ్వవిద్యాలయములు ప్రభుత్వము వారి యధికారము క్రిందనే యుండుట — ఇట్టి లోపములు వేనవేలున్నవి. వంగదేశవిభజనాందోళనసమయమున వంగదేశీయులు జాతీయవిద్యావశ్యకతను గ్రహించి జాతీయవిద్యాలయములను స్థాపించిరి. తరువాత బందరు జాతీయకళాశాల మొదలగు విద్యానిలయము లక్కడక్కడ కొన్ని స్థాపింపఁబడెను. ప్రజలలో కూడ జాతీయవిద్యాభిమానము ప్రబల మయ్యెను. ఆర్యసమాజమువారు గురుకులవాసముల నేర్పఱచిరి. కవీంద్రుఁ డైన రవీంద్రుఁడు శాంతినికేతనమును నెలకొల్పెను. దేశభక్తు లుద్యమించి కాశీనగరమున హిందూవిశ్వవిద్యాలయమును నిర్మించిరి. అని బెసెంటు జాతీయవిద్యాస్థాపనమున కూడ చాల పరిశ్రమ లొనర్చెను. ఆమె మిగుల దీక్షతో కార్యముల నొనరించుటకు దక్షురాలు. కాశిలోని హిందూవిశ్వవిద్యాలయమునకు పూర్వ ముండిన జాతీయకళాశాల యామె స్థాపించినదే. మదనపల్లిలో కూడ నామె యట్టి కళాశాలను నిర్మించెను. కాని, జాతీయ విద్యావ్యాప్తి యింకను సంతుష్టికరముగ లేదు. అగండేలు మహాశయుఁ డీ విషయమును గ్రహించి జాతీయవిద్యను వ్యాపింపఁజేయుటకు కంకణము కట్టుకొని నిరంతరమును పరిశ్రమ మొనర్చుచున్నాఁడు. అతఁడు మన వందనముల కెంతయు పాత్రుఁడు. త్వరలో జనుల యందు జ్ఞానభానుఁ డుదయింపవచ్చును.

జాతీయోద్యమము మహాసముద్రమువంటిది. అం దెన్నియో తరంగసంతతులు కలవు. వాని నన్నిటిని వర్ణించుట ప్రస్తుతము సాధ్యము కాదు. వాని లోఁతును గాంచుటయు కష్టతరము. స్వదేశీవ్రతకాంక్ష కూడ జాతీయోద్యమచరిత్రమున ముఖ్యముగ గమనింపవలసిన విషయము. వంగదేశవిభజనసమయముననే స్వదేశీవ్రతము కూడ నుద్భవించెను. భారతీయులు పరదేశవస్తువులను కొనరా దని ప్రతిజ్ఞ గైకొనఁజొచ్చిరి. హిందూదేశము సారవంత మైన భూమి. వివిధము లైన గనులును దాని గర్భమున నణఁగియున్నవి. విదేశీయు లవి యెల్ల స్వలాభార్థము వినియోగించుకొనుచున్నారు. దేశమున పరిశ్రమలు నశించినవి. ప్రభుత్వమువారు వానిని రక్షింప సమకట్టకున్నారు. కావున, మనదేశపరిశ్రమలను కాపాడుకొను భారము మనమీఁదనే యున్న దని భారతీయులు తెలిసికొనిరి. విదేశవస్తువులనే కొనరా దని కొంద ఱనిరి. సాధ్య మైనంతవఱకు స్వార్థత్యాగ మొనర్చి యైనను స్వదేశవస్తువులనే కొనవలె ననునది సరి యైన యాశయ మని మఱికొంద ఱనిరి. విదేశవస్త్రధారణమును భారతీయులు మానవలె నని యత్నించిరి. బెసెంటు ప్రవాసశిక్షాసమయమున జనులలోఁ గల భావోద్రేకమును బట్టి స్వదేశీవ్రతదీక్షయు హెచ్చెను. స్వదేశీవ్రతదీక్ష భారతదేశపరిశ్రమల సంరక్షణ కుత్తమసాధన మని యార్థికశాస్త్రజ్ఞులు కూడ నభిప్రాయపడుచున్నారు. భరతపుత్రులు మనోనిగ్రహ మొనరించి విదేశీయవస్తువులందలి యవ్యాజప్రేమను వదలి స్వదేశీవ్రతావలంబనమున దేశాభిమానము వెల్లడిచేయవలెను.

ఐరోపాదేశములందువలెనే హిందూదేశమునను జాతీయోద్యమ మావిర్భవించి యెట్లభివృద్ధి నొందెనో ఏయే రూపములు దాల్చెనో ఏయే యాశయముల నాశించెనో మనము విచారించియున్నాము. కాని, యూరపు దేశములందలి జాతీయాదర్శములకును భారతీయజాతీయాదర్శములకును మిగుల వ్యత్యాస మున్నది. ఐరోపాదేశములందు జాతీయోద్యమము స్వార్థపరత్వమును సామ్రాజ్యాభిలాషను ప్రేరేపించి మానవసౌభ్రాతృత్వమును వానికి బలి యొసంగుచున్నది. నేఁటి మహాసంగ్రామమువలన నాయా జాతీయోద్యమము లాపాదించు ననర్థములు ప్రకటితము లగుచున్నవి. యూరపునందు కూడ నీ యుద్ధమువలన నూతనభావము లంకురించుచున్నవి. కాని, భారతీయులు జాతీయోద్యమమును ప్రారంభించుట జపాను మొదలగు కొన్ని ప్రాగ్దేశములు పాశ్చాత్యదేశానుకరణ మొనరించుటవంటిది కాదు. అక్కడి రాజకీయాందోళనపద్ధతుల ననుసరించుట మాత్రమే యని యెంచుట పొరపాటు. భారతీయుల జాతీయోద్యమము కేవలము స్వార్థపరత్వసమన్వితము కాదు. వారి స్వాతంత్ర్యాభిలాష కేవల మధికారపాశములను వదలించుకొని యిచ్చ వచ్చిన రీతిని మెలఁగుటకుఁ గాదు. అది యట్టి స్వచ్ఛంద జీవనాభిలాష మాత్రమే కాదు. మఱి, పరమోత్కృష్ట మైన స్వాధీనతాభిలాష. హిందువుల సాంఘికశాస్త్రమాత్రము లీ మహా


ధర్మమునే వారికి బోధించుచున్నవి. కావున, హైందవుల జాతీయసౌధమునకు ప్రేమయే పునాది. పరస్పరజాతివైరముల కది యణుమాత్రమును స్థాన మొసంగదు. హిందూదేశము నాగరకతకు ప్రసిద్ధి చెందిన దేశము. దానికి ప్రత్యేకముగా నితరదేశములకు లేని వ్యక్తిత్వ మొక్కటి యున్నది. దాని శిల్పశాస్త్రమును దాని చిత్రలేఖనమును దాని కళాశాస్త్రములును సంగీతసాహిత్యములును దాని విజ్ఞానమును మతమును సకలమును నితరదేశములవానికన్న భిన్నములు. వీని యన్నిటియందును ఒకానొకప్పుడు భారతభూమి వర్ణనాతీత మైన మహావైభవ మనుభవించుచుండెను. అట్టి మహత్తర మైన విజ్ఞానభాగ్యమును కాపాడి పోషించి నూతన జీవముతోడను నూతనవికాసముతోడను ప్రపంచమున కలవడఁ జేయుటే హిందూజాతీయతయొక్క ముఖ్యాశయము. కాని, ఈ కార్యమును భారతీయులు అఖిలప్రపంచసామ్రాజ్యనిర్మాణమువలన నెఱవేర్పవలె నని తలంచుట లేదు. ప్రపంచ మంతయు స్వాతంత్ర్యసంపత్తి గలిగి చెలఁగు దేశముల కాకరమై ఈ దేశము లన్నియు కలసి యొక సంయుక్తదేశసామ్రాజ్యమై పరఁగవలె నని వారి సాంఘిక రాజకీయాశయము. ఇదియే వారి జాతీయోద్యమతత్త్వము. ఇం దెన్నియో మహాధర్మము లంతర్భూతములై యున్నవి. జాతీయోద్యమమే మాతృదేశభక్తి. అదియే స్వాతంత్ర్యాభిలాష. అదియే విజ్ఞానప్రాగల్భ్యపోషణానురక్తి. అదియే భూతదయ. అదియే మానవసోదరత్వమును గ్రహించి మెలఁగుటయందలి యాసక్తి. స్వపరిపాలనప్రాప్తియు జాతీయవిద్యావ్యాప్తియు హిందూమతోద్ధరణమును స్వదేశీవ్రతానుచరణమును దీనికి గమ్యస్థానములు. దీనివలననే బీదతనమునఁ గ్రుంకి బాధపడుచున్న యనేకకోటుల జీవరాసులు క్షేమమును పడయుట. దీనివలననే భారతీయులు మానవధర్మములను నిర్వహింపఁగలుగుట. దీనివలననే భారతీయవిజ్ఞాననాగరకతలు ప్రపంచమున కలవడుట. దీనికొఱకు భరతపుత్రులు తమ ప్రాణములను ధారపోయుచున్నారు. పేదతనమున నుండుచున్నను శక్తికొలంది ధనమును వ్యయము చేయుచున్నారు. దేశాంతరవాస మనుభవించుచున్నారు. స్వాతంత్ర్యమును బాసి కృశించుచున్నారు. ఇంక నెన్నెన్నియో బాధల ననుభవించుచున్నారు. ముందును అనుభవింప సంసిద్ధులై యున్నారు. జాతీయోద్యమము వారిని మాతృభక్తిపరవశులఁ జేయుచున్నది; ధైర్యసాహసోపేతులఁ గావించుచున్నది; నిశ్చలచిత్తుల నొనరించుచున్నది. అట్టి మహాసంకల్పమున కెవ్వరు విఘ్నమాపాదింప నేర్తురు? తత్ప్రవాహోద్వేగము నాఁపఁగల ధీయు లెవ్వరు? తత్ప్రచండమారుతమును కట్టిపెట్టు చతురు లెవ్వరు? అధికారులు నిర్బంధముల విధింతురు గాక, ఆంగ్లోహైందవులు ప్రల్లదములఁ బలుకుచుందురు గాక, ఆంగ్లపత్రిక లసహనమును ప్రదర్శించుఁ గాక, దేశద్రోహులు మాతృభూమిని పరిత్యజింతురు గాక, అవివేకులును స్వార్థపరులును అహితప్రేరితులును తాము స్వరాజ్యమున కనర్హుల మని యగౌరవవాక్యముల వాకొందురుగాక, విధినిర్ణయము నెవ్వరు తప్పింతురు? కాలగతి కదు రెవ్వ రేఁగుదురు? 30 కోట్ల ప్రజల పుట్టు హక్కును తిరస్కరించి నిగ్రహింపవా రెవ్వరు? భారతపుత్రులారా! స్వరాజ్యము మీకై యెదురుచూచుచునే యున్నది, దానిని తెచ్చుకొను భారము మాత్రమే మీదై యున్నది. ఆంగ్లేయభూమి కేఁగు భరతపుత్రుల పరిశ్రమల నీశ్వరుఁడు సఫలీకృత మొనరించెడుఁ గాత! ఆంగ్లదేశస్థులు తమ సహజస్వాతంత్ర్యప్రియత్వమును న్యాయమార్గప్రవర్తనమును క్రియారూపమున చూపి లోకమర్యాదను గాంచి తమ సామ్రాజ్యము నత్యున్నతాశయములపై నిలఁబెట్టుకొనునట్లు సర్వేశ్వరుఁ డనుగ్రహించుఁగావుత! మాంటేగు మహాశయుఁడు హిందువుల స్వరాజ్యమును మరల వారి కొసంగుఁడని స్వీయదేశస్థులకు హితవు గఱపి తన్నిమిత్తమై శాశ్వతకీర్తి గడించునట్లు భగవంతుఁడు ప్రసాదించుఁ గావుత! 'జయము శ్రీ భారతమాతకు జయము జయ' మని యామె పుత్రులు జయజయధ్వానములు సల్పుచు సంతోషతరంగముల నోలలాను తరుణ మావిర్భవించుఁగావుత!

DRAMATIC SECTION OF ANDHRA MAHAJANA SABHA, RANGOON



ఆంధ్రమహాజనసభ-నాటకశాఖ, రంగూను

FREE SCHOOL OF ANDHRAMAHAJANASABHA, RANGOON



ఆంధ్రమహాజనసభా ఉచితపాఠశాల, రంగూను

జాతీయవిద్య

కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు

“ జాతీయవిద్య కాని విద్య విద్యయే కాదు ”

“ జాతీయవిద్య యన్నను జాతీయంపు దుస్తు లన్నను జాతీయార్థ మగు విద్య యనియు జాతీయార్థ మగు వసనము లనియు నర్థము ”

విద్య యనఁగా ఎఱుక, నరునం దడఁగియున్న శక్తులకు ప్రబోధము గల్గించు విధము నెఱుంగుట. ప్రకృతిసిద్ధముగ మహాశక్తు లనేకములు పసివానియం దడఁగి నిద్రించుచుండును. ఆ శక్తులకు మేలుకువ కల్పించి ప్రవృత్తిని గల్గించి వానిని బలపఱచు నెఱుకయే విద్య. ఈ విద్య సక్రమమార్గమునఁ గఱపఁబడనియెడల మన మే శక్తులను పోషించి సత్త్వసమన్వితములుగఁ జేయఁజూచుచుంటిమో ఆ శక్తులే సంక్షోభితములై కృశించి భగ్నములు కాఁగలవు. మఱియు, వీనికి మాఱుగ ననర్థదాయకము లగు నలవాటులు తలసూపును.

మఱియు, విద్యాభ్యసనమున బాలుర కందఱకు నుపయుక్తమగు విధాన మొకటి లేదు. శరీర మానసిక బుద్ధి బలములందు ఒక బాలునిఁ బోలి మఱొకఁ డుండఁడు. కావున, విద్య గఱపుచో భిన్నదశలం దున్న బాలుర స్థితిని గుర్తెఱింగి వారివారి కనువగు రీతిని బోధల సలుపవలసియుండును. కొందఱు బాలురందు కొన్నికొన్ని సమర్థత లతిసులభముగ ప్రబోధము గాంచుట ఫలప్రదము లగును. వీని నపేక్షించి వేఱు విధ మగు శక్తులను ప్రబోధింపఁ జూచితిమా, మన ప్రయత్నములు నిష్ఫలము లగుటయే కాక ఆ బాలురను గూర్చి చేయఁబడు బోధ లన్నియు ననర్థదాయకము లగును.

తా మవలంబించు బోధనవిధానముల ననుసరించి గురువులను మూఁడు తెగలవారినిగ విభజింపవచ్చును: (1) దారుశిల్పులవంటివారు (2) శైలశిల్పులవంటివారు (3) తోఁటమాలీలవంటివారు. దారుశిల్పులవంటివారు మొదటి తెగ గురువులు. వీరు బాలుని బుద్ధి రిక్తస్థలమునలె నుండు ననియు అచ్చో తాము నిర్మించు వర్తన మను భవనమునకు వలయు సామగ్రి నంతను వెలుపలినుండి తెచ్చి దాని నెల్ల నుచితరీతిని తామె యమర్చి రూపకల్పనము గావింపవలె ననియు భావింతురు. ఈ విద్యావిధానము గురువులను బట్టి నిర్ణయింపఁబడును గాని విద్యార్థుల ననుసరించి మాఱదు. మన దేశమునఁ బఱఁగు ప్రస్తుతవిద్యాపద్ధతి ఇట్టిదే. అన్యదేశగురువులు తమ జీవితాదర్శములకై తమ చిత్తము వచ్చినట్లు పునాదులు వేయఁ జూచుచున్నారు. దేశీయబాలునికి స్వకీయ మగు జీవితాదర్శములం దధికారము లేదు. వాని జాతీయసాంప్రదాయమునకుఁ గాని స్వదేశాభిమానమునకుఁ గాని గణన లేదు. సహజమానవస్వాతంత్ర్యములును లేవు. గురువులు తమ యాదర్శములకు పునాది వేయుటకు పూర్వము బాలునియందు స్వాభిమాన మేమైనఁ గలదేమో పరికించి ముందు దానిని తొలఁగించి వానిని శూన్యమనస్కునిఁగ నొనర్చి తమ కర్తవ్యము నారంభించుచున్నారు. బాలుని గమ్యార్థము రాజకీయోద్యోగము; ఇదియే సామ్రాజ్యసేవగ భ్రమింపఁబడుచున్నది. ఇందునకు సాధనము స్వదేశాభిమానశూన్య మగు రాజభక్తి. అధికారుల కడఁగిమడఁగి యుండుటయే రాజభక్తి యని యెంచఁబడుచున్నది. మఱియు, రాజుయొక్క దేశీయు లగు నాంగ్లేయుల వేషభాషల ననుకరించుటే బ్రహ్మచర్యమై వెలయుచున్నది. ఇందువలన బాలుని సహజప్రేమ గాని స్వకల్పనాసామర్థ్యము గాని సత్య మగు భక్తి గాని వర్ధిల్లుట కవకాశములు కలుగకున్నవి. కాని, స్వభావము ననుసరించి యివి తల చూపక మానవు. అప్పు డవి శిక్షణవిధానమునకు విరుద్ధము లగు విద్యుల్లంఘన ప్రయత్నములుగ భావింపఁబడి యడఁచివేయఁబడుచున్నవి. మానసికకల్లోలమును నైతికవర్తనాభావమును అనర్థదాయక జీవితసరణియు ఫలము లగుచున్నవి.

గురువులలో శైలశిల్పులవంటివారు రెండవ తెగవారు. బాలుని బుద్ధి రూపహీన మగు శిలవంటి దనియు సహజచైతన్యము లేక పఱఁగు ననియు వీరి సిద్ధాంతము. శిల యొకటి నేలపై దొర్లుట వలన కొన్ని మాలిన్యములు దాని నంటుకొను రీతిని బాలుఁడు గురుని శిక్షక్రిందికి వచ్చుటకు పూర్వము వానికి సహవాసదోషమువలనఁ గల్గిన యనర్థము లగు కొన్ని వాసన లలవడియుండు ననియెంచి వాని నెల్ల తొలఁగించి వాని బుద్ధిని తమ యిచ్ఛానుసారముగ తొలిచియు చెక్కియు గురువులు రూపకల్పనము గావింపవలసియుందురు. ఈ సిద్ధాంతము ననుసరించి చూచినయెడల బాలుని మనస్సు సహజముగ వక్రమై యుండును; దాని ననేకరీతుల పీడించి హింసించినఁ గాని వాంఛితరూపనిర్మాణము లభ్యము కాఁజాలదు. గురువులు సర్వస్వాతంత్ర్యకలితులు, బాలురు బానిసలు. గురువు లాజ్ఞాపింతురు; బాలురు శిరముల వంచి చెప్పినట్లు నడుచుకొనియే తీరవలయును. తాము కోరినదానిని గురువులు బోధింతురు; బాలురు దానినె నేర్చుకొనవలయును, తదితరమును దేనిని నేర్చుకొనఁగూడదు. బోధితాంశములందు దేనినేని బాలురు నేర్చుకొనఁజాలనిచో, గురుధిక్కారభావముచే వారి మనస్సు కఠినమై యుండవలయును. ఇట్టియెడ కఠినతరశిక్షయే బోధనసాధనము! బాలుర బుద్ధి గురువు లెట్లు చెక్కిన నట్లు రూపాంతర మందవలసినది. మానవజీవితాదర్శములం

గూర్చి హ్రస్వదృష్టి గల గురువు లీ పద్ధతివారు. వీ రధికారప్రియులుగ నుందురు. వీరు సదా బాధకగురువులే గాని బోధకగురువులుగ నుండరు. సహజచైతన్యకలితు లైన బాలురు శాంతిహీనులును క్రోధసహితులును నై అవిధేయులుగను విప్లవంకరులుగను భావింపఁబడి యన్యాయముగ నడంచివేయఁబడుదురు.

తోఁటమాలివంటివారు మూఁడవ రకపు గురువులు. వీరు బాలుని సజీవబీజముగ నెంతురు. అనంతశాఖాసమన్వితమై సువర్ణపత్రపుష్పఫలసంశోభితమై చెన్నారు మహావృక్షముయొక్క చైతన్యమంతయు బీజమునం దవ్యక్తమై వసించుచుండును. ఆ బీజమున కనుకూలక్షేత్రమును సమకూర్చుటయు అందుండి వెలువడు నంకురమును శీతోష్ణబాధలనుండి కాపాడుటయు మొక్కగా నున్నప్పుడు దాని కలవగట్టి పశ్వాదులచే హాని రాకుండఁ జేసి తగిన యెరువును నీరును సమకూర్చుటయు తోఁటమాలికి విధి. అం దతనికి మొదటి కార్యభాగమే మిక్కిలి కష్టతర మైనదియు ప్రముఖ మైనదియు నై యున్నది. ఏ విత్తనమున కెట్టి నేల కావలయునో మొదట నిర్ణయించుటతో మాలి సగము విధిని నెఱవేర్చినవాఁ డగును. తదనంతరము దాని మొక్కయొక్క వ్యాప్తికి తగిన ట్లలవ గట్టుటయో దాని తీఁగెకు పందిలి వేయుటయో ఊఁతకఱ్ఱ నమర్చుటయో వానికి ముఖ్యమగు పని. దీనితో పాతిక పని తీర్చుకొనినవాఁ డగును. మొక్క పెద్దదై స్వయంవికాసమున స్వాతంత్ర్య మూనఁగల స్థితికి వచ్చిన పిమ్మట, దాని వ్యాప్తి కాతంకము లేవేని కలిగినచో వానిని తొలఁగించుట అప్పుడప్పుడు క్రొత్త యెరువు వేయుట నలిగి కుళ్లిన యాకులను కొమ్మలను ఛేదించివేయుట మాత్రమే అతఁడు చేయవలసిన పని. తరువాత చెట్టు విజృంభించుచు స్వతంత్రవికాసమును చూప, తాను విముఖుఁడై దానిని సదా తన యధికారము లోపల నుంచుకొన నెంచక తన శ్రమ ఫలించె ననియు తన కార్యక్రమము సమంజస మైన దనియు గ్రహించును; మఱియు, ఈ మొక్కయొక్క క్రమాభివృద్ధిని కనిపెట్టు నవకాశము గల్గి తన యనుభవమును చక్కచేసికొనఁగల్గినందునకు కృతజ్ఞుఁ డగును.

తోఁటమాలి రెండు సంగతులను బాగుగ గ్రహించియుండును. ఒకటి: ప్రతిబీజమును ప్రత్యేకలక్షణములతో నొప్పారుచుండు ననియు దాని లక్షణములకు భిన్నముగ నుండు వృక్షము దానిలోనుండి వెలువడఁజేయఁజూచుట యవివేక మనియు దాని స్వభావమును గనిపెట్టి తాను వర్తించుట విధి యనియు గ్రహించును. రెండవది: మొక్క యెంత చిన్న దైనను, దాని కోమలము లగు నులివేళ్లు సయితము మహాశక్తిసమన్వితము లనియు రాతిగోడలను సయితము భిన్నము చేయఁజాలియుండు ననియు అది సజీవమై యుండ దాని కడ్డముగ నే శక్తియు నిలువలే దనియు గ్రహించును.

ఇటులే బాలుర బుద్ధియు నుండును. లోకవిఖ్యాతి గన్న రవీంద్రుని కవిత్వశక్తియు జగదీశచంద్రుని ప్రకృతిరహస్యశోధనాచమత్కృతియు శంకరుని యాధ్యాత్మికజ్ఞానమును బాల్యమున వారివారియం దడఁగి యవ్యక్తరూపమున నున్నవి. వీరిని వారివారి కనువగు విషయమునుండి మరల్చి వేఱు విధమగు కార్యములను వారిచేత చేయించుట యసంభావ్యము. అవకాశములు కలుగవేని నిరర్థకములై వారి బుద్ధులు నశించును. అవకాశములు కలిగెనా, తమ ప్రత్యేకలక్షణసంశోభితము లగు మహాకార్యములను వీ రొనర్చియే తీఱుదురు. వీరి గురువులు ప్రయత్నపూర్వకముగఁ గాని అప్రయత్నముగఁ గాని వారి కవకాశములు కల్గించినను, లేక వానియంతట నవియే యవకాశములు కల్గినను, ఆ ధీశాలులు ప్రబోధము గాంచకయుండరు. అటుపిమ్మట వారి గురువులు గాని తదితరులు గాని యెంత సమర్థు లైనను వారి నాఁపఁజాలరు. కాని, ప్రస్తుతవిద్యాపద్ధతి ప్రాయికముగా నవకాశముల నే యరికట్టునదిగ నున్నది. ఎందఱెందఱో రవీంద్రులు జగదీశచంద్రులు శంకరులు ప్రశస్తికి రాకయే యడఁగిపోవుచుండిరి. నానావిధబీజములను తెచ్చి యొక గుంటలో నిడి నీళ్లు పోసినట్లు, వివిధమానసికలక్షణములచే విలసిల్లు బాలు రందఱకు నొకే విద్యాక్రమమును ఒకేపఠనాంశజాలమును నిర్ణయించుటచేత అనర్థములు వాటిలుచున్నవి. కావున, ఉత్తమగురువు తనయొద్ద విద్య గఱచు బాలురను పరిశీలించి వారివారి కనువగు విషయములను గుర్తించి వానినే వారివారి కభిమానశాఖలుగ నేర్పఱచి విద్య గఱపవలయును. భాషాసాహిత్యము చరిత్ర రాజనీతి భూగోళశాస్త్రము వాణిజ్యపద్ధతి గణితశాస్త్రము శిల్పములు సంగీతము నృత్యము వ్యాయామవిద్య మున్నగునవి సర్వమును వానివాని యర్హస్థానముల నలంకరింపఁగల సర్వకళాశాలలు స్థాపితములు గావలయును. సంఘమున నొక్క బాలుఁ డయినను తన కనువగు పాఠశాల గాని విద్యాశాఖ గాని లభింపమిచే కృశింపరాదు. అట్టి విద్యాపద్ధతియే యోగ్యతమ మైనది. దానినే, విద్యావిధాన మనవలయును.

వేర్వేఱు బాలురు వేర్వేఱు మానసిక శారీరక నైతిక లక్షణములతో నుందు రనుట సమంజసమే. వానివాని కనువగునట్లు విద్యావిషయములు మాఱుచుండవలె ననుటయు సమంజసమే. కాని, జాతీయవిద్య యన నేమి? జాతిజాతికి ఒక విద్య యుండునా? విద్యకును జాతికిని సంబంధ మేమి?—ఈ ప్రశ్నలకు జవాబు కావలసియున్నది. వ్యష్టిమానవులవలెనే జాతులును ప్రత్యేకలక్షణములతో వెలయుచుండును; ప్రత్యేకాదర్శముల నంగీకరించి వర్తించుచుండును. ఐరోపావారు రజోగుణప్రధానులు. వ్యష్టిస్వాతంత్ర్యము స్వశక్త్యభివృద్ధి వారి యాదర్శములు. సైనికనీతి వ్యాపారధర్మము వారి మార్గములు. సృష్టిని దానియందలి సర్వమును స్వాధీనము చేసికొని తమ యభ్యుదయమునకై వాని నెల్ల నుపకరణములుగ నొనర్చుకొనుటకు వారు సదా ప్రయత్నించుచుందురు. ఇందునకు తోడ్పడువారి జాతివారలను మాత్రమే తమ సోదరకూటములోనివారిగా నంగీకరింతురు. వారి ప్రవృత్తి యంతయు వ్యష్టిభావమునందు కేంద్రీకరించియుండును. వారి సాంఘికాచారములును సామ్రాజ్యనీతియు వారి జాతివారల వ్యష్టిస్వాతంత్ర్యమునకును సౌఖ్యమునకును తోడ్పడునవిగ నుండవలయును. అట్టి స్థితిని చేకూర్చు దానినే వారు జాతీయాదర్శముగ నంగీకరింతురు. కార్మికజనసంఘములు గాని వణిజకూటములు గాని

శ్రీమంతుల సమాజములు గాని స్త్రీల సమావేశములు గాని ఆయా బృందములలోని వ్యష్టిమానవుల స్వాతంత్ర్యమును సంపాదించుచు జాతీయాధిక్యమును సామ్రాజ్యాధికారమును పోషించు మార్గముల నన్వేషించుచుండును.

ఈ వ్యష్టిభావమునే జాతీయతయందును చూపుదురు. వీరితర జాతివారలకు సహాయము చేయునెడల కూడ తమ యాధిక్యమును మఱవరు. తమ్మాశ్రయించిన జాతివారల ప్రత్యేకాదర్శముల నంగీకరింపరు. అప్పుడు తమ వ్యష్టిప్రాధాన్యమునకు లోపము వచ్చునని వీరి భయము. ఈ భావము ననుసరించియే జగమంతయు నరుని సౌఖ్యముకొఱకును విలాసముకొఱకును సృజింపఁబడెనని వీరి మతము బోధించుచున్నది. ఐరోపియనులు నరులనఁగా తమ జాతివారు మాత్రమే యని యన్వయము చేయుదురు. ఎవరెవరికట్టి సాయమును ఐరోపియనులు చేసినను తాము నాభిస్థానమున నుండ ఇతరులు తమ్మనుసరించి తేజరిల్లవచ్చును. కాని, వారును స్వాతంత్ర్యమూని వర్ధిలుట వీరికిఁ గిట్టదు. ప్రస్తుతమహాఘోరయుద్ధమున కీ భావమే మూలము.

అమెరికనులును రజోగుణప్రధానులే యైనను, వారును ఐరోపానుండి వచ్చినవారేయయ్యును, వారు సాంఘికవాదులుగ మాఱిరి. ప్రప్రథమమున సంకుచితజాతీయభావములతో సామ్రాజ్యాకాంక్షను వాణిజ్యాభిలాషను పెంచి యచ్చటి యాదిమవాసులను రూపుమాపి దేశము నాక్రమించిరి. అచ్చటికి పోయిన ప్రతి యైరోపా సంఘమును తమ దేశపుటాధిపత్యమునే స్థాపింపఁజూచెను. తుదకు తామందఱు నొకే ఖండవాసులగుటచేతను ఒకే యాదర్శముచే పెఱిగినవారగుటచేతను వాణిజ్యమునకు శాంతి యావశ్యకమగుటచేతను వీరి మాతృదేశవాసులు వీరిపై నధికారము చెల్లింప యత్నించుటచేతను వీరందఱేకమై సోదరభావమును కుదుర్చుకొనిరి. సత్త్వగుణమునకు చోటిచ్చిరి. చిరకాల మిట్లు జీవించుటచేత రాజకీయవిషయములందు కూడ ప్రత్యేకసంఘముల స్వాతంత్ర్యమును అన్నింటి సౌభ్రాతృత్వమును నంగీకరించిరి. తుదకు వీరు అన్యదేశముల నాక్రమించినను అచ్చటివారియెడల సౌభ్రాతృత్వమునే చూపుచు సాంఘికవాదులైరి. ఇటులే పేరెన్నిక గాంచిన జాతుల ప్రధానగుణములను సమష్ట్యాదర్శములను వివరింపనగును.

భారతజాతి లక్షణములను జాతీయాదర్శమును విచారింతము. వీరు సత్త్వగుణప్రధానులు. స్వార్థపరతను నిగ్రహించుట పరార్థపారీణతను ప్రోత్సాహపఱచుట జీవితావశ్యకముల స్వీకరించి బుద్ధిబలనైతికబలములతో పాటు ఆధ్యాత్మికజ్ఞానమును సాధన చేయుట వీరి జీవితమార్గములు. పరోపకారమునకై యాత్మార్పణము చేయుట వీరి యాదర్శము. విశ్వవ్యాప్తమైన సోదరభావము వీరి మతతత్త్వము. మాత్సర్యరహితమగు సమగ్రాభివృద్ధి వీరి జీవితమార్గము. సర్వసమత్వము వీరి శీలము. భారతసంఘనీతిని విమర్శించినయెడల పైయంశములు తేటతెల్లము కాఁగలవు. సాంఘికులందఱు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులుగ విభజింపఁబడిరి. వీరందఱు నొక కుటుంబములోని యన్నదమ్ములవలె నుండిరి. వయసు ననుసరించి జ్ఞానము ననుసరించి శక్తియుక్తుల ననుసరించి యెవరి కనువగు పనులను వారు చేయుచు సమష్టికుటుంబక్షేమమునకై పాటుపడుచు పరస్పరస్పర్ధలును ఈర్ష్యలును లేక జీవించు సోదరులవలెనే యుండిరి. ఇప్పటికిని పల్లెలం దుండువారు నానా కులములవారు పరస్పరవైరములు లేక శాంతులై జీవించుచున్నారు. పట్టణములం దుండువారన్యజనసంపర్కముచేతను విజాతీయవిద్యాదర్శముల నవలంబించుటచేతను సంఘస్థితిని చెడఁగొట్టిరి. వీరి ననుకరించుటవలన పల్లెలందును కొంత చెడుచున్నది. అయినను, ఆదర్శములు పూర్ణముగ మాఱిపోలేదు.

మూలసూత్రముల ననుసరించి జనులందు శక్తియుక్తులును విద్యాజ్ఞానసంపదలును హెచ్చిన కొలఁది ఉత్తమతరవిధుల నవలంబించి సంఘమునం దున్నతిగౌరవము నందుట కందఱకును అవకాశములు గలవు. ఐహికవాంఛలను విడిచి, అధికారాభిలాషము నడఁచి ఆముష్మికధర్మములను పూని, పరోపకారదీక్షతో జీవించుట బ్రాహ్మణునికి విధి. అట్టి సమర్థునకే యత్యున్నతపదవి యంగీకరింపఁబడినది. వాని స్వార్థమున కవకాశము లేదు. అధికారగర్వమునకు చోటులేదు. అతఁడు స్వార్పణము చేసిన యీశ్వరసేవకుఁడు. వీని యుపకారము నందుట కందఱకును అధికారము గలదు. తన యోగ్యతను గుర్తించిన ప్రజలు ఐచ్ఛికముగ నొసఁగు గౌరవమును తప్ప మఱి దేనిని కోరుటకును అతని కధికారము లేదు. కాని, సదా సంఘసేవ చేయుచు అతఁడు మాత్రము పాటుపడవలసినవాఁడుగ నున్నాఁడు. సంఘసేవకై యితఁడు సమస్తకళలను సర్వవిద్యలను నేర్వవలయును. అన్ని కార్మికవిద్యలను వైద్యవిద్యను శాస్త్రములను నేర్చుకొనవలయును. ఇటీవల నన్యదేశీయపరిపాలనమున సాంప్రదాయములు సంచలించి దేశీయపరిశ్రమలు క్షీణించి దేశీయకర్మవిద్యాధికుల గౌరవమునకు వసతులదృశ్యమైనయెడ, బ్రాహ్మణులు పరిశ్రమలను నిరసించుచు అట్టివానిని విడువక జీవించువారిని గౌరవహీనులుగ ప్రదర్శించుచు కల్పితసూత్రములను సృజించిరి. కేవలము అక్షరపరిచయమాత్రమున పరఁగు చదువులకు మాత్రమే గౌరవము సాటింపఁబడుచువచ్చినది. మన దేశము నాక్రమించిన వర్తకుల కిది లాభముగఁ గాన్పించినది. ధీశాలులును వైశద్యకలితులును దేశాభ్యుదయహేతువులగు పరిశ్రమలను వాని ననుసరించి వాణిజ్యమును దేశధనమును పాలకవర్గపు జాతివారగు విదేశీయవర్తకులచే చిక్కినవి. ఈస్టు ఇండియా కంపెనీవారి చరిత్రలను విమర్శించినచో ఈ యంశములు తేటపడఁగలవు. మఱియు, మహోన్నతమగు క్షేత్రగణితమును సాధించిన బ్రాహ్మణశిల్పులు తమ విద్యలను యజ్ఞవేదికల నిర్మాణసూత్రములందును దేవాలయనిర్మాణవిధులందును వాస్తుశాస్త్రమునందును ప్రదర్శించియుండిరి. పూజార్హములగు నానావిధపాత్రలను చేయుటకును విగ్రహరచనకును ప్రాచీనయంత్రనిర్మాణములకును అస్త్రశస్త్రనిర్మాణమునకును వలయు శాస్త్రముల నెల్ల కార్మికానుభవము లేకయే కేవలము చదువుచే బ్రాహ్మణులు రచించిరని గాని ఏదేవతయో వ్రాసి యిచ్చెనని గాని విశ్వసించుట చారిత్రకవిమర్శనము గాదు.

గదా. ఇటులే పూజ్యు లగు మహాబుషులు రచించిన వైద్యశాస్త్రములను శిల్పశాస్త్రములను వాస్తుశాస్త్రములను ఇంక ననేక శాస్త్రములను విమర్శింపుఁడు. అవస్థాంతరములందు దేశీయకళలకును శాస్త్రములకును ప్రముఖత నశించినప్పుడు, వానికిని వానివలన జీవించు వారికిని గౌరవము తగ్గినది. అప్పుడవి బ్రాహ్మణవృత్తులు గావను గ్రమయు కల్పిత మైనది. తిరిగి దేశీయులకు స్వజాత్యభ్యుదయమున పాలుగొను నభీష్టము వచ్చినప్పుడు వీనికని పూజ్యత లభింపఁగలదు. సూచన లప్పుడె కాన్పించుచున్నవి. రాజభాష యగు నింగ్లీషు సంసర్గము గల చోట ఈవృత్తులకు గౌరవము వచ్చెనో యున్నది. బొంబాయి కలకత్తా మొదలగు చోట్ల నాంగ్లవిద్యాకలితు లగు దేశీయచిత్రకరులకును శిల్పులకును ప్రముఖత గొనసంగఁబడుచున్నది.

భారతసంఘమున రెండవ తెగ క్షత్రియసంఘము. వీరికిని ఇతరులతో వైరము లేదు. సంఘమునం దితరుల కెంత ప్రాముఖ్యము గలదో వీరికి నంత గలదు. వీరు సంఘసంపదను దేశమును కాపాడ వలసినవారు; రజోగుణప్రధానులు; పాశ్చాత్యులతో పోల్పఁదగిన వారు. కాని, పాశ్చాత్యులు సర్వమును జయించి యద్దానిని స్వార్థమునకై యుపయోగించుచు ఇతరులను గూర్చి తేతె మ్మనుచుండ, భారతవీరుఁడు సంఘక్షేమమునకై స్వార్పణము గావించి రమ్ము నా రక్షణమును గని వర్ధిలు మనును. పాశ్చాత్యవీరుఁడు న న్నెందఱు సేవింతురో చూడుఁడు నావలన నెంత యైశ్వర్యము సమకూరెనో గణింపుఁడన, భారతవీరుఁడు నే నెందఱ కుపకృతి చేయుచుంటినో నావలన నెందఱు రక్షణ గాంచఁగలరో యెంచుఁడనును. క్షత్రియునకు కూడ స్వార్థత్యాగము పరార్థరక్షణము దేశసేవయు గమ్యార్థములుగ నున్నవి.

మూఁడవ తెగవా రగు వైశ్యులకును సంఘసేవయే ధర్మము. ఆ సంఘసేవను సమర్థతతో తమ నేర్పు కొలఁది నిర్వహించుటయే వారి గమ్యార్థము. వీరును ఇతరులను ఈర్ష్యాభావమున గనఁడరు. ప్రజల యైహికవాంఛల కనువగు పదార్థములను ధనమును సేకరించి వానికి ప్రచారము కల్గించుటే విధిగ నెంతురు. దేశమందలి ధర్మము లన్నియు వీరిపై నాధారపడియుండును. వీరు సంపన్ను లైన కొలఁదిని సంఘమువారికి ధైర్యము హెచ్చుచుండును. ఇఁక చతుర్థులు నిటులే దేశారాధనపరులై వఱలుచుండిరి. వీరికి చదువులు తక్కువయే. అయినను, విదేశీయసంసర్గము తక్కువగుటచేత దేశీయ సాంప్రదాయములను కాపాడుచుండిరి. 'అజ్ఞాను' లను మాటయు వాస్తవమే గాని, అగ్రజులపై భక్తి గలిగి వర్తిలుటవలన సంఘలాభమునకు తోడ్పడుచుండిరి. వీరిబోఁటివా రితరదేశములలో నుండిన యెడల, వారి ధనసంపదలును అజ్ఞానమును వారి లోలతకును సంఘభేదమునకును నుపయోగపడియుండును. అవి లేక దారిద్ర్య మున్నచోట వారు సంఘమున కెల్ల శత్రువులుగ నుండెడివారు. వారు శాంతులై యుండరు; ఇతరులకు శాంతిని నిలువనీయరు. మన దేశమునను చతుర్థుల గురించి మిక్కిలి యద్భుతమును కొలుపును. ఒంటిపూఁట యన్నమును తిని కృశించుచున్నను తృప్తులై యుందురు. కొంచెము కలిమి యరుదుగ నున్నను, వారు ముతుకుగుడ్డలనే ధరించుచు జొన్నన్నమే తినుచు నుట్టికుండలనే వాడుకొనుచు సామాన్యపు టిండ్లలోనే నివసించుచు నోటు ... మనసునకు ... యదృష్ట మదియే యని వారు తమ పాటువలన లభించు సౌఖ్యము నితరులకు పంచి యిచ్చుచున్నారు. వారు ... తోడుగ ... హిష్ణుల తృప్తిస్వార్థత్యాగములను నుంచ ... సుమాన్యులము. ... సార మగు విద్యలను వారికి నేర్పి యుత్తమ ... నకు వారి ... నష్టులుగ నొనర్చుట దేశమున కెంతయు శ్రేయో ... యుక్తము. ... సద్గుణపుంజము ప్రవృత్తిరూపము దాల్చి దేశము నున్నతికి ... ను. ... త్తనుదశయం దున్న సోదరులు వీరికి చేయూత నిచ్చుట విధి.

ఇంకను పంచము లనువారు గలరు. వీరు ముఖ్యముగ ... గిరికు లగు ననార్యజాతివారుగ గణింపఁబడుచుండిరి. వీరు మిక్కిలి మూఢదశయం దున్న యాదిమవాసుల సంతతివా రనుటకు సందియము లేదు. కాని, చిరకాలము వీ రార్యులతో నివసించి యార్యుల కష్టసుఖములకు తోడ్పడుచు వారి యభ్యుదయమునకు ... సేవల నన్నింటిని గావించుచుండ వీరి యున్నతికి తోడుండుట ... గొప్ప లోపము. వీరు ముఖ్యముగ చతుర్థులు సంఘమున కొసగ్చుచు ... సేనను తమపైకిఁ దీసికొని వారు కూడ సౌఖ్యా ... కాశములు కల్గించిరి. ఆర్యాగమనకాలమున కొంతకాలము ... నార్యులు ఓడించినను క్రమక్రమముగ వారి ... ను సహించిరి. వారిని తమ హిందూమతములోనికి ... నిరి. వారిక హిందూ ... మునను ... గించిరి. మఱియు, వారి సంసర్గమున వారి మతాచారములను గూడ కొన్నింటి నార్యులు చేపట్టిరి. ... నమ్మ ప్రోలేలమ్మ అంకలమ్మ మొదలగు గ్రామదేవతల ... చుట భూతములను దయ్యములను గొల్చుట యు నార్యులకలవ ... గిన యాచారములే. ఇందువలన ఆర్యులు ... అచ్చటి మూలనివాసులను నాశము చేయక వారియెడల ... త్వము చూపినట్లు తెలియును. ఇంకను ... యానాగ్యులందు ... లులును ఆత్మనిగ్రహ ... సప్పుడు వారిని మహాబుషులలోఁ జేర్చి గౌరవించిరి. ... లలో కొన్నింటిని ఇట్టివారు రచించి రని చెప్పవచ్చును. ఇట్లు భారతీయుల యాదర్శము సర్వత్ర ప్రభ్యుదయ ... ని గ్రహింపఁగలము. పాశ్చాత్యుల ... భ్యుదయప్రధాన మీ కాలమున ... గాంచుచుండ, భారతీయుల సర్వభ్యుదయప్రధానము ... క్రిందటనే పరిపూర్ణత గాంచి కాలచక్రము ననుసరించి యిప్పుడు క్రిందైనది. మఱియు, ఆ కాలచక్రము ననుసరించియే ... నాఁగలదు. కొందఱు భావించునట్లు ... గాక తగా శిథిలమై పోలేదు.

మూఁడు శతాబ్దుల క్రిందట వర్తకమునకై మన దేశమునకు వచ్చి క్రమక్రమముగ నిక్కడ స్థిరపరిపాలనము నేర్పఱచుకొనిన బ్రిటిషువారు భారతదేశమునందు సంభవించిన విప్లవముల నడంచి కల్లోలములను మాన్పి శాంతిని నెలకొలిపిరి. ఇంకను భారతభూమి

నౌన్నత్యమునకు తెచ్చి తిరిగి పూర్వపు స్థితిని చేకూర్పవలసిన వారుగ నున్నారు. వీ రీ విధిని చక్కఁగ గుర్తించియే యున్నారు. బ్రిటిషు రాజనీతిజ్ఞులు భారతదేశము పట్ల మహౌదార్య బుద్ధితో నిప్పుడు వర్తిలుచున్నారు. కాని, మన దేశమునకు ఉద్యోగవశమున వచ్చిన బ్రిటిషువారును వర్తకము నెలకొలిపిన బ్రిటిషువారును మాత్రము తమ జీవితాదర్శమునకును భారత జీవితాదర్శములకును భేద మున్న దని గ్రహింపఁజాలకున్నారు. మఱియు, భారతీయులకు ప్రత్యేకము లగు నాదర్శము లున్న వనియే గ్రహించినట్లు లేదు. కాని, వీరు భారతవీరుల సలహాల నంది భారతీయుల జీవితాదర్శముల కనుగుణ్యముగ వర్తించినయెడల సిద్ధింపఁగల మహాఫలములు భారతదేశమున పాశ్చాత్యాదర్శములను నెలకొలుపఁజూచుచు ప్రజల నెల్ల సహజలక్షణవిరహితులుగ చేయ నెంచుటవలన విపరీతము లైనవి. ఒక జాతియొక్క యాదర్శములును సాంప్రదాయములును ఆ జాతియొక్క మాతృభాషయందును దాని వ్యాకరణము నందును వాఙ్మయమునందును ఇమిడియుండును. వానికి ప్రబోధము కల్గించి యున్నతికి లేచ్చుటకు తగిన సాధనము లా భాషావాఙ్మయములే యగును. కావున, ఏ జాతివారికిని విజాతివారు గురువులుగ నుండఁజాలరు. ఒకవేళ నన్యజాతీయులు విద్యాశాఖయం దుద్యోగములు వహించినను, వారు సలహాదారులుగను ధర్మదర్శులుగను నుండి స్వజాతీయులచేత విద్యాబోధనకార్యమును నడుపవలయును. కేవలము వర్తకమునకై వచ్చి యా వర్తకమున కనుకూలముగ నొనర్చుటకే యీ దేశమును పాలింపఁబూనిన బ్రిటిషువారు దేశాభ్యుదయమును పూర్ణముగ చేకూర్పఁజాలరు. ఈ తత్త్వము నెఱింగియే విక్టోరియా రాణి దేశపాలనమును కంపెనీవారి చేతులలోనుండి తప్పించి రాజనీతిజ్ఞుల హస్తములం దిడినది. మఱియు, భారతీయులను బ్రిటిషు వారితో సమముగ చూచుచు, సమానౌన్నత్యమునకు తెచ్చెద నని వాగ్దానము చేసియున్నది.

కాని, భారతదేశమున విద్యాశాఖాధికారమును తమ హస్తముల నుంచుకొనిన విదేశీయులు సర్వము నాంగ్లభాషామూలమున నేర్ప నెంచి దేశభాషలను త్రొక్కింపఁజేసిరి. ఆ యత్నము విఫలమై దేశీయ యువకుల కెంతయు ననర్థదాయకముగ నున్న దని తెలియవచ్చినది. అయినను, దీనిని చక్కఁబఱచుటకు మార్గాంతరము దేశభాషాభివృద్ధి యని యొప్పుకొనకున్నారు. ఆధునికపద్ధతిని స్వదేశభాషలలో వ్రాయఁబడిన ప్రకృతిశాస్త్రములు వాణిజ్యశాస్త్రములు కార్మికకళలు లే వని బెదరించుచున్నారు. వానికి ప్రయోజనమును కల్పింపనిదే యవి నిర్మితములు గావు. ప్రయోజనము కనఁబడెనా యొక్క వత్సరములో దేశీయభాషాగ్రంథములతో భాండాగారములు నిండఁగలవు. గ్రహింపవలసిన జ్ఞాన మేదియో వివరింప నలవి గాక యా జ్ఞానమును దానికి కరండికవలె నున్న భాషను నొక్కుమ్మడిగ లోఁగొన నెంచు విద్యార్థులు ఫలములోని గుజ్జుకొఱకై తోల్లికను గూడ భుజించి భంగపడు మూఢజనులై పఱఁగుచున్నారు మఱియు, కొందఱు మన యాంగ్లేయుల పాలనమువలన విప్లవములనుండి రక్షణము పొందినాము గావున, వారి భాషమూలముననే జ్ఞానకలితులము గావలయు ననుచున్నారు. దైవఘటనమువలన తల్లి పాలు లేక యావుపాలచే ప్రతికిన శిశువు గోవుజాతిలో కలిసియుండఁగలఁడా? దిక్కు లేని సమయమున శరణ్య మైన గోవుం గూర్చి బాలుఁడు కృతజ్ఞుఁడుగ నుండఁగలఁడు; మఱి యా గోవును పూజింపఁగలఁడు. అటులే భారతీయులు బ్రిటిషువారికి కృతజ్ఞులై యుండఁగలరు గాని బ్రిటిషు వారుగ మాఱఁజాలరు. కొందఱు స్వప్రయత్నముచే భారతీయు లేమియు నొనర్పరా దనియు ఆంగ్లేయులే సర్వమును సమకూర్చి చల్లఁగ కాపాడఁగల రనియు వాదించుచున్నారు. ఈ విశ్వాసము భారతీయుల మానసక్షేత్రములను చక్రాతివలె నాక్రమించియున్నది. స్వజాత్యుద్ధరణమునకై యెట్టి ప్రయత్నములు చేయవలయు ననినను ఈ రాయి యడ్డముగ నున్నది. జ్ఞానాంకురమునకు వేరు పాఱు నవకాశము లేకున్నది. దైవఘటనమువలన నైరోపాయుద్ధ మను భూకంపము ఈ చక్రాతిని పగులఁగొట్టినది. యుద్ధావశ్యకతల ననుసరించి యూరపు దేశవాసులు భారతీయులను గూడ ప్రయోజకులుగ నాదరించుటచేత భారతజాత్యుద్ధరణాంకురమునకు అమృతబిందువులు లభించినవి. దాని వేళ్లు నిష్క్రియ యను చక్రాతి సందులనుండి మానసక్షేత్రముల లోనికి మార్గము గాంచినవి. స్వదేశారోగ్యమునకు నూతనోజ్జీవము కల్గినది. ఇఁక దీని యభివృద్ధి నెవరు నాఁపఁజాలరు; ఇంతవఱకును గాని నాఁపిన చక్రాయి శతధా భిన్న మైనది.

హఠాత్తుగ రేఁగిన యుద్ధఝంఝామారుతము సకలజాతిభూజములను అల్లల నాడించినది. ఆ మారుతమే బ్రిటీషుజాతిభూజశాఖలను భారతభూమి వైపునకు వంచినది. భారతజాత్యుద్ధరణోద్యమలత లా శాఖల నలముకొనినవి. ఒండొరుల విడిపించుకొను మార్గము లేదు. రెంటను అభివృద్ధి గాంచి అమితమ ఫలములను పడయఁగలవు. ఒండొరుల సువర్ణపత్రపుష్పఫలములచె రెండును శోభాయుతము లై వెలయఁగలవు. ఆంగ్లేయుల రాజనీతియు వాణిజ్యకౌశలమును సామ్రాజ్యనిర్మాణదక్షతయు భారతదేశమును క్షేమముగ వర్ధిలఁజేయును. భారతీయుల స్వార్థత్యాగమును పరోపకారాదర్శమును సర్వసౌభ్రాతృత్వమును ఆంగ్లసామ్రాజ్యమున స్థితి నిచ్చును అక్కఱ కలుగునప్పుడెల్ల భారతజాతి బ్రిటీషుసామ్రాజ్యమునకు మహాబలసత్త్వకోశాగారమై వెలయఁగలదు. ఇందున నుభయజాతులును ఆత్మీయలక్షణములతో నభ్యుదయము గాంచి పరిపూర్ణతను సాధింపవలెను.

కావున, భారతజాతి విద్యాపద్ధతి భారతీయుల చేతులలో భారతజాతీయసాంప్రదాయములతో భారతజాతీయాదర్శప్రకాశనమునకై పోషణ గాంచవలయును. తోఁటమాలీలవంటి గురువులు గావలయును. ప్రతిబాలుఁడును బాలికయు ఐదవ యేఁట విద్యాభ్యాసమునకై గురువున కప్పగింపఁబడినప్పుడే వారు భారతమాతృసేవ కర్పణ మైన ట్లెంచఁబడవలయును. గురువు తా నొక శిష్యుని చేర్చుకొనినప్పు డెల్ల అఖండభారతమాతృసేవాధురంధరునికి సుశిక్షను గఱపు పావనవిధిని తాను తలఁ దాల్చుచున్నట్లు గ్రహింపవలెను. పూర్వపు మహావీరులను శూరులను సూరులను మదిఁ దలఁచి వారి

యాశీర్వాదబలమును వారి యావేశమహిమను విద్యార్థులకు లభింపఁజేయుటకై ప్రాపుకొనవలెను. స్వదేశభూగోళశాస్త్రము స్వదేశ వీర చరిత్రము స్వదేశధర్మము సమస్తవిద్యలకును కేంద్రస్థానమై వెలయవలయును. స్వదేశభూగోళ మను క్షేత్రమును స్వదేశచారిత్ర మను నలవయు స్వదేశసాంప్రదాయ మను నీరును స్వదేశాభ్యుదయ మను సూర్యరశ్మియు స్వదేశాభిమాన మను పుష్పములును స్వదేశ సేవ యను ఫలములును గలిగి దేశీయవిద్యావల్లికామతల్లి వర్ధిల్లుఁగాక!

విద్యాభ్యాసము ప్రప్రథమము నుండియు దేశచరిత్రములను స్థలపురాణములను అనుసరించి యుండవలయును. ఇది భారతీయుల పూర్వాచారము. శిశువులను గూర్చి గానము చేయు జోలపాటలే మన కా మార్గమును విశదము చేయుచున్నవి. ఎన్నెన్నియో మహా వీరచరిత్రము లీ పాటలయం దిమిడియున్నవి. నామకరణమునసె పూర్వపూరపూజన మారంభ మగుచున్నది. జీవితమందు మన కే విషయమున దారి చూపవలసివచ్చినను, రామాయణమహాభారతకథ లాధారముగ నున్నవి. ప్రతిపట్టణమును ప్రతి పల్లెయు ప్రతిపర్వతమును ప్రతి గుట్టయు ప్రతిభూజమును ప్రతినదియు ప్రతి చెఱువును, ఇది యది యన నేల, భారతభూమియందలి ప్రత్యణువును ఏదో పావనకథ కాధారమై యున్నది. ఈ కథల ననుసరించితిమా పసితనము మొదలు సర్వకళాశాలనుండి భారతీయులు వెలువడువఱకును గావలయు ధర్మసూక్ష్మములును వాటి యున్నతవిద్యల కాధార మగు భూగోళ శాస్త్రిక చారిత్రక విద్యలకే గాక అర్థికశాస్త్రము ప్రకృతిశాస్త్రము మున్నగు సకలవిద్యలకును పునాదిగా నుండవలయు మానసికశిక్షణము కూడ లభింపఁగలదు. ఈ కథల ననుసరించియే తప్పక విద్యావ్యాపనము చేయవలయును. కొంత కాల మైన పిమ్మట విద్యాదృష్టిమండలము హెచ్చించి క్రమముగ నీ ప్రారంభ విద్య నాధారము చేసికొనియే జగము నంతటిని దృష్టిమండలములోనికి తేవచ్చును. ఈ విధానమునకు మాతృభాషాసాధనము తప్ప వేఱు మార్గము లేదు. ఈ విధానము తప్ప సమంజస మగు పద్ధతి లేదు. మన దేశభాష లగు హిందీ మరాటీ బంగాలి గుజరాతి మలయాళము తెలుఁగు అఱవము మొదలగు నన్నిభాషలును విశాలవాఙ్మయములతో చెన్నారుచున్నవి. జాతీయసాంప్రదాయములును ఆధ్యాత్మికజ్ఞానమును పౌరాణికగ్రంథజాలమును శాస్త్రములును అన్నియు ఆ భాష లన్నింటను గలవు. "ఏ యాంగ్లేయుఁడు మా నఖని బుద్ధి మాన్యతిగ ప్రసాదసిద్ధిని గాంచినవో మహాత్ములతపస్వులను మననము చేయఁగలిగినదో ఆ మనుష్యుల నన్వయము చేసిరో" ప్లేటో కాంటు మున్నగు తత్త్వవేత్తల గ్రంథములను పఠించినవారి మన్నన పడసినదో ఆ భూమి యేది యని నన్ను డుగుదురని, యుమ్మోటికని హిందూదేశమును జూపవలసియున్నాఁడ" నని మాక్సుముల్లరు మహాశయుఁడు వక్కాణించియున్నాఁడు. కావున, దేశీయభాషల సమగ్రతను గాని దేశీయపద్ధతుల యోగ్యతను గాని దేశీయుల సిఫారసును గాని నిరసించుచు పరోపజీవ్యాశానిస్పృహులై నవారు ఆత్మసంశయమును వీడి ఆత్మవిశ్వాసమును పెంపొందింపుకొనుచు, కావలసిన చోట్ల నెల్ల అన్యుల సాయమును పడసియైనను స్వయంకృషిచేత జాతీయవిద్యావిధానము ననుసరింతురుగాక! అచిరకాలముననే భారతీయులభ్యుదయమును గాంతురుగాక! ప్రతిభారతీయుఁడును జాతియందు తన స్థానము నర్హ్యలీల నలంకరించు నవకాశము గలవాఁడగును గాక! విద్యాలయము లెల్ల ఈరీతిని జాతీయవీరులకు సురక్షితసంగ్రహ భవనములై విలసిల్లుఁగాక! పూర్వపు మహాఋషిసంతతి కారణమగు గుణ్య మగు రూపాంతరములతో భారతమాత గర్భమున జనించి యా పూజ్యురాలిని ప్రపంచమందలి దేశములలో నగ్రగణ్యగ ప్రదర్శింపఁజాలునుగాక! భారతీయోద్ధరణమునకు భారతజాతీయవిద్యయే సుగమమార్గ మని యెల్లరు గ్రహింతురుగాక!

ఆంధ్రోద్యమము — మన నాయకులు

దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరి గారు

జాతియొక్క మతము క్షాత్రము ఔదార్యము ధర్మము పరాక్రమము పాండిత్యము శౌర్యము సాహసము నాగరికత మొదలగు సర్వగుణములును తన్నాయకునియందు మూర్తీభవించును. నాయకుల యుదారగుణములు జాత్యాదర్శమునందు ప్రతిఫలించి జాతిని తేజోవంతముగఁ జేసి జాతియందు నశించుచున్న యుత్తమగుణములను ప్రజ్వలింపఁజేయును. నాయకుఁడు క్షాత్రవంతుఁడైనచో జాతి క్షాత్రసంశోభితమై వాసిగాంచును. నాయకుని విజ్ఞానము జాతికి విజ్ఞానమును నాయకుని వితరణము జాతికి వితరణమును. ఇంత యేల, నాయకుని కే గుణము లుండునో ఆ గుణములు జాతికిఁ గూడ ప్రచండగతితో సంక్రమించి జాతిని తదుచిత స్థితికిఁ గొనివచ్చును. నెపోలియనుయొక్క యప్రతిహతక్షాత్రము ఫ్రెంచిజాతియందు మూర్తీభవించి సకలలోకభయంకరమై జగద్విఖ్యాతమై బహువ్యాప్తమైన సామ్రాజ్యనిర్మాణమునకు కారణమయినది. రాముని పితృభక్తి పాండవవీరశేఖరుల క్షాత్రము హరిశ్చంద్రుని సత్యనిరతి విక్రమార్కుని యౌదార్యము మొదలగు గుణములు భరతఖండమున తత్తదుచితసమయముల వ్యాపించి వివిధజాతులను వివిధవిశాలగుణసంశోభితములనుగాఁ జేసినవి. హరిశ్చంద్రుఁడు శ్రీరాముఁడు పరశురాముఁడు సీత మొదలగువారు ప్రాచీనార్యుల సత్య పితృవాత్సల్య క్షాత్ర పాతివ్రత్యము లను నుత్తమాదర్శముల మూర్తులు. మఱియు, ఆ గుణములను జాతియందు సర్వకాలము విజృంభింపఁజేయు శక్తి గల్గి రాత్రింబవళ్లు క్రొత్త క్రొత్త కాంతులతో ప్రకాశించు దీపములు, అసాధారణతేజోవంతములు నవర్ఘములు నగు మణులు. నాయకుని యున్నతస్థితియందు సంతసమును అనితరసాధారణగౌరవమందు గర్వమును కష్టస్థితియందు సానుతాపమును జాతికి సహజము. నాయకుఁడు జాతియొక్క యశేషవ్యక్తి దృక్ప్రచారపాత్రమగు కేంద్రీకృతస్థానము—జాతియొక్క యున్నతస్థితిని క్షాత్రమును జ్ఞానమును ఔదార్యమును మేధాశక్తిని సాహసమును, ఇంత యేల, సకలోత్తమగుణములను ప్రతిఫలించు బింబము— కాదు జాతియొక్క శిరస్సు.

అత్యంతదుర్ఘటసమస్యలు తటస్థించి క్షోభ పెట్టి చీకాకు పఱచినప్పుడును శత్రుపరంపరల ధాటికి తాళఁజాలక సుడివడినప్పుడును నిరంకుశప్రభువుల విపరీతదారుణకార్యపరంపరలచే నణఁగద్రొక్కఁబడి స్థిరధైర్యము గోల్పోయి నిరాధారమైనప్పుడును నీతి మతము ధర్మము విజ్ఞానము మొదలగునవి నశించి తీవ్రసంస్కరణ మవశ్యమైనప్పుడును జాతి బిక్కమొగముతో అసామాన్యగుణవిరాజితుఁడగు నాయకుని రక్షణకై నిరీక్షించుచుండును. అనితరసాధారణప్రజ్ఞతో తేజముతో ధైర్యముతో క్షాత్రముతో శాంతముతో స్థైర్యముతో గంభీరహృదయముతో ఆ దుర్భరకష్టపరంపరలను విషమసమస్యలను నాయకుఁడు మార్కొని జాతి నుద్ధరింప యావచ్ఛక్తిని వినియోగింప సంసిద్ధుఁడై విజయముతోఁ గూడ దేశోద్ధరణమునో లేక పరాజయముతో నాశనమునో పొందవలెను. హిందూదేశమును తురుష్కుల బాఱిఁ బడకుండ చేయనెంచి పరాజితుఁడై పృథ్వీరాజు క్షాత్రధర్మోచితముగ యుద్ధరంగమున శత్రువులతో పోరి చచ్చుట ఇందునకు హిందూదేశచరిత్రమునందు ప్రత్యక్షముగా కన్పట్టు ప్రమాణము.


సుప్రసిద్ధాంధ్రరాష్ట్రమునందు పూర్వకాలమున ధీరులై విఖ్యాతిం జెందిన యుత్తమనాయకులు పెక్కురు గలరు. వారి యుదారగుణములు భావములు వాక్కులు తేజోవంతము లగు చేతలు కాలవశమున చీఁకటియందు నిద్రించుచున్న యాంధ్రప్రపంచమునందు ప్రకాశకాభావముచే మినుకుమినుకు మనుచు నస్పష్టమనోహరకాంతిబీజములను వెదచల్లుచు వెలయుచున్నవి. తదీయ మనోహరకాంతులను నేత్రోత్సవముగా క్రోలి ప్రపంచయాత్రయందు నూత్నతేజముతో జవసత్త్వములతో పందెమువైచి పర్వెత్తి తన యనన్యసామాన్య మగు ప్రాచీనవైభవమును ఉన్నతస్థితిని పొంది ప్రపంచమునకు మిఱుమిట్లు గొల్పుటకు మాఱుగా మత్తుగొని యఱవిచ్చిన కండ్లతో నిప్పుడిప్పు డుదయించిన — ఉదయించుచున్న — స్వాత్మశక్తి తేజమును చూచుట కాంధ్రజాతి భయపడుచున్నది. మహాయోధాగ్రేసరుని ఆంధ్రజాతీయక్షాత్రమూర్తిని అసాధారణప్రతాపమార్తాండుని వితరణగుణనిధిని అనన్యసామాన్యవివిధగుణవిశిష్టుని ఉదారుని సాహసైకధనుని పుంజీభూతాంధ్రగుణరాశిని కృష్ణదేవరాయసామ్రాట్టు నవలోకింపుఁడు! అతఁడు అంగ వంగ కళింగ పాంచాల మహారాష్ట్రాది హిందూదేశస్థ వివిధరాష్ట్రములను మహమ్మదీయ మతముచేతను మహమ్మదీయ నాగరికతచేతను ఆచారాదులచేతను సమ్మోహితములై యాత్మవ్యక్తిత్వమును గోలుపోవుచున్నప్పుడు చెలియలికట్టయై నిల్చి తన సామ్రాజ్యమున కా వాసన సోఁకకుండఁ జేయుటయే గాక వివిధరాష్ట్రములను కుక్షింభూతశోభచే చెన్నుమాసియుండ విజయనగరసామ్రాజ్యహిమాంశుని కాత్మీయశోభాయమానప్రతిభచే షోడశకళాపరిపూర్ణస్థితి నొసంగి భారతదేశాంతరిక్షమునం దా బింబము నన్యదుర్లభప్రభాపటలముతో ప్రకాశింపఁజేసిన ప్రభారాశి; అనితరసాధారణశక్తితో అవిదితపరాజయముతో శత్రుమండలములను దహించి యాంధ్రక్షాత్రమును పరిపూర్ణస్థితికిఁ దెచ్చిన వీరవరుఁడు, ధీరవరుఁడు. ముక్కు మూసి జపించు విద్యా


రణ్యమెక్కడ! సుప్రసిద్ధవిజయనగరనిర్మాణ మెక్కడ! నాడుం డా ప్రదేశము భయంకరసాంద్రారణ్యములచే నగమ్యముగా నున్నది. ఎక్కడ చూచినను మత్తేభఘీంకృతులు శార్దూలనినదములు నక్క ఊళలు క్రూరమృగసంచయనివాసములు పొదలు భయంకరగుహలు కాంతారములు మహావృక్షములు గుట్టలు చెట్లు దిబ్బలు. కాని, నిరంతరపరిశ్రమకును చేంద్రకృతప్రయత్నమునకును పట్టుదలకును సాధ్యము గాని దేది గలదు? ఇప్పు డా భయంకర శార్దూలనినదముల స్థానమును మధురమృదంగనాదము లలంకరించినవి. ఆ యాకాశవిడంబితుంగవృక్షసంతతులు వివిధసౌఖ్యనిలయము లగు సౌధపరంపర లైనవి. క్రూరమృగసంతానభయంకరము లయిన యా కాననములు విలాససంచలన్మృగసంశోభితారామములుగ పరిణమించినవి. కాంతారములు రాజమార్గములుగను ఆ వికృతములగు బయళ్లు మనోహరపుష్పవాటికాసమేతము లయిన కాసారములుగను మారినవి. రాజకీయవిప్లవములు సంభవించినప్పుడును ధర్మవిలోపము మతిసాంకర్యము మొదలగు దుష్కరసమస్య లెదుర్కొనినప్పుడును ప్రబల శత్రువిజృంభణము కల్గినప్పుడును నిరంకుశప్రభువుల క్రూరకర్మముల చేతను పాపకృత్యములచేతను అణగద్రొక్కబడి జాతి విషమ స్థితియం దున్నప్పుడును సాహసముతో రంగస్థల మవతరించి యాత్మలాభములను వర్జించి యవశ్య మైన సర్వస్వమును ప్రాణములను గూడ నర్పింప సంసిద్ధులై నాయకత్వము వహించి జాతి నుద్ధరించినట్టియు అట్టి పవిత్రకార్యప్రయత్నములం దాత్మబలిని చేసినట్టియు మహాధీరవరులు ఆంధ్రదేశచరిత్రమునందు పెక్కురు గలరు. పాపరాయాది బొబ్బిలివీరులు యుగంధరమంత్రి ప్రతాపరుద్రుడు మొదలగువా రట్టి మహామహులలో కొందఱు.

ఆంధ్రజాతి కిప్పుడు విషమసమయము సంప్రాప్త మైనది. పూర్వౌన్నత్యము వైభవము నశించినది. విజయనగరసామ్రాజ్యమునాటి విక్రమము ఓరుగంటిసామ్రాజ్యకాలమునాటి యున్నతస్థితి పల్నాటి వీరుల కాలమునాటి క్షాత్రము నే డాంధ్రజాతియందు కన్పట్టవు. విక్రమము శౌర్యము ధైర్యము సాహసము మొదలగు గుణరత్నములు తొలగినవి. గాఢాజ్ఞానతిమిరము విస్తరింప, ఆంధ్రజాతి కాలక్రమమున దన తొల్లిటి యున్నతగౌరవమును భారతజాతులందు తనకుం గల స్థితిని విధిని సర్వమును మఱచినది. నిస్సహాయయైన యాంధ్రజాతి యపారధనసంచయములు రిక్తములవలె క్రోలి వేయబడినవి. అవిద్య అవిశ్వాసము పిఱికితనము భయము అసహాయత్వము మొదలగు చరమావస్థాసూచకము లగు గుణములతో ఆంధ్రజాతి యాత్మవ్యక్తిత్వమును గూడ మఱచి బానిసయై బానిసల కుచిత మగు దైన్యముతో జీవచ్ఛవమై చిరకాలసమాగతనిద్రావస్థ యందు నామరూపములు పోయి యపార్థమరణము పొందు దశ యాసన్నమగుచుండ, దైవిక మగు నొక యుత్తేజమును ప్రబోధమును కల్గినవి. ఆ కల్మియే యాంధ్రోద్యమము. తత్ఫలితముగ దేశమున దీర్ఘనిద్రోద్బోధమునకు తగిన కలవరము జనించినది. ప్రాచీనసమున్నతవైభవము నందు దృష్టి ప్రసరించినది. ప్రస్తుతస్థితి గోచరించినది. విస్మయము సంతోషము సిగ్గు కల్గి జాతియందు నూత్నసంచలనము కావించినవి. అసంతృప్తి జనించినది. ఆంధ్రజాతికి సహజములై దీర్ఘకాలమునుండి నిద్రించియున్న యాత్మగౌరవాకాంక్ష యౌదార్యము మొదలగు సు[illegible]మగుణములు భావస్ఫురితు లగు నాంధ్రులం దైంద్రజాలికశక్తిచే బల మెక్కపరి విజృంభించినవి. కాని, జాతి నెదుర్కొనిన సమస్య గు[illegible]గము. జాతియందలి సకలలోపములను పోగొట్టుకొనుట యొక్కటే సాధన మని తెలిసినది. అది ప్రత్యేకవ్యక్తిత్వము. తదావశ్యకత బోధపడిన కొలంది జాతియందు సంచలనసంక్షోభములు గాఢములును గాఢతరములును గాఢతమములు నైనవి. అనుచితవివిధజాతిసంయోగము — అర్ధనారీశ్వరత్వము — జాత్యభివృద్ధి కాటంక మని వెల్లడి యైనది. ఇట్టి యసహాయస్థితియందు ఆంధ్రజాతి దీనవదనయై ఖిన్నయై సంచలితహృదయయై విశ్వాసముతో వాత్సల్యముతో నాయకుల ముఖకమలములను సముద్ధరణమునకై విలోకించుచున్నది.


ప్రస్తుతాంధ్రనాయకుల జాతీయోద్ధరణపద్ధతులు దురవగాహములు. వీరి జాత్యుద్బోధనపద్ధతి యశాస్త్రీయమై యసామర్థ్యప్ర[illegible]కమై యున్నది. "తిరిగె మెత్తుడు, తిరిగె మెత్తుడు!" — ఇదియే యాంధ్రనాయకుల గంభీరనిస్వనము. వీరి ధర్మసూత్రముల ప్రకారము జాత్యభివృద్ధి జాతియొక్క క్రమకార్యనిర్వహణము [illegible] కృతప్రయత్నము ఆత్మబలము ఆత్మవిశ్వాసము జాతీయాగ్రహము [illegible] లగు నాత్మాభివృద్ధికరము లైన కార్యములమీద నాధారపడియుండ లేదు. అనగా, స్వపరిపాలనము ఆంధ్రరాష్ట్రము ఆంధ్రవిశ్వవిద్యాలయము మొదలగునవి యెల్ల మంత్రములకు రాలిపడు చింతకాయలు; మఱి, యాత్మబలప్రదర్శనమువలనను క్రమముగ హెచ్చుచున్న యాత్మవిశ్వాసాత్మసమర్పణములవలనను తమంతట తాము [illegible] వచ్చితీరవలసిన ప్రయత్నైకలభ్యము లగు వస్తువులు కావు. నింద్యమై దోషభూయిష్ఠమై పరిహాసపాత్రమై ఆత్మబలమునకును ఆత్మవిశ్వాసమునకును ఆత్మగౌరవమునకును వేరుపురుగు వంటి [illegible] సంహారకమై నీచమై ప్రాజ్ఞలోకగర్హితమై యశాస్త్రీయమై మాంద్యజనకమై హానికర మైన "తిరిగె మెత్తుడు"ను మన నాయకులు జాతికి బోధించుచున్నారు. వీరిచే నడుపబడు మండలసభలకును జాతీయసభలకును రాజధానిసభలకును జిల్లాసభలకును "తిరిగె మెత్తుడు" వేదవాక్యమును ఉపనిషద్వాక్యమును గీతావాక్యమును కాదు, ఈశ్వరసందేశముగ పరిణమించినది. మన సభల యంతరార్థమేమి? "ప్రార్థింపుడు, ప్రార్థింపుడు; మీకు లభ్య మగును." — ఈ "ఇన్నాళ్ల ముచ్చట్ల" యథార్థ మగు వర్ణ మిది. "స్వరాజ్యము"ను "స్థానికస్వపరిపాలనము"ను స్వర్గలోకమునుండి గొడుగిన వరములు. ఉపమం కాఫీ లడ్డు మొదలగు వివిధభక్ష్యములతో నొక వింత మాదిరి "తిండెక్కడుపవాసముల"ను సభల పేరిట సంవత్సరమున కొకసారి కావించి యీశ్వరారాధనము చేసినచో నవి దైవకృప కల్గినప్పుడు తమంతట తామె యూడిపడును. ఇదియే మన నాయకుల పవిత్రాదర్శము.

"తత్త్వ మసి" అని యుపనిషత్తులు ప్రపంచ మెల్ల మార్మ్రో


N.GOPAUL




GENERAL GROUP PHOTO WITH THE PRINCE OF VIZIANAGRAM
TAKEN ON THE OCCASSION OF HIS MARRIAGE



శ్రీ విజయనగరము మహారాజుగారి కొమారుని పెండ్లి సమయమున తీయఁబడిన ఛాయాపటము

GROUP PHOTO OF THE ROYAL FAMILY OF THE MAHARAJAH OF VIZIANAGRAM



విజయనగరము మహారాజుగారి కుటుంబపు ఛాయాపటము

Dr U RAMA ROW



డాక్టరు యు. రామారావు గారు

D. B. V. NAGAMAYYA GARU B. A.




డి. వి. వి. నాగమయ్య గారు, బి. ఎ.

Mr B. SUNDARA GOPALA ROW



[illegible] సుందరగోపాలరావు గారు

S. A. M. C. TURNAMENTS, ELLORE, TENNIS CUPS.



ఎస్. ఎ. ఎమ్. సి. వ్యాయామక్రీడాసంఘము, ఏలూరు, రజితపాత్రములు

Mr G. LAKSHMI NARASIMHAM PANTULU



గంటి లక్ష్మీనరసింహముపంతులు గారు

Mr. DANDAPANI PANTULU



దండపాణిపంతులు గారు

Mr SANKARAIAH NAIDU



శంకరయ్యనాయుడు గారు

Mr. Y. LAKSHMIKANTHA KAVI



యాదగిరి లక్ష్మీకాంతకవి గారు

కర్ణుఁడు ఏ శక్తిచే నర్జును నిర్జించెద నని తలంచియుండెనో ఆ శక్తిని మాయాయుద్ధ మొనరించు ఘటోత్కచునిపై దుర్యోధన ప్రార్థితుఁడై ప్రయోగించి వానిని సంహరించి తన స్వామిభక్తిని వెల్లడించెను. తన శక్తిని గోలుపోయియు నర్జును నెదిరింప యత్నించుటచే తన ధైర్యసాహసములు వెల్లడి చేసెను. కర్ణుం డీ శక్తిని గోలుపోవ కృష్ణుఁడు సంతసించి యర్జునుతో

వ. "మీ తండ్రి యిట్లు సేయఁడేని వాని కెదు రెవ్వరు? కవచకుండలవిహీనుండై మానవసామాన్యంబు నొందుటను శక్రదత్తసాధనంబు లేమింజేసియు ఇంక నీకు గెలువవచ్చు."

అనియు, అర్జునుమీఁద నా శక్తి ప్రయోగింపమికి కారణమును సాత్యకితో

తే. "వానివా రెల్ల నీ పని వాని కెపుడు
గఱపుదురు వాఁడుఁ బూన్కి మైఁ గడఁగి వచ్చు
దాఁకుదల నేను వార లందఱును మఱచు
నట్లు సేయుదు నరునకు నై కుమార!"

అనియు చెప్పెను. ఇట్లు పలుకుటకంటె కర్ణుని పరాక్రమమును గూర్చి వేఱుగా పొగడవలయునా?

శల్యసారథ్యం బొకటి యితని యోటమికి కారణం బయ్యె. వెలుగే చేను మేసిన దను చందంబున శల్యుఁడు ధర్మరాజాదులకు మేలు సేయఁదలంచి రథికుఁ డగు కర్ణుని పరాక్రమమును తెగడియు కర్ణునికి జయ మాపాదించుచుండెడి స్థలములనుండి రథమును మగలించియు కర్ణుని పరాజయమునకు కారణభూతుఁ డయ్యెను. శక్తి గోలుపోయియు శల్యునిచే నిరసింపఁబడియు వానిని సరకుగొనక ధీరోదాత్తుఁ డగు కర్ణుఁడు

చ. "కనుఁగొను మిప్పు డేను మురఘస్మరుఁ బార్థుని భీమసేనునిన్
దునిమెద నస్త్రసంపదయు దోర్విభవంబును శౌర్యసారమున్
జనులకు నెల్లఁ దెల్లముగ నా దగు పూనిక పార మొద్దు మే
దినిఁ గురునాథుఁ డొక్కఁడ యతిస్థిరసౌఖ్యత నేలునట్లుగన్."

అని పాండవులపై భార్గవాస్త్రము ప్రయోగించి వారి సైన్యములను మలమల మాడ్చి వారికి భయము కలిగించెను. అర్జునుండు వాని ప్రతాపమునకు భయపడి కృష్ణునితో

తే. "పట్టపగలింటి సూర్యుని పగిదిఁ గర్ణుఁ
డుగ్రమూర్తియై వెలుఁగుచునున్న వాఁడు
మన రథం బిప్డు మాధవా మరలనిమ్ము
బ్రతికియుండిన శుభములు పడయవచ్చు."

ఆ దీనవాక్కులు పల్కెను గాని కర్ణుఁ డట్లు యుద్ధమునకు వెనుదీయ లేఁడు. అప్పటికి కృష్ణుఁ డరదమును మరలించి కర్ణుఁ డలసియున్న సమయమున నర్జునుని కనేకమాయోపాయములచే పౌరుషము కల్గించి అతనిని కర్ణుపై నెదుర్కొనఁ జేసెను.

ఈ ద్వంద్వయుద్ధమున కర్ణుఁడు చూపిన పరాక్రమమును పొగడ నలవి కాదు. ఇందు కృష్ణుని సాహాయ్యమున నర్జునుఁడు జయ మొందె నని చెప్పుట సాహసము కానేరదు. కర్ణునిచే ప్రయోగింపఁబడిన సర్పముఖశరము అర్జునునకు తగులకుండ కృష్ణుఁడు రథమును క్రిందికి నూకెను; కర్ణుని రథము క్రుంగు సమయమున రథస్థుఁ డగు నర్జునుచే భూమిష్ఠుఁ డగు కర్ణుని నధర్మముగ చంపించెను. ఇట్టి కార్యములవలన కర్ణుని కేమి కొఱంత వచ్చును? కర్ణుని క్రుంగింప శల్యుని ధర్మజుఁడు కోరుట శల్యుఁ డట్లొనర్చుట అర్జునునకు కృష్ణుఁ డనేకసందర్భముల సాయపడుట దేవేంద్రుఁడు కుండలములు గొనుట మున్నగునవి ధర్మజు నధర్మమును శల్యుని యనౌచిత్యమును కృష్ణుని పక్షపాతగుణంబును దేవేంద్రుని మోసమును వెల్లడించుటయే కాక, కర్ణుని కపటజయమువలన కలిగిన యవమానము లేకుండ అతని కీర్తిని ద్విగుణీకృతంబుగ ప్రకాశింపఁజేయుచున్నవి.

యుద్ధమం దొక వీరుఁడు ఖడ్గముచే నింకొక వీరుని చంపి జయ మొందునపు డా జయము ఖడ్గమునకుఁ గాక వీరునే పొందు నట్లు కృష్ణుఁ డను వీరుఁ డర్జునుఁ డను ఖడ్గముచే కర్ణుని చంపి జయ మొందుటచే ఆ జయము కృష్ణునే పొందును గాని యర్జును నెంతమాత్రము పొందదు. ఇందువలన కర్ణుఁడు దైవోపహతుఁ డయిన వాఁడు. కాకపోయిన, ఈ యర్జునుఁడే కృష్ణుని నిర్యాణానంతరము బోయలచే జయింపఁబడి యాదవస్త్రీల రక్షింపలేకపోవుట యేమి? ఈ యుద్ధమందు తా మధర్మముగ జయ మొందితి మని ధర్మరాజాదు లెఱుంగుదురు. వా రందులకు వగచుచుండ, కృష్ణుఁడు "కర్ణాదుల జయించుట యరిది గావున నేను బహువిధోపాయములు పన్ని యిట్లు తీర్చితిని గాక యత్తీవ్రపరాక్రము లలతులఁ బోదురే?" అని వారి నూఱడించెను.

కర్ణుని పరాక్రమము ననేకపర్యాయములు కురువృద్ధగు భీష్ముండు నిరసించుటయు వాని నర్ధరథునిఁగ పలుకుటయు చూచి కాఁబోలు జనములు కర్ణుని నిరసించెదరు. ప్రజ్ఞలు పలికిన యుత్తరుఁడు మహారథుఁ డనియు కర్ణుఁ డర్ధరథుఁ డనియు పలుకుటకు భీష్ముఁ డంత వెఱ్ఱివాఁడు కాఁడు. సంధి కాకుండఁ జేయుటకు కర్ణుఁడే మూల మని తలంచి కర్ణు నట్లు నిరసించెఁ గాని దుర్యోధనుఁడు సంధి కొడంబడఁ డని భీష్ముఁ డట్లు పలికెను. కాకుండిన, యుద్ధ మొనర్చుటకు సెల వుసఁగు మని యంపశయ్యపై నున్న భీష్ముని కర్ణుఁ డడుగ, భీష్ముఁడు


క. నీ వెసఁ గోపింతు వెకుల
భేదము గాఁ బలుకుటయును బిడ్డలఁ జెఱుపన
గా దని కినియుదు లే దన
రాఁదలఁతును నిన్ను నిష్ఠురంపుఁబలుకులన్."

అది శిక్ష గాని కోపంబు కాదు.

క."నీ యుదయము దైవికగ
ర్భాయత్తము నీకు మర్త్యు లసదృశులు..."

అని కర్ణునిఁ గూర్చి పలికెను. మఱియు ఘోషయాత్రలో కర్ణుఁడు గంధర్వుల కోడుటకును పార్థుఁడు వారి నోడించుటకును దేవేంద్రుఁడే కారణమయి యుండవచ్చును. ద్రౌపదీస్వయంవరమున కర్ణుఁడు వి ల్లెక్కిడి కొట్ట నుద్యమింప ద్రౌపది గట్టిగా "నాహం వరయామి సూతం" అని పలుక, కర్ణుఁ డసమర్థుఁడు కాలేదు. ఈ కారణములచే కర్ణుఁడు మహాపరాక్రమశాలి యనియు ధైర్యసాహసములు కలవాఁ డనియు నొక్కి చెప్పవచ్చును. ఇంతకును భారతకవియు పాండవపక్షమే యవలంబింపవలసివచ్చెను. పాండవసంతతి వాఁ డగు జనమేజయునకు వైశంపాయనుఁ డీ కథ చెప్పుటచే నిట్లు పాండవపరాక్రమవర్ణనంబును కౌరవపరాక్రమనిరసనంబును కలిగిన దని చెప్పవచ్చును.

VIDYA VINODINI SABHA, PEDDAPUR



విద్యావినోదినీసభ, పెద్దాపురము

SARASVATI NIKETAN, GUNTUR




సరస్వతీనికేతనము, గుంటూరు

THE PANCHAMA CONFERENCE, BEZWADA



బెజవాడ పంచమ మహాసభ

GENERAL VIEW OF THE I. D. F BARRACKS



హిందూదేశ రక్షక దళపు [illegible] గృహములు

Mr M. V. BHAGYA REDDY VARMA



ఎం. వి. భాగ్యరెడ్డివర్మ గారు

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్, 192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ

(33)

చాటుపద్యమణిమంజరి.

శ్రీవేటూరి. ప్రభాకరశాస్త్రిచే సమకూర్పబడినది. ఇట్టిది ప్రాచీనాద్భుత చాటుపద్యములమాలికాహారము. కథా వృత్తాంతములు చక్కగా వ్రాయబడినవి. నిరుత్సాహులకు హాస్యయుక్తి చమత్కారగర్భితములయిన చాటుధారలు, ఒక్కొక్క పద్యము ఉత్కృష్టము!! శ్రీకృష్ణదేవరాయలు కాలమునకు ముందటివారు మొదలుగు వారి సంబంధములు కలవు. మొదటికూర్పు ప్రతులన్నియు అమ్ముడైపోయినందున ఇంకను అనేక నూతన పద్యములను, 750 క్రొత్తపద్యములఁ జేర్చి పునర్ముద్రణము చేసినారము. ప్రతి 1-కి రూ. 1-4-0.

సీతారామాంజనేయ సంవాదము, సటీక.

అనేక నూతనపద్యములఁ జేర్చి చిన్నదైనను చక్కఁగ ముద్రించినారము. ఇదివరకు ప్రకటింపఁబడిన గ్రంథములకన్న ఈకూర్పు బాగుగనున్నదని గ్రంథము చూచువారికి తెలియక పోదు. టీక మిక్కిలి విపులము.

పతికలో కవిచరిత్రకూడ విపులముగ వ్రాయఁబడి యున్నది. సాధారణప్రతి 1-కి రూ. 1-12-0; మేలుప్రతి 1-కి రూ. 3-0-0.

పెద్దబాలశిక్ష.

చక్కఁగ పరిష్కరింపబడిన అనేక నూతనవిషయములు, భూగోళ చరిత్రాంశములు. పటములఁ జేర్చి మంచి కాగితములపై పెద్దక్షరములతోఁ జక్కఁగ ముద్రించియున్నాము. సాధారణప్రతి 1-కి రూ. 0-8-0; మేలుప్రతి 1-కి రూ. 0-12-0.

ప్రాచీన దేశచరిత్రలు.

ఇది శ్రీ ప. శ్రీనివాసరావు బి. ఏ. గారిచే విరచితము. ఇందు మానవులకై శవదశ, ఈజిప్టు, బేబిలోనియా, అసీరియా కాల్డియా, పర్షియా, ఫినీషియా, హీబ్రూ, కార్థేజ్, గ్రీస్, పార్థియా, రోమ్, ఇండియా, చీనా దేశచరిత్రలు పటములతోఁ జక్కఁగ వ్రాయఁబడియున్నవి. ప్రతి 1-కిరూ. 1-12-0.

చిత్రలేఖనము.

అభ్యాసకులకు మిక్కిలి యుపయోగకరము. ఆంధ్రమున నిట్టిగ్రంథ మిదివఱకు ముద్రితమైయుండలేదు. దీనిని సొంతముగ చదువువారికి చిత్రలేఖనమునందభిరుచి కలుగుట నిశ్చయము. ప్రతిమలనేకము లిందు గలవు. ప్రతి 1-కి రూ. 1-4-0.

శ్రీవివేకానందవిజయము.

ఇందు శ్రీ స్వామివారి జీవితము, ఉపన్యాసములు, జాబులు విపులముగ వ్రాసి ప్రకటించినారము. ప్రతి 1-కి రూ. 1-12-0

భోజకాళిదాసకథలు.

ఇందనేక చిత్రకథలు చరిత్రలు, చాటుశ్లోకములు గలవు. శైలి మిక్కిలి సరళము. ప్రతి 1-కి రూ. 0-12-0.

శ్రీమహాభక్తవిజయము.

ఇదివఱకు మన ఆంధ్రభాషలో సర్వాంగ సుందరమైన భక్తవిజయము ప్రకటింపబడియుండలేదు. శ్రీపాద. సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే వ్రాయించి ఈమహాభక్త విజయమును ప్రకటించుచున్నారము. శ్రీశాస్త్రిగారి మృదుమధురమగు శైలి, ముద్దులు మూటగట్టుపదరచన, మనోహరమగు వర్ణనాశక్తియు ఆంధ్రదేశీయులకు తెలియనివిగావు.

వెల ప్రతి 1-కి రూ 4-0-0

భారతరమణీమణులు.

ఇది శ్రీశ్రీపాద. సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే వ్రాయబడినది. స్త్రీవిద్యనాదరించువారెల్లరును గౌరవింపదగిన గ్రంథము. ఇందు సావిత్రి, శకుంతల, దమయంతి, మీరాబాయి, చంద్రమతి, దుర్గావతి, లోపాముద్ర, అనసూయాదేవి, అరుంధతి, మీరాబాయి, సంధ్యావళి, కర్మబాయి, సుముఖి, సురభి, అసామాన్య మున్నగు స్త్రీరత్నముల చారిత్రములు చక్కఁగ వర్ణింపబడి యున్నవి. ప్రతి 1-కి రూ 0-12-0.

భగవద్గీతారహస్యము అను కర్మయోగశాస్త్రము

శ్రీయుత బాలగంగాధర తిలకుగారిది.

బ్రహ్మశ్రీ, నోరి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే పరివర్తనము.

గీతార్థబోధకమగు నిట్టి గ్రంథ మెన్వరు నెక్కడఁ గనియుండరు. సులభశైలిని వెలిగింపఁబడినది. ఎల్లరకుఁ బఠనీయమయిన గ్రంథము. 1918 సం॥ ఆగస్టు నెలలో వెలువడును. త్వరపడుఁడు!!! ప్రతి 1-కి రూ. 3-0-0.

బ్రహ్మసూత్రములు, సాంధ్రతాత్పర్య వివరణము, సులభశైలి	రు 4-0-0
పాకశాస్త్రము	1-4-0
ఆకాశవిమానములు	0-8-0
ఆంధ్రభారతము, 18 పర్వములు, 3 సంపుటములు	12-8-0

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

(33)

విక్రయమునకు సిద్ధమైన నవలలు.

		రూ.	అ.
దుర్గేశనందిని	1-కి రూ	0	12
గోపికారాణి	,,	0	12
అస్తమయము	,,	1	8
వీరబాల	,,	0	8
విజ్జలజీవి	,,	1	2
సాంఘిక దౌర్జన్యము		0	14
దిలారామ	,,	1	4
సీతారామము	,,	1	2
వంగదేశ కవిసార్వభౌముడగు శ్రీ రవీంద్రనాథ ఠాకూర్ గారి రాజర్షి, నవల	,,	0	14
ఆంధ్రరాష్ట్రము, శ్రీ భోగరాజు. నారాయణ మూర్తిగారిది		0	14
లాలాబాయి	,,	0	8

శ్రీ తులసీదాసు

రామాయణము

ఆంధ్ర వచనము.

శ్రీపసుమర్తి శ్రీనివాసరావు, బి. ఏ., గారిచే పరివర్తనము.

ఈగ్రంథము ఉత్తర హిందూస్థానములో మహా విఖ్యాతిఁగాంచిన శ్రీతులసీ దాసనెడి మహాత్మునిచే హిందీభాషలో భక్తి రసభరిత ముగ రచింపఁబడినది. ఇది సమస్తకావ్యగుణ ముల కాకరమై విషయమునుబట్టి సర్వోపనిష త్సారమనఁ దగియున్నది. ఈగ్రంథము నొక్కసారి వినినను ఎట్టి యక్షర శూన్యున కైనను ఎట్టి శుష్కహృదయునకైనను భక్తి రసముపుట్టి పొంగి పొరలి ప్రవహించునని చెప్పుట యతిశయోక్తిగాదు. ఇట్టి గ్రంథము మన తెనుఁగు భాషలో లేకుండుట యవమానకరమని తలఁచి ప్రకృతము తెలుఁగు భాషలో మృదు మధురశైలిని మూలగ్రంథ ములోని భావము లేవియు విడనాడక వ్రాయ బడినది. అచ్చటచ్చట పాఠకమహాశయుల హృదయునకై మూలగ్రంథములోనిచౌపాయు, సారథా, ఛాంద్ అను మనోహర గీతములు గూడఁ బొందుపఱుపఁ బడియున్నవి. ఈగ్రంథము సుమారు 1500 పుటలకు దగ్గనిదియు, ప్రతిపద భక్తి రసాలంకృతమును, సర్వమత శ్లాఘా పాత్రమును అయియుండును.

		రూ.	అ.
బాలకాండము	1-కి	1	8

విక్రయమునకు సిద్ధముగానున్న

సంస్కృత గ్రంధములు

		రూ.	అ.
ఋగ్వేద దేవతార్చన, బ్రహ్మయజ్ఞము		0	2
యజ్ఞోపధారణ విధి		0	1
గీతగోవిందము, (అష్టపదులు) సాంధ్ర టీకాతాత్పర్య వివరణము		1	4
శ్రీకృష్ణలీలాతరంగిణి ఆంధ్రతాత్పర్యము		1	4
శివగీత, సాంధ్ర తాత్పర్యము		0	10
ధనంజయనిఘంటువు, ఆంధ్ర తాత్పర్యము క్రమణికలతో		0	12
ఋగ్వేద పూర్వప్రయోగాదర్శము, సస్వరము		2	0
(నాగరి) సంస్కృత బాలశిక్ష		0	3
,, శబ్దమంజరి		0	3
ఆంధ్ర ద్రవిడ బాలశిక్ష		0	3
శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయ విశిష్టము, చిన్నసైజు, 2 సంపుటములు		12	0
భేషజకల్పము, సాంధ్రతాత్పర్యము		0	6
వైద్యశతశ్లోకి	,,	0	6
రాజమార్తాండము	,,	0	10
సుశ్రుత శారీరము	,,	2	0
రావణ కుమారతంత్రము, సాంధ్ర తాత్పర్యము	,,	0	6
చక్రదత్త	,,	3	12
గదనిగ్రహము	,,	2	8
శార్ఙ్గధర సంహిత	,,	3	12
శార్ఙ్గధర త్రిశతి	,,	0	8
కాలజ్ఞానము	,,	0	4
అజీర్ణమంజరి	,,	0	4

ఆంధ్ర గ్రంధములు

		రూ.	అ.
గోపీనాథ రామాయణము, సంస్కృతమునకు సరియైన తర్జుమా, కవనము మిక్కిలి సొంపు, పీఠిక అతి విపులము, 2 సంపుటములు		5	8
మార్కండేయ పురాణము		1	12
సర్వమత ఆంధ్రనాయక శతకము		0	8
కాంతాలలామ శతకము		0	4
విదురనీతి, సటిప్పణము		0	4
హరిశ్చంద్ర నలోపాఖ్యానము, సటీక		2	8
కాశీఖండము, శ్రీనాథకృతము		1	12
హరవిలాసము	,,	0	12
నిరంకుశోపాఖ్యానము		0	6
కవికర్ణరసాయనము		1	8
జగన్నాథశతకము		0	2
చిత్రభోగశతకము, తాత్పర్యము		0	3
భద్రాద్రి రామశతకము		0	2
ప్రసన్నరాఘవశతకము		0	2
తెలుఁగు సమాసములు		0	2
నలచరిత్ర, ద్విపద		0	14
వెంకయ్యవ్యాకరణము		0	3
మర్యాద రామన్నకథలు		0	2
వైరాగ్యులకథలు		0	4
భోజుని కథలు		0	8
నలుగురు మంత్రుల కథలు		0	4
అయిదుగురు దొంగల కథ		0	4
సత్యసేనవిజయము		0	4
రేమక్క పగటిమక్క కథలు		0	2
పరమానంద శిష్యుల కథలు		0	3
తెనాలి రామలింగని కథలు		0	4
అరేబియన్ నైట్సు కథలు		1	4
బేతాళుని కథలు, పదకొండ్రపతి		0	6
మదనకామరాజుకథలు		0	14
విక్రమార్కునికథలు		0	6
షేక్స్పియర్ నాటకకథలు		1	8
ప్రపంచ వినోద కథలు		0	12
తాతాచార్యులకథలు		0	6
వాసుదేవమననము, వచనము		0	14
నీలగిరిపాటలు		0	6
క్షేత్రయపదములు		0	14
మనోహరి, నవల		0	12
శ్రీవేమనయోగిజీవితము		0	2
శ్రీలాలాలాజపతిరాయిజీవితము		0	2
శ్రీగైక్వాడుగారిజీవితము		0	2
శ్రీకరంచంద్గంధిజీవితము		0	2
శ్రీగోపాలకృష్ణగోఖ్లేజీవితము		0	2
శ్రీరానడేజీవితము		0	2
ఆంధ్రభారతము, 7 సంపుటములు		14	0

Bank of Madras.

Capital (fully paid-up) ... Rs. 75,00,000.
Reserved Fund . ,, 50,00,000.

HEAD OFFICE— MADRAS. BRANCHES:

Alleppey	Colombo
Bangalore	Guntur
Bellary	*Outstation*—
Bimlipatam	Bezwada
Outstation—	Madura
Vizianagaram	Mangalore
Calicut	Masulipatam
Cocoanada	Negapatam
Outstation—	Ootacamund
Narsapur and	Salem
Rajahmundry	Trichnopoly
Cochin	Trivandrum
Coimbatore	Tellicherry
Outstation—	Tuticorin
Erode	

CURRENT ACCOUNTS opened on terms which may be ascertained on application.

FIXED DEPOSITS :—The Bank allows interest at the r te of 5 per cent. per annum on Fixed Deposits for 12 months. Interest for shorter terms may be ascertained on application.

SAVING PANK·—Small deposits received and interest allowed. Rules on application.

LETTERS OF CREDIT AND DRAFTS issued on the principal towns in India, Burma, and Ceylon.

STERLING DRAFTS procured for constituents and remitted free of charge to any given address.

GOVERNMENT and other Securities received for safe custody, purchases and sales effected and interest and dividends collected and credited to account, or remitted according to instructions.

LOANS AND CASH CREDITS GRANTED on Government Securities, Municipal and Port Trust Debentures, Shares in Guaranteed Railway, and Goods, and Bullion.

APPROVED MERCANTILE BILLS discounted and Bills of Exchange negotiated.

COPIES OF RULES, POWERS OF ATTORNEY, &C., may be had on application at Head Office and at any of the Branches.

[By Order of the Directors]

W. B. HUNTER,
Secy. and Treasurer.

మద్రాసు బ్యాంకు

మూలధనము (పూర్తిగా చెల్లింపబడినది) రు. 75,00,000
నిలువధనము ... ... ,, 50,00,00

బ్రాంచీలు! హెడ్డాఫీసు మద్రాసు!! బ్రాంచీలు!!

అలెప్పీ	కొళంబు
బెంగుళూరు	గుంటూరు
బళ్లారి	చిన్న బ్రాంచి.—
భీమునిపట్టణము	బెజవాడ
చిన్న బ్రాంచి.—	మధుర
విజయనగరం	మంగుళూరు
కల్లికోట	మచిలీపట్టణము
కాకినాడ	నాగపట్టణము
చిన్న బ్రాంచీలు	ఉదకమండలము
నరసాపురము	సేలం
రాజమండ్రి	తిరుచునాపల్లి
కొచ్చి	తిరువనంతపురం
కోయంబత్తూరు	తెలిచ్చేరి
చిన్న బ్రాంచి.—	తూత్తుకుడి
ఈరోడ్డు	

దరఖాస్తు పెట్టుకొని షరతులు నిర్ణయించుకొనిన తరువాత కరెంటు అక్కౌంట్లు పెట్టబడును.

ఫిక్స్డ్ డిపాజిట్లు:— బాంకు వారు 12 మాసములకు స్థిరముగనుండెడు మొత్తములపైన సాలుకు నూటికి 5 రూ॥ వడ్డీ ఇత్తురు, ఇంతకు తక్కువ కాలమునకు నిలువచేయు సొమ్ముకు దరఖాస్తు పెట్టి తెలిసికొనవలెను.

సేవింగ్సుబాంకు:— కొద్ది మొత్తములు పుచ్చుకొనబడి వడ్డీ యివ్వబడును. రూల్సు దరఖాస్తుపైని పంపబడును. ఇండియా బర్మా సిలోనులలోని ముఖ్యమయిన పట్టణములకు హుండీలు డ్రాప్టులు యివ్వబడును.

ఖాతాదార్లకు, వారిచ్చిన ఏడ్రసునకు సరకు చార్జి లేకుండా సీమహుండీలు, సమకూర్చబడి పంపబడును.

గవర్నమెంటు సెక్యూరిటీలు ఇతర సెక్యూరిటీలు భద్రపరచబడును, కొనబడును, అమ్మబడును. వడ్డీ డివిడెండ్లు వసూలుచేసి, ఖాతాలో జమకట్టబడును. లేక చెప్పిన ప్రకారం పంపివేయబడును.

గవర్నమెంటు సెక్యూరిటీలపైనను, మ్యునిసిపల్, పోర్టు ట్రస్టు డిబెంచర్లపైనను, గారంటీడ్ రైల్వేలలోని షేర్లపైనను, సరకులపైనను, బంగారముపైనను, అప్పులుగాని, క్యాష్ క్రెడిట్లు గాని యివ్వబడును.

పాత ఖాతాదార్ల బిల్లులు డిస్కౌంటు చేయబడును. బిల్సు ఆఫ్ ఎక్స్చేంజి మార్చబడును.

రూల్సుయొక్క కాపీలు పవర్ ఆఫ్ అటర్నీ మున్నగునవి హెడ్ ఆఫీసునందుగాని ఏ బ్రాంచి ఆఫీసునందు గాని దరఖాస్తుపైని దొరుకగలవు. (11)

వ్యవసాయాభివృద్ధి

గౌ. భూపతిరాజు వేంకటపతిరాజు గారు, బి.ఏ., బి.ఎల్.

కృషితో నాస్తి దుర్భిక్షమ్ - అనెడి యార్యోక్తి ననుసరించి భారతఖండము ప్రాచీన కాలమునుండియు వ్యవసాయమునం గూడ మెప్పు వడసియు నానాంటికి క్షీణదశకు వచ్చుచుండుటచే, దానిని గూర్చిన వర్తమానరాజ్యాంగలోపములు ప్రజల స్వలాభజ్ఞానరాహిత్యము జలాశయముల లెఱుంగు ఎరువుల విధానము నూతనకృషిమార్గములు తదుపకరణములు పశుపోషణము అన్యోన్య సహాయనిధులు మున్నగు విషయములు చర్చనీయము లని తలంచి, ఆంధ్రపత్రికాధిపతి గారి ప్రోత్సాహమున నా యభిప్రాయ మిందు పొందుపఱచితిని:

హిందూదేశమునం గల సుమారు 32 కోట్ల జనమునకును 10 కోట్ల గోమహిషాశ్వాదిపశుగణమునకును ఆహారపదార్థ మెంత కావలయునో దానికి పంట యెంత సమకూడుచున్నదో తెలిసికొనుట యావశ్యకము.

మన దేశమందు, కడచిన జనాభా ప్రకారము, ఏడాది లోపు వయసు గల శిశువులు కోటి మంది. వారికి పాలు ఆహారమగుటచే, ఇతరాహారపదార్థములతో వారికి పనిలేదు. ఇంక రెండేండ్ల లోపు వయసువారు 50 లక్షల మందికి ఒక్కొక్కరికి దినమునకు 2½ తులముల యాహారము చొప్పున 125 లక్షల తులములు, మూడేండ్ల లోపు వారికి 90 లక్షలకు 5 తు. చొప్పున 450 లక్షల తులములు, నాలుగేండ్ల లోపువారు కోటి జనమునకు 7½ తు. చొప్పున 750 లక్షల తులములు, అయిదేండ్ల లోపువారికి 90 లక్షలకు 10 తు. చొప్పున 900 లక్షల తులములు, అయిదు మొదలు పదియేండ్ల లోపువారు 430 లక్షలకు 15 తు. చొప్పున 6,450 లక్షల తులములు, 10 మొదలు 15 సం.ల వయసువారు 340 లక్షల జనమునకు 20 తు. చొప్పున 6,800 లక్షల తులములు, 15 మొదలు 50 సం.ల వయసువారు 15 కోట్ల 60 లక్షలకు దినమునకు 40 తు. చొప్పున 62,400 లక్షల తులములు, 50 దాటిన వృద్ధులకు 360 లక్షలకు 30 తులముల చొప్పున 10,800 లక్షల తులములు, దేహపరిశ్రమ చేయు గయిగాలు 780 లక్షల మందికి వెనుక చెప్పిన 40 తులములు గాక హెచ్చుగా మరి 20 తులముల చొప్పున 15,600 లక్షల తులములు ఆహారము దినమును కావలయును. అందుచే, సంవత్సరమునకు మణుగు 1-కి 40 సేర్లు సేరు 1-కి 80 తులముల చొప్పున గణనచేయంగ, ఇంచుమించు 119 కోట్ల మణుగుల యాహారము కావలయును. ఉత్సవాదిదినములలోను పిండివంటలకు కోళ్లకు దుబారాగాను రద్దు క్రిందను మఱి 11 కోట్ల మణుగులకు తక్కువ గాకుండ ఖర్చగును. కాంగా, 130 కోట్ల మణుగులు మనుజుల యాహారము నిమిత్తము కావలయును. ఇటులే మన దేశమునం గల 4 కోట్ల యావులకు 5 కోట్ల యెడ్లకు 140 లక్షల యెనుములకు 17 లక్షల గుఱ్ఱములకు 83 వేల వేసడములకు గాడిదలకు హెచ్చా క్రింది 40 కోట్ల మణుగుల గింజలు కావలయును. ఇంతియ గాక, మన దేశమున తినుబడి దినుసులు పండించు 21½ కోట్ల యెకరములకు ముందు సంవత్సరమునకు కావలయు విత్తనముల నిమిత్తము 5 కోట్ల మణుగులు కావలయును. మొత్తము 175 కోట్ల మణుగుల యాహారపదార్థమునకు, మన దేశము సుభిక్షముగ పండినప్పుడు వడ్లు గోదుమలు యవలు చోళ్లు జొన్నలు ఉలవలు మొదలగు తినుబడి దినుసులు 162 కోట్ల మణుగులకంటె హెచ్చు పండ దని నా తలంపు. కాంగా, పై లెక్కను బట్టి 13 కోట్ల మణుగుల కొఱంత కనంబడుచున్నది. ఇట్టి స్థితిలో 12 కోట్ల మణుగులకు పైంగా ఆహారపదార్థములు అన్యదేశములకు ఎగుమతి యగుచున్నవి. అతివృష్టి అనావృష్టి మొదలగునవి సంభవించునప్పుడు పంట చాల తగ్గియుండును. ఈ విషయమును లాహోరు గంగారామ్ గారు తమ వ్యవసాయవిషయము లను పేరిటి గ్రంథమున విపులముగను ప్రశంసనీయముగను చర్చించియున్నారు. వారి యభిప్రాయములతో మన మేకీభవింపకున్నను గవర్నమెంటు లెక్కలను బట్టి వారు వ్రాసిన విషయములు తప్పక చూడందగినవి.

దీనికి తోడు, పండిన పంట అంతయు ప్రజల కందఱికిని సమముగ సమకూరదు గాన, మన దేశమున మూండవ వంతు ప్రజలు ఆహారము పూర్తిగ లేకయు అందులో కొందఱు కొన్నాళ్లు ఉపవాసములు చేయుచును గూడ కాలము గడపవలసివచ్చుచున్న దనుట నిస్సందేహము.

ఇట్టి కొఱంతను బాపు బాధ్యత ప్రభుత్వమువారిమీందను ప్రజలమీందను పూర్తిగ కలదు. ఏంటేంట పండినది భోజనమునకే చాలనప్పుడు నిలువచేసికొను టెట్లు? ధనవంతు లగు టెట్లు? దేహదార్ఢ్యము కలిగియుండు టెట్లు? ఇందు విషయమై ప్రభుత్వమువారు జాగుచేయక ప్రజల స్థితిగతులు పరిశీలించుటకు బుద్ధిమంతులను నియోగించుట కర్తవ్యము.

అమెరికా సంయుక్తరాష్ట్రములలో 10 కోట్ల ప్రజలు మాత్రమే యున్నను, 8,000 కోట్ల రూపాయల విలువ గల పంట పండించుచున్నారు. గోదుమలు 200 కోట్ల రూపాయలవి; విలువ గల పైరులు 450 కోట్లవి; గడ్డలు 200 కోట్లవి; ప్రత్తి 300 కోట్లది. బంగాళా దుంపలు 50 కోట్లవి; పొగాకు 25 కోట్లవి; ఫలములు 30 కోట్లవి. ఇంకను కొదవ దినుసు లెన్నియో యున్నవి. అమెరికా దేశములో 211 లక్షల గుఱ్ఱములు 45 లక్షల వేసడములు 514 లక్షల పశువులు 491 లక్షల గొఱ్ఱెలు 680 లక్షల పందులు ఉన్నవి. ఇవి యేంటేం

టను వృద్ధి పొందుచున్నవి గాని మన దేశమునందువలె నానాటికి క్షీణించుచుండుట లేదు. మన దేశమున పశువుల క్షీణదశకు కారణము బీళ్లు లేని లోపము. గ్రామసామీప్యమున నున్న యడవులు ఆఁపు చేయుటయు చాలవఱకు తగ్గించుటయు సర్వసాధారణము. ప్రతి గ్రామమునను పశువులకొఱకు కొంత భూమిని నియామకముగ నుంచుచున్న యెడల జంతువు లభివృద్ధి గాంచఁగలవు.

మన దేశమునందు ప్రభుత్వమువారు 50 లేక 60 లక్షలు మాత్రమే వ్యవసాయాభివృద్ధికి కర్చుపెట్టుచుండఁగ, అమెరికాలో 10 కోట్లకు పైఁగా కర్చుపెట్టుచు 5 వేలకుండి శాస్త్రజ్ఞులచే వ్యవసాయ శాఖలో పనిచేయించుచున్నారు. ప్రభుత్వమువారు తక్కిన కర్చులు తగ్గించి ఇందుకొఱకు చాల హెచ్చు సొమ్మును కర్చుపెట్టి నూతన వ్యవసాయజ్ఞానమును రయితులకు బోధపఱచుటకు తగు మార్గము లాలోచించినఁ గాని దేశస్థుల స్థితి బాగుపడదు.

జ్ఞానాభివృద్ధికి విద్యావిషయ మెంత ముఖ్యమో కుటుంబ పోషణార్థము వ్యవసాయాభివృద్ధియు అంత ముఖ్యమే.

ప్రజాభివృద్ధితో పాటు సాగులోనికి వచ్చు భూమి పరిమితి హెచ్చగుచుండుట లేదు. ధరల విచారణ కమిటీవారు చెప్పుటలో నూటికి ఎనమండుగురు జనాభా హెచ్చినపుడు సాగు పరిమితి నూటికి ఆఱు ఎకరములు మాత్రమే హెచ్చిన దని వ్రాసియుండిరి. బ్రిటిషు పరిపాలిత రాష్ట్రములలోకంటె స్వదేశసంస్థానములలో సాగు భూమి యొక్క పరిమితి ఎక్కువగ వృద్ధి పొందుచున్నది. నీటి వసతులు ఎక్కువగ ఏర్పాటు చేయవలెను. 1907-వ సంవత్సరమునందు బావుల యాధారముపైని పండించుకొను భూమి 1½ కోటి 40లక్షల యెకరము లయియుండ, 1911-వ సంవత్సరములో 1 కోటి 4 లక్షల యెకరములు మాత్రమే తేలినది. చాల ప్రదేశములలో, ముఖ్యముగ ఆంధ్ర దేశములో, బావులను అభివృద్ధి చేయుట కవకాశ మున్నది. కాలువ యాధారమును బట్టి 1912-వ సంవత్సరము సాగుచేసినది 1 కోటి 70 లక్షల యెకరములు మాత్రమే. కాని, అది 1918-వ సంవత్సరములో 2 కోట్లవఱకు హెచ్చినది. చెరువుల యాధారము క్రింద పండించుకొను భూముల పరిమితి 63 లక్షల యెకరములు మాత్రమే. మొత్తము మీఁద గవర్నమెంటువా రేర్పఱచిన నీటి వసతులవలన పండింపఁబడుచున్న భూమి 2½ కోట్ల యెకరములు. ఇందువలన ప్రభుత్వమువారికి పెట్టుబడి పయిని నూటికి 8¼ వడ్డి కిట్టుచున్నది. ఎక్కువ ధన మేల కర్చుపెట్టరాగో తెలియదు.

ఇరిగేషను కమీషను రిపోర్టు ప్రకారము వర్షమువలన లభించు 37½ అంగుళముల యుదకములో చెట్లకును భూమి పదునునకును ఆవిరి క్రిందను పోవుచున్న 22 అంగుళములు గాక 2¼ అంగుళములు మాత్రమే కాలువల ద్వారమున సాగున కుపయోగపడుచున్నవి. తక్కిన 13¼ అంగుళముల యుదకమును నదుల ముఖమున వ్యర్థముగ సముద్రమునకు పోవుచున్నది. అనఁగా వాడుకచేసికొనఁదగిన 41వంతులలోను 6 వంతులు మాత్ర ముపయోగమునకు వచ్చి 35 వంతులు నిష్ప్రయోజనముగ పోవుచున్నవి. రైల్వే నిమిత్తము వందల కోట్లు వెచ్చించుచు ఇరిగేషను నిమిత్తము దానిలో నాల్గవ వంతైన కర్చుపెట్టినచో సేద్యమునకు తగిన యావత్తు భూమియు ఫలవంత మగుటయే గాక నీటి లోపము లేకపోవుటచే ఫల సంధికముగ కూడ నుండును. గంగారాము గారు చెప్పినట్లు కాలువ నీటి పాతముల వలన విద్యుచ్ఛక్తిని సమకూర్చుకొని ఈజిప్టు దేశములోవలె ఎంతయెత్తయిన మెఱక భూమి కైనను లిఫ్టు ఇరిగేషనువలన 15 అడుగు లయినను సరియే సులభముగ నీరు కట్టి భూమిని ఫలవంతము చేయవచ్చును. అట్టి పనులు చేయు సమర్థులను ధనమునకు వెనుదీయక ప్రభుత్వమువారు సిద్ధపఱుపవలెను. నీటి ముంపు కలుగుచున్న దన్న 'నే మేమి చేయఁగలము!' నీటి లోపము కల దన్న 'నే మేమి చేయఁగలము!!' మెఱకలకు నీరు ప్రవహింపకున్న దన్న 'నే మేమి చేయఁగలము!' అనెడి యింజనీయర్లు ఉన్నను సరియే, లేకున్నను సరియే. దేశమునకు వారివల్ల లాభము లేదు.

ప్రభుత్వమువారు దయచేసి వ్యవసాయాభివృద్ధికి నూతనమార్గములు బోధించుచున్నను, అవి యమలులోనికి తేకుండుట మన లోపమే. 'వ్యర్థముగ విత్తనములు హెచ్చుగా నుపయోగింపవద్దు. ఎకరమునకు 8¼ సేర్ల చొప్పున 7½ సెంట్ల భూమిలో ఆకు పోసిన చాలును, మంచి పంట పండు' నని చెప్పినను మఱి నాల్గింతలు భూమి మీఁద పాఱఁబోయువారు మనలో లేకపోలేదు మంచి యెరువులు వేయక నీరసపు భూమి బాగుగ పండ దనినను ఎరవులు వేయువారు మిక్కిలి తక్కువ. దివ్యముగ పండఁదగిన గోదావరి కృష్ణ జిల్లాలలో తక్కిన స్థలములలోకంటె పంట తక్కువగుటకు కారణ మేమి? ధాన్యము పంట మధురలో ఎకరమునకు 1552 పౌనులు సగటున పండును. తిరునల్వేలిలో 1256, సేలములో 1511, తిరుచునాపల్లిలో 1452, కోయంబుత్తూరులో 1438, కడపలో 1437, ఉత్తరార్కాటులో 1368, గుంటూరులో 1339, అనంతపురములో 1286, విశాఖపట్టణమున 1269, కర్నూలులో 1223, బళ్లారిలో 1187, కృష్ణాజిల్లాలో 1090, గంజాములో 1087, నెల్లూరులో 1067 పౌనులు పండుచుండఁగా, గోదావరిలో 1022 పౌనులు సగటున పండుటకు కారణ మేమి? కావలసిన యెరువులు వేయక పోవుటయు మంచి విత్తనములు జతపఱచుకొనకపోవుటయు అదనునకు పనులు జరుపకపోవుటయు యుక్తమగు సందర్భములు చేయకుండుటయుఁ గాక మఱేమి కారణము కలుగఁగలదు? బర్మాదేశములోను బొంబాయి రాజధానిలోను నెక్కు పంటలు ఆంధ్రదేశమునకంటె మిక్కుటముగ పండును. బోర్లు రంగసాధము జిల్లాలో ఎకరమునకు 2835 పౌనులు పండుచుండఁగా, విశాఖపట్టణములో 1262 పౌనులును గోదావరి జిల్లాలో 740 పౌనులును పండుట యేల? నువ్వులు ఉత్తరార్కాటులో ఎకరమునకు 494 పౌనులు పండుచున్నపుడు, నెల్లూరులో 274 పౌనులు పండుట యేమి? చెఱకువల్ల కోయంబుత్తూరులో ఎకరమునకు 8638 పౌనులు బెల్లము అగుచుండ, కృష్ణా జిల్లాలో 4886 పౌనులు మాత్రమే యగుచున్న దన్న ఏ మనుకొనవలెను? పూసలో గవర్నమెంటు సేరీలో ఎకరమునకు 16000 పౌనుల బెల్లము అయినదట.

మన మేల వృద్ధి చేసికొనరాదు? గోధుమల పంట భరతఖండమునందే సింధుదేశమున ఎకరమునకు 1340 పౌనులు పండుచుండ, హైదరాబాదులో 137 పౌనులు మాత్రమే పండుచున్నది. తక్కిన స్థలముల లోని పంట యీ నడిమి యంతరములలో నుండును. యూరోపుదేశములో సుమారు రెండు వేల పౌనులు పండును. కొన్ని చోట్ల మూడు నాల్గు వేల పౌనులు సయితము పండించుచున్నారు. మనము కూడ కొంచెము శ్రద్ధతో పనిచేసిన నెక్కువ పంట పండింపవచ్చును.

ఎరువులు వేయు మార్గమును ముఖ్యముగ గమనింపవలయును. ఏఁటేఁటను ఏ భూమిపైనైనను ఒకపంటనే పండించుచువచ్చిన పంట క్షీణించుట అనుభవసిద్ధమే. క్రొత్త యెరువులు వేసి తిరిగి భూమిని సారవంతము చేయవలెను. దయించా వెంటనే దున్ని భూమిలో కలపక కోసి నెల రోజులు మట్టిలో పూడ్చి ఎరువుగా వేసిన భూమికి ఎక్కువ సత్తువ కలుగునఁట. అటు చేసినవా రెందఱు? వ్యవసాయాధికారులు బోధించు మార్గములు తెలిసికొనిన రయితులు మిక్కిలి తక్కువ గదా. ఆ లాభము మనము పొందనియెడల విశేషవ్యయము పెట్టి వ్యవసాయశాఖ యేర్పఱుప నేల? వరి వ్యవసాయముననే ఎ. 1-కి నూరు లేక నూటయేఁబది రూపాయలు కర్చులు పోను లాభము రాఁగలదఁట. స్వల్పలాభముతో మనము సంతుష్టి పొంద నేల? వరికి ఉపయోగించెడి యెరువులు ఎన్నిరో యున్నవి. అవి తెలియు టెట్లు? తెలిసిన, వాడు టెట్లు? గవర్నమెంటువారిమీఁద భారము పెట్టి విద్యావంతులు ఉపేక్షింపక వ్యవసాయమునకు ఉపకరించు మార్గములు ప్రతి గ్రామమునను బోధించుచుండిన, ఎక్కువ లాభము ప్రజలకు సుముఖముగ కల్గును గదా!

ఏ విత్తనము వేసినను చాలు నని తలంపక భూస్థితిని బట్టి ఎక్కువగా పండెడి విత్తనములు గ్రామమునకు సరిపడునట్లు గ్రామస్థులు సంఘములుగా నేర్పడి జాగ్రత్తపెట్టుకొనుట చాల మేలు. మంచి విత్తనములవలన పంటలో నూటికి ఏఁబది భాగములు హెచ్చు కనిపించును. మన దేశమునఁ గల పంటలలో చెఱకు లాభకారి. ఎకరమునకు 400 లేక 500 రూపాయలవఱకు లాభము రాఁదగినది. ఇందునకు విలువైన యెరువులు వేయవలెను. ధనవ్యయమును ప్రయాసమును కూడ కావలయును. 'కష్టీ ఫలీ' అని నట్లు శ్రమ కోర్చిన ఎక్కువ లాభము కలుగును. ప్రతివారును ప్రత్యేకముగా నీరు తోడు యంత్రమును చెరకుగానుగ యంత్రమును బెల్లమాడు యంత్రమును పెట్టుకొనుట దుర్లభము. పలువురు కూడి ఒకచోట పనిచేయునెడల కర్చులో సగము తగ్గును. ఒక్కొకరును సాధ్యము కా దని మానవలసిన యక్కఱ లేదు. ఇట్టి వన్యోన్యసాహాయ్యమువలన కావలసిన పనులు. బ్యాంకులు పెట్టినయెడల తగ్గు ధరలకు విక్రయించి ధనము నష్టము పెట్టుకొనుటకు బదులుగా బ్యాంకులలోనుండి ధనము తెచ్చి కిస్తీలు కట్టుకొనుచు యుక్తమగు ధరలు వచ్చునపుడు అమ్ముచుండుట లాభకర మని యెఱుఁగనివారు లేరు. కాని, అది అమలులోనికి వచ్చుట లేదు. ఈ లోపము తీరు టెట్లు? ఈజిప్టు దేశములోవలె గవర్నమెంటువారి సహాయముపైని 'ఎగ్రికల్చరల్ బ్యాంకులు' వ్యవసాయకుల లాభముకొఱకు స్థాపింపవలెను. బదులిచ్చిన ధనమును ద్విగుణముగ 25 సంవత్సరములలో తీర్చుకొనుటకును సరి వాయిదాలను చెల్లనపుడు ల్యాండురివిన్యూ తీరున వసూలు చేయుటకును పద్ధతులు సవరణ కావలెను. అట్టి సదుపాయము కలిగినయెడల ప్రస్తుతపు రయితుల బీద స్థితి చాల తగ్గును. ప్రభుత్వమువారు ఏఁటేఁట కోటి చొప్పున కర్చు పెట్టుచువచ్చిన వడ్డి చేరుచుండును. కొంత కాలమునాఁటికి రయితులకు ఋణాక్రాంతమగు దుర్దశ తీఱును.

అనేకవిధము లయిన విలువ గల దినుసులు పండించు ప్రయత్నము చేయవలెను. బట్టలకు ధర విశేషముగ నున్నది. ప్రస్తుతము ప్రత్తికి కూడ ధర హెచ్చుగనే యున్నది. అట్టి స్థితిలో మంచి ప్రత్తి విత్తనములు విపులముగ చల్లి ఎక్కువ పంట పండించుకొని లాభము పొందరాదా? కాని, ప్రతి పంటయు ప్రతిభూమిపైని పండునని కొనరాదు. ఏ భూమి ఏ పంట పండించుటకు తగియుండునో వ్యవసాయోద్యోగస్థులవలన తెలిసికొని ఆప్రకారము క్రొత్త యెరువులతో విలువ గల పంటలు పండించుట దేశమునకు లాభకారి. పాలేరులను గవర్నమెంటు శేరీలకు పంపినయెడల వాండ్లకు భోజనమునకు సొమ్మిచ్చుచు మూడు నాల్గు మాసములలో నేర్పవలసిన విషయములు నేర్పుదురు కావున, పెద్ద శేరీలు గలవారు తమ పాలేర్లను పంపి క్రొత్త విషయములు నేర్పించుట చాల లాభకరము. మామూలు నాగళ్లకంటె కొన్ని ప్రదేశములలో ఇనుపనాగళ్లు మిక్కిలి యుపయోగకర మని అనుభవజ్ఞులు చెప్పుచున్నారు. ఎ.1-కి 20 కుంచముల విత్తనములకు బదులు 8 కుంచములు పోసిన సరిపోవును. అందువలన ఎ. 1-కి 5 రూపాయలు కలసివచ్చును. దీనివల్లనే మన దేశమునకు కొన్ని లక్షలు కలసివచ్చును. దయించా మొదలగు పసరెరువులవలన పంట హెచ్చి ఎ 1-కి పది రూపాయలు విలువ గల పెచ్చు పంట కర్చులు పోను పండును. చెఱకు పండుటవలన సగటున ఎ. 1-కి రెండు మూడు వందలు కర్చులు పోను నరి రెండు మూడు వందలు లాభించును. ఈ సందర్భమున బీద రహితులకు బ్యాంకులు గాని గవర్నమెంటువారు గాని పెట్టుబడి బదులిచ్చినయెడల బీదలు ధనికు లగుటకు సాధన మేర్పడును. మనునూర్ నాగలి (16 రూ. విలువ) కొన్ని ప్రదేశములలో ఉపయోగింపవచ్చును. మామూలు నాగలితో ఆఱు దుక్కులు చాలునో చాలవో గాని, దీనితో రెండు దుక్కులు చాలును. అందువలననే ఎ. 1-కి మూడు రూపాయలు కలసివచ్చును. మామూలు ఏతముకంటె మోటవల్ల ఆ కర్చునకే ద్విగుణముగ నీటి సప్లయి అగును. పెద్ద ప్రదేశములకు జలయంత్రము మేలు. ప్రభుత్వమువారు మ్యాజిక్ లాంతరులవలన రయితులకు క్రొత్త విషయములకు సంబంధించిన జ్ఞానము కలిగించుటకై ప్రతిగ్రామమునకును తమ యుద్యోగస్థులను పంపుట చాల మేలగును. ప్రస్తుతము పలువురు రయితులు బీద స్థితిలో నుండుటవలన వారు సమయమునకు సొమ్ము దొరకక హెచ్చు వడ్డికి బదుళ్లు తెచ్చి తీర్చుకొనలేక అసలు భూములే కోలుపోవుచున్నారు. వీరిని కడతేర్చుటకు బ్యాంకులు తోడ్పడవలెను. ప్రభుత్వమువారు నీటి పన్నులు తగ్గించి ఎక్కువ ప్రదేశము

నకు ఉపయోగించుటకు నేర్పాట్లు ఆలోచించి ప్రజలను మంచి స్థితిలోనికి తేవలయును. 'ఎక్కువ ధనము వ్యయమగుచున్నది. ఉద్యోగస్థులకు ఎక్కువ జీతము లిచ్చుచున్నారు. నానాటికిని పన్నుల యొక్కమతి యెక్కువగుచున్న' దనినంత మాత్రముచేత దేశపరిపాలనము బాగున్న దనుటకు వీలు లేదు. ప్రజలలో నెవరైనను నిరాశ్రయులై కట్ట బట్ట లేక వాసయోగ్యమైన గృహము లేక బాధనొందుచుందురేని, అది పరిపాలనాలోపమే. అట్టి లోపము లేకుండవలయును. ప్రతిదేశాభిమానియు నిర్నిద్రమగు శ్రద్ధతో బహువిధముల పాటుపడుచుండవలయును. ఆంధ్రోద్యమమునకై పాటుపడెడి యాంధ్రనాయకులు ఆంధ్రదేశమును అనతికాలములో ఉన్నతస్థితికి తెచ్చెదరు గాక యనియు, మన జార్జి సార్వభౌముని ప్రభుత్వమున మన హిందూదేశము

సీ. "వానలు సరవితో వర్షించె సస్యముల్
 వెళ్లగొల్పుగ నిట్టవీగి పండె
ఆరోగ్యపుత్ర పౌత్రైశ్వర్యసంపద
 బ్రతికిరి సంతోషంబు ప్రజలు
భూవుల బోండ్లు పతిదేవతలై రన్న
 భయతస్కరవ్యాధిభయము లడఁగె
ఫలసమ్య కుసుమాది బహుపదార్థంబులు
 రసగంధసామగ్రి యసక నాసఁగె
ఈర్ష్య ప్రద్వేష దుష్టత్వరాహిత్యయుక్త
ధరఁ బ్రజావృద్ధి తామరతంప రయ్యె
న్యాయపథమున స్వాగోచిపాఖ్యమనువు
శ్రీలఁ జెంపొంది పాలించు కాలమునను."

అనినట్లు వెలయవలె ననియు, సరి కాలనీలతో స్వపరిపాలన స్వాతంత్ర్య మిచ్చి దేశ మున్నతస్థితిలోనికి రావలె ననియు పరిపాలనా సౌకర్యముకొఱకు ఆంధ్రరాష్ట్రము వేఱయి అభివృద్ధి గాంచవలె ననియు సదా దేవుని ప్రార్థించెద.

ప్రేమకొఱకు ప్రేమ*

దేవులపల్లి అప్పలనరసింహము గారు, ఎమ్. ఏ, ఎల్. టి.

అందమును చూచి ప్రేమింతు నందు వేమొ?
 వలదు ప్రేమింప; దిక్కుల వెలుఁగఁజేసి
 ఆది యంతును లేని దివ్యప్రదీపు
 ఆదికాంతిని ప్రేమింపనగును నీకు. 1

తే. యువతి నంచును ప్రేమింపనుంటి వేమొ?
 వలదు ప్రేమింప; నేఁటేట మలయునపుడు
 క్రొత్త క్రొత్త వికాసముల్ గూర్చునట్టి
 యల వసంతుని ప్రేమింపనగును నీకు. 2

తే. అర్థమును చూచి ప్రేమింతు నందు వేమొ?
 వలదు ప్రేమింప; లెక్కింప నలవికాని
 రత్నసంతతితోఁడ విరాజిలెడు మ
 హోదధియె నీకు ప్రేమింపనొప్పు నెపుడు. 3

ఆ. ప్రేమకొఱకె నన్ను ప్రేమింతు నందువా?
 ప్రేమ గొలుపుమయ్య ప్రియవయస్య!
 ఇనుఁడు మధువు నుదధి ఇన్నింటికన్న వి
 శ్వాసపాత్రమైన స్వాంత మిదెద. 4

ఈ నాలుగు పద్యరత్నములును గలిగిన కాగితము నెవ్వరో రాజమహేంద్రవరము ఆర్ట్సు కాలేజీ పుస్తకాగారమునఁ గల వామన భట్టబాణుని 'కావ్యాలంకార సూత్రవృత్తి' యను గ్రంథమం దుంచిరి. పుణ్యవశంబున నా కది లభించినది. ఈ పద్యరత్నములు రచియించిన కవికి నేను కృతజ్ఞుఁడ నని విన్నవించుచున్నాఁడను. ఇందుమూలమున కవినామధేయాగులు తెలియఁ డఁగలుగునెడల మిక్కిలి సంతసించెదను. ఇందలి నాలుగవ పద్యమున ప్రథమ చరణమం దున్న భావము ముఖ్యమగుటను, అగయే యీ పద్యమాలికకు తగిన పే రని తోఁచి అగ్రభాగమున వ్రాయ సాహసించితిని. ఈ మాలికయందలి పదసౌలభ్యము లాలిత్యము కొనియాడఁదగియున్నవి. భాషాంతరీకరణములయందు దని తెలుము గా కనఁబడును. పాశ్చాత్య దేశములయందలి గ్రంథరాజములలో కొన్ని శతాబ్దాలనుండి ప్రీతియవ్యాజప్రేమయే ప్రేమ యనియు, తక్కిన ప్రేమ జంతుసామాన్యమును అస్థిరమును అగు కోరిక గాని నిజమైన ప్రేమ గా దనియు భావపూరితచేతస్కులును తత్త్వస్ఫురణదీపితాంతరంగులును అగు కవివరేణ్యుల చేత నుగ్గడింపఁబడుచున్నది. సంస్కృతాంధ్రగ్రంథములలో ఈశ్వరోపాసనయందు తప్ప యువయువతీజనుల కట్టి యవ్యాజప్రేమను వెల్లడించు కవికల్పనలను గాని బోధించు కవిసూక్తులను గాని నేను చూచియుండలేదు. మహాకవి భవభూతియొక్క యీ క్రింది వాక్యము మాత్రము మానుషావ్యాజప్రేమను సూచించుచున్నది:

"న ఖలు బహిరుపాధీన్ ప్రీతయస్సంశ్రయంతే."

అనఁగా, "ప్రేమలు పైకి కనఁబడు గుణములనే ఆశ్రయించుకొని యుండవు."

ఈ పద్యమాలిక యాంధ్రలోకంబున కంతకును ఆదరణపాత్ర మని తలఁచెదను.

* వేకీ గోరి సుల్లి యను ఆంగ్లకవయిత్రియొక్క "థిల్లా" నుండి 2-2-15 తెనిఁగింపఁబడినది.

దేశభాషామూలకవిద్యాభ్యాసము

ఏ. యల్. నారాయణరావు గారు, బి. ఏ.

దేశభాషల మూలమున విద్య నేర్పవలె నను వాదము సామాన్యముగా నంగీకరింపఁబడియున్నది. ఆంగ్లేయభాష మూలమున విద్య నేర్పుటచే కలుగు నష్టములు రెండు: మొదటిది అట్టి విద్య నభ్యసించుటయందుఁ గల కష్టము, రెండవది అట్టి యత్యంతప్రయాసమునకు లాభము లేకపోవుట. వ్యయప్రయాసముల కోర్చి అనేక సంవత్సరములు చదివి చదివి తుదకు బి. ఏ. పట్టము పొందినను సాటివారలలో, అనఁగా అన్యదేశీయు లగు బి. ఏ. లలో, తల యెత్తి తిరుగుటకు మనవారు సందియపడుట తఱచు చూచుచుందుము. దీనికిని రెండు కారణములు గలవు: నూతనవిషయమును నూతనభాషయందు ఏకకాలముననే నేర్చుకొనుటవలన నవ్విషయ మనర్గళముగ రాకుండుట; మఱి, సాటివాఁడు అన్యదేశమునుండి గావేగమే అనన్యసామాన్యప్రతిభావిశేషయుతు లగు స్వదేశీయులకన్న నెక్కుడుగ గమనింపఁబడుట. హిందూదేశచరిత్రపారంగతుం డగు యదునాథసర్కారును ముక్కుపచ్చ లారని యాక్స్‌ఫర్డు బి. ఏ. యు నొక యుద్యోగమునకు దరఖాస్తులు పంప దొరతనమువారు రెండవవానినే స్వీకరించుటయు అతఁడు వచ్చి సర్కారు గారిచే రచియింపఁబడిన చరిత్ర నాధారముగా పాఠము చెప్పుటయు నెఱుఁగనివారు లేరు. ఇట్టి తార్కాణములు మనవారి మనస్సులను వేధించియు అసంతుష్టిని కలిగించియు స్వశక్తియం దనుమానభయంబులను పుట్టించియు విద్యయం దాసక్తికి మాఱుగ హేయతను కల్గించును. ఇందునకు తోడుగ పరీక్షకు పోయిన వారిలో నూటికి నలుబది మంది కృతార్థులు గాక యసమర్థులుగ పరిగణింపఁబడుటయుఁ గలదు. ఇంకొకటి, చిన్ననాఁటినుండియు అన్యజాతీయవిద్యాభ్యాసమునందే మునిఁగియుండుటచే, తరువాత అన్యసంఘాచారపరాయణత్వము సంభవించును. అటు సంభవింప, హిందూదేశపూర్వాచారము లడుగంటును. నూతనలభ్యము లగు నాచారముల నిర్వృత్తికి విశేషధన మవశ్యము కాఁగా, తత్సంపాదనార్థము శక్తి యెట్లు వినియోగింపఁబడును, జ్ఞానాభివృద్ధి నానాఁటికి క్షీణించును. ఒకవేళ కొంత తీరిక లభించినను, ఇంగ్లీషువిద్యాభ్యాస మొనర్చిన వారి కితరము లగు కార్యములు ప్రీతి కల్గించునట్లు లింగ్లీషువిద్య కల్గింపఁజాలదు. విద్యాధికు లగు నింగ్లీషువారలకు తీరిక హెచ్చు. భాష మాతృభాష. ఇంగ్లీషువిద్య వారలకు సులభమును ప్రీతిదాయకంబును గాన, కళాశాల విడిచిన తరువాత వారు చదువును మానకుండుటవలన వారి జ్ఞానము దినదినాభివృద్ధి గాంచుచుండ, హిందువుల జ్ఞానము అభివృద్ధి గాంచుటకు మాఱుగ క్షీణించుట కూడ సంభవించును. దీని కంతటికిని మూలకారణము అన్యభాష మూలమున విద్య గఱపుటయే యని తెలియనగును.

ప్రపంచకమునం దంతటను దేశభాషలలో విద్య నేర్పఁబడుచుండ, హిందూదేశస్థులకు మాత్ర మట్టి సూత్ర మనర్థకారణం బనుట చిత్రము. విదేశీయులే కాక విద్యాధికు లగు హైందవులు కూడ ఈ సూత్రము నామోదింపకపోవుటకు తోడు తీవ్రముగ నాక్షేపింపఁ దొడఁగిరి. ఆ యాక్షేపణ యెంతవఱకు సత్యమో పరీక్షించుటకు ముందీ కాలపు విద్యార్థుల స్థితి నాలోచింపఁదగును.

హైందవవిద్యార్థులకు చిన్ననాఁటినుండియు ప్రతివిషయమును అన్యభాషలో నేర్పఁబడుచుండుటవలన తద్విషయజ్ఞానము కొంచెమగును. ఇవ్విషయమున యదునాథ సర్కారు గారు చూపిన తార్కాణము నుదహరించెద. సాధారణముగ పదునాలు పదునేడు సంవత్సరముల వయస్సునకు మన బాలురు మెట్రిక్యులేషను తరగతిలో చేరుదురు. హిందూదేశచరిత్ర యాంగ్లేయభాషయందు రచియింపఁబడియున్నందున, వారి కతికష్టముగా కనిపింపకుండఁ జేయుటకు దానినంతటిని నూటయేఁబది పుటలకు తగ్గించి సంగ్రహపఱచెదరు. దానం జేసి యీ తరగతి బాలురకు హిందూదేశచరిత్రజ్ఞానము స్వల్పమగును. కాని, ఇంగ్లాండుదేశమునం దా వయసు గలవారికి వారి మాతృభాష యగు నింగ్లీషునందు వ్రాయఁబడిన చరిత్రనే పఠింప నియమింతురు. కష్టమగు విదేశీయభాషయందుఁ గాక సులభ మగు మాతృభాషయందు చరిత్రాద్యంశములను గ్రహించుట గావున అట్టి విద్యార్థులు మన విద్యార్థులు చదివెడిదానికన్న పెద్దవి యగు గ్రంథములను చదువుదురు. అందువలన వారి చరిత్రజ్ఞానము స్వల్పము గాక పుష్కలమై విజ్ఞానప్రదాయకంబై యుండును. ఈ తార్కాణమే యితరశాస్త్రములకును తగియున్నది. ఈ యవస్థవలన నష్టము లనేకములు. బహుళమైన యాలోచనాశక్తి యుండదు. భాషాంతరీకరణకష్టము మనమునం దగపడుచుండుటచే పరీక్షార్థము వలయు పుస్తకములు దక్క తక్కిన వానిని చదువుటకు వీ లుండదు. మనస్సునం దాలోచన లుప్పొంగుచున్నను, అన్యభాషాజ్ఞానము కొంచెమగుటచేతను మొదటినుండియు మాతృభాషయందు కృషి లేనందునను ఆ యాలోచనలను వ్యక్తీకరించుట యత్యంతకష్టతర మగును. శాస్త్రజ్ఞానము గాని కళాజ్ఞానము గాని విస్తారముగ లేకుండును. ఇందువలననే మన బి. ఏ.లను అన్యదేశీయులు చులకనగ చూతురు.

మానవుల యాలోచనాశక్తి నభివృద్ధి గావించుటయే విద్య యొక్క ముఖ్యాభిప్రాయము. అట్టి శక్తిని పడయుట కన్యభాష యుపయుక్తము కానేరదు. విద్యార్థి సాధారణముగ నే భాషయందు మాటలాడునో ఆలోచించునో ఆ భాషయందే విద్య నేర్చుకొనవలెను. అటు గావించినయెడల శాస్త్రపరిజ్ఞానము హెచ్చగును. క్రీ. శ.

14, 15 శతాబ్దములందు ఇంగ్లాండులో లాటిన్ భాష మూలకముగా విద్య నేర్పఁబడుచుండెను. అందువలన విద్య అదృష్టవంతు లగు కొందఱి యధీనములోనే యుండి జనబాహుళ్యమున కరుదుగా నుండెను. అది పోయి మాతృభాషయందే విద్యాభ్యాసము గావింప మొదల్వెట్టిన తరువాత ఎందరు విద్యాధికు లా దేశమున ప్రసిద్ధికి వచ్చిరో యెల్లరకును తెలియును. ఈ యంశమే దేశభాషామూలకవిద్యాభ్యాసమునకు మనల నందఱను హెచ్చరింపవలెను.

ఇఁక నిట్టి విద్యాపద్ధతిని నెలకొల్పు విధానమును గూర్చి యాలోచింపవలయును. ఎలిమెంటరీ పాఠశాలలం దన్యభాష నేర్పవలసిన యక్కఱ గాన్పింపదు. నేర్పినను కొంచెము చాలును. తరువాత, స్కూలు ఫయినలు తరగతివఱకును భాషావిషయములు గాక మిగిలిన భాగముల నన్నిటిని దేశభాషలందే చెప్పవలెను. ఇందువలన బాలుర జ్ఞానము వృద్ధి యగును. సర్ రవీంద్రనాథ టాగూరు గారు చెప్పినట్లు ఈ పద్ధతి నవలంబించినయెడల శాస్త్రముల నభ్యసించుట సులభ మగును. కనుక, అన్యభాష యగు నింగ్లీషును నేర్చుకొనుటకు విద్యార్థికిఁ గావలసినంత తీరిక యుండును. మఱియు రెండు లాభములు కలుగును. శాస్త్రపరిజ్ఞానమును అన్యభాషాజ్ఞానమును వృద్ధి యగును. ఈ కాలమందు బి. ఏ.లకు సయితము మాతృభాషయం దభిరుచి తక్కువ. ఇంగ్లీషుభాషయందైనను మాటాడఁగలరు గాని మాతృభాషయందు మాట్లాడుట కష్ట మని యెంతురు. ఈ నూతనపద్ధతియం దిట్టి యసందర్భము లుండవు. అనేకవిద్యాధికు లీ సూత్రము నంగీకరించియే యున్నారు గావున సమగ్రచర్చ యనావశ్యకము.

కళాశాలలయం దీ సూత్రము నంగీకరింపవలయునా లేదా యను నంశ మింకను నిర్వివాదాంశము కాలేదు. కొందఱు దీని నంగీకరింపవలయు ననిరి. కొందఱు వల దనిరి. మఱికొందఱు ఇంటర్మీడియేటు తరగతి కీ విధాన మవలంబించి బి. ఏ. తరగతిలో మాత్రము ప్రస్తుతపద్ధతియే యుంచనగు ననిరి. వల దనుటకు కారణ మొక్కటి గల దని చెప్పుచున్నారు. అది యేమన, వివిధశాస్త్రములను గూర్చి బి. ఏ. తరగతికి తగు గ్రంథములు ఇంగ్లీషున నున్న వనియు హిందూదేశభాషలందు లే వనియు. వలయు పుస్తకములను కొన్నిటిని వ్రాయింపవచ్చు ననియు అట్లు వ్రాయ శక్తి గలవా రనేకులు గల రనియు అందునకు సమాధానము. సరే కాని, కొన్ని పుస్తకములవలన శాస్త్రజ్ఞానాభివృద్ధి కానేరదు. కాఁబట్టి యట్టి బి. ఏ. లిప్పటివారలకన్న మిన్నలు గాకుందు రని ప్రత్యుత్తరము. ఇచ్చట తెలుపవలయు విషయ మొక్కటి గలదు. ఈ విధాన మంగీకరింపఁబడఁగనే యూనివర్సిటీ యధికారులు కొంత ద్రవ్యము వెచ్చించి తగువారలను ప్రోత్సాహపఱచి గొప్ప పుస్తకములను కొన్నింటిని వ్రాయింపవలయును. ఇందువలన విశేషధనవ్యయము గాకున్నను దేశభాషల కమూల్య మగు శాస్త్రములును విద్యార్థులకు విశేషలాభమును కలుగును. ఇట్టి గ్రంథములను వ్రాయించి ప్రచురించుటకు కొంత కాలము పట్టు ననియు అంతవఱకు నీ యేర్పాటు గావింపక యూరకుండరా దనియు ఏర్పాటు గావించినయెడల గ్రంథములు చాల వనియు చెప్పువారును కలరు. వారికి సమాధాన మే మనఁగా, ఇప్పుడు కావలసిన గ్రంథము లన్నియు లేనియెడల విద్యార్థు లన్యభాషాపుస్తకములను కూడ పఠించుచుందురు. పరీక్షలందు మాత్రము ప్రశ్నోత్తరములు మాతృభాషయందే వ్రాయఁబడును. ఈ పద్ధతి యన్యదేశీయులందును గలదు. జపాను దేశమునందు స్వభాష గాక జర్మనీ భాషయో ఇంగ్లీషు భాషయో విద్యార్థి విధిగా నేర్చుకొనవలెను. కాని, ప్రశ్నలలో కొన్నిటికి మాతృభాషయందు ప్రత్యుత్తరము వ్రాయవచ్చును. కనుక గొప్ప పుస్తకములు దేశభాషలలో లేనందున వానియందు పరీక్షలు జరుపఁగూడ దనుట సమంజసము గాదు. ఇఁక తత్క్షణము కళాశాలలందు మాతృభాషలలోనే విద్య గఱపవచ్చును. ప్రకృతిశాస్త్రము (ఫిజిక్సు) రసాయనశాస్త్రము (కెమిస్ట్రీ) మొదలగు శాస్త్రములు తెనుఁగున విజ్ఞానచంద్రికామండలివా రిదివఱకే ప్రచురించియున్నారు. సులభముగను అత్యద్భుతముగను అర్థశాస్త్రము కట్టమంచి రామలింగారెడ్డి గారు వ్రాసియున్నారు. విజ్ఞానసర్వస్వమును విశేషముగా ధనవ్యయము చేసి కే. వి. లక్ష్మణరావు గారు ప్రచురించుచున్నారు. ఆంగ్లేయవిమర్శనపద్ధతుల ననుసరించి మద్దాల గున్నయ్య శాస్త్రి గారు మొదలగువార లెందఱో నాటకములను నవలలను వ్రాయుచున్నారు. ప్రపంచచరిత్రమును గాడిచెర్ల హరిసర్వోత్తమరావు గారు ప్రచురించుచున్నారు. ఇట్లు శాస్త్రచరిత్రసంబంధము లగు పుస్తకము లిదివఱకే ప్రచురింపఁబడియున్నందున మఱికొన్నిటిని వ్రాసియు వ్రాయించియు పాఠకమండలి కత్యంతోపకారము గావింపవచ్చును. నూతనవిద్యాపద్ధతిని నెలకొల్పవచ్చును.

ఇందునకు మఱికొన్ని యాటంకములు గెటస్థము లగు నని కొందఱు వచించియున్నారు. వానిని కొంచెము పరీక్షింపవలయును. ఏ మాత్రము నభివృద్ధి కాని భాషలు (పంజాబీ సింధి) మొదలగునవి కొన్ని గల వనియు అందువలన ఆ భాషలలో కళాశాలావిద్య నేర్పుట యిప్పు డసాధ్య మనియు నొక వాదము. దీనికి ప్రత్యుత్తర మిదివఱకే కొంత చెప్పఁబడినది. ఆ భాషలు మాటలాడువారు కొందఱు గలరు. కనుక, ఇతరభాషలు మాటలాడువా రనేకులు గూడ నాపద్ధతులవలని లాభమును పొందఁగూడ దనుట కేవల మన్యాయము. ఇం కొక యాతంకము గలదు. భాషలను బట్టి సర్వకళాశాలలను (యూనివర్సిటీలను) స్థాపించినయెడల, ఒక యూనివర్సిటీ విద్యార్థి యిప్పటి యట్లు వేఱొక యూనివర్సిటీకి పోఁజాలఁడు. ఇప్పుడు మదరాసు విద్యాలయమున కడతేఱలేనివారు కలకత్తా అలహాబాద్ మొదలగు విద్యాలయములకు పోయి, అచ్చట గొప్ప పరీక్షలం దారితేరి వచ్చుచున్నారు. అది యిటుపైని అసాధ్య మని కొందఱు చెప్పుదురు. ఇది కొంతవఱకు సాధ్యమే. కాని, మదరాసు యూనివర్సిటీ విద్యార్థు లేల నెరపోటులకు పోవుచున్నారు? ఇచ్చట ఇంగ్లీషుభాషాపరీక్షయందు కృతార్థు లగుటలోఁ గల కష్టమువలన వా రచటికి పోవుచున్నారు. ఈ యింగ్లీషు భాష లేక శాస్త్రపఠన మంతయు మాతృభాషయందే గావించునప్పుడు వీ రేల మఱొకచోటికి పోదురు? ఇచ్చట సులభముగ విద్య నేర్చుకొను మార్గ మున్నప్పుడు వీరి కచ్చటికి పో నవసర

మేల కలుగును ? అదియుఁగాక, కొలఁది కాలములోపల, పాశ్చాత్య దేశమునందువలె, ఇచ్చటి విశ్వవిద్యాలయముల సంఖ్య వృద్ధి యగును. ఆంధ్రదేశమునం దొక్కటి గాక, అనేకవిద్యాలయము లేర్పడఁగలవు. ఏ కారణముచేతనైన నొక విద్యాలయమున నుండ నొకని కిష్టము లేని యెడల నతఁడా రాష్ట్రముననే యుండు మఱియొక విద్యాలయమునకు పోవచ్చును. కాని, విద్యాలయముల సంఖ్య యభివృద్ధి యగుటకు కొంత కాలము పట్టును. ఈలోపల కొందఱకు మాత్రము కొన్ని కష్టములు తటస్థములైనను గావచ్చును. కొంతమందికి కష్ట ముండు నని అందఱకును నూతనవిద్యావిధానలాభము లుండకుండఁజేయుట యన్యాయము.

జాతీయవిద్యావ్యాపనమున కిప్పుడు బహుళముగా ప్రయత్నములు జరుగుచున్నవి. సాధ్యమయినంత ధనము సంపాదించి జాతీయ విద్యను హిందూదేశమునం దంతటను స్థాపించుటకు టాగూరు అరెండలు బెసంటు ఘోష్ సరోజినీదేవి మున్నగు ప్రముఖులు నిరంతర ప్రయత్నములు గావించుచున్నారు. వారి ప్రయత్నములు సాఫల్యము నొందకపోవు. కనుక నీ సమయమందు దేశభాషల మూలమున విద్య నేర్పినందువలన కలుగు గొప్ప లాభములు గ్రహించి యట్టి విద్యను తత్క్షణము నెలకొల్పుటకు శక్తి నంతటిని వినియోగింపవలెను. దేశభాషలు లేని జాతీయవిద్య జాతీయవిద్య కానేరదు. ఇప్పుడీ రెండు విధముల విద్యలు లేనందువలన కలుగు నష్టముల నందఱు నెఱుఁగుదురు. స్కూలు ఫయినలు పరీక్షయందు నూటికెనుఁబది మంది చొప్పున కడతేఱలేకపోవుటను చూచుచున్నాము. ఇందునకు కారణము స్కూలు ఫయినలు తరగతియందు దేశభాషలలో విద్య నేర్పక పోవుటయే. మఱియొకటి, బాలురకు చిన్ననాఁటినుండియు విజాతీయవిద్య చెప్పుటయుఁ గలదు. ఇంగ్లీషుభాషాపఠనాభ్యాసమందు ఇటలీ మొదలగు విదేశపూర్వచరిత్రవిషయములనే చెప్పుచున్నారు. ఆలింపసు పర్వతములును దేవదేవుఁడగు జీససు చరిత్రమును చెప్పుదురే గాని హిందూదేశసంబంధము లగు కథలను కావ్యములను నేర్పరు. ఆంధ్రదేశజుఁడగు బాలునకు ఈ పేర్లు చెప్పినచో అవి యేవో మొదట తెలిసికొనుటయే మిగుల కష్ట మగును. వీని నుచ్చరించుటకును జ్ఞప్తియం దుంచుకొనుటకును చాల కాలము పట్టును. బాలుఁడు పై తరగతులలో చేరుకొలఁది ఈ కష్ట మధిక మగును. అందుచేత ఇతర దేశచరిత్రసంబంధవిషయములను అన్యభాషలో విని అన్యభాషయందు చదివి అన్యభాషయందు వ్రాయుట మిగుల కష్టతర మగును. ఇంగ్లాండు దేశపు బాలుర కీ కష్ట ముండదు. ఎందుచేత నన, వారు స్వదేశవిషయములను మాతృభాషయందు విని మాతృభాషయందే చదివి మాతృభాషయందే వ్రాయుదురు. కావున, ఆ దేశపు పరీక్షలందు కడతేఱలేనివారి సంఖ్య యత్యల్పము. ఇట్లనుటవలన స్వదేశజ్ఞానమే కాని పరదేశజ్ఞానము కూడ దనియు పరదేశజ్ఞానము కల్గించిన యెడల బాలుర విజ్ఞానమునకు భంగము వచ్చుననియు చెప్పుట కాదు. కాని, తొలుత స్వదేశజ్ఞానమును కల్గించి పిమ్మట పరదేశవిషయములను బాలురకు చెప్పినయెడల వారు తమ దేశమున నున్నవానిని పరదేశమున నున్నవానిని మాఱి సరిపోల్చి ఆలోచించి తెలిసికొనఁగలరు. కనుక ఇట్టి నూతనవిద్యాపద్ధతి మన దేశమందు నెలకొల్పినచో బాలురకు విజ్ఞానాభివృద్ధి యగుటయే గాక పరీక్షలందు కడతేఱువారి సంఖ్య మిక్కిలి హెచ్చి కళాశాలలందలి విద్య ఇప్పటికన్న నెక్కుడు మందికి సాధ్య మగును.

ఇవ్విషయము నింతగ చర్చించుటకు కారణము కలదు. నూతన స్థాపితము లయిన జాతీయవిశ్వవిద్యాలయములందు కూడ అన్యభాషల మూలముననే విద్య నేర్పఁబడుచుండుటను చూచుచున్నాము. మదనపల్లి విశ్వవిద్యాలయమునందును ఈ పద్ధతియే కలదు. ఈ దేశమంతటి కొక్క విశ్వవిద్యాలయమే ఇప్పు డుండుటవలన అట్టి పద్ధతి తప్ప వేఱొక పద్ధతి యసందర్భమై యుండనోపు. కాని, ఇఁకమీఁద జాతీయ పద్ధతి ననుసరించి అనేకవిద్యాలయములు స్థాపింపఁబడును గావున దేశభాషామూలకవిద్యాభ్యాసముయొక్క సూత్రమును విద్యాధికులును దేశసేవాపరాయణులును యోచింతురని నమ్ముచున్నాను.

గానము — ద్రవిడులు — ఆంధ్రులు

హరి నాగభూషణము గారు, బి. ఏ.

ఆర్యులారా! నేను చెప్పఁబోవు విషయముల కపార్థములు దీయక సావధానమతులై చదివి యందలి యాథార్థ్యమును గమనింప వేఁడువాఁడ. గాన మను విద్య యే దేశమం దైన మహావిద్యలతోఁ బాటు అగ్రస్థానము నొందవలసినదే యని అందఱు నొప్పుకొనెదరు. అయ్యది మన యార్యుల సిద్ధాంతము ప్రకారము పరమాత్మానుసంధానమునకై యేర్పడియున్నట్లు కూడ అందఱు నామోదించెదరు. దేశము సర్వథా యుద్ధరింపఁబడవలె ననిన గానవిద్య కూడ పోషింపఁబడవలసినదే. కావున, మన యాంధ్రదేశంబునం దీ విద్య యిప్పు డెట్టి స్థితియం దున్నది దీని కెట్టి పోషణము కలుగుచున్నది మున్నగు విషయములు నే నీ వ్యాసమున చర్చింప నెంచితిని. పూర్వము రైలు లేనప్పుడును మన స్వదేశప్రభువుల యాదరణము బాగుగ నున్నపుడును మన యాంధ్రదేశము కర్ణాటక గానమున కరవై యుండె నని చెప్పఁదగియున్నది. రాను రాను స్వదేశప్రభువుల యాదరణ కొంతవడి యాంధ్రదేశగాయకులు పరదేశముల పాలైన కారణముచేత ఈనడుమ కొంత కాలము క్రిందటివఱకు మన యాంధ్రదేశములో నిజముగ కర్నాటకగాన మంతరించె నని నే నెంచువాఁడ. ఇట్లు చెప్పుటచే మన దేశములో ఆయా సమయములందు అసమానపాండితీదండులగు గాయకు లుండియుండక పోలేదు. పెక్కుమంది యుండియుండ రేమో యని నా యభిప్రాయము. ఇట్లుండ, అరోమార్గములు వెలువడఁగానే దక్షిణదేశమునుండి పెక్కుమంది గాయకులు మన దేశమునకు రా మొదలిడఁగానే 'ప్రాఁత రోఁత క్రొత్త వింత' యనునట్లును 'పొరుగింటి పుల్లకూర రుచి' యనునట్లును వారి గానకళను చూచి మనవా రచ్చెరువడి గాన మన్న దాక్షిణాత్యుల సొమ్మే యనియు మన యాంధ్రులకు గానము తెలియనే తెలియ దనియు నెంచుటకు మొదలిడిరి. ఇప్పుడిప్పుడు కారణాంతరములచే నీ యభిప్రాయము కొంత మాఱుచున్నను రూపుమాయలే దని చెప్పవలసియున్నది. గాన మన దాక్షిణాత్యుల సొమ్మని చెప్పుట కిప్పు డేమైన ఆధార మున్న దేమో గమనింపవలసియున్నది.

దక్షిణదేశంబున లక్ష్యలక్షణసమన్వితంబును పగమావధిజ్ఞానసమగ్రంబును సంప్రదాయవిశుద్ధంబును నగు గానవిద్య పట్టణము సుబ్రహ్మణ్యయ్యరు మహావైద్యనాథయ్యరు శరభశాస్త్రి తిరుక్కోడి కావలి కృష్ణయ్యరు మున్నగు గాయకాగ్రణులతో చాల వఱ కంత మొందిన దని చెప్పక తప్పదు. ప్రకృత దక్షిణదేశగాయకు లీ మాట నిజ మని తప్పక యొప్పుకొందు రనియే నే నెంతును. ఇప్పుడు స్వచ్ఛం బగు కర్ణాటకగానము ఆ దేశమునఁ గాంచవలె నన్న చాలవఱకు నాగస్వరవాద్యకులయందుఁ గాననగు. పై నుగావాఁగించిన గాయకవర్యు లా దేశమున పేరుగాంచియున్నపుడు మన యాంధ్రదేశములో వారికి సమాను లగు పండితు లుండియుండక పోలేదు. వీణ గురవయ్యాచార్యులు గారు గరిమెళ్ల రామలింగము గారు వేమూరి అప్పన్న గారు పప్పు వెంకన్న గారు గుర్వాసుల సూర్యనారాయణశాస్త్రి గారు నిరాఘాటము కృష్ణయ్య గారు చల్లా కృష్ణయ్య గారు మున్నగువా రనేకు లుండియుండిరి.

ఇప్పుడు గాయకప్రవరు లని దక్షిణదేశమున పేరొందినవారిలో నెందఱు లక్ష్యలక్షణవేత్తలో విద్యాసంప్రదాయజ్ఞులో పగమావధిజ్ఞాననిష్ఠులో యెంచవలసి నిజ మాడిన నిష్ఠుర మగు. సామాన్యముగ మన మిప్పుడు విను ద్రవిడగానము వైబడంగులతో నిండియున్న దని చెప్పుట యతిశయోక్తి కానేరదు. అట్టి బోగపు మెఱుఁగులు గూడ విద్య కవశ్య మని మనవా రనుచో మన యిప్పటి [illegible]లును అట్టి చమత్కృతులు గనఁబఱచుచునే యున్నా రనుట కల్ల కానేరదు. ఇప్పుడు మన యాంధ్రదేశములో నున్న గాయకులు ఏ విషయమునను దాక్షిణాత్యులకు తీసిపోరని గట్టిగ నొక్కి వక్కాణించుచున్నాను. అట్టివా రెవ రందు రేమో, కొందఱిని పేర్కొనెద వినుఁడు:

వీణావాదనమందు

1. వీణ వేంకటరమణదాసు గారు, 2. తుమరాడ సంగమేశ్వరశాస్త్రి గారు, 3. చక్రవర్తుల వీరరాఘవాచార్యులు గారు మున్నగువారు.

గాత్రగానమందు

1. తుమరాడ సంగమేశ్వరశాస్త్రి గారు, 2. గరికపర్తి కోటయ్య దేవర గారు, 3. వల్లపల్లి సీతారామయ్య సుబ్బయ్య గార్లు, 4. పొపట్ల కాంతయ్య గారు, 5. బళ్లేపల్లి సీతరామయ్య గారు, 6. పురాణము కనకయ్యశాస్త్రి గారు, 7. పిరాట్ల శంకరయ్య గారు, 8. గుడ్లా సీతారామయ్య గారు, 9. కాంచూరి నృసింహాచార్యులు గారు, 10. పారుపల్లి రామకృష్ణయ్య గారు. 11. నండూరి సింహాద్ర్యాచార్యులు గారు, 12. పువ్వుల హనుమానులు గారు మున్నగువారు.

ఫిడేలువాదనమందు

1. గరికిపర్తి కోటయ్య దేవర గారు, 2. వాగలాసి బ్రహ్మయ్య గారు, 3. నండూరి సింహాద్రి ఆచార్యులు గారు, 4. విశాఖపట్టణము వేంకటస్వామి నాయుడు గారు, 5. పారుపల్లి రామకృష్ణయ్య గారు, 6. చల్లపల్లి పంచనాథము గారు, 7. దుడ్డు సీతారామ

WHERE TO GET SELLING-POWER?

¶ I do not believe that there's a BUSINESS on the earth, which can't be told more in ADVERTISING—in various ways, no matter whatever its technical sense may be.

¶ I believe that each and every business has a story — worth the telling in its inspiring capacity to create successful sales at all times.

¶ I do not believe in cheap Advertising ; because I believe the best is always the cheapest. Here, I do not mean that he who does business should spend more for Advertising than a certain sum.

¶ What I mean is...it may be a big or small sum, as per limited capacity of business but that should be spent for efficiency...to grasp the attention of the reader...embracing the particular Advertising Service by means of illustrations, powerful copying service, etc., etc., to make the business both to "Speak and Sell".

¶ Dumb, blind or deaf Advertising is good to nobody, neither to him who pays nor to him who receives payment and it's mere waste of finance, in the long run spoiling the reputation too.

¶ I am a great believer in Advertising...still to double or triple the present business by systematic propositions.

¶ If you, for any reason, doubt, let me explain to you.


At Kalappan's Advertising House

123, Audiappa Naick Street, Madras.

TELEPHONE. No. 160.

శుభ ప్రసంగములు

సంతోషకరముగా నుండవలయునేని



జగత్ప్రసిద్ధమైన

ఓటో మోహిని

సెంటులకు రాజు

బంగారు మెడలు

ఒసంగబడినది.

½ ఔన్సు	రూ 2-0-0
1 డ్రాం	రూ 0-12-0
½ డ్రాం	రూ 0-8-0
కార్డ్లు డజను	0-10-0

స్త్రీల ఆభరణము

స్త్రీల వెండ్రుకలకును సువాసన గలిగి

నిడుపుగాను మృదువుగను, నల్లగనుచేసి

సౌందర్యము నిచ్చుటకు

రోబినియా ఆయిల్

వాడుడు. బంగారు మెడల్

బహుమతి చెందినది.

ఒక సీసా రూ. 1-0-0.

ఓటో మోహిని డిపో

94, చీనాబజార్,

(21) మద్రాస్


ఒక క్రొత్త పుస్తకము (19)

మీకు అమూల్యమైన బహుమతిని తెచ్చును.

ఇది ప్రపంచ మంతయు వ్యాపించినది.

వైద్య విద్య

అను ఈ బహుమతి కోరినవారికి



క్రయము

టపాల ఖర్చు

లేక ఇవ్వబడుచున్నది. ఈ పుస్తకమందు యావచ్ఛరము ఆయురారోగ్యైశ్వర్యముల బొందు మార్గములు చూపబడుచున్నవి. ఇదివరలో 400000 ప్రతులు ఉచితముగా ఇవ్వబడి యున్నవి.

రాజవైద్య నారాయణజి కేశవజి,

మదనమంజరి ఫార్మసి. 27, చీనాబజారు, మద్రాసు.

పి. కోదండరామ పిళ్లె (4)


(లేట్. పి. యస్. పొన్నుస్వామిపిళ్లగారి పుత్రుడు.)

1854 వ సం॥లో స్థాపించబడినది.

మేలైన గృహోపకరణ నిర్మాతలు సప్లయిదారులు

39. వెస్టు ఎస్ప్లనేడ్, జార్జిటౌన్ మద్రాసు.

ఎంట్రన్సుహాలు, డైనింగురూము, లైబ్రరీ, షాపులు,



ఇంక ఆఫీసులకు కావలసిన అన్ని విధముల పేము సామానులు, నల్లమాను తెల్లమానులతో అనేక రకములలో ఇత్తడిపట్టములు పొన్నలతోసహా, చక్కగా నింపబడి, గట్టిగాను భద్రమైనదిగాను చేయబడును.

కోరినవారి కేవిధమగు సామానునకయినను సరే, కొంట్రాక్టు పనులకైనను సరే, ఎస్టిమేటు యివ్వబడును. ఒకసారి మా వస్తుప్రదర్శనహాలు చూచినచో మీరు తృప్తికలుగును.

దూరపు గ్రామాదులనుండి వచ్చు ఆర్డరులు సామానుల కగు రైల్వేచార్జికిగాను వాని కిమ్మతులో మూడవ వంతు సొమ్ము పంపినమీదట, శ్రద్ధగ వి. పి. చేయబడును.

TEL: ADDRESS. **P. Kothandarama Pillai**

'BENTWOOD" **Son of Late S. Ponnuswamy Pillai.**

య్య గారు, 8. పాపట్ల కాంతయ్య గారు, 9. పరాట్ల శివరామయ్య గారు, 10. వారణాసి సుబ్బరామయ్య గారు, 11. పుప్పుల హనుమానులు గారు, 12. పాతూరి కామయ్య గారు మున్నగువారు.

వేణుగానమునను

1. సుసర్ల గంగాధరశాస్త్రి గారు, 2. శేషకృష్ణాచార్యులు గారు, 3. గరికపర్తి కోటయ్య దేవర గారి కొమాళ్లు మున్నగువారు.

మృదంగనాదనమందు

1. అశ్వధాటి రామమూర్తి, 2. పుప్పుల రత్నము, 3. వాల్మీకి ఘంటాలు, 4. లింగము లక్ష్మాజి, 5. వారణాసి ఘంటయ్య గార్లు మున్నగువారు.

హార్మోనియము వాదనమునను

కిళాంబి పార్థసారథి గారు మున్నగువారు.

హరికథయందు

1. ఆదిభట్ల నారాయణదాసు గారు, 2. రాయచూరు అనంతశాస్త్రి గారు, 3. పసుమర్తి కృష్ణమూర్తిశాస్త్రి గారు, 4. వాజపేయుల సుబ్బయ్యశాస్త్రి గారు మున్నగువారు.

ఘటవాద్యము కంజీరవాద్యములందు మాత్రము మన దేశములో నిప్పట్టున పేరు గాంచినవారు కాన్పించుట లేదు. ఈ పైని బేర్కొనిన గాయకు లందఱు మన యాంధ్ర దేశమునకు కీర్తి తెచ్చిన వారును గానిని వృద్ధిపఱచి పోషించువారును అయియున్నారు. వీరి యందఱి ప్రావీణ్యమును గూర్చి ముచ్చటించుట దుస్తరము. కాన, కొందఱి విషయమై కొంచెము చెప్పిన తక్కినవారి ప్రాగల్భ్యము కూడ నట్టిదే యని చదువరులు గ్రహింతురుగాక!

వీణ వేంకటరమణదాసు గారితో వీణ వాయింపఁగలవారు దక్షిణ దేశమున నెవరైన నున్నారా లేరా యని చర్చించినచో, ఆ దేశమునకు చాల వ్యతిరేకముగా తీర్పియ్యవలసివచ్చును. గాత్రపుఁ బాటకు ముఖ్యాంగము గాత్రము. అట్టి గాత్రశోభ ఆ దేశములోని యిప్పటి ప్రఖ్యాతగాయకులలో నెంతమందికిఁ గలదో యాలోచింపుఁడు. మన చల్లపల్లి సుబ్బయ్య గారి గాత్రమును బోలు మృదుమధుర గంభీరగాత్రము వారిలో మృగ్యము. వారణాసి బ్రహ్మయ్య గారి ఫిడేలు వాద్యమందుఁ గల మాధుర్యము గమనచాకచక్యము దాక్షిణాత్యులలో చాలమంది కలవడని విషయములు. వేణుగానమును మన దేశమునకు గంగాధరశాస్త్రి గారే మొదట తీసికొనివచ్చినట్లు తోఁచుచున్నది. అట్టి విషయములో శాస్త్రి గారు ఆ విద్యయందు ప్రాథమికు లయ్యు దాక్షిణాత్యులలో చాలమంది కలవడని సాధకవైదగ్ధ్యము మున్నగు ప్రతిభలు కనఁబఱచుచున్నారు. కొలఁది కాలములో మన దేశమునకుఁ గల యా కొఱఁత శాస్త్రి గారు తీర్చియున్నందునకు మనము సంతసింపవలసియున్నది. ఇఁక మృదంగవిషయములో మన రామమూర్తి గారు దక్షిణదేశపు మార్దంగికు లెవరికిని ముమ్మాటికి నను తీసిపోరుగదా! విశేషించి రామమూర్తి గారి వాద్యగంధము గనము గమకించు మాధుర్యము నిలువు చాకచక్యము ఎదమయొక్క గంభీరగతి శ్రుతిలయాప్రవృత్తి దాక్షిణాత్యులలో చాలమందికి అగపడనిదని చెప్పఁదగియున్నది. మన పార్థసారథి గారు కర్ణాటక గానమును హార్మోనియము మీఁద వాయించు విన్నాణమును గనిపట్టిన ఘనుఁడు గదా! ఇఁక గరికపర్తి కోటయ్య దేవర గారన్ననో, దక్షిణదేశ గాయకులకు మన మెఱిఁగియున్నంతవఱకు తెలియనే తెలియని జంత్రగాత్రసమ్మేళన మను సహాయవిద్యను నెలకొల్పిన ఘను లని యెవరికి తెలియదు? ఆదిభట్ల నారాయణదాసు గారు సంగీతసాహిత్యకవితాధురీణు లగు హరికథాప్రశంసకు లని మన దేశములో తెలియనివారెవరును లేరు కదా. వీరి ప్రాగల్భ్యము దాక్షిణాత్యులలో నేరాంగని భాగవతాదులలో నెంతమందికిఁ గలదో యరయుఁడు. పైని పేర్కొనినవారు గాక కృతిప్రతిష్ఠితు లగు గాయకవర్యులు చేబ్రోలు వేంకటరత్నము పాపయ్య గార్లు, కలికోట్ల కామరాజు గారు కొచ్చెర్లకోట రామరాజు గారు నందిగాల వెంకన్న గారు వేమూరి నృసింహము గారు ప్రయాగ తిరుమలయ్య గారు ఉపాధ్యాయుల కుటుంబయ్య గారు ఓగిరాల జనార్దనం గారు జోస్యుల లక్ష్మీనారాయణ గారు రెడ్డి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు మున్నగు లక్ష్యలక్షణవేత్త లనేకులు మన యాంధ్ర దేశము నలంకరించి యుండిరి కదా. కీర్తిశేషు లగు సుసర్ల దక్షిణామూర్తిశాస్త్రి గారిని బోలు లక్ష్యలక్షణసమగ్రులును ఉదారచిత్తులును శిష్యవాత్సల్యపరిపూర్ణులును స్వార్థత్యాగులును అప్రతిగ్రహీతలును దేవద్విజారాధనతత్పరులును నగు గురువులు ఏ దేశమునందైనను గానవిద్యాభ్యాసకులకు దొరకుట దుర్ఘటమే. శాస్త్రిగారి మరణము మన యాంధ్ర దేశమునకు తీఱని కొఱంత. ఇది యటుండ, ప్రకృతాంశమునకు వత్తము. పూర్వోదాహృతు లగువారు గాక గాయకు లనేకులు మన యాంధ్ర దేశములో నున్నారు. వారి నందఱిని పేర్కొనుట దుస్తరము గాన నాకు తెలిసినంతవఱకు జ్ఞాపక మున్నంతవఱకు పేర్కొనినాఁడ.

వీరి యందఱి ప్రశంస యేల యని యందురు కాఁబోలు. మన యాంధ్ర దేశంబున కాలానుసారముగ ప్రశంసనీయు లగు గాయకవరిష్ఠులు బయలుదేఱుచునె యుండిరనియు వారును దాక్షిణాత్యులతో సాటి గౌరవంబునకు నిదానులనియు సూచించుటకై పేర్కొంటిని. ఇట్టివారు మన దేశములో విజృంభించుచుండినను గానకళ మన యాంధ్ర దేశమున లేదని చెప్పుటకు వీలుండునా? దాక్షిణాత్యులు మనలను 'ఉత్తరాది గొల్లలు' అని చెప్పుచుండుట యెవరికి తెలియని విషయము? ఇట్టి యపకీర్తికి కారణ మేమైయుండవచ్చునా యని తర్కింపవలసియున్నది. దాక్షిణాత్యులకు స్వదేశస్వజనగౌరవము మెండు. మన దేశీయుల కట్టి స్వాభిమానము సున్న. పైపెచ్చు పరదేశీయు లెట్టివారైనను వారి నగ్గించుటయు వారియెదుట మనవారిని తగ్గించుటయు మన యాంధ్రులకు నేర్పక నేర్చిన విషయము. అది గాక, దాక్షిణాత్యులు పలువురు పిలువని పేరంటముగా మన దేశము

నకు వచ్చుటయు, మనవారు పోకుండుటయు కూడ ప్రబలకారణంబులే. ఇదియుంగాక గానోద్ధారకు లగు త్యాగరాజసద్గురువులు దక్షిణదేశంబున జన్మమొందుట వారి కీర్తనంబు లా దేశంబున ప్రబలుట మనవారు నేర్చుకోవలె నన్న ఆ దేశమునకు పోయి నేర్చుకోవలసి వచ్చుట—ఇవియు ముఖ్యకారణములే. ఇది యటుండ దక్షిణదేశంబున గానవిద్యను పోషించు ప్రభువు లున్నారు. మన దేశంబున కీర్తిశేషులైన యానందగజపతి మహారాజు గారు తప్ప వే రెవ్వరును లేకపోయిరి. ఇప్పుడు మాత్రము పిఠాపురము రాజు గారు తక్కిన కళలతోఁ బాటు గాకున్నను కొంతవఱకు గానకళను కూడ పోషింపఁ జూచుచున్నారు. వా రైనను పరదేశీయులతో తుల్యముగ మన గాయకులను గౌరవించుచున్నట్లు తోఁపకున్నది. కాని, దేశాభిమాన సంశోభితులును ఔదార్యగుణవిస్తారులును నగు వీరు కొలఁది కాలములో నీ యాక్షేపణమును తొలఁగింతు రని నమ్మవలసియున్నది. ఇంకొకటి: మన గాయకులు కూడ శ్రోతలవలెనే యాత్మగౌరవమును గోల్పోయి తమలో నొకరికి కీర్తిగౌరవములు వచ్చిన నితరులకు గౌరవహాని యగు నను నసూయాభావంబు వహించి గానరసికుల మని పేరు పెట్టుకొనిన గానవిద్యాపోషకులను సంతోషపెట్టినఁ గాని తమకు నాలుగు డబ్బులు చిక్క వను నభిప్రాయముతో తాము కూడ దాక్షిణాత్యుల ననవసరముగా నగ్గించుట కూడ మన దేశమున కీ యపకీర్తి వచ్చుటకు కారణ మైనది. కావున, పై కారణాదికములచే మన గాయకులకును తద్ద్వారమున మన యాంధ్రదేశమునకును దుస్సహం బగు నప్రతిష్ఠ సంభవించినది.

ఇప్పు డిట్టి యపయశస్సును పోఁగొట్టుటకు తగిన ప్రయత్నములు కొందఱు దేశజనులు సేయుచున్నట్లు పొడగట్టుచున్నది. అవెవ్వి యనిన, గానసభలు ప్రబలుట మన గాయకులు దక్షిణదేశమునకు పోయి యచ్చట గౌరవముల పొందుట మున్నగునవి.

గానసభలు

మన యాంధ్రదేశమునందు మొదట కాకినాడలో గానసభ బయలుదేఱినది. కాకినాడపురవాసులు గానసభను స్థాపించి దాక్షిణాత్యులనే ముఖ్యముగ రావించి వారిని గౌరవించుటతోనే చాల కాలము గడపిరి. పిమ్మట నే కారణముచేతనో మనవారిని గూడ పిలువ నారంభించినారు. వీరిని చూచి యితరపట్టణములవారు కూడ కొందఱు గానసభలను బయలుదేఱఁదీసిరి కాని, మొలకలోనే వానికి పురుగు పట్టుచున్నది. ఎవరో కొందఱు దేశాభిమానులు గానసభలు మొదలుపెట్టుటయు వారికి తగిన ప్రోత్సాహము పురజను లొసంగకుండుటచే వారు విరమించుటయు తటస్థించుచున్నది.

దేశజనులలో దేశాభిమానమును ఆత్మగౌరవమును వృద్ధి పొందుచున్నను, గానసభాధ్యక్షులకు మాత్ర మట్టి యాత్మగౌరవాదికము లేకుంటచేఁ గాఁబోలు, మన దేశీయు లెట్టివా రైనను వారిని తగు మాడ్కి నాదరింపక పరదేశీయులనే సర్వవిధముల గౌరవించుచున్నారు.

ఆంధ్రగాయకుల పరదేశగమనము

ఈనడుమ మున్ముందు దక్షిణదేశయాత్ర సల్పిన యాంధ్రగాయకవతంసులు కీర్తిశేషు లగు వారణాసి రామసుబ్బయ్య గారు. వీరు స్వదేశములో మిగుల కీర్తి వడసి పరదేశమందుఁ గూడ అట్టి యశమును పొందనెంచి అట్టి యశంబు పొందినఁ గాని స్వదేశంబున నప్రతిమం బగు ప్రతిష్ఠ సమకూర దని యూహించి దక్షిణదేశయానంబు సల్పిరి. అచ్చట పట్టుదలతో ననేకస్థలంబులలో సభలు జరిపి యత్యుత్తమపాండితీదక్షు లని పేరొందిరి. పిమ్మట వారిని చూచి యితరులు కూడ ద్రవిడదేశగమనంబు సల్పి వా రెత్తిన పేరునకు భంగము లేకుండ కీర్తి సంపాదించిరి. ఇట్టివా రా దేశమునకు పోయి యచ్చట సభలు జరిపిన మీఁదట, ఆంధ్రదేశములో కూడ తత్తుల్య మగు కర్ణాటకగాన మున్న దని ద్రవిడు లనేకులు ఒప్పుకొని యున్నారు. కాని, ఆ పండితులు ద్రవిడదేశమునుండి కాలు బయట పెట్టిన పిమ్మట ద్రవిడులు వారి నామమైన సంస్మరింపకయు గానసభాదికములకు వారిని పిలువకయు నున్నారు. దీనికి కారణము మనవారి పాండిత్యలోప మెంత మాత్రమును గానేరదు. దాక్షిణాత్యులకు గల దురభిమానమే యని చెప్పవలెను. మనవా రచ్చట గానసభలు జరిపినప్పు డైనను ద్రవిడుల సమ్మతికి వ్యతిరేకముగానే జరిపియుండిరి. కాని, ద్రవిడులు మనస్సంతోషపూర్వకముగా మనవారి కవకాశము లిచ్చియుండలేదు. ద్రవిడులు మనవారి పాండిత్యప్రభావము నొప్పుకొన్నను తప్పని సరిగా జరిగినది కాని వేఱు కాదు.

ఇట్టి విషయములో దాక్షిణాత్యులను మనము రావించి గౌరవించుట యెంతవఱకు భావ్యమో మీరే యోచింపుఁడు. దాక్షిణాత్యులకు తమ దేశంబున నపరిమితం బగు నాదరణ గలదు. వారు లక్షల కొలఁది వేల కొలఁది ధనము గడించియున్నారు. మన గాయకులకు స్వదేశమున నాదరణ లేదు. దక్షిణదేశీయు లాహ్వానించుట యాకాశపుష్పము. ఇఁక మన యాంధ్రదేశగాయకులు తగిన రీతిని జీవించుట యెటులో గోచరింపకున్నది. దక్షిణదేశమునుండి వచ్చిన గాయకులలో నెవరైన శ్రుతిలయవిహీనంబుగను గత్తివిరోధంబుగను పాడినను 'ఆ' యనక 'ఊ' యనక ఘంటల కొలఁది వినుచు 'సంగీత మన దాక్షిణాత్యుల సొమ్మే' యని చెప్పు మన శ్రోతల నే మనవలెనో తెలియకున్నది. ఆ విధముగ మన గాయకు లెవరైన పాడినచో "వీఁడును నొక గాయకుఁడే నని బయలుదేఱినాఁడు." అని నిందించుచు పావు గంట కాలములో సభనుండి లేచిపోవుదురు కదా! ఇఁక మన గాయకులలో నెవరైన బాగుగ గానము సల్పి అసాధారణప్రజ్ఞ కనఁబఱచినను శ్రోతలను సమ్మోహపఱచినను అ దట్టులు గ్రహింపక "కొంచెము బాగుగనే పాడినా డండి, ఏమో ననుకొన్నాను." అని చెప్పుదురు కదా! ఇందునకు కారణ మేమని వచింతురు? మన యాంధ్రులకు పరదేశీయులయెడఁ గల భ్రమమోహములే యని చెప్పనగును. ఈ దుర్విదగ్ధత యెప్పుడు దేశము విడిచిపోవునో చెప్పఁజాలము. ఈ యజ్ఞానమును గుర్తించి దాక్షిణాత్యులు మన దేశమునకు రావలె

సన్న సంతబెట్టులు సేయుచు నూఱుల కొలఁది డబ్బు లాగుచున్నా రని గానసభాధ్యక్షులకు తెలియని విషయము కాదు. ఇట్లు వ్రాయుచున్నా నని మీ రన్యథా తలపోయకుఁడు. దక్షిణదేశీయులు సిద్దె కొలికిన మనము చెప్పు కొఱుకవలసిన పని లేదు. మన గాయకులను పిలిపించి దాక్షిణాత్యులు గౌరవింపకున్నను మన యాంధ్రులు సౌభ్రాతృత్వము చూపుచు దాక్షిణాత్యులను రావించి వారిని గౌరవింపవలసిన దనియే నా యభిప్రాయము. కాని, స్వశాఖాలవాలము నాశన మగునట్లు పరదేశీయుల గౌరవింప నెంచుట తగని పని యని దేశాభిమానుల కెవరికిని తోఁపకపోదు. ఈ విధముగ స్వదేశీయులు ముందు కూడ వర్తించినచో మన దేశంబున గాన మంతరించు ననుటకు సందియము లేదు. అట్టి స్వదేశహాని ప్రాపింపకుండ తగిన ప్రయత్నములు సల్పుదురుగాక యని వేఁడుచున్నాను. నేను పైని చెప్పిన విషయములలో దోసఁగు లున్న వని నూరిజను లెవరైన విమర్శించుచో నే నందునకు సమాధాన మిచ్చుటకు సిద్ధముగ నున్నవాఁడ. అది గాక, ప్రకృతము దక్షిణదేశమునఁ గల గాయకనాయకులకును మన గాయకులకును గల గానవైదగ్ధ్యములను పరీక్షించుట కెవరికైన నుత్సాహము గలిగి అందునకు తగిన ప్రయత్నములు సల్పుచో మిగుల మాన్యముగ నుండును. అప్పుడు నేను చెప్పిన యంశముల యాథార్థ్యమును జనులకు విశదీకరింప మన గాయకులును పాటుపడుదురు. విద్యాభివృద్ధియు నగు. ఇంత కఠినముగ వ్రాయకున్న మన యాంధ్రుల కెంత కాలమునకును ఆత్మగౌరవము కలుగక స్వదేశాభ్యుదయవిఘాతము కలుగుచు నే యుండును. పైని సూచించిన ప్రకారము మన దేశములో నిప్పట్టున దాక్షిణాత్యులను ధిక్కరించు గాయకులు గూడ పెక్కండ్రుండియున్నను అంతటితో మనము సంతోషించి మిన్నకుండుట మాన్యము గాదు. త్యాగరాజాదిపూర్వాచార్యరచనానిష్ఠితం బగు గానవిద్యను సమగ్రంబుగ పరిశోధించి కూలంకష శేముషీవిశేషులై యాంధ్రదేశమున కసమానకీర్తి కలుగఁజేయు గాయకబృందంబులు వెడలునట్లు దేశాభిమాను లగు శ్రీమంతు లందఱును తగిన ప్రయత్నములు సల్పుదురుగాక! ఎవరింట నే శుభకార్య మైనను అది గానసభ లేకుండ జరుగకుండునుగాక! అట్టి గాన సభ నూటికి తొంబదితొమ్మిది వంతులు, మన యాంధ్రునిదే యగునుగాక! త్యాగరాజు మన యాంధ్రుఁ డనియు వారి కీర్తనంబులు తెలుఁగున నున్న వనియు ద్రవిడగాయకశిఖామణు లగు పట్టణము సుబ్రహ్మణ్యయ్యరు గారు కూడ తెలుఁగునందే కీర్తనలు రచించి రనియు అట్టి కీర్తనలు అఱవవారి నోట వినుటకంటె మన యాంధ్రుల నోట వినుట భావ్యముగ నుండు ననియు మన శ్రోత లెంతురుగాక!

వసంతగీతము

చామర్తి రాజశేఖరరావు గారు

తరుణరసాలసాలసముదాయము వెంగట సుప్రశాంతసుం
దర మగు నీడ పొంత, లలితం బగు కోయిల భావగర్భిత
స్వరమున గీతరాగములు పాడెడుఁ గర్ణరసాయనంబుగా —
అరుగవ్రుకో! కుటుంబకలహంబులకై తటిఁ గోలువోదువో! 1

మ. చలిగాడ్పుల్ చెలరేఁగునో? కుసుమితాశావల్లికామాలికా
వళి చైతన్య మడంచునో? హిమము ధారాపాతమై భానుమం
డలరమ్యద్యుతిఁ గప్పునో? శిశిర కాలం బంచు నూహింతువో?
కలయం జూడు దిగంతదంతురితభాగ్యావసంతికాశోభలన్. 2

సీ. వసివాడినవి తొల్లి పారిజాతంబులు
పరమశామోదబంధురము లయ్యె
ఇలమీఁద రాలిపోయినవి మున్నొకవేళ
నవనవోల్లసితమందారకములు
గడివోయినవి మల్లికాజాతములు కొన్ని
కోమలాకృతులను గోలుపోయి
కృశియించియున్నవి కేతకీదళములు
వనిన వాసంతికాసమయములను

అకట! యాశాలతాంగి జీవకళఁ దొలఁగి
యొదిగియున్నది ... నవవసంతోదయమునఁ
బరిమళలతాంతముల నిరంతరమనోహ
రాకృతి వహించి రుచి నొప్పి యలరె నదిగొ! 3

తే. పికము సంగీతరవమును విడువరాదు
సుమము పస దూలి రుచి మాలి సోలరాదు
వల్లికలు మేని జీవంబుఁ బాయరాదు
మధురమధుమాసముల శోభ మడియరాదు
ప్రకృతికుసుమంబు వసివాడి పడకమున్నె
విమలమల్లికామంజరీసముదయముల
ఫలపరంపరల మాధవీప్రసవములను
అతినిసర్గమనోహరం బైన యట్టి
జనని భరతావనీదేవి సదమలపద
కమలముల నుంచి మానసికప్రపూజ
జరపఁగదవయ్య —
విధు లెల్ల భరతపుత్ర! 4

నవలారచనావిధానములు

కూచిమంచి వేంకటసుబ్బారావు గారు, బి. ఏ.

ఆంధ్ర సారస్వతమున నవల కొలఁది కాలము క్రిందటమాత్రమే బయలుదేఱెను. కాని, ఈ కాలమున వెలువడు గ్రంథములలో మనము చూచితిమా నవలయే ప్రాముఖ్యమును వహించుచున్నది. పండితుఁడును పామరుఁడును గూడ చదువునది యిప్పుడు నవలయే. కారణము: జీవయాత్ర సుసాధ్యముగ నుండలేదు; మానవుని ప్రయత్నములు చాలవఱకు జీవయాత్రను సాధ్యమైనంత సౌఖ్యముగా చేయుట కుపయోగింపఁబడుచున్నవి. ప్రబంధములు పురాణములు మొదలగునవి చదువుట కవకాశ మంతగా లేదు. ధీశక్తిని భావనాశక్తిని కోరు గ్రంథము లిప్పుడు చదువరుల కున్నను నంతగా పడయుట లేదు. ఇట్లనుటచే, నవల ధీశక్తిని భావనాశక్తిని గోరదని యభిప్రాయము కాదు. ప్రబంధపురాణములవలెఁ గాక, నవల సులభముగా చదువఁబడఁగలదు. సంగతుల నన్నిటిని పూర్తిగా గ్రంథకారుఁడే విశదీకరించును. మఱియు, ఈ కాలమున మతసాంఘికవిషయములయందు సంస్కారములను కలిగించుటకు నవల లుపయోగపడును. సంస్కారములను గూర్చి యుపన్యాసము లెన్ని యిచ్చినను ఫలిత మంతగా మనము పడయఁజాలకయుందుము. ఉపన్యాసములు కొంతవఱకు ప్రజల యంగీకారమును పడయఁగలిగినను, సామాన్యముగా నవి ప్రతిపక్షులను పురికొల్పుచుండును. ఇట్టి విషయములు నవలలయందు వ్యక్తీకరింపఁబడినయెడల కథాచమత్కారమునకైనను జనులు వానిని చదువుటయు తరువాత వానిని గూర్చి యాలోచించుటయు జరుగఁగలదు. ఈ కారణము లన్నిటిచేతను నవల మిక్కిలి వాడుకలోనికి వచ్చినట్లు గనఁబడుచున్నది. ఐనను, మన యాంధ్రభాషయందలి స్వతంత్రనవలలను చూచితిమేని ఎక్కడనో నాలు గైదు గ్రంథములు తప్ప, మిగిలినవి నవల లనుటకు వీలు లేదు. గ్రంథకారులు నవలారచనావిధానములను పూర్తిగా పరిగణించుట లేదు. ఈ విధానములను వారెఱుఁగుదురా యను శంక గూడ పొడముచున్నది. మాతృభాషయం దీ కాలమున ఆంధ్రులు చూపెడి యాదరణమున లాభము పడయఁగోరి రెండు ముక్కలు వ్రాయఁగల ప్రతివాఁడును నవలారచనకు దిగుచున్నాఁడు. ఇంత యేల, ప్రస్తుతము వెలువడుచున్న కొన్ని నవలలకంటె పుక్కిటి కథలే కడు రమ్యముగా నున్నవని చెప్పినను చెప్పవచ్చును. 'కాశీమజిలీలు' మొదలగు కథలు కొన్ని యీ కాలపు నవలలకంటె మనోరంజకములుగా నున్న వనుటకు సందియము లేదు. చదువరు లైనను రచనావిధానములను పూర్తిగా గమనించినయెడల వారికి నవలల గుణాగుణములు తెలియనగును. కావున, ఈ వ్యాసమున నవల యన నెట్టిదియో నవలారచనావిధానము లెట్టివియో కొంతవఱకు చూపఁబడును.

నవలల గుణపరిశీలనముఁ జేయుచో మనము గమనింపవలసిన సంగతులు రెండు: (1) ఇతివృత్తము, (2) ఆ ఇతివృత్తమును నడపెడి కథావిధానమే గాక యా కథను నిర్ణయించు పాత్రశీలము గూడ గ్రహింపఁబడవలయును. మానవజీవితమునుండియు అనుభవమునుండియు ఇతివృత్తమును గ్రహింపవలసియున్నను అట్టి జీవిత మంతయు అనుభవ మంతయుఁ గూడ నొక్కే విధమైన ప్రాముఖ్యమును పడయుచున్న దని యెంచరాదు. అందు కొన్ని యంశములు మాత్రమే కథాప్రశంస కర్హములుగా నుండును. సన్నాహములను పురికొల్పునట్టియు గొప్ప యాదర్శములను చూపునట్టియు విషయములు మాత్రమే యితివృత్తమున చేర్పఁబడవలయును. దినదినము సామాన్యముగా జరుగు కొన్ని భాగములు తమంతట తాము ముఖ్యములు కావు. వాని ఫలితమును బట్టి వాని ముఖ్యతను నిర్ణయింపవలయును. పై సంగతుల నిజము ఈ క్రింది యుదాహరణములచే విశదమగును.

ఇతివృత్తము పాత్రశీలముచే నిర్ణయింపఁబడవలయును.

కథ నవలయం దావశ్యకమైనను మఱికొన్ని యంశములు గూడ ముఖ్యమైనవి కలవు. కథ మనస్సును రంజింపఁజేయవలయును. కాని, అద్భుతమగు సంగతులు కథను మనోరంజకముగా నుండునట్లు చేయునని యెంచరాదు. కథాంశములు కథయందలి పాత్రలకు సంగతుల జరుగుటచే, అట్టి పాత్రశీలమున కనుగుణముగా నుండవలయును. కథానాయకుఁడు సూత్రధారుఁడుగాఁ జేయఁబడుచుండును. ఐనను, అతని సౌశీల్యమును చూపినట్లు కథయందు చెప్పుట మంచిది కాదు. దీని వలన తేలెడి విషయమే మన, కథయందలి సంగతి నొకదానిని తీసికొనిన, ఈ పాత్ర యీ విధముగా నడచియుండెనా ఈ పనిని చేసియుండునా యను ప్రశ్నలకు స్పష్టమగు సమాధానము రావలయును.

ఇతివృత్తమునందు కొన్ని యంశములు మాత్రమే చేర్పఁబడవలయును.

మాదిగపల్లెలు సానివీధులు మొదలగు కొన్ని విషయములు సామాన్యముగా నితివృత్తమునందు చేర్పరాదు. దీనివలన ఆ జాతుల వారు మానవులు గారని గాని వారు మన సానుభూతి కర్హులు గారని గాని చెప్పుట లేదు. దారిద్ర్యము స్వార్థము కష్టము మొదలగునవి మాదిగపల్లెయం దుండును. నిజమే, వాని విషయమై మనము పడు విచార్య గావించి వానిని తగ్గించుటకు తగిన యేర్పాటుల నితరులకు చూపి వారి సాహాయ్యమును పడయఁగోరతిమేని, అట్టి వర్ణన మావశ్యక మనియే యెంచవలయును. ఇట్టి యుద్దేశములతోఁ గాక, ఇతివృత్తమును ప్రకృతి ననుసరించునట్లు చేయుచుంటి మనుకొని గ్రంథకారుఁ

డా సంగతులను చేర్చినయెడ మనోభీష్టమును పొందలేక పోవుట
యే గాక నగుబాటుల పాలై అనావశ్యకముగా విముఖులను కలి
గించినవా రగుదురు.

పై సంగతివలన మను యంశము గూడ తేలుచున్నది.
ప్రకృతి ననుసరించుటలో ముచితములను ప్రస్తుతాప్రస్తుతము
లను గ్రంథకారుడు గమనిం ముచు. పొరుగూరికి పోయినప్పు
డందలి ముఖ్యాంశముల నన్నిటిని గోచరము. అయినను, అచ్చట
మురికి కాలువలు కలుగుట పూర్వమొదలగువానిని విడిచెదము. ఇవి
యనావశ్యకములైనవి యైనను దేశము డము. గొప్పగొప్ప భవనములు
గాలిబాటలు గుగ్గములు వెలనుండువానిని మాత్రమే చూతుము.
కాని, మురికి కాలువలను పురపాలకసంఘమువారు సరిగా బాగుచేయ
నప్పుడు వానిని పరిశీలించుటయు పట్టణదుస్థితిని గూర్చి ముచ్చటించు
టయు నావశ్యక మగును. కుతియుతే ప్రకృతి ననుసరించుటలో వా
స్తవ మంతి యనావశ్యకము గాదు. వాస్తవ మని నమ్మకము కలిగిన
చాలును. ఈ భేదమును గమనించుట కొంచెము కష్టముగా నుండును
గనుక ఒక యుదాహరణ మిచ్చుచున్నాము. సారస్వతమునందు
చెప్పబడు సంగతులు మన భావనాశక్తివలన నిర్మింపబడుచుండును.
నవలయందలి కథాంశము లెల్ల నింతకు ముందు జరిగినవి కావు. ఒకటి
రెండు జరిగియుండిన జరిగియుండవచ్చును. అట్లు జరిగియుండకపో
వచ్చును. కాని, ఆ కథాంశములచే వ్యక్తీకరింపబడు ధర్మములు నూ
తనములు నూతనములు కాజాలవు; కాగూడదు. అవి నూతనము లయి
యుడల నిర్వృత్తము ప్రకృతి ననుసరించియుండలేదనవలసియుండును.
విజయనగరసామ్రాజ్యమును గూర్చి యనేక నవలలు రచియింపబడినవి.
ఇంకను రచింపబడవచ్చును. చరిత్రాంశములు మాత్ర మీ గ్రంథముల
కన్నిటికిని సమానములై యుండును. అయినను, వీనియందు కొన్ని
యుత్కృష్టతను గాంచును. కొన్ని తుక్కు నవలలుగా త్రోసివేయ
బడుచున్నవి. కారణము ; మానవజీవితమునందు ముఖ్యముగా నెంచ
బడు విధానములు నిజములు ఏ గ్రంథమునందు విపులముగాను స్పష్ట
ముగాను వర్ణింపబడుచున్నవో అవి యుత్కృష్టము లనియు ఇతర
ములు కొఱగాని వనియు నెంచబడుటయే కదా.

నవలయొక్క ప్రాముఖ్యము భావముల వర్ణనమునందు చూడ
వలయును. సారస్వతమునందలి యితరభాగములవలె గాక, నవల
ప్రజాప్రభుత్వపక్షము నవలంబించుచుండును. అనగా పురాణములు
ప్రబంధములు మొదలగు ననేక గ్రంథములయందు నాయకుడు
రాజుగా నుండును. వీనియందు జనసామాన్య మంతగా పరగణింపబడ
కుండును. కాని, ఈ ప్రపంచమునందు జనసామాన్యమున కొకింత యైన
నర్హత కలదా లేదా? ఇట్టి యర్హతను గమనించునది నవల యొక్క
టియే. నవలయందు కథానాయకుడు రాజే కావలయు నను నియ
మము లేదు. గొప్ప కుటుంబమున బయలుదేఱినవాడైనను గా
నక్కఱలేదు. ఇట్లు ఫీల్డింగు మహాశయుని టాము జోన్సునందు కథా
నాయకుడు జారిణీపుత్రుడు. అయినను, ఈ గ్రంథ మాంగ్లవాఙ్మయ
మున నత్యుత్కృష్టమైన గ్రంథముగా నెంచబడుచున్నది. ఇంత

యేల? ప్రపంచమున ప్రజాపాలనాభిప్రాయము లభివృద్ధిలోనికి
వచ్చిన పిమ్మటనే నవలలు వెలువడ మొదలు పెట్టినవి. పదునెనిమిదవ
శతాబ్ది యారంభమున నిట్టి యభిప్రాయములు వెలువడుటకు మొదలు
పెట్టెను. ఆ శతాబ్దియందే ఫ్రెంచి రివల్యూషను అమెరికా స్వాతం
త్ర్యసమరమును (The French Revolution and The American War of Independence) రెండును జరిగినవి. ఆ శతాబ్ది
యందే నిజమగు నవల వెలువడినది. ఇందుచే స్పష్టమగుచున్న యంశ
మొకటి. నవల జనసామాన్యముయొక్క ప్రాముఖ్యమును గ్రహించు
నది యగుటచేతను, జనసామాన్యముయొక్క ప్రాముఖ్య మనగా
ప్రతిమనుజుని భావములును ఇతరజనముల కర్థ మగునట్టివి యగుట
చేతను, నవలయందలి భావములను సరియగు విధముగా వర్ణింపవల
యును. ఇట్టి వర్ణనము లేనియెడల నది నవల కానేరదు.

భావములను వర్ణించుటలో మిక్కిలి జాగరూకతతో నుండవల
యును. ఏ మన, భావము భావానుకారితముగా మారును. ఈ భావా
నుకారిత మన నేదియో తెలిసికొనుటకు మన యాడువారు తఱుచు
గా నుపయోగించెడు మాటలను చూడుడు. భావము నిజము కాదని
వా రెంచినయెడల దానిని వారు 'బొల్లియేడుపు' 'కూనిదీర్ఘాలు'
అందురు. ఈ సంగతులు వారికి బాగుగా తెలియును. భావమునకును
భావానుకారితమునకును (Sentiment and Sentimentalism)
గల భేదమును చూపుట కొక చిన్న యుదాహరణము నిచ్చుచున్నాము.
భార్య భర్తను నిజముగ ప్రేమించుచుండవచ్చును. అతనియం దామె
భక్తివిశ్వాసములు కలిగియుండవచ్చును. కాని, నిజముగా నట్టి ప్రేమ
యే యామె కుండినయెడల తా నొక విధముగా సంచరించును. అట్లు
గాక, 'హా నాథా, ప్రాణేశ్వర, జీవితేశ్వర' యని 'పదేపదే' యను
టవలన నట్టి ప్రేమ లేదనియే యెంచవలసియుండును. ఇట్లే మన
వారలు పురాణవైరాగ్యము శ్మశానవైరాగ్య మని నుడివెడి సంద
ర్భములయందు వారి యభిప్రాయము భావానుకారితమును చూపుట
యే యని యెంచవలయును. నవలలయందు సామాన్యముగా నాయ
కుడుగాను నాయికగాను యువజనులను చేయుచుందురు. ఇట్లు
చేయుటచే గ్రంథకారుడు లోకానుభవమువలన మాత్రమే తేలెడు
కొన్ని యంశములను వారిచే చూపరాదు, చెప్పింపరాదు. ఈ
కారణముననే ఆంగ్లభాషయందు కొందఱు నవలాకర్తలు తమ
నాయికానాయకులుగ కొంత లోకానుభవము కలవారిని మాత్రమే
యెన్నుకొనుచున్నారు. లేక బాల్యావస్థయందే వారి నుంచిన
యెడల, నవలయందు ప్రధానపాత్రలు వేఱుగా నుండును. నాయికా
నాయకులు ప్రధానపాత్రలను కూడదీయుటకు మాత్రమే యుప
యోగింపబడుచుందురు. ఇట్లు, స్కాట్టుగారి నవలలయందు నాయి
కానాయకులు నిజముగా మఱికొందఱు ప్రధానపాత్రలయంత
ముఖ్యులు కారు.

నవలయందు పాత్రపోషణ మత్యావశ్యకముగా నుండవల
యును. పాత్రల శీలమును వర్ణించుట పాత్రపోషణము కాదు. మన
మొక మనుజుని శీలమును పరిశీలనము చేయనెంచితిమేని, ఆ మనుజుని

నెఱిఁగినవారితో చాల కాలము ముచ్చటించి కొన్ని యంశములను గ్రహింపవచ్చును. ఆ మనుజునిఁ గూర్చి వ్రాసిన వ్రాఁతలను చదువవచ్చును. అయినను, మనము నిజముగా మనుజుని శీలమును పూర్తిగా గ్రహింపకయుండవచ్చును. మాఱు బేరపు వర్ణన యెంత దైనను సాంగత్యమువలన కలుగునట్టి యభిప్రాయము నీయఁజాలదు. ఆ మనుజునితో నఱగంట పరిచయము మనము కలుగఁజేసికొనినఁ గాని అతని వర్తనము నొక వారము పరిశీలించినఁగాని యింతకంటె సరియగు నభిప్రాయమును పొందఁజాలము. కావున, పాత్రపోషణము చేయుటకు గ్రంథకారుఁడు తన పాత్రలను మాటలాడించుచుండవలెను. వారి ప్రవర్తనను చూపుచుండవలెను. నాటకమునకును నవలకును భేదము నవలయందు కథ చెప్పఁబడుటయు నాటకమునం దది చూపఁబడుటయు నై యుండినను, ఈ విషయమున నవల నాటకము నెంత యనుసరించునో యంత ప్రాశస్త్యమును గాంచును. కథాభాగమును చెప్పుటవలన పాత్రపోషణమునకు వీ లుండదు.

కథయందలి యంశము లొకదానితో నింకొకటి యతిసన్నిహిత మైన సంబంధమును పొందియుండవలయును. కథ యంత్రమువలె నుండవలెను. యంత్రమునందలి భాగములలో చిన్నదాని నైనను తొలఁగించినయెడల యంత్ర మంతయు వ్యర్థమై నడువనియట్లే, కథాంశములలో నొకదాని నైనను తొలఁగించినయెడల కథ యంతయు నాఁగిపోవునదిగా నుండవలయును. కనుక, కథయం దతుకు లుండరాదు. బట్టయందలి ప్రోఁగు లొకదానితో నింకొకటి యెట్లు చేరియుండునో, అట్లే కథాంశములు నుండవలయును. అతుకులు గల బట్ట యొక్కటి యని యెట్లు చెప్పుటకు వీలు లేదో అట్లే కథాంశములు బాగుగా నతుకుకొనియుండనియెడల కథయం దైక్యము లేదని చెప్పవలసివచ్చును.

వర్ణనము రెండు విధములు : పాత్రవర్ణనము, స్థలాదివర్ణనము. పాత్రవర్ణనము మంచిది గా దని చెప్పియుంటిమి. కాని, స్థలాదివర్ణనము నవలయం దతిముఖ్యము. 'ఆది' యనుటచే ఆచారములను దేశకాలస్థితులను గ్రహించునది. ప్రకృతివర్ణనములు నవల కొక యందము నీయఁగలిగినను, కథాసందర్భమును బట్టి యుండవలయునే కాని గ్రంథకారుని వర్ణనాశక్తిని చూపుటకై మాత్ర ముండరాదు. నాటకప్రదర్శనమునకు తెర లెంత యావశ్యకమో, స్థలాది వర్ణనము నవల కంత యావశ్యక మని యెంచవలయును.

నవలయందు ముఖ్యవిశేషము లయిదు కలవు. సాంఘికనవల, కల్పితచిత్రకథ (The Romantic Novel), చరిత్రాత్మక మైన నవల, ప్రయోజికనవల (The Novel of Purpose), సమస్యానవల (The Novel of Problem).

ఈ యైదు విశేషములను [illegible] ముచ్చటించుట యావశ్యకమైనను, వ్యాసము విపులముగా [illegible] దని పత్రికాధిపతుల యాజ్ఞ యగుటచే చరిత్రాత్మకనవ[illegible] మాత్రము కొంచె మెప్పుచున్నాము. మనవారలు చాలమ[illegible] చరిత్రాత్మకనవలను వ్రాయుట బహుసులభ మని నెంచుచున్నా[illegible] కాని, ఇది దురభిప్రాయము. నవల రీతు లన్నిటిలో చరిత్రాత్మ[illegible] మే బహుకష్ట మైనది. ఆంగ్లభాషయం దింతవఱకును కొన్ని [illegible] నవలలు వెలువడియుండినను, నిజ మగు చరిత్రాత్మకనవల లే[illegible] కంటె నెక్కువ లేవు. కాని, మన యాంధ్రభాషయందు ఇ[illegible] వందల నవలలు మాత్రమే వెలువడియుండినను, సుమారు [illegible] యెనుబది చరిత్రాత్మకనవలలు కలవు. మన మెంత పుణ్యులమ[illegible] గ్రంథకర్తల తరము గాని పని మన యాంధ్రగ్రంథకర్త ల[illegible] చేసిరి, చేయుచున్నారు!

చరిత్రయందలి యంశ[illegible]లను నవలయందు చేర్చినంత మాత్రమున నవల చరిత్రాత్మకనవల [illegible]గు నని మన గ్రంథకారులు తలఁచుచున్నట్టు తోఁచెడిని. ఆర్యులారా, గ్రంథకర్తలారా, నన్ను మన్నింపుఁడు. ఇది దురభిప్రాయము. నిజ మగు చరిత్రాత్మకనవలయందు చరిత్రాంశము లతిస్వల్పములుగా నుండును. అట్టి యంశము లేనియెడలనే చరిత్రాత్మకనవల యగును. ఫరాసు గ్రంథకారుఁ డైన అలెగ్జాండరు డుమా గారి చరిత్రాత్మకనవలలయందు చరిత్రమే లేదు. స్కాట్టుగార (Fortunes of Nigel) అను చరిత్రాత్మకనవలయందును చరిత్రాంశము లే దనియే చెప్పవచ్చును. అట్లయిన నివి చరిత్రాత్మకనవల లెట్లగు నని మీ రడుగవచ్చును. చరిత్రాంశములనే గాని, అప్పటి యాచారవ్యవహారములను తెలిసికొనుటకు చరిత్ర లంతగా నుపయోగింపవు. అనుగుణము లగు దేశకాలపాత్రవర్ణనములే యుపయోగించును. ఈ సంగతులను ప్రోఁగుచేసి నవలయం దిమిడ్చిన అది చరిత్రాత్మకనవల యగుచున్నది. అందుచే ఆ కాలమును మనము సూక్ష్మదృష్టితో చూడఁగలుగుదుము. ఇంతేల, చరిత్రాత్మకనవల యనునది యాత్మవిరుద్ధ మైన మాట. చరిత్ర నిజమును కోరును. నవల కల్పితము. ఈ రెండింటికిని సంబంధ మెట్టిది? ఇట్టి సంబంధమును కలుగఁజేయుట కష్ట మని గ్రహించినవా రగుటచేతనే ఆంగ్లగ్రంథకర్తలు నవలలను వ్రాయుచుండినను చాల కాలము చరిత్రాత్మకనవలలను వ్రాయఁబూనుకొనలేదు. ఆంగ్లభాషయందు మొట్టమొదట నవల వెలువడిన 68 సంవత్సరములవఱకును చరిత్రాత్మకనవలయే లేదు. మన యాంధ్రభాషయందు చరిత్రాత్మకనవలను వ్రాయుట యింతకంటెను కష్టము. కారణము : మన దేశస్థితులను ఆచారములను సూక్ష్మముగా వర్ణించు గ్రంథము లతిస్వల్పములు. లే వనినను తప్పు గాదు.

ద్రవిడ భాషలు

కొత్తా వేంకటరావు గారు, ఎమ్. ఏ., ఎల్. టి.

ద్రావిడులు ఆర్యులకు పూర్వము హిందూస్థానమం దుండెడి వారు. వీరు ఈ దేశమున కనాదివాసులో లేక యార్యుల వలెనే యితరదేశములనుండి వచ్చిరో నిర్ధారణ చేయుట కాధారములు సరిగా లేవు. భాషాసంబంధములను బట్టి చూడఁగా ద్రావిడులు ఉత్తరహిందూస్థానమందు కొంత కాలము, అనఁగా ఆర్యులు రాక పూర్వము, నివసించి తరువాత ఏ కారణములచేతనో దక్షిణమునకు వచ్చినట్లు కనఁబడుచున్నది. ప్రస్తుతము ద్రావిడులు ముఖ్యముగా దక్షిణహిందూస్థానమునందు నివసించియున్నారు. వీరు వాడుక చేయు భాషలే ద్రవిడభాషలు. ఉత్తరమున కొంత దేశములో ఒరియా, పశ్చిమమున కొన్ని దేశములలో గుజరాతి మహారాష్ట్ర భాషలు తప్ప, మిగిలిన దక్షిణహిందూస్థానమం దంతటను వింధ్యము మొదలు కన్యాకుమారివఱకుఁ గల దేశములో ఒకే భాషాభేదములు వాడుకలో నున్నవి. ఈ భాషల కన్నిటికిని మాతృక యొక్కటే. ఈ భాషాభేదములయొక్క కొసకొసలు బంగాళమునం దున్న రాజమహాలు కనుమలలోను బెలూచిస్థానములోను కూడ కన్పట్టుచున్నను దక్షిణహిందూస్థానమే వీనికి ముఖ్యమైన యునికిపట్టు. ఉత్తరసింహళమునందు కూడ ఈ భాషయే వాడుకలో నున్నది.

ఈ భాషల సమూహమును ద్రవిడభాష లని వ్యవహరించు చుందురు. చిరకాలము క్రిందట దీనినే కుమారిలభట్టు 'ఆంధ్రద్రవిడ భాష' యని వాడెను. ఇందు సమూహములో నున్న రెండుభాషలకు మాత్రమే ప్రాముఖ్య మీయఁబడెను. పాశ్చాత్యులు దీనినే 'తమూలి యను' భాష యని వాడిరి. కాని, ఇది భాషాసమూహములో ఒక్క భాష పేరగుటచే దీనిని ఆ భాషకు నామముగా నియమించి సమూహమునకు అనుకూలమైన యింకొక పేరును వాడుకలోనికి తెచ్చిరి. సంస్కృతవైయాకరణులు ఈ భాషలను ద్రవిడభాష లనియే వ్యవహరించిరి. దీనిని సంకేతనామముగా గ్రహించినను నష్టము లేదు. 'తామిళ్' 'దమిళ' 'ద్రమిళ' మొదలైన రూపములనుండి యుత్పన్నమై ఆర్యులచేత 'ద్రవిడ' మని వాడుక చేయఁబడినట్లు కనఁబడుచున్నది. ఇట్టి యుత్పత్తికి రెండు భాషలందును తగిన సాంప్రదాయము కలదు. సార్థకముగాఁ గాని సాంకేతికముగాఁ గాని యిదియే యీ భాషాసమూహమున కనుకూలనామ మని శాస్త్రజ్ఞులచే స్థిరపఱుపఁబడినది.

ద్రవిడభాషాసమూహమునకు చేరిన ముఖ్యమైన భాషలు పండ్రెండు. ఇవి యన్నియు ఒక్క మాతృభాషనుండియే దేశకాలభేదముల ననుసరించి మాఱిమాఱి వివిధభాషలుగా పరిణమించి ఆయా దేశభాగములందు వాడుకలో నున్నవి. ఈ పండ్రెండు భాషలలో ఆఱు నాగరికభాషలు ఆఱు అనాగరికభాషలు గలవు.

నాగరికభాషలు


(1) తామిళ్ (2) మళయాళము (3) తెలుఁగు (4) కన్నడము (5) తుళు (6) కొడగు.

అనాగరికభాషలు

(1) తుడ (2) కోట (3) గాండు (4) ఖాండు (5) ఓరాన్ (6) రాజమహాల్.

అనాగరికభాషలకు సాహిత్యసంపద లేదు. అవి ఆయా స్థానములలో వాడుక చేయఁబడుచున్నవి. తుళు కొడగు కూడ నిట్టివే. మిగిలిన నాలుగును, అనఁగా తామిళ్ మళయాళము కన్నడము తెలుఁగు ద్రవిడభాషలలో ముఖ్యమైనవి. వీనికి గ్రంథసంపత్తి మెండు. విపులముగా పెంచఁబడి వాడుక చేయఁబడుచున్నవి. ఈ భాషలను వాడుకచేయు జనసంఖ్యను బట్టియు దేశవిస్తీర్ణతను బట్టియు నివియే ముఖ్యమైనవి. ఇందులో ఆదిద్రవిడభాషా లక్షణములను సరిగా నిలిపియుంచినది తామిళభాష. అయినను, తమిళమే ఆదిద్రవిడ భాష దానినుండియే మిగిలిన భాష లుత్పన్నమైన వనుట సరి కాదు. ఏల యన, తమిళములో కనఁబడని కొన్ని లక్షణములు ఇతరభాషలలో కానవచ్చుచున్నవి. అందుచేత తమిళము కూడ ఆదిద్రవిడభాషనుండి యుత్పన్నమైన యుపభాషలలో నొకటి. కాని, మాతృభాష కాదు. అన్నిటికన్న నిదియే ముఖ్యమైనది. ఇదియే ఆ తల్లికి పెద్ద పిల్ల. మళయాళము దీనికి దగ్గఱి సోదరీమణి. ఇరుగు పొరుగున నుండుటచేతను వ్యవహారములో కలసి మెలసి యుండుటచేతను లక్షణసాదృశ్యము వీనికి మిక్కిలి యెక్కువ. వేఱువేఱు భాష లవునా కాదా యని భ్రమింపఁ జేయుచుండును. ప్రత్యేకముగా వృద్ధి పొందింపఁబడిన గ్రంథసంపద లేనిచో ఇవి వేఱువేఱు భాషలా యనునది సంశయాస్పదమే. మళయాళముకన్న నెక్కువ భేద మున్న దయినను కన్నడము కూడ తమిళమునకు దగ్గఱి భాషయే. లక్షణసాదృశ్యము స్పష్టముగా కనఁబడును. కాని, యెక్కువ విషయములలో భేదము కూడ కనఁబడుచుండును. అట్టి విషయములలో నాలవ భాషయు కనిష్ఠ సోదరియు నగు తెలుఁగుతో పోలికను సూచించుచున్నది. తెలుఁగు కూడ ఆది

ద్రవిడభాషయు దుత్పన్నమై యీ భాషాసమూహమున చేరినదే. కాని, యీసంబంధము మూపటకు [illegible] గాని గాఢ గట్టిదు. తెలుగు. మాతృభాషనుండియు బుగెలిన [illegible] నుండియు కూడ బాగుగా వెల్లడైనది. [illegible] వ్యాకరణాది జాతీయములలోనే కాక వాడుకలో నున్న పదములలో కూడ చాల భేదము కలిగినది. అందుచేత [illegible] సాదృశ్య మేమియు లేనట్టు కనబడును. [illegible] అనేకసాంఘిక రాజకీయదురభిమానములచే ఈ సంపర్కము నెరుగకుండెను. ఈ చిక్కు పూర్వులకు కూడ నున్నట్టున్నది. [illegible] కుమారిలభట్టు (8-వ శతాబ్ది) ఈ భాషాసమూహమును ఆంధ్రద్రవిడ భాష యని నిర్దేశించినాడు. అనగా ఆంధ్రులు వాడుక చేయు భాషను ద్రవిడ భాషనుండి వేరుగా సూచించినాడు. స్పష్టమైన పోలిక కనబడని మాట నిశ్చయమే. అయినను, సంబంధ మున్నట్టు కూడ నిశ్చయము. భాషాసంబంధపరిశీలనవిధానము బాగుగా నెఱిగిన శాస్త్రజ్ఞులచే తెలుగు కూడ ద్రవిడభాషలలో నొకటయే యనియు తక్కిన భాషలతో సంబంధ మున్నదనియు నిర్ణయింపఁబడినది. ఈ భాషలకు వంశవృక్ష మీ తీరున వ్రాయవచ్చును.




ఈ భాషల కున్న పరస్పరసంబంధము పైని సూచించిన రీతిగా నుండును. ఇందు ముఖ్యమైన నాలుగు నాగరిక భాషలకును గల సంబంధము పైని వ్రాసినది చూచిన గోచర మగును. ఒకే భాష నుండి యుత్పన్నమైన యుపభాషలే యైనను దేశకాలానుసారము వాడుకలో మార్పులు కలిగి వేఱువేఱు భాషల క్రింద పరిణమించినవి. ప్రస్తుత మొక భాషను వాడుక చేయువారి కింకొక భాష తెలియదు. ప్రతిభాషకును ప్రత్యేకముగా గ్రంథసంపదయు లిపియు కలవు.

పండితులచేతను వారి ననుసరించిన పామరులచేతను చాల కాలమువఱకు ఉత్తరహిందూస్థానభాషలవలె దక్షిణమున వాడుకలో నుండు ద్రవిడభాషలును సంస్కృతమునుండి యుత్పన్నమైన వని నమ్మఁబడియుండెను. ఆయా భాషలలో వాడుక చేయఁబడుచున్న సంస్కృతపదములను తద్భవములను తత్సమములను బట్టి ఆ భాషలను సంస్కృతభాషావికారములుగా ఆలోచించిరి. భాషలలో సంస్కృతేతరపదరూపములు విశేషముగా నున్నను, దానిని భాషకు ముఖ్యాంగముగా భావింపక యేదో యన్యభాషాసంపర్కముచే కలిగిన సాంకర్యముగా భావించిరి. కాని, ఇది కేవలము తప్పభిప్రాయము. ఇటీవల భాషాసంబంధపరిశీలనతత్త్వమును బాగుగా నెఱిగిన శాస్త్రజ్ఞులు రెండు భాషలయొక్కయు పదరూపజాతీయసాంప్రదాయములను బాగుగా పరిశీలించి యిది కేవలము తప్పభిప్రాయ మని నిరూపించిరి. ఈ ద్రవిడభాషలలో సంస్కృతముకన్న సంస్కృతేతరమే మిక్కిలి యెక్కువ. భాషకు జీవమువలె నుండు ముఖ్యమైన సర్వనామములు సంఖ్యాపదములు క్రియానామవాచకప్రత్యయములు వాక్యరచనలోని పదసరణి మొదలయినవానిని బట్టి చూడ, ద్రవిడభాషలకును సంస్కృతమునకును సంబంధ మేమియు లేదు. కొన్ని పదములు మాత్రము రెండు భాషలలోను వాడుకయం దున్నను, ద్రవిడభాషలలో నవి సంస్కృత పదములుగను తద్భవములుగను తత్సమములుగను వాడుక చేయఁబడుచున్నవి. ఇంతే కాక, అనుదినవ్యవహారములలో వాడుక చేయఁబడెడి తండ్రి తల్లి కొడుకు కూతురు తల కన్ను చెవి నోరు మొదలయిన మూలపదములలో నెన్ని పరిశీలించినను సంబంధము కానరాదు. అట్టి సంబంధ మున్నచో తెలుపుటకు కవియే ముఖ్యసాధనములు. మరియు, ద్రవిడభాషాసమూహములో చేరిన


The Queen of Remedies for all kinds of Gastric Complaints

OMUM-CARPOOR



Henry's Great Indian Remedies Company

15 Armenian Street Madras



The King of Fever Remedies

JVARA-HARI

OMUM-CARPOOR

IS AN EFFECTUAL REMEDY FOR CHOLERA, DIARRHOEA, FLATULENT COLIC, SPASMS, INDIGESTION, Etc.

No School or House should be without this splendid Remedy.

Henry Saltau,

Medical Missionary, Burma, writes :—" I value ' OMUM-CARPOOR ' very highly, and would advise every Missionary to take a supply with him for all bowel troubles. One case comes to my mind of a person who had been brought very low with DIARRHŒA of Dysenteric character and was in a state of collapse. Two doses almost cured the DIARRHŒA and restored the warmth to the body."

E. Trutwein,

Medical Practitioner, writes :—" I have much pleasure in testifying to the wonderful efficacy of ' OMUM-CARPOOR.' It has been tried by me repeatedly in cases of DIARRHŒA, COLIC accompanied with FLATULENCE and other SPASMODIC AFFECTIONS, and I have always found it infallible. No family should be without a bottle or two of this specific."

C. B. Ingham,

Moira College (for Ladies), Bournemouth, writes —" The ' OMUM-CARPOOR ' we find very excellent for INDIGESTION."

Rev. T. F. Nicholson,

Wesleyan Missionary Society, writes :— " I have much pleasure in bearing testimony to the efficacy of your 'OMUM-CARPOOR' in case of CHOLERA. In 1884, CHOLERA was raging in my station, Mannargudi, South India, and in the outlying villages. One day, two men, one of whom was a policeman, came up to my house in great distress asking for medicine. I gave them a fair-sized bottle of your ' OMUM-CARPOOR ' with instructions how to use it. Within a fortnight, they returned to thank me and tell me that SEVEN CHILDREN AND THREE WOMEN had been SAVED thereby, and I had every reason to believe their testimony."

C. S. Srinivasa,

Chairman, Municipal Council, Cuddalore, writes —" I have much pleasure in stating that your ' OMUM-CARPOOR ' was found very useful for CHOLERA if taken in the early stage."

TRADE MARK

See that this Omum-Carpoor ***is on every package***

To be obtained of all Chemists and Dealers

Price: Annas 8, Re. 1, 1-8 & Rs. 2-12 per bottle according to size;

Also in large size (20 oz.) for Planters and Employers of Labour at Rs. 11 per bottle.

HENRY'S GREAT INDIAN REMEDIES CO.

15 ARMENIAN STREET

MADRAS

Telegrams :—

"WAREHOUSE, MADRAS"

యనాగరికభాషలలో సంస్కృతసంపర్క మేమియు కానరాదు. ద్రవిడభాషలే సంస్కృతమునుండి పుట్టినయెడల ఇట్టిది అసంభవము. నాగరికభాషలలో కూడ సంస్కృతపదములను కేవలము నిరాకరించి వాడుక చేయఁదగు భాషలు కూడఁ గలవు. సంస్కృతము లేకుండిన తెనుఁగునకు ఇప్పుడు కొంత కష్టముగా నుండును. కన్నడము మళయాళములకు అంతకన్న కష్టముగా నుండవచ్చును. కాని, ఈ సమూహములో ముఖ్యమైనది యైన తమ్మిళము సంస్కృతభాషను పూర్తిగా నిరాకరించి వృద్ధి పొందఁగలదు. తమ్మిళమునందు గ్రంథరచనలో సంస్కృతము వాడుట చాల తక్కువ. వారిలో గ్రంథరచనయందు సంస్కృతము నెంత తక్కువగా వాడిన అంత యెక్కువ ప్రశస్తము. అదియే పాండిత్యముగా నెన్నఁబడును. సాధారణవ్యవహారములో కూడ సంస్కృతము నుపయోగింపకుండుటయే శ్రేష్ఠముగా గణింతురు. మనుష్యుల పేరులలో కూడ సంస్కృతనామములను భాషాంతరీకరించి వాడుదురు. షణ్ముఖుఁడు అనునది ఆఱుమొగమని వాడుదురు. దీనిని బట్టి చూడ ద్రవిడభాషలకు సంస్కృతము ప్రధానము కాదు. తక్కిన ద్రవిడభాషలందు సంస్కృతము కొంతకొంత యధికముగానే వాడుకలో నున్నది. కొన్నిటిలో సంస్కృతము ఆవశ్యకముగ కూడ తోఁచుచున్నది. దీనికి కారణము ఈ భాషలకు సంస్కృతముతో సహజమైన సంబంధ ముండుట గాదు; సంస్కృతమునం దాఱితేఱిన బ్రాహ్మణపండితులు గ్రంథరచనలోను భాషాభివృద్ధిలోను నెక్కువ శ్రద్ధ తీసికొనుటచే వచ్చిన యనర్థము. తమ్మిళములో నటు గాక సంస్కృతము రాని బ్రాహ్మణేతరులే గ్రంథరచనాసక్తు లగుటచే ఆ భాషయం దంతగా ఈ సాంకర్యము కానరాదు. ఇంకొక సంగతి. వ్యాకరణసాదృశ్య ముండినఁ గదా భాషల యన్యోన్యసంబంధము తేటపడును. ఈ రెండు భాషలకును అట్టి సాదృశ్య మేమియు లేదు. లింగభేదమును చూడుఁడు. ద్రవిడభాషలలో లింగభేదము సహజము, సార్థకము. సంస్కృతములో నట్లు కాదు. వృక్షము పుల్లింగము, కళత్రము నపుంసకలింగము. నామవాచకప్రత్యయములలో భేదము కలదు. ద్రవిడభాషలలో ప్రత్యయములు అర్థ మున్న చిన్న మాటలు, రెండు వచనములకు నొక్కటే ప్రత్యయములు. సంస్కృతములో నట్లు కాదు. ఇంకను అనేకవ్యాకరణవిషయములలో భేదము కలదు. ఇవి యన్నియు బాగుగా నాలోచించి చూచి ద్రవిడభాషాసమూహమునకును సంస్కృతమునకును ఏమియు సహజమైన సంబంధము లేదని, సంస్కృతమునుండి యుత్పన్నము కాలేదని వేఱే చెప్ప నక్కఱ లేదు. ప్రత్యక్షముగా నున్న సంబంధము అన్యోన్యసంపర్కము మొదలయిన వేఱు కారణములచేత కలిగినదే గాని సహజము కాదు. ఇతర సమూహములతో నున్న సంబంధమును గూర్చి చర్చించుటను గ్రంథవిస్తరభీతిచే మానెదను. కాని, సర్వసాధారణముగ పండితపామరులచే నమ్మఁబడుచున్న యంశము, అనఁగా ద్రవిడభాషలు అందు ముఖ్యముగా తెలుఁగు, సంస్కృతమునుండి పుట్టె ననునది కేవలము తప్పని గ్రహింపఁదగియున్నది.

ఇఁక ద్రవిడభాషలను గూర్చి కొంచెము ముచ్చటింతము. ద్రవిడభాష చాల పురాతనమయినది. సుమారు 3000 యేండ్ల క్రిందటనుండే వాడుకలో నున్నట్లు ప్రమాణములు కలవు. ఈ కాలములో వర్తకము సాగించిన పాశ్చాత్యదేశముల భాషలలో ద్రవిడపదములు చిరకాలము క్రిందటనే వాడుకలో నున్నట్లు కానవచ్చుచున్నది. గ్రీకు భూగోళశాస్త్రజ్ఞులచే వాడుక చేయఁబడిన ద్రవిడనామము లనేకము లున్నవి. వీనిని బట్టి చూడ ద్రవిడభాషలు చాల కాలమునుండి వాడుకలో నున్నవనియు, ఆదిభాష సుమారు 2000 యేండ్ల క్రిందటనె యిప్పటి యుపభాషల క్రింద పరిణమించి యిప్పుడవి వాడుక చేయఁబడుచున్న యాయా దేశములందు వాడుకలో నుండినదనియు కనఁబడుచున్నది. కొన్ని ముఖ్యభాషలలో వ్రాఁతకు లిపి భాషకు వ్యాకరణము గ్రంథరచనాచతురతయు అప్పటికే కలిగియున్నట్లు కనఁబడును. ఈ భాషలలో తమ్మిళము మిగుల ప్రాచీననాగరికత కలిగియున్నది. పురాతనగ్రంథములు సుమారు 2000 యేండ్ల క్రిందట రచింపఁబడినవి. భాషయొక్క పురాతనదశ దీనినుండియే విశద మగును. పదములు రూపములు గ్రంథరచన ప్రారంభించుటకు పూర్వము చాలకాలము వాడుకలో నుండియుండవలెను. మొదటి తమ్మిళగ్రంథములలో సంస్కృతము లే దనియే చెప్పవచ్చును. అనఁగా, భాష అన్యభాషాసహాయము నపేక్షింపక భావములను తెలుపుటకు పదసంపదయు సమర్థతయు కలిగియున్నది. ఇంకను అనేకవిధముల పరిశీలించి చూడ, తమ్మిళము బహుపురాతన భాష యని గోచర మగును. అట్టి విషయములో దాని మాతృభాషయగు నాదిద్రవిడభాష విషయమై వేఱే చెప్ప నక్కఱ లేదు. ఈ సమూహములోని మిగిలిన భాషలు కూడ అప్పటి కాలముననే తమ్మిళమునుండి వేఱుపడి అంత వృద్ధిలోనికి రాకపోయినను ఆయా దేశములలో వాడఁబడుచుండెడివి యని యూహింపవచ్చును.

ద్రవిడభాషలలో అందఱకును కనఁబడు విశేష మొకటి కలదు. గ్రంథములలో వాడుక చేయు భాషకును మాటలాడుటలో వాడుక చేయు భాషకును మిగుల వ్యత్యాసము కలదు. ఈ రెండింటికిని ఇంచుక వ్యత్యాస ముండుట అన్ని భాషలలోను సహజమే. గ్రంథస్థమైన భాష వాడుక భాషయంత మార్పును చెందక ఒకదశ వెనుకగా నుండును. అన్యోన్యసంబంధము స్పష్టముగా కనఁబడుచుండును. వాడుక భాషతో పాటు గ్రంథములలోని భాష కూడ అనుగుణముగా మాఱుచు దాని ననుసరించియే యుండును. అట్లుండుటచే గ్రంథములలో వ్రాసినది సర్వసాధారణముగా అవగాహన మగుచుండును. కాని, ద్రవిడభాషలలో నట్లు కాదు. వీనిలో గ్రంథరచన కుపయోగించు భాష వ్యవహారభాషనుండి మిగుల భిన్నమై రెండును వేఱు భాషలా యని భ్రమింపఁజేయుచుండును. బాగుగా చదువు లేక పాండిత్యము తక్కువైనవారికి గ్రంథము లవగాహములు కావు. మాటలాడు భాష మీఱరాని సహజకారణములకు లోనై సతతము మాఱుచుండును. గ్రంథములలో వాడుక చేయఁబడు భాషను తదనుగుణముగ మాఱనీయక ప్రాచీనమైన కట్టుఁ

[illegible] వ్యత్యాసమును కలుగఁజేసెను. ఐనను ఈ నాలుగుభాషలలో ప్రతి భాషయు [illegible] యని చెప్పఁ జేయఁ [illegible] భేదము కలదు. [illegible] ఈ వ్యత్యాసము [illegible] మున్నది [illegible] అనఁగా పద మైన తిన్ననైన తమ్మిళము. [illegible] కన్నడము, తిన్నగా లేక, నాడుక భాష. కన్నడము [illegible] తెలుఁగు [illegible] కూడ ఇట్టి వ్యత్యాసము [illegible] కలదు. భాషయొక్క యీ రెండు దశలను సంస్కృత ప్రాకృతముల కున్న వ్యత్యాసము కానవచ్చును. గ్రాంథికభాష పండితోపాసితమై సంకుచింపఁబడుటచేత ఈ వ్యత్యాస మెక్కువ యయ్యెను.

అనేక కారణములను బట్టి చూడ ఈ సమూహములో ముఖ్య మైన భాష తమ్మిళము. ఇది పులికట్ సముద్రము మొదలు కన్యాకుమారి పడమటి కనుమలు మొదలు [illegible] ప్రదేశమునందు వాడుకలో నున్నది. తిరువాన్కూరులో కొంత భాగమునందును సింహళములో ఉత్తరభాగమునందును కూడ వాడుకలో నున్నది. తమ్మిళభాషను మాటలాడువారు [illegible] సింగపూరు మొదలయిన స్థలములలో విశేషించియున్నారు. భాష పేరు తమిళ్ లేక తామిళ్; దీనికి సంస్కృతనామము 'ద్రావిడ'. 'తమిళ్' 'ద్రవిడ' అనునవి ఒకే శబ్దముగా కనఁబడును. ద్రవిడ యను సంస్కృతశబ్దమునుండి తమిళ్ అనునది పుట్టినది. ఇతరభాషానామములలో [illegible] భాషను పేర్కొనుట అసంభవముగా కనఁబడినను వాడుకను బట్టి సమర్థింపనగును. దక్షిణహిందూదేశములోని జనుల పేర్లు — చోళ కేరళ ఆంధ్ర కళింగ మొదలయినవి సంస్కృతశబ్దములే. ద్రమిడశబ్దము ద్రవిడశబ్దముకన్న పురాతన మైనది. ద్రవిడశబ్దమునుండి తమిళ్ అనునది అనేకసాంప్రదాయపూర్వక మైన స్వరముల మార్పులను పొంది తుదకు తమిళ్ అను శబ్దముగా పరిణమించినది. తమ్మిళమునకు మిక్కిలి దగ్గఱ సంబంధి యగుటచే మళయాళము దాని ననుసరింపవచ్చును. పడమటి కనుమలకు పశ్చిమభాగమునందు మంగళూరు మొదలు తిరువనంతపురము వఱకును గల మధ్యదేశమందు ఈ భాష వాడుకలో నున్నది. ఇది తీరప్రదేశములో తమ్మిళసమ్మిళితమై యుండును. భాష పేరు మళయాళము. ఇంచుక స్వరభేదములతో నామాంతరములు కూడఁ గలవు. ఇది సంస్కృతనామము కాదు. 'మల' = కొండ, 'ఆళమ్' = వాడఁబడునది. ఈ రెండు శబ్దములు కూడి 'మళయాళ' మైనది.

అసలి సంస్కృతపండితులు దీనిని తమ్మిళమునుండి వేఱుగా భావింపలేదు. రెండింటికి నున్న పోలిక యట్టిది. తమ్మిళముయొక్క యుపభాషయా యని కూడ సందేహము కలుగును. శబ్దపుష్టిచేతను గ్రంథరచనాదినాగరికలక్షణములందును తమ్మిళము తరువాత తెలుఁగు ముఖ్య మైనది. మృదుత్వమునందును మాధుర్యమునందును ఈ భాష లన్నిటిలో అగ్రస్థానమున కర్హ మైనది. పులికట్ మొదలు శ్రీకాకుళమునకు నున్న సముద్రతీరదేశమందును [illegible] దత్తమండలములు నైజాము పరగణాలు నాగపూరు [illegible] భాగములందును మహారాష్ట్రదేశమువఱకుఁ గల మధ్యదేశమునందును వాడుకలో నున్నది. ఈ దేశమునే మహమ్మదీయులు తెలింగానా యని వాడిరి. దీనికి సంస్కృతనామము ఆంధ్రము, అనఁగా ఆంధ్రులచే వాడఁబడు భాష. తెలుఁగు మాటలాడువారు ఆంధ్రులు కళింగులు అని రెండు తెగల వారు. ఆంధ్రులు వేదముల కాలము నుండి యున్నట్లు ప్రమాణ మున్నది. 1500 యేండ్ల క్రిందట [illegible] హ్యూన్‌సాంగను చైనాయాత్రికుఁడు ఆంధ్రులను గూర్చి ప్రసంగించినాఁడు. అనఁగా ఆంధ్రులలో తెలుఁగు భాష అనాఁటికే వృద్ధి పొందినది. ఆంధ్రులతో పాటు సముద్రతీరమున కళింగులు నివసించుచుండినను వీరు తక్కువ నాగరికు లగుటచే వీరి భాషకు [illegible] సంస్కృతగ్రంథకర్తలచే ఆంధ్ర మను సాధారణనామమే వ్యవహరింపఁబడెను. కుమారిలభట్టు ఈ భాషాసమూహమును పేర్కొనునపుడు ఆంధ్రమునకు మొదటి స్థానము నొసఁగి ఆంధ్రద్రావిడభాష యని వర్ణించినాఁడు. జనసామాన్యముచేత తెలుఁగు తెనుఁగు మొదలయిన నామాంతరములు వాడఁబడుచున్నవి. తెలుఁగు అను మాట త్రిలింగ త్రికలింగ మొదలయిన మాటలనుండి యుత్పన్న మైనది. తమ్మిళదేశములో 'వడుగు' అని దీనికి పేరు. 'వడ' అనఁగా ఉత్తరము అను శబ్దమునుండి పుట్టినది. అనఁగా, ఉత్తరదేశమందుండు వారలచే వాడుక చేయఁబడు భాష.

ఈ సమూహములో మిగిలియున్న నాగరికభాష కన్నడము. ఇది తెలుఁగునకు కొంత దగ్గఱ సంబంధము గలది. ఇది మైసూరునందును దక్షిణమహారాష్ట్రదేశమునందును కన్నడజిల్లాలయందును ముఖ్యముగా వాడఁబడుచున్నది. నీలగిరిలో కొండవాళ్లచే వాడుక చేయఁబడు బడగభాష కన్నడమునకు ఉపభాష. ఈ భాషలో కూడ గ్రాంథికభాషకును వాడుక భాషకును విశేషవ్యత్యాసము కలదు. ప్రాఁతకన్నడమునకు హళకన్నడ మని పేరు. దీనికి కన్నడము కర్ణాటకము అని రెండు పేర్లు కలవు. తెలుఁగునకు ఈ భాష కున్న యెక్కువ పోలికచేత కాంబోలును తెలుఁగును కలిపి యీ రెండును కర్ణాటకభాష లని వాడెడివారు. కర్ణాటకశబ్దము సంస్కృతశబ్ద మని పండితులచే భావింపఁబడుచున్నది. కాని, ఇది శుద్ధద్రవిడశబ్దము. 'కరు = నలుపు, నాడు = దేశము' కలిసిన కర్ణాటకము 'నల్ల భూమి దేశము' అగును. కర్ణాటక మను మాట సుమారు 1500 యేండ్ల క్రిందటినుండి వాడుకలో నున్నట్టు కానవచ్చును. మిగిలిన భాషలు గ్రంథసంపద లేకపోవుటచేతను విపులమైన దేశములందు వాడుకలో లేకపోవుటచేతను వానిని గూర్చి మనము చర్చింప నక్కఱలేదు. పైని చెప్పిన నాలుగు నాగరికభాషలను వాడుక చేయుచున్న జనుల సంఖ్య యీ దిగువ రీతిగా నుండెను.

తెలుఁగు	...	...	20,697,284.
తమ్మిళము	...	...	17,494,901.
కన్నడము	...	...	10,368,515.
మళయాళము	...	...	6,022,131.

ద్రవిడభాషలు ఇంకొక భాషతో సంబంధింపని ప్రత్యేక భాషాకుటుంబ మని యిదివఱకే గ్రహించినాము. అట్టిచో ఈ సమూహమునకు ముఖ్యలక్షణము లేవై యుండునో. కొన్ని ముఖ్యమైనవి యిక్కడ సూచింతము.

(1) హలంతపదములు లేవు. ప్రతిమాటకును అంత్యమందు అచ్చుండవలెను. 'ఉ' కారము అధికముగా చేర్చఁబడును. మలయాళములో మాత్రము 'అ'కారధ్వని యంత్యమందు వినఁబడును. తెలుఁగులో నున్న సంస్కృతహలంతశబ్దములలో ఇది బాగుగా కనఁబడును. వాక్కు అప్పు మొదలయినవి యుదాహరణములు.

(2) సంస్కృతములోవలెఁ గాక 'ఏ' 'ఓ' కారములకు హ్రస్వదీర్ఘ భేదము కలదు. వానికి ప్రత్యేకాక్షరములు కూడఁ గలవు.

(3) ఒకే శబ్దములోని అచ్చులలో అన్యోన్యమైత్రి కలదు. అచ్చులలో 'అ' 'ఉ' 'ఒ'లు కంఠ్యములు, 'ఇ' 'ఎ' 'ఏ'లు తాలవ్యములు. ఉచ్చారణసౌకర్యముకొఱకు కాఁబోలును ఆయా శబ్దములలోని యచ్చులు అనుకూలముగా మార్చఁబడు చున్నవి.

తెలుఁగు.	చూచుచున్నాను	చూచితిని
	తమ్మునకు	తమ్మునికి
	మనిషిని	మీరున్ను
	కత్తి	కత్తులు

ఇది తక్కిన భాషలలోఁ గూడ తెలుఁగులో నున్నంత విస్తారము లేకపోయినను అరుదుగా కలదు.

(4) హల్లులలో పరుషములు సరళములు అన్యోన్యము సందర్భమును బట్టి మార్చఁబడును. తమిళ మళయాళ భాషలలో పదప్రారంభమున, సరళమును పదమధ్యమందు పరుషమును (ద్విత్వాక్షరములలో తప్ప) ఉండనేరవు. సంస్కృతమునుండి సంగ్రహించిన మాటలలో ఇది బాగుగా కానవచ్చును. దంతము తండ మగును. భాగ్యము పాక్క్య మగును. తెలుఁగులో క చ ట త ప లకు గ జ డ ద బ లాదేశముగా వచ్చుట సాధారణమే.

(5) రేఫభేదములు విశేషము. ర ఱ ఴ అనునవి కలవు.

(6) నామవాచకములలో లింగభేదము సార్థకము. మగ ఆఁడు శబ్దములచే తెలియఁజేయఁబడును.

(7) వచనములు రెండే. సంస్కృతములోవలె ద్వివచనము లేదు. తమిళము మొదలయిన కొన్ని భాషలలో నపుంసకములకు బహువచనరూపము లేదు.

(8) విభక్తిప్రత్యయములలో కొన్ని అర్థముండి వాడుకలో నున్న ప్రత్యేకపదములు (చేత లో నుండి మొదలయినవి). రెండు వచనములలోను ఒకే ప్రత్యయములు.

(9) విశేషణములకు విభక్తివిభజన లేదు. నామవాచకషష్ఠీవిభక్తి విశేషణము. అందుచేత నామవాచకములకును విశేషణములకును విశేషభేదము కానరాదు.

(10) ప్రథమద్వితీయపురుషసర్వనామములును ఆత్మసూచకసర్వనామములును తృతీయపురుషమునుండి భేదములు. తృతీయపురుష సర్వనామము నిర్దేశకసర్వనామములలో చేరును. ప్రథమపురుషబహువచనములో మేము మనము అతిని రెండు రూపములు కలవు. ఎదుటివానిని కలిపి యొకటి కలుపక యొకటి వాడుక చేయఁబడును.

11) సాధారణముగా క్రియలు ధాతుసంచితములు. ప్రత్యయములు సర్వనామసంక్షేపములు. మూఁడు కాలభేదములే నామాంకితములు నున్నవి. ప్రత్యేకముగా కర్మణిప్రయోగార్థకములు లేవు. వ్యతిరేకార్థకక్రియలు ఈ భాషాసమూహమునకు విశేషము.

పైని చెప్పినవి కొన్ని ముఖ్యమైన ద్రవిడభాషాలక్షణములు. భేదములు అంతర్భేదములు అనేకములు కలవు గాని వానిని సూచింపుటకు ఇక్కడ వీలు లేదు. ద్రవిడభాషలలో మనకు ముఖ్యమైన తెలుఁగు తమిళముల పోలికను సూచించు కొన్ని ముఖ్యమైన మాటల పట్టికను క్రిందు పొందుపఱచి యీ వ్యాసమును ముగించుచున్నాను. ముఖ్యమైన మాట లనఁగా సాధారణముగా అందఱిచేతను నదినిత్యము వాడఁబడు మాటలు అంకెలు సర్వనామములు మొదలయినవి. వీని పోలికను బట్టి భాషల సంబంధము నూహించి యివి యేక జనితము లను యథార్థమును గ్రహింపవచ్చును.

తెలుఁగు	తమిళము	తెలుఁగు	తమిళము
తల	తలై	నీరు	నీర్
కన్ను	కణ్	మ్రాను	మరం
చెవి	శెవి	కల్లు (రాయి)	కల్
పల్లు	పల్	ఇల్లు	యిల్
చెయ్యి	కై	ఊరు	ఊర్
కాలు	కాల్	యేనుఁగు	యానై
నాఁడు (రోజు)	నాళ్	ఆవు	ఆ
రేయి	యిరవు	ఎనుము	యెరుమై
కఱ్ఱి (నలుపు)	కర్	పాము	పాంబు
వెల్ల (తెలుపు)	వెల్	కొమ్ము	కొంబు
చాయ (ఎఱుపు)	శే	ఇరువది	యిరువదు
పెను (పెద్ద)	పెరు	నూఱు	నూరు
చిఱు (చిన్న)	సిరు	నేను	నాన్
పులి (పులుపు)	పుళి	మేము	నామ్
ఉప్పు	ఉప్పు	నీవు	నీ
తిను	తిను	వాఁడు	అవను
పో	పో	మీరు	నీంగళ్
నిలు	నిల్	వారు	అవర్ గళ్
ఏగు (నడచు)	ఏగు	అది, యిది	అగు, యి
నగు	నగై	అన్న	అణ్ణన్
అరువు	ఆరు	అక్క	అక్కాళ్
రెండు	యిరండు	మనిషి	మనిదన్
మూఁడు	మూం(డ్రు)	పెండ్లాము	పెండాట్టి
నాలుగు	నాలు	పిల్ల	పిళ్లై
ఐదు	ఐందు	కుమారుఁడు	కుమారన్
ఆఱు	ఆరు	నిప్పు	నెరుప్పు
ఏడు	ఏళు	చావు	సావు
తొమ్మిది	ఒంబదు	మున్ను	మున్
పది	పత్తు	ఎవరు	యార్

భీముని ప్రతిజ్ఞ

వాసుంది రామశాస్త్రి గారు

శ్రీ ఆంధ్ర మహాభారతము సభాపర్వము ద్వితీయాశ్వాసము నందు

ఉ. అమ్మదిరాక్షి వీక్షితహరిణాక్షిఁ గలాపవిలాసి కేశభా
రమ్మన నొప్పు దానిఁ దన రమ్యపృథూరుతలంబు నెక్కఁగా
రమ్మని సన్న సేసె ధృతరాష్ట్రసుతాగ్రజుఁ డప్పు డాని దూ
రమ్మునఁ జూచి కౌరవకురంగమృగేంద్రుఁడు భీముఁ డల్కతోన్. [247

క. లయసమయదండధరని
ర్దయుఁడై ధరణీశు లెల్లఁ దన పలుకులు వి
స్మయసంభ్రమసంభృతు లయి
భయమున వినుచుండ నిట్లు పలికెన్ సభలోన్. 248

ఉ. ధాయలశేరాజ్యసంపద పరంబునఁ గోమలిఁ గృష్ణఁ జూచి సం
ఘోరునిజోరుదేశమున నుండఁగఁ బిల్చిన యిద్దురాత్ము దు
ర్వారమదీయబాహుపరివర్తిత చండగదాభిఘాతభ
గ్నోరుతరోరుఁ జేయుదు సుయోధను నుగ్రరణాంతరంబునన్. 249

వ. అని సర్వజనభయానకక్రోధవివశుండై యాయుధంబు లున్న వల
నికి దృష్టులు సలుపుచు నగ్రజు మొగంబు సూచుచున్న భీమ
సేను నతిరౌద్రాకారంబు సూచి భీష్మవిదురద్రోణాదు లిది
కోపంబున కవసరంబు గా దని యాతనిం బ్రశాంతచిత్తుం జేయు
చున్నంత. 250

అని యున్నది. ఇందు భీముఁడు తన భార్యను దుర్యోధనుఁడు దన యూరువు నెక్క ర మ్మని సంజ్ఞ సేయఁ జూచి సహింపఁజాల కట్టి మహాపతివ్రతను దుష్టుఁ డే యూరుదేశమున నెక్కఁగోరెనో యా యూరుభంగమే వానికిఁ దగిన ప్రాయశ్చిత్తమని తలంచి దుర్యోధనుని యుద్ధమందుఁ దన గదాహతిచే నట్లు సేసెద నని ప్రతిజ్ఞ సేసెను. ఉత్తమక్షత్రియుఁడును మహావీరుఁడు నగు తనకు శత్రువును నిష్కృతిచేఁ గాక యుద్ధమునఁ జంపుటయే యుచిత మని యెంచి యిప్పుడే యుద్ధము సేయు తలంపుతో నాయుధముల వంకఁ జూచి యన్న యగు ధర్మరాజు ననుజ్ఞకొఱకు అతని మొగంబును జూచెను. ఇట్లుండ నప్పుడు భీష్మ విదుర ద్రోణాదులు "ఇది కోపమునకు సమయము గా" దని పలికిరి కదా. లోకమం దొక పురుషమాత్రుఁడు సహింపరాని పరాభవము సభలోఁ దన భార్యకుఁ గలిగినప్పు డట్టి మానధనుఁడు నతివీరుఁడు నగు భీముఁ డెట్లు సహించియుండును? అని కోపమునకు సమయము గాదా? భీష్మాదుల యభిప్రాయ మేమి? ద్రౌపది ధర్మనిర్ణయమును గోరితి మ్మడిగినప్పు డేమియుఁ జెప్పక యూరకుండినవా రిప్పు డీ భీమునితో నిట్లు

చెప్పుటకుఁ గారణ మేమి? దుర్యోధనునందు పక్షపాతమా? పాండవు లందు వంచనమా? అ దేమియును గాదు. దూరదృష్టి గల భీష్మాదు లప్పు డాతని నివారింపకున్నచో నప్పుడే వారికి యుద్ధము సిద్ధమగు నట్లు దలంచి యట్లు కాకుండఁగ వారించియుందురు. భీముఁ డా యుధముల వంకఁ జూడ నాతని తలం పట్టిదిగాఁ గానఁబడినందున యుద్ధ మైనప్పుడు వారిలో నెవ్వరికైనను హాని తప్పదు కావున, సుపాయాంతర మున్నప్పుడు యుద్ధము దూష్య మగుటను నీతినిపుణులును సమపక్షపాతులును నగు భీష్మవిదురద్రోణాదు లతని నివారించుట తప్పిదము గాదు. మొదట నే వారు "జూద మనర్థము వల" దని చెప్పినప్పుడు ధృతరాష్ట్రుఁడు "సుహృద్ద్యూత" మని చెప్పియుండుటచే సుహృద్ద్యూత మనర్థావహము గాదు కావున నిప్పు డా ధృతరాష్ట్రుఁడు దాను చెప్పినట్లే పాండవుల కనర్థము గాకుండఁ దన మాటను వ్యర్థము గాకుండఁ జేసినచో యుద్ధ మక్కఱ లేకయే పాండవుల రాజ్యాదిసంపదలు వారికి మరలఁ జెందును కౌరవులకును హాని వాటిల్లకుండును గావున ధృతరాష్ట్రుని యభిప్రాయము దెలియువఱకు నిది కోపమునకు సమయము గా దని వారించియుందురు. అట్లు కాని నాఁడు యుద్ధము వచ్చు నని వారి యభిప్రాయము నిగూఢముగా నుండును.

ఇట్లుండ నంతట ధృతరాష్ట్రుఁడును దన యింటఁ గలిగిన యుత్పాతములను గాంధారివలన విని యదరిపడి ద్రౌపదిని బిలిచి సాంత్వవచనముల నామెను గొంత యుపశాంతిపఱచి వరము లిచ్చి ధర్మరాజాదిసోదరుల నందఱిని దాస్యమువలనఁ బాపి వారి రాజ్యసంపదలను వారికి మరల నిచ్చి తాను మొదటఁ జెప్పిన సుహృద్ద్యూత మను మాటను యథార్థ మగునట్లు సమర్థించికొని యింద్రప్రస్థమునకుఁ బంపెను. అప్పుడు భీముఁడు దాని నెఱిఁగి తమకు దాస్యవిముక్తియు రాజ్యప్రాప్తియు స్త్రీమూలముగ నయిన దగుటకు విషణ్ణుఁడయి కన్నులెఱ్ఱసేసి సంగరమున శత్రువులను పరాక్రమముచేఁ జంపి రాజ్యమును గొందు నని పలికెను. కాని, యట్టి భీముని ధర్మరాజు సాంత్వవచనములచే నివారించి ధృతరాష్ట్రుని శాసనమును మన్నింపవలయు నని తమ్ములును ద్రౌపదియుఁ దానును రథము లెక్కి యింద్రప్రస్థమునకుఁ బోయిరి. భీముని ప్రతిజ్ఞయు యుద్ధ మయినప్పుడే తా నట్లు చేయుటకుఁ గా నయినది కావున, యుద్ధమే లేనప్పు డాతఁ డట్లు సేయమి యతనికిఁ బ్రతిజ్ఞాభంగము గాదు. పాండవు లింద్రప్రస్థమున రాజ్యము సేయుచుండఁ గొన్నాళ్లకు మరల జూదము మాడించుటకు ధర్మరాజును ధృతరాష్ట్రుఁడు పిలిపించెను. ధృతరాష్ట్రు నాజ్ఞఁ

దప్పరా దని యాతఁడు వచ్చి శకునితో మరలఁ జూదమాడి యోడెను. ఈ రెండవ జూదమందలి సమయనిర్ణయప్రకారము పాండవులరణ్యమునకుఁ బోనున్నప్పుడు భీముఁడు సభాపర్వము 2-వ ఆశ్వాసము, 274-వ పద్యము :

క. సాహసమున మద్బాహుగ
దాహతి దుర్యోధనాది యగు శతము జగ
ద్రోహముఁ జంపుదు నత్యు
గ్రాహవమున హరిహరాదు లడ్డం బైనన్.

అని దుర్యోధను నొక్కనినే కాక వానితోడ వాని సోదరుల నూర్వురను గూడఁ దన గదచే యుద్ధమందు హరిహరాదు లడ్డము వచ్చినను జంపుదు నని మరలఁ బ్రతిజ్ఞఁ జేసెను. ఇందు "సాహసమున" అని యున్నది. దాని కర్థ మేమి? అది యెవరి మాట? సాహస మనఁగా ధైర్యముగాని పరాక్రమము గాని యర్థ మన్నచో నది చెప్ప నేల? భీముని మాటయే యది యైన పక్షమున "నేను ధైర్యము చేత లేక పరాక్రమముచేత నూర్వురఁ జంపుదు" ననియే కదా చెప్పవలయును. అట్లు భీముఁడు దన్నుఁ గూర్చి తాను జెప్పుకొనునా? అందు విశేష మేమి యున్నది? ధైర్యము పరాక్రమము లేక నూర్వురను జంపుట యట్లగును? కావున నది "సాహసమున" అనునంతవఱకును భీమవచనము గాదు. కథకుని వచనముగా నప్పుట యుచితముగా నున్నది. మద్బాహు — అనునది మొదలు భీముని మాట. సాహస మనఁగా నవాలోచితము. అది యెట్లన భీముఁడు క్రోధావేశమున గదచే నధఃకాయమందుఁ గొట్టరా దను నియమము మఱచి యట్లు ప్రతిజ్ఞ సేసినవాఁడు. అది సాహసవచన మన్నందునకు "హరిహరాదు లడ్డం బైనన్" అనునదియే జ్ఞాపకము. యుద్ధ మైనప్పుడు దుర్యోధనుని యూరుభంగవిషయములోనే హరిహరాదు లడ్డువచ్చినను వాని నట్లే చంపుదు నని యాతని యభిప్రాయ మగును. వానితో యుద్ధమే తప్పినప్పుడు ప్రతిజ్ఞాభంగము లేదని మన మెఱుంగవలయు. ఆపిమ్మట

ఆ. దుష్టచిత్తుఁ డైన కష్టు దుర్యోధను
శిరముఁ దన్నువాఁడ ధరణిఁ గూల్చి
హీనుఁ డైన దుస్ససేనుని వధియించి
వేఁడి రక్త మానువాఁడఁ గడఁగి.

అనుదానిలో దుర్యోధను బడవైచి వాని శిరము దన్నుటకును దుశ్శాసనుని రక్త మాస్వాదించుటకును మరల నొక ప్రతిజ్ఞను జేసెను. ఇట్లు వచనములలో వేఱు వేఱుగఁ జెప్పుటచే నవి నాల్గుగాఁ గాన్పించును. కాని, దుర్యోధనుని విషయమైనవి గదచే యుద్ధమం దూరుభంగము చేసి పడియున్న వాని శిరముఁ దన్నుట. ఇవి యేకకాలకృత్యములే యగుటచే నివి కలిసి యొక్కటియే ప్రతిజ్ఞ. దుశ్శాసనుని వధియించి వాని రక్త మాస్వాదించుట యిది యొక ప్రతిజ్ఞ. ఈ రెంటును భీముని యభిప్రాయములో ముఖ్యములు. "నూర్వురను జంపుదు" నను దానిలో వారి నందఱిని దాను చంపుటకే కాని తానే చంపవలయు నను నభిప్రాయము గాదు. "సాహసమున" అను పద్యమందలి "శత" పదము బహుపరము గాని శతసంఖ్యాపరము గాదు. ఇట్లు సభాపర్వమందలి ప్రతిజ్ఞావచనముల యభిప్రాయము. ఈ యభిప్రాయము కర్ణపర్వమందు స్పష్ట మగును. అది యెట్లనఁగా: ధర్మరాజు కర్ణుచే నొచ్చి పరిభవింపఁబడి శిబిరమునకుఁ బోయియుండ నర్జునుఁడు దూరముగ సంసప్తకులతో యుద్ధముఁ జేయుచు నన్న గారియెడలఁ గర్ణుఁడు సేసిన ప్రతిజ్ఞ స్మరించి తల యెత్తి చూచి కర్ణుని యాటోపమును గని త్వరపడి తన రథమును భీము నొద్దకుఁ గొనిపోవ శ్రీకృష్ణునితోఁ జెప్పెను. అతఁ డట్లు చేయ భీమునిఁ జేరి యన్న గారి నడిగి యతఁడు శిబిరమునకుఁ బోయినట్లు విని యతని సేమము దెలియుటకు భీముని వెళ్లు మని కోరఁగా నతఁడు దాను సేయుచున్న యుద్ధమును విడిచి వెళ్ల నని చెప్ప నర్జునుఁడే శిబిరమునకు వెళ్లి యతనిని గలిసి విషణ్ణుఁడై యున్న యాతని విషాదమును కృష్ణార్జును లిరువురును దీర్చి "కర్ణునిఁ జంపి వత్తు" మని ప్రతిజ్ఞ సేసి మరల యుద్ధరంగమునకు వచ్చి యొకదెసఁ దాను కురుసేనతో యుద్ధము సేయుచు మరలఁ గర్ణుని యాటోపము సూచి తాను భీముని యొద్దకు వచ్చి యన్న క్షేమమును దెలిపి భీమునిఁ దప్ప దీర్చికొ మ్మని చెప్పి కర్ణుని యుత్సాహముచే విజృంభించుచున్న కురుసేనలపైఁ గవిసె.

చ. తొడరి భవత్తనూజులు పదుండ్రు సముద్భటసింహనాదులై
కడిఁది నుఁ జుట్టుముట్టుటయు వారల సూతహయధ్వజంబులం
బొడిపొడిసేసి యాతఁడు రిపుల్ వెగడంద వెడంద తూపులన్
మెడలు దెగంగనేసి రణమేదినికిన్ బలిసేసె నత్తలల్. క. 8. 180

ఇం దర్జునుఁడు పదుగురు ధృతరాష్ట్రపుత్త్రులఁ జంపిన ట్లున్నది. ఇంకను

వ. నీ కొడుకులు కవచియు నిషంగియుఁ బాశియు దండధారుండును ధనుర్గ్రహుండును నలోలుపుండును సహుండును షండుండును వాతవేగుండును సువర్చసుండును గూడి కలిసి వివిధవిశిఖంబుల నతనిం బొదివిన నంతకుమున్న దుశ్శాసనరక్తపానకాతుకాధీనమానసుం డైన యా భీమసేనుపై నెవ్వరు గడంగుదురో యని కన్నిడియుండి యతం డప్రతిహతంబుగాఁ బ్రతిన దీర్చుటకుఁ బ్రీతచిత్తుం డగు ఫల్గునుండు భల్లదళకంబున నక్కుమారదశకంబు శిరంబులు దునుమాడె. ఆ భీమార్జునుల యాటోపంబున కోటమి నీ సైన్యంబు సమరవిముఖం బయ్యె. 228

ఇచ్చటఁ గూడ నర్జునుఁడు పదుగురు ధృతరాష్ట్రపుత్త్రులను జంపిన ట్లున్నది. కావున, "భీముఁడు నూర్వురఁ జంపుదు" నను ప్రతిజ్ఞ యెట్లు నిర్వహింపఁబడెను? దీనిని శంకించుకొనియే కాఁబోలుఁ గొన్ని క్రొత్త ముద్రితపుస్తకములలో మీఁదఁ జెప్పిన 228-వ వచనమందు 1 "ఫల్గునుండు ప్రీతచిత్తుండై యుండె నంత భీముండు భల్లదళకంబున—" 2 "నట్టి భీముని యాటోపంబున కోటమి" అనియుఁ బాఠములను దిద్దినట్లు కానిపించుచున్నది. కాని, వారీ వచనమంగు మాత్ర మిట్లు గిద్దినను, అంతకు ముందే "చ. తొడరిభవత్తనూజులు" అను 180-వ పద్యములో మఱియొక పదుగురు దుర్యోధనుని సోదరు లర్జునుచేఁ జచ్చినట్లు స్పష్ట మగుచుండ దీనిని దిద్దిన

లాభ మేమియైనా గానరాదు. మఱియు, దుశ్శాసనుని వధించి వాని రక్త మాస్వాదించి భయంకరుఁడై యున్న భీమునిఁ జూచి [illegible] శత్రులు పాఱిపోవు చుండినప్పుడు

గీ. కదనమున [illegible] దుశ్శాసనుని రక్త మానినట్టి భీముని [illegible]
[illegible]
[illegible]

ఇదియె సమస్తముం [illegible] దానిఁ దలంపు మిత్రుఁడవ్. 231

అను పద్యములో భీమార్జునుల యుద్ధపు సామర్థ్యమును గానిపించుచున్నది. మీరు వచనములో భీముని ప్రతిజ్ఞకు భంగము వచ్చునని శంకించిరేని యప్పటి బాణములను దిద్దియుందురు. కాని, అట్లు దిద్దివేయకుండ నుపపత్తిని జెప్పుట సముచితము కాదా? అది యట్లున్న, మీరుఁ జెప్పియున్నాను. భీమునకు ముఖ్యప్రతిజ్ఞలు రెండు: సుయోధనునిఁ దన గదచే యుద్ధరంగమందుఁ [illegible] వాని శిరము దన్నుట, దుశ్శాసనుని రక్త మాస్వాదించుట. ఈ యభిప్రాయ మీలెని వచనములలో నె స్పష్టపఱుచున్నది.

క. నిను మేను జేయఁబూనిన
పనులం బొకటి గద చేతఁ బాపాత్ము సు
ధనుఁ బొరిగొని తలఁ దన్నుగు
నను రెండవ పనియుఁ దీర్ప నరిగెద నెలమిన్. 226

అను పద్యములో రెండే [illegible] ముఖ్య [illegible] భీముఁడే చెప్పుచున్నాఁడు. అతని ప్రతిజ్ఞ నెఱవేఱుట నెఱింగినవాఁడే కావున నప్పుడు [illegible] ప్రతిజ్ఞలు [illegible] సుయోధనదుశ్శాసనుల [illegible] భీముని ప్రతిజ్ఞను స్మరించి [illegible] చెప్పుచున్నారు. భీముని ప్రతిజ్ఞానిర్వాహ [illegible] కొంత భాగములో భంగము కలిగినట్లు [illegible] వారును నొప్పుకొనక తప్పదు. భీముఁడు సహోదరులను దన గదచేతఁ గదా చంపుదు నని ప్రతిజ్ఞ సేసినాఁడు. అట్లుండ మీరు 228-వ వచనములో "భల్లదళకమున [illegible] దశకంఠు శిరంబులు [illegible]" అని యున్నది కదా! గదచేఁ జంపుటకు భల్లములచేఁ జంపుట యెట్లు సరిపడును? ఇట్టి యనవసరపు దిద్దుపాట్లనేకములు భారతమందుఁ గాన్పించుచున్నవి. కవికృత పాఠములను దిద్దుటకంటె వానికిఁ దగిన రీతి నుపపత్తులు నాలోచించుట యుచిత మని నా యభిప్రాయము.

రాణీ దుర్గావతి

కొండెపూడి బాలకృష్ణయ్యగారు

శ్రీరోదాత్తుఁడు గోండురాజ్యజనకా! (?) తేజోవిహీనుల్ మహా
భీరుల్ సత్కులు లైనమాత్రమున నే పెంపంచు నీ సంఘసం
స్కారుల్ నేఁడొనరించు కార్యముల మున్నల్పక్ ప్రయత్నించు నీ
చారిత్రంబు స్మరింతు భావము రహించన్ రాణి! దుర్గావతీ! 1

మ. చదువన్ గానము సేయ వందఁగను రాజ్యంబేలఁ బ్రాణేశు స
త్పదముల్ గొల్వఁగ జాతిగౌరవము గాపాడన్ జలంబూని దు
ర్మదగర్వాంధరిపువ్రజంబు ననిలో ర్మర్దింప హిందూవనిన్
ముదితల్ నేర్తు రటంచుఁ జాటితివిగా ముమ్మాటి రాజ్ఞీమణీ! 2

శా. ప్రాణం బుండినదాఁక వీరరణిన్ వర్తించెద న్నాని సేఁ
బాణిన్ మోమునఁ జేర్చి దీనత నినున్ బ్రార్థింప నన్వార్థ ధీ
శ్లీనాథుం దమదంబఁ బంపి రిపుఁ మాలింపంగఁ దీండ్రించు నీ
'రాణీ' యంకము దుర్గనామ మవనిన్ రాణించెఁగా తల్లిరో! 3

మ. ఫలుల నిద్దుర లేప కుంజముల [illegible] బ్రవేశించి గ
ర్జిలు నవ్వాని రవంబు లూడిపడఁగన్ జేగోయిఁ దాటించుచున్
లలిఁ గ్రోత్రంబులఁ బట్టి యీడ్చి ధరఁ గూలన్ ద్రోయు నీ కింక బె
బ్బులులన్ బోలినవారు లెక్కయె యనిన్ బోరాడ! దుర్గాంబికా! 4

శా. వేదండంబులఁ జంపి తత్తడుల నుర్విన్ గూల్చి కాల్బంట్ల నా
నాదిక్కుల్ పరవంగఁ జేసియుఁ జమూనాథాళి న్రుక్కించి ద
ర్పోద్రగ్రాంచితసాహసాకృతిని నత్యుగ్రంబుగాఁ బేర్చి సం
దూదేశాంగన పేరు నిల్పితివిగా దోశ్శక్తి? దుర్గావతీ! 5

శా. ఆసఫ్ఖానుఁడు ప్రాణముల్ నిలుప నల్లా యంచు వాపోవఁగా
గాసిన్బెట్టెడి యమ్మ వాఁడు దని యక్బర్షాహ సగ్గొంద బా
హాసామర్థ్యము విక్రమంబు విలువిద్యా ప్రౌఢిఁ జూపించు ని
దౌ సంగ్రామవిచిత్ర మెన్నఁ బరమమ్మా మాకు దుర్గావతీ! 6

మ. తనయుం డాహవభూమి సల్గినఁ దనస్థానంబు దుర్గంబుగాఁ
దను వెల్లన్ నిశితాస్త్రశస్త్రహతి బాధ న్గార్చినన్ సైనికుల్
రణరంగంబున నొంటిఁ జేసి చనినన్ లావుప్ప వీరవ్రతం
బును బోనాడక పోరు సల్పితివి భూమున్ మెచ్చ దుర్గాంబికా! 7

మ. తరుణీ! నీ సరి గానలే నని యొకం డాఁగా మానసింహుం? డసహా!
యరివిధ్వంసిని వీవు కాళికవె సత్యం బా నవన్నాదె తో
డరుమల్లుండు? బలారె! వేగ మని పల్కన్ లేదె యాబూఫజల్!
పురుల్ జెండుచు నాజి నీవు విహరింపన్ గాంచి దుర్గావతీ! 8

శా. మేలా కూరశిరోవతంసమయి భూమి న్వెల్గు దుర్గాంబవున్
మాల న్వాడెడి పూలఁ గూర్చు టని సంభావించి సద్భక్తి శా
ర్దూలాళి న్మదదంతిసంతతిని సంతోషంబున న్గూర్చి నే
లీలామాలిక గానొసంగి తివె మేల్మి న్గొమ్మవీరాంగనా! 9

జలసూర్యకిరణ ప్రకృతి చికిత్స

—ల్లాప్రగడ సుందరరామారావు గారు

నీటిలో స్నానము చేయుటవలన దేహామాలిన్యము నంచి స్వచ్ఛత కల్గునను నీడి సంగతి మనుజులకు అనాదిసిద్ధముగా తెలిసియే యున్నది. కాని, సమస్తజాడ్యములు నీటివల్లనే నివారణ చేయవచ్చునను జ్ఞానము చాలవఱకు మనుజులకు కలుగలేదు. మొదట జలచికిత్స యెట్లు ప్రారంభించి యెట్లు వృద్ధిలోనికి వచ్చి ప్రముఖత చెందినదియు క్లుప్తముగా వ్రాయుచున్నాను.

ఆదిని విన్సెంట్ ప్రిసినిట్జి గారు ఈ జలచికిత్సను కనుపెట్టెను. ఈయన ఆస్ట్రియన్ సైలీషియాలో గ్రాఫెన్‌బర్గ్ గ్రామమునందు 1799-వ సంవత్సరము అక్టోబరు నాల్గవ తేదిని జన్మించెను. ఇతడు పేద పాలము కాపువాని కుమారుడు. తండ్రి వృద్ధుడగుటచే అతనిని పోషించుటకు చిన్నతనమునుండియు ఇతడు సంసారభారమును వహింపవలసినవాడాయెను. కనుక, భగవదనుగ్రహమువలన తన తెలివితేటల నుపయోగపఱచి నీటివైద్యమును కనిపెట్టెను. 1826-వ సం. న తన జన్మస్థానమునందు మొదటి జలచికిత్సాశాలను నిర్మించి అనేక రోగములు కుదిర్చి కీర్తి గాంచినవాడై 28-వ నవంబరు 1851-వ సం. లో చనిపోయెను.

అనంతరము ప్రిసినిట్జి గారి సమకాలికుడగు జోహాన్ స్క్రాత్ గారు గూడ జలచికిత్సావిషయమై చాల దూరము పరిశ్రమ చేసి వృద్ధిలోనికి తెచ్చిరి. స్క్రాత్ గారు తమ యనుభవమును ప్రకృతిలోని మార్పులను సృష్టిలోని జంతువులను గనుటవలననే గ్రహించి కీర్తి గాంచగలిగిరి. వీరు జబ్బుగానున్న కాలములో ఏ విధమైన యాహారము లోపలికి పుచ్చుకొనగూడదని చెప్పుటలో ప్రిసినిట్జి గారితో భేదించిరి. నీటి వైద్యముతో పాటు పరిశుభ్రవాయువు వ్యాయామము కఠినమైన పథ్యము కూడ వ్యాధులను కుదుర్చుటలో చాల సామర్థ్యము కలదని బోధ చేసిరి.

వీరి యుభయుల తరువాతను రిక్లీ గారు నీటి యావిరి స్నానములవలని లాభము కనిపెట్టినవారిలో మొదటివారు. దీనిని బట్టి ఆతపస్నానమనగా సూర్యరశ్మిచే చెమట తెప్పించుటవలన రుగ్మతలు పోవునని కనిపెట్టగలిగెను. 1865—1868 నాలుగు సంవత్సరములలో తాను స్వయముగా ప్రతి యుదయమున తన దేహమును ఎండలోను గాలిలోను నుంచుటవలన గలిగిన లాభమును ప్రపంచమునకు చెప్పగలిగెను.

నీప్ గారు కూడ కొంత కాలమునకు జలచికిత్స యను ప్రకృతి వైద్యములో అత్యద్భుతసామర్థ్యమును కనబఱచిరి. ఈయన యొక కాథలిక్ ఫాదరీగా నుండి మొదటి నీటి వైద్యుడని పేరు గాంచిన జర్మన్ డాక్టరు హాన్ గారి గ్రంథావలోకనమువలన తనకు జలచికిత్సాజ్ఞానోదయము కలిగెనని వ్రాసియున్నాడు. తన బుద్ధిబలముచేత తనకు గలిగిన జ్ఞానమును వృద్ధిపఱచుకొని తడిగుడ్డలతో కట్లు కట్టుట నీటి ధారలవలన వ్యాధులను నివారింపజేయుట నీటివలన విరేచనసాధనములు చేయుంచుట మొదలైన యుపాయములు కనిపెట్టగలిగెను.

పైనుదాహరించిన యందఱి తరువాత చాల కాలమునకు ప్రస్తుతము రోగాద్వైతసిద్ధాంతమును అనగా అన్ని వ్యాధులకు నొకటే కారణము అన్ని వ్యాధులను నివారణ చేయుటకు నొకటే సాధనమను నవీనశాస్త్రమును కనుపెట్టిన లూయీ కూనే గారుదయించిరి. వీరి జన్మస్థానము జర్మనీదేశములోని లీప్‌జిగ్. వీరి కుటుంబములో నెందఱో మాలికాదులు తిని రుగ్మతలు పోగొట్టుకొనలేక దేహములు చాలింపవలసినవారైరి. వీరికి కూడ నడివయస్సు వచ్చెడి వఱకు ఎన్ని సాధనములు చేసినను శ్వాసకోశములోని జాడ్యమును జీర్ణకోశములోని వ్యాధియు పోనందున అదివఱకు ఆచరణములోనున్న జలచికిత్సాసాధనములవలన తాత్కాలికనివారణము కలిగినను పూర్ణారోగ్యము రానందున వీరు తమ బుద్ధిని అనుభవమును నుపయోగపఱచి క్రొత్త శాస్త్రమును కనుపెట్టగలిగిరి. సమస్తజాడ్యములును శరీరములో అన్యపదార్థము చేరుటవలన కలుగుననియు దానిని తొలగించిన శరీరము తిరిగి యారోగ్యమును పొందుననియు చెప్పుదురు. అన్యపదార్థమనగా శరీరమునకు కావలసిన పోషణపదార్థములుగాక వ్యతిరేకమైనది. ఇది మనము తినెడి యాహారముతోను త్రాగెడి నీటితోను పీల్చు వాయువుతోను శరీరములో ప్రవేశించి ముందుగా పొత్తికడుపునందు చేరి కొంత కాలము నిలువయుండి పిమ్మట నిలువయుండుటచేత పులిసి బురబురలాడి పొంగి శరీరములోని యూర్ధ్వభాగములకును చివరలకును వ్యాపించును. ఇట్లు పొంగునప్పుడును పైకి వ్యాపించునప్పుడును శరీరములో అధికమైన వేడి కలుగును. అందువల్ల శరీరమునకు శ్రమ కలుగును. అన్యపదార్థమును తొలగించుటకుగాను కూనే గారు నాలుగు విధములగు స్నానములు కనుపెట్టినారు. అవి కటిస్నానము లింగస్నానము బాష్పస్నానము ఆతపస్నానము అని వాడబడుచున్నవి. వీనివలన శరీరములోని వేడి యుపశమించి మాపునొంది పొత్తికడుపునుండియే అన్యపదార్థము బయటికి వెడలిపోవునని కూనే గారు చెప్పినారు. వీరి వైద్యసాధనమువలన శరీరములోని యన్యపదార్థము బహిష్కరణావయవములను చుఱుకుగా పని చేయించి బయటికి త్రోసివేయబడును. తిరిగి శరీరము సదా యారోగ్యముగా నుండుటకు మనుజులు మితాహారమును భుజించుచు పొగాకు కాఫీ టీ సారాయి మొదలగు పదార్థములు వదలి శాకాహారులుగా నుండి తగిన వ్యాయామము చేయుచుండవలెను. కూనే గారు తమ చికిత్సాచరణకాలమునందు స్వాభావికముగా దొరకెడి యవిదాహక పదార్థములు భుజించుచుండవలెనని వ్రాసియున్నారు. వీరేర్పాటు చేసిన పథ్యమునకును భగవద్గీత 17-వ యధ్యాయము 8, 9, 10 శ్లోకములలో నున్న యాహారనియమమునకును ఏమియు భేదము లేదు.

శ్లో. ఆయుస్సత్త్వ బలారోగ్య సుఖప్రీతి వివర్ధనాః
రసాస్స్నిగ్ధాస్స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః. 8

జీవితమును చిత్తస్థైర్యమును శక్తిబలములను ప్రీతిని వృద్ధి పొందించునవియు రసము గలవియు చమురు గలవియు దేహమునందు చాల కాల ముండునవియు మనోహరము లైనవియు నగు భక్ష్యభోజ్యాద్యాహారములు సత్త్వగుణము గలవారి కిష్టము లైనవి.

శ్లో. కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః. 9

చేదుగాను పుల్లగాను ఉప్పగాను మిక్కిలి వేడిగాను కారముగాను చమురు లేనివిగాను దాహమును కలుగఁజేయునవిగాను నుండు నవియు కష్టమును మనోవ్యాకులత్వమును రోగమును కలుగఁజేయు నవియు నగు నాహారములు రజోగుణము గలవారి కిష్టము లైనవి.

శ్లో. యాతయామం గతరసం పూతిర్యుషితంచయత్
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం భోజనం తామసప్రియమ్. 10

లెస్సగా నుడకనిదియు సారము లేనిదియు దుర్గంధము గలగియు వండిన తరువాత నొక్కరాత్రి గడచినదియు ఇతరులు తినఁగా మిగిలినదియు భగవంతునికి నివేదితప్రసాదము కానిదియు నగునే యాహారము గలదో అది తమోగుణము గలవారి కిష్ట మైనది.

ఇది గాక, కూనే గారి స్నానపద్ధతులు వేదమునందలి శౌచ విధానములోనివే యని వేదాధ్యయనపరులు చెప్పుదురు కావున, ఈ పథ్యమును వైద్యమును మన హిందూదేశమునకు మిక్కిలి యనుకూల మైనవి శాస్త్రసమ్మత మైనవి.

ప్రస్తుతము అమెరికా ఖండమునందు ఎమ్. డి. పరీక్షలో తేరిన కెల్లాగు గారు తమ ద్రవ్యము నిచ్చియు దేశములోని ద్రవ్యమును ప్రోగు చేసియు ప్రకృతివైద్యమును వృద్ధి చేయుటకును ప్రజలను సౌఖ్యపెట్టుటకును గొప్ప శాలను నిర్మాణము చేసి కని విని యెఱుంగని యేవియో వ్యాధులను పంచభూతములతోను ఎలక్ట్రిసిటీ రేడియం మొదలగు నవీనసాధనములతోను నివారణ చేయుచున్నారు. వీరి శాలయందు 3, 4 వేల మంది రోగులు సదా నిలువయుందురు. వీరి కుపచారములు చేయుటకు నేర్పరు లగు నౌకరులు ఎమ్. డీ. పరీక్షల నిచ్చిన వైద్యు లుందురు. అనేకనవీనయంత్రపరికరములు కూడ ఈ శాలయందు మెండుగా నున్నట్లు ఆ శాలయొక్క ప్రతి సంవత్సరపు రిపోర్టును బట్టి తెలియును. ఇట్టి శాలలు జర్మనీదేశములో విస్తారముగా నున్నట్టును యూరోపు ఖండపు టితరభాగములలో అచ్చటచ్చట నున్నట్టును అమెరికాలో కూడ ప్రబలుచున్నట్టును కనఁబడును. మన భరతఖండమందు లేవు సరే కదా యిట్టివి ప్రపంచమునం దున్న వని మనలో తెలిసినవారు కూడ చాల తక్కువగా నున్నారు.

కావున, ఇట్టి శాల నేర్పాటు చేయవలె నని గంధము వేంకట కృష్ణారావు, బి. ఏ., గారును నేనును 1911-వ సంవత్సరమునుండి ప్రయత్నము చేయుచున్నాము. ప్రయత్నములను భగవంతుఁ డెప్పుడు కొనసాగించునో తెలియదు. గుంటూరులో 1913-వ సం. జలసూర్యకిరణ చికిత్సాశాల యనెడి పేరుతో చిరుమామిళ్ల భానుప్రసాదనాయఁడు గారి ద్రవ్యసహాయమువలన నొక శాల యేర్పాటు చేయఁబడెను. కుదురవని పేరుపెట్టఁబడ్డ యనేకరోగములు కుదుర్చఁబడినవి. ఇంకను సపన మాతృదేశ మంతటను పూర్ణముగా వ్యాపకము చేయు తలంపుతో ఇతరవ్యాపకములను మానుకొని ప్రకృతిసౌకర్యము లెక్కువ గలిగినటువంటి రాజమహేంద్రవరమునందు జలసూర్యకిరణప్రకృతిచికిత్సా రోగ్యజ్ఞానాశ్రమ మనెడి పేరున వ్యాధులు నివారణ చేయు సాధనములను బోధించు చోటు నేర్పాటు చేసియున్నాను. కృష్ణారావు గారు రెండు సంవత్సరములు చెన్నపురియందు కూనే గారి జలచికిత్సా వ్యాపకమునందు పాటుపడి ద్రవ్యసహాయము లేమిచే బొంబాయి గ్రామము చేరిరి. ఇప్పుడు జరుగుచున్న సంగ్రామను మనంతరము గొప్ప చికిత్సాశాల నేర్పాటు చేయుటకు బొంబాయినగరమునందలి కొందఱు ధనికులు వాగ్దానము చేసియున్నారు.

ఇప్పటివఱకును జలచికిత్సాభివృద్ధిని గుఱించియు వ్యాయామ సూర్యకిరణస్నానములను గుఱించియు నెట్లు చెప్పఁబడియున్నదో సంక్షిప్తముగా తెలిపియున్నాను కేవలము సూర్యకిరణచికిత్సవలన సమస్తజాడ్యములు పోఁగొట్టవచ్చు నని అమెరికా వైద్యు లగు డాక్టరు ఈ. డీ. బ్యాబిట్టు, ఎమ్. డీ., గారు అనేకగ్రంథములు వ్రాసియున్నారు. ఇంద్రధనుస్సులో కనఁబడు సప్తవర్ణములవలననే ప్రపంచమునం దుండు మూలికలు లోహములు మొదలగునవి యెల్ల వర్ధిల్లుచున్న వనియు ఒక్కొక రంగు నొక్కొక మూలిక సూర్యుని ప్రకాశము వలన తనలోనికి తీసికొనుచున్న దనియు ఈ మూలికాభక్షణమువలన రుగ్మతలు పోవుచున్న వనియు బ్యాబిట్టు గారు చెప్పుదురు. ముందు రోగ మిది యని వైద్యుఁడు నిదానముగా నిర్ధారణ చేసిన పిమ్మట దానికి తగిన మూలికలు వాడిన రోగము మరలను గాని యిందులో ఏది లోటువచ్చినను వ్యాధి కుదురదు. సూర్యకాంతిలోని యొక రంగు మూలికలో నిమిడియుండుటవలన ఈ జాడ్యము పోయినను మూలికలో నుండు నితరపదార్థములు అనఁగా బొగ్గు మొదలగు వస్తువులు శరీరములో ప్రవేశపెట్టఁబడినప్పుడు అవి యన్యపదార్థముగా ప్రవేశించి శరీరము పటుత్వము తప్పినప్పుడు గాని ఋతుభేదములవలన కలిగిన వాతావరణస్థితికిఁ గాని మందు మేర్పడి అనఁగా కుళ్లి బుగబురలాడి పొంగి మరియొక వ్యాధిగా నేర్పడు నని డాక్టరు బ్యాబిట్టు గారి యభిప్రాయము గనుక మూలికలు తిన నవసరము లేకుండ కేవలము సూర్యరశ్మిని దేహములోనికి ప్రసరింపఁజేయుటకు కొన్ని రంగుల లెన్సులు మొదలగు పనిముట్లు బ్యాబిట్టుగా రేర్పాటు చేసి మూలికాసేవయు శస్త్రచికిత్సయు అనవసర మగునట్లు, కూనే గారు జలచికిత్స వలన ఔషధశస్త్రప్రయోగములు నిరుపయోగ మగునట్లు చేసిన రీతిని, గావించి కీర్తి గాంచియున్నారు.

హిందూదేశములోని జనులు ఋషిసంతతివా రగుటచేతను ఏ కష్టమునకైన నోర్చువా రగుటచేతను ఇకనైన వృథా ద్రవ్యము వెచ్చింపక ప్రకృతిచికిత్స నవలంబించి ఆరోగ్యభాగ్యము గాంచెదరు గాక!




విక్టోరియా ధర్మపఠనమందిరము గ్రంథాలయము, చెన్నపురి

SUJANA RANJANI SAMAJAM, POTLAPUDI



సుజనరంజనీ సమాజము, పొట్లపూడి

ADIVELAMA MEDICAL STUDENTS, VIZAGAPATAM



ఆదివెలమ వైద్యవిద్యార్థులు, విశాఖపట్టణము

ANDHRA STUDENTS, GOVERNMENT SCHOOL OF COMMERCE CALICUT (JUNIOR BATCH)



కల్లికోట వాణిజ్యశాస్త్రకళాశాలయందలి జూనియరు ఆంధ్రవిద్యార్థులు

ANDHRA STUDENTS, GOVERNMENT SCHOOL OF COMMERCE, CALICUT (SENIOR BATCH)



కల్లికోట వాణిజ్యశాస్త్రకళాశాలయందలి సీనియరు ఆంధ్రవిద్యార్థులు

వర్ణాశ్రమ ధర్మములు

రాజా మంత్రిప్రెగడ భుజంగరావు పంతులు గారు

వర్ణాశ్రమ ధర్మము లనునవి మన హిందూదేశమునఁ జిరకాలమునుండి వ్యాప్తమై యున్నవి. మన హిందూదేశమునకుఁ గలిగిన రాజకీయవిషయిక మయిన మార్పులు పెక్కు లగుటచే నాఁటి యం దీ వర్ణాశ్రమధర్మము లెట్టి ప్రవృత్తి గలవి యైనను క్రమశః పరిపాలనావిధానములోని మార్పుల ననుసరించి యివియు మార్పులను జెందుచువచ్చినవి. ఈ కాలమం దీ ధర్మములు క్షీణదశను జెందుచున్నవని పెద్దలు కొందఱు తలంచి వానిని బునరుత్థాపనము సేయవలయు నని సమకట్టిరి. అట్టివారిలోఁ గాశీనగరంబున విరాజిల్లెడి "భారత ధర్మమహామండలి" సభ్యు లొకరు. దర్భంగ మహారాజా గారు గూడ నీ విషయమున శ్రమఁ బూని హిందూదేశమునందలి ముఖ్య స్థానముల నన్నిటఁ నుపన్యాసముల నిచ్చి యుపసభల నెలకొల్పి వాని వార్షికోత్సవములు మున్నగునవి జయప్రదముగ నెఱవేర్చుచున్నారు. ఈ పరిషత్కార్యములు బ్రాహ్మణుల యౌన్నత్యమునకే మూలము లనియు సంఘాభివృద్ధి కనర్థదాయకము లనియు బ్రాహ్మణేతరసంఘములవారు ప్రవచించుచున్నారు. కావున నీ వర్ణాశ్రమధర్మము లెప్పు డే రీతి నేర్పడినదియు నేయే కాలముల నేయే విధము లగు మార్పులం జెంది యిప్పటి కీ స్థితికి వచ్చి నిలిచినదియు నిప్పుడు జరుగుచుండిన యీ యుత్థాపనవలన నాగిదశను జెందఁగలవా యను విషయము నొక్కించుక చర్చించుట కర్తవ్యమై యున్నది.

నరుల మానసిక నైతిక జ్ఞాన భేదంబులచేఁ దత్తద్భేదముల ననుసరించి కర్మములవలనను గుణభేదములవలనను ఈ వర్ణాశ్రమ ధర్మంబు లేర్పడినవి. ఒక విధ మగు సంఘంబునందుఁ బ్రవర్తించుచుండు స్త్రీపురుషులకు సంభవించుటవలన వర్ణాశ్రమధర్మ మేర్పడు నని వేదకాలమునందలివా రెన్నఁడును దలంచియుండలేదు. వేదకాలమునందుఁ బ్రతిమానవుఁడును జననకాలమందు శూద్రుఁడుగా జన్మించు ననియే తలంపఁబడినది. అనఁగా జీవుఁడు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులలో నే జాతివారికి జన్మించినను బాల్యమునందు శూద్రుఁడుగనే జన్మించును. వేదాధ్యయనసంపన్ను లగు బ్రాహ్మణులకు జన్మించినవారు గూడ నుపనయనాత్పూర్వము శూద్రులుగనే యుందురు. ఇప్పటికిని బ్రాహ్మణపుత్రులకుఁ గూడ నుపనయనమువలననే గాని వేదాధ్యయనాధికారసిద్ధియు బ్రహ్మోపాసనాధికారసిద్ధియుఁ గలుగుట లేదు. మన వర్ణాశ్రమధర్మము లెట్టి దుర్దశను జెందినను సత్యమును లోకమునకు విశదీకరింపఁజేయుటకో యనునటు లీ యుపనయనసంస్కార మిప్పటికిని నిలిచియున్నది. ఇతరాంశములవలెనే యీ యుపనయనకర్మము కూడ మార్పును జెందియుండినచో నీ వర్ణాశ్రమధర్మముల యుత్పత్తిని గ్రహించి సత్యమును నెలకొల్పు సాధనము నశించియే యుండును. ఈ యుపనయనమువలననే నరునకు ద్విజత్వము సిద్ధించును. ద్విజత్వ మనఁగా రెండవ జన్మ మెత్తుట యని యర్థము. మాతాపితృసంసర్గమునఁ గలుగు జన్మము శూద్రజన్మ మనియు నుపనయనమువలనఁ గలుగు జన్మము బ్రాహ్మణజన్మ మనియు నెఱుంగఁదగును. ఈ యుపనయనకాలమున గురువు గాయత్రీమంత్రోపదేశము సేయుటయుఁ దన్మూలమున వేదాధ్యయనాధికారసిద్ధియుఁ దన్మూలమున బ్రాహ్మణత్వమును గలుగుచున్నవి. మనుకాలమునఁ గూడ నీ సిద్ధాంతమునే పెద్ద లందఱు నంగీకరించియుండుటచే మనుస్మృతి యం దీ క్రింది విధమున వ్రాయుట తటస్థించి యున్నది:

శ్లో. "శూద్రో బ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతాం
క్షత్రియాజ్జాతమేవంతు విద్యాద్వైశ్యాత్తథైవచ." (మనుస్మృతి)

అనఁగా శూద్రుఁడు బ్రాహ్మణధర్మముల నవలంబించి తన జీవితమునందు వానిని నెలకొల్పుకొనినచో నాతఁడు బ్రాహ్మణుఁడే యగును. గాఢముగ దీక్షను నగు పాండిత్యము సంపాదించుట సర్వభూతములఁ దనవలెఁ బ్రేమించుట జ్ఞానవంతుఁడై సంచరించుట సద్గుణగరిష్ఠుఁడై స్వచ్ఛందప్రవర్తనము గలిగియుండుట మున్నగు రీతుల నవలంబించిన నాతఁడు శూద్రుఁ డైనను బ్రాహ్మణుఁడుగా నగును. బ్రాహ్మణుఁ డైనను దుర్వ్యాపారములయందు మెలంగి బ్రహ్మజ్ఞానసంపత్తిఁ బోఁగొట్టుకొనినచోఁ దన యున్నతస్థానము నుండి పతితుఁడై శూద్రుఁ డగును. క్షత్రియులును వైశ్యులు నట్లే యగుదురు. ఇది శ్లోకార్థము. పూర్వోదాహృతశ్లోకమువలన వర్ణధర్మములు నరులయొక్క గుణాతిశయమువలనను ప్రవర్తనమువలనను నిర్ధారణ సేయఁబడును గాని వర్తమానకాలమునందువలె జన్మమువలన నేర్పడుట లే దని సుబోధము.

ఆపస్తంబసూత్రములయందుఁ గల యీ క్రింది సూత్రములను బరిశీలించినచో నీ విషయ మింకను చదువరులకుఁ దృప్తి నొసంగఁ గలదు.

1. సూ—ధర్మచర్యయా జఘన్యో వర్ణః పూర్వం పూర్వం వర్ణమాపద్యతే జాతి పరివృత్తౌ.

(ప్రపాఠక. 2, పటల, 8, సూ 99)

2. సూ—అధర్మచర్యయా పూర్వో వర్ణో జఘన్యం జఘన్యం వర్ణమాపద్యతే, జాతిపరివృత్తౌ.

(ప్రపాఠక. 2, పటల, 8, సూ 99)

వేదములయం దుదాహరింపఁబడిన బ్రహ్మక్షత్రియవైశ్యధర్మ

ములలో సిద్ధాంతమైన శూద్రుఁ డవలంబించుటచేఁ దా నవలంబించిన సత్కర్మానుసరణముగ బ్రాహ్మణుఁడు గాని క్షత్రియుఁడు గాని వైశ్యుఁడు గాని యగును. అతని వర్ణ మిందు మూలమున మార్పుచెందిన దగును. ఏ వర్ణమువాఁడైన నుత్తమవర్ణ ధర్మముల నవలంబించుటచే నా యుత్తమవర్ణమును జెందఁగలఁడు. దుష్కృత్యముల నాచరించుటవలనను పాపకర్మములయందుఁ బ్రవర్తించుటవలనను ఉత్తమ వర్ణమం దుండినవాఁడు గూడ నటులే యధోవర్ణపాతముం జెందును. పూర్వోదాహృత మనుధర్మశాస్త్ర ఆపస్తంబసూత్రార్థములవలన వర్ణములు జన్మతః సంక్రమించి యావజ్జీవాంతమును స్థిరమై యుండునవి కావనియు మానవుఁ డాచరించు కార్యములవలనను వాని నడవడికవలనను మార్పులను జెందుచుండు ననియుఁ దేలుచున్నది. కావునఁ బ్రతిమానవునియొక్క వర్ణమును వాని మానసిక నైతిక జ్ఞానములవలన నేర్పడును. మన పూర్వు లగు మహర్షు లెవ్వరును బుట్టుకవలన వర్ణము స్థిరపడుట గాని నిర్ధారణ సేయఁబడుట గాని జరుగు నని తలంచియుండలేదు. ఏ నరునియొక్క వర్ణమైనను దా నేర్పఱచుకొనినదియే యగును గాని తన జన్మమువలనఁ బొందఁదగిన దెన్నఁటికిని గానేరదు. బ్రాహ్మణులకుఁ బుట్టినవా రందఱును బ్రాహ్మణుల మనుకొనుటకంటె వెఱ్ఱితనము లేదు. ఒకఁడు జన్మమువలన చండాలుండైనను సత్ప్రవర్తనవలనను బ్రాహ్మణధర్మాచరణమువలనను బ్రహ్మజ్ఞానసంపత్తిని బొందినచో బ్రాహ్మణుఁడే యగును. పూర్వ మాదిశంకరులవా రిట్లు మనీషాపంచకమునందు చెప్పియుండలేదా?

శ్లో. "చండాలోస్తు సతు ద్విజోస్తు గురు రిత్యేషా మనీషా మమ."

బ్రహ్మతేజోత్పన్నుల మని డంబములను జెప్పుకొనుటకు మాత్రమే జాత ముపయోగించును గాని వా రిప్పు డే వర్ణమునఁ జేరుదురో స్థిరపఱచుట కా జాతము నిష్ప్రయోజనకారియే యగును. ప్రతిమానవుఁడును శూద్రుఁడుగానే జన్మించుచున్నాఁ డని మున్నే చెప్పియుంటిమి. అతఁడు తన స్వశక్తివలనఁ గ్రమక్రమముగ జ్ఞానమును సంపాదించి తన శక్తియుక్తుల కనువగు వర్ణమును బొందవలయును.

శ్లో. "జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః."

ఈ యార్యోక్తి మన గృహములయందలి యువతీజనము గూడ నెఱింగినదియే కదా! అట్టిదానియందు విస్మృతిని వహించి విద్యాగంధము లేనివార లయితము బ్రహ్మబీజోద్భవు లయినంత మాత్రమున బ్రాహ్మణుల మని విఱ్ఱవీఁగుచు విద్యాసంపత్తియు జ్ఞానసంపత్తియుఁ గలిగినవారిని గూడ శూద్రజన్ము లగుటచే న్యూనభావమున నిందించు మ వెంగలు లగుచుండిరి గదా! పురుషుఁడు స్వశక్తివలన బ్రాహ్మణవర్ణమును బొందియుఁ దదుపరి దుష్కర్ముల నాచరింప సాహసించు నెడల వాఁడు బ్రహ్మత్వమును బాయుటయే తటస్థించును.

వర్ణశబ్దార్థము నించుక విమర్శించి వేదములయం దేయే వర్ణముల కేయే విధు లేర్పాటు చేయఁబడినవో తెలిసికొనఁ బ్రయత్నింతము. "వర్ణ" మను శబ్దము "వృణోతి" అను ధాతువునుండి పుట్టినది. పరిగ్రహించుట యని దాని యర్థము. ఈ వ్యుత్పత్తి నిరుక్తమునందు ద్వితీయాధ్యాయమున మూఁడవ కాండమునందు వ్రాయఁబడియున్నది. కావున వర్ణ మనఁగా మానవుఁడు తాను తన శక్తియుక్తుల కనుగుణమగు రీతిని బొంద నిష్టగించి పరిగ్రహించు స్థానమై యున్నది. లేక, ఆ స్థానముయొక్క గౌరవము ననుసరించి మానవుఁడు పొంద నిష్టగించుదానికి వర్ణ మని చెప్పినను చెప్పవచ్చును.

శతపథబ్రాహ్మణమందు వ్రాయఁబడిన యీ క్రింది మంత్రములను జదివి వాని యర్థమును గ్రహించినయెడల నేయే వర్ణములవా రెట్టి ప్రవర్తన గలవారై యుండవలయునో సుబోధముగ విశదము కాఁగలదు.

1. బ్రహ్మహి బ్రాహ్మణః క్షత్రంహీంద్రః క్షత్రం రాజన్యః.

(శతపథబ్రాహ్మణము 5 కాం 1 అధ్యా- 1 బ్రాహ్మణము)

2. బాహూ వై మిత్రావరుణౌ పురుషో గర్తః
వీర్యం వా ఏతద్రాజన్యస్య యద్బాహూవీర్యం వా ఏతదపాం రసః.

(శతపథ. 5 కాం. 4 అధ్యా. 3 బ్రాహ్మణము)

3. ఇషవో వై దిద్యవః.

(శతపథ. 5 కాం- 4 అధ్యా 4 బ్రాహ్మణము.)

ఇందు మొదటిదాని యర్థ మే మనఁగా: పరబ్రహ్మము నారాధించుచు జ్ఞానసంపత్తి గలవాఁడై సద్గుణగరిష్ఠుఁ డైనవాఁడే బ్రాహ్మణుఁ డనిపించుకొనును. ధనసమృద్ధి గలిగి బాహుబలము గలవాఁడై వీర్యవంతుఁడై శత్రువినాశమును జేసి ప్రజలను సంరక్షింప దక్షుఁ డగువాఁడే క్షత్రియుఁ డనిపించుకొనును.

ఇందు రెండవదాని యర్థ మే మనఁగా: ప్రతివానిని సౌఖ్య పెట్టఁగలుగుటయు సద్గుణసంపత్తి గలుగుటయు నను నీ రెండును క్షత్రియునకు బాహుయుగము. బలమును ధైర్యము ననుసరించియే క్షత్రియునకుఁ గరయుగ్మము.

శ్లో. "వైశ్యస్తు కృతసంస్కారః కృత్వా దారపరిగ్రహం
వార్తాయాం నిత్యయుక్తస్యా త్పశూనాంచైవ రక్షణే."

(మనుస్మృతి దశమాధ్యాయము)

వైశ్యుఁ డుపనయనము మొదలయిన సంస్కారములను జేసికొని వేదముఁ జదివిన పిదప వివాహము చేసికొని గోవులను గాపాడుటయందును సేద్యము మొదలగు జీవనవృత్తులయందును శ్రద్ధ గలవాఁడుగా నుండవలయును.

శ్లో. "శుచి రుత్కృష్టశుశ్రూషు ర్మృదువా గనహంకృతిః
బ్రాహ్మణాద్యాశ్రయో నిత్య ముత్కృష్టాం జాతి మశ్నుతే."

(మనుస్మృతి- దశమాధ్యాయము.)

మనస్సునను వెలుపలను బరిశుద్ధుఁడై తనకు మీఁదిజాతివారిని క్రౌర్యముగా మాటలాడక బ్రాహ్మణునకును వాఁడు లేనియెడ క్షత్రియునకును వాఁడు లేకున్నయెడ వైశ్యునకును మేలయిన శుశ్రూష చేసికొని అహంకారము లేక ప్రతిదినము వారి నాశ్రయించి యుండెడు శూద్రుఁడు మేలయిన జాతివాఁ డగును.

వేదవిదులును బ్రహ్మజ్ఞానవంతులును పరమపురుషాన్వేష

కులై సత్త్వగుణప్రధానులై సంచరించువారె బ్రాహ్మణులు. ధనధాన్యసమృద్ధియు బలమును గలిగి యరివినాశకులై శరణాగతత్రాణులై ప్రజలను గాపాడువారె క్షత్రియులు. కర్షకాదివృత్తుల నాచరించుచు గోసంరక్షణ సేయుచు వర్తకవ్యాపారమువలన ధనము నార్జించి దానిని లోకసంరక్షణార్థమై వినియోగించువారె వైశ్యులు. ద్విజు లగు పయి మూఁడు వర్ణములవారికిని వలయు సపర్యల నన్నిటిని భక్తియుక్తులతో నాచరించువారె శూద్రులు.

వర్ణముల వ్యుత్పత్తియు వాని ధర్మములును నింతదనుక ముచ్చటించియుంటిమి. ఇఁక నాశ్రమధర్మములను గూడఁ గొంచెము విచారింతము.

ఆశ్రమధర్మములు

వర్ణధర్మములు క్రమక్రమముగ నుత్తమవర్ణమునకుఁ జేరి ముక్తిని బడయుట కేర్పడినవి గావున నట్టి వర్ణధర్మముల నవలంబించుటలో నరులకు సహాయకారి యగుట కీ యాశ్రమధర్మము లేర్పడిన వని మున్నుగనే విన్నవించుచున్నాఁడను.

వర్ణములు జ్ఞానమును సంపాదించుట కేర్పడిన సోపానము లన వచ్చును. ప్రతిమానవుఁడును ఏవర్ణమును బొందఁదలఁచిన గానినే పొందఁగలఁడు. అట్టి యాప్సితార్థసిద్ధి యైనతోడనే యైహికకామ్యములఁ బడసినవాఁ డగును. స్వలాభమునకొఱకు బుద్ధిని శరీరమును గూడ స్వాధీనపఱచుకొనుటకుఁ జేయు ప్రయత్నములే యాశ్రమము లనఁబడును. ఇట్టి యాశ్రమధర్మములను యథావిధిగ నిర్వర్తించియే మన పూర్వు లుత్కృష్టదశను బొందియుండిరి. అట్టి యుత్కృష్టదశ యొక్క ఛాయల నిప్పటికిని మనము గాంచుచునే యుంటిమి. ఇట్టి యాశ్రమధర్మముల నవలంబించి తన్మూలముగా జన్మమును దరింపఁ జేసికొనుటకు మార్గమును బూర్వులు గ్రహించియుండిరి. ప్రవర్తన యందు స్వదేశీయులమై యుండఁదలఁచినయెడల నీ వర్ణాశ్రమధర్మముల నవలంబించుట కర్తవ్య మని మనవా రిప్పుడు చెప్పుచున్నారు.

ఆశ్రమములు చతుర్విధములు:— (1) బ్రహ్మచర్యము, (2) గార్హస్థ్యము, (3) వానప్రస్థము, (4) సన్న్యాసము. బ్రహ్మచర్యాశ్రమమునందు గురుశుశ్రూషను చేసి సమస్తవిద్యల నభ్యసించి జ్ఞానసంపన్నుఁడు కావలయును. విద్యల యభ్యాస మనఁగా నొక గ్రంథపఠనమే కాదు. శరీరపారిశ్రామికవిషయములు గూడ నందిమిడియున్నవి. గృహస్థాశ్రమమునందు వివాహాదిసకలసౌఖ్యముల ననుభవించుచు ధనార్జనమును గావించి సద్వర్తనులై సకలధర్మములను బరోపకారార్థము చేయవలయును. గృహస్థాశ్రమమునందు సమస్తసుఖములఁ దనివి దీర ననుభవించి పరితృప్తిం జెంది వైరాగ్యమును బూని సాంసారికవిషయముల సంతానమున కొప్పగించి భార్యాసమేతముగా నుద్యానవనములందు నివసించుచుఁ గాలమును బుచ్చవలయును. ఇదియే వానప్రస్థాశ్రమ మనఁబడును. వానప్రస్థాశ్రమమున వైరాగ్యమును బూర్తిగ నలవఱచుకొని అరిషడ్వర్గములఁ దనకు వశ్యము గావించుకొని పిదప సర్వసంగపరిత్యాగమును గావింపవలయును. ఇదియే యత్యాశ్రమ మనఁబడును.

ఈ వర్ణాశ్రమధర్మములకు నితరమతస్థులు గాని యితరదేశస్థులు గాని యవలంబించు వర్ణాశ్రమధర్మములకును నిసుమంతయు భేదము లే దని చెప్పుటకు సాహసించుచున్నాఁడను. వేదోక్తము లగు నీ యార్యవర్ణాశ్రమధర్మములు నీచాతినీచుఁ డైనను వలయు ననిన నవలంబించి పొందుట కభ్యంతరము లేనంతటి విశాలములుగా నున్నవి. ఆర్యసమాజమును స్థాపించి దిగంతవిశ్రాంతఖ్యాతిం బడసిన దయానందసరస్వతీస్వాములవారు వర్ణాశ్రమధర్మతత్త్వమును బూర్తిగ విమర్శించి తమకుం గల పాండిత్యప్రభావముచే నీ యార్యధర్మము లన్నియుఁ బ్రపంచమునందలి సర్వమానవుల యభివృద్ధికై యేర్పడిన వనియు నార్యుల మగు మనకొఱకు మాత్రమే యేర్పడినవి కా వనియు సహస్రముఖముల నుద్ఘోషించి బోధించి యుండిరి. మన దేశమునం దెల్లెడలను వ్యాప్త మగుచుండిన సంఘసంస్కర్తల కేరికిని నిట్టి సకలజనోపయోగ మగు వర్ణాశ్రమధర్మములతో వైరము లేదు. వేదకాలమునకు భిన్నముగా నిప్పుడు మనలోఁ జేరియుండిన దురాచారముల నన్నిటిని దొలఁగించి వేదోక్త మగు వర్ణాశ్రమధర్మముల నామోదించుటయే కర్తవ్యము. ఇప్పుడు మనలోఁ బ్రబలియుండిన వర్ణభేదములు మున్నగు దురాచారము లెవ్వియు వేదకాలమున నేర్పడినవి కావు. పురాణకాలమునందును తత్పరమునందును నేర్పడినవై యున్నవి. బహుశః పురాణకాలమందే యిప్పుడు మన మవలంబించుచుండిన వర్ణభేదముల రీతులు బీజప్రాయములుగా నంకురించియుండును. ఆ కాలమునందయిన నిప్పుడు మనలను బాధించుచున్నంతటి దురాచారములు ప్రబలియుండవు.

మన వేదములయం దేర్పఱుపఁబడిన వర్ణధర్మములను ఆశ్రమధర్మములను గూడఁ జక్కఁగా ననువర్తించినయెడల వ్యాసవసిష్ఠవిశ్వామిత్రాదిమహర్షుల కాలమునందు మన హిందూదేశమునఁ గలిగియుండిన చక్కని శాంతిసమాధానములు మన కిప్పుడు గూడ నలవడు ననుటకు సందేహ మీషన్మాత్రమును లేదు. దృఢగాత్రులును నిశ్చలమనస్కులును అనుక్షణము నెవ్విధినైన దేశసేవ సేయఁగల సమర్థులును పెక్కండ్రు వెలువడఁగలరు. ఈ వర్ణధర్మములు గాని ఆశ్రమధర్మములు గాని ఈ కాలమున మనకు విధికృతము లైన చర్యలకు వేనికి నడ్డురావు. ఈ వర్ణాశ్రమధర్మముల నవలంబింపఁదలంచినవారు తమకును దమ దేశమునకును దమ దేశమును బరిపాలించు ప్రభువునకును గూడ వేయి మడుంగు లెక్కుడు ఫలంబు నొసంగఁదగిన రీతి నభివృద్ధి నొందవచ్చును. ఈ వర్ణాశ్రమధర్మము లిప్పుడు మన దేశము నధోగతి పాలొనరించుచుండిన కులసంబంధ మగు వైషమ్యములకుఁ గాని బ్రాహ్మణబ్రాహ్మణేతరద్వేషములకుఁ గాని యిసుమంతయుఁ దావొసంగవు. ఈ వర్ణాశ్రమధర్మములు యథావిధిగ నాశ్రయింపఁబడినచో నిప్పుడు మనలను నాశనము చేయుచున్న కులభేదములు నశించును.

"బ్రహ్మచర్యేణ కన్యా యువానాం విందతే పతిం
అనడ్వాన్ బ్రహ్మచర్యేణాశ్వో ఘాసం జిగీషతి"

(అథర్వ. కాం. 20. అను. 3. మంత్రం. 18)

ఈ యథర్వణవేదమునందలి వాక్యమును బరిశీలించినయెడలఁ బురుషులకే కాక స్త్రీలకుఁ గూడ బ్రహ్మచర్యాశ్రమము కల దని గ్రహింపనగును. ఈ మంత్రార్థము నింపుక విమర్శింపుఁడు. బ్రహ్మచర్యవ్రతాచరణమువలన బాలిక యనయవపటుత్వము గల వారి యైన పిదపఁ దనకు సమస్తవిధముల ననురూపుఁ డైన భర్తను దానే పరిగ్రహింపవలయును. చూచితిరా బ్రహ్మచర్యాశ్రమమును బూర్తిగ నవలంబించి యుక్తవయస్కురా లయినం గాని వివాహ మాడదు. ఇంతియే గాక, తాను తనకు నచ్చిన పురుషునే గాని పరిణయము కాదు.

దీనిం బట్టి చూడ మనలోఁ బ్రస్తుతము వ్యాప్తమగుచుండిన యతిబాల్యవివాహములు శిశువివాహములు తొట్టెకుఁ బుస్తెలు గట్టుటలు వేదకాలమునందుఁ గాన్పింపవు. ప్రతికన్యకయుఁ దన యిచ్చవచ్చిన పురుషునే కోరి వరించునది గాని యిప్పటివలెఁ దలిదండ్రుల యిచ్చవచ్చినవారితో సంసారము సేయవలసిన దుస్థితి యప్పటి స్త్రీలకుఁ బట్టలేదు. కారణాంతరములచే మనవా రధోగతి పాలై చెప్పరాని యిక్కట్టులకు లోనయిరి. ఎట్టి యౌన్నత్యదశనుండి మనము జాఱిపోతిమో వేదములను సాంగముగాఁ బరిశీలించినచోఁ దేటపడఁ గలదు. బాల్యవివాహములు కులపుత్రగవులు దుర్బలశరీరములు వ్యాస వాల్మీకి వాలఖిల్యాది మహర్షులను బుట్టింపఁజాలవు. కావున మన పూర్వస్థితి యైనను దెలిసికొనుటకుఁ గృషి సేయవలయును. అధఃపతన మొందిన మన ప్రస్తుతస్థితితో సాంఘికార్థికరాజకీయస్వాతంత్ర్యముల నొందఁజాలము. కావున మా ర్గావశ్యక మని యెల్లరకును విదితమే.

మన వేదమునం దొక్కచో బ్రహ్మయొక్క ముఖమునుండి బ్రాహ్మణులును బాహువులనుండి క్షత్రియులును ఊరువులనుండి వైశ్యులును పాదములనుండి శూద్రులును జన్మించినట్లు నుడువఁబడి యున్నది. అలంకారయుక్తముగాఁ దరతమవిభేదమును వెల్లడింప నుడువఁబడిన యీ వాక్యములకుఁ బ్రతిపదార్థమును జేసి దానినే సత్యముగ భావించుటచే నిట్టి దురవస్థ మనకు సంప్రాప్త మయినది. మన పూర్వుల యున్నతదశ యధోగతి పాలైనది. ఇప్పటికి స్వార్థపరాయణులును పరనిందాపరులును మిక్కుటముగఁ బ్రజ్వరిల్లి బ్రాహ్మణులు బ్రహ్మముఖమునుండి వెలువడినవారు గావున వారి సంతతివా రందఱును నిరక్షరకుక్షు లైనను స్వోదరపరాయణు లైనను సకలదుష్కర్మకారకు లైనను బ్రాహ్మణులుగనే యుందు రనియుఁ దక్కు జాతివారలలో బ్రహ్మజ్ఞానసంపన్ను లుండినను వారి జన్మము ననుసరించి నీచులుగనే పరిగణింపఁబడుదు రనియు వాదించుచున్నారు. ఈ విధమున నీచాతినీచమును పరమాసహ్యమును, ఆత్మవినాశకరమును నగు వర్ణభేదములు నేఁటికి మనల నావరించినవి.

ఈ కాలమునఁ బురాణములు పరస్పరవిరుద్ధగాథలు కలవి యగుటచే విశ్వసింపఁదగినవి కా వని విద్యావంతు లనేకులు వానిని గర్హించిరి. కాని, అట్టి పురాణములే యీ వ్యాసమున కమృతధారాప్రవాహములుగాఁ బరిగణింపఁబడఁగల వని నా నమ్మకము. ప్రజలు విద్యావంతులు గాకుండుటచే వేదార్థమును గ్రహించుట యసంభవము. మీఁదుమిక్కిలి స్వార్థపరాయణు లగు మహానుభావు లెవ్వరో యీ వేదములను ద్విజేతరులు పఠింపఁగూడ దని కొందఱును బ్రాహ్మణేతరులు పఠింపఁగూడ దని మఱికొందఱును బ్రాహ్మణేతరుల ే గాక బ్రాహ్మణస్త్రీలకుఁ గూడఁ బఠనార్హము కా దని మఱికొందఱును శాసించి వేదములను మఱుఁగుపఱచుటచే నట్టి బహిష్కరింపఁబడిన వారి కందఱికిని పురాణములే దిక్కయినవి. కావునఁ బురాణముల నుండియే కొన్ని గాథల నిందుఁ బొందుపఱచెదను.

(1) సర్వజనులచేఁ గొనియాడఁబడు రామాయణమహాపురాణమును విరచించిన వాల్మీకి మహాముని చండాలుఁడై దారిదోపుడుగాఁడై యుండెను. స్వశక్తి నాత్మజ్ఞానమును సంపాదించి చిరకాల మష్టకష్టముల కోర్చి తపశ్చరణ గావించి భగవత్కృపచే బ్రహ్మర్షియై యుత్కృష్టదశ ననుభవించెను.

(2) బ్రహ్మర్షులలో నగ్రగణ్యుఁడుగా నెంచఁబడిన వసిష్ఠమహాముని యరుంధతి యను చండాలవనిత నుద్వాహ మాడెను. అట్టి చండాల స్త్రీకిఁ బూజార్హ మయిన స్థానమును నభోమార్గమునఁ గల్పించిరి.

(3) చక్రవర్తి యగు విశ్వామిత్రుఁడు తన తపోబలమున బ్రహ్మర్షి యయ్యె.

(4) మొన్న మొన్న నొక చండాలుఁడు పన్నిద్దఱాళ్వారులలో నొకఁడయి వెలసి విష్ణుభక్తాగ్రగణ్యు లందఱిచేఁ బూజింపఁబడుచుండెను.

మన పురాణములను ధర్మశాస్త్రములను విమర్శించినచోఁ దక్కువ కులమువారు స్వశక్తిని పెద్ద కులములయందుఁ జేరి గనియు దౌర్బల్యముచే నున్నతస్థానములనుండి పతితు లగువారును పెక్కురు గల రనియు స్పష్టమగును. ఇట్టి సమంజసమగు మన వర్ణాశ్రమధర్మములు మాఱిమాఱి తుద కిప్పటికి మనలను దురాచారములకు బానిసలనుగాఁ జేయునంతటి విపరీతస్థితిని బొందినవి. ఇప్పటి కులాచారధర్మములయందుఁ బ్రబలియుండిన దురాచారము లందఱికిని అనుక్షణ మనుభవమునకు వచ్చుచుండునవియే కావున నిచట విపులముగా వివరింపవలసిన పని లేదు. ఈ దురాచారములు మన సంఘమునఁ జేరి చెదపురుగులవలెఁ దొలుచుచుండుటయే గాక పాశ్చాత్యప్రముఖు లందఱును మనల నారణ్యకులుగాఁ గూడ భావించునట్లు చేయుచున్నవి. దానికిని నై రింత మన్నను బ్రస్తుతకాలమున నొక పెద్ద గండము గూడ నాసన్న మైనది. నూటయేఁబది సంవత్సరములనుండి యాంగ్లేయుల పరిపాలనము క్రింద దినదినాభివృద్ధి నందుటచే నిప్పటికి మన దేశమునఁ గూడ స్వరాజ్యము నపేక్షింపఁదగిన సమర్థుల మైతిమి. కావున స్వరాజ్యమును దయచేయుఁ డని యాంగ్లసామ్రాజ్యమువారిని వేఁడుకొనుచుంటిమి. ఏ కారణమున నైన నేమి మనలో బ్రాహ్మణు లెక్కుడు విద్యావంతులై యున్న మాట సత్యమే. ఈ సంగతిని బ్రాహ్మణేతరులు గ్రహించి మన దేశమునకు స్వరాజ్యము లభించినయెడల బ్రాహ్మణపరిపాలనమే యగును కావున బ్రాహ్మణపరిపాలనముకంటె స్వరాజ్యము లేకుండుటయే యుచిత మనియుఁ జెప్పుచున్నారు.

మఱికొందఱు బ్రాహ్మణేతరులు స్వరాజ్యమే వల దనుట కంటె బ్రాహ్మణప్రాబల్యము నరికట్టి బ్రాహ్మణేతరులకుఁ గూడఁ బ్రత్యేకప్రాతినిధ్యము నేర్పఱచుకొని స్వరాజ్యముఁ బొందుట యుచితమని చెప్పుచున్నారు. స్వరాజ్యాపేక్షకు లందఱును నట్టి బ్రాహ్మణేతర ప్రత్యేకప్రాతినిధ్యమునకు సమ్మతించుచున్నారు. ఈ బ్రాహ్మణేతర ప్రాతినిధ్యముయొక్క స్వరూపస్వభావముల నిదమిత్థమని నిర్ధారణ సేయుట కెరికిని సాధ్యము కాకున్నయది. బుద్ధికుశలత గల పెద్ద లనేకవిధము లగు పద్ధతులను బత్రికలయందు సూచించియుండిరి. అందు బ్రాహ్మణేతరు లనున దే మనఁగా నూఱుమంది సభ్యులు గల సభలో జనసంఖ్యలఁ బట్టి విభజింపఁదలఁచినచో నైదుగురు బ్రాహ్మణసభ్యు లేర్పడుదు గనియు పంచము లిట్టి సభలయం దాఱితేఱి పని సేయుట కింకను సమర్థులు కారు కావున వారి కొక యైదు స్థానములను మాత్రము వదలవలయు ననియు కాంగ్రెసువా రిదివఱకే మహమ్మదీయులకు సుమారు పదునేను స్థానముల నేర్పఱచిరి గావున నవియుఁ బోఁగా మిగిలిన డెబ్బదియైదు స్థానములును బ్రాహ్మణేతరులే యాక్రమింపవలయు ననియుఁ జెప్పెదరు. ఆ బ్రాహ్మణేతరు లా స్థానములను వారియం దిమిడియున్న కులభేదముల కనుగుణముగఁ బంచుకొనరఁట. అట్లు పంచుకొనఁదలంచినను కేవల మసంభవము. మదరాసు రాజధానిలో మూఁడు వందల డెబ్బది కులములు గలవు కావునఁ గులమునకు నాల్గవ వంతు స్థానముగా నాక్రమించుకొనుట యసంభవము. కొన్నికొన్ని కులములవారి నొక్కొక గుంపుగఁ జేర్చి యట్టి గుంపున కొక్కొక ప్రాతినిధ్యము నీయఁదలంచుటయు నన్యాయమే. ఏ రెండు కులములు నేకీభవింప నేరవు. కావున వారు చెప్పిన దే మనఁగా, నీ డెబ్బది యైదు స్థానములను వ్యవసాయము వర్తకము విద్యాశాఖ మున్నగు విధముల బ్రాహ్మణేతరులయందే పంచుకొనెద మందురు. అట్లు జరుపఁదలంచినచో నొక్క బ్రాహ్మణులే నాశము చేసికొనినది. బ్రాహ్మణులతో సంబంధము వచ్చినప్పుడు కులభేదములఁ గల్పించుట బ్రాహ్మణులతో సంబంధము వదలిన తోడనే మిగిలినవారికిఁ గులభేదము లేకుండఁజేయుట ఇంతకంటె వైపరీత్యము గలదా! ఒక్క బ్రాహ్మణులకుఁ దప్ప మిగిలిన వారం దఱికిని కులభేదములవలనఁ గలిగెడి వైషమ్యము లేక యైకమత్యమును సంఘీభావమును గలుగునెడల బ్రాహ్మణులు మాత్రము వైషమ్యములను బోఁగొట్టుకొనఁజాలరా! వారు చెప్పెడి పద్ధతిని గానిచో బ్రాహ్మణేతరసంఘములలో విద్యాభివృద్ధిని గాంచిన నాయఁడులు మొదలియారులు చెట్టియారులు మున్నగు నే స్వల్పజాతులవారో మిగిలిన మువ్వీసముల సభ్యస్థానముల నాక్రమించుట తటస్థించును. కావున నట్టి యేర్పాటు మిగిలిన జాతులవారి కసంతృప్తిని గలిగింపక మానదు. అట్టి యసంతృప్తి యెన్నఁటికైన ననర్థదాయకము కాక మానదు. స్వరాజ్యమునందుఁ జేయునది రాజకీయవ్యాపారము గాని మతవిషయికము గాదు. మతవిషయములం దార్ఢ్య లయినవా రందఱట్టి రాజకీయపరిషత్స్థానము నాక్రమించినచోఁ గోతుల భాగవతముగనె యుండుటయు నరాజక మగుటయు సంభవించును. దేశాభివృద్ధికై పాటుపడువారికి మతవిషయికము లంతగాఁ బాటికి రావు. కావున నట్టి రాజకీయవ్యవహారదక్షు లగు దేశభక్తులను బరిషత్స్థానములకుఁ జేర్పఁదగిన విధము లభించిననే స్వరాజ్యమున కపేక్షింపవలయును. లేనియెడల మౌనభావము నవలంబించి యెవరి వృత్తిని వారు నెఱవేర్చుకొనుటయే యుత్తమము. అట్టి యైకమత్యము కావలయు నన్నచో నిప్పుడు మన దేశమునఁ బ్రచారమునందుఁ గల దురాచారభూయిష్ఠము లగు వర్ణాశ్రమధర్మము లడుగుంటి ఋషిప్రోక్తములును బ్రపంచమునం దెల్లెడల ఖ్యాతిని గాంచిన మన పూర్వు లవలంబించినవియు నీ వ్యాసమునం దిదివఱకుఁ జర్చింపఁబడినట్టియు వర్ణదేశభేదములతో నిమిత్తము లేక సమస్తమానవులచే నాచరింపఁబడఁదగినట్టియు వర్ణాశ్రమధర్మములు తిరిగి మన దేశమునందుఁ బ్రవర్తిల్లవలయును. అప్పుడే మనకు స్వరాజ్యము లభించును; అప్పుడే వ్యాసవాల్మీకిపరాశరాది మహర్షులనాఁటి యౌన్నత్యము లభించును; అప్పుడే షట్చక్రవర్తుల పరిపాలనమును మించిన ప్రజాపరిపాలనము కలిగి హిందూరాజ్యము రామరాజ్య మనిపించుకొని సమస్తదేశములయందును బ్రఖ్యాతిని గాంచును. కావున నీ విషయముల నందఱుఁ జక్కఁగ విమర్శించి భగవద్దత్తము లగు వర్ణాశ్రమధర్మముల నవలంబింప నుద్యుక్తులు కావలయు నని ప్రార్థించుచున్నాఁడను.

సంతోష మెందుఁ గలదు?

తాటికొండ తిమ్మారెడ్డి దేశాయి గారు

ప్రపంచములో జనులు 'సంతోషము సంతోషము' అని యందురే గాని యెందుఁ జూచిన నది జగానఁ గానరాదు. షడ్రసోపేత మగు భక్ష్యభోజ్యముల నేమి అమూల్య మణిమయాభరణములం దేమి దివ్యసుందరమందిరముల నేమి అగణితధనాగారములం దేమి సార్వభౌమపదవియం దేమి మహాఘనపట్టణాదుల వలన నేమి సుందరారామములం దేమి గంగాదిమహాపుణ్యనదీజలమున నేమి విహారార్హసుందరతరసరోవరాదులం దేమి చిత్రవిచిత్ర రూపపటములం దేమి మాతాపితరుల కనికరమున నేమి భార్యాభర్తల యపూర్వానురాగమున నేమి చెలుల నెయ్యమున నేమి బహువిధసుందరవాహనాదులం దేమి దివ్యతరామూల్యాంబరాదులం దేమి విద్యావినయాదిసుగుణములవలన నేమి ధైర్యశౌర్యబలపరాక్రమాదులం దేమి దానధర్మాద్యనేకసత్కార్యములలో నేమి ఇంచుకయు సంతోష మగపడదు. ఇఁక సంతోష మనునది యెచ్చోట నున్నది? ప్రపంచములో సంతోష మను వస్తువు లే దనియే యర్థమా? కాదు, కాదు. ఒకప్పుడైన నట్లనఁ జనదు. బాగుగ నరసి చూచినచో సంతోషము మనుష్యుని నలుదిక్కుల నావరించియే యున్నది. సంతసము మనుష్యున కత్యంతసామీప్యమున నున్న దని తలంపవలయును. అనఁగా నది మనుష్యునియందే యున్నది. శాశ్వతసంతోషము తనలో నుండుట యెఱుఁగనివాఁడు కలలోనైన సంతస మొందఁజాలఁడు. ప్రపంచములోని ప్రతిబాహ్యవస్తు వెటు లున్నను మనుష్యుఁడు దానిని తన యంతరభిప్రాయము చొప్పుననే తలంచును. అనఁగా ఖేదమోదములకు ముఖ్యకారణము మనుష్యుని యాంతరంగికాభిప్రాయమే! బాహ్యవస్తుసముదాయ మంతయు మనుష్యుని భావాదులను మనుష్యుని తలంపుయొక్క ఛాయాపటము లని యెంచవలయును. మన యంతరభిప్రాయ మొక దర్పణము. ఆ దర్పణములోఁ గన్పట్టు ఛాయయే ప్రపంచపు బాహ్యవస్తుజాతము.

ప్రపంచ మనఁగా నేమి? అది మనుష్యునియొక్క తలంపే! మన తలంపుల ప్రకారము మనకుఁ బ్రపంచ మగపడును. మన భావముల కనుగుణముగనే ప్రాపంచిక ఖేదమోదములును శ్రమసౌఖ్యాదులును గన్పట్టుచుండును. మన మనసులో బహువిధాభిప్రాయములిమిడి దాఁగియుండును. వానిని బయలుపఱచుటకు ఇంద్రియవర్గసహిత మగు మన దేహ మొక యంత్ర మనఁదగును. సంతోషములో నున్న మనుష్యుని మనము కనిన నతని యంతర్భావము సైతము సంతోషపూరితమై యున్న దని మన మెఱుంగఁదగును. అనఁగా నొకని బాహ్యస్థితి మన కేలా గగపడునో వాని యంతస్స్థితియు నాలాగుననే యున్న దని యెఱుంగనగును. మనుష్యుని బాహ్యస్థితి యెట్టి హైన్యదైన్యదుఃఖభాజనముగ నున్నను వాని యంతర్భావాదులు పవిత్రోత్సాహపూరితములై యున్నచో వాని దుస్థితు లెల్ల వానికి సంతోషకరములుగనే యగపడును. తన కగపడెడి బాహ్యక్లేశాదులకు ఆ మనుష్యుఁడు కొంచెమైన దుఃఖింపఁజాలఁడు. మన మనస్సు సంతోషములో లీనమై యున్నపుడు మన దుఃఖాదు లన్నియు మనకు సంతోషములుగ మాఱి యగపడును. కనుక, ఖేదమోదాదులు మనలోనే యున్నవి. అంతే గాక యవి నిజముగాఁ బ్రత్యేకముగ నుండవు. దైవిక మగు నతివృష్టిచే నొక కర్షకుని చేను చెడినచో నక్కర్షకుఁడు గడచిన కార్యమునకుఁ జింతింపక మునుపటికన్న నెక్కుడు శ్రద్ధతో మునుపటికన్న రెట్టింపు ధాన్యముం బండించెద నని దృఢమానసుఁడై యుండునేని అతని నష్ట మతనికి దుఃఖమువలెఁ గాన్పింపనేరదు. అట్లు గాక వాని మనసునఁ జింత వ్రేడమెనేని యా నష్టము వానిని గడు చింతలోఁ ద్రోయును. లోకమునఁ గొన్ని సంగతులు లోకుల మరణమునకు సైతము కారణములైనట్టు పెక్కు నిదర్శనములు గలవు. అట్టి సంగతులే కొందఱి సంతోషమునకుఁ గారణములైనట్టు సైతము దృష్టాంతములు గలవు. అనఁగా, అనేకులు కాలవశమునఁ దమ భార్యాపుత్రాదులు గతించుటం గని నిర్భరవియోగసంతప్తమానసులై యాత్మహత్య నొనర్చుకొనినట్టు కని విని యున్నాము. కొందఱట్టి వియోగముచేఁ దమ బంధము లుడిగె నని యెంచి పరమహర్షభరితహృదయులై నిత్యసంతోషముచే భగవద్ధ్యానసంధానులైనట్టు నిదర్శనములు పెక్కులు గలవు. కాని, సంతోషమును గోరిన మానవునకు ఆశను వదలుట యత్యవశ్యము. అట్లు కానిచోఁ గోటీశ్వరుఁడైనను దనకన్న మించిన సంపన్నునిం గని తన్ను దరిద్రునిగ నెంచుకొని సదా చింతిలును. ఆశను గోసినవారికి సంతృప్తిజనక మగు నిర్మలనిత్యసంతోష మబ్బుటయే గాక వానికిఁ గలిమిలేములు సమము లగును. ఆశ లుడిగినవాఁడు దేవసముఁ డని వచించుట యనుచితము కాదు. ఆశ లేనివాఁడు నిత్యానందుఁడు. ఆనందరూపమే పరమాత్మ.

భక్తివిరక్త్యాదిసుగుణసంపన్నుఁ డగు నొక విరాగికడ కొక రాజు వచ్చెను. ఆ సాధుసత్తముఁడు ఆశారహితుఁ డగుటచే నా రాజన్యునకు వందనము లాచరింపక కేవలభక్తిభావమున మగ్నుఁడై యుండెను. రా జందుకుఁ గుపితుఁడై నా కందఱు నమస్కృతు లొనర్చుచుండ నీవు కన్నెత్తియైనఁ జూడక యింత నిర్లక్ష్యభావ మూనుటకుఁ గత మెయ్యది యని బిగ్గరఁ బల్కెను. 'నీవు నాకుఁ బ్రభువవు కావు. నీవు నా సేవకుల సేవకుఁడ వగుటచే నాకు నీవే నమస్కరించుట కర్హుఁడవు. ఆశ కోరిక యను నిరువురు సేవకులు నాకుఁ

గలరు. నీ వా రెంటికిని దాసుఁడవు.' అని సాధుపుంగవుఁడు పలికెను. కొన్నాళ్లకు మరల నా రాజా విరాగికడ కేఁగి 'నీ కోర్కె నెఱవేర్పఁ దలఁచి యేతెంచినాఁడను. వలసినదానిం గోరుము.' అని నుడివెను. 'నిజముగ నీ వట్లు తలఁచినచో నీవు ముం దిఁక నీలాటి శ్రమ నా కొసఁగకుము' అని వైరాగి పలికెను.

ఏమి కాలమో గాని ప్రతిమనుష్యునకుఁ బ్రతివిషయములో సంతోషోత్సాహాదులు గన్పట్టనే కన్పట్ట వని పలువురు పల్కెదరు. కాని, ఈ యభిప్రాయము కల్ల ప్రపంచములోఁ బ్రతివస్తువును బ్రతి విషయమును సంతోషాస్పద మైనదియే. సృష్టికర్త యగు నీశ్వరుని సదుద్దేశము సకలజీవకోటికిని సంతస మొసఁగూర్చుటయే గాని శ్రమ నొసఁగుట కాదు. సాక్షాత్పరమాత్మవలెనే సంతోషమునకు రూపము లేదు. ఆ పరబ్రహ్మమువలెనే సంతోషము సర్వము వ్యాపించి యుండును; మనుష్యుఁడు నిర్మలమానసముతో నెచటఁ జూచిన నచట నుండును. అట్టి సంతోషమును బడయకపోవుట మన యపరాధమే గాని వేఱొండు గాదు. సంతోషభవనమునకుఁ బవిత్రేచ్ఛ పవిత్ర కర్మము అని రెండు సోపానములు గలవు. ఈ రెంటివలన మనుజుఁడు ఆ భవనముఁ జేరును. ఈ రెండు నధిగమింపఁగలవానికి ఆశ కోపము అసూయ స్వార్థపరాయణత మున్నగునవి దవ్వగును. ఆశను దెగ నాడినవానికిఁ గోపతాపాదు లలవడవు. అట్టి నిత్యసంతోషికి అసూయ యెక్కడిది? ద్రవ్య మెందునకు? అట్టివానికి ఏ కోరికయు నుండదు. వానికి దొంగయం దైనను గినుక పుట్టదు. కోరికచే పెక్కు చెడుగులు చేకూడును. కోరికవల్లనే కోపము పొడమును. అనఁగా సంభోగేచ్ఛ లేనివానికి జారిణిపైఁ గాని జారునియెడఁ గాని యించుకయుఁ గ్రోధ ముండనేరదు. తాఁ గోరిన వస్తువు నన్యుఁడు గైకొనియెనేని ఆగ్రహము పుట్టును. కోరికయు ఆశయు లేనివాఁడు ప్రపంచము నెల్లఁ దన వలె నెంచును. మనుష్యుని సంతోషమునకు ముఖ్య మైన కారణము మనసే! అట్లు లేనిచోఁ బూరిండ్లలో నఱకడుపునకుఁ దిని నివసించెడి నిఱుపేదలు యదృచ్ఛాలాభ సంతుష్టిచే సంతతసంతోషభరితులై యుండకపోరు. ఆశాబద్ధులు దివ్యమందిరములలో మృష్టాన్నముల భుజియించుచు కూడ సంతతఖేదమానసులై యుందురు. సముద్రపుటడుగునఁ గొన్ని గూఢ మైన చోటు లుండును. ఆ చోట్లకు బల మైన యలలు గాని క్రూరజంతువులు గాని ఘోర మైన వెల్లువలు గాని ప్రవేశించుట కెట్టి వీ లుండదో ఆ చొప్పుననే మనుష్యుని మనసులోఁ గల పవిత్ర మైన యేకాంతస్థలమున ఖేదపాపాదులు ప్రవేశింపఁజాలవు. మనుష్యుఁ డట్టి గూఢస్థలమునఁ జేరి నివసించుటచే నతనికి శాశ్వతసంతోష మబ్బును.

కనుక, మనము బాహ్యవస్తువులను ఇంద్రియసుఖాదులను ప్రాపంచికవిషయాదులను అంటక పైనుదాహరించిన మనసులోపలి యఱలోఁ బ్రవేశింపవలయును. ఆ స్థలము నిశ్శబ్దముగను నిర్మలముగను నిరుపద్రవముగను నిశ్చింతముగను నుండును. ఆ చోటున మన కెచటఁ జూచిన నచట సంతోషమయముగఁ గన్పట్టును. మన మట్టి గూఢపు టేకాంత స్థలములో నేకచిత్తతతోఁ బరికించినచో మన జ్ఞానచక్షువునకు మన లో నున్న సచ్చిదానందస్వరూప మగు పరమాత్మ గన్పట్టును. అపుడే మనము బంధవిముక్తుల మయ్యెదము.

నాట్యసుందరి

బసవరాజు అప్పారావు గారు, బి. ఏ.

ఆడవె ఆడవె
అన్నులమిన్నా,
ఆడవె లేనడు
మల్లలనాడఁగ
ఆడెడు నీ నడుమందము గాంచిన
అల్లాడవె ప్రేమను లోకంబుల్?
ఆడవె ఆడవె
అన్నులమిన్నా. 1

పాడవె పాడవె
భామామణిరో,
పాటలాధరము
బాగులు గుల్కఁగ
వలపుఁ జిల్కు నీ పాటల విన్నఁగ
పరవశ గాదే ప్రకృతి యెల్లఁగ?
పాడవె పాడవె
భామామణిరో! 2

చూడవె చూడవె
సుందరవదనా,
సోగకన్నులను
సోలఁగ ప్రేమను
సొంపు లొల్కు నిన్ జూచినంతనే
చుక్కలు సైతము సోలవె ప్రేమన్?
చూడవె చూడవె
సుందరవదనా. 3

ఆంధ్రమాతృహితోపదేశము

గొల్లపల్లి సామల్ నాయకర్ గారు

శ్రీనందించితి నెంతయో మనములో నాంధ్రోద్యమం బెన్న మఱ్
దానంజేసియె కొంత ధైర్యపడ నా దౌర్భాగ్యమో నావుకఃఱ్
నానాఁటన్ మరి నాదు పుత్రకులలో నైక్యంబు లేమిం గనఱ్
దీనావస్థను బొందనైతి నిఁక నా దిక్కెవ్వరై యుందురో? 1

తే. గడ్డిపరకలు నైతంబు బిడ్డలార!
వెంటిగా నైన పిదపఁ గావించు పనులు
మీ రెఱుంగకున్నారె? గంభీర మైన
ద్విరదమును నైత మదియు బంధించుఁ గాదె? 2

సీ. మార్జాలములు కయ్యమాడఁటఁ గనుఁగొని
జున్ను గడ్డను కోఁతిచూఱఁగొనదె?
ఒక్క వృద్ధుని పుత్రు లొండొరుల్ తగవాడి
పరుల హేళనలకుఁ బాలుపడరె?
స్నేహభావము చెడి చెదరి గోవుల మంద
వైరి యా సింహంబు వాతఁ బడదె?
భారతరాజ్యంబు పోరాటములచే వి
దేశీయు లేలెడు దేశ మయ్యె;
నీతు లన్నియు నెఱిఁగి యీ రీతి మీరు
సంఘబలమును జెఱచు ప్రసక్తిఁ గలిగి
బ్రాహ్మణబ్రాహ్మణేతరుల్ పట్లు పట్ట
న్యాయమా యిట్టి తఱిని? నో యాంధ్రులార! 3

తే. ఐక్యబలమునఁ గాని కార్యంబు గలదె?
ఐక్యమున కసాధ్య మిల నేదైనఁ గలదె?
ఐకమత్యంబె లేనిచో నమెరికా స్వ
తంత్రతను బొందునే? రాజ్యతంత్రులార! 4

సీ. బ్రాహ్మసామాజికుల్ పంచమాదులతోడ
సహపంక్తిఁ గూర్చుండు సమయమందు
బ్రాహ్మణేతరులకు బ్రాహ్మణధీరులు
వేడ్క విందులు చేయు వేళలందు
ఆర్యసామాజికు లల క్రీస్తువుల నెల్లఁ
దగ గౌరవించెడు తరుణమందు
హైందవోత్తములు మహమ్మదీయులతోడ
ఫలహారములు చేయు పట్టులందు
జాతిమతవిపక్షుల నెల్ల జాఱవిడిచి
భేదభావంబులను నొక్క పెడకుఁ ద్రోసి
మెలఁగుటను మాని నా సుతుల్ వెడఁగు లగుచు
నైకమత్యంబు విడనాడి రక్కటకట! 5

సీ. ఆంధ్రరాష్ట్రం బని యార్భటించినఁ గాదు
ఆంధ్రదేశీయు లైక్యంబుతోడ
ఆంధ్రోద్యమం బని యఱచినంతనె కాదు
తెలుఁగువారు తదేకదీక్షతోడ
ఆంధ్రుల విశ్వవిద్యాలయం బనఁ గాదు
తెనుఁగు జనము లొకే దృష్టితోడ
స్వారాజ్య మని సదా కోరుటే కాదు త్రి
లింగదేశజులు నిరీక్షతోడ
ఆంధ్రు లాబాలగోపాల మనవరతము
కష్టపడవలెఁ గన్నులఁ గాంచువఱకు
పనికి మాలిన భిన్నభావములు మాని
కార్యశూరు లౌచు వివేకధుర్యులగుచు.

సీ. సంఘస్థితిని మీరు చక్కఁజేయుటె గాక
స్వార్థపరత్వంబు చంపవలయు
సర్వభ్రాతృత్వంబు చాటించుటే గాక
ప్రజలయెడలఁ గనంబఱుపవలయు
సర్వజనంబుల సమకూర్చుటే గాక
భారతాదర్శంబు మప్పవలయు
వ్యాసంబులును నుపన్యాసంబులే గాక
కార్యంబులను జేయఁగడఁగవలయు
నిడుమలను సదా యోర్చి సహింపవలయు
పరమతంబులయెడ నీర్ష్యపడఁగఁబోక
ప్రజల కెల్ల జాతీయభావంబు గఱపి
పుడమి వర్ధిల్లఁ బూనుఁడీ పుత్రులార!

సీ. కాకతీయప్రభు చాకచక్యముఁ గాంచి
యానంద మందని యార్యు లుండ్రె?
చాళుక్యరాజుల సామ్రాజ్యముఁ దలంచి
పరవశుల్ గానట్టివార లుండ్రె?
విజయనగరరాజ్యవిభవంబుఁ దలపోసి
కన్నీరు గార్పని కఠిను లుండ్రె?
బొబ్బిలి వెలమల భుజపరాక్రమ మెంచి
భుజము లుప్పొంగని పురుషు లుండ్రె?
రెడ్డి పౌరుషము గనియుద్రిక్తు లగుచు
ఖడ్గములఁ జేతఁ బూనని కలుషు లుండ్రె?
కృష్ణరాయశివాజీల కీర్తిఁ గాంచి
యబ్బురముపడ నొల్లని యధము లుండ్రె?

సీ. వితరణమూర్తియై విత్తము వెదఁజల్లు
పీఠికాపురనేత వెలయుచుండ
దేశోద్ధరణకునై తివురు కొండా వేంక
టప్పయ్య పంతులే యండ నుండ
నాయకశ్రేష్ఠుండు న్యాపతి సుబ్రావు
పంతులు నాంధ్రుఁడై చెంత నుండ
ఉత్సాహమే గాక యుద్రేకమును రేప
నాంధ్రపత్రిక యదే యలరుచుండ
తక్క విషయములకు తక్కిన నాయకుల్
పెక్కు రుండ మీరు బెగడనేల?
ఎల్ల జాతిశాఖ లేకమై పనిఁ జేయఁ
బొందలేర యాంధ్రభూమి నేఁడె?

వి. ఏ. ఎస్. పాణిగారి సర్వ తేలు విష సంజీవిని.

(రిజిష్టరు చేయబడినది) (47)

బాధతో ఏడ్చుచువచ్చువారు పకపక నవ్వుచు పోదురు. గుణములేని యెడల రు. 100 లు ఇనాం.

ఇది తేలుకాటునకు మేటిమందు. తగిన దివ్యౌషధము.



తేలు కుట్టినప్పుడు

క. (హా హా యని కన్నీళ్లుగ్రప, వాహ
మగా నేడ్చుచుండు వారలు
బళిరా, యూహూ యాహాయని,
యుత్సాహంబున నవ్వుతోడ
జనుదురు మరలన్.'

దీనిని ఉపయోగించిన రెండు నిమిషములలోనే నొప్పి మాయమైపోవును. తటాలున పటాపంచలగును. అది తోడనే నివర్తించుట చూడగా మంత్రమా, యింద్రజాలమా యని తోచక మానదు. కన్నీళ్లు ఆనందబాష్పము లగును. కుయ్యో మొఱ్ఱోలు, బలే సబాసు లగును. ఇంక తేళ్ళు పట్టిరాశ్లై; విషమంతయు పట్టి మాటయే. గుణములేక పోయెనా పైకము తోడనే వాపసు చేయబడును. ఒక తేలు విషమే కాదు. ఎలుక, కప్ప, సంద్రకాయ, జఱ్ఱి, కుక్క, ఇంతేల, పాము మొదలగు విషజంతువుల కెల్ల నిది ప్రళయాంతకుడు. ఒక సారి తీసి యుపయోగింపుడు.

వెల పాకెట్ 1-కి రు. 0-8-0
,, డజను ,, రు. 5-0-0

ఒకడజను ప్యాకెట్లు గొన్నవారలకు ఇనాముగా ఒక ఫౌంటెన్ పేనా యివ్వబడును. ఒకసారి పరీక్షింపుడు, విషమునెల్ల ధ్వంసము సేయుడు. ఇతరులున్ను తేలుమందులు వేసి మోసపరచుదురు. మా యొక్క ట్రేడుమార్కు (లంగర్) చూచి తీయవలసినది. మోసము పోవద్దు.

విలాసము:—వి. ఏ. ఎస్. పాణి, సాహుకారుపేట, మదరాసు.

ఆరోగ్యధనము—దాని నార్జించు విధము

నందగిరి త్ర్యంబకరావు గారు

మన దేహ మొక యంత్రమును బోలియున్నది. యంత్రమును నడపుటకు వివిధము లగు చక్రములు విండ్లు మొదలగునవి ఎట్లు నిర్మింపఁబడియున్నవో అట్లే దేహయంత్రమును నడుపుటకు శ్వాసకోశము హృదయకోశము మొదలగు అంతరవయవములు నిర్మింపఁబడియున్నవి. యంత్రసాధనము లగు చక్రములు మొదలగునవి చెడక వాని పని నవి నెఱవేర్ప సమర్థములై యున్నప్పుడు యంత్ర మెంతి చక్కఁగా నడచునో అట్లే దేహయంత్రసాధనము లగు శ్వాసకోశము మొదలగునవి ఏ విధమైన యపాయమును జెందక వానికి నిర్ణయింపఁబడిన పనిని నెఱవేర్ప సమర్థములై యున్నప్పుడు దేహయంత్రమున కే విధ మగు హానియు కలుగక అది చక్కని స్థితిలో నుండును. ఈ విషయము క్రింద విచారింపఁబడును.

మన శరీరములో హృదయకుహరము గర్భకుహరము అను రెండు గొప్ప భాగములు కలవు. హృదయకుహరమందు హృదయము (గుండె) శ్వాసకోశము అను రెండంగములును గర్భకుహరమందు అన్నకోశము పైత్యకోశము ప్రేగులు మూత్రపిండములు మూత్రాశయము మొదలగు నంగములును గలవు. మఱియు ననేక విధము లగు నెముకలు నాడులు కండరములు మొదలగునవి దేహమం దమర్పఁబడియున్నవి. పై యంగములలో కొన్ని రక్తమును శుభ్రపఱచుటకు వాయువును ఆఘ్రాణించెడు శ్వాససాధనములు. కొన్ని భోజనపదార్థములను జీర్ణింపఁజేయు జీర్ణసాధనములు. కొన్ని భోజనమువలన రక్తమును కలుగఁజేసి దానిని శరీరమం దంతటను ప్రసరింపఁజేయు రక్తసాధనములు. మఱికొన్ని శరీరమందలి మాలిన్యములను తొలఁగించెడు బహిష్కారసాధనములు.

1. శ్వాసకోశము.—లోపలికి పీల్పఁబడిన పరిశుద్ధవాయువుచేత రక్తమును శోధించి అందలి మాలిన్యములను నిశ్వాసరూపమున బహిష్కరించును. ఇది రక్తమును శుభ్రపఱచు ముఖ్యాంగము.
2. హృదయము.—శరీరభాగములనుండి తన కుడి ప్రక్కకుఁ జేరిన చెడు రక్తమును శ్వాసకోశములలోనికి పంపును. అక్కడ బాగుపడి తిరిగి తన యెడమ ప్రక్కకుఁ జేరిన మంచి రక్తమును శరీరభాగములకు పంపును. ఇది రక్తప్రసరణమునకు సాధన మైన ముఖ్యాంశము.
3. అన్నకోశము.—
4. పైత్యకోశము.—
5. ప్రేగులు.—

(3, 4, 5) ఆహారమును జీర్ణము చేసి శరీరపోషణమున కుపయోగపడునట్లు చేయును. ఇవి జీర్ణసాధనములు

6. మూత్రపిండములు.—కలుషరక్తమును వడియఁగట్టి యందలి కాలుష్యమును మూత్రరూపమున మూత్రాశయములోనికి పంపును. బహిష్కారసాధనములు.
7. మూత్రాశయము.—మూత్రరూపమున తనలోనికి వచ్చిన కాలుష్యమును బయటికి వెడలఁజేయును. బహిష్కారసాధనము.

ఇట్లు ఒక్కొక్క యంగ మొక్కొక్క విధ మగు పనిని జేయును. ఈ యంగము లన్నియు తమతమ పనులను సమగ్రముగాను శ్రమ లేకుండను స్వాభావికముగను చేయుటకు శక్తివంతములై యుండవలెను. ఈ ధర్మములు చక్కఁగా నెఱవేఱుచున్నంత కాలము దేహయంత్రమున కే విధ మగు హానియుఁ గలుగ నేరదు. అప్పు డాహారము క్రమముగా జీర్ణ మగుచు శరీరపోషకద్రవ్యము లుత్పత్తి యగుచుండును. ఉచ్ఛ్వాసనిశ్వాసములు చక్కఁగా జరుగుచు మలినరక్తము శుద్ధరక్త మగుచుండును. శుద్ధరక్తము శరీరమం దంతటను చక్కఁగా ప్రసరించుచు పుష్టి కాంతి కలుగుచుండును. శరీరమునుండి బహిష్కరింపఁబడవలసిన మాలిన్యము లన్నియు స్వాభావికమార్గముల నుండ క్రమముగ బహిష్కరింపఁబడుచు నే విధ మగు బాధయు కలుగక సుఖముగా నుండును. అట్టి తరుణమున రోగములు కలుగఁజాలవు. ఇట్టి స్థితినే యారోగ్యస్థితి యని చెప్పవచ్చును. ఈ సుఖమునకే యారోగ్యధన మని పేరు.

పైని వివరించిన దేహయంత్రసాధనములు (అంతరవయవములు) చెడిపోయి వానియందలి శక్తి నశించినయెడల శ్వాసకర్మము రక్తాభిసరణము జీర్ణకర్మము మొదలగు వ్యాపారములు చక్కఁగా జరుగ నేరవు. అప్పుడు శరీరమున కుపద్రవము కలుగును. దీనికే రోగ మని పేరు.

ఈ వ్యాపారములు చక్కఁగా జరుగుచున్నవానికి పరిపూర్ణ సుఖము కలుగును. వాఁడె యారోగ్యవంతుఁడు. వాఁడె పుణ్యపురుషుఁడు. వాఁడె కృతార్థుఁడు. ఏ మనః ఆరోగ్యవంతుఁడు సమస్తభోగ భాగ్యముల ననుభవించును. తనకుఁ గల ధనధాన్యములయొక్కయు గృహారామక్షేత్రవాహనాదులయొక్కయు ప్రతిఫల మనుభవించును. స్రక్చందనవనితాదిభోగంబు లందును; దేహమనోబలమును ధైర్యసాహసములను సంతోషాతిశయములను కలిగి సుఖముగా నుండును. వే యేల? ఆరోగ్యవంతుఁడు స్వర్గోపమాన మగు భూలోకసౌఖ్యమంతయు ననుభవించును. ఆరోగ్యవంతుఁడె విద్యావంతుఁ డగుట కర్హుఁడు. ఆరోగ్యవంతుఁడె సంఘాభివృద్ధికిని దేశోన్నతికిని పాటుపడ శక్తి గలవాఁడు.

మఱియు నారోగ్యవంతుఁడు కేవల మైహికలాభము నే గాక పరమార్థలాభమును గూడ పొందఁగలఁడు. ఆరోగ్యవంతునకుఁ గాని శారీరకాత్మికధీబలంబులు కలుగఁజాలవు. ఆత్మికధీబలముల సాధించుటకు దేహబల మావశ్యకము. దేహబలము గలవాఁడు విజ్ఞానాభివృద్ధి చేసికొనఁగలఁడు. విజ్ఞానమువలన పారమార్థికవిషయచింతన మధిక మగును. దానివలన వాఁడు సత్కర్మమును జక్కఁగా ననుష్ఠించును. సత్కర్మాచరణమువలన నాముష్మికసుఖంబులు కలుగును.

ఆరోగ్యహీనుఁ డిహలోకసౌఖ్యమును గాని పరలోకసౌఖ్యమును గాని యనుభవింపఁజాలఁడు. ఏ మనః శరీరము రోగగ్రస్తమై యున్నప్పుడు పక్వాన్నఘృతక్షీరాదిభోజనపదార్థములు రుచింపవు. పట్టుపాన్పులయందు శయనించినను కంటికి నిదుర రాదు. అట్టి

తరుణమున సర్వాంగసుందరి యగు భార్య యొద్ద నున్నను స్మరణకు రాదు. సుధారస మొలుకు ముద్దుపలుకులు పలుకు బిడ్డలు దరి చేరినను మన సొప్పదు. వాని భాగ్యభోగ్యము లన్నియు నిరర్థకములు. ఆరోగ్యహీనునకు దేహశక్తి మనశ్శక్తి శౌర్యము ధైర్యము మనోల్లాసము పట్టుదల మొదలగు గుణరాజము లన్నియు నశించును. వాతశైత్యకఫాదిరోగములు బాధించును. మనోవ్యథ కలుగును.

మఱియు నారోగ్యహీనునకు పారమార్థికవిషయములయందనురాగము చెడి సత్కార్యాభిలాష నశించును. సత్కార్యవిరహితునకు పరలోకసౌఖ్యములు కలుగఁజాలవు.

పైని వివరించిన యంశములవలన నిరంతరసంతోషమునకును శారీరకాత్మికధీబలముల సాధించుటకును ఐహికాముష్మికసుఖంబులఁ బడయుటకును మూలము ఆరోగ్యధన మని విశద మగుచున్నది. కావున నిట్టి యమూల్యామోఘసాధన మగు నారోగ్యధనము నార్జించుకొని దానిని సంరక్షించుకొను విధమును గూర్చి విచారించి నిర్ణయించుటయే ప్రకృతావసరమునకుఁ దగిన విషయము.

మన శరీర మారోగ్యస్థితియం దుండుటకును రోగగ్రస్తమైనప్పు డారోగ్యమును గలిగించుకొనుటకును ముఖ్యముగా మన మవలంబింపవలసిన నియమములు కొన్ని గలవు. అవే వన:—

1. నిర్మలవాయువు శుద్ధోదకము ఆరోగ్యకర మగు మంచి యాహారము—వీనిని స్వీకరించుట.
2. రాత్రికాలమున నిద్రాపరిమితిని కలిగియుండుట.
3. దేహవస్త్రవాసస్థలములను శుభ్రముగా నుంచుకొనుట.
4. తగిన శరీరపరిశ్రమను కలిగియుండుట.
5. క్రమప్రవర్తనను గలిగియుండుట అనఁగా సకాలమున సుఖనిద్రను జెందుట నియమితసమయములందు మితభోజనము చేయుట మలమూత్రముల నవరోధింపక యథాకాలమున విడుచుట సోమరియై యుండక చక్కఁగా పాటుపడుట అస్వాభావికద్రవ్యములను భుజింపకుండుట — ఈ మొదలగున వన్నియు క్రమప్రవర్తనములోనివే. ఇట్టి క్రమప్రవర్తనవలన మన శ్వాసకోశము మొదలగు నంతరవయవములు బలిష్ఠములై చక్కఁగా పని చేయును. అక్రమప్రవర్తనవలనను అస్వాభావికపదార్థసేవవలనను అంతరవయవముల వ్యాపారమునకు భంగము కలుగును. అంతరవయవవ్యాపారావరోధమే వ్యాధికి మూలము.
6. మనస్సుఖము నమర్చుకొనుట — శరీరసుఖమునకును మనస్సుఖమునకును సంబంధము కలదు. మనస్సుఖము లేనపుడు బలకరపదార్థము లెన్ని భుజించినను దుర్బలులుగ నుండుటయు మనస్సుఖ మున్న కాలమున శరీరమునకు బలమును తేజస్సును కలుగుటయు సంభవించుచున్నది.

మన శరీరమం దుండు జ్ఞానేంద్రియనాడీసముదయ మంతటికిని మెదటియందు పొందిక యేర్పడియున్న దనియు నాడు లన్నియు మెదటికి శాఖలై యున్న వనియు అట్టి నాడులు కండరములతో కూడ సంబంధపడియున్న వనియు శారీరశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. మఱియు, సంభోగకారణ మగు రేతస్సు కూడ మెదటియందే కలుగుచున్నదట! అట్టి మెదటియందు ఆధిక్యమును వహించియుండునది మనస్సు. సమస్తేంద్రియములకును రాజుగా నుండునది మనస్సు. అది చెడిపోయినయెడల మెదడును తన్మూలమున నాడులును కండరములును చెడిపోవును. మెదటికిని నాడీవ్యూహమునకును బలహీనత యేర్పడినయెడల పిచ్చి యింద్రియనష్టము మొదలగు దుష్టవ్యాధులు కలిగి ప్రాణశక్తి నశించును. కావున, శరీరసుఖముతోఁ బాటు మనస్సుఖము నమర్చుకొనవలెను. మనశ్శాంతియే సుఖమునకు మూలము.

7. బ్రహ్మచర్య మనుష్ఠించుట— బ్రహ్మచర్యవ్రతపరిపాలనమువలన మన శరీరములోని యమూల్యపదార్థ మగు నింద్రియము కాపాడఁబడుచున్నది. ఇంద్రియము మనము భుజించెడి యాహారముయొక్క సారమై యున్నది. దీని ప్రభావ మత్యద్భుతము. దీనివలన బలము పుష్టి బుద్ధికుశలత ఉత్సాహము ధైర్యము శౌర్యము ఓపిక పట్టుదల సంభోగశక్తి జ్ఞాపకశక్తి శరీరకాంతి మొదలగు గుణరాజము లన్నియు కలుగును. శరీరము వీర్యవంతమై యున్నప్పుడే అంతరవయవవ్యాపారములును బాహ్యావయవవ్యాపారములును చక్కఁగా జరుగును. వీర్యము ప్రాణమునకును ఆరోగ్యమునకును ఆధారమైన పదార్థము. మఱియు, సంతానవృద్ధి యగుట కిదియే మూలకారణము. ప్రపంచోత్పత్తి కిదియే బీజము. కావున నెల్లరును బ్రహ్మచర్యవ్రత మనుష్ఠించి వీర్యసంరక్షణము చేయవలయును.

శ్లో. ఆహారస్య పరంధామ వీర్యం తద్రక్ష్య మాత్మనః
క్షయోయస్య బహూన్ రోగా న్మరణంచ నియచ్ఛతి.

ఐహికాముష్మికసుఖంబులను బడయఁగోరువారు ఆహారముయొక్క సారమైనట్టియు ప్రభావఫలిత మగునట్టియు వీర్యమును రక్షించుకొనవలయును. లేనియెడల వీర్యక్షయము కలిగి బహువిధము లగు రోగములు కలుగుటయే గాక మరణము కూడ సంభవించును.

మన ప్రాచీనార్యులలో ననేకులు బ్రహ్మచర్యవ్రతమును చక్కఁగా పరిపాలించి అనన్యసాధ్య మగు తద్వ్రతబలంబుచే నాశ్చర్యకరకార్యముల ననేకముల నొనరించియున్నారు. అట్టివారిలో భీష్మాంజనేయాదిమహామహు లాదర్శకులు.

నిరుపమానతేజోవంతుఁ డగు భీష్ముఁడు సమస్తకురుసైన్యంబున మూర్ధాభిషిక్తుండై నిరంకుశప్రతాపాగ్నిని ప్రజ్వలింపఁజేయుచు పాండుకుమారులతో పది దినంబులు ఘోరయుద్ధం బొనర్చెను. ఆ యుద్ధంబున నెందఱో సాటి లేని మేటి వీరు లాతని నిశాతశరపరంపరల కోర్వలేక యోటుపడిరి. ప్రతాపధురంధరు లగు పాండుకుమారు లైదుగురును పెక్కుమారు లా యోధవరునిచే పరాభవింపఁబడిరి. మహోద్దండ మగు గాండీవ ముండియు శివప్రసాదిత మగు పాశుపతాస్త్ర ముండియు దేవదత్త మగు శంఖం బుండియు నిరుపమానచాతుర్య మగు కృష్ణసారథ్య ముండియు నర్జునుఁడు వ్యర్థునివలె నేమియు చేయనేరక యూరకుండెను.

ఇట్టి నిరుపమానశక్తి లభించుటయు నిగ్రహానుగ్రహావంతుఁడై మహాకార్యము లొనరించుటయు ఇచ్ఛవచ్చినంత కాలము మరణము నాఁపుకొనఁగలుగుటయు ఇవి యన్నియు నస్ఖలితబ్రహ్మచర్యవ్రతప్రభావంబువలనఁ గాదె?

బ్రహ్మచర్యవ్రతపరిపాలకులలో నగ్రగణ్యుం డగు హనుమంతుని ప్రభావమును వర్ణింప శక్యము కాదు. హనుమంతుఁడు నిరుపమానప్రజ్ఞాధురంధరుఁడు. అసమానతేజోబలసంపన్నుఁడు. పరార్థహితపరాయణుఁడు. స్వార్థాభిలాషావిముఖుఁడు. స్వామికార్యార్థమై సర్వపరిత్యాగము చేసినవాఁడు. స్వామి యగు శ్రీరామునికొఱకు తన శారీరకమానసికసంపత్తి నంతటిని వినియోగపఱచెను. ఈ మహాత్ముఁడు సీతాన్వేషణార్థమై లంకకు పోవునపు డల్లకల్లోలముగా నుండు మహాసముద్రము నవలీలగా దాటఁగలిగెను. లంకలో సీత నన్వేషించు నవసరమున సుందరు లగు నంతఃపురస్త్రీలను జూచి

మోహజాలములోఁ జిక్కక లేని మనస్సును స్వాధీనమునం దుంచుకొనఁగలిగెను. అశోకవృక్షచ్ఛాయను ఘోరరాక్షసస్త్రీజనసేవితయై దుఃఖించుచున్న జానకిని కనుఁగొని యామెతో చతురముగా మాటలాడి యామె నోదార్చెను. మఱియు లంకావనమును ధ్వంస మొనర్చి యక్షకుమారాదియోధవరుల నోటుపఱచి మృత్యుగృహ మనఁదగిన శత్రుగృహమును జొచ్చి మహాభయంకరుఁ డగు రావణునితో నిర్భయుండై యుక్తియుక్తముగా సంభాషణ సలిపెను. అప్పటి కలిగిన యుక్కలను ద్రెంచుకొని యనుపమానసాహసముతో లంకను గాల్చెను. అసహాయుండై బలిష్ఠు లగు క్రూరరాక్షసుల నసమ ధైర్యముతో నిలిచి యుద్ధ మొనర్చి శత్రుసామగ్ర్యపరిమితిని దెలిసికొనెను. తిరిగి గోష్పదప్రాయముగ సముద్రోల్లంఘన మొనర్చి సురక్షితముగా రాముని యొద్దఁ జేరి జనకజాత క్షేమవార్త నెఱింగించెను. ఘోరసంగ్రామరంగమున లక్ష్మణుఁడు మూర్ఛ చెందఁగా నప్పటికి బహుదూరమున నుండు సంజీవిపర్వతము ననాయాసముగ నొక్క రాత్రి కాలమున తేఁగలిగెను. అప్పుడు మార్గమధ్యమున కపటవేషధారు లగు ఘోరరాక్షసులతోడను ప్రతాపధురంధరు లగు గంధర్వాదులతోడను ప్రబలయుద్ధం బొనర్చి వార నోడించి తాను బూనిన కార్యమును నిర్విఘ్నముగా నెఱవేర్చి లక్ష్మణుని పునర్జీవితునిఁ గావించెను. ఈ మహానుభావుఁడు సీతను జూచి రమ్మనఁగా నామెను జూచి వచ్చుటయే గాక లంకను గాల్చి వచ్చెను. సంజీవని యను మూలికను దెమ్మనఁగా నా మూలికతో నున్న పర్వతమునే పెఱికి తెచ్చెను.

ఆహా! ఏమి? చూచితిరా! ఈ హనుమంతుని కిట్టి యద్భుతపరాక్రమకృత్యము లొనర్పఁగల శక్తి యెట్లు కలిగెను? ఎద్దాని మహిమవలన చేకూరెను? ఇవి యన్నియు నీ బుద్ధిమంతుఁ డొనర్చిన నైష్ఠిక బ్రహ్మచర్య ప్రభావమువలనఁ గాదె?

ప్రస్తుతకాలమున ననేకులు సర్వసమర్థ మగు నిట్టి వ్రతనిష్ఠను పూర్ణముగా వదలి మోహజాలములోఁ జిక్కి స్వేచ్ఛావర్తన దుష్కర్మాచరణములకు పాల్పడి సుగుణసంపత్తిని గోల్పోవుచున్నారు. ఈ కారణముచేతనే మన దేశమున నెక్కడఁ జూచినను రోగపీడితులు హీనవీర్యులు నిస్తేజులును గాన్పించుచున్నారు. ఇట్లనినప్పుడు భీష్మాంజనేయాదులవలె స్త్రీపురుషు లందఱును తమ జీవితకాలము నంతటి నస్ఖలిత బ్రహ్మచర్యవ్రతముతోఁ గడపవలయు నని చెప్పుచున్నట్లు భావింపవలదు. అట్లాచరించిన సంతానవృద్ధి యెట్లగును? ప్రపంచోత్పత్తి యగుట యెట్లు? అట్లాచరించుటయు నసాధ్యమే. కావున సామాన్యముగ పురుషు లధమము 25 సంవత్సరములవఱకును స్త్రీలు 16 సంవత్సరముల వయస్సు వచ్చువఱకును బ్రహ్మచర్యవ్రత మాచరించి వీర్యసంరక్షణము చేయవలయును. అటుపిమ్మట భార్యాభర్తలు మితసంభోగాదులను జరుపుచు సత్ప్రవర్తన గలిగియుండవలయును. సంభోగేచ్ఛ సంతానవృద్ధికై కావలెను గాని కేవల కామోపభోగమునకు కాఁగూడదు. కామాతురులై యమితసంభోగాదులను జరపినయెడల నారోగ్యహీనులై నానారోగములచే పీడింపఁబడి మృత్యువు నోటఁబడుదురు. కావున స్త్రీ పురుషు లందఱును సంగమేచ్ఛను తగిన మర్యాదలోనికి తగ్గించి శరీరమును క్రమ మగు స్థితిలో నుంచుకొని ప్రవర్తింపవలయును. ఇంద్రియనిగ్రహమువలన చిత్తస్థైర్యము ధైర్యము మేధా ప్రజ్ఞ ధర్మచింత సత్యప్రవర్తనము పరశ్రేయస్సహనము కలుగును.

ఇట్లు పైని వివరించిన శరీరరక్షణసాధనములను గమనించి స్వాభావిక మార్గమున ప్రవర్తించినయెడల నారోగ్యధనము చేకూరును.

ఈ దేశమున ముఖ్యముగా నారోగ్యభంగకర మగు కార్యమొకదానిని బుద్ధిపూర్వకముగా చేసి దేశౌన్నత్యమును చెడఁగొట్టుచున్నారు. అదే దన: దంపతులకు బాల్యదశయందే గర్భాధానకార్యమును చేయుట. ఇందువలన దేశస్థులకును దేశసంతతికిని లెక్కలేని యిక్కట్టులు కలుగుచున్నవి. ఎక్కడఁ జూచినను అపత్కరము లగు ప్రసవములు గర్భపాతములు అకాలప్రసవములు కలుగుచున్నవి. దినముల కొలఁది ప్రసవవేదన ననుభవించుటయు పిమ్మట కృత్రిమప్రకారముచేతఁ గాని ప్రసవము జరుగకుండుటయు సంభవించుచున్నది. కొన్ని స్థలములయందు బలవంతముగా శిశువును వెలికి తీయుటవలన తల్లియు పిల్లయు గతించుటయు మఱికొన్ని స్థలములయందు ప్రసవ మెట్లో కష్టముమీఁద జరిగినను తల్లులు సూతికజ్వరము అధికరజోదర్శనము రజోదర్శనాభావము లోనగు పెక్కు వ్యాధులకు పాల్పడుటయు శక్తి యుడిగి సౌందర్య మడుగంటి రూపవిహీన లగుటయు తటస్థ మగుచున్నది. ఇట్టి దురవస్థ యంతయు బాల్యదశయందు గర్భాధానము చేసి అప్పుడు గర్భధారణమున కెడమిచ్చుటచేతను గర్భిణులుగా నుండునప్పు డారోగ్యవిధుల నతిక్రమించి ప్రవర్తించుటచేతను కలుగుచున్నది. యుక్తకాలమున గర్భాధానకార్య మొనర్చుకొనుచు నారోగ్యవిధుల ననుసరించి ప్రవర్తించుచు స్వేచ్ఛావిహారులై పాటుపడుచు నుండెడు స్త్రీ లిట్టి దురవస్థకు పాల్పడుట లేదు. వారి పిల్లలు కూడ నారోగ్యమును కలిగియుందురు.

బిడ్డల యారోగ్యమునకు తల్లిదండ్రుల శరీరమే ముఖ్యకారణము. గర్భధారణకాలమునను ప్రసవకాలమునను తల్లిదండ్రులు చిన్నవారుగాను పూర్ణవికాసము లేని వారుగను నున్నప్పుడు వారి పిల్లలు మాత్ర మారోగ్యవంతులై పూర్ణవికాసమును కలిగియుందురా? వారియందు పుట్టుటతోనే బలహీనత యేర్పడుచున్నది.

దేశ మిట్టి దుస్థితిలో నున్నప్పుడు దేశ మెట్లు బాగుపడును? దేశాభ్యుదయము దేశపుత్రులయం దాధారపడియుండును. ఏ దేశప్రపుత్రులు బలిష్ఠులుగను బుద్ధిమంతులుగను శౌర్యధైర్యాదిగుణవంతులుగను నుందురో ఆ దేశమున దేశాభివృద్ధికరము లగు పనులు జరుగుచుండును. అక్కడనే జనసామాన్యమునకు విద్యాభివృద్ధి కలుగును. పారిశ్రామికవృత్తులు పెంపొందును. ప్రకృతిశాస్త్రపరిశోధన మభివృద్ధి గాంచును. ఉత్కృష్ట మేధావంతులు జనింతురు. అప్పు డా దేశము దినదినప్రవర్ధమానమై వన్నె గాంచుచుండును. శారీరకారోగ్యబలములు లేని భారతసంతతికి విద్య యెట్లు చేకూఱును? వస్తుశోధన చేయుటకును నూతనవిషయములు కనిపెట్టుటకును శక్తి గలుగుట కవకాశ మెక్కడిది? ఇట్టి శక్తులు లేనివారు దేశాభ్యుదయమున కెట్లు పాటుపడఁగలరు? కనుక, ఈ దేశము మంచి దశకు వచ్చి లోకములోని ప్రఖ్యాతదేశములలో నొకటి యగుటకు ముఖ్యముగా సత్సంతానము కావలెను. సత్సంతానము కలుగుటకు దంపతుల శరీరము గర్భాధానకాలమున పూర్ణవికాసతను జెంది వీర్యవంతమై యుండవలయును.

ప్రస్తుతకాలమున భారతీయు లారోగ్యవిషయమున శ్రద్ధ తీసికొనకపోవుటచేతనే వీరు ముప్పది యేండ్లకే ముసలివారై కృశించిన శరీరమును దృష్టిలోపము గల నేత్రములను వికాసహీన మైన బుద్ధిని గలిగి పశ్చిమఖండవాసులతో తులతూఁగఁజాలక వెనుకపడియున్నారు. పాశ్చాత్యులు దేహబలారోగ్యముల విషయమును ముఖ్యముగా చూచుకొనుచు తన్మూలమున బుద్ధిబలమును సాధించి ప్రకృతిశాస్త్రపారంగతులై యనిర్వచనీయమహిమ గల విద్యుచ్ఛక్త్యాదిమహాశక్తి

లను గనిపెట్టి వానిచే శబ్దాకర్షణయంత్రములు విద్యుద్దీపములు ఆకాశయానములు జలాంతర్గాములు మొదలగునవి నిర్మించి యనేకాద్భుతావహకార్యములను చేయుచున్నారు. భారతీయు లారోగ్యభాగ్యసంపాదనయందు విముఖులై యుండుటచేతనే వీరియందసమర్థతయు రోగగ్రస్తతయు కాన్పించుచున్నవి. పాశ్చాత్యు లారోగ్యశాస్త్రసిద్ధాంతముల నెఱింగి వాని ననుసరించి ప్రవర్తించుచుండుటచేతనే వారు బలాఢ్యులుగను శౌర్యధైర్యాదిగుణవంతులుగను బుద్ధిమంతులుగను చిరంజీవులుగను నున్నారు.

భరతమాత పూర్వ మన్ని దేశములకన్న మిన్నగా నుండెను. అప్పుడు బహువిధము లగు పరిశ్రమలు వివిధము లగు వృత్తులు నానావిధము లగు విద్యలు పెక్కు వేల గ్రంథములు అస్త్రములు శస్త్రములు కర్మాగారములు లోనగు దేశోద్ధరణకారణము లగు సాధనము లనేకము లుండెడివి. ఆ కాలమం దీ దేశమున ప్రకృతిశాస్త్రపరిజ్ఞానులు వైద్యశాస్త్రవేత్తలు నీతిశాస్త్రనిపుణులు ధర్మనిరతులు శూరశిఖామణులు పరోపకారపరాయణులు తపోగరిష్ఠులు సాధ్వీమతల్లులు జ్ఞానులు భక్తులు మొదలగువా రెందరో యుండిరి. వీరు దేహబలారోగ్యములను పూర్తిచేసికొనుటయే గాక మనోబలవిషయమును గూర్చి కూడ మిగుల పాటుపడి ఆధ్యాత్మికజ్ఞానము నభివృద్ధి చేసికొనిరి. వీరిలో కొందఱు తమ యాత్మికధీబలంబుల మహిమచే లోకమున నత్యాశ్చర్యకరకార్యముల నొనరించి ఉత్కృష్ట మేధావంతులనియు భగవదంశాసంభూతు లనియు పేరుపొంది పిమ్మట శాశ్వతస్వర్గసౌఖ్యముల ననుభవింపఁగలిగిరి. వీరి శారీరకాత్మికోన్నతికి మూలకారణము ఆరోగ్యధనమే గాని వేఱొకటి కాదు. ఐహికాముష్మికసుఖములకు ఆరోగ్యభాగ్య మతిముఖ్య మని వారు గుర్తెఱిఁగి తన్నిమిత్తమై పాటుపడిరి. సమస్తసద్గుణసంపత్తియు సర్వసమర్థతయు వారియం దిమరియుండెను. ఈ కారణముచేతనే వారు ఖండాంతరదేశాంతరవాసులకు సమస్తవిషయంబుల నుపదేష్టలును నిదర్శనభూతులు నై దేశమాతకు వన్నె దెచ్చిరి.

అట్టి దిగంతవిశ్రాంతయశోవైభవు లగు సనాతనార్యుల దివ్యగుణములను వారి యభిప్రాయములను ప్రస్తుతము భారతీయులు దృష్టాంతముగా తీసికొని వారి శారీరక మానసిక సంపత్తియందు లక్షాంశ మైన గడింపకపోవుట కడు విచారకరము. భారతీయులారా! ప్రాచీను లగు భీమార్జునుల శౌర్యప్రతాపములును కర్ణాశ్వత్థామల శౌర్యమహాదార్యధైర్యంబులును ఘటోత్కచాభిమన్యుల పరవ్యూహభేదనకౌశలమును మనకు కలుగునా యనియు భీష్మాంజనేయుల నైష్ఠికబ్రహ్మచర్యవ్రతపరిపాలనాశక్తియు ధ్రువప్రహ్లాదుల మనోనిగ్రహమును మన కబ్బునా యనియు సందేహింపకుఁడు. వారి శక్తులన్నియు మీయం దడఁగియే యున్నవి. వారి పవిత్రరక్తము మీ శరీరములందు ప్రవహించుచునే యున్నది. కనుక మీరు ప్రయత్నము చేసినయెడల వారి శక్తులు కొన్ని యైనను మీ కబ్బుటకు సందేహ ముండదు. ఇందునకు నిదర్శనము వెదకికొనుచు దూర మాలోచింపవలసిన యవసరము లేదు. ప్రస్తుతకాలమున మన కంఠ్లోయెనుట శారీరకారోగ్యబలముల నభివృద్ధి చేసికొని "అభినవభీమసేనుఁ" డను బిరుదు గాంచి మోటారు బండ్ల నాఁపుట లోహపు గొలుసులఁ ద్రెంపుట సమ్మెటపోటుల కాఁగుట లోనగు నద్భుతచర్య లొనర్చి లోకమున కత్యాశ్చర్యమును కల్గించుచున్న ప్రొఫెసరు కోడి రామమూర్తి నాయఁడు గారును ఇప్పటి యైరోపామహాసంగ్రామమున నజేయుఁడై "విక్టోరియా క్రాసు" బిరుదును గన్న గంగాసింగు గారును పూర్వకాలపు మహాపురుషుల శారీరకసంపత్తిని కలిగియుండలేదా? మఱియు, దేశహితార్థమై సర్వపరిత్యాగము చేసి సత్కీర్తి గనిన గోపాలకృష్ణుండును భూతదయయే పరమధర్మం బని తెలిపి సద్యశము గొని చనిన దయానందస్వామియు అనాథస్త్రీసంరక్షణమే పరమోత్తమ మని తెలిపి పేరు గాంచిన వీరేశలింగము పంతులు గారును పూర్వార్యుల మానసికసంపత్తియందు పాల్గొనియుండలేదా? ఇట్టి మహానుభావులయొక్కయు పాశ్చాత్యులయొక్కయు గుణసంపత్తిని నిదర్శనముగాఁ దీసికొని దాని నభ్యసించి సంపూర్ణోన్నతికని దేశాభివృద్ధికిని పాటుపడవలయును. ఎల్లవారును పరస్పరైకమత్యము గలిగి ఎల్ల యభివృద్ధికిని కారణభూతం బగు నారోగ్యభాగ్యసంపాదనకై పాటుపడవలయును. ఆరోగ్యధనము గలవారె సర్వసమర్థులు. అట్టి వారికె జీవితజయము లభించును.

జీవదయాపరుఁ డగు పరమేశ్వరుఁ డపార మగు కృప గలిగి యనుగ్రహించిన దేహమనోబలములను అసద్విషయములకై వ్యర్థపుచ్చక వానిని సంరక్షించుకొని దేహగేహలోకయాత్రల నిర్వహించుటకును పరమేశ్వరాంశాసంభూతు లగు జీవులకొఱకును దేశాభివృద్ధికిని ఉపయోగపఱచి మానవజన్మమును సఫలము గావించుకొనువాఁడు ఈశ్వరానుగ్రహమునకు పాత్రుఁ డగును. సర్వమంగళస్వరూపుఁ డగు పరమేశ్వరుఁడు మానవుల యారోగ్యధనమును కాపాడి వారి కఖిలసౌభాగ్యములఁ బ్రసాదించి యనుగ్రహించుఁ గాక!

ప్రేమరాజ్యము

బసవరాజు అప్పారావు గారు, బి. ఏ.

లోకముతో మన కేటికి? లోలాక్షీ! రా, పోదము,
జీవితంపు సంతసమ్ము చెఱచి వంత గూర్చు పాడు
లోకముతో మన కేటికి? లోలాక్షీ. రా, పోదము.
సరస మా వసంతభాగ్యగరిమ మిగుల నుల్లసిల్లు
నడవులందు పండు ఫలము కుడిచి మనము తనివి దీఱ,
విచ్చిన మందారపూల యచ్చ మైన తేనె గ్రోలి
మచ్చ మైక మొంది మేను మఱచిపోయి తమకమ్మున,
చెవి కింపగు నాదముతో సెలయే ఱది శ్రుతి వేయఁగ,
చివురుటాకుఁ బోలు వ్రేళ్ల చెలియ నీవు వీణె మీటు,
సాక్షి జంతుజాలము విన సొదల నన్ని పాఱఁద్రోలి,
చేత నున్న విమలభావగీతపు పొత్తమ్ము విప్పి
శ్రవణపేయ ప్రణయగీతి చవు లూరఁగ నేను పాడ,
కానన మే స్వర్గసీమకన్న సౌఖ్యమౌఁ గదె! యీ
లోకముతో మన కేటికి? లోలాక్షీ! రా, పోదము

భగవద్గీతార్థసంగ్రహము

వావిలాల వేంకటశివావధాని గారు, బి. ఏ.

శ్రీకృష్ణచరణద్వంద్వం ప్రణిపత్యాతిసంగ్రహాత్ - గూఢార్థదీపికావ్యాసం కుర్వే త్రైలింగభాషయా

ఆచార్యచరణద్వంద్వ స్మృతిః శోకహాపిణం - హాంకృత్వా కురుతే వ్యాఖ్యాం నాహ మత్ర ప్రభుర్యతః.

భగవంతు లగు శ్రీకృష్ణు లర్జునునకు భారతయుద్ధారంభంబునందుఁ గర్మభక్తిజ్ఞానయోగాత్మక మగు నధ్యాత్మతత్త్వము నుపదేశించి యర్జును శోకమోహముల నపనయించినట్లు శ్రీకృష్ణద్వైపాయనులు మహాభారతభీష్మపర్వములోని ౧౮ యధ్యాయములలో ౭౦౦ శ్లోకములు వ్రాసిరి. ఆ యుపదేశమునకు భగవద్గీత యని పేరు. దీనిలో నుండు విషయము లమూల్యములు గాన దీనికి వైదికమతాచార్యు లగు శ్రీ శంకర రామానుజ మధ్వ వల్లభాచార్యులు వివరణములు వ్రాసిరి. వానిని భాష్యము లనెదరు. ఆ భాష్యములకు వ్యాఖ్యానము లితరాచార్యాచార్యులు చేసిరి. మఱియు నితరులు ప్రత్యేకముగఁ టీకల నొనర్చిరి. ఇవి యన్నియు సంస్కృతభాషలో నున్నవి. అద్వైతటీకలే ౪౨ గల వని గణించిన శ్రీ శృంగగిరిస్వాములవారు నాతో సెలవిచ్చిరి. వానిలోను ద్వైతవిశిష్టాద్వైతాదివ్యాఖ్యానములలోఁ గొన్నియే ప్రచురింపఁబడినవి. భగవద్గీతకు సర్వదేశవ్యాప్తి యుండుటంజేసి యాయా దేశభాషలలో దాని తర్జుమాలు టీకలు విమర్శములు మెండు గలవు. మతాంతరులు గూడ దానిని గడు గౌరవముతోఁ జూచుచున్నారు. శంకరభగవత్పాదు లొనరించిన భాష్యప్రకారము భగవద్గీత కర్మజ్ఞానయోగముల నుపదేశించు ననియు అష్టాంగయోగము భక్తియోగము నా కర్మయోగములో నంతర్భాగము లనియు కర్మయోగముయొక్క పరమరహస్య మీశ్వరశరణాగతి యనియు జ్ఞానయోగమున కంగము కర్మయోగ మనియు జ్ఞానముచేతనే మోక్ష మలవడు ననియు నిశ్చయింపనగు. ప్రథమాధ్యాయము మొదలు ౨ వదానిలోని ౧౦-వ శ్లోకమువఱకు నధ్యాత్మోపదేశమునకు హేతు వగు నజ్ఞానజన్యశోకమోహరూప మగు విషాదయోగము వివరింపఁబడె నని శంకరాభిప్రాయము. ౨-వ యధ్యాయము ౧౧-వ శ్లోకము మొదలు ౬-వ యధ్యాయాంతము దనుక కర్మయోగము త్వం (జీవ) పదార్థశోధనమును ౬ మొదలు ౧౨-వ యధ్యాయాంతమువఱకు భక్తియోగము తత్ (ఈశ్వరుఁడు) పదార్థశోధనమును ౧౩ మొదలు ౧౮-వ దాని యంతము దనుక జ్ఞానయోగము 'తత్త్వమసి' యను వాక్యార్థశోధనము ననియు ౧౮-వదానిలోఁ బూర్వగ్రంథసంగ్రహ మనియు నా భాష్యటీకాకారు లగు శ్రీ ఆనందగిరు లభిప్రాయపడిరి.

శ్రీ మధుసూదనసరస్వతులు భగవద్గీతపై గూఢార్థదీపిక యను ప్రౌఢవ్యాఖ్యను రచియించి దానిలోఁ దఱచుగ బ్రతిపదమున కర్థము వ్రాసి యక్కడక్కడ వేదాంతము లగు నుపనిషత్తులను బ్రహ్మసూత్రములను నుదాహరించి వానిపై నున్న శంకరభాష్య సురేశ్వరవార్తికాదులను జర్చ చేయుటయే గాక పాతంజలయోగశాస్త్ర వాసిష్ఠరామాయణాదులలో నున్న రహస్యములను సోపస్కారముగ వివరించి లోకోపకారముఁ జేసిరి. గీతలపై నింత విపుల మగు టీక యింకొక్కటి లేదు. వీరు దీనిని 'అద్వైతసిద్ధి' రచనానంతరము వ్రాసిరి. అద్వైతసిద్ధిలో నద్వైతమును శ్రుతితర్కయుక్త్యనుభవములతో స్థాపించిరి. దానిపై ననేకవ్యాఖ్యలు విమర్శములు ఖండనములు మండనములు పుట్టినను అద్వైతాచార్యుల కది మేరుప్రాస. భగవద్గీతపై నున్న శంకరభాష్యటీకలలోని విషయములను విశదపఱచుటయే గాక యితరశాస్త్రీయసంగతులను గూడ నీ గూఢార్థదీపికలో శ్రీ మధుసూదనసరస్వతులు చేర్చిరి. వారికి నతిశలంబులను జేసి యీ దీపిక ననుసరించి ప్రత్యధ్యాయార్థముల నీవ్యాసములో సంగ్రహించెదను. సంసారమును దాని కారణమును నిర్మూలింపఁజేయు మోక్షమే గీతాశాస్త్రములోఁ జెప్పఁబడిన విషయమునకు ఫలము. సచ్చిదానందరూపము పూర్ణము. "విష్ణోః పరమం పదం" అను బ్రహ్మయొక్క ప్రాప్తికొఱకు మూఁడు భాగములు గల వేదము లారంభింపఁబడినవి. కర్మకాండ ఉపాస్తి యను భక్తికాండ జ్ఞానకాండ యనునవి యా భాగములు. ఆ మూఁటి యర్థమును ౧౮ యధ్యాయములుగ భగవద్గీత ప్రకటించుచున్నది. ఒక్కొక్క షట్కములో నొక్కొక్క కాండార్థము ముఖ్యముగ వివరింపఁబడె. షట్క మన నా అధ్యాయముల భాగము. మొదటి షట్కములోఁ (౧ - ౬ అ.) గర్మనిష్ఠయుఁ గొన షట్కములో (౧౩ - ౧౮ అ.) జ్ఞాననిష్ఠయు వర్ణింపఁబడె. జ్ఞానోత్పత్తికి శ్రౌతస్మార్తకర్మనిష్ఠ యవశ్య మయినను జ్ఞానఫల మగు మోక్షోత్పత్తియందుఁ గర్మనిష్ఠవలనఁ బ్రయోజన మేమియు లే దని సూచించుటకు రెండు నిష్ఠలు నొండొరులకు దూరముగఁ బ్రదర్శింపఁబడె. ఈ రెంటికి మధ్యమున భగవద్భక్తి మధ్యషట్కములో (౭ - ౧౨ అ.) వివరింపఁబడె. ఇది కర్మజ్ఞాననిష్ఠల రెంటిలోఁ గలసి యుండి సర్వవిఘ్నములను బోఁగొట్టును గాన నిది వాని మధ్యమున నున్నది. కర్మమిశ్రము శుద్ధము జ్ఞానమిశ్రము నని భక్తి మూఁడు తెఱంగులు. మొదటి యాఱింటిలోఁ గర్మఫలత్యాగము కర్మస్వరూపత్యాగము నను మార్గద్వయముచే దేహేంద్రియాదివివిక్తజీవస్వరూపము హేతువులతో నిరూపింపఁబడినది. మనస్సు నియమింపఁబడిన

వర్ణాశ్రమధర్మములను శ్రద్ధతోఁ జేయుచు వాని ఫలమును గోరకుండుట కర్మఫలత్యాగము. ఇట్టి కర్మఫలత్యాగిని యోగి యనెదరు. విధిచోదిత మగునట్టి కర్మములను గూడ మానివేయుట కర్మస్వరూపత్యాగము. ఇట్టి త్యాగికిఁ బరమార్థసన్న్యాసి యని పేరు. దేహములోనుండు జీవుఁడు ననాత్మస్వరూపము లగు దేహేంద్రియమనోచిత్తాహంకారబుద్ధులకంటె భిన్నుఁ డగు నాత్మ యని స్థాపించుట వివిక్తజీవస్వరూపప్రతిపాదనము. దీనిచే ౧ మొదలు ౬ అధ్యాయములలో 'త్వంపదార్థశోధనము' చేయఁబడినది. రెండవ యాఱింటిలో (౭-౧౨ అ.) భగవద్భక్తినిష్ఠావర్ణనయందు భగవత్స్వరూప మగు పరమానందమును బ్రశంసించుటం జేసి తత్పదార్థశోధనము చేయఁబడెను. మూఁడవ యాఱింటిలో (౧౩-౧౮ అ.) 'తత్త్వంపదార్థైక్యము' స్ఫుటముగ వివరింపఁబడెను. ఈ మూఁడు కాండల నొండొంటికి సంబంధ మిట్టిది. ఈ గీతాశాస్త్రములో ముక్తిసాధనములు లెస్సఁగ వివరింపఁబడినవి.

దీనిలో మొదటి యధ్యాయ మితిహాసభాగమున కుపోద్ఘాతము. ౨-వ యధ్యాయములో సర్వగీతాశాస్త్రార్థము సూచింపఁబడినది. మొదట నిష్కామకర్మనిష్ఠ. దానిచే నంతఃకరణశుద్ధి. దానిచే శమదమాదిసాధనములతోఁ గూడిన సర్వకర్మసన్న్యాసము. పిదనంతరము వేదాంతవాక్యవిచారముతోఁ గూడిన భగవద్భక్తినిష్ఠ. పిదపఁ దత్త్వజ్ఞాననిష్ఠయు దాని ఫల మగు జీవన్ముక్తియు. అది త్రిగుణాత్మక మగు నవిద్య పోయినం గలుగు. ప్రారబ్ధకర్మఫల మనుభవించు పర్యంతము జీవన్ముక్తుఁడై యుండి యా యనుభవాంతమందు విదేహముక్తి నొందు జీవన్ముక్తిదశలోఁ బరమపురుషార్థ మగు విదేహముక్తికి నాలంబన మగు పరవైరాగ్యప్రాప్తియు నట్టి వైరాగ్యోపకారక మగు దైవసంపత్తను పేరు గల శుభవాసనయు నవశ్యము సంపాదింపవలయు. ముక్తికి విరోధి యగు నాసురసంపద యని పిలువఁబడు నశుభవాసనను విడువవలయు. దైవసంపదకు ముఖ్యకారణము సాత్త్వికశ్రద్ధ. ఆసురసంపదలకు హేతువులు రాజసతామసశ్రద్ధలు. గ్రాహ్యాగ్రాహ్యము లగు సంపదల విభాగముతో నీ శాస్త్రము పరిసమాప్తి నొందింపఁబడినది. దానిలో "యోగస్థః కురు కర్మాణి" (౨-౪౮) లోనగువానిచే సూచింపఁబడిన సత్త్వశుద్ధికి సాధనభూత మగు నిష్కామకర్మనిష్ఠ సామాన్యముగ మూఁడవ యధ్యాయములోను దాని వివరము నాల్గవదానిలోను జేయఁబడెను. ఈశ్వరార్థము గాని లోకోపకారముకొఱకుఁ గాని చేయఁబడు కర్మము నిష్కామకర్మ మని మూఁడవ యధ్యాయములో సయుక్తికముగఁ జెప్పఁబడెను. భగవదవతారరహస్యమును నహంకారమును ఫలాసక్తియు లేక చేయు కర్మమును జ్ఞానయుక్త మైన కర్మమును నిష్కామకర్మము లని నాల్గవదానిలో వివరింపఁబడె. పిదప శుద్ధాంతఃకరణము గలవానికి శమదమాదిసాధనసంపత్తి గలిగి "విహాయ కామాన్ సర్వాన్" (౨-౭౧) లోనగువానిచే సూచింపఁబడిన ప్రకారము సంక్షేపముగ సర్వకర్మసన్న్యాసనిష్ఠ ౫-వ దానిలోను విస్తారముగ నాఱవదానిలోను వర్ణింపఁబడెను. ౫-వదానిలోని చివర మూఁడు శ్లోకములలో సంగ్రహముగను ౬-వ యధ్యాయములో విస్తరముగను నష్టాంగయోగస్వరూపమును విధానమును విఫలమును యోగభ్రష్టఫలమును సర్వభూతసమభావము గల భగవద్భక్తుఁడుత్తము యోగి యనియు సాంపుగ వర్ణింపఁబడెను. ఈ వర్ణనలచే నీ షట్కములో 'త్వంపదార్థము' నిరూపింపఁబడినది. పిదప, 'తత్త్వమ' స్యాది వేదాంతవాక్యములతోఁ గూడినట్టియు, "యుక్త ఆసీత మత్పరః" (౨-౬౧) లోనుగాఁ గలవానిచే సూచింపఁబడినట్టియు బహుప్రకారములు గల భగవద్భక్తినిష్ఠ ౭ మొదలు ౧౨ అధ్యాయములలో నిరూపింపఁబడినది. దానిచే 'తత్పదార్థము' గూడ నిరూపింపఁబడినది. ౭-వ దానిలో నుత్తమాధికారికి నా తత్పదార్థము లక్షణావృత్తిచే జ్ఞేయ మనియు, మధ్యమాధికారికి ముఖ్యవృత్తిచే ధ్యేయ మనియు సూచింపఁబడె. ౮-వదానిలో 'తత్పదార్థము'యొక్క ధ్యేయస్వరూపము ధ్యానప్రకారఫలములు దేవయానపితృయానములును వివరింపఁబడె. ౯-వ దానిలో జ్ఞేయబ్రహ్మవివరము దాని ముఖ్యసాధన మగు రాజయోగమును గలవు. ౭, ౮, ౯ యధ్యాయములలో భగవత్తత్త్వము సోపాధికనిరుపాధికములుగ దర్శింపఁబడుటయే గాక సప్తమములో (౭-౮) సోపాధికుని ధ్యానార్థము నవమములో (౯-౧౬) నిరుపాధికుని జ్ఞానార్థము భగవద్విభూతులు సూచింపఁబడె. ౧౦-వ దానిలో నా విభూతుల ధ్యానముకొఱకును వాని తత్త్వజ్ఞానముకొఱకును బ్రహ్మతత్త్వము దుర్విజ్ఞేయము గాన లోకానుగ్రహార్థము తిరిగి యా విభూతులు వివరింపఁబడె. వానితోఁ గూడిన భగవద్విశ్వరూపము ధ్యానార్థ మర్జును కోరికమీఁద నతనికి భగవంతుఁడు చూపినట్లు ౧౧-వ యధ్యాయములో వర్ణింపఁబడినది. ౧౨-వ దానిలో భగవద్భక్తియోగ ప్రకారము లగు సగుణనిర్గుణోపాసనములయొక్క స్వరూపములు విధానములు లక్షణములు ఫలములు సోపస్కారముగ వర్ణింపఁబడి "వేదావినాశినం నిత్యం" (౨-౨౧) మున్నగు వానిచే సూచింపఁబడిన 'తత్త్వం' పదార్థైక్యజ్ఞానరూప మగు తత్త్వజ్ఞాననిష్ఠ ౧౩-వ యధ్యాయములోఁ బ్రకృతిపురుషతత్త్వవివేకమూలకముగ వివరింపఁబడినది. జ్ఞాననిష్ఠకు ఫల మగు సత్త్వరజస్తమోగుణనివృత్తి "త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున" (౨-౪౫) లోనగువానిచే సూచింపఁబడి ౧౪-వ యధ్యాయములో వివరింపఁబడె. అందు గుణాతీతలక్షణకథనముచే జీవన్ముక్తిస్వరూపము చెప్పఁబడె. "తదాగంతాసినిర్వేదం" (౨-౫౨) లోనగువానిచే సూచింపఁబడిన పరవైరాగ్యనిష్ఠయు సంసారవృక్షమును విరక్తితోఁ గూడిన వివేకజ్ఞానముచే భేదించు నుపాయములును సర్వగీతాశాస్త్రరహస్య మగు పురుషోత్తమోపాసనమును ౧౫-వ యధ్యాయములో వర్ణింపఁబడి 'దుఃఖేష్వనుద్విగ్నమనాః' (౨-౫౬) లోనగువానిచే సూచితము లగు స్థితప్రజ్ఞ లక్షణములును పరవైరాగ్యమునకుఁ గడు సహకారులును నగు దైవసంపద లగు సాత్త్వికగుణములను గ్రహింపవలయు ననియు వానికి విరుద్ధములును "యామిమాంపుష్పితాంవాచం" (౨-౪౨) అను వాక్యాదులలోను ౭-౯ యధ్యాయములలోను సూచింపఁబడిన యాసురసంపద లగు రాజసతామసగుణములను విడువవలయు ననియు ౧౬-వ యధ్యాయమందు వివరింపఁబడె. దైవసంపత్తునకు ముఖ్యకారణ మగు

సాత్త్వికశ్రద్ధ "నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థః' (౨-౪౫) లోనగువానిచే సూచింపఁబడినది. అట్టి సాత్త్వికశ్రద్ధ గ్రహింపవలయు ననియు గానికి విరోధము లగు రాజసతామసశ్రద్ధలు పరిహరింపవలయు ననియు ౧౭-వ యధ్యాయములో వివరింపఁబడెను. ఇట్లు ౧౩ మొదలు ౧౭ అధ్యాయములలో ఫలసహిత మగు జ్ఞాననిష్ఠ ప్రతిపాదింపఁబడె. ౧౮-వదానిలోఁ బూర్వోక్తవిషయము లన్నియు నుపసంహార మూలముగ సర్వగీతార్థసార ముపపాదింపఁబడె.

ఈ భగవద్గీతాశాస్త్రము ముక్తిసాధనము లగు ప్రస్థాన త్రయములో నొకటి యని ప్రాచ్యాచార్యులందఱు నేకగ్రీవముతో నంగీకరించిరి. కనుకనే దీనిని ఉపనిషత్తనియు బ్రహ్మవిద్య యనియు యోగశాస్త్ర మనియు వాడుదురు. వాని సారమంతయు దీనిలో నున్నది. దీని సారార్థ మేమన కామ్యనిషిద్ధకర్మములను వదలి నిత్యనైమిత్తికకర్మముల నాచరించి వాని ఫలము కోరకుండినచో నది నిష్కామకర్మ మనఁబడు. అట్టి నిష్కామకర్మములో హరిజప స్తుత్యాదికము పరమధర్మము. ('యజ్ఞానాం జపయజ్ఞోస్మి' ౧౦-౨౫) అట్టి నిష్కామకర్మాచరణముచే నెప్పుడు చిత్తములోని పాపము క్షీణించునో యప్పుడే నిత్యానిత్యవివేక ముదయించి సుదృఢముగ మనస్సునఁ బాదుకొనును. దానిచే వశీకార మను పేరు గల యిహాము త్రార్థవైరాగ్యమును దానిచే శమాదిపంచసంపత్తితోఁ గూడిన సన్న్యాసమును లభించు. ఇట్టి సన్న్యాసికి దీవ్రమోక్షేచ్ఛ యుదయించు. అట్టి ముముక్షుండధికారి యగు వివిదిషాసన్న్యాసి గురువునొద్ద కేఁగి యుపదేశముఁ గొంది యధ్యాత్మవిషయసందేహనివారణముకొఱకు వేదాంతశ్రవణమననముఁ జేయు నని యుత్తరమీమాంసాశాస్త్ర మగు బ్రహ్మసూత్రప్రస్థాన ముపపాదించుచున్నది. దాని శ్రవణ మననపరిపాకముచే నిదిధ్యాసనరూప మగు ధ్యాననిష్ఠ గుదురు. అందుచే యోగశాస్త్ర మంతకు నావశ్యకత గలుగు. యోగాభ్యాసముచేఁ జిత్తగతదోషము పోఁగా మహావాక్యముయొక్క తత్త్వావబోధ కుదురు. అంత శబ్దప్రమాణముచేతనే నిర్వికల్పబ్రహ్మసాక్షాత్కారము గలుగు. అపరోక్షజ్ఞానముచే నవిద్య నశించు. ఆవరణాజ్ఞాననాశానంతరము దానివలనఁ బుట్టిన భ్రమసంశయములు పోవు. తత్త్వజ్ఞానప్రభావముచే దాని విరోధము లగు సంచితకర్మము లన్నియు ఫలాభిముఖ్యములు కాకుండనే నశించు, ఆగామికర్మములును బుట్టనే పుట్టవు. కాని, ప్రారబ్ధకర్మవిక్షేపబలముచేఁ బూర్వకర్మవాసన మాత్రము నశింపదు. దానిని జంపు నుపాయము ధారణాధ్యానసమాధిరూప మగు సంయమముకంటె వేఱు లేదు. 'దైవంజహ్యాత్సమాధినా' భాగవతసప్తమస్కంధములోని (౭-౧౫-౨౪) నారదవాక్యము శంకరకృతవివేకచూడామణి మాధవాచార్యపరాశరస్మృతివ్యాఖ్యలోనగునవి ప్రమాణములు. ఆ సంయమము దానికిఁ బూర్వాంగముగ యమనియమాసనప్రాణాయామప్రత్యాహారపంచకము గూడ గీతలలో నిరూపింపఁబడినది. ఈశ్వరప్రణిధానముచేఁ ద్వరగ సమాధి సిద్ధించు, దానిచే మనోనాశము వాసనాక్షయము తప్పక కలుగు. తత్త్వజ్ఞానము మనోనాశము వాసనాక్షయము నేకకాల మభ్యసింపఁగ జీవన్ముక్తి దృఢ మగు. ఇట్టి జీవన్ముక్తిదార్ఢ్యార్థమే విద్వత్సన్న్యాసము శ్రుతిలోఁ జెప్పఁబడినది. సవికల్పసమాధిచేఁ జిత్తమును నిరోధింప నిర్వికల్పసమాధిలో నుండు మూఁడు భూమికలు సిద్ధించు. బ్రహ్మవిద్వరుఁ డగు జీవన్ముక్తుఁడు సమాహితావస్థనుండి స్వయముగనే వ్యుత్థానుఁ డగు. బ్రహ్మవిద్వరీయుఁ డితరేచ్ఛచేతనే గాని సమాధి నుండి లేవఁడు. బ్రహ్మవిద్వరిష్ఠుఁ డీ రెండువిధముల నైనను సమాధినుండి లేవక యెప్పటికి నాత్మనిష్ఠుఁడై యుండును. ఇందుకుఁ బ్రమాణములు మహోపనిషత్తు లోనగు శ్రుతులు పతంజలి యోగశాస్త్రము వాసిష్ఠరామాయణశంకరాచార్యప్రకరణ జీవన్ముక్తివివేకాదులు. బ్రహ్మవేత్తల యనుభవములు. ఇట్టి బ్రహ్మవిద్వరిష్ఠుని స్థితప్రజ్ఞుఁ డనియు విష్ణుభక్తుఁ డనియు గుణాతీతుఁ డనియు బ్రాహ్మణుఁ డనియు జీవన్ముక్తుఁ డనియు నతివర్ణాశ్రమి యనియు నాత్మరతి యనియు గీతానువ్యాసస్మృతులు వాసిష్ఠరామాయణ సూతసంహితభాగవతాదులును వాడును. అట్టి మహాత్ముఁడు కృతకృత్యుఁడు గాన వాని కేమియు నధ్యాత్మశాస్త్ర ముపదేశింపకున్నను వాని లక్షణములు జిజ్ఞాసు లధికయత్నముతో నభ్యసింపవలయు నని యవి యుద్ఘోషించుచున్నవి. దేవునియం దుత్కృష్ట మైన భక్తియు దేవునియందువలె గురువునందుఁ గూడ నట్టి యుత్తమ మయిన భక్తియు నట్టి మహాత్మున కుండుటం జేసి దుర్విజ్ఞేయము లయిన యీ యాత్మవిషయము లన్నియు నతనికిఁ బ్రకాశించు నని శ్వేతాశ్వతరశ్రుతి నుడువుచున్నది. కాక, నన్ని యవస్థలలోను మనోవాక్కాయములచే నొనర్చు భగవద్భక్తి మోక్షాధికారికిఁ గడు నవశ్యము, మఱియు నుపకారకము. మొదటి మెట్టులోఁ జేసిన భక్తి పై మెట్టునకుఁ జేర నుపయోగించును. అట్టి భక్తిని జేయనిచో నధికారి కనేకవిఘ్నము లుండు టంబట్టి ఫలసిద్ధి సుదుర్లభము. కాననే,

"పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోపి సః।
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిం" ౬-౪౪,౪౫)

లోనగు వాక్యములచే నర్జునునకు భగవంతులు భక్త్యావశ్యకత నుపదేశించిరి. పూర్వజన్మకర్మము లూహించుటకు మనకు వీలు లేదు గాన, నాకసమునుండి పడిన పండు రీతిని బూర్వజన్మమందే కృతార్థుఁడైనవానికి నధ్యాత్మశాస్త్రార్థముతోఁ బ్రయోజన మేమియు లేదు. ఈ ప్రకారము మొదటి భూమిక నెక్కిన జిజ్ఞాసువు భగవద్భక్తి లేనిది పై మెట్టెక్కలేఁడు. కాన, జీవన్ముక్తిదశయందుఁ జేసిన భక్తికిఁ దద్భూమికాసోపానారోహణము తప్ప ఫలాంతరకల్పనావసరము లేదు. జీవన్ముక్తునకున ద్వేష్టృత్వాది (౧౨-౧౩,౧౪) గుణము లెట్లు స్వభావసిద్ధగుణములో యట్లే హరిభజనము గూడ సహజధర్మము గావలయు. కాననే,

"ఆత్మారామాశ్చ మునయో నిర్గ్రంథా అప్యురుక్రమే।
కుర్వంత్యహైతుకీం భక్తిమిత్థంభూతగుణో హరిః.(భా౧-౭-౧౦)

శ్రీహరిగుణప్రభావ మెట్టిది యన: ఆత్మారాములును సర్వగ్రంథిరూపము లగు నవిద్యాకామకర్మములచే నిర్ముక్తులును నగు మునులు కూడ నిష్కారణముగ భగవద్భక్తిఁ జేయుదు రని సూతులు

శౌనకాదులకు సెలవిచ్చిరి. "తేషాంజ్ఞానీనిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే" (౭-౧౭) అని భగవంతులు గూడ నర్జునునకుఁ బ్రేమభక్తి ముఖ్యమని గీతాశాస్త్రములో నుపదేశించిరి. కనుక, మోక్షార్థి మొదట నిష్కామకర్మము నాచరింపవలయు. ఆ ముక్తికి శోకమోహాదిక మగు నాసురసంపద యను పాపము ప్రతిబంధకము. ఆ పాపమువలన స్వధర్మచ్యుతియు నిషిద్ధకర్మసేవయు ఫలాభిసంధితోఁ గాని లేక యహంకారముతోఁ గాని కర్మము చేయుటయు సిద్ధించు. కాఁబట్టి నిత్యము నసురపాపముతోఁ గూడిన పురుషుఁడు పరమపురుషార్థ మగు మోక్షమును బొందక దుఃఖము నెప్పుడు ననుభవించును. సర్వప్రాణులకు దుఃఖము స్వభావసిద్ధముగ ద్వేషింపఁదగినది గాన దానికి సాధన మగు శోకమోహాదికము నెల్లప్పుడు విడువవలయు. అనాది జన్మములనుండి చిరకాలాభ్యస్త మగుటంజేసి దుస్త్యజము దుఃఖకారణము నగు శోకమోహాదిక మే యుపాయముచే నిర్మూలముగఁ బోవు ననియు ముక్తి యత్యాతురముతోఁ గావలయు ననియుఁ గోరు నరుని కుత్తరు వయిన గీతాశాస్త్రమును భగవంతు లుపదేశించిరి. "గీతాయాస్తులనా ముపైతి కతరచ్ఛాస్త్రం పవిత్రం పరం?"

"వాసుదేవస్సర్వం" "అయమహమస్మి" "అహంబ్రహ్మాస్మి" యను బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే ముక్తి గలుగు ననియు అట్టి యద్వైతజ్ఞానమున కంగములుగ జ్ఞానకర్మయోగము లావశ్యకము లనియు గీతాశాస్త్రము నొక్కిచెప్పుచున్న దని శ్రీ శంకరాచార్యులు శ్రుతియుక్త్యనుభవములతో భాష్యము వ్రాసిరి. బ్రహ్మశ్రీ లోకమాన్య బాలగంగాధరతిలకము గారు గీతలు కర్మయోగము నే ముఖ్యముగఁ బ్రతిపాదించుచున్న వని యనేక ప్రమాణములతో విపుల మగు టీక మహారాష్ట్రములో వ్రాసి దానికి గీతారహస్య మను కర్మయోగిశాస్త్ర మని నామమిడిరి. దానికి హిందీకర్ణాటకాదిదేశభాషలలోఁ దర్జుమాలు చేయఁబడినవి. తెలుఁగునఁ గూడ నయి యచ్చుపడుచున్నది. అవకాశము చూచి దాని విషయములను ముందు వ్రాయఁదలంతు. మధుసూదనసరస్వతులు తమ దీపికలోఁ జాల చోట్ల శాంకరభాష్యము ననుసరించినను దుదకు గీతాశాస్త్రములోఁ గర్మజ్ఞానయోగములు భక్తియోగమున కంగ మనియు నా భక్తియొక్క పరమకాష్ఠ యీశ్వరశరణాగతి యనియు సర్వశాస్త్రములకు నక్కడనే సమాప్తి యనియు 'సర్వధర్మాన్' (౧౮-౬౬) అను చరమశ్లోకవ్యాఖ్యలో వ్రాసిరి. కర్మభక్తిజ్ఞానవిశేషములు బ్రహ్మసూత్రసారములోను శ్రీమద్భాగవతసారములోను వ్రాసితిని గాన వాని నిందుఁ జేర్పలేదు. గీతాశ్లోకములు సూత్రప్రాయము లగుటంజేసి యనేకాచార్యుల కనేకవిధములుగ నర్థమిచ్చుట వాని కలంకారమే గాని దోషము గాదు. 'భగవదభిప్రాయవర్ణనే కేవయం వరాకాః?' అని శ్రీమధుసూదనసరస్వతులంతవారే సెలవిచ్చిరి.

శ్లో. కాండత్రయాత్మకం శాస్త్రం పదవాక్యార్థగోచరం
ఆదిమధ్యాంతషట్కేషు వ్యాఖ్యయా గోచరీకృతమ్.


శ్లో. శ్రీకృష్ణచరణద్వంద్వే స్మర్త్వాణాం మంగళప్రదే
యోగిధ్యేయే కృతి రియ మలంకారార్థ మర్పితా.

ANDHRA STUDENTS, COLLEGE OF ENGINEERING, MADRAS



చెన్నపురి ఇంజినీరింగు కళాశాలయందలి యాంధ్రవిద్యార్థులు

TELUGU DISTRICTS TRAINING COLLEGE, RAJAHMUNDRY



ఆంధ్రమండలములందలి ట్రెయినింగు కళాశాల విద్యార్థులు, రాజమహేంద్రవరము

TYPICAL ANDHRA SOLDIERS, EAST AFRICA




దక్షిణాఫ్రికాయందలి యాంధ్ర సిపాయిలు

ANDHRA STUDENTS, NATIONAL COLLEGE, MADANAPALLE



మదనపల్లి జాతీయ కళాశాలయందలి యాంధ్ర విద్యార్థులు

SRGT S V REDDI NAIDU, SOUTH AFRICA



సార్జంటు ఎస్. వి. రెడ్డినాయుడు గారు, దక్షిణాఫ్రికా

MR. D. CHENCHAIAH CHETTY



దరిశి చెంచయ్య శ్రేష్ఠి గారు

SRGT M. R. GRANDHI, I.M.S.



సార్జంటు ఎం.ఆర్. గ్రాంధి గారు, ఐ.ఎం.ఎస్.

హిందూదేశపు విద్యుచ్ఛక్తి పరిశ్రమ

మో. వి శ్వ నా థ ము గారు


ప్రస్తుతకాలమున విద్యుత్తన నేమి యను సంశయము గలవారు చాల తక్కువగా నున్నను దానిని గురించి కొంచెము విమర్శించుట యీ సందర్భమున మంచిది.

విద్యుత్తు ఘర్షణవిద్యుత్తనియు ప్రవాహవిద్యుత్తనియు రెండు విధములు. మొదటి విధము ప్రస్తుతకార్యమున కనుకూలముగ నుండదు గనుక దాని నిచ్చట విమర్శించుట లేదు. రెండవ విధమగు ప్రావాహికవిద్యుత్తు రెండు విధములు. రాసాయనికసంస్కారముల వలన విద్యుద్ఘటమునందు జనించునది రాసాయనికప్రవాహవిద్యుత్తనియు ఇంజనువలన త్రిప్పఁబడు డైనమోలో జనించునది లోహచుంబకవిద్యుత్తనియు పలువఁబడుచున్నవి. పై రెంటియందును యంత్రములు బండ్లు దీపములు పంకాలు మొదలగు కార్యముల కెల్ల నుపయోగింపఁబడునది లోహచుంబకవిద్యుత్తు.

రాసాయనికవిద్యుత్తును పుట్టించుటకు ఒక కాచపాత్రములో గంధకద్రావకమును పోసి దానియందు పాదరసము పూసిన తుత్తునాగపురేకును రాగిరేకును ఒకదాని నొకటి తాఁకకుండునటు లుంచి రెంటిని రాగితీఁగెతో కలిపినచో విద్యుత్తు తుత్తునాగమునుండి తామ్రమునకు ప్రవహించును. (దానిని గురించి విశేషముగ తెలిసికొనఁగోరువారు విజ్ఞానచంద్రికా ప్రచురములలోని "రసాయనశాస్త్రము"ను చూడ ప్రార్థితులు.) ఇట్లు జనించిన విద్యుత్తు పరిశోధనాలయములందును తంత్రీవార్తాస్థానములందును వాయువార్తాస్థానములందును కొన్ని చమురు వాయువుల యింజనులయొద్దను తదితరస్థానములయందును మాత్రమే యుపయోగపడుచున్నది.

లోహచుంబక విద్యుత్తు

రాగితీఁగ నొకదానిని మిక్కిలి బలముగ గుఱ్ఱపు నాడ మాకారమున నున్న యయస్కాంతముయొక్క యుత్తరదక్షిణధ్రువముల మధ్యమున త్రిప్పినచో ఆ రాగితీఁగెయందు విద్యుత్తు ప్రవహించును. భిన్నధ్రువములనుండి వెలువడు స్కాంతపంక్తులను ఎంత త్వరితగతిని రాగితీఁగె దాఁటుచుండునో అంత యెక్కువ విద్యుత్తు జనించుచుండును. సాధారణముగ జరగు విధమేమన, ఒక యినుప యిరుసుపై అవిద్యుద్వాహకపదార్థములను గప్పి దాని చుట్టును ఒకదాని నొకటి తాఁకకుండునట్లు కొన్ని రాగితీఁగెలను చుట్టుదురు. విద్యుత్తు ఆ తీఁగెలనుండి వెలువడును గనుక పైని చెప్పినట్లు చుట్టిన చుట్టకొక పైపున అవిద్యుద్వాహకములచే కప్పఁబడిన యీ యిరుసుపైనే తామ్రపు రేకులను ఒకదాని నొకటి తాఁకకుండునటు లుంచి పై నుడివిన తీఁగెల చివరలను ఒక్కొక్కదానిని ఒక్కొక్క తామ్రపు రేకునకు కలుపుదురు. తీఁగెలలో జనించిన విద్యుత్తు రేకులకు ప్రవహించి అచ్చటినుండి కుంచెల మూలమున వెలువడుచున్నది. ఈ చుట్టంతయు 'ఆర్మచ్యూరు' అని వాడఁబడుచున్నది. ఆర్మచ్యూరు తిరుగు స్థానమంతయు స్కాంతపంక్తులచే నాక్రమింపఁబడవలయును గనుక దాని చుట్టును అయస్కాంతము లుంపఁబడి అవి తాత్కాలికము లగుటచే ఆర్మచ్యూరునందు జనించు విద్యుత్తులో కొంత భాగమువలన లోహచుంబకశక్తిని పొందుచున్నవి. ఆర్మచ్యూరును అయస్కాంతములును కలసియున్న యంత్రమునకు డైనమో యని పేరు. ఇంతవఱకును ఆర్మచ్యూరు చేయు విధమును మాత్రము వర్ణించియుంటిని. కాని, విద్యుత్తును జనింపఁజేయుటకు పైదానిని అయస్కాంతముల మధ్యమున త్రిప్పవలసియున్నది. అందుకొఱకు ఆర్మచ్యూరు ఇరుసుపై నొక చిన్న చక్రమును తగిలించి దానిని ఇంజిను చక్రముతో త్రాళ్లవలనఁ గాని పటకావలనఁ గాని కలుపుదురు. ఇంజను ఆర్మచ్యూరును త్రిప్పుచున్నంత కాలము విద్యుత్తు జనించుచుండును.



'ఈ విద్యుత్తు యంత్రములు బండ్లు మొదలగువానిని ఎట్లు కదలించుచున్నవి?' అని సందేహము తోఁచవచ్చును. ఇంజను బలమును శుద్ధబల మందురు. ఈ శుద్ధబలమును డైనమో విద్యుద్బలముగ మార్చుచున్నది. ఈ విద్యుద్బలమును తిరిగి శుద్ధబలముగ మార్చినఁ గాని యంత్రములు మొదలగువానిని నడపించుటకు వీలు లేదు. ప్రతికర్మాగారమునొద్దను బండ్లకు క్రింది భాగమునను మోటారుల నమర్చెదరు. మోటారునకును డైనమోకును విశేషము వ్యత్యాసము లేదు. మోటారునందుఁ గూడ ఆర్మచ్యూరు అయస్కాంతములు మొదలగునవి కలవు. మోటారు చక్రమును యంత్రపు చక్రమునకుఁ గాని బండి యిరుసునకుఁ గాని పటకాతో జత గూర్చెదరు. ఈ విధమున విద్యుత్తు పరిశ్రమలకు తోడ్పడుచున్నది.

'ఇంత వృథాప్రయాస మేల? యంత్రములను ఇంజనులవల్లనే నడపించుకొనఁగూడదా?' యని ప్రశ్నింపవచ్చును. విద్యుత్తు దొరకు ప్రదేశమున ఇంజను కొని యంత్రములను నడపుటకన్న మోటారును

మాత్రమే కొని నడపుటచే విశేషలాభము కలదు. ఇంజను వెల మోటారు వెలకన్న యెక్కువ. మోటారునకు ఎక్కువమంది పనివాండ్రక్కఱ లేదు. బొగ్గును నీరును అనావశ్యకము. ఎక్కువ స్థలము నాక్రమించదు. నడపుటకు ప్రారంభించిన పదప తిరిగి దానిని ఆపు వంతవఱకును దాని వైపునకు చూడవలసిన పని యుండదు. కొన్ని పరిశ్రమాలయములు సమీపమున నున్నచో వేర్వేఱుగ ఇంజనులను కొనుటకన్న అందఱు నేకీభవించి ఒక యింజనును ఒక డైనమోను కొని వేర్వేఱు మోటారులను మాత్రము తమతమ మఱలను త్రిప్పుట కుపయోగించినయెడల ప్రథమములో కావలసియుండు వ్యయమును దినవ్యయమును చాలవఱకు తగ్గు ననుట అతిశయోక్తి కానేరదు.

విద్యుత్తు కొన్ని ప్రధానపరిశ్రమలకు చేయు సహాయమును విమర్శింపవలసియున్నది.

నేత యంత్రశాలలు

హిందూదేశమున కంతటికిని ప్రసిద్ధి కెక్కిన జనప యంత్రశాలలు కలకత్తాయందును ప్రత్తియంత్రశాలలు బొంబాయియందును గలవు.

కలకత్తాయందలి జనపనార యంత్రశాలల యధికారులు 1,527 లక్షల రూప్యముల మూలద్రవ్యమును వాడియున్నారు. ఇంతవఱకును ప్రతియంత్రశాలయు ఆవిరి యింజనుచేతనే నడపఁబడుచున్నది. ఆవిరిని జనింపఁజేసి దానివలన 800 మొదలు 1000 గుఱ్ఱముల బలము గల తృతీయ (లేక) చతుర్థ వ్యాకోచయంత్రములను నడపుటకు 8 లేక 10 బోయిలర్లు కావలసియున్నవి. బోయిలరనఁగా బలము గల యావిరిని జనింపఁజేయు లోహపాత్రము. అది సుమారు 19 అడుగులు పొడవును 3 అడుగులు నడికొలతయు కలిగియుండును. ఇంజను సమభార చక్రము 45 లేక 50 అడుగుల యెత్తున నుండును. దీనిపై సాధారణముగ 45 లేక 50 త్రాళ్లుండి వానిచే శాలలోని యంత్రము లెల్ల నడపఁబడుచుండును. విద్యుత్తు దొరకునెడల ఇంజనులు బోయిలర్లు మొదలగువాని నెల్ల మూలవైచి ఒక్క మోటారును కొని యంత్రశాలను నడపుటవలన లాభము విశేషము. ప్రస్తుతము జరుగుచున్న ఘోరయుద్ధమువలన గవర్నమెంటువారు తమకు కావలసిన గోనె సంచుల నెల్ల కలకత్తా యంత్రశాలలో కొనుటచే ఆ యంత్రశాలాధికారులు అమితలాభమును పొందియున్నారు. అందువలన వారు విద్యుద్యంత్రములను కొనుటకు సిద్ధముగ నున్నారు. కొన్ని యంత్రశాలలు విద్యుద్యంత్రముల నుపయోగించి అమితలాభమును పడసినవి. మిగిలిన వారు కూడ విద్యుత్తుచే నడపఁబడు యంత్రములను కొని తమ పరిశ్రమలను విరివి చేయఁబోవుచున్నారు.

బొంబాయియందలి ప్రత్తి యంత్రశాలలు 2,175 లక్షల రూప్యములను మూలధనముగ పెట్టియున్నవి. రతన్ తాతా గారి జలపతనశక్త్యాలయము నెలకొల్పఁబడనంతవఱకును పైని వర్ణించిన యింజను బోయిలర్లను ప్రతియంత్రశాలయు నుపయోగించుచుండెను. కాని, విద్యుత్తు చవుకగాను విరివిగాను దొరకుచుండుటచే ప్రాత యింజను బోయిలరుల నుపయోగింపక మోటారును కొని యంత్రశాలలను నడపుచున్నారు. అందువలన విశేషలాభము వచ్చుచున్నది. కొలఁది కాలములో బొంబాయియందలి పరిశ్రమాలయము లెల్ల తమ యంత్రములను విద్యుత్తుచే నడపఁగలవు.

గనులు

మన దేశమునందలి ముఖ్యముగా బెంగాలునందలి గనులలో ఆవిరి యింజనులకు బదులుగా విద్యుత్తు నుపయోగించుచున్నారు. పెక్కు గనులను సమీపములోఁ గలవారు ప్రధానశక్త్యాలయమును స్థాపించి మోటారులచే గనులయందలి మఱలను నడపి మిగుల ధనవంతులైరి. రాక్షసి బొగ్గును త్రవ్వుటకు వాయుభారముచే నడపఁబడు పనిముట్లు నుపయోగించుచుండుటవలన వాయుభారమును కలిగించు యంత్రములను త్రిప్పుటకు శరవేగమును మించు మోటారులు కావలసియున్నవి. అట్టి మోటారును నడపుటకు విద్యుత్సాహాయ్యము ముఖ్యము. గనులనుండి బొగ్గును భూమిపైకి కొని వచ్చుట కుపయోగపడుచున్న యంత్రములకు సహకారి విద్యుత్తు. గనులలోని నీటిని తోడుట కింతవఱకును ఆవిరి యింజనుల నుపయోగించుచున్నారు. కాని, బొగ్గు 200, 300 అడుగుల లోతున దొరకని చోట్ల నీటి పంపులను నడపుటకు తిరిగి విద్యుత్తు కావలసియున్నది. కనుక గనులయందును విద్యుత్తునకు చేయవలసిన పని మెండుగఁ గలదు.

గమనము

విద్యుత్తుచే నడపఁబడు రైలు బండ్లు హిందూదేశమున నింతవఱకును కానరావు. కొన్ని పెద్ద రైల్వే కంపెనీలు విద్యుత్తు రైల్వేల నుపయోగములోనికి కొనివచ్చుటకు ప్రయత్నించిరి కాని, యుద్ధము వలన ఆ ప్రయత్నము మూఁగిపోయినది. పడమటి కనుమలలో జలపాతములు విశేషముగ నుండుటచే కనుమల ద్వారమున నడచు రైళ్లకు విద్యుత్తు నుపయోగించుటకు తగు నేర్పాటులను చేయుచున్నారు. అవి కొలఁది కాలములో రానున్నవి. బొంబాయి కలకత్తా చెన్న పట్టణములందలి విద్యుత్తుచే నడపఁబడు బండ్లు అందఱును వీక్షించుచున్నవే. ప్రతి బండికిని ముందుభాగమున త్రోలువాఁడు నిలువఁబడి బండిని నడపించుచుండును. విద్యుత్తు బండిపైని తీఁగె నంటియుండు లోహపు కఱ్ఱ ద్వారమున విద్యుత్తు బండి క్రిందకుఁ జని అచ్చట నుండు మోటారును త్రిప్పుచుండును. మోటారునకును బండి యిరుసునకును జత కూర్చుటచే మోటారు తిరుగునపుడు బండి కూడ కదలుచుండును.

వ్యవసాయము

వ్యవసాయశాఖలోనివి యగు బియ్యము పిండి చమురు మొదలగునవి తయారు చేయు మఱలు సాధారణముగ ఆవిరి చమురు ఇంజనులచే నడపఁబడుచున్నవి. అట్లు తయారు చేయు మఱల వెల

కొంచె మైనను వానిని నడపెడి యింజనుల వెల 4, 5 రెట్లెక్కువగా నున్నవి. 4, 5 మైలులు సమీపస్థానమున నెలకొని యున్నచో ప్రధానశక్త్యాలయమును కట్టి అందు జనించు విద్యుత్తుచే ఆయా యంత్రశాలలను మోటారులవల్ల నడపుకొనుచున్నయెడల ప్రథమములో వ్యయపడుపవలయు ధనము తగ్గుటయే గాక దినవ్యయము కూడ విశేషముగ తగ్గును. విద్యుత్తు క్రయమునకు దొరకుచున్నయెడల పరిశ్రమలను నెలకొల్పుట అతిసులభము. బొంబాయి నగరమున విద్యుత్తు చవుకగా దొరకుచుండుటచే చిన్న చిన్న షాపుకారులు సహితము చిన్న చిన్న పరిశ్రమలను నెలకొల్పుట కనువుగ నున్నవి.

పొలములకు నీరు తోడు విషయములో విద్యుత్తునకు మంచి దారి గలదు. నదులు కాలువలు చెఱువులు మొదలగువానినుండి పంటలకు సమృద్ధిగ దొరకు స్థానములు గాక బావులనుండి నీటిని చేది పంటలను పండించుకొను ప్రదేశములు మన దేశమున విశేషముగఁ గలవు. ఆయా చోట్ల సాధారణముగ నేతములు మోటలు కాఱెములు మొదలగువాని నుపయోగించుచున్నారు. ఇంజను పంపులను కొని నీటిని పంటలకు తోడుటకు రైతులు ధనమును వెచ్చింపఁజాలరు. కాని, ఐకమత్య మున్న చోట్ల నలుగు రైదుగురు రైతులు చేరి ఒక స్థానమునుండి వేఱొక స్థానమునకు కొనిపోఁబడఁగల యింజనును కొని వరుస ప్రకారము తమ తమ నీటి యంత్రములను నడుపుకొన వచ్చును. అందువలన పంటలకు నీటికొఱత యుండదు. అందఱు రైతులును ఏకకాలమున నీరు తోడవలయు నన్నచో ప్రధానశక్త్యాలయములను నెలకొల్పి మోటారులవలన నీటి యంత్రములను నడపించుకొనవలసియున్నది.

విద్యుత్తు పైరులకు చేయు వేఱొక ఘనకార్య మున్నది. అది యేది యన, విద్యుత్తు పైరులకు మంచి యెరు వగుచున్నది. భూమి లోపలికిఁ గాని భూమిపై మొక్కలకు తగులకుండునట్లు లినుప వల నుంచి దానిలోనికిఁ గాని విద్యుత్తును ప్రవేశపెట్టినచో మామూలు పంటకన్న రెట్టింపు పైఁగా పండును. విద్యుత్తు మొక్కలకు చేయు నుపకారమును బోసు మహాశయుఁడు తన యంత్రముల సహాయమున మానవుల దృష్టిపథంబునఁ బడునట్లు చేయుచుండుట యెల్లరకును విశదంబే కదా!

గృహములు

హిందూదేశమునందలి గృహములు సాధారణముగ విద్యుత్తును చూచియెఱుఁగవు. కొన్నికొన్ని గృహములందు మాత్రము విద్యుత్తు పంకాలు దీపములు కానవచ్చుచున్నవి. విద్యుత్తు దొరకు స్థానమునందు చవుకగాను ఇతరులను బాధపెట్టనిదిగాను నుండుటచే విద్యుత్తు పంకాలను పెట్టుకొనుటయే లాభకారి. కలకత్తాయందలి విద్యుత్తు కంపెనీ వారు 60,000 విద్యుత్తు పంకాలను నడపుచున్నారు. పెద్ద పట్టణముల లోని మేడలు పెక్కంతస్తులు కలిగి యెత్తుగా నుండుటచే అంత యెత్తునకు నీరు చనఁజాలదు కనుక మోటారులవలన నీటిని మేడల పైభాగమున నున్న చెఱువులలోనికి పంపుచున్నారు. కలకత్తా బొంబాయి నగరములలో నట్లు జరుగుచున్నది. విద్యుత్తు పంకా యున్నచోట విద్యుత్తు దీప ముండుట సహజము. కాని, యీ దీపములును పంకాలును భాగ్యవంతుల గృహములందు మాత్రమే గలవు. నడితరగతివారి గృహములలో విశేషముగ లేవు. బీదవారి సంగతి వేఱే చెప్ప నక్కఱ లేదు.

ఈ సందర్భమున ప్యారిసు నగరమందలి యొక శాస్త్రకారునిచే కనిపెట్టఁబడిన గృహవిద్యుద్యంత్రమును వర్ణించుట మంచిది.

ఈ యంత్రమును సైకిలును త్రొక్కునట్లు త్రొక్కవలసి యున్నది. అట్లు త్రొక్కుటచే తిరుగు చక్రమును త్రొక్కువాని కెదురుగ తగిలించి ఆ చక్రపు పైభాగమునుండి క్రింది భాగమున నమర్చియుంచిన చిన్న డైనమోయొక్క చక్రమునకు త్రాటిచే కలిపెను. మనము త్రొక్కుచున్నంతవఱకును చక్రమును అందువలన డైనమోలోని యార్మెచ్యూరును తిరుగుచుండి విద్యుత్తును జనింపఁజేయుచుండును. అట్లు జనించు విద్యుత్తు నంతను విద్యుద్ఘటమాలలో నింపి రాత్రులందు దీపములను వెలిఁగించుకొనుట కుపయోగపఱచుకొనవచ్చును. ప్రతిదినమును కసరతు చేయు సమయములో ఈ యంత్రమును ఒకటి ఒకటిన్నఱ గంటల కాలము త్రొక్కిన రెండు విధముల లాభకారి యగుచున్నది. ఈ యంత్రములలో రెండు రకముల యంత్రములు కలవు. ఒకటి చిన్న పిల్లలకును రెండవది కొంచెము పెద్దవారికిని. మొదటిది 12 ఏంపియర్లను 12 వోల్టులును గల విద్యుద్ఘటమాలను నింపుటకును రెండవది 25 ఏంపియర్లను 12 వోల్టులును గల విద్యుద్ఘటమాలను నింపుటకును ఏర్పఱుపఁబడినవి.

సంచలన ప్రతిమలు

న్యాపతి నారాయణరావు గారు, బి. ఏ., బి. ఎల్.

వ్యాప్తి చెందెడి రంగస్థలములచేతను మనోహరాకర్షణముల చేతను ప్రబోధముచేతను నిజత్వమును ఘనీభవించుట చేతను అనంతవిషయశ్రేణులచేతను సంచలనప్రతిమలు 17-వ శతాబ్ది యంతమునందు మనుష్యునకు ప్రబోధమును కలిగించు గొప్ప యంత్రముగా మాఱినవి. శైశవస్థితియందున్నను గాని యభివృద్ధి మిక్కిలి యాశ్చర్యమును కలిగించుచున్నది. నాగరికతాభివృద్ధి కది మిగుల సహకారి. మనుజుఁడు మాటాడుటకు చదువుటకు పూర్వము నేత్రముల ద్వారమున విషయములను గ్రహించును. అది స్వభావసిద్ధము.

ఇటాలియా తత్త్వవేత్త యగు పోర్టో గారు 16-వ శతాబ్దిలో ఈ విద్యను గనిపెట్టెను. 1802 లో వెడ్జివుడ్ అనెడి యాంగ్లేయశాస్త్రజ్ఞుఁడు అసలైన చిత్తరువులను తీయఁగలిగెను. నెపోలియన్ యుద్ధములవలన ఈ పరిశ్రమకు కొంత యంతరాయము కలిగినను 1833లో హార్నెరు గారు ఒక బోలు గొట్టముతో నొక యంత్రమును తయారుచేసి యిరుసుమీఁద తిరుగునట్టు చేసెను. దాని పైభాగ మంతయు నిడు పైన రంధ్రములచేత కప్పఁబడి లోపలిభాగము చుట్టును పరుగెత్తెడి గుఱ్ఱము మొదలగువాని క్రమానుసార మైన యవస్థలను తెలుపు ప్రతిమల పంక్తి కూర్పఁబడెను. గొట్టము తిరుగునప్పుడు దాని పైభాగమునం దుండు రంధ్రములలోనుండి చూచువానికి ప్రతిమ కదలుచున్నట్టు కనఁబడును. ప్రప్రథమమున ఈ ప్రతిమలు చేతితో వ్రాయఁబడినవి. రానురాను, మెబ్రిడ్జి గారు కామిరాల వరుస నుపయోగించి దానిముందర గుఱ్ఱము నడుచునప్పుడు విద్యుచ్ఛక్తివలన మూఁతను తెఱచుచు మూయుచు పోయిరి. క్రమముగా 1889 లో శెల్యులాయడ్ రోల్ ఫిలిము ఎక్కువ లాభకారిగా చేయఁబడినది. ఇది జీవితముయొక్క యథార్థఫలితము లెటులు కలుగునా యని సంచలనప్రతిమల పోషకులు సయిత మాశ్చర్యనిమగ్నులగుచుండిరి. నిజమునకు పదార్థము ప్రత్యక్షముగా చలింపదు. అది దృష్టివిన్యాసముయొక్క భ్రమ లేక దృష్టియొక్క పట్టు అనెడి మనోవ్యాపారభేదము (Psychological Phenomenon) పదార్థము తొలఁగించిన తరువాత దాని రూపచిహ్నము 1/10 సెకండువఱకు నేత్రాంతఃపటలమునం దుండును. అందువలన ఆ రూపమును పది సార్లు కన్నులయెదుట నుంచినయెడల విచ్ఛేదోద్దేశము పోయి రూప మవిచ్ఛిన్నముగా నున్నట్లు కనఁబడును.

శెల్యులాయిడ్‌నుండి చేయఁబడిన సన్నని పొర సాధారణముగా వెయ్యి యడుగులు పొడవు ఒక యంగుళము వెడల్పు గలిగి అంగుళము పొడుగును ముప్పాతిక వెడల్పును గల 16 వేల బొమ్మలు కలిగియుండును. ఈ బొమ్మల వరుస చలించు పదార్థముయొక్క గాని కథయొక్క గాని క్రమానుసరణరూపములను పోలియుండును. ఈ బొమ్మలు సెకండునకు 16 వంతున సున్నపు వెలుఁగునఁ గాని విద్యుచ్ఛక్తికాంతియందుఁ గాని ఒక తెర మీఁద చక్రము త్రిప్పుట చేత అతిత్వరితముగా ఒకదాని వెంబడి నింకొకటి ప్రదర్శింపఁబడును. పై చెప్పిన దృష్టియొక్క పట్టును బట్టి అవిచ్ఛిన్న మైన సంచలనము గలిగినట్టు చూచువారికి కనఁబడును.

1889 లో కామిరా మూలకముగా విలియమ్ గ్రీన్ గారు లండను పట్టణమునందు ప్రదర్శించిరి. కాని, క్రమముగా చాల వృద్ధి పొందెను. ప్రప్రథమమున ఈ పరిశ్రమ ఏదే నొక వింతను గాఁపుట కొఱకు అనుసరింపఁబడినది. అందు చిన్న చిన్న ప్రహసనములు ప్రదర్శింపఁబడినవి. వింతవలన ప్రదర్శనముల గుణాగుణములు పాటింపఁబడియుండలేదు. రానురాను, సముద్రము సృష్టిచమత్కృతి మున్నగు విషయములను తెలియఁజేయు ప్రతిమలు ఈ చిత్రలేఖనరంగమునందు ప్రదర్శింపఁబడుచువచ్చెను. 1896 లో జనులకు ఈ యంత్రము ప్రబోధకముగను ఆనందకరముగను నుండుటకు తగినట్లు చేయఁబడెను. క్రమముగా వృద్ధి పొంది గొప్ప గొప్ప కంపెనీలు ఈ పరిశ్రమను విరివి చేయుట కారంభించెను. ప్రవీణులైన నాటకరంగాధికారుల నిర్వాహకత్వము క్రింద గొప్ప గొప్ప నాటకములే ప్రదర్శింపఁబడుచువచ్చెను. తర్వాత వర్తమానవృత్తాంతములు వార్తాపత్రికావిషయములు మున్నగునవి వానియందు ప్రదర్శింపఁబడుచు వచ్చెను. అవి యనన్యసామాన్య మైన సంఘశక్తిని పురికొల్పి ప్రజాభిరుచులకును ప్రజాభావములకును ప్రజానీతులకును కారకము లయ్యెను. కినిమిటోఫోనున గ్రామోఫోను ధ్వనులను ప్రతిమల సంచలనముతో సమ్మేళనపఱచి స్వభావసిద్ధ మైన మనుష్యవాక్కును పొందుటకు చాల ప్రయత్నములు జరిగెను గాని యది కొనసాగలేదు. నాటకములు సాధారణముగా జనసామాన్యమునకు ఆహ్లాదమును కలిగించును. వానిని చూచి యానందించుటకు ప్రతిపోషకునకును ఒక విధ మైన తెలివి యుండుట యవసరము. దానిని ప్రతి మనుజుఁడు పొందుట కష్టము. అందువలన ప్రజలు సరి యైన యానందమును పొందియుండలేదు. కాని, 20 వత్సరముల క్రిందట సంచలనప్రతిమలు నూతనముగ కనుఁగొనఁబడినప్పుడు జ్ఞానావశ్యకతయు ధనవ్యయమును తగ్గి జనసామాన్యము దానిని పోషించుటకు వీలు కలిగెను. అందువలన గొప్ప నాటకప్రదర్శనములు జనసామాన్యాభిరుచికి ఆలవాలము లయ్యెను. ఈ నూతనపద్ధతి వినోదప్రపంచ మంత

టను విప్లవము కలిగించి నాటకరంగస్థానమును ఆక్రమించుచున్నది. అమెరికా దేశమునందు నాటకశాలలు సంచలనప్రతిమాభవనములుగ మారినవి. అందలి వేషధారులు ఈ భవనములను పాలించుచున్నారు. సంచలనప్రతిమల ద్వారమున సముద్రము ఎడారి మొదలగు రంగములు కూడ ప్రదర్శింపఁబడుచున్నవి అవి నిజమైన ప్రదర్శనములుగనె యొకగను నుండును.

ప్రేక్షకునకు సరియైన యానందము కలుగును. కర్ణేంద్రియ జ్ఞానేంద్రియముల కొండిటిని నుపయోగింప పని లేదు. కఠినపదములవల్లఁ గాని క్లిష్టాన్వయములవల్లఁ గాని యతని మనస్సు చికాకుపడదు. అట్టి ప్రదర్శనములయెడలఁ గల జనసమ్మతి లోకవిదితము. కల్పిత రూపమునందు మనుజునకుఁ గల యభిలాష మనోహరమైనను మోహమైనను నాగరికతాభ్యుదయమునకు ముఖ్యమైన యంగము. అట్టి యభిలాషకు నడకయొక్క యందము కూడఁ జేర్పఁబడినది. గొప్ప గ్రంథరాజములు సంచలనప్రతిమల ద్వారమున స్వభావసిద్ధముగను ఫలవంతముగను వర్తమానకాలమునందు ప్రదర్శింపఁబడుచున్నవి. వానిని చూచి యానందించి యుత్సాహపూరితులగుటకు స్త్రీపురుషులకు వీలగుచున్నది. రాను రాను, జనసామాన్యమనోవికాసమునకు ఈ పరిశ్రమ సహాకారిగా నున్నది.

మానవసంఘమునందు దృష్టితోఁ గూడిన విద్య యగ్రస్థానము నను్ష్ఠించుచున్నది. అవిద్యాపూరితమై ఏకభాషారహితమైన మన దేశమువంటి దేశముల కవశ్యము. పిండపతనమైనది మొదలు మనము నేత్రముల ద్వారమున విషయములను గ్రహించుచున్నారము. నేత్రముల ద్వారమున కలుగు చిహ్నము చెప్పటికిని మాటక విని చదివిన గానికన్న మనఃఫలకముమీఁద స్థిరముగ నుండును. తర్వాత వేగముగ మనుష్యు నాకర్షించునది సంగీతము. ఇది మనోభావముల నాకర్షించును. వస్తుప్రదర్శనము బుద్ధి నాకర్షించును. అట్టిది మానవశాస్త్రములయందు స్పష్టపడుచున్నది. ఆధునికశాస్త్రపరంపరలచేత బొమ్మలు చలించుచుండఁగా, వాని యాకర్షణలును ఫలితములును అభేద్యములనెడి విషయములో ఏమి యాశ్చర్యమున్నది! అట్టి విద్య చదువు గానివారికి సరియైన విద్యను సముపార్జించుటకు వీలును కలుగఁ జేయును. ప్రదర్శనముల యెదుట భాషారూపగుణభేదములచేత తారుమారగు జనులు సయితము కలసి మెలసి కూర్చుండి సమబుద్ధితో ఆనందింపవచ్చును. ఇదియే మానవబుద్ధికుశలతవల్ల కనుపెట్టఁబడిన సర్వతోముఖమైన యేకభావము. విద్యాహీనులై భాషాభేదము గలవారందఱికి తెలియునది సంచలన ప్రతిమల భావమే. సముద్రములచే విడిపోయిన ఖండములయొక్క కృత్రిమపు హద్దులకు అందరానిది. ఎడిసన్ గారు చెప్పినట్లు, ఇతరదేశస్థులయొక్క స్థితిగతులు ఆచారములు సాంప్రదాయములు మొదలగు విషయములను గోచరింపఁజేసి జ్ఞానము నద్భవింపఁజేయును.

ఎక్కువ ధనవ్యయముతో ప్రదర్శింపఁబడు హీనప్రదర్శనములందుకంటె ఇందు జాతీయాంతర్జాతీయానుసరణి సరసముగా ప్రదర్శింపఁబడును. జ్ఞానాభివృద్ధికిని మానవనీత్యౌన్నత్యమునకును సంచలన ప్రతిమలు ఎక్కువ తోడ్పాటు. అవిద్యాజనితమైన దురభిమానమును పోఁగొట్టి సమభావమును జనుల మనస్సునందు జనింపఁజేసి క్రిందికి అణఁగఁద్రొక్కఁబడిన సంఘ స్థితికి పురికొల్పును. అనుష్ఠించుటకు నూతనావసరములను కలుగఁజేయును. బహుళమైన జనసామాన్యముయొక్క సౌహార్ద్రాభివృద్ధిని సంపాదించఁజేసి మనోహ్లాదమును కలిగించుటకు విశాలహృదయులగు పండితుల చేతులలో సంచలనప్రతిమలు నై కారణములచేత నిజమైన పరికరములుగ పరిగణింపఁబడుచున్నవి. ప్రారంభోచితవిద్య మొదలు విశ్వవిద్యాలయములయందు సంపాదించిన విద్యావిషయముల పర్యంతము ఈ యంత్రము లుపయోగింపఁబడును. అన్ని శాస్త్రముల బోధించుటకును తగిన పొరలు గలవు. అమెరికా దేశమునందు ఇంద్రియగోచరగు దృష్టి ద్వారమున జ్ఞానోద్బోధనకు సంచలనప్రతిమలు ఎక్కువగా నుపయోగింపఁబడుచున్నవి. శాస్త్రసమ్మతమైన జ్ఞానసంపాదనమున కనువగునట్లు గొప్ప పాఠశాలలు స్థాపింపఁబడినవి. విశ్వవిద్యాలయానుక్రమణికలో చిత్రపటైకవిషయము కూడ చేర్పఁబడినది. రొచెస్టర్ విశ్వవిద్యాలయమునందు చలనప్రతిమాశాస్త్రికవిద్యయందు దాటితేఱుటకు నాలుగు సంవత్సరముల విధి నిర్ణయింపఁబడియున్నది. వ్యవసాయము పరిశుభ్రత మొదలగు విషయములను జనులకు బోధించుటకుఁగాను అమెరికా ప్రభుత్వమువారు సంచలనప్రతిమల నుపయోగించుచున్నారు. నిజమైన యాకర్షణ మీ పరిశ్రమయందుండుటచే ఎన్నికలయందును కృషిజీవనమునకు మనుష్యులను పురికొల్పుటకును దోషులను దొంగవస్తువులను కొనువారిని కనుఁగొనుటకును క్రొత్త సిపాయిలను కూర్చుటకును వస్తుప్రకటనమునకును ఈ ప్రదర్శనముల నుపయోగించుచున్నారు. ఆధునిక మతధర్మములు సయితము ఈ బొమ్మల ద్వారమున బోధింపఁబడుచున్నవి. కొలఁది రోజుల క్రిందట అమెరికా సంయుక్తరాష్ట్రములలో న్యూమెక్సికో పట్టణమున 80 లక్షల రూపాయిల మూలధనముతో "బైబిల్ ఫిలిమ్ కంపెనీ"ని స్థాపించి అందు మతవిషయికము లగు బొమ్మలను తయారు చేయుచున్నారు. విద్యావిషయములయందు విద్యయొక్క ప్రయోగము లమితములు. అమెరికా దేశమునందు స్వజాతీయ ప్రతిమల పొరలను తయారు చేయుటకు గొప్ప యంత్రశాలలను కట్టించి 150 కోట్ల రూపాయిల మూలధనమును ప్రోగు చేసిరి. అందు 275 వేల జనులు పని చేయుచున్నారు. ఒక్క యమెరికా దేశమునందు 1916లో సాధారణాసాధారణము లగు పొరలును వాని నకళ్లును తయారు కాఁబడి వానికి వెచ్చింపఁబడిన సొమ్ము పోను 88 కోట్ల 62 లక్షల 50 వేల రూపాయిలు లాభము వచ్చినది. ఘనత చెందిన స్త్రీపురుషవేషధారులు ఎక్కువ జీతములమీఁద ఆ కంపెనీలలో పని చేయుదురు. అమెరికా దేశములో 200 కంపెనీలు గలవు. మన యాసియా ఖండములో చీనా దేశము దీర్ఘనిద్రనుండి యతిత్వరితముగా మేల్కొంచుచున్నది. జీవితముయొక్క సందిగ్ధవిధానములను అతి తీవ్రతతో సవరించుకొనుచున్నది. వర్తమానగమనముతో అభివృద్ధి చెందినయెడల కొలఁది కాలములోనే ఆదర్శకరాజ్యములలో నొకటిగా గణన గాంచఁగలదు. దాని సంకేతము "నిరంతరకృషి". ముందు

నవశకకు కావలసిన ప్రారంభోచితవిద్య నేర్చుకొనుచున్నది. ఎక్కువగా ప్రయోగింపఁబడు ముఖ్యసాధనములలో సంచలనప్రతిమాపరిశ్రమ ఎక్కువ వృద్ధి నొందిన 20-వ శతాబ్దప్రపంచకమే. జపానుదేశమునందు నయితము ప్రసిద్ధములగు విదేశీయప్రతిమలు పనికిరావు. అట్టి పొరలవల్ల తమ జాతీయ జీవనమునకు హాని కలుగునని యెంచి స్వజాతీయరుచులకు తగినట్లు ప్రతిమలను వారు తమ దేశమునందే తయారు చేయుచువచ్చిరి. వారి సంప్రదాయముల కనుగుణములగు శాస్త్రములను కథలను రంగస్థలములను తయారు చేయించి నిజమైన యానైతిక విజ్ఞాన వెదఁజల్లఁగలిగిరి. ఐనను, మన యిండియాయొక్క దుర్గతి చెప్ప నలవి గాదు. అది పరిశ్రమలయందును జాతీయాభివృద్ధికి కావలసిన ప్రతివిషయమునందును ఇతరదేశములకన్న ఎట్లు వెనుకఁబడి యున్నదో అటులే సంచలనప్రతిమాపరిశ్రమయందును మూకీభావమును వహించి రానురాను జాతీయవ్యక్తిత్వమును పెంపొందించుకొనఁగాలక ప్రపంచనాగరికతాజలావర్తమునఁ బడి కొట్టుకొనుచున్నది. ఆధునికస్వతంత్రరాజ్యములు శైశవస్థితియం దున్న కాలమున ఎక్కువ యౌన్నత్యమును గాంచిన మన యిండియాదేశము ఇప్పు డిట్టి దురవస్థపాలగుట యెంత విచారకరము! పూర్వేతిహాసములు పురాణాదికథలు జాతీయనాటకములు మున్నగునవి మన జాతియొక్కయు మన దేశముయొక్కయు గొప్పతనమును స్ఫురింపఁజేసి జనుల మనముల నుత్సాహపూరితములుగ చేయును. దానికి తగునట్లు మన దేశస్థులు కృషి చేయకపోవుటచేత మన మన్ని విషయముల కష్టములకు లోఁబడవలసివచ్చినది. వాషింగ్టన్ పట్టణములో నున్న చలనప్రతిమాభవనములు మన యిండియా మొత్తముమీఁద లేవు. దానికి కారణము ఇదమిత్థమని చెప్పుట కష్టతరము. కాని, నిజమైన జ్ఞానమును స్వసామర్థ్యమునందు నమ్మకమును పనియందు చొరవయు లేకుండ మనల నావరించికొనియున్న యజ్ఞానము కొంతవఱకు ముఖ్యకారణము. విజయమును పొందుటకు సరియైన జ్ఞానవిజృంభణ మవశ్యము. మన విద్యావంతుల కట్టి జ్ఞానము లేదు. సామాన్యజను లిట్టి పరిశ్రమల యావశ్యకతను గమనింపలేదు. గొప్ప ధనవంతులు మాత్రము కొన్ని భవనములను నిర్మింపఁగలిగిరి. కాని, ఆధునికవాణిజ్యస్పర్ధకు తాళఁజాలరు. ఈశతాబ్దమునందు గొప్ప నిర్మాణములు సంఘములచే స్థాపింపఁబడి అసంఖ్యాకు లగు మనుష్యులయొక్క సంపాదనసాహాయ్యములకు సుసాధనము లగుచున్నవి. తాతా యినుప కంపెనీ బొంబాయి మూదియంత్రములు ప్రత్యేకపు ధనికులచేత స్థాపింపఁబడుట సాధ్యము కాదు గదా! అటులే సంచలనప్రతిమాభవనములు కూడ సంఘముయొక్క ధనముతో నిర్మాణము చేయవలయును గాని ధనవంతు లగు కొంతమంది వ్యక్తులచేత కానేరదు. అదియును గాక, ఆ పరిశ్రమకు కావలసిన విద్యుచ్ఛక్తి నొనగూర్చుట యిప్పటి స్థితిగతులను బట్టి చాల కష్టతరము. అది గొప్ప పట్టణములయందు మాత్రమే యొనగూడును. అందువలన ఆ వెలుఁగును సంచలన ప్రతిమలకు వాణిజ్యపద్ధతిమీఁద తయారుచేయుట సుసాధ్యము కాదు.

ఇప్పుడు మన దేశములో వాడఁబడు పొరలు విదేశములలో తయారు కాఁబడి వారిచేత విసర్జింపఁబడిన పిమ్మట మన బజారులయందు ఎక్కువ విలువకు అమ్మఁబడుచున్నవి. మన యభిరుచులకును సాంప్రదాయములకును సరిపోక భిన్నజాతీయనీతులు సాంప్రదాయములు గల పాశ్చాత్యదేశములయొక్క స్థితిగతులకు తగినవై యుండుటచేత మన జాత్యభివృద్ధికి ఎంత మాత్రమవి సహాకారులు కానేరవు. అదియును గాక, ఆ పొరలు గీతలతోను మచ్చలతోను నిండియుండి చూచువారి కండ్లకు అపాయకరములై యుండును. మన దేశస్థులు నిరర్థకులుగను అజ్ఞానులుగను నుండుటచేత విదేశీయుల ప్రవర్తనములందు సరియైన యభిరుచి లేదు. రామాయణ భాగవతాది కథలును హరిశ్చంద్రాదినాటకములును సంచలనప్రతిమల ద్వారా మన ప్రదర్శింపఁబడినయెడల జనసామాన్యమున కుద్రేకము కలిగి మన సంప్రదాయములయందు నిజమైన యభిరుచియు దేశాభిమానమును గలుగును. జనసామాన్యమునకు హిందూదేశపూర్వచారిత్రములు ప్రతిష్ఠాపనవిధానములు రాజకీయాందోళనవ్యవస్థలు మొదలగు వానియందు జ్ఞానము లేకపోవుటచేత వర్తమానపరిస్థితులయం దభిరుచిని పొందుట నిష్ఫలమై నిరర్థకమైన జీవనమునకు లోనగుటకు మూల మగుచున్నది. మన నాయకు లీ విషయమును గమనించినట్లు కనఁబడదు. ఆధునిక రాజకీయపరిస్థితుల వైపు జనసామాన్యముయొక్క మనములను త్రిప్పినఁ గాని దేశాభ్యుదయము కలుగనేరదు. నిర్బంధప్రారంభోచితవిద్యను విరివిగా కొనసాగించుట కిప్పటి స్థితిగతులలో వీ లగునట్లు తోఁపదు. వీలైనను శాస్త్రపరిశోధనలయం దభిరుచిని సముపార్జించుట కది చాలదు. కావున, జనులకు దేశాభిమానమును పురికొల్పుటకును దేశాభివృద్ధికి ముఖ్యము లగు పరిశ్రమలయం దభిరుచిని పెంపొందఁజేయుటకును సంచలనప్రతిమాభవనములను విరివిగా వ్యాపింపఁజేసి జ్ఞానాభివృద్ధి గావింపవలయును. లేనియెడల, ఆధునిక ప్రాసంచిక రాజ్యాంగవిప్లవములలో మన దేశము అధోగతి పాలు కావలసివచ్చును. కావున, అవిద్యాపూరితమై భాషాభేదములచేత చీకాకుపడియున్న మన దేశముయొక్క యభ్యుదయమునకై మన పురాణశాస్త్రములు నాటకములు ప్రహసనములు చరిత్రములు జీవితచరిత్రములు ఆధునికవృత్తాంతములు గల పొరలను తయారు చేయుటకు యంత్రములను స్థాపించి మన స్త్రీపురుష వేషధారులు మన జాతీయవాతావరణానుసరణిని మన సహజశక్తిని బొమ్మల ద్వారమున వెల్లడిచేయవలయును. ఈ నూతనవిద్య జాతి మత భాషా వివక్షత లేక మన దేశస్థు లందఱికి నిజమైన జ్ఞానము నుద్భవింపఁజేసి ఆనందమును కలుగఁజేయును. అప్పుడు ఈ యద్భుతమైన యంత్రము శరీరసౌఖ్యమును మానసపోషణమును సమకూర్చుటయే గాక వర్తనమును సవరించుకొనుటకును నీతిమార్గముల నిరూపించుటకును కార్యములం దుత్సాహము వహించుటకును జీవనముయొక్క ప్రాణాధారమైన సమస్యల నాలోచించుటకును జనసామాన్యమునకు శక్తిని కలుగఁజేయును. ఇంగ్లాండు దేశమునందు అవినీతిపటములు ప్రదర్శింపఁబడుటచేత బాలుర మనములు చెడుదారులం బడి నష్టము కలుగఁజొచ్చెను ఆదేశపు దొరతనమువారది గమనించి నీతికి విరుద్ధమైన పటములను ప్రదర్శింపఁగూడ దని శాసించియున్నారు. అటులె మన దేశమునందును అట్టి యుత్తరువులను ఇండియా దొరతనమువారు జారీ చేయించి ఆబాలగోపాలము జ్ఞానాభివృద్ధి కనువగునట్లు సంచలనప్రతిమాపరిశ్రమను వృద్ధిపఱచెదరు గాత! దేశనాయకులును ధనవంతులును జనసామాన్యాభివృద్ధికి ముఖ్యసోపాన మగు ఈ సంచలనప్రతిమల పరిశ్రమ యభివృద్ధికి తగిన మార్గము లేర్పఱచి దేశజనుల కృతజ్ఞతకు పాత్రు లగుదురు గాత! ఈ విద్యయొక్క యనంతలాభములను జనసామాన్యమునకు బోధించి వారికి నిజమైన యాసక్తి నుద్భవింపఁజేసి హిందూసంఘాభివృద్ధికి తోడ్పడుట యావశ్యకము.

ఆత్మానుభవము

శ్రీ కొత్తపల్లి సూర్యారావు గారు

ఆత్మానుభవ మనునది ప్రపంచానుభవముకంటె గొప్పది. పెద్ద పెద్ద విషయములును గొన్ని స్వల్పవిషయమ్ములుఁ గూడ నొక్కొక్కప్పుడు తనకుఁ దెలిసియుండియు నెదుటివానికిఁ జెప్పుటకు బోధించుటకుఁ దగిన యుపాయము మాటలు దొరకక తడఁబడును. "అంత స్ఫురదగు డాయతే బహి ర్వక్తుం నశక్యతే" యను మాట దీనిమీఁదనే పుట్టియుండవచ్చును. వాడుకలోఁ గొందఱు "నోటిలో నాడుచున్నది పైకిఁ దెల్పలేకున్నా" నందురు. ఇదియుఁ బైదానిలో నొక భావమే కావచ్చును ఆత్మకుఁ దెలిసి బైటికి స్పష్టపఱుపఁ జాలకున్నను, స్పష్టపఱచుటకుఁ దగిన సాధనములు లేకపోయినను జక్కఁగా నెఱవేఱు కార్యములు పెక్కులు గలవు. యజమానునిఁ బెంచువానిం గాంచి కుక్క తోఁక యాడించును, గుఱ్ఱము సకిలించును, గేదె తల యాడించును. విశేష మేమనఁగా, యజమానునిఁ దన కన్నము పెట్టు యజమానసేవకుని భేదము కనఁబఱచుచు యథోచితప్రేమాదులు మాపు నోరు లేని జంతువుల యాత్మానుభవ మొక్కటి. ఆ కుక్క యాఁకలిగొన్న దని మనము గ్రహింతుము. గుఱ్ఱము గుగ్గిళ్లు తెమ్మనుచున్న దని తెలిసికొందుము. గేదె గడ్డి యడుగుచున్నటులు గుర్తింతుము. కుక్క యే భావతోఁ దెల్పినది? గుఱ్ఱ మే మాటలతో నడిగినది? గేదె యే వాక్యములతో యాచించినది? కుక్క వాలము ద్రిప్పును, నేలఁ బడి వక్త్రముఁ గుక్షియుఁ జూపును, 'ఉమ్మ ఉమ్మ' యని యజమానునియొద్ద ముద్దులు గుడుచును. అప్పుడు దాని మనస్సులో నే భాషాభావము లుండునో మన కెఱుఁగఁ దరము గాదు. "ఆఁకలిగా నున్న" దని తెలుఁగున ననుకొనుచున్నదా, "పసియగా యిరుక్కిరదు" అని యఱవమునన్నా, "భూక్ లగ్ తా హై" "ఐ ఆమ్ హంగ్రి" ఇత్యాదు లగు మనకు రాని తక్కు భాషలలోనా? ఇదియే యాత్మానుభవముగా నెంచుకొనవలయును. ఆహా! ఆత్మల భావలు దేశములఁ గాలముల వాక్కుల నతిక్రమించినట్లు తోఁచుచున్నది. 'బోబో' యనినఁ గోడి తనకుఁ దవుడు వేసెద రని పరుగెత్తుకొని వచ్చును. 'దూదూ' యనిన శునకము వచ్చును. 'ఆఆ' యనినఁ బావురము గుబాళించుచు నేతెంచును. 'బోబో' యనినఁ బావురము రాదు, కుక్క రాదు, కోడియే 'కోకో' యనుచు వచ్చును. ఈ భేద మెవ్వరు నిర్ణయించిరో! ఇది నా కట్టుగఱ్ఱ యని సాయంకాలము పొలమునుండి వచ్చిన యావు తన రాటయొద్ద నిలుచును. స్తంభమున నున్న యురిత్రాడు విప్పుచున్నఁ గని పెట్టి దూడ పాలకై యఱచుచు లేచును. 'హూరో' యని డొక్కలు మీఁది కెగుర నావఱచును. కొన్ని యే పనిమీఁద నైన గృహస్థుఁ డాలస్యముగఁ దన కాహారము లేకయుండె నేని వేగము రమ్మని సంజ్ఞలు చేయును. ఇవి యన్నియు నాయా ప్రాణుల హృదయభావములు. ఇట్టివాని నెట్లు తెలిసికొందుము? మన కేదైన వస్తువు కనఁబడినపుడు, "ఆహా! యిది యెంత బాగుగా నున్నది!" యనుకొందుము. పిల్లి మన మన్నము తినునప్పుడు వచ్చి విస్తరియొద్దఁ గూర్చుండి గురుగురు మనుచు మజ్జిగ పోసికొనునపుడు శాంతించి యప్పటికిని మన మింత యైన దానికిఁ బెట్టుట లేని సంగతి తెలిసికొని చే యెత్తి మన చేతిలోని కబళ మందుకొనఁబోవును. అప్పు డది "వీఁడు నాకీ ముద్ద పెట్టకుండఁ దానే తినుచున్నాఁ" డని యక్షరరూప మైన యే భావలో నైన ననుకొనునా? ఇదియే యాత్మానుభవము. కఱ్ఱఁ గాంచి యిది నన్నుఁ దాడించునది యని పశువు గ్రహించును. అన్నముం గాంచి యిది మన కాహార మగు నని కుక్క యక్కడఁ గూర్చుండును. గడ్డిమోపుం గని యిది యజమానుఁడు మనకే పెట్టు నని యావు గ్రహించును. మనుష్యుల సహవాసమున నీ గ్రామీణజంతువులు తా మిట్టి యూహలు కలిగియుండు నని యనుకొందము. అడవిలో నున్న పులి మనుష్యులు నన్నుఁ జంపఁజూచెద రని పొంకెలలో దాఁగుచుండును. ఇట్టివి సహజములు దైవప్రేరితములు నగు నాత్మానుభవములు.

భాషలోఁ గూడ నిట్టివియే యాత్మానుభవములు పెక్కులు గలవు: చకోరాక్షి పద్మహస్త మొదలగునవి. ఆఁడుది యన్నఁ దెలిసికొనఁదగిన వస్తువునే చకోరాక్షి యన్న గ్రహింతుము. ఆఁడుదానికిం జకోరాక్షికిం గల సంబంధముం గనఁదగును. ఇదియే యాత్మానుభవము. "వాఁడు సంతోషించెను" అనుదానినే "ఆనందానందకందళితహృదయారవిందుం డయ్యె" నని యందురు. ఈ సమాస మే ముహూర్తమున నే పండితునిచేఁ గూర్పఁబడినదో జగద్విదిత మైనది. ఎఱుఁగనివాఁడు లేఁడు. సింహమునకు నడుము సన్న మని హంసము పాలు నీరు విడఁదీయు నని కవిసమయము. దీని జగ మంతయుఁ బట్టి క్రేలాడుచు నిజ మని నమ్మియున్నారు. సర్కసులోని సింహముం గాంచి "ఇది సింహము గాదు. ఇక్కాలమున సింహములు లేవు. ఉన్నచో, నివియే సింహము లైనచో నడుము సన్నముగా లే దేమి?" యని వాదింతురు. పీపిల్సు పార్కులోని హంసను లేదా ఫౌంటెన్ పెన్ మీఁది హంసను గాంచి "ఇప్పుడు హంసలు లేవు. మానససరోవరములో నుండును గాని యిక్కడ నుండవు. ఉన్నచో, నివియే హంస లైనచో పాలు నీరు విడఁదీయునా!" యంచు వాదించి మన స్సమాధానముం గావించుకొందురు. నిజసింహ మెట్లుండునో వీరు చెప్పలేరు. మానససరోవర మెక్కడ నున్నదో వీరు చూడలేదు.

హంసలు పడఁవేయుటకుఁ బో తెవ్వరు తెచ్చి పెట్టి నెప్పుడో యెఱుంగ కాలము. హంస మైథునంబులో నల్ల పసుపద్దులు. చెప్పినను వినక పోవుట నమ్మకము లేకపోవుట వీరి యాత్మానుభవము. పద్మములో సాయంకాలము తుమ్మెద యుండఁగానే యది ముకుళించుకొని పోవును. మన్మథుఁడు ప్రసూనబాణములతో దంపతులం గొట్టుచున్నాఁడు. చందనవృక్షములకుఁ బాములు చుట్టుకొనుచున్నవి. నెమలి మొలక విరిసిన పక్షము తల వాంచును. కోకములు చక్రవాకములు చంద్రకిరణములను సూర్యకిరణములను భక్షించును. ఇట్టి కవిసమయము లన్నియు నాత్మానుభవముననే యెఱుంగ నగునవి

"శ్లోక ప్రీతి చకోరపారణపటుర్జ్యోతిష్మతీలోచనే
యాభ్యార్థవిబోధముగ్ధమధుర శ్రీరర్ధముద్రాయితో
నాభీపల్వలపుండరీకముకుళః కంబోస్సపత్నీకృతః"

ఇందలి చమత్కార మాత్మానుభవానుభావముననే తెలియవలయును. కవితాచమత్కృతి కవిసమయములు నెఱింగిన నెంతయో హాయిగా ననుభవమునకుఁ దెచ్చుకొనవచ్చును. సత్యములవలెఁ గనఁబడు నసత్యముల నాత్మానుభవముననే తెలిసికొనవలయును.

"ఉరుదరీకుహరసుప్తోత్థశార్దూలముల్
ఖురవారిశోణితశంకఁ ద్రావ"

ఇం దెంత నిజమున్నదో యెంత యసత్యమున్నదో యాత్మానుభవము లేకున్నఁ దెలియదు. సోమరులై మధ్యాహ్నమునఁ బండుకొని లేచి మొగము కడిగికొనఁ బుడక వెదకువారిం జూచువారి కీ పయి పద్యచరణములోఁ గొంత నమ్మకము పుట్టును.

లేడిపిల్లలకుఁ బులులు పా లిచ్చుట నెమలి పురి విప్పి యాడుచున్న నీడను బాము నిద్రించుట మునిబాలకుల పాఠములలోని తప్పులను జెట్లమీఁది చిలుకలు దిద్దుచుండుట యిట్టివి యాత్మానుభవము లేక తేటపడవు.

"పద్మినీపద్మాతపత్త్రంబు శిథిలప
త్త్రాగ్రమై రాయంచ యాశ్రయించె"

"...కప్పురపు విప్పుటనంటి పొరయజ్జో కెక్కు మాధ్వీమహో
వనధిం బుప్పొడిదీవికి స్మరకరవ్యాపారు లే తేరఁ ద
ద్ఘనకర్పూరపటంబు లందుకొని..."

"ఆః కిద్వగత్రిమునిలో పస్మో షికాయాం
పీయూషదీధితిరితి ప్రథితో నురాగః"

కనుక దీని కెంతయు నాత్మానుభవ ముండవలయును. ఇప్పటి స్వభావాత్మానుభవములు కొన్ని వ్రాయుచున్నాడను.

గుమ్మములమీఁది గుజ్జములం జెక్కిన సంక్రాంతిక యంత్రపు దండలు కట్టుటకై వాని నోళ్లు తెఱచికొనినట్లు పరదలు కోయుండి యున్నవి. గవాక్షమున కెదురుగ బల్లమీఁద నల్లనాఱల పల్లారు కంబళి పఱవఁబడినది. కాళ్లు తుడుచుకొనుటకు కొబ్బరి ఱంపు గోనెడీ గుమ్మము దగ్గఱ వేయఁబడియున్నది. ప్రక్కనే తోరణములవలె చమ్మార్ల రెండేసి చెప్పుల జోళ్లను విడిచియున్నారు. పాడు దేవాలయమునకుఁ దలుపు లేనందున గాడిద లందుఁ జొచ్చినవి. ఆఁడు గాడిద మగగాడిదను వెనుక కాళ్లతోఁ దన్నినది. ఇత్యాదులు.

వీనియం దెక్కుడు రుచి యిప్పు డుద్భవిల్లుచున్నది. వీనియందున్న రుచి పై పద్యపాదముల గ్రహించుటలో నున్నచో నది యాత్మానుభవము కావలయును. ఇప్పటి వాక్యము లాత్మానుభవశూన్యములు కావు గాని యంతరము లేదా! మంచి పెద్దలు నిశ్చయించునది యాత్మానుభవము.

ఆత్మానుభవములను గ్రహించుటకు భాషాపరిశ్రమ ముండవలయును. భాష నేర్చినవారికేఁ బ్రపంచానుభవము గూడఁ గుదురవచ్చును. సాధారణవ్యావహారిక ప్రపంచమును గ్రాంథిక ప్రపంచమును నిరుదెఱుఁగుల ప్రపంచజ్ఞానము వారికిఁ గరతలామలకము. గ్రాంథిక భాష నెఱుంగక వ్యావహారికభాషాభిమానజనకు లగు జనకులచేఁ దీర్పందిన వెఱ్ఱి బిడ్డలు జాత్యంధులట్లు యాత్మానుభవశూన్యులై తండ్రి యందిచ్చిన బోలుకోల యాధారముననె ప్రపంచమునఁ దడవుకొనుచు దిరుగాడవలయును. స్వతంత్రశక్తి లేకయుందురు. పాపము! అట్టి పుత్రుల జనకులకు సరస్వతి యాత్మానుభవము కొంత గలిగించి లోకోపకార మొనర్చి కాలవైపరీత్యమును బట్టి చెప్పి చేయించుకొనుంగాక!

ఎన్నడైన అంతయు ఉక్కుతో చేయబడి నట్టియు సుప్రసిద్ధిగాంచినట్టి మా ర్యాలీ సైకిలును ఉపయోగించితిరా?

లేనిచో నేడొక దానిని కొనుడు.


నానాటికి 'ర్యాలీ' సైకిలు సర్వజన సమ్మతమై అందరిచేతను కొనబడుటచే విశేషముగ మేము వానిని తెప్పించుచుంటిమి. వాయిదాల ప్రకారము క్రమముగ సొమ్మును కట్టి సైకిలును తీయవచ్చును.

పూర్తిగ వివరములు కోరువారు మాకు వ్రాసిన ప్రత్యుత్తర మొసంగెదము.

స్టాండర్డు 'త్రీస్పీడు ర్యాలీ'

చట్రము 24 లేక 26 అంగుళము. ర్యాలీ క్రీవలతో అమర్చబడినది ½ అంగుళము రోలరు చైన్. బ్రూకుస్యాడిలు, స్టర్మీ-ఆర్చరు, త్రీస్పీడు జియరు, డన్‌లాప్, రోడ్‌స్టరు, టైరులు స్పెషలు నిక్కల్ స్టీలు మడ్గార్డు. ల్యాంపు బెల్లు, పంపు పనిముట్లు.

రూ. 225.



No. 28.

స్పెషలు ర్యాలీ.

చట్రము 24 లేక 26 అంగుళములు.

ర్యాలీ ఫ్రీవలతో అమర్చబడి ప్రత్యేకముగ ½ అంగుళము రోలరు చైన్‌లు. స్టర్మీ ఆర్చరు, త్రీస్పీడు జియరు, ర్యాలీ పేటెంటు ఊడదీయ తగిన ఆయిల్ బ్యాత్ జియరు కేస్, బ్రూక్సు త్రికోయిలు స్ప్రింగు స్యాడిలు, డన్‌లపు రోడ్డు స్టరు టైర్సు, ల్యాంపు, బెల్లు ఇన్‌ప్లేటరు, పనిముట్లు, వగైరా. రూ. 275.

'పాప్యులర్' ర్యాలీ సైకిలు వివరము.

చక్రములు:— 28 అంగుళములు. తుప్పుపట్టదు. ఫ్రీవీలు నిరర్గళముగ తిరుగును.

టైరులు:— మంచి ఉక్కు అంచులు, వెడల్పు ర్యాలీ $1\frac{3}{4}$" రబ్బరు డన్‌లాపు రోడ్‌స్టరు పట్టుకొనెడు భారు పైకెత్తబడినది.

ఫ్రేములు:— 22", 24", లేక 26" (స్పాడలు) మూడు చట్టలు కల్గి స్ప్రింగు గల్గియుండును.

బ్రేకులు:— ముందు వెనుక అంచుకలది. మంచి పనితనము కలది. ప్రకాశమానమగు నల్ల ఇనాములతో చేయబడినది. వివిధరంగులతో అందమైన చార్లలుకలది.

మడ్గార్డులు:— లైటుస్టీలు రెంటిని ఊడదీయునగు.

క్ర్యాంక్సు:— 7" పిట్టింగ్సు, పంపు, క్లిప్సు, స్యాచెలు, స్పానర్సు, ఆయిలరు.

గొలుసు:— (చెయిను) ½" రోలరు.

జియరు:— 70"

(15 c)

సోల్ యేజంట్లు చెన్నరాజధాని:— **స్పెన్సర్ అండుకో., లిమిటెడ్, మద్రాసు.**

ఉర్దూ భాష

ఎచ్. మహబూబ్ మియ్యాన్ గారు

ఉర్దూభాష యీ కాలిలోఁ బుట్టినది వీరు దీని నిర్మాతలు అని నిర్ధారణ చేయుట యసాధ్యము. అది యొక భాషావికృతి యుఁ గాదు. అది సప్తప్రాగ్దేశభాషాసమ్మేళనజనిత మగు మృదు మధురభాష. పశ్చిమదేశభాష యగు నాంగ్లము గూడ నీ భాషతో సంబంధము గలిగియున్నది. మన మెఱింగినంతవఱకీ భాష పుట్టి దాదాపు 800 సంవత్సరములే. దీని జన్మస్థానము హిందూదేశచరిత్రలో సుప్రసిద్ధ మయిన ఢిల్లీనగరములోని "షాహజహాన్ బజార్". బ్రిజ భాష దీనికి మాతృక యని చెప్పవచ్చును.

ఉర్దూభాషాచరిత్రమును దెలుపుటకు ముందు దానికి మాతృక యగు బ్రిజభాషాచరిత్రమును దెలుపుట యవసరము. అట్లు తెలుప వలసినచోఁ బ్రాచీనహైందవభాషలను గూర్చి కొంత చెప్పవలసి యున్నది. హిందూదేశభాష లన్నిటిలో నాదిభాష హైందవాదిమ నివాసుల భాష. ఉత్తరమునుండి భరతఖండములోని కార్యుల ప్రవేశము కలుగుటంబట్టి యంతకు మున్నే యీ దేశవాసులై యుండిన యాదిమనివాసులకును వారి భాషకును క్రమముగా నంతము గలిగెను. ఆ భాష వినాశము నొందినను దానియందలి పదములు కొన్ని యిప్పటి యాంధ్ర ద్రావిడ ఓఢ్ర భాషలలోఁ గనఁబడుచున్నవి. ప్రప్రథమమున మధ్యమాసియానుండి పచ్చిక బయళ్లనన్వేషించుచు నార్యులు బయలువెడలినపుడు వారిలోఁ గొంద ఱిపుడు పర్షియా యనఁబడెడి యీ రాన్ దేశమునకుఁ బోయి యచట స్థావర మొందిరి; మఱికొంద ఱు హిమాలయముల గుండ బంగారు భూమి యన నొప్పి మిగుల సారవంతమై యుండిన భారతదేశముఁ బ్రవేశించిరి. ఈ యిరుతెగల వారును నేకవంశసంజాతు లగుటచే నొకే సామాన్యభాషను మాటాడువారుగా నుండినను పరస్పరవియోగకాలము దూరమైన కొలఁది రెండు తెగల భాషలును వేర్వేఱు రూపములు దాల్చెను. హిందూదేశపు టార్యుల భాష యనివార్యము లగు కొన్ని మార్పుల నొంది సంస్కృత మయ్యెను. స్వభాష యగు సంస్కృతము విదేశభాషా సంపర్కముచేతఁ జెడిపోవునేమో యను భయముచే వారు దానికే మార్పులు కలుగకుండునట్లు జాగ్రత్తపడి దానిని "దేవవాణి" యని పిలుచుచుండిరి. "దేవవాణి" యన దేవతల భాష యని యర్థము. ఆ దేవవాణిని విదేశీయులు మాటాడుట గాని వినుట గాని మహాపాతక మని వారు శాసించిరి.

అయినను, భారతదేశాదిమనివాసులతో హైందవార్యులకు నిరంతరసంబంధము సంభాషణము ఉత్తరప్రత్యుత్తరములు ఉండుటంబట్టి వారి కాపనికై యొక ప్రత్యేకభాష యవశ్య మయ్యెను. అందుకై యొక భాషకు బదులుగా వివిధప్రదేశములందు సంస్కృత భాషాజనితము లగు వివిధప్రాకృతభాషలు సుత్పన్నము లయ్యెను. వ్యవహారము నీ వివిధప్రాకృతభాషల మూలమున జరుగుచుండెను. సంస్కృతము మత రాజకీయవిషయములకై ప్రత్యేకింపఁబడిన పవిత్ర భాష యయ్యెను.

సంస్కృతము నంత జాగ్రత్తగా కాపాడినను కాలవశమునఁ దానికిఁ గీడు మూఁడక పోలేదు. క్రీ. పూ. 5౪ ‛వ సంవత్సరమున బౌద్ధమతము ప్రాకృతభాషామూలమున నప్రతిహతముగా దేశ మంతయుఁ వ్యాపించెను. మగధరాజులు సంస్కృతమును మూలకుఁ ద్రోసి మత రాజకీయవిషయములకై ప్రాకృతమునే ధారాళముగా వాడఁ జొచ్చిరి. తర్వాత బౌద్ధమతమును వినాశ మొందించిన శంకరాచార్యుఁడు మూలఁబడియుండిన సంస్కృతమును పునరుద్ధరించెను. పండితులు కవులు తమ రచనలచే నా భాష నలంకరించి మరల దాని యౌన్నత్యమును నిలిపిరి. జగన్నుతుం డగు కాళిదాసమహాకవి గ్రంథము లిందునకు నిదర్శనము లని వేఱుగఁ జెప్పవలయునా? అట్లు మరల సంస్కృతము రాజభాషయు మాగధీయప్రాకృతము సామాన్యజన వ్యవహారభాషయు నయ్యెను. బ్రిజభాష యను నామాంతరము గలిగిన యీ మాగధీయప్రాకృతమే నేఁటి యుర్దూభాషకు మాతృక.

ఇఁక పారసీకదేశపుఁ బ్రాచీనభాషను గూర్చి కొంత నుడువ వలసియున్నది. ఫార్సీ సంస్కృత భాష లధికసంబంధము గల సోదరీ భాషలు. ఈ రెండు భాషలలో నించుమించుగా నొకే రూపమును అర్థమును గల సామాన్యపదము లిప్పటి ఫార్సీభాషలోను గనఁబడుచున్నవి. ఉదాహరణముగా నీ క్రిందఁ గొన్ని వ్రాయఁబడియున్నవి:

సంస్కృతము.	ఫార్సీ.
భ్రాతృ	బిరాదర్
అంగుష్ఠం	అంగుష్త్
ఖరం	ఖర్
మాతృ	మాదర్
జానుః	జాను
భూః	బూం

ప్రాచీనఫార్సీభాషకును సంస్కృతభాషకు నిట్లు సమీప సంబంధ ముండినను పరస్పరదీర్ఘవియోగముచే నీ రెండు భాషల సామాన్యత్వము కాలక్రమమున నశించెను. పారసీకదేశపు శీతోష్ణస్థితి మతము ప్రజాజీవనశైఖరి యివి యన్నియు ఫార్సీభాషారూపమందును పదములందును ఎన్నియో మార్పులు కలిగించెను. వీని యన్నిటికంటె నా భాషను పూర్తిగా మార్పు నొందించినది గ్రీసుదేశపు రాజగు అలెగ్జాండరు దండయాత్ర. రూపాంతర మందిన యీ భాష

గాని యిప్పటి పార్సీమతస్థుల వేదము "జెంద్ అవెస్త" వ్రాయఁబడియున్నది. పశ్చిమ దేశములో గ్రీకులు పార్థియనులు నిగంకుశ ప్రభువులై యేలుచుండినపుడు ప్రాచీనపార్సీమతస్థుల పవిత్ర గ్రంథము లన్నియు నొకదాని వెనుక నొకటి నాశన మొందింపఁబడెను. విదేశప్రభువుల దాడి కోర్వఁజాలక యా దేశపు పార్సీప్రజలును వారితో వారి పార్సీభాషయు పరదేశముల పాలయ్యెను.

క్రీస్తుశకముదర్వాత రెండవ శతాబ్దిలో పార్సీమతస్థులు మరల ప్రబలులై విదేశీయులఁ దఱుమఁగొట్టి తమ రాజ్యమును దాము సంపాదించుకొనిరి. మరల వారి భాషయు మతమును పునర్జీవ మందెను. వా రమితశ్రద్ధతో నెంతో పాటుపడి శేషించియుండిన మతములే ఇతరగ్రంథముల వ్రాఁతప్రతులను సంపాదించుకొని సుఖముగా నుండిరి. కాని, 400 ఏండ్లు గడచిన పిదప అరేబియానుండి మహమ్మదీయు లగు నరబ్బులు వారిపై దండెత్తివచ్చి, వారి రాజ్యము నాక్రమించుకొని వారి పార్సీభాషను సంస్కరించిరి. నవీనరాజభాష యగు నరబ్బీభాష, దేశభాష యగు పార్సీ నెన్నియో మార్పుల నొందించి క్రొత్తభాషగాఁ జేసివైచెను.

అట్లు, రూపాంతర మందిన పార్సీభాష మహమ్మదీయులు భరతఖండముపై దండెత్తివచ్చినపుడు వారితోఁ గూడి పూర్వము తన సోదరీభాషగా నుండి మఱవఁబడిన సంస్కృతమును కలియవచ్చెను. కాని, నాఁటి హైందవులు తమ సంస్కృతము పవిత్రమైన 'దేవవాణి' యనియు, పార్సీ వికృతియై యపవిత్రమైన మ్లేచ్ఛభాష యనియు, ఆ రెండు భాషలకు మైత్రి పొసఁగ దనియు నసత్యకారణములఁ గల్పించుకొని యా రెండు భాషలకు స్నేహము కలుగకుండఁ జేసిరి. క్రొత్త పార్సీ భాషకు వేఱే మిత్రులు దొరకనందున అది దేశీయసామాన్యప్రజావ్యవహారభాష యగు బ్రిజభాషతో గాఢమైత్రి సలిపెను. ఇట్లు, భారతదేశమునకు మహమ్మదీయు లేతెంచిన నూఱేండ్లలోపల ననేక పార్సీ అరబ్బీ పదములు దేశవ్యవహారభాష యగు బ్రిజభాషలోనికిఁ జొచ్చినవి. 'ఛాంద్ కోయి' అను నతని 'పృథ్వీరాజరస' అను గ్రంథము వ్రాయఁబడిన యీ మిశ్రమభాషలోనే. ఆ గ్రంథములో పార్సీపదములు లేని పుటయే లేదు.

పరస్పరసంబంధము కలిగి ఒకే ప్రాంతమున నివసించు రెండు తెగలవారు వేర్వేఱు భాషలు మాటాడువారైనను ఒకరి భాషాపదముల నింకొకరు తమ భాషలోనికిఁ జేర్చుకొనక వ్యవహారమైత్రి కలిగియుండుట యసంభవము. ఏ భాషలోనివైనను గొన్ని పదముల నితరభాషలోనికిఁ దర్జుమా చేసినచో మునుపటి యర్థస్ఫూర్తి కలుగనేరదు. కావున, నట్టి పదములనే మార్పు చేయక యున్నట్లే గ్రహించి తమ భాషలోఁ జేర్చుకొని వాడుకొనవలయును. ఏతన్న్యాయానుసారముగనే బ్రిజభాషయుఁ దన పొరుగు భాష యగు పార్సీభాషలోని యనేకపదములను దీసికొని యా భాషతో స్నేహ మందినది. ఈ బ్రిజభాషయే నేఁడు 'హిందీభాష' యను పేరఁ బరఁగుచున్నది. పార్సీ హిందీ భాష లొండొంటితోఁ గలిసిపోయిన వనుట క్రీస్తుశకముదర్వాత 14-వ శతాబ్దిలో 'అమీర్ ఖుస్రూ' కవి విరచిత మగు "ఖాలిఖ్ బారి" అను కావ్యమువలనఁ దెల్లమగుచున్నది. ఆ గ్రంథము మిశ్రమభాషలోనే వ్రాయఁబడియున్నది.

క్రీస్తుశకముదర్వాత 15వ శతాబ్దిలో ఢిల్లీచక్రవర్తి యగు సికందరు లోడీ రాజ్యకాలమందు కాయస్థవంశమునకుఁ జేరిన హైందవులు ప్రభుత్వోద్యోగములలో విరివిగాఁ బ్రవేశించినపుడీ యుభయభాషామైత్రి యింకను నెక్కువ యయ్యెను. ఆవశ్యకతను బట్టి హైందవులు పార్సీభాషను నేర్చి రాజకీయవ్యవహారములం దమితముగా దాని నుపయోగించుచుండిరి. మరియు, వారు తమ గృహములయందుఁ దమ మాతృభాష యగు హిందీభాషలో నప్రయత్నముగా ననేక పార్సీపదములు గలిపి మాటాడుచుండిరి. కావున, సికందర్ లోడీ రాజ్యకాలమునకుఁ దర్వాత రచింపఁబడిన యన్ని గ్రంథములును మిశ్రమభాషలోనే వ్రాయఁబడియున్నవి. 15-వ శతాబ్దిలో వ్రాయఁబడిన 'కబీరుదాసు' కీర్తన లందునకు నిదర్శనములు.

ఈ యుభయభాషామైత్రి హిందూమహమ్మదీయసమ్మేళనమునకు మంచి మార్గ మగుటచే అక్బరు చక్రవర్తి యా మైత్రి నింకను బెంపొందించి హిందూమహమ్మదీయసఖ్యమునకై చాల కృషి సలిపెను. హిందూ మహమ్మదీయులు ఒకరి భాష నొకరు మాటాడుట మే లని యెంచి యట్లు చేయసాగిరి. సంస్కృత పార్సీ గ్రంథములు విరివిగా హిందీభాషలోనికిఁ దర్జుమా చేయఁబడెను. రామాయణము సయితము సుప్రసిద్ధకవి యగు 'తుల్సీదాసు'చే హిందీభాషలో వ్రాయఁబడెను.

సికందరులోడీ రాజ్యకాలమునుండియు కాయస్థులు మున్నగు హిందువులు హిందీ పార్సీ భాషలను గలిపి మాటాడుచుండినను ఆ మిశ్రమభాష యొక ప్రత్యేకభాషయై యొక పేరఁ బిలువఁబడుచుండ లేదు. కాని, ఆ యుభయభాషామిశ్రమము శాంతియుత మగు షాజహాన్ చక్రవర్తి రాజ్యకాలమందు మరికొన్ని మార్పుల నొందెను. 'మనోహరహర్మ్యనిర్మాత' యని పేర్వాసిఁ గాంచిన యా చక్రవర్తి క్రొత్త ఢిల్లీ నగరమును నిర్మించి దానిని తన నివాసనగరముగాఁ జేసికొని తన సింహాసనమును నచటికి మార్చెను. వివిధదేశములనుండి వివిధభాషలు మాటాడు సైనికులు విద్యార్థులు పారిశ్రామికులు ఇంక ననేకులు వచ్చి యా రాజధాని నగరమందు నివాస మేర్పఱచుకొనిరి. వారి యన్యోన్యవ్యవహారావశ్యకత ఒకరి భాష నొకరు నేర్చి మాటాడఁ బ్రేరేపింప వా రట్లు చేయుచుండిరి. హిందీ పార్సీ భాషలు ప్రముఖములుగాఁ గలిగిన యీ వివిధభాషాసమ్మేళన మొక క్రొత్తభాష యయ్యెను. అదియే నేఁటి "ఉర్దూ భాష." 'ఉర్దూ' అనునది తుర్కీభాషాపదము; దీని కా భాషలో సైనికస్థల మని యర్థము. ఉర్దూభాష సైనికస్థలములోఁ బుట్టిన భాష యగుటచే దాని కా పేరు గలిగెను.

ఉర్దూభాష విశేషముగా హిందీ పార్సీ భాషాసమ్మేళనమే యని చెప్పఁదగియున్నను, అది యే భాషలోనుండియైనను ధారాళముగాఁ దన కుపయోగపడు పదములను బుచ్చుకొనినది; నేఁటికిని బుచ్చుకొనుచునే యున్నది. అట్లగుటచే నది వ్యవహారప్రపంచ

ములో సకలజనసమ్మత మైన భాషయై యొప్పుచున్నది. నానా విధముగాఁ బ్రపంచములోని ప్రసిద్ధము లగు నన్ని భాషల పదములు నీ యుర్దూభాషలోఁ గానఁబడుచున్నవి. ఉదాహరణము:—అరబ్బీ ములోని 'ఉర్‌దు'; గుజరాతిలోని 'నన్నా'; తుర్కీలోని 'చాఖ్'; ఇటాలియను భాషలోని 'కంరా'; అమెరికాభాషలోని 'తంబాకు'; పోర్చుగీసు భాషలోని 'నీలాం'; ఇంగ్లీషులోని 'స్టేషన్'. ఉర్దూ భాష యిట్లే క్రొత్త భాషతో సంధించినను దానినుండి తనకు వలయు పదముల నప్పుడే తీసికొనుచు వివిధనవీనాలంకారశోభిత యగుచు వృద్ధి యగుచున్నదే గాని క్షీణించుట లేదు. దాని లోక హితత్వము శీఘ్రవృద్ధి యీ భాషాసాహిత్యమునకుఁ గారణము లయ్యెను. పాఠకులఁ బరవశత్వము నొందించు కావ్యములను రచించి యశ మార్జింపఁ గోరిన కవుల కది యత్యనుకూలభాష యయ్యెను. నవ రసములఁ జిప్పిలు మనోహరము లగు పద్యకావ్యములు వేనవేలీ భాషలో వ్రాయఁబడినవి. అయినను, మొన్నటివఱకు నే కారణము చేతనో గాని పద్యకావ్యములు రచింపఁబడినంత విరివిగా వచనకావ్యములు రచింపఁబడలేదు. లక్నో పురమున మాత్ర మిటీవల వచనకావ్యములు విశేషముగానే రచింపఁబడుచున్నవి. ఆదినుండియు విఖ్యాతు లగు నుర్దూవచనకావ్యకర్త లందఱును లక్నోపురవాసులే యని చెప్పవచ్చును. 1798-వ సంవత్సరమున 'మీర్ ముహామ్మద్ అతా హుసేన్' అను నాయన వ్రాసిన 'చార్ దర్వేష్' అను వచనకథ లోక ప్రసిద్ధమై యనేక భాషలలోనికిఁ బరివర్తనము చేయఁబడినది.

19-వ శతాబ్ది యారంభమున ఆంగ్లేయులు దేశీయులతోఁ బూర్తిగాఁ గలిసికొనుటకై దేశీయముఖ్యభాష యగు నుర్దూభాషను తాము నేర్చి దాని వ్యాప్తికై చాల కష్టపడిరి. వారి ప్రోత్సాహమున 'బాగో బహార్' 'ఆరాయిషెమహాఫిల్' 'బాగోబహార్' మొద లగు పద్యగద్యకావ్యము లనేకములు ప్రచురింపఁబడినవి. 1802-వ సంవత్సరమున 'జాన్ జిల్ గిరిట్స్' అను నాంగ్లేయుఁడు స్వయముగా నొక వ్యాకరణమును వ్రాసెను. హిందూమహామ్మదీయులు కొందఱు పవిత్రము లగు తమ మతగ్రంథముల నీ భాషలోనికిఁ దర్జుమా చేసిరి. మౌల్వీ అబ్దుల్ ఖాదర్ సాహెబు ఖురాను నీ భాషలోనికి పరివర్తించెను.

1835-వ సంవత్సరములో ఉర్దూ వ్యావహారికభాషగా నంగీకరింపఁబడి మఱు సంవత్సరమే మొట్టమొదటి వార్తాపత్రిక ఢిల్లీలో స్థాపింపఁబడెను. నాఁటినుండియు ఉర్దూభాష పాశ్చాత్యజ్ఞానమును బోధించుటకు మూలమై శీఘ్రకాలముననే యఖిలాధునిక శాస్త్రగర్భితమై సర్వసామాన్యభాషయై యలరారుచున్నది.

శ్రీ రామవర్మ, స్వాతితిరునాళ్ — (1813-29-1847)

భావరాజు వేంకటకృష్ణరావు గారు, బి. ఏ.

ఆగర్భశ్రీమంతుఁ డైన యీ మహారాజు అఖిలాసచ్చరిత్ర రత్నమాలా పాఠకమహాశయులకు తెలిసిన మహారాజ్ఞి గౌరీలక్ష్మీ బాయి జ్యేష్ఠతనయుఁడు. గర్భములో నుండిననాఁటి నుండియు ఇతఁడు మహారాజని ప్రజ లెల్ల చెప్పుకొనుచుండిరి. స్వాతి నక్షత్రమున జన్మించుటచే ఈయనకు స్వాతితిరునాళ్ అని నామకరణము చేసిరి. స్వాతితిరునాళ్ మహారాజు మహావిద్వాంసుఁడు కవి గాయకుఁడు భరతశాస్త్రజ్ఞుఁడు. ఈయన ఆంగ్ల సంస్కృత ఆంధ్ర కర్ణాటక ద్రావిడ పారసీక హిందూస్థానీ మహారాష్ట్ర భాషలు మాటలాడఁగలిగియుండుటయే గాక యించుమించుగ నన్ని భాషలయందును కవనము చెప్ప సమర్థుఁడై యుండెను. ఇతఁడు సంస్కృతమున భక్తమంజరి పద్మనాభశతకము స్యనందుపురవర్ణన ప్రబంధము అజామిళోపాఖ్యానము కుచేలోపాఖ్యానము మున్నగు గ్రంథములు రచించెను. మాతృభాష యైన మలయాళమునందు కూడ అనేకప్రబంధములను రచించెను. సంస్కృత ఆంధ్ర మలయాళ వర్ణములు కీర్తనలు తెలుఁగు దేశమునందు మూలమూలల నున్న గ్రామములం దిప్పటికి నయితము పాడఁబడుచున్నవి. ఈయన యాంధ్రమందు ప్రబంధములు గూడ రచించెనఁట. అవి లభ్యపడలేదు. సంగీతమునందు నూతనవర్ణములు కల్పించి పాడి త్యాగయ్య గోవిందమారారు మొదలగు మహనీయులచే పొగడఁబడెను. ఈయన భరతశాస్త్రమునందు కడు నిపుణుఁడై నాట్యము చేయఁగలిగియుండెను. ఆంధ్రమునం దీయన రచించిన కొన్ని కీర్తనలు నాకు దొరకినవి. ఈ మహారాజు తన కృతు లన్నియు తన యిలువేల్పయిన యనంతపద్మనాభస్వామికే అంకిత మిచ్చెను.

ఈయన యీ కీర్తనలందు తాను సఖి యనియు పద్మనాభుఁడు ప్రాణేశుఁ డనియు సంబోధించియున్నాఁడు. ఇతని పదలాలిత్యము చాల హృదయరంజకముగా నున్నది. కవిత్వపటిమ యెటు లుండునో చవి చూడ గ్రంథము లేవియు దొరకలేదు. పరమభాగవతోత్తముఁ డైన యీ రాజశేఖరుఁడు త్యాగరాజు సమకాలికుఁడు.

హిందూదేశము—పారిశ్రామికములు

బండి బుచ్చయ్య చౌదరి గారు

మా దేశమున కాంగ్లేయులు ప్రవేశించినది మొదలు మన యైశ్వర్యకారణమైన సంపదాధారములు చాలవఱకు క్షీణిల్ల మొదలిడినవి. ఈ విషయము హిందూదేశములోని ప్రతి రాజనీతిజ్ఞునకును తెలియును. పదునెనిమిదవ శతాబ్దిని మన దేశము చేతిపనుల లోడను వ్యవసాయములోడను తులదూగుచుండెను. ఏ పాశ్చాత్య దేశవర్తకశాల చూచినను, హిందూదేశమున తయారు కాబడిన సరకులే కాన్పించుచుండెడివఁట. మన చేతిపను లభివృద్ధియందున్నప్పుడు ఆంగ్లపార్లమెంటు వారును ఈస్టిండియా కంపెనీవారును స్వలాభాపేక్షితమగు వాణిజ్యనీతి ననుసరించి మన పారిశ్రామికవాణిజ్యముల నణఁగఁద్రొక్కి స్వార్థపరులై తమవారిని ప్రోత్సాహపఱుచుచుండిరి. ఇఁక హిందూదేశము పాశ్చాత్యదేశములందుఁగల యంత్రాలయము లన్నిటికిని దాస్యము చేయుచు వానికి వలయు పదార్థముల నుత్పత్తి చేసి పంపవలసివచ్చెను. మన దేశపు కర్మకారుల మీఁదను వారి గ్రామముల మీఁదను విదేశవాణిజ్యాధికారులు నిరంకుశులై ఆకాలమునం దెట్టి దుండగము లొనర్చినను, వాని కన్నిటికిని సహింపవలసివచ్చెను. విదను కాలముగా చట్టములు నిర్మింపఁబడినవి. మన దేశమునుండి విదేశముల కెగుమతియగు ప్రతివస్తువుమీఁదను అపారమైన సుంకమును విధించి విదేశములనుండి దిగువస్తువులకు నామకార్థము కొంచెము సుంకములను గట్టి విదేశవస్తువులతో మన దేశమును నింపి మనకు ప్రతివిమయమునను వారే యెదురుగ నిలిచిరి. పాశ్చాత్యదేశముల పనివాండ్రు మన దేశపు వర్తకమును మోఱఁజాలక అధికారాస్త్రమును బూని మన పారిశ్రామికాదివృత్తులపై భారమైన పన్నులు విధించి వానిని నశింపఁజేసిరి. లేకున్న పాశ్చాత్యులు మన వర్తకస్పర్ధకు నిల్చియుండఁజాలరు. అని యొక యాంగ్లేయ చరిత్రకారుఁడే నుడివియున్నాఁడు. మన వర్తకవినాశమే మన దరిద్రస్థితికి కారణము. అందుచేతనే స్వదేశపరిశ్రమలు విదేశయంత్రాలయములతో పోటీకి నిలువఁజాలకున్నవి. మన దేశమున నున్న యంత్రములు గూడ నభివృద్ధి నొందలేకున్నవి. ఇఁక మనకు మిగిలియున్న యైశ్వర్యము ఒక్క వ్యవసాయమే. అది మూలాధారము. నూటికి ఎనుబదిమంది దానివల్లనే జీవించుచున్నారు. ఆంగ్లేయపాలకులు మన భూమి పన్ను లమితముగ విధించి తమ యిచ్చవచ్చినప్పుడెల్ల అనేక రాష్ట్రములలో హెచ్చుచేయుచుండిరి. దీని విషయమై కర్నలు బిగ్సుగారిట్లు నుడివియున్నారు. "ఐరోపాఖండమందుఁగాని ఏ యితరఖండమందుఁగాని మనము విధించినంత భూమి పన్నును మన్నెన్నఁడును ఏ పరిపాలకుఁడును విధించియుండఁడు." దీని బట్టి చూడఁగా, మన దేశమున భూమి పన్ను మిక్కిలి హెచ్చుగా నున్నట్టు తేలుచున్నది. న్యాయము గల పరిపాలనమందు ఇతరదేశముల పన్నులకును మన దేశమునందు కట్టెడి పన్నులకును ఇసుమంతయు సంబంధమే లేదనుట వాస్తవము. ఇతరదేశప్రభువులు తమ దేశీయుల ద్రవ్యార్జనమునకు తోడ్పడెదరు. వారికి తగు నిరవులఁ జూపి సహాయము చేయుదురు. వారైశ్వర్యవంతులై యుండఁజూచి సంతసింతురు. దేశపాలనకు వారియొద్దనుండి స్వల్పమూల్యమును మాత్రమె గ్రహింతురు. ఇంగ్లండు జర్మని ఫ్రాన్సు మొదలగు దేశములయందు దొరతనమువారు ప్రజలయొక్క రాబడిని వృద్ధిచేయుదురు. వారి సరకుల నమ్ముకొనుటకును వారి యైశ్వర్యమును వృద్ధిచేయుటకును తగిన మార్గమును వెదకుదురు. జనులతో నేకీభవించి మెలఁగుదురు వేయేల? ప్రజల భాగ్యవంతుల నొనర్చి తా మైశ్వర్యవంతు లయ్యెదరు. మన దేశమం దిట్లు గాదు. దొరతనమువారు ప్రజల నిమిత్తము క్రొత్త కర్మాలయము లేమియు నిర్మించుట లేదు. అడుగంటిన పురాతనపరిశ్రమల నుద్ధరించుటయు లేదు. సెక్రెటరీ క్రొత్త సెటిల్‌మెంటు వచ్చినప్పుడెల్ల సరియైన నిర్ణయము లేకయె తమ యిచ్ఛానుసారముగా పన్నులను హెచ్చుగ నిర్ణయింతురు. అట్టి సమయములయం దెల్ల ఎంత శిస్తు హెచ్చు చేయుదురో యని ప్రజలు కలవర మొందుచుందురు. మన యధికారవర్గమువారి యభిప్రాయమే కడపటి యభిప్రాయము. ఒక కోర్టుగాని న్యాయవాది గాని ఒక తీర్పు గాని ఏదియు లేదు. మన దేశపు యైశ్వర్యమంతయు నితరదేశముల పాలగుచున్నది. తన దేశమున విధింపఁబడు పన్నంతయు తన దేశమునకే వినియోగపడవలయు నని ప్రతిదేశీయుఁడును కోరుకొనుచుండును. పూర్వము హిందూదేశపాలన మెంత యవ్యక్తముగ నుండినను, ఈ విషయమున మాత్రము కొనియాడఁదగియున్నది. అఫ్‌గన్ మొగలాయి చక్రవర్తులు సైన్యముల కెంతి సొమ్ము హెచ్చించినను అనేక రాజకుటుంబములును లక్షలకొలఁది సిపాయి కుటుంబములును బ్రతుకుచుండెడివి. వారెన్ని గొప్ప భవనములు దేవాలయములు మసీదులు మొదలయినవి కట్టించినను ఆ ద్రవ్యమంతయు మన దేశపు పనివాండ్ర పోషణమునకై వినియోగపడుటయే గాక మన దేశముననే ఖర్చుపడి మన వాణిజ్యపారిశ్రామికములు వృద్ధినందుచుండెడివి. ఇప్పుడో హిందూదేశము ఐరోపాఖండవాసులకు పాఁడియావువంటిది. మన దేశమునఁ గల ధనము ఏదియో యొక రూపమున వారు తమ దేశమునకే గుంజుకొని పోవుచుందురు. హిందూదేశపాలనమందలి యున్నతాధికారము లన్నియు తమవారికే యేర్పఱచుకొని ఏ యితరదేశములు నీయని యధిక వేతనముల నిచ్చుచుందురు. మన యభివృద్ధి కవసరమైన పనులను చేయుచుండ లేదు సరిగదా మీఁదుమిక్కిలి మన వృద్ధి కవసరమైన ఖర్చులను తగ్గించుచుందురు. ఎట్లయిననేమి మన సొమ్మంతయు నితరదేశముల పాలగుటను చూచుచున్నాము.

భారతీయసోదరులారా! చూచితిరా! మన హీనస్థితి? ఇట్టి యప్పుడు భారతీయుఁడ నని చెప్పుకొను నెవని హృదయము చలింపకుండును? మన యార్థికస్థితి యిట్లుండ, ఎట్లు సంపన్నులమై విదేశీయులతో తులదూఁగఁగలము? ఇప్పు డొక్కటే మన యైశ్వర్యసంపాదనమునకు మార్గము! అది స్వారాజ్యసంపాదనమే. ఇదియే మన స్వాతంత్ర్యసంపాదకమగు నైశ్వర్యప్రదాయిని. ఈ సంపాదనమునకు సత్క్రమాందోళనమే యస్త్రము. కావున, ప్రతిభారతీయుఁడును

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ."

అను నార్యోక్తి ననుసరించి స్వారాజ్యసంపాదనకై పాటుపడి భారతీయులు కార్యసాధకు లను యశస్సును పొంద ప్రార్థించుచున్నాను.

యుద్ధచారిత్రము

1917-18-వ ప్రస్థానము

క్రీస్తు శకము పందొమ్మిది వందలపదునేడవ పదునెనిమిదవ సంవత్సరములందు మిత్రమండలి యుద్ధప్రస్థానమునందు కలిగిన వికల్పస్థితికి హేతువైన విపర్యయద్వయాంతర్గతి గల సంశయములను సాకల్యముగ విమర్శించి గ్రహించుటవలన యుద్ధస్థితి మాన్య యుద్ధానంతరము వలె స్పష్టము క్లిష్టమై యుద్ధప్రారంభమైన మొదటి సంవత్సరములకు మిత్రమండలి వశమైన రణోపక్రమణక్రమము తిరిగి శత్రుకోటిహస్తగతమగుటయు, శత్రుభంజనము చేసి విజయయాత్ర కుపక్రమింప దలచిన మిత్రమండలి యవస్థ్యందన ప్రణాళికకు శరణ్యమగుటయు నందువలనను శత్రువు వర్తమానమునందు విజృంభించుటకు గల కారణములను పాఠకులకు వ్యక్తమై యుద్ధప్రణాళిని తెలిసికొనుటకు వీలు కలుగును. ప్రకృతమునందు శత్రువు శీఘ్రముగ విజయమును గాంచ నెంచుటయును, మిత్రమండలి విజయపురస్సరముగ రక్షణతంత్రము నవలంబించి కాలవిలంబనము చేయుచు శత్రుబల ముడిగిన వెనుకను వారిని యుద్ధావసానదశయందు పరాజయులను చేయదలచుటయును 1918-వ సంవత్సరపు రణప్రస్థానమునకు కీలకము. ఆ ప్రస్థానపరిణామము కాలాధీనమై యుండుటవలనను ప్రస్తుతము దానిస్వరూపమును నిరూపించుట దుస్తరము. సామాన్యదశయందు జంతుకోటివలెనే శాస్త్రవంతులై విజయోద్దీప్తులగు రాజవర్గమును ఉన్నతపదాశయములను కాంక్షించుట సహజము. కాని కార్యానుకూలసూగమైన కేవలము ఆశయోద్దీపనమువలన లోకతంత్రమునం దెవరికిని ప్రయోజనము కలుగనేరదు. మిత్రమండలికిని శత్రువర్గమునకు తత్త్వార్థము సమానముగనే వర్తించును. కావున యుద్ధప్రస్థాన విమర్శనమునకు ఉభయవర్గస్థితిగతులను నిర్మలదృష్టితో వీక్షించి అందలి స్వరూపమును గ్రహించుట పాఠకుల కత్యంతావసరము. అట్లు కానిచో నిమ్నోన్నతశిలాపరివేష్టితమైన దుర్గప్రాంతమునందు మార్గాన్వేషణార్థమై తిరిగి తిరిగి మార్గాంతరము గానక తత్ప్రాంతమునందే పరిభ్రమించు అపరిచిత పథికునివలె పాఠకులు యుద్ధవ్యూహమునందు ప్రవేశించి సంగ్రామమునందు జరుగు పిల్లయుద్ధముల ప్రాముఖ్యమునకు వశవర్తులై సంగ్రామదశాపరిణామస్థితిని జూడజాలరు. నిరుపమాన సాధనకలాపభాసితమైన రుష్యా సామ్రాజ్యము రణరంగమునుండి తలువని తలంపుగ నిష్క్రమించి యుండుటవలన సంగ్రామస్థితియందు ఎప్పటికిని గాకపోయిన ప్రస్తుతమునందైనను తీరనివెలితి యేర్పడి మిత్రమండలి యుచ్చదశ తాత్కాలికముగ నష్టమునొంది శత్రుకోటి యదృష్టమునందు నూతనదశోదయమైనట్లు తోపకమానదు. కాని ప్రస్తుతమువంటి ప్రచండసంగ్రామములందు కారణాంతరములచే అకాలజలదోదయమువలె మిత్రమండలి ప్రస్థానమునకు ప్రబలమైన యంతరాయములు ప్రతిఘటించినను వారి సంకల్పమునకు చలనము కలుగదు. రుష్యాయందలి అరాజకోద్యమమును అసహాయస్థితియును మిత్రమండలి దుర్బలస్థితికి తోడ్పడినవి కాని వారిని దుర్బలులనుగ చేయలేదు. శతాబ్దాంతరములనుండి శృంఖలాబద్ధమై యుండిన రుష్యాదేశము లోకవిలయస్థితియం దొకసారి తన బాహుపాశములను విదల్చివేసికొని యుండెను. మొన్న మొన్నటి వఱకును నిరంకుశపాశబద్ధమైన రుష్యాదేశము తద్బంధవిముక్తమైన వెంటనే తన పూర్వబలమును సంపాదించుటకై లోకమునందలి ప్రబోధరాజ్యములపై నిదృష్టిని ప్రసరింప జేసియుండెను. కాని లోకము కాలప్రభావమును వెంటనే గ్రహింపలేక ఆరంభదశయందు తూష్ణీంభావముతో అలసత్వముతో మాఘ్రనట్లుగనే నిరంకుశవినిర్ముక్తమైన రుష్యాదేశము పట్లను దాని పునర్జీవనదశయందును కూడ లోకము సంశయభావమును విసర్జింపక పోవుటవలన ప్రాణప్రతిష్ఠకై పెనగులాడి పెనగులాడి చివరకు రుష్యనుల ప్రయత్నములు వ్యర్థములై "ప్రత్యేకసంధిగ" పరిణమించినది. రుష్యనుల రణవిముఖత్వమును, ఇటలీ దేశమునకు గత శీతకాలమునందు సంప్రాప్తమైన పరాజయమును 1913-వ సంవత్సరమునందలి యుద్ధవ్యూహమును తాఱుమాఱు చేసివేసెను. అందువలనను 1914-వ సంవత్సరపు యుద్ధస్థితికిని, ప్రస్తుతపు స్థితిగతులకును సాదృశ్యము కలిగినది. యుద్ధాదియందు జర్మనుల కుండిన యాధిక్యము మిత్రమండలికి లేదు. యుద్ధమునకు జర్మనులు కృతనిశ్చయులై గత 30 సంవత్సరములనుండియు రహస్యముగను బహిరంగముగను చిత్రప్రయత్నములను చేసియుండుటయు మిత్రమండలి ప్రపంచశాంతిని ఆకాంక్షించి యేమఱిపాటున నుండుటయు దానికి కారణమని పాఠకులు గ్రహింపవలయును. జర్మనులవలె శత్రువుల ప్రకృతిని అపార్థము చేసికొని చిత్తవిభ్రమమునకు వశమై పోయినవారిని మరి యెచ్చటను గాంచుట దుర్లభము. యుద్ధారంభమునకు పూర్వము వారు వేసికొనిన యెత్తులలో నేదియు కొనసాగియుండలేదు. బ్రిటిషు సామ్రాజ్యము యుద్ధమునకు దిగక తటస్థభావమును వహించియుండు నని నమ్మియుండిన జర్మనుల నమ్మకము యథార్థము కాలేదు. మాతృరాజ్యము కష్టదశయం దుండినప్పుడు ఆంగ్లసామ్రాజ్యాంతర్భాగములు తిరుగబడి, ఆంగ్లుల దుర్బలస్థితికి హేతుభూతము లగునని జర్మనులు తలచిరి. కాని జర్మనుల సంకల్పమీపట్లను కార్యకారి గాకను సామ్రాజ్యాంతర్భాగములు ఆంగ్లుల దుర్బలస్థితికి బదులుగ బలహేతువై రణరంగములందు తద్దేశజాలగు సైనికులు శత్రువులకు సైతము విస్మయమును గొల్పుచున్నారు. పరాసులు దీర్ఘకాలము యుద్ధమునందు నిలువగలరా యను సంశయము జర్మనులకు

బాధించుచుండెను. నాటినుండియు కూడ జర్మనుల సంకేతము నిరాధారమై పోయెను. మహేరికా ప్రజలు పక్షపాతులు. జేత్రి మంత్రి మండలిలో యుద్ధము చేయవలసినదని తలచిన జర్మనుల విశ్వాసము అసత్యమైపోయెను. జర్మనులలో రక్తసంబంధము కలిగి తద్దేశమునందు నివసించుచున్న అమెరికా ప్రజలయందు జర్మనుపాలకులు పెట్టినమ్మకమును పెట్టుకొని తా మెన్ని దుర్నయములు చేయుచు వచ్చినను అమెరికా యుద్ధమునకు దిగదని వారు పరిపూర్ణముగ విశ్వసించియుండిరి. సందేశమునకు ప్రతిసందేశములను పంపుటవలన విల్సను మహాశయుడు కాలయాపనము కేవలము విషయ చర్చతో సరిపెట్టుకొని యూరకుండునని యును, ఐరోపా రాజ్యాంగ క్షేత్రము పైపునకు వారిదృష్టి ప్రసరింపదనియును జర్మనులు నమ్మిరి. "మన్రో" తత్త్వమును జర్మనుల మూఢవిశ్వాసమునకు ప్రోత్సాహక మయ్యెను. ఒకవేళ అమెరికావారు ప్రాణము విసిగి, తమవాదను యుద్ధము ప్రకటించినను, వేలకొలది మైళ్లు నీటిమీద ప్రయాణము చేసి, ప్రస్తుతరణోపయుక్తమైన యుద్ధద్రవ్యములను సేనలను ఐరోపా రణరంగములకు పంపి తమ్ము ప్రతిఘటింప వచ్చెదరా యని జర్మనులు సంశయించిరి. అమెరికావారు సర్వసన్నాహములను చేయులోపల శత్రువులను గడతేర్పలేమా యను ధైర్యము జర్మనుల కుండెను. అమెరికాపట్లను జర్మనుల కుదయించియుండిన ధైర్యము భ్రమూజనితమని లోకమునకు వ్యక్తమైనది.

ఆధునిక యుద్ధ స్వరూపము

పూర్వపు యుద్ధములకును ప్రస్తుతపు యుద్ధములకును వ్యత్యయము చాల కలదు. పూర్వము బహిరంగప్రదేశములందు చతురంగబల సమేతములగు సేనలకు యుద్ధములు జరిగి జయమో పరాజయమో శీఘ్రకాలమునందు తేలిపోవుట కవకాశముండియుండెను. రణతంత్రమప్పుడును ప్రకృతమును ఒకటియేయైనను ప్రస్తుతము పూర్వకాలమువలె గాక రణస్వరూపమునందు పూర్తిగ పరివర్తనము కలిగినది. వందలకొలది మైళ్ల ముఖము గల ప్రస్తుతరణరంగమునందు ఒకటి రెండు యుద్ధములతో జయాపజయములు పరిష్కృతములు కావు. పూర్వముకంటెను ఆధునికసేనయందలి వివిధదళముల కవసరము లగు నుపకరణములు వృద్ధియైనవి. ప్రస్తుతము సైనికు లొకయెత్తు; వారి కుపయోగపడు నుపకరణము లొక యెత్తు. ఆధునికయుద్ధస్వరూపముతోబాటు సైనికుల యవసరములును పెరిగిపోయినవి. సైన్యావసరములలో మందుసామగ్రి, భోజనసామగ్రి, సులభమైన గమనాగమనములును ముఖ్యములు. ఆరువేలమందిగల యొక అక్షౌహిణీసేనను ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు కదల్చుటకై 200 రైళ్లవసరమగుచున్నప్పుడు ఆ సేన కుండవలసిన పరికరముల బాహుళ్యమును పాఠకులు సులభముగ గ్రహించుకొనవచ్చును. సేనాముఖమును చేరిన సేనలకు నిరంతరాయముగ రణసామగ్రిని సమయానుకూలముగ నందజేయుటయును సుకరము కాదు. దుర్భేద్యమైన కందకసంరక్షితమును, ఆధునికయుద్ధోపకరణసహితమునగు విశాలసేనాముఖమునందు పోరాడుటకు లక్షలకొలది సేన లవసరము. ప్రస్తుతయుద్ధమునందు సేనలు తమ శిబిరములకు సమీపమునందు గల సేనాముఖమునుండి బహిర్గతమై ముందునకు వెళ్లినకొలదిని వానికి కావలసిన మార్గములు గమనాగమనములకు నిరోధము కలుగుచుండును. శత్రుసేనలు వెనుకకు మరలునప్పుడు తాము త్యజింపవలసిన ప్రదేశమునందలి మార్గములను శిబిరస్థానములను ధ్వంసముచేసి శ్మశానతుల్యముగ నొనరించి వేయును. అట్టి స్థితియందా ప్రాంతము నాక్రమించుకొని ముందునకు మార్గమును చేసికొనవలసిన సేనలకు [illegible] ములకు మితిమేర లుండవు. శత్రువులు ఫిరంగులనుండి యుద్ధము తెఱపి లేక అగ్నివర్షము కురిపించుచుండ [illegible] మైన [illegible] ప్రదేశమునందు సైనికులు ముందునకు పోవుట చాల కష్టము. [illegible] యితులగు సేనల కెప్పుడును [illegible] పదార్థశిబిరములు సమీపము ననే యుండును. తన సేనాముఖము చీలిపోకుండ శత్రువు పూర్వముననుసరించి, రణతంత్రోపయుక్తముగ వెనుకకు మరలుచున్నప్పుడే తన సమీపమునందలి శిబిరముల ప్రయోజనమును సేనలు పొందగలుగును గాని పరాజయమువలన చిందరవందరగ పరుగెత్తుకొని పోవు సేనలుగాని తన శిబిరప్రదేశముల కందుబాటులో నుండక [illegible] రము ముందునకు సాగిపోవు సేనలుగాని వాని ప్రయోజనమును పొందజాలవు. శత్రువున సూచీముఖమునందు ప్రబలసేనతో దాడి వాని సేనను భేదించి తమ కనుకూలమైన [illegible] భేదించిన ప్రదేశమునందు సేనలను మొగ్గరించి పార్శ్వములందలి సేనాదళములను మరలించుకొని విశాలముఖమునందు ముందునకు సాగుటకంటె [illegible] వలకును ప్రస్తుతయుద్ధమునందు ఫలప్రదమగుటలేదు. [illegible] చేయవలసిన సన్నాహములకు ఆ ప్రాంతమునందలి తన సేనాముఖమునకు వెనుకభాగమునందు విశేషముగ రైలుమార్గములను నిర్మింపవలసియుండును. సహస్రముఖముల సేనలు వచ్చి పడుటకనుకూలములగు కాలిదారులను, మందు సామగ్రియు శతఘ్నులను నడపులగ నొకమూలనుండి మరియొక మూలకు చేర్చుట కనుకూలమైన మార్గములను వేయవలసియుండును. యుద్ధమునందలి వ్యూహావసరములను బట్టి క్షణకాలమునందు తలచిన ప్రదేశమునందు సేనలకును, గగనపక్షిగణములకును సంయోగము కలుగుట కత్యవసరమైన సాధనసంపత్తి నంతటికిని కల్పింపవలసి యుండును. సూచీముఖతంత్రమునందు సమయాసమయములు జయమును పరాజయముగను, పరాజయమును జయముగను మార్పగలిగినంత వీలు కలదు. 1915, 1916వ వత్సరములందు జరిగియుండిన రెండు వైప్రెసుయుద్ధములందును జర్మనులు తాత్కాలికముగ ఆంగ్ల సేనాముఖమును భేదింపగలిగినను దానివలనను వారు పూర్తియైనఫలమును పొందలేకపోయి యుండుటవలన ఆంగ్ల సేనాముఖము తిరిగి కమ్ముకొని చివరకు శత్రువులకు పరాజయముగ పరిణమించియుండెను. జర్మనులు గత వసంతకాలమునందు స్వదేశోన్ముఖులై సోముప్రాంతమునందలి కొంత రణరంగమును త్యజించి హిండెనుబర్గు సేనాముఖమును చేరియుండినప్పుడు ఆంగ్ల సేనలు శత్రువును తఱుముకొని లాగ్నికోరు జెల్లికోరుపట్టణములను ప్రథమవేగమునందు వశపఱచుకొని యుండినను మిత్రమండలి మూలబలము సాహాయ్యము


నటు వచ్చుచుండెను. జర్మనులు అక్కడకు మద్దతుగ సేనలను తెచ్చి ప్రతి క్రమముగ నెదురించి యుండినట్లయిన ఆంగ్ల సేన ఆ ప్రదేశములను వదలించి వేయవలసి వచ్చును. అందువలనను పలాయితులగుచున్న జర్మను సేనలకు కొన్ని నేలలంగు వి శేషము ఒత్తిడి కలిగించి తమ్ముట్టులయున వారి సేనాముఖమును భేదించి ప్రాగ్ర జయమును పొందుట కవాంతరములు కలిగియుండెను. ఈ వత్సరము సంగతు లెంగులవు? వర్తమాన ప్రస్థానమునందు జర్మనులు కేంద్రీకృతముగా ఆంగ్ల ముఖము భేదింప కొన్ని కొండ ప్రదేశములనందు ముందుకు వచ్చి ఆంగ్ల పరాసు సేనలను వెనుకకు నిలచినను, ఆ ముఖము మాత్రము మిత్రమండలి వెను కకు వెళ్లిన వెనుక తిరిగి సేనలను వారు తిరుగ కూడదీసికొని జర్మనుల ముట్టడిని సాగనిచ్చి యుండ లేదు. ఫ్లాండర్సునందు జర్మనులు ఆర్మెంటీర్సు ప్రాంతమున గల గొప్ప గిరి సేనను భేదించి మెస్సెలువరకును ముందుకు వచ్చి యున్నను ఆంగ్ల సేనలు తిరిగి కమ్ముకొనియుండుటచే జర్మనుల ప్రస్థానమున కంతటితో నే విరామమును సంప్రాప్తించియుండెను. గత వత్సరమునందు ఆంగ్ల సేనలకు కాంబ్రెయి యుద్ధ నిట్టి స్థితియే సంప్రాప్తించియుండెను. ఒక వేళ సాగిరిముఖమునందు రణరంగమును భేదింపగలిగినను భేద్యమగు సేన వెనుకనుండి మూడు కొని నిలువ గలిగినప్పటికిని, అవసరమైనచో నకలంకించి ముందుకు భేదించుకొని పోయిన సేనలకు తగిన పద్ధతు సమయమునకు లేకపోయినప్పటికిని యుద్ధమునందు శీఘ్రమైన ఫలము కలుగదని పాఠకులు గ్రహించి సాగిరిముఖమునందు సేనలు పనులను నెట్టునట్లు చేయుటకు ఒక సేనను భేదించినప్పుడు ఆ ప్రాంతమును దాటి చాలదూరము పోగ నంత సేనతో ముందునకు సాగి శత్రువు తన సేనలు కూడదీసికొనుటకు ప్రతిబంధకము కలిగింపవలసియుండు ననియు నిర్ధారణము చేసికొన వచ్చును.

మిత్రమండలి రణప్రస్థాన తంత్రము

మేము గత సంచికయందు ఈ సందర్భమునందు సూచించియుండిన రీతిగ అనేక కాల మిత్రావస్థానందు సంగతి యని పింగళ సంవత్సరమునందలి మిత్రమండలి రణతంత్ర మని చెప్పవచ్చును. వివిధప్రాంతములందలి సేనాముఖములందు శత్రుల స్థితి సరసమానముగ నుండనందున ఆయా ప్రాంతముల స్థితిగతుల కనుకూలమైన కాలమునందు శత్రువును ముట్టడించి, ఒక రణరంగమునుండి మరియొక ముఖమునకు సేనలను పంపి, పరాజయము కలుగకుండ తప్పించుకొనుటకు వీలులేకుండ యుద్ధము చేయునట్లొనర్చుట మిత్రమండలి ప్రస్థానతంత్ర మని పాఠకులు గ్రహింపవలసియుందురు. కాని నిజము పని పట్టినప్పుడు మిత్రమండలి సంయోగ ప్రస్థానతంత్రమునకు వికల్పము కలిగియుండెను. రుష్యారాజ్యమునందు విప్లవోద్యమము బయలుదేరి రానురాను అంతః కలహములు వృద్ధియై సైనికులయందలి రణశిక్షణము సన్నగిలి యోధ లక్షణములు మఱుగుపడి పోయి యుండుటవలన మిత్రమండలి సంయోగ ప్రస్థానభారమంతయు ఆంగ్ల పరాసు ఇటలీ సేనలు భరింప వలసివచ్చి రుష్యారంగమునుండి శత్రువు తన సేనలను మరల్చి ముట్టడి జరుగుచు వచ్చిన రంగములందలి తన సైనికులకు మద్దతుగ క్రొత్త సైనికులను పంపుటకు వీలు కలిగియుండెను. జర్మనులు ఆంగ్ల పరాసు ముఖమునందును ఆస్ట్రియావారు ఇటలీ ముఖమునందును సేనలను కేంద్రీకరణము చేయుటకు వీలు ఏర్పడియుండెను. అందలి ఫలితము ఆ సంవత్సరమునందలి ప్రస్థానపరంపరలందు వ్యక్తమయియే యుండెను. శత్రువునకు పరాజయము కలుగునట్లు రణరంగమునందును మిత్రమండలి వాని సేనాముఖమును భేదింప లేకపోయి యుండెను. అందువలనను పింగళ సంవత్సరమునందు మిత్రమండలి జరిపియుండిన యుద్ధప్రస్థానము ఫలవిరహిత మని యెంచుటకు వీలు లేదు. ప్రస్తుతపు మహాసంగ్రామమునందు శత్రుబలము తఱిగినగాని యెవరికిని విజయము కలుగుట దుర్లభము. శత్రుబల మఱుగుటకు 1917 వ సంవత్సరమునందలి మిత్రమండలి ప్రస్థానములు సంపూర్ణముగ తోడ్పడుచు వచ్చియుండెను. మేము ఫ్లాండర్సుయుద్ధములను పశ్చిమరంగమునందలి యుద్ధప్రస్థానమును తెలియజేసినప్పుడు విమర్శింతుము. అందలి ఫలితాఫలితముల నక్కడ పేర్కొనుట సమయోచితముగ నుండదు గావున వాని నిచట నుదాహరింపక వానివలన శత్రుబలము క్షీణించినదని మాత్రము టూకీగ తెలిపితిమి. నిరుటి వసంతకాలము నందు రుష్యా సేనలందు నిరుత్సాహము ఉదయించి క్రమక్రమముగ రణవిముఖతాభావము క్రిందను అది ప్రత్యేక సంధిగను పరిణమించినది. శరత్కాలమునందు ఇటలీకి కలిగిన పరాజయము తోడ్పడుటవలన శత్రువునకు 1917-వ సంవత్సరారంభమునందుండిన శతఘ్ని దుర్బలత్వమును, సైన్య దుర్బలత్వమును క్రమక్రమముగ తగ్గి వర్తమానమునందు నిలద్రొక్కుకొని విజృంభించుటకు వీలేర్పడినది.

పటమునందలి రంగము


పశ్చిమమునందలి సేనాముఖము ఉత్తర సముద్రము మొదలు స్విజర్లండు వఱకును రమారమి 450 మైలులు వ్యాపించి యున్నది. సముద్రతీరము నందలి న్యూపోర్టు, ఆస్టెండు రేవుపట్టణముల మధ్య నొక ప్రదేశము నుండి, సేనాముఖము ప్రారంభమై డిక్సుమూడు, ఆర్మెంట్రీసు, బెతూను, లెన్సు, అర్రాసు, అల్బర్టుమాంటిడిడరు మీదుగ కొంచె మించుమించు సమరేఖగ వచ్చి అక్కడ నుండి, పశ్చిమముఖముగ నాయనుకు వ్యాప్తమై రీమ్సు వర్డనుల వఱకును మఱల తిరిగి పశ్చిమ దక్షిణముఖముగ సెయింటుమిహేలును సమీపించి, అక్కడనుండి ధనురాకారముగ నడచి స్విజర్లాండు సరిహద్దును చేరుచున్నది. యుద్ధప్రస్థానమును సులభముగ గ్రహించు నిమిత్తము న్యూపోర్టు మొదలు లోను వఱకును గల ముఖమును ఉత్తరఖండ మని వ్యవహరించెదము. న్యూపోర్టు నుండి లెన్సువఱకును గల ప్రదేశమునకు వైప్రెసురంగ మనియు, అర్రాసు మొదలు లోనువఱకును గల ప్రదేశమును సోమముఖ మనియు నందు రెండు భాగములు. వైప్రెసు ముఖమున లంబర్టుజీ; సెయింటు బార్జిను, డిక్సుమూడు, అడ్మాకెపిలు, న్యూకాపిలు, పోలుకాపిలు, పాషెండేలు, బ్రోస్సెయిను, జిల్బెకు, హలోబ్బెకు, కెమ్మెలు, వైటులాలు, మెసైనను, మెర్విలు, గివెన్షి, లాబాసి, లెన్సువఱకును; లెన్సు, అర్రాసు, బీమంటు, అల్బర్టు, రాయి, మాంటిడిడేరు, నోయను, లోనవఱకును సోమరంగము వ్యాప్తము. దిగువను ముద్రించియుండిన పటమునందు ఈ ఉత్తరఖండము దృగ్గోచరము.



ఉత్తరఖండము

లాసు మొదలుకొని సయింటు మిహీలువఱకును వ్యాప్తిచె
యుండిన సిసారంగమునకు మనము మధ్యమఖండమనియును, అక్క
డినుండి స్విజర్లండువఱకును గల సేనాముఖమునకు పూర్వఖండమని నా
యము వ్యవహరించుకొనవచ్చును. ఉత్తర మధ్యమఖండములకంటె
పూర్వఖండము పర్వతమయము, దుర్గమ వనస్థలము. పూర్వఖండము
నందలి సేనాముఖము బాహాట్యమగ పరాస, జర్మనుదేశముల సరిహద్దు
ప్రదేశము నాశ్రయించుకొనియున్నది. బెల్జియము స్విట్జలండు దేశ
ముల మధ్యను ఫ్రాన్సు జర్మనుదేశములకుండిన సరిహద్దు ప్రదేశ మంత
యు శత్రువులకు దుర్భేద్యమై దుర్గ పంక్తులచే నలరారుచున్నది.
తత్కారణముచే నాప్రాంతము యుద్ధమునందు వ్యూహరచనకు
యోగ్యము కాదు; విశాలముఖమునందు సేనలు నుల్లంఘించుకొని ముందు
నకు వెళ్లుటకును వీలులేదు. 1917-18 వ ప్రస్థానమునందు యుద్ధ
ము త్తరఖండమునకే నికేవలము వ్యాప్తమైయుండుటవలన దాని కట్టి
పూర్వమధ్యమ ఖండములతో నంత నిమిత్తము లేదు. మధ్యమోత్తరఖండ
ములకుండిన సంబంధమే మిత్రమండలప్రవృత్తిని, శత్రుకోటిప్రవృత్తిని
యుద్ధమునం దుత్తరఖండము వైపునకు విశేషముగ త్రిప్పించినది. మ
ఆప్రాంతము ప్రబలసంగ్రామమున కాకరమై యున్నది. మధ్యమో
త్తరఖండముల సంబంధమును గ్రహించుటవలన పాఠకుల కాప్రాంత
ములందు జరుగుచువచ్చుచున్న ప్రస్థానప్రాముఖ్యము వ్యక్తమగును.
మధ్యమోత్తరఖండము సర్పాకృతిని బోలియున్నది. అందుత్తరఖండ
ము సర్పపు శిరోభాగమువలెను, మధ్యమఖండ మధోభాగమువలె
నున్నది. సర్పపుపడగవలె నున్న ఉత్తరభాగమును శత్రువులు భేదించి
ముందునకు పోవుటవలనను మధ్యమఖండమునందలి సేనాముఖము
రక్షణయోగ్యము గాక సేనలు చిందఱవందఱలై వెనుకకు మరలిపో
వలసియుండును. పామును తలమీద కొట్టినప్పుడు దానితోక చుట్టు
కొనిపోవును. అట్లే ఉత్తరప్రాంతమునందలి సేనల నోడించినయెడల
మధ్యమఖండమునందలి సేనలను చాపచుట్టవలె చుట్టి పాఱవేయుటకు
సులు వేర్పడును. రణరంగమునందలి యుత్తర మధ్యమ ఖండముల
సంయోగస్థానమునందలి ముఖము మాంటిడిడెరు మొదలు లోనువఱకును
వ్యాప్తమైయున్నది. ఆసంయోగస్థానమునందు వలననే గతిసత్వ
రమును, ప్రకృతమును భీకరయుద్ధము జరుగుచు రణరంగమంతయు
రక్తప్లావిత మగుచున్నది. మధ్యమోత్తరఖండముల సంయోగస్థానము
నందు మరియొక ప్రాముఖ్యము కలదు. ఆప్రాంతమునందే ఆంగ్లఫ్రాన్సు
సేనల సంయోగస్థానమును కలదు. అక్కడ సేనాముఖమును శత్రు
వులు భేదించుటవలన ఉభయసేనల కలియికను చెడగొట్టి వానిని
వేఱుపఱచి ప్రత్యేకప్రాంతములందు వానిని సంహరించుటకు వీలు కలు
గును. జర్మను లీ తంత్రమును పురస్సరించుకొనియే వర్తమానవసంత
కాలమునందు సెయింటు క్వెంటనుముఖమునందు దవస్కందనమును
ప్రారంభించిరని 1918 వ సంవత్సరపు జర్మను ప్రస్థానమును దిలకించి
నప్పుడు సులభముగ గోచరింపగలదు. ఆప్రస్థానతంత్రమును స్థలాంత
రమునందు వివరించెదము. యుద్ధపటమును దిలకించువారలకు మధ్య
మోత్తరఖండముల సంయోగముఖము సూచీముఖమువలె నుండి
వ్యూహతంత్రమున కనుకూలయోగ్యంబై యున్నదని వ్యక్తమగును.

THE HISTORIC ENTRY OF THE BRITISH FORCES INTO BAGDAD ON MARCH 11 1917



బ్రిటిషు సేనలు బాగ్దాదుపురము ప్రవేశించుట

NON-COMMISSIONED OFFICERS OF THE I. D. F.



హిందూదేశ రక్షకసైన్యమునందలి
నేటివ్ క ...ములు చేసిన యుద్యోగులు

A FIGHT FOR GERMAN GUNS NEAR ST. QUENTIN




సంగ్రామ స్థితి

1916 [illegible] సంవత్సరమందు [illegible] మిత్రమండలి [illegible] సంగతులం[illegible] [illegible] మిత్రమండలి [illegible] శత్రువులకు తెలియుచు వచ్చినవి. [illegible] మిత్రమండలి [illegible] గాని శత్రువునకు పరాజయము [illegible] కలిగి యుండలేదు. [illegible] సంవత్సరమునందు సేనలకు [illegible] కలుగుచు వచ్చెను. [illegible] మును [illegible] యుద్ధరంగమునందు జర్మను సేనలకు నిలువ [illegible] జర్మను లక్కడనుండి తమ సేనలను నడిపించు [illegible] మును [illegible] బయలు పడెను. గలీషియా, [illegible] రష్యను సేనలు జర్మనులను బాధించెను. కాకసస్, [illegible] ప్రాంతములందు [illegible] ఆస్ట్రియను సేనలను పరా[illegible] 1916 వ సంవత్సరాంతమునందు శత్రుసేనలకు గణము [illegible]; మిత్రమండలి సేనలందు [illegible] 1917 వ సంవత్సరారంభము [illegible] జర్మనులు గ్రహించుటయుగనే వారు పడమటి రంగమునందు తమ శత్రువుల [illegible]క్యము [illegible] అని నిర్ణయింప వచ్చెను. ఈ [illegible]మునందు మిత్రమండలి యాధిక్యమును జర్మను[illegible] యుండెనని [illegible] వారు [illegible]నుండి తప్పించుకొని [illegible] సైన్యమును [illegible] [illegible] పట్టును? శత్రువు వెనుకకు పోయినప్పుడు [illegible] చేసియుండెనని గతసంచికయందు వ్రాసియుంటిమి. [illegible] ప్రాంతమునుండి, ఆధునిక సేనలు ముందునకు [illegible] సమాగమన ప్రాముఖ్య[illegible] సంచికయందు తెలిపియుంటిమి. అట్టి ప్రాంతమునందలి [illegible] కలుగు ప్రతిబంధకములను [illegible] అధికారులు ప్రకటించు యుద్ధకథనము [illegible] 1916-వ ప్రస్థానముకలన [illegible] సైన్యములు దుర్బలమైనదని నిస్సందేహముగ నుడువ వచ్చెను. [illegible] 1917-వ వసంతకాలపు ప్రస్థానమునకు [illegible] ఆ దుర్బలస్థానములను త్యజించి, తాము త్యజింపవలసివచ్చిన ప్రాంతమునందలి సమాగమనసాధనములను విధ్వంసము చేసి, [illegible] ప్రదేశముల నాక్రమించుకొనిరి. వారు తమ [illegible] లను [illegible] స్థానములందు నిలకొల్పుకొని యుండిరి. శత్రుసేన [illegible] నిలువజాలక పలాయనము కావలసిన దశ [illegible] ముందే జర్మనులు తమ దుర్బలస్థితిని గ్రహించి తాము [illegible] నాక్రమింపదలచిన ప్రదేశమునందు రక్షణయోగ్యమైన దుర్గముల నిర్మించుకొని, 1917-వ వత్సరపు ప్రథమపాదమునందు [illegible] తమ సేనలను వెనుకకు మరలించుకొనిరి. శత్రువు తలంపని తలంపుగ [illegible] మరలించుటవలన మిత్రమండలి పూర్వ[illegible] సమాగమనమును విలంబనము మేర్పడినది. శత్రుసేనలు పూర్వవ్యూహ మందుండిన స్థానములందుండి రక్షణ చేకొనలేకపోయినను గాని పరాజయముచే వెనుక చెదరి యుండలేదు. సమయము మనకాలమున నుండినచో అవ స్కందనమును ప్రారంభింపగల శక్తి వారియం దుండెను. శత్రువదళము లందలి పరాత్రి ఆర్విక సేనలు పూర్వవ్యూహముకంటె బలియమైన స్థానముల నాక్రమించుకొనియుండెను. జర్మనులు తమ కనుకూలమైన ప్రదేశ మును చేసికొనుటలో మిత్రమండలి తమ యానుకూల్య ప్రాతికూల్యము లెట్లుండినను జర్మనులు నిర్ణయించిన స్థానమునందు యుద్ధము చేయ వలసివచ్చెను. అందువలనను శత్రువు తంత్రజాలమును సుఖముగ పటుచుట కును సందేహపక్షము తన యెత్తుల నన్నిటిని ప్రకాశము చేయుటకును వీలు కలిగినది. శత్రువు తన శిబిరములకు చేరువయం దుండుటవలన దుర్గసదృశము లగు స్థానములను రక్షించుకొనుటకు వీ లేర్పడినది. శత్రువు ధ్వంసము చేసి త్యజించిన స్థానమునందు ముందునకు పోవలసిన మిత్రమండలి సైనికులు తమ పూర్వపు రక్షణస్థానములకు దూరమున నుండిరి. 1917-వ సంవత్సరపు వసంతకాలమునందు మిత్రమండలి అవ స్కందనము ప్రారంభ మగునప్పటికి పశ్చిమరంగమునం దుండిన సంగతుల నింతకుముందు టూకీగ కొంతవఱకు వివరించితిమి. ఇంత వఱకును ఉదహరించి యుండిన సంగతులను బట్టి సంగ్రామకథన మును పాఠకులు గ్రహించుటకు వీలు కలిగి యుండుటచే దాని నుపక్రమించెదము.

ప్రస్థాన ప్రణాళి

1916 వ సంవత్సరము నవంబరు మాసమునందు మిత్రమండలి గణతంత్రజ్ఞులు పరాసుల ప్రధానసైనికశిబిరమునందు గూడి 1917 వ సంవత్సరపు యుద్ధప్రస్థానమును సూచించిరి. తత్ఫలితముగ ఆంగ్లులు వసంతకాల ప్రారంభమునందు అర్రాసు ముఖము నందును (సోమరంగము) పరాసులు ఎయిను నదీతటమునందును శత్రువులను దాకి అందు విజయము కలుగనియెడలను ఆంగ్లుల బలము నంతను ప్లాండర్సు ముఖమునందు వినియోగించుటకును వారు నిర్ణ యించుకొనిరి. ఆంగ్లపరాసులు పడమటి రంగమునందు అవస్కందన మును ప్రారంభించినప్పుడు శత్రువు తదితరరంగములందలి సేనలను మరల్చి పడమటి రంగమునకు తిసికొనివచ్చుటకు వీలు లేకుండునట్లు వారును తత్కాలమునందు శత్రువును యెదిరించునట్లు స్థిరపరచిరి. యుద్ధము కేవలమును పడమటి రంగమునకు పరిమితించినంతవరకును ఆంగ్లులు లెన్సు పట్టణమునకు దక్షిణభాగమునందు గల అర్రాసు ముఖమునందు శత్రువును దాకి అక్కడి యున్నతప్రదేశమును వశ పరచుకొని అక్కడినుండి, శత్రువు తన మూలబలమును లెన్సు ఉత్తర భాగమునకు తీసికొనివచ్చుట కవకాశము కలుగకమునుపు వెంటనే ప్లాండర్సునందు తీవ్రమైన యవస్కందనమును ప్రారంభించుటకు ఆంగ్లసేనాని నిర్ణయించుకొనియుండెను. కాని పడమటి రంగమునందు మిత్రమండలి నిర్ణయించుకొనిన ప్రస్థానతంత్రమునకు విఘ్నము కలిగి యుండెను. అందువలనను వారు నూతనముగ కొన్ని యేర్పాటులను

[illegible] వచ్చెను. ఇత్రమండలి వసంతప్రస్థాన పన్నాహము [illegible] కాలమునందు అర్రాసు, సిసాన్సు ముఖము [illegible] శత్రువు [illegible] మొగలుముఖము నెట్టి నూతనస్థానముల [illegible] చుకొనెను. ఆంగ్ల [illegible] ని ముట్టడించుటకు నిశ్చయించుకొని [illegible] స్థానము శత్రువు స్వాధీనించిన ప్రదేశము [illegible] కవలన [illegible] కలిగిన స్థితిగతుల ననుసరించి యతడు [illegible] సైనిక బలమునకు సులభము [illegible] యేర్పాటులను [illegible] చుకొనెను.



అర్రాసు ముఖము

పడమటి రంగమునందు తాము అవస్కందనమును ప్రారంభించుటకు యేర్పరచుకొనిన తరుణమునకు ముందుగనే ఏప్రిల్ 9 వ తేదిని ఆంగ్లులు అవస్కందనమును ప్రారంభించిరి. కాని ఆంగ్లులకు తమ యవస్కందనము ప్రారంభమైనప్పటినుండియు వర్ష ప్రతిబంధము కలిగియుండెను. ఏప్రిల్ 9 వ తేది వరకును యెండకాయుచు వచ్చి ఆనాటి ప్రాతఃకాలమునందు వర్షము ప్రారంభమై సాయంకాలమునకు కాలమానము పూర్తిగ మారిపోయినది. పిమ్మట కొంత కాలమువరకును మంచు పడుచుండెను; [illegible] హోరుమని గాలి వీచుచుండెను. [illegible] మునకు ప్రతిబంధకము [illegible] యుండెను. అవస్కందనము [illegible] దినములకు ఆంగ్లులకు [illegible] గమనములు దీర్ఘమై వారికి [illegible] కష్టము కలుగుటయు, [illegible] వలసిన [illegible] జరిగి, శత్రువు [illegible] వారు ప్రతిక్రియ చేయుటకు మార్గము [illegible] 20 మైళ్ల ముఖమునందు 6 మైళ్లు [illegible] ముఖమునం దవస్కందనమును ప్రారంభి[illegible] తటమునందు ఆంగ్లులు వశపరచుకొన[illegible] తల స్వాధీనమయ్యెను. ఏప్రిల్ 9 వ తేదిని [illegible] అర్రాసు యుద్ధము [illegible] లకు సాహాయ్యకారిగ [illegible] జూను నెలయందు చాల [illegible] వచ్చిరి. అర్రాసు యుద్ధఫలితముగ ఆంగ్లులకు 60 [illegible] ప్రదేశము స్వాధీనమైనది: 20 వేల [illegible] దొరకిరి; చిల్లర యుద్ధద్రవ్యములమాట [illegible] 257 [illegible] వశమైనవి. వానియందు 98 పెద్ద [illegible] లకు స్వాధీన మగుట వలనను వారి సేనాపతు[illegible]

ఫరాసుల అవస్కందనము

అర్రాసుయుద్ధము ప్రారంభమైన వారములోనములకు [illegible] సులు ఎయినుతటమునందును షాంపేనునందును అవస్కందనము గావ క్రమించి యుండిరి. కొంచె మించుమించుగ [illegible] కాలమునందు ఆంగ్ల ఫరాసు లిద్దరు నవస్కందనము ప్రారంభించుట [illegible] ఆంగ్లముఖమునుండి సైనికులను ఫరాసురంగమునకు [illegible] వీలు లేకుండెను. కాని ఫరాసుల కక్కడ [illegible] విరోధమును కలిగించుచు వచ్చిరి. నెలల తరబడి ప్రబలయుద్ధము [illegible] గినగాని శత్రుసేనలబలము తరిగి ఆంగ్లఫరాసుల [illegible] తముగ సాగిరాదని వ్యక్తమైనది. మే 5 వ తేదిని ఫరాసులు [illegible] డే-మె యందు శత్రువులను తెలపడియుండిరి. [illegible] దంతటితో వసంతకాలపు యుద్ధప్రస్థానము ముగిసియుండెను. ఫరాసుల యవస్కందనములో యుద్ధప్రస్థానమునందు [illegible] నని తలచినవ్యవస్థ ఫలప్రదమై యుండలేదు. కాని [illegible] ప్రస్థాన [illegible] పరలవలన కలిగిన ప్రయోజనములనుబట్టి [illegible] ధైర్యమును, బలము నుదయించుటకు నవకాశము కలిగినది.

ఫ్లాండర్సు యుద్ధము

ఉత్తరఖండమునందలి దక్షిణభాగమునందు ఆంగ్లఫరాసుల అవస్కందనము జరుగుచుండిన కాలమునందే ఫ్లాండర్సు యుద్ధమున

వంతపరాక్రమము గలిగియుండెను. ఫ్లాండర్సునందవస్కందనమును జరుగుటకు ముందు మెసీన్సు వెస్టుషీటు గుట్టయు తత్ప్రాంత ప్రదేశమును ఆంగ్లుల పక్షమై నానా యుద్ధప్రణాళికలనుకూలము కాగు. మెస్సీను వస్టహుయిగ్స్ ఆర్మెంటీర్సు, వైప్రెసుపట్టణములకు మధ్యనుకలవు. వెస్టుషీటు, మెసీన్సు ప్రాంతములు శత్రువులవశమునందుండుటవలన వారు యుద్ధస్థలప దేశమునందుండి వైప్రెసుపట్టణమును వైప్రెసు ప్రక్కనుండలి ఆంగ్లసైనికపంక్తులను శతఘ్నులతో కొట్టుటకు వీలు కలిగి అక్కడి సంస్థానదుర్భరమైయుండెను. శత్రువు ఆ ప్రాంతపుగుట్టలను దుర్గములగా బలపరచుకొని రెండుసంవత్సరములనుండియు తన శక్తి యంతయు అక్కడ వినియోగించి తన సేనాముఖమునందు వానిని బురుజులుగా నుపయోగించుకొనుచుండెను. ఆ గుట్టలకు రెండున్నర మైళ్ళ దూరమునందుగల మెస్సీనా వరకు ప్రాంతమును పట్టుకొనుటకు ఆంగ్లులు జూను 7 వ తేదిని 9 మైళ్ళ పొడవునందు శత్రువును ముట్టడించిరి. ఒకదినములోపలనే ఆంగ్లసైనికులా ప్రాంతమును వశపరచుకొని 7200 మంది జర్మను సైనికులను బందీలుగ పట్టుకొనిరి; 70 ఫిరంగులును సైనికులకు స్వాధీనమాయెను. వైప్రెసుపట్టణమునకు తూర్పుభాగమునందును, ఉత్తరభాగమునందును ఆంగ్లేయులు ప్రారంభింపదలచిన యవస్కందనమునకు మెస్సీను యుద్ధము ప్రాతిపదికమైనది. వైప్రెసుపట్టణమునకు దక్షిణమునందున లీసునది మొదలు స్టీనుస్ట్రీటు గ్రామమువరకును గల 15 మైళ్ళ పొడవునందు ఆంగ్లులు ముట్టడించి, అందు ముఖ్యముగ రోల్లరు - జాండవూరు మార్గము మొదలు బోసంగి వరకును గల 7½ మైళ్ళ ప్రాంతమునందు శత్రువును బాదవలయునని సంకల్పించి యుండిరి. ఫ్లాండర్సు యుద్ధము జూలై 31 వ తేదిని ప్రారంభమై నవంబరు మాసాంతమువరకును జరిగినది. ఈ దినమునందు ఆంగ్లసైనికులు జర్మనుల ప్రథమరక్షణపంక్తిని వశపరచుకొనిరి. ఫ్లాండర్సు యుద్ధమునందు జర్మనులకు గలిగిన నష్టము [illegible] యుద్ధమునందు వారికి కలిగిన నష్టముకంటె అధికము. అంతవరకును జర్మనుల స్వాధీనమునందుండిన విస్తీర్ణప్రదేశమును ఆంగ్లసైనికులు వశపరచుకొనగలిగిరి. కాని పరిస్థితులనుకూలముగ నుండక వర్షము కురియుటవలన జలమయమైన నిమ్నప్రాంతమునందు దుర్గము లేర్పరచుకొనవలసి వచ్చియుండెను. ఆ సున్నపు నేలయందు ఫిరంగిగుండ్లు పడి, పెద్దపెద్ద గోతులు పడి, యవి జలముతో నిండిపోయి యుండెను. నేలయంతయు జలమయమై పోయియుండుటచేత గుండ్లు పడి మార్గము నిర్మించుటకు వీలు లేకుండెను. అట్టి యవాంతరముల చే ఆగష్టుమాసమునందు యుద్ధమునందు విలంబన మేర్పడి, శత్రుమిత్రమండలి అవస్కందనమునందలి ప్రగ్రావ వేగమువలన కలిగిన భంగపాటునుండి తప్పించుకొని, సైనికులను బలపరచుకొనుటకు వీలు యేర్పడియుండెను. ఆగష్టుమాస మధ్యమునందు యుద్ధమునందు ప్రతిపక్షుల వ్యూహము, శత్రువు నూతన రక్షణతంత్రము నవలంబించి యుండెనని వ్యక్తమైనది. మామూలుగ ప్రథమ సైనికశ్రేణియందు చాలమంది సైనికులనుంచి, శత్రువును ఎదిరించుట జర్మనుల యాచారమై యుండెను. సోము యుద్ధారంభమునుండియు నాఘనికి యుద్ధములందు, అవస్కందనతంత్రమునందు కంటె రక్షణతంత్రమునందే సైనికుల కెక్కువనష్టము కలుగునను సిద్ధాంత మేర్పడినది. జర్మను సైనికు లెంతటి బలీయమైన స్థానముల నాక్రమించుకొనియున్నను మిత్రమండలి తాకిడికి వారు నిలువజాలరని సోము యుద్ధమువలన తేలినది. అట్టిది ప్రథమ సైనిక శ్రేణియందు ఎక్కువ సైనికులనుంచి నష్టపోవుటకు జర్మను లెందుకొప్పుకొందురు! కావున వారు ప్రథమ శ్రేణియందు అల్పసైనికులను మాత్రము శత్రువు ముట్టడిని చీకాకుపరచుటకునుంచి, వెనుకటి సైనిక పంక్తులందు మిగిలినంత సైనికులను నిలువబెట్టి యదను వచ్చినప్పుడు శత్రువుమీదను ప్రయోగించి తమ సేనాముఖమును రక్షించుకొను నూతన తంత్రము నవలంబించిరి. వైప్రెసునకు తూర్పుభాగమునందు ఆంగ్లు లవలంబించిన యవస్కందనమునందు జర్మనులీ రక్షణతంత్రమువలనను మిత్రమండలి పురోగమనమును కొంతవరకు నాపగలిగినను వారు అవస్కందనము నందు త్యజించిన స్థానములను పట్టుకొనలేక పోవుచు వచ్చిరి. జర్మనుల నూతన రక్షణతంత్రము కాలక్రమమున ఫలప్రదమై యుండక పోవుటవలన వారు 1917 వ సంవత్సరాంతమునందు దానిని విసర్జించిరని చెప్పవచ్చును. సెప్టెంబరు మాసాంతమునందు యుద్ధము తిరిగి ప్రారంభమై నవంబరు 10-వ తేదివరకును జరిగి, పాసెండేలు, గౌడ్బెర్గులు ఆంగ్లులకు స్వాధీనమైనవి. ఫ్లాండర్సు అవస్కందనము మూడున్నర మాసములు జరిగి 24065 మంది సైనికులు బందీలుగ ఆంగ్లేయుల వశమైరి. 74 శతఘ్నులును, 941 మర ఫిరంగులును, 138 పొట్టి ఫిరంగులునుకూడ ఆంగ్లుల వశమై యుండెను. 1917 - వ సంవత్సరమునందు ఏప్రిలు 9 మొదలు ఫ్లాండర్సు యుద్ధానంతరము వరకును మొత్తము మీదను 57,976 మంది సైనికులు విజేతలకు బందీలుగ దొరికిరి. వారియందు 1290 మంది సైనికోద్యోగులు గలరు. 1916 వ సంవత్సరము నవంబరు మాసమునందు మిత్రమండలి సేనాధ్యక్షులు సమావేశమై నిర్ణయించుకొనియుండిన ప్రధాన ప్రణాళికని 1917 వ సంవత్సరమునందు నిజముగ యుద్ధమునందు సంభవమైన వ్యవస్థకును చాల వ్యత్యస్తము కలిగియుండెను. వారక్కడ తీర్మానించియుండిన యేకకాల సంయుక్తావస్కందనము పని పట్టినప్పుడు సిద్ధించి యుండలేదు. రుష్యాసేనలు వసంతోదయముతో విజృంభించి శత్రువును భంజింప గలిగినను చివరకు తలువని తలంపుగ సేనలు నిరుత్సాహము చెంది అవి మిత్రమండలికి చేయవలసిన సాహాయ్యమును చేయలేక పోయినను, శత్రువు తన సేనల నక్కడనుండి, మరలించుటకైనను ప్రతిబంధకము కలిగింప లేకపోయినవి. ఇటలీ దేశము అవస్కందనమునకు సిద్ధముగాక పూర్వమే ఆంగ్ల ఫరాసు సేనలు పశ్చిమ రంగమునందవస్కందనము ప్రారంభింపవలసి వచ్చెను. తరువాత మిత్రమండలి శత్రువును భంజింపగలిగినను, దురదృష్టముచే ఇటలీ వారికి శత్రువులవలన శీతకాలమునందు విశేషమైన యిబ్బందికలిగి, తాము పశ్చిమ రంగమునందు ప్రారంభించిన యవస్కందనము పూర్తిగాకమునుపే వారు తమ రంగమునుండి, కొంతసేనను మరల్చి ఇటలీవారికి సహాయముగ పంపవలసి వచ్చినది. అట్టి యనివార్యమైన యసందర్భములవలన ఆంగ్ల ఫరాసులు తలచినదానికంటె విశేషభారమును వారు మోయవలసి

వచ్చెను. శత్రువు నా కారణములవలన మిత్రమండలి ప్రస్థానములకు తాత్కాలికముగ నైనను ప్రతిక్రియ చేయగలిగి, పరాజయము నుండి తప్పించుకొని యుండెను.

కాంబ్రెయి యుద్ధము

ఆంగ్లపరాసులు ఫ్లాండర్సు, అర్రాసు, షాంపేను ప్రాంతములందును, ఎయిను తటమునందును శత్రువును ముట్టడించుటచే సేనారంగమునందలి తదితరముఖములను బలహీన పరచి, శత్రువు ఆంగ్ల పరాసులను ప్రతిఘటించుటకై యా ప్రాంతములయందు తన సేనలను కేంద్రీకరణము చేసియుండెను. తత్కారణముగ ఆంగ్లులు దుర్బలమైన శత్రుముఖమును ముట్టడించుటకు సంకల్పించి కేంబ్రెయి ముఖమును తమ ప్రస్థానరంగముగ నిర్ణయించి నవంబరు మాసాంతమునందు యెదిరించిరి. ముట్టడి జరుగునని శత్రువునకు తెలియకుండ రహస్యముగ యుద్ధమును ప్రారంభించవలయు నని ఆంగ్లసేనాని ముఖ్యోద్దేశమై యుండెను. ముట్టడికి ముందుగ శతఘ్నులనుండి ఆంగ్లు లగ్నివర్షమును కురిపించియుండలేదు. ఆంగ్లులు నూతనముగ నిర్మించియుండిన "టాంకు" లని వ్యవహరించుచున్న యుద్ధోపకరణములవలన శత్రుకంటకములను సంరక్షించుచుండిన ఇనుపతీగలను నరికివేసినపిమ్మట శతఘ్నులనుండి యగ్నివర్షమును కురిపించి పదాతిసేనలు ముందునకు పోయిన యనంతరము ఆశ్వికులు వారికి మద్దతుగ వెళ్లినట్లు వా రేర్పరచిరి. ఆంగ్లసేనాని సంకల్పించిన ప్రస్థానతంత్రమంతయు సరిగనే జరిగియుండెను. గోనెలు తూర్పుభాగము మొదలు నార్థు కాలువవరకును గల 6 మైళ్ల ముఖమునందు నవంబరు 20 తేదిని ఆంగ్లులు జర్మనులను ముట్టడించి ఆ నాటి సాయంకాలమునకు జర్మను లొకటివెనుకను నొకటి మూడువరుసలుగ కట్టియుండిన కందకావళులను విశాలమైన ముఖమునందు భేదించి 4½ మైళ్లు ముందునకు వెళ్ళిరి. 21 వ తేదిని ఆంగ్ల సేనలు ఫ్లెసుక్వీరు, లీ-కీ-డీ-విగ్నీ, అన్నాగ్రామములను పట్టుకొని ముట్టడి ప్రారంభించియుండిన ముఖమునం దంతటను ముందునకు వెళ్లినవి. కాని అప్పటికే జర్మను సేనల నిరోధము బలపడుచుండెను. ఆంగ్లులు పట్టుకొనిన ప్రదేశముల ప్రయోజనము బౌర్లను వనమును, పట్టణమును వశపరచుకొనుటవలన వృద్ధి కాగలదు. అవి శత్రువశమునందే కలవు. వానిని స్వాధీనము చేసికొనుటకే చివరకు ఆంగ్లసేనాని నిశ్చయించియుండెను. ఇటలీరంగమునందలి విషమదశయు శత్రువు వెనుకకుమరలుటకు సంకల్పించిన ట్లగపించుటయు ఆంగ్లసేనాని నిశ్చయమును మఱింత బలపరచియుండెను. అప్పు డాంగ్ల సేనలు మహాపరాక్రమముతో బౌర్లను వనమును పట్టణమును ముట్టడించి యెడతెగకుండ నైదుదినములు యుద్ధముచేసి బౌర్లనుపర్వతముమీది యొక బలీయమైనస్థానము నాక్రమించుకొనగలిగినను ఆ ప్రాంతపు సంరక్షణమునకు యోగ్యమైన ప్రదేశమును వశపరచుకొన లేకపోయి యుండెను. అప్పటికి ఆంగ్లులు 10500 మంది ఖయిదీలను పట్టుకొనిరి; వారికి 142 శతఘ్నులు దొరకినవి. నిరంతర యుద్ధమువలన జనించిన శ్రమచే ఆంగ్లసైనికు లప్పటికి అలసిపోయి యుండిరి. నవంబరు 31 వ తేదిని జర్మనులు వెందుహీలునుండి మాస్నీరువరకును వ్యాప్తమైన 10 మైళ్ల ముఖమునందు ఆంగ్లులను ముట్టడించి బోనావిగుట్ట ఉత్తరప్రాంతమునందును, గోనెలు ప్రాంతమునందును వారి పదాతిసేనలు శీఘ్రవేగముతో వచ్చి పడుట వలన ముట్టడి ప్రారంభమైన దని గ్రహించుటకు పూర్వమే ఆంగ్లసేనను భేదించుటకు వీలుకలిగిన ట్లగపడుచున్నది. హేగు [illegible] తాను ప్రకటించియుండిన యుద్ధకథనమునందు సూచించియున్నాడు. జర్మనుల పురోగమన మతిత్వరితముగ జరిగియుండెను. విల్లర్సు, గ్యూస్లేను, గోనెలు, బోనావి, గొజకోర్టు గ్రామములు వారి కారంభమునందు స్వాధీనమైయుండెను. అప్పు డాంగ్లసేన లక్కడ శత్రువును ప్రతిఘటించి వాని పురోగమనము నాపినవి. సేనాముఖమునందలి యుత్తరభాగమునందు ఫాంటెయిను మొదలు మోవ్రీకాప్పువరకునుగల రంగమునందు కొంతగంటల యనంతరము జర్మను [illegible] ముట్టడించుట కారంభించిరి. అక్కడను ముట్టడించవలయుననియే జర్మనుల ప్రధానోద్దేశము. వారు తమయుద్దేశము నెరవేర్చుటకు పట్టుదలతో ప్రబలసేనతో ఆంగ్లుల నెదిరించిరి. వైప్రసు మొదటి యుద్ధమునందు వలెనె కేవలము సైన్యబాహుళ్యముచే శత్రువులను జయింపవలె ననుయుద్దేశముతో నక్కడ వారు ప్రాంతమునం దొక దినమున అయిదుసారులు ముట్టడించిరి. పదాతిసైనికులు [illegible]ములవలె వచ్చిపడిరి; ఒక సమయమునందు జర్మను పదాతిసైనికులు నొకరి తరువాత నొకరు 11 వరుసలుగవచ్చి సేనాముఖమునందు ముట్టడించిరి. జర్మను సైనిక తరంగములు ఆంగ్లశతఘ్నులనుండగా మంచువలె కరగిపోవుచుండెను. డిసెంబరు 4వ తేదివరకును ఉభయపక్షములకును తీవ్రయుద్ధము జరిగెను. ఆంగ్లులు చివరకు బౌర్లను ప్రాంతమును త్యజించి వెనుకకువచ్చిరి. ఆ మూడువారముల యుద్ధమువలనను ఆంగ్లులకు 11 వేలమంది ఖయిదీలు లభించుటయే గాక హిండెనుబర్గు సేనాముఖమునందలి కొంత ప్రాంతమును పట్టుకొనగలిగిరి. కేంబ్రెయి యుద్ధమున నాంగ్లులకు ప్రథమమందు కలిగినవిజయ మెందుకు [illegible] స్థలాంతరమున సూచీముఖ ప్రస్థానమునందలి మంచి చెడ్డలను వివర్ణించిన సందర్భమునం దుదహరించి యుంటిమి. ఇటలీరంగమునకు పంపనెంచిన సేనలను జర్మనులు కేంబ్రెయి యుద్ధమునందు వినియోగింపవలసి వచ్చుటచే ఇటలీవారు ప్యావీ నదీప్రాంతమునందు నిలద్రొక్కుకొనుటకు యత్నించిన సమయమునందు వారికి కేంబ్రెయి యుద్ధము పరోక్షముగ తోడ్పడియుండెనని చెప్పుటకు సందేహింపపనిలేదు. యుద్ధారంభమునందు నాలుగైదు మాసములకు జర్మనుల పురోగమనము మందగించి యుద్ధ వ్యవస్థ రానురాను పూర్వాచారయోగ్యమైన బహిరంగ యుద్ధము గాకను రక్షణ లక్షితమైన దుర్గయుద్ధముగ మారిపోయి యుండెను. కాంబ్రెయి యుద్ధమునందు జర్మనులు బహిః ప్రదేశమునందు ప్రబలసేనతో ప్రతిఘటించిరని చెప్పవచ్చును.

ఇటలీరంగము

1917 వ సంవత్సరము అక్టోబరు మాసమునందు జర్మనులు ఇటలీ సేనాముఖమునందలి దుర్బల ప్రదేశమునందు ప్రబలసేనలతో ముట్ట

నుండి జూలియను మున్నగు కాపొరెట్టో పట్టణము యొద్దను ఛేదించి, [illegible] వెనిషియా మైదానములందు దండెత్తుటకలనను తలవని [illegible] ఇటలీ[illegible]నందలి కొన్ని ప్రస్థానము సంక్లిష్టమై కొంతకాలము [illegible] కష్టము కలిగించియుండెను. ఇటలీ ఆస్ట్రియా సరిహద్దు [illegible] స్విట్జర్లండు మొదలు జూలియను ఆల్ప్సువరకును వ్యాప్తమైన ప్రదేశమంతయు 7 వేలు మొదలు 10 వేలవరకును [illegible] పర్వతములచే నిబిడీకృతమైయున్నది. ఎటొషు నదీప్రాంతమునందలి సరిహద్దు ప్రదేశము తప్ప మిగిలిన ముఖము సైనిక వ్యూహముల కనుకూలముగ నుండలేదు. జూలియను ఆల్ప్సు ప్రాంతమున [illegible], ఎడ్రియాటిక్ సముద్రమునకు మధ్యను వ్యాప్తమైన సరిహద్దు ప్రదేశమందు కొండ లంత యెత్తుగ లేకుండుటవలన నక్కడ [illegible]ల ముఖమునందు [illegible]వ్యూహాన్వితమైన యుద్ధములకు వీలుకలదు. సరిహద్దునందలి కుడిభాగమునందు శైలము (ట్రెంటినో) ప్రస్థము ఇటలీయందలి వెనిషియా[illegible] మైదానమునందు [illegible]చ్చి వక్రమువలెనున్నది. [illegible] సరిహద్దును దాటి[illegible]మార్గములు పశ్చిమభాగమునందు స్వల్పముగనున్నవి; [illegible]భాగము గమనాగమనయోగ్యముగ నున్నది. సరిహద్దు మధ్యభాగమునందు కార్నిక్ కొండలు కలవు. ఆప్రాంతము యుద్ధమున కనుకూలము కాదు. జూలియను ఆల్ప్సుప్రాంతమునందలి కొండలు ట్రెంటినోయందలి కొండలకంటెను, కార్నిక్ కొండలకంటెను చాల చిన్నవి. అక్కడ కనుమలనుండి సేనల రాకపోకలకు వీలువుకలదు. ఇటలీవారు యుద్ధారంభమునుండియు జూలియను ముఖమునందలి కనుమలను [illegible] స్వాధీనమునం దుంచుకొని, నానా శ్రమలు పడి ఐసాంజో[illegible]ముందునకుపోయి గొరిజియాను స్వాధీనము చేసికొనిరి. కార్సో ప్రస్థమునందు ఇటలీవారికి పురోగమనము కలిగియుండెను. ట్రియస్టుపురమును వశపరచుకొనుటకు దారి యేర్పడినదని ఇటలీవారు నమ్మియుండిరి. సెప్టెంబరు మాసమునందు ఇటలీవారు ఐసాంజోముఖమునందు [illegible] ప్రారంభించిన అవక్రాందనమును సమాప్తిచేసి గొరిజ్జియాసమీపమునందలి [illegible] స్థానములను బలవంతముగా బైన్‌సిజ్జా ప్రస్థమును వశపరచుకొనిరి. ఇటలీవారు ప్రస్థానమునందు ఆస్ట్రియాను సైనికులను భంగించి, చాలనష్టమును కలిగించిరి. ఆస్ట్రియావారు [illegible] యుద్ధములందు లక్ష మంది సైనికులను [illegible] నష్టపోయియుండిరి. వారి సన్నిగోల శతఘ్నులుకూడ నష్టపోయినవి. ఇటలీ సేనలు విజృంభించి విజయమును గాంచుచుండినప్పుడు 'గలీషి'యారంగమునుండి విరిగ్యుక్తులైన సైనికులు వచ్చి ఆస్ట్రియాకు పరాజయము కలుగకుండ తప్పించిరి. ప్రస్తుతమునందు ఆస్ట్రియా ఇటలీదేశములకు జరిగిన యుద్ధములందింతవరకును ఇటలీసైనికులు [illegible] ఆధిక్యమునే ప్రకటించిరి. సెప్టెంబరు మాసమునందు ఇటలీవారివిజయయాత్ర ముగిసినది. అక్టోబరునందు వర్షములు మంచుపడి రణరంగము బురదతో నిండి సైద్ధమగుచున్న యుద్ధము జరుగుటకు వీలుండదని ప్రతిజ్ఞాదులు నమ్మియుండిరి. అట్టి స్థితియందు ఆస్ట్రియావారును జర్మనులును కొండలపైనున్న ఫిరంగులను సైనికులను నిలువజేసిరి. శత్రువులు ముట్టడించెదరని ఇటలీవారికి తెలిసి జూలియనుముఖమునందు కుడి, మధ్యభాగములందు చాలసేనలను కేంద్రీకరణము జేసిరి. జూలియను రంగమునందు కుడి మధ్యముఖములు, బైన్‌సిజ్జా మొదలు సముద్రము వరకును, ఎడమభాగము కానాలే మొదలు సెబ్బోవరకును వ్యాప్తమైయున్నది. ఆ ముఖమునందలి ఇటలీసేనల ఎడమభాగము బలహీనముగ నుండెను. ఆ దుర్బలస్థానమునందు శత్రువులు ఇటలీవారిని ముట్టడించి వారి రెండవసైన్యమును లొంగదీసి 20 మైళ్ళముఖమునందు వర్షము కురియుచున్నప్పుడు ఐసాంజో నదీ పశ్చిమభాగమునందలి కాపొరెటో పట్టణమును దొమ్మిచేసి పట్టుకొని, స్పావా సెల్లారు కనుమలోనుండి, ఇటలీ సైనికపంక్తిని ఛేదించి వెనిషియా మైదానమునందు ప్రవేశించిరి. అక్కడ విజేతల సైనికులు రెండుభాగములై ఒకభాగము స్టాకెష్కో పర్వతము వైపునకును, మరియొక భాగము గోబిక వైపునకును దారిచేసికొని ముందునకు వెళ్లిరి. ఇటలీకొండల దిగువభాగమునందు గలస్థానము సమప్రదేశమగుటచే శత్రు పురోగమనము నాపుటకు సులువైన రక్షణస్థానములు లేకుండెను. ఆ ప్రాంతమునందు ఎటొషు, ప్యావీ, లివెనియా, టాగ్లిమెంటో నదులు సమరేఖలుగ నొకటి తరువాత నొకటి ప్రవహించుచున్నవి. కొండలయందు చెదరిపోయిన ఇటలీసైనికులు మొదట టెగ్లిమెంటో నదీ ప్రాంతమునందు శత్రువును నిరోధించి, శత్రువుల యుత్తిడి వృద్ధియైన కొలదిని మెల్లమెల్లగ లివెనియా నదీప్రాంతమునకును, అక్కడినుండి, ప్యావీనదీ ప్రాంతమునకును చేరి, యచట శత్రువుల పురోగమనము నరికట్టి ట్రెవిసో, వెనిసు పట్టణములను రక్షించిరి. అంతటితో శత్రువు లలసిపోయి ముందునకు రాజాలక పోయిరి. తమ గమనాగమనములు దీర్ఘమై పురోగమనము దుర్ఘటమగుటచే శత్రువు లక్కడ కందకములను నిర్మించుకొనిరి. ఇటలీవారు ప్యావీనదియందు శత్రువులను నిరోధించుటకు మిత్రమండలి సైనికు లక్కడ నిశేషముగ తోడ్పడిరి. ఇటలీవారికి 1½ లక్షలమంది సైనికులు నష్టపోయి యుండిరి. వారికి వెయ్యి ఫిరంగులుకూడ నష్టమైయుండును. ఇటలీవారి రెండవ సైన్యము లొంగిపోయి, బలముగ నిరోధించక పోవుటవలన ఇటలీపై దండెత్తుటకు శత్రువులకు వీలు కలిగినదనియు జర్మనులు కేవలము మాయోపాయముచే ఇటలీ సైనికుల కొందరి మతివిరచి, రెండవసేనను లొంగదీసిరనియు కొన్ని వార్తలు తెలిపియుండెను. కారణము లెవ్వియైనను రెండవసేన శత్రువులకు దారియిచ్చిన మాట వాస్తవము. శత్రుసేనలు ఇటలీ మైదానమునందు ప్రవేశించుటవలన ఇటలీవారి బలము జ్వలితమై వారి యందలి కలతలు పోయినవి. ఇటలీకి కలిగిన భంగపాటువలన యుద్ధము దీర్ఘమైనది కాని శత్రువునకు విజయము కలుగలేదు.

రుష్యా రంగము

"రుష్యా పరివర్తనము సంగ్రామమునందు విజయార్జనమున కెట్లు సాహాయ్యభూతమగునదియు ముందు వ్యక్తము కావలసియున్న"దని పింగళ సంవత్సరపు సంచికయందు మేము నుడివియుంటిమి. రుష్యా పరివర్తనము సంగ్రామమునందు విజయార్జనమునకు తోడ్పడుటకు బదులు దేశమునం దంతఃకలహములను వృద్ధిచేసియుండెను. ఆ

పరివర్తనము చిరకాలమునుండి, దేశమును పాలించుచు వచ్చిన యధికారమును నిర్మూలమును చేయగలిగినది గాని స్థిరమైన ప్రభుత్వము నేర్పాటు చేయలేక దేశమునందు ద్రోహులను విజృంభింప జేసెను. దేశమునందు ప్రభుత్వవిధానము పోయి కల్లోలము ప్రారంభమైన వెనుకను సేనలయందుండవలసిన శిక్షణము బిలుప్తమై చివరకు వారు రణరంగమును త్యజించుటకు కారణభూతమయ్యెను. పరివర్తనారంభమునందు రుష్యా సైనికులు రణరంగమునందు విజృంభించిరి. జూలై మాసాదియందు వారు గెలిషియా తూర్పుభాగమునందు 20 మైలుల ముఖమునందు అవస్కందనమును ప్రారంభించి 28 వేల శత్రుసైనికులను ఖయిదీలుగ పట్టుకొనిరి. వారు శత్రుముఖమును ఛేదించివేసిరి అప్పటి కింకను దేశమునందుదయించియుండిన కల్లోలము సైన్యవ్యూహమును పరివేష్టించి యుండలేదు. తరువాతను స్థితిగతులు తారుమారైపోయెను. శత్రువులను నిర్జించుటకు వినియోగపడవలసిన బలమునంతను విద్రోహులు దేశమునందలి ప్రజలను నిర్జించుటకును, సైన్యమును నిర్మూలము చేయుటకును వినియోగించిరి. రుష్యను సైనికులు స్వల్పకాలము మాత్రము శత్రువులను ప్రతిఘటింపగలిగిరి. తరువాతను వారు తండోపతండములుగ రణరంగమునుండి, నిష్క్రమించుటచే శత్రువు అనాయాసముగను నిర్భయముగను ముందునకువచ్చి దేశము నాక్రమించుకొని యుండెను.

ప్రత్యేకసంధి

రుష్యాసామ్రాజ్యము స్వార్థపరాయణులగు విద్రోహులవశమై దేశమునందు భిన్నోద్దేశములు ప్రబలి వివిధరాష్ట్రముల కుండవలసిన సంఘీభావము నశించిపోయెను. ఫిన్లండుపరగణా ప్రత్యేకస్వాతంత్ర్యమును ప్రకటించియుండెను. ఉక్రెయిను తిరుగబాటుచేసియుండెను. ప్రజలయందు దాహాకారములు బయలుదేరెను. ప్రజలతిప్పలు వృద్ధియైన కొలదిని వారు ప్రత్యేకసంధిని కోరుటకంటె నుపాయాంతరము లేకపోయెను. శత్రువును ప్రతిఘటించుటకు సైన్యములేవు. జర్మనులు దేశమునందంతఃకలహములను వృద్ధిచేసి లాభమును బొందదలచిరి. రుష్యాయందలి ప్రజాభావమును తిరస్కరించి తమయుద్దేశములనెఱవేర్చుకొనుటకు కనిపెట్టుకొనియుండిన జర్మనులకు సమయము దొరకె తమ కన్యరాజ్యాక్రమణముతో నిమిత్తములేదని నమ్మించి సంధిప్రయత్నములకు రుష్యనులనుడింపి పనిపట్టినప్పుడు వారిని వంచించిరి. రుష్యనులలో కొందరికి కట్టి యుత్క్రుష్టభావము లున్నను అసహాయస్థితికి వచ్చినప్పుడు వారు జర్మనుల కుతంత్రమునుండి విముక్తులు కాలేకపోయిరి. చివరకు జర్మనులు తెలిపినషరతుల కన్నిటికిని వారంగీకరింపవలసివచ్చెను. పోలండు,లిథోనియా, ఇస్థోనియాలను, బాల్టికు సముద్రము నంటియుండిన పరగణాలను జర్మనులకు వారిచ్చివేసిరి. రుష్యనుల ప్రత్యేకసంధివలన తూర్పు రణరంగమునందలి జర్మను, ఆస్ట్రియా సేనలు ఇటలీ, పశ్చిమరంగములకు వచ్చుటకు వీలు కలిగినది. రుష్యాయందలి ఆస్ట్రియా జర్మను ఖయిదీలును విడుదలయై సేనలలోచేరుటకును వీలైనది. అందువలనను మిత్రమండలి పోరాడుచున్న ఫ్రాన్సు బెల్జియము ఇటలీరంగములందలి శత్రుసేనలు బలపడినవి. శత్రువునకీలాభము తిలువనితలంపుగ కేవల మదృష్టవశమువలన కలిగినను అమెరికా తన ప్రబలసేనతోను, నావికాదళముతోను, అతులమైన సంపత్తితోను మిత్రమండలిపక్షమునందు చేరుటవలన అందలి ప్రయోజనము వ్యర్థమైపోవునని చెప్పుకతప్పదు. అమెరికావారు తమ సేనలను తయారుచేసి రణరంగమునకు పంపుటయందు విలంబమేర్పడుకాలమునందు శత్రు

వునకు తాత్కాలికముగ ఆధిక్యము కలుగును. అది చిరకాలము నిలుచునది కాకపోవుటచే యుద్ధపర్యవసానమునట్లు నది [illegible]

పాలస్తీనురంగము

పాలస్తీనునందలి దక్షిణప్రాంతమునందు 1917వ [illegible]గము అక్టోబరు 31వ తేది మొదలుకొని డిసెంబరు 11వ తేదివరకును జరిగిన యుద్ధప్రస్థానమునందు అంగ్లులు తురుష్కులనోడించి ఈజిప్టుకెళ్ళు సరిహద్దు ప్రాంతమునుండి [illegible] కకు తరిమి సుప్రసిద్ధరేవు స్థలమగు జాఫాపట్టణమును, [illegible] త్రాత్మకమును పవిత్రము నగు జెరూసలేముపట్టణమును పట్టుకొనుటవలనను ఈజిప్టు విషయమై తురుష్కులు రచయించిన సంకల్పము స్వప్నతుల్యమైనది. ఆ ప్రాంతమునందు శత్రువు [illegible] టచే సూయజుప్రదేశము నిరపాయస్థితియందుండెను. పాలస్తీనుదక్షిణభాగము సముద్రప్రాంతమగుటచే ఇసుకనేలయును, [illegible] తర్భాగమునందు నీటియిబ్బంది విశేషముగ కలదు. అక్కడ సైనికుల గమనాగమనములకు యోగ్యమైన మార్గములు [illegible] సేనాముఖమునకు వెనుక భాగమునందు తురుష్క [illegible] గున్న జాఫాపట్టణమునుండి వెడలుచున్న [illegible]మును ఎల్ జాఫానుండి వాడీసారారకు బోవుమార్గమును తప్ప వేఱుమార్గములు లేవు. సేనాముఖమునందు యుద్ధముచేయు సేనలకు వెనుకనుండి 20, 30, మైళ్లదూరమునుండి నీటిని పంపవలసియుండెను. సేనాముఖమునందు కావలసియుండిన సామగ్రిని [illegible] కొని పోవలసియుండెను. అప్పటి [illegible] లోహమార్గములను కూడ నిర్మించుకొనవలసి యుండెను. [illegible] ముఖమునందలి తూర్పుభాగమునకు [illegible] ణములనుండి నీటియేర్పాటులను చేయవలసియుండెను. [illegible] ముఖము పశ్చిమమునుండి [illegible] గాజాపట్టణమును [illegible] గామిలీపట్టణమువఱకును వ్యాపించియుండెను. తురుష్కుల ముఖము గాజాపట్టణమునుండి బీర్షాబా పట్టణమువఱకును [illegible] మార్గము నాశ్రయించియుండెను. గాజాపట్టణము చుట్టును తురుష్కులు దుర్భేద్యమైన దుర్గములను నిర్మించి చాలకాలము ముట్టడిని [illegible] యోగ్యముగ నేర్పాటులను చేసియుండిరి. శత్రుముఖము 30 మైళ్ల వఱకును, అంగ్లముఖము 22 మైళ్ల వఱకును వ్యాపించియుండెను. శత్రువు సేనాముఖమునకు వెనుకను [illegible] లుండి ఏ ప్రాంతమునందు సేనలను కేంద్రీకరణము చేయవలసివచ్చినను అట్లు చేయుటకు వీలు కలదు. ఆరంభమునందు బీర్షాబా పట్టణమును వశపఱచుకొని అబుహారీరా, షెరియాలను ముట్టడించి వెనుకనుండి గాజాముఖమును మరల్చుట అంగ్లసేనాని ప్రస్థానతంత్రమై యుండెను. ప్రారంభమునందు బీర్షాబాపట్టణమును పట్టుకొనుటవలన అంగ్లసైనికులకు నీటియిబ్బంది చాలవఱకు [illegible] ఆ సేనాని తలంచియుండెను. బీర్షాబాను వశపఱచుకొనుటవలన తురుష్కుల సైనికపార్శ్వము దుర్బలమై అంగ్లసైనికులు [illegible]లముఖమునందు యుద్ధముచేయుటకు వీలు కలుగును. అంగ్లు లేస్థానమును ముట్టడింపదలచినదియు నిర్ధారణముగ శత్రువునకు తెలియకుండుటకై గాజాపట్టణపు ప్రాంతమునందును తూర్పుముఖమునందును ఏకకాలమునందు ముట్టడించుటకు ఏర్పాటుచేసికొనిరి. అంగ్లులు జూలైమాసమునుండి అక్టోబరునెలవఱకును యుద్ధమునకు తగిన సన్నాహములను చేయుచువచ్చిరి. ఆకాలమునందు శత్రువును అలసభావము వహించియుండక తన సేనాముఖమునందలి సైనికబలమును వృద్ధిచేసికొని

[illegible]యుండెను. ఎన్ని [illegible] చేయవలసియుండుటయు, వీటికి పోవుటకు రైలు మార్గములను త్వరగా నిర్మించియుండెను. అపారమైన యుద్ధసామగ్రి [illegible] నచ్చియుండెను. వీనిని బట్టి శత్రువు గాజా [illegible] నాముఖమున రక్షించుదలచు [illegible] యున్నది. [illegible] బ్రిటిషువారు [illegible] జెరూసలేము [illegible] దక్షిణము నుండి [illegible] ముఖమందలి [illegible] గాజా ముఖము [illegible] గాజా ముఖమును ఆంగ్లేయ వశమైన వెనుక శత్రుసేనలు వెళ్లాడుదలచి [illegible] ప్రాంతమునుండియు [illegible] పార్శ్వము [illegible] మైనది. నవంబరు మాసాంతమైన 15 దినము లకు ఆంగ్లేయులు [illegible] భాగమునందు [illegible] మైళ్లదూరమును, ఎడమ భాగమునందు 40 మైళ్ల దూరమును ముందునకు వెళ్లగలిగిరి. శత్రు [illegible] వెళ్లావెనుకకు పోయిన [illegible] పట్టణము [illegible] ప్రాంతమునకు పలా [illegible] శత్రుసేనలు [illegible] కొండలను [illegible] ముఖముగ పారిపోయిన సేన [illegible] సేనలకును సంబంధము కలిగి [illegible] సముద్ర ప్రాంతము నుండి ఆంగ్లేయులు యుద్ధసామగ్రిని యున్న [illegible] నాముఖమునకు చేర్చవలసియుండెను. రైలుమార్గములను త్వరితముగ వేయవలసి యుండెను. [illegible] ప్రస్థానమునకు [illegible] యుద్ధమునందు [illegible] యుండెను. [illegible] జెరూసలేములకు [illegible] మార్గము కలదు. [illegible] నుండి [illegible] సేనలకు [illegible] వెనుక [illegible] నడుచుటకు [illegible] కలిగెను. అన్నిటి ముందునకు జారిచేసికొని ఒక దళము [illegible] పునరును [illegible] ఉత్తరమునుండి మీరా పై కుమను వచ్చినది. అప్పటికి నబ్లసు జెరూసలేముమార్గమును ఆంగ్లేయులు సమీపించి [illegible] వచ్చి పడుచుండిరి. జెరూసలేము చుట్టును శత్రువులు నిర్మించిన రక్షణసాధనము [illegible] విజేత లకు స్వాధీనమగుచుండెను. అక్కడి శత్రుసేనలు స్వస్థానములను కాపాడుకొనుటకు వీలులేక జెరూసలేమును త్యజించి మరలిపోయి నవి. డిసెంబరు 11 వ తేదిని ఆంగ్లేయులాపట్టణమునందు ప్రవేశించిరి అక్టో బరునుండియు జరిగిన యుద్ధమునందు 12 వేల మంది తురుష్కసైని కులు విజేతలకు వశమైరి; నూరులకు మందుసామగ్రియు వశమై యుండెను. జార్డను నదీప్రాంతమును దాటిపోయిన ఆంగ్లసైనికులకు కొంతనిరోధము కలిగి [illegible]పట్టణమును త్యజించిరి. అందువల నను జార్డను నదీప్రాంతమునందలి సేనలలో చాలభాగమును ఆంగ్లేయులు వెనుకకు మరలించియున్నను నదీ తూర్పుభాగము వారి స్వాధీనము లోనే కలదు. జార్డను తూర్పుభాగమునందు తీవ్రయుద్ధము జరుగు చుండెను. ఆంగ్లేయులు జార్డనది తూర్పుభాగమునకు [illegible] ములు వెళ్లిరి. రెండుసారులును వెనుకకు మరలవలసివచ్చినది. అంత కంటెను ఆ ప్రాంతమునందలి యుద్ధసమాచారము తెలియుటలేదు.

మెసపొటేమియా రంగము

మెసపొటేమియా రంగమునందు బాగ్దాదుపట్టణము ఆంగ్లేయులకు వశమైన వెనుకను యుఫ్రటీసు నదీప్రాంతమునందు వారికి విజయము కలిగినది. ఇఫ్రటీసునదీ దిగువభాగమునుండి తురుష్కులు పలాయితు లైరి. బాగ్దాదుపట్టణమున కుత్తరభాగమునందలి [illegible]పట్టణము నుండి ఆంగ్లసేనలు ముందునకుపోయి [illegible] పట్టణమును ముట్ట డించి గాఢమైనిపట్టుకొనినవి. అక్కడ అహమదుబే నాయకత్వము క్రిందను యుద్ధము చేయుచుండిన తురుష్కసేన యంతయు ఆంగ్లే లకు వశమైనది. కాసరై [illegible]పట్టణమునకు పశ్చిమముగ 30, 40 మైళ్ల దూరమునందు కలదు. తరువాతను డెల్టీవా, కిజిలు, రోబటు ప్రాంతములందు గొప్ప యుద్ధము జరిగి [illegible]పట్టణమును ఆంగ్లేయులు వశ పఱచుకొనిరి. నబారిను, [illegible]నదుల మధ్యను గల ప్రదేశమునందు ఆంగ్లేయుల పురోగమనము నాపుటకు తురుష్కులు చేసిన ప్రయత్న ములు కార్యకారి గాలేదు. పారసీకాను సర్హద్దుప్రాంతమునుండి తురు ష్కసేనలను ఆంగ్లేయులు తఱిమివేసియుండిరి అక్కడనుండి ఆంగ్లేయులకు పురోగమనము కలిగి కిఫ్రీ, ఎయిమసారిను, కానుముక్రిప్రీ పట్టణములు వారికి స్వాధీన మైనవి.

తదితర రంగములు

లిగితరరంగములందు బాల్కనునందు ప్రచలనము కలిగియుండ లేదు. రుమేనియా రుష్యారంగములకు సన్నిహితసంబంధ ముండుట యు, రుష్యనులు ప్రత్యేకసంధి చేసికొనుటవలన రుమేనియారంగము దుర్బలమగుటయు సందువలన రుమేనియనులు ప్రత్యేకసంధికి ఒప్పు కొని యుద్ధమును విరమింపవలసి వచ్చినది.

1918వ ప్రస్థానము


జర్మనుల యుపక్రమనము

1918వ సంవత్సరమునందు జర్మనులు విజయమును గాంచుటకు సగిగర ప్రయత్నములను చేసితీరుదు రనియు ఆ కాలమునందు మిత్ర మండలి కాలహరణమును చేసి రక్షణతంత్రము నవలంబించి శత్రుబల ముడిగిన వెనుక వారి నోడించు ననియు యుద్ధచారిత్రమునకు ప్రారం భమునందు వ్రాసియుంటిమి. శత్రువిప్పుడు గణరంగమునందు తన సర్వస్వము నొడ్డుచున్నాడు. మార్చి 21వ తేది గురువారమునాడు జర్మనులు పశ్చిమరంగమునందలి ఆంగ్లపరాసుల కూడలిస్థానమునందు దారుణసంగ్రామమును నారంభించిరి. ఆయుద్ధమువలన జర్మనులు ఆంగ్ల పరాసు సేనలను వేఱుపఱచి తను కనుకూలమైన ట్లొకరివెనుక నొకరిని విడివిడిగ సంహరించుటకు సంకల్పించిరి. యుద్ధారంభమునుండియు జర్మ నుల కాంగ్లసేనలే గర్భశత్రువుగనుండి వారికి విజయమును దూరము చేయుచున్నవి. పరాసు సేనలనుండి ఆంగ్లసేనను వేఱుపఱచి, దానిని సంహరించుటయే జర్మను సేనానుల యుద్దేశమని కొందఱు చెప్పుదురు. ఎమీన్సు పట్టణమును వశపఱచుకొని అయిను నదీప్రాంతమునుండి పారిసుపట్టణమును జర్మనులు వశపఱచుకొన దలచియుండు రని కొంద ఱు చెప్పుదురు. జర్మనుల ప్రథమసంకల్ప మీ రెంటిలో నేదియైనను తరువాత జర్మనులు అర్మెంటీసుయొద్ద కూడ ముట్టడించుటచే వారికి రెండు సంకల్పములు కూడ కలిగె ననియును, ఆరంభమునందు పరాసు సేనలు ఆంగ్లేయులకు సాహాయ్యముచేయుటకు వీలు లేకుండ వేఱుపఱచి, తరువాత ఆంగ్లముఖమును భేదించి పైప్రెసు ముఖమునందలి సేనలను సముద్రము పై పునకు తఱిమి వేసి సోమముఖమునందలి సేనలను సంహ రించి జర్మనులు పారిసుపట్టణముమీదకు విజయయాత్ర కుపక్రమింప దలచి యుండుర నిరు నూహించుటకు వీలు కలుగుచున్నది. ఎమీన్సు ప్రస్థానమునకును, అర్మెంటీసు ప్రస్థానమునకును ఏకకాలమునందే

జర్మనులు కన్నాహములు చేయుచుండవచ్చును. వారి సైనికపంక్తి వెనుకను దివ్యమైన రాకపోకల సాధనము లుండుటచే వారట్లు చేయుటకు వీలుకలదా లేదా యను సందియమునకు కావకాశము లేదు. జర్మనుల ప్రకృత ప్రస్థానతంత్రము నాలోచించినచో నిది వారు పడమటివైపుననుండు విజయము గాంచుటకు సిద్ధముగానున్నట్లైన నెత్తి మిత్రమండలి సేనలను కందకములనుండి కదలించి ఒకే ప్రదేశమునందు వ్యూహాపంపరలను పన్ని తమ సైన్యపు బాధిక్యమును గనబఱచి యేలాగునైనను యుద్ధమునందు జయాపజయములను నిర్ణయించుటకు కృతనిశ్చయులై యున్నారని తోపకమానదు. లేశ్ఫెల్ ప్రాప్తికై వారు ఆరంభమునందు ఆంగ్ల పరాసు సేనల సంయోగమును భేదించి తరువాతను ఆంగ్ల ముఖమును రెండు భాగములుగ చేసి ఒకటి తరువాత నొకదాని నోడించి చివరను పరాసుల పని పట్టినయెడల సులభముగ సంధిచేసికొనుట వీలు కలుగు నని దలచియుందురు. కాని జర్మనుల ప్రయత్నము లింతవఱకును కార్యకారి కాలేదు; ముందట్లు జరుగునని యు తలచుటకు వీలులేదు. జర్మనుల రణతంత్రమువలన కలుగు విపత్తు స్థితిని మిత్రమండలి సేనాధ్యక్షులు గ్రహించి దానికి ప్రతిక్రియ చేయక పోలేదు. ఇంతవఱకును యుద్ధస్వరూపమునందు నూతనదశ యేర్పడి యుండలేదు; విశాలముఖమునందు శత్రుసేనలను కందకములనుండి కదలించి వానిని భేదించి వ్యూహజాలమునందు వానిని చిక్కించి యోడించిన గాని జర్మనులకు యుద్ధమునందు విజయము కలుగనేరదు; యుద్ధ మింకను నూతనముఖ ప్రస్థానదశయందే కలదు; జర్మను లింకను ఆ స్థానమున కీ స్థానమునకును పెనుగులాడుచునేయున్నారు. కాని జర్మనులు తమ సంకల్పమును మానుకొనిరని తలచుటకు వీలు లేదు. వారి ప్రస్థానమునకు ప్రస్తుత మవాంతరము కలిగినదని మనము నమ్మవలయును. జర్మనులకు సేన లుండెనంతవఱకును వారు తమ సంకల్పమును మానరు. జర్మనుల సంకల్పమున కవాంతర మెట్లు కలిగినదియు యుద్ధప్రస్థానమును దిలకించి నప్పుడు వ్యక్తము కాగలదు. వారు మార్చి 21వ తేదిని 50 మైళ్ల ముఖమునందు స్కార్పు సీన్సు నదులమధ్యను కెంబ్రెయి పశ్చిమమునందు అవస్కందనమును ప్రారంభించి మిత్రమండలి సేనాముఖమును భేదించి మాంటిడిడెరు పట్టణమువఱకును వచ్చిరి. అంతటితో వారి పురోగమన మాగిపోయినది. మాంటిడిడెరునకును పరాసుల రాజధానీ నగరమునకును 55 మైళ్ల దూరము కలదు. ఆయిసు లోయనుండి పరాసుల రాజధానీనగరమునకు సులభమైనమార్గము కల దని జర్మనుల విశ్వాసము. లాఫెరిపట్టణము మొదలు క్రోయిసెలు పట్టణమువఱకును జర్మనులు అగ్నివర్షమును రెండుగంటలు కురిపించి పదాతిసేనను ముందునకు పంపిరి. జర్మనుపదాతిసేన శుక్రవారము సెయింటు క్వెంటినునకు పడమటను ఆంగ్లసైనికుల రక్షణస్థానములను భేదించుటవలన ఆంగ్లులు వెనుకకు మరలవలసివచ్చినది. శనివారము శత్రువులు పెరోనుపట్టణమునకు తూర్పుభాగమునందు టోర్టెలునదిని దాటి ముందునకు వచ్చి తరువాతను సోమునదిని కూడ దాటియుండిరి. సోమవారమునాడు వారు ఆల్బర్టుబాపూమ మార్గమున కిరుపార్శ్వములందును గల మార్టినుపుచ్, కౌర్సెలెటు గ్రామములను పశపఱచుకొనుటవలన మిత్రమండలి సేనలు ఆల్బర్టును త్యజించి దానివెనుకను గల ప్రదేశముల నాక్రమించుకొనవలసివచ్చెను. పరాసుముఖమునందు శత్రువు రోయి-బ్రెటూలు మార్గమునం దవస్కందనమును ప్రారంభించి పరాసులను 8 మైళ్ల దూరము వెనుకకుతఱిమి యుండెను. అందువలనను జర్మనులు మాంటిడిడెరు పట్టణమును పట్టుకొనగలిగిరి. జర్మనుల కీ యుద్ధమునందు ఆంగ్లముఖమునందు మేజీర్సు మొదలు మోరులువఱకును వ్యాప్తమైన ప్రాంతమును మాంటిడిడెరువఱకును పరాసు ముఖమునందలి ప్రాంతమును స్వాధీనమైనది. కాని అర్రాసునొద్దను, దాని దక్షిణభాగమునందును శత్రువున కెంతమాత్రమును పురోగమనము కలిగియుండలేదు. అర్రాసు ముఖమునందు జర్మనులకు పురోగమనము కలిగియుండక పోవుటచే ఉత్తరమునందలి (వైపెను ముఖము) ఆంగ్లసేనను నాశము చేయుటకు వీలు కలుగలేదు. అర్రాసును దోమ్మిచేసి పట్టుకొనుటయు జర్మనులకు సాధ్యమై యుండలేదు. కావున అర్రాసునకు ఉత్తరమునందు ముట్టడించి ముందునకు రాగలిగిన యెడల యుద్ధము చేయ నక్కఱలేకుండ స్వల్పనష్టముతో నక్కడి ఆంగ్లసేనాపంక్తిని నశింపచేయుటకు వీలు కలుగునను నుద్దేశముతో జర్మనులు లెన్సుపట్టణమున కుత్తరమునందు లాబాసీ కాలువ మొదలు వైప్రెసుపట్టణమునకు దక్షిణమునందు గల హాల్బెకుపట్టణమువఱకును ఏప్రిలు 9వ తేదిని అవస్కందనము ప్రారంభించి ఆర్మెంటీర్సు ప్రాంతమును సంరక్షించుచుండిన పోర్చుగీసు సేనను ప్రబలసైన్యముతో లోగదీసి దాని కిరుపార్శ్వములందును గల ఆంగ్లసైనికపంక్తి వెనుకకు మరలునట్లు చేసిరి. అక్కడ శత్రువులు మెర్విలువఱకును ముందునకు వెళ్లిరి. మెర్విలుపట్టణమునుండి జర్మను సేనాభుజము ఉత్తరమునందు మెస్సీన్సువఱకును, దక్షిణభాగమునందు గ్విన్షివఱకును వ్యాప్తమైయున్నది. తరువాత జర్మనులకు బైలూలు, కెమ్మెలు పట్టణములు స్వాధీనమైనవి. గ్విన్షి కుత్తరమునందు బెథూనుపట్టణము కలదు. యుద్ధ మాపట్టణమునకు వ్యాపించి శత్రువునకు దక్షిణమునందు పురోగమనము కలిగినయెడల లెన్సు అర్రాసుముఖమునందలి సేనాపంక్తి వెనుకకు మరలవలసివచ్చునని యుద్ధపటమును దిలకించువారలకు గోచరము కాగలదు. కావున బెథూనుపట్టణపు రక్షణము మిత్రమండలిసేనల కత్యవసరము. కాని ప్రస్తుతమునం దాప్రాంతమునందు యుద్ధము జరుగుటలేదు. అంతటితో పడమటిరంగమునందలి మార్చి ఏప్రిలు యుద్ధప్రస్థానమునకు విలంబము కలిగినది. ముందు జర్మను లుపక్రమించు ప్రస్థానస్వరూపమును ఇదమిత్థమని నిర్ణయించుటకు వీలులేకున్నను మార్చి ఏప్రిలులందు జరిగిన యుద్ధస్వభావమునుబట్టి ముందు జరుగు యుద్ధస్వరూపమును కొంతవఱకును గ్రహింపవచ్చును. వారు మాంటిడిడెరు ప్రాంతమునందును, మెర్విలు ప్రాంతమునందును ముందేక కాలమునందు అవస్కందనమును ప్రారంభించి తమ కప్పుడు కలుగు లాభాలాభములనుబట్టి యేదో యొక వైపునందు విజృంభించుట కాలోచింపవచ్చును. ఇంతకంటె ప్రస్తుతదశయందు జర్మనుల ప్రస్థానతంత్రమును గ్రహించుటకు వీలు లేదు.

మిత్రమండలి రణతంత్రము

శత్రుభంజనమునకు 20, 30 లక్షల నూతనసేన కావలసియున్నది. ఆ భారమును అమెరికావారు వహించుచున్నారు. అమెరికా సేనలు శత్రువును దాకువరకును జర్మనులకు విజయము కలుగకుండ మిత్రమండలివారు ప్రతిఘటించెదరు. అమెరికా సేన లిగివఱకే కొంతవఱకును రణరంగమున ప్రవేశించినవి; తక్కిన సేనలు త్వరితముగ ప్రవేశింపగలవు. కాలవిలంబనముకొఱకు పోరాడుచున్న మిత్రమండలి యుద్ధావసరమునుబట్టి కొంత ప్రదేశమును త్యజింపవలసి వచ్చినను సేనాముఖము చెక్కు చెదరకుండ నుండువఱకును భయపడ నవసరముండదు. మాంటిడిడెరు ప్రాంతమునందు ఆంగ్ల పరాసు సేనలకు క్షణకాలము వియోగము కలిగినప్పుడు ఆంగ్ల పరాసు సేనాధ్యక్షులవలంబించియుండిన యుక్తమార్గమువలన తిరిగి వారి సేనాముఖము కలుసుకొని శత్రువు ఎత్తు భంగమై పోయినట్లే ముందును అట్టి యుక్తిమార్గమే ప్రబలి మిత్రమండలికి విజయదశ యేర్పడగలదు.


బ్రిటీషు యుద్ధ
దుకూల పట్టములు
చీనా
1900
న్యూజీలాండు
1865
ద. ఆఫ్రికా
1879
ఆఫ్ఘనిస్థానము
1878-80
ఈజిప్టు
1882-89
విక్టోరియా క్రాస్
మటబిలీల్యాండు
1893
సుడాన్ (బ్రి)
1896
2 వ ఇం సాధారణసర్వీసు
1852-1895
3 & 4 ఇం జనరల్ సర్వీసు
1895-1902
మధ్యఆఫ్రికా
1894-98
ద. ఆఫ్రికా (రాణి)
1899-02
1901 1902